# సామాజిక శాస్త్రం - ప్రాథమిక సూత్రాలు

## బి.ఏ. - సమాజ శాస్త్రం, మొదటి సంవత్సరం

*రచయితలు :*

**ఎ. వెంకటేశ్వరరెడ్డి,** ఎం.ఏ.
సామాజికశాస్త్ర ఉపన్యాసకులు (రిటైర్డ్)
వి.ఎస్.ఆర్. ఎన్.వి.ఆర్. కళాశాల, తెనాలి

**యన్. సుబ్రమణ్యం,** ఎం.ఏ.,
సామాజికశాస్త్ర ఉపన్యాసకులు (పి.జి. విభాగం)
మాంటిస్సోరి మహిళా కళాశాల, విజయవాడ.

**యం.డి. క్రిష్టఫర్,** ఎం.ఏ. (సామాజిక శాస్త్రం), ఏమ్.ఏ. (ఆంగ్లం)
సామాజికశాస్త్ర ఉపన్యాసకులు
ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు.

*సంపాదకులు*

**పి. రంజన్‌బాబు,** ఎం.ఏ.,
సామాజికశాస్త్ర శాఖాధిపతి
ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు.

సమన్వయకర్త :

**డా॥ వి. వెంకటేశ్వర్లు,** ఎం.ఏ., యం.ఫి.,ఎం.ఫిల్. పిహెచ్.డి.
అసోసియేట్ ప్రొఫెసర్
సోషియాలజి, సోషల్‌వర్క్ విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్

**డా॥ నాగరాజు బట్టు**
MBA, MHRM, LLM, M.Sc., (Psy), M.A. (Soc), M.Ed., M.Pil., Ph.D.
Head, Department of HRM

**దూర విద్యా కేంద్రము**
ఆచర్యనాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ – 522 510

Ph : 0863 - 2293299, 2293356 (08645) 211023, 211024 (Study Material)
Cell : 98482 85518
e-mail : info@anucde.ac.in
Website : www.anucde.ac.in (or) www.anucde.info

**B.A. Sociology**

Edition: 2021

No. of Copies: 246

(C) Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of Distance Education, Acharya Nagarjuna University and this book is meant of limited circulation only.

Published by:

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

Printed at:

**Sri Sainath Printers**
**Vijayawada**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయణిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2016 నాటికి NAAC చే A గ్రేడును సంపాదించుకొని, దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు, ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు' అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూరవిద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి, మున్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో-ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్,** M.A., M.Phil., Ph.D.

ఉప కులపతి (FAC)

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం.

**PROGRAMME: THREE-YEAR B.A.**
(With History, Political Science and Sociology Disciplines)

**Course Code:**

**Domain Subject: Sociology**
Semester-wise Syllabus under CBCS
I Year B. A. –Semester – I

# Course1 : Basic Concepts in Sociology

**Learning Outcomes:**

After successful completion of this course, the student will be able to:

- The Course will provide students with a solid grounding in the fundamentals of the sociology discipline
- To understand the basic concepts in sociology and their fundamental theoretical interrelations
- Students will be able to define the relevance of the concepts like, culture, social structure, institutions, race/ethnicity, gender and class.

**Unit - 1**. **Introduction to Sociology:** Definition of Sociology – Nature and Scope of Sociology –Origin and development of Sociology – Founding fathers and their contributions: Auguste Comte, Herbert Spencer, Karl Marx, Emile Durkheim and Max Weber – Sociology and other social sciences – Sociology in India – Importance of Sociology.

**Unit - 2. Human Society and Culture:** Human society, Definition, characteristics and functions – Individual and society- Culture and Personality- Heredity and Environment

**Unit - 3. Structure of Human Society:** Social groups and its major types – Community – Association – Institution – Status and Role – Norms, Values and Customs

**Unit - 4. Socialization, Social Control & Social Change:** Concept of Socialization – Theories of development of 'Self' of G.H. Mead, C.H. Cooley and Sigmund Freud – Agencies of Socialization: Family, School, Religion, Peer group, Community and Government- Social Control: Concept of Social Control – Means of Social Control: Formal and Informal means.- Concept of Social Change – Theories and Factors of Social Change

**Unit** - 5. **Social Stratification:** Social Differentiation – Social Stratification: Class, Caste,

**References:**


C.N. Shankar Rao : Sociology Principles of Sociology with an introduction to Social thought,S. Chand & Co. Ltd., New Delhi.

T. B. Bottomore : Sociology A Guide to Problems and Literature Blackie & Son (India) Ltd., / S. Chand & and Co. Ltd., New Delhi.

Alex Thio : Sociology Inkeles, Alex : What is Sociology? Prentice Hall of India, New Delhi

Peter Worsley (Ed) : Introducing Sociology Penguin Books.

M. Haralmbos with R.M. Heald : Sociology Themes & Perspectives Oxford University Press,

**Suggested Co-Curricular Activities:**

- Book Reading
- Student seminars
- Quiz Programmes
- Individual / Group Field Studies
- Group Discussions on topics covered by syllabus
- Co-operative learning
- For effective teaching and meaningful learning, illustrations may be drawn from relevant empirical studies.
- Conscious effort should be made to drive home the relevance and significance of sociology for understanding society and in attempting to solve its problems.
- Examinations (Scheduled and surprise tests)

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | సామాజిక శాస్త్ర దృక్కోణం సామాజిక శాస్త్ర పరిచయం - నిర్వచనం | 1.1 - 1.6 |
| 2. | సమాజశాస్త్ర స్వభావం - పరిధి | 2.1 - 2.6 |
| 3. | సమాజ శాస్త్రానికి ఇతర సాంఘిక శాస్త్రాలకు మధ్య గల సంబంధం | 3.1 - 3.9 |
| 4. | సామాజక శాస్త్ర ఆలోచనకు ఆధ్యుడు, ఆరాధ్యుడు - ఆగస్ట్ కొమ్టే | 4.1 - 4.24 |
| 5. | ఎమైల్ దుర్‌ఖైమ్ - సామాజక వాస్తవాలు | 5.1 - 5.12 |
| 6. | మానవుడు - సమాజము మానవ సమాజము - స్వరూప - స్వభావము | 6.1 - 6.16 |
| 7. | మానవుడు - సమాజము | 7.1 - 7.9 |
| 8. | సంస్కృతి- మూర్తిమత్వం - సామాజిక వారసత్వం | 8.1 - 8.7 |
| 9. | సామాజిక వ్యవస్థాపన - నిర్మితి | 9.1 - 9.22 |
| 10. | సామాజిక సమూహాలు - ప్రాథమిక గౌణ సమూహాలు | 10.1 - 10.10 |
| 11. | సామాజిక సంస్థలు - సంఘాలు సముదాయాలు | 11.1 - 11.17 |
| 12. | శక్తి - అధికారము | 12.1 - 12.4 |
| 13. | సామాజిక నిర్మితి - వ్యవస్థాపన | 13.1 - 13.5 |
| 14. | సాంఘికీ కరణం - సాంఘికీకరణ ప్రక్రియ - ఏజన్సీలు | 14.1 - 14.8 |
| 15. | సామాజిక నియంత్రణ - అర్ధము - రూపాలు | 15.1 - 15.5 |
| 16. | సామాజిక నియంత్రణ - సాధనోపకరణాలు | 16.1 - 16.5 |
| 17. | సామాజిక నియంత్రణ ఏజన్సీలు | 17.1 - 17.7 |
| 18. | కులము - వర్గము స్వభావము - లక్షణాలు - భేధములు | 18.1 - 18.9 |
| 19. | సామాజిక స్తరీకరణము - స్వభావము రూపాలు, ప్రధాన లక్షణాలు | 19.1 - 19.6 |

పాఠం - 1

# సామాజిక శాస్త్ర దృక్కోణం
# సామాజిక శాస్త్ర పరిచయం - నిర్వచనం
## SOCIOLOGY - DEFINITION AN INTRODUCTION

**1.0** లక్ష్యము

**1.1** సామాజిక శాస్త్ర పరిచయం-నిర్వచనము.

**1.2** పుట్టు పూర్వోత్తరాలు - చారిత్రక పరిణామం

**1.3** ఇరవయ్యో శతాబ్ది సమాజశాస్త్రము-నిర్వచనము.

**1.4** సామాజిక పరస్పర చర్య

**1.5** సామాజిక సంబంధము

**1.6** సారాంశము

### 1.0 లక్ష్యము

ఈ పాఠంలో సామాజిక శాస్త్ర పరిచయాన్ని, దాని పుట్టు పూర్వోత్తరాలను, వికాసాన్నీ అంటే దాని చారిత్రక పరిణామాన్ని చర్చించి, ఆ తరువాత, దాని నిర్వచనాన్ని అర్థాన్ని వివరించడం జరుగుతుంది.

### 1.1 సామాజిక శాస్త్ర పరిచయం - నిర్వచనం

మానవుని ఆలోచన ఎంత పురాతనమైందో సమాజశాస్త్ర కథ కూడా అంతే పురాతనమైంది. అంతేకాదు నేటి దిన పత్రిక ఎంత నూతనమైందో సమాజం అంతె నూతనమైంది. మానవుడు ఏనాడూ ఒంటరిగా నివసించలేదు. ఒకవేళ నివసించి ఉన్నా అది కొద్దికాలం మాత్రమే. "ఒంటరిగా ఉండగలిగింది ఒక్క దేవుడూ, జంతువూ మాత్రమే" అన్నాడు అరిస్టాటిల్. మానవుడు ఎప్పుడూ సమూహాలలోనే అంటే తనలాంటి వారి మధ్యే నివసించాడు.

మానవులు సమాజాలలో నివసిస్తున్నప్పుడు, సమాజం పరిశీలనాంశంకావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. సమాజం అంటే ఏమిటి ? దాని నిర్మాణానికి ఉపయోగించిన ఇటుకలు ఏమిటి ? ఏఏ కారణాల వల్ల అది మార్పుకు లోనవుతున్నది ? మానవుల్ని కలిపి ఆ సామాజిక బంధాలు ఏమిటి ? దాని స్వబావం ఏమిటి ? భూమి మీద ఎన్నో మానవ సమాజాలు ఉన్నాయికదా! వాటి మధ్య ఏవైనా సామాన్య లక్షణాలున్నాయా? ఇవన్నీ సామాజిక శాస్త్రానికి సంబంధించిన ప్రాథమిక ప్రశ్నలు. ఈ ప్రచ్ఛీలకు సమాధానం కనుక్కోవడమే సమాజశాస్త్ర లక్ష్యం.

### 1.2 పుట్టు పుర్యోత్తరాలు - చారిత్రక సరిణామం

సమాజ శాస్త్రం అనే పేరు పుట్టకముందునుంచే ఇలాంటి ప్రశ్నీలను మేధావులు వేశారు. వాటికి సమాధానాలు చెప్పడానికి ప్రయత్నించారు. మనషిలో రక్తప్రసరణం జరుగుతుందని 17వ శతాబ్దిలో విలియం హార్వే కనుక్కోకముందు గూడ ఆది మానవునిలోనూ రక్తం ప్రవహించింది. అలాగే 'సమాజశాస్త్రం' అనే నామకరణం చేసింది ఇటీవలే అయినా, దీనికి సంబంధించిన విషయాలు ఎప్పటినుంచో చర్చితమవుతూనే ఉన్నాయి.

**1.2.1 ప్లేటో :** సమాజ శాస్త్రానికి సంబంధించిన చర్చ క్రీపూ. ఆరవ శతాబ్దికి చెందిన లాసె (Lao Tse) కన్‌ఫ్యూసిఎస్ (Confucius) లతో ప్రారంభమైనా, మనకు సంబంధించినంతవరకు ప్లేటోతో ప్రారంభించడం మంచిది. ప్లేటోను మొట్టమొదటి సమాజశాస్త్ర వేత్తగా అభివర్ణించవచ్చు. ఎందుకంటే అతడు మొదటిగా, విస్పష్టంగా, తన అజరామరమైన రిపబ్లిక్ (ఆదర్శరాజ్యం) అనే గ్రంథంలో సమాజాన్ని అంటే తాను నివసించే సమాజాన్ని గాక, అత్యంత ఆదర్శవంతమైన సమాజాన్ని వర్ణించాడు. -

**1.2.2 అరిస్టాటిల్ :** కాల క్రమంలో ప్లేటో తరువాత అరిస్టాటిల్‌ను రెండవ సమాజ శాస్త్ర వేత్తగా చెప్పవచ్చు. ఈనాడు సమాజశాస్త్రవేత్తలు చర్చిస్తున్న అనేక విషయాలను ఆడ మగ భేదాలను, కుటుంబాన్ని, బానిసతనాన్ని, ఆస్తిని, సామాజిక వర్గాన్ని, ప్రభుత్వాలను, రాజ్యాంగాలను నిశితంగా, చర్చించాడు:

**1.2.3 సిసిరో :** రోమ్‌కు చెందిన మహావక్త అయిన సిసిరో (Cicero) సహజన్యాయాన్ని (Natural Law) గురించి చర్చించాడు. ఆధునికుల ప్రకారం, రోమన్లు సమాజశాస్త్ర వికాసానికి పెద్దగా చేసింది ఏమీలేదు. మధ్య యుగాలను వదిలివేస్తే ఆ తరువాత సామాజిక ఒప్పంద సిద్ధాంతాన్ని ప్రతిపాదించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన థామస్ హాబ్స్, అసమానుడైన జాన్‌లాక్, శంకావాది అయిన స్కాట్, డేవిడ్ హ్యూమ్, ఆర్థికవేత్త ఆడమ్ స్మిత్‌లు యధోచితంగా సమాజ శాస్త్ర వికాసానికి దోహదం చేశారు. తరువాత వికో, మాంటెస్క్యూరీ, కండర్‌సే (Condorect) రూసోలు తమవంతు దోహదాన్ని అందించారు. మాల్థస్ సమాజ జనాభా శాస్త్రాన్ని గురించి రాస్తున్నానని తెలియకుండానే ఆ పని చేశాడు.

ఆ తరువాత మనం కొంచెం వివరంగా చర్చించవలసిన ఆరుగురు సమాజశా'స్త వేత్తలు ఉన్నారు. వారు ఆగస్ట్ కామ్టే (August Conte), హెర్బర్ట్ స్పెన్సర్, కారల్ మార్క్స్, యల్.యఫ్. వార్డ్, ఏమీలి డర్క్ హైమ్ మాక్స్ వెబర్‌లు.

**1.2.4 అగస్ట్ కామ్టే (1798-1857) :** ఫ్రాన్స్ దేశస్థుడైన ఆగస్ట్ కామ్టేను సమాజశా'స్తానికి తండ్రిగా పరిగణించవచ్చు. సమాజశా'స్త్రం అంటే సోషియాలజీ అనే పదాన్ని తయారుచేసినవాడు ఇతడే. సమాజశా'స్త విషయాన్ని ఇతర సాంఘిక శాస్త్ర విషయాలనుంచి వేరుగావించిన్వాడు ఇతడు. ఇతనిని "సమాజశాస్త పిత'' అనడానికి కారణం, అతడు సమాజశాస్తానికి చేసిన దోహదం కాదు. ఇతడి ప్రభావాన్ని బట్టి ఇతనిని "సమాజశాస్త్ర పిత'' అన్నాడు.

ఇతడు మానవ విజ్ఞానాన్ని విశ్లేషించి, దానిని ఆర్జించే పద్ధతులను పరిశీలించాడు. మానవ సమాజ స్వభావాన్ని, దాని అభివృద్ధి, వికాసాల వెనుక ఉన్న సూత్రాలను కనుక్కోవడానికి తన దృష్టిని కేంద్రీకరించాడు. శాస్త్రాలన్నీ ఒక విస్పష్టమైన తార్కిక క్రమాన్ని అనుసరిస్తాయని, వాటికి సంబంధించిన పరిశీలన లేదా అన్వేషణ గూడ కొన్ని దశలగుండా పయనిస్తుందని, అవి 1) మతపరమైన (Theological) 2) %దార్శనికమైన లేదా అది భౌతికమైన (Metaphysical), 3) సకారాత్మక (Positive) లేదా శాస్త్రీయమైన (Scientific) లేదా అనుభవిక (Emprirical) దశలనీ అతడు విశ్వసించాడు. అన్నింటికంటె చివరిదైన శాస్త్రీయ దశను చేరుకొన్నప్పుడు, సామాజిక దృగ్విషయాన్ని (Social Phenomena) శాస్త్రీయ పద్ధతుల ద్వారా అధ్యయనం చేయవచ్చని చెప్పాడు. ఇప్పుడు మనం ఉంది ఈ శాస్త్రీయ దశలోనే.

కామ్టె సమాజశాస్త్రాన్ని రెండు భాగాలుగా విభజించాడు. అవి 1) సామాజిక స్థిరశీల శాస్త్రం 2) సామాజిక గతిశీల శాస్త్రం. మొదటిది సమాజానికి సంబంధించిన స్థిరమైన విషయాలతో అంటే కుటుంబం, ఆర్థిక, మత, రాజకీయ సంస్థల (Institutions)తో వ్యవహరిస్తుంది. రెండవది సామాజిక పరివర్తనను గురించి అంటే సమాజంలో మార్పులు ఎలా జరుగుతాయో, ఆ మార్పు ఏదైన సూత్రాల ప్రకారం జరుగుతుందేమోనని అన్వేషిస్తుంది.

**1.2.5 హెర్బర్ట్ స్పెన్సర్ (1820-1903) :** ఆంగ్లేయుడైన హెర్బర్ట్ స్పెన్సర్, సమాజశాస్త్రం, ఒక విశిష్ట క్రమబద్ధమైన శాస్త్రంగా నిలదొక్కుకోవడానికి ఎంతో కృషి చేశాడు. అతడు రచించిన మూడు సంపుటాల గ్రంథం - సమాజ శాస్త్ర సూత్రాలు (Principles of Sociology) సామాజిక విశ్లేషణను కేంద్రంగా చేసుకొంది. సామాజిక విశ్లేషణను క్రమబద్ధంగా అధ్యయనం చేసిన మొదటి గ్రంథం ఇదే.

స్పెన్సర్ ప్రకారం. సమాజశా'స్త అధ్యయన క్షేత్రాలు కుటుంబం, రాజనీతి, మతం, సామాజిక నియంత్రణ మొదలైనవి. అతడు సంఘాలను, సముదాయాలను (Communities) శ్రమ విభజనను సామాజికస్తరీకరణ, విభేదీకరణలను, విజ్ఞాన సమాజశాస్త్రాన్ని (Sociology of Knowledge), కళలను, సౌందర్య శాస్త్రాలను వీటిల్లో చేర్చాడు. అతడు సమాజం మొత్తాన్ని (whole) ఒక యూనిట్‌గా తీసుకొని విశ్లేషించాలన్నాడు. శరీరం మొత్తానికీ, శరీరంలోని సంబంధమే సమాజానికి అందలి భాగాల మధ్య ఉంటుందని చెప్పాడు. సమాజాన్ని అతడు జీవితో పోల్చాడు.

అతడు రచించిన ముఖ్య గ్రంథాలు సామాజిక సిరతాశీలశాస్త్రం, సమాజశాస్త్ర ఆదిమ సూత్రాలు (First Principles of Sociology) మనిషి రాజ్యాలలో ఏది (Man verses State)

**1.26 కారల్ మార్క్స్ (1818-1883) :** ఇతడిని మనం తిన్నగా సామాజిక శాస్త్రవేత్త అని అనలేముగాని, ఇతడి ప్రభావం సమాజశాస్త్రం మీద ఎంతగానో పడింది. అతడు కమ్యూనిస్టు విధాన ప్రకటన (Communicst Manifeste) పెట్టుబడి (Das Capital) దర్శన దారిద్ర్యం (Poverty of Philosopy) మొదలైన గ్రంథాలను వ్రాశాడు. సమాజం ఎలా వ్యవస్థీకృతమైంది. అది ఎలాంటి మార్పులకు లోనవుతుందీ అనే విషయాన్ని గూర్చి పరిశీలించాడు. ఆర్థిక నియతిని (Economic Determinism) అతడు విశ్వసించాడు. వర్గనిర్మితిని, సంస్థలను, సాంస్కృతిక విలువలను, విశ్వాసాలను ఆర్థిక వ్యవస్థ నిర్ధారిస్తుందని అతడు చెప్పాడు.

**1.2.7. యల్.యఫ్. వార్డ్ (1841-1913) :** అమెరికన్ సమాజశాస్త్ర వేత్తలలో ఆద్యుడు. ఇతడి ప్రకారం సమాజశాస్త్ర విషయం మనుషులంటే ఏమిటి? అనికాక "వారేం చేస్తారు?" అనేది. దీనినే మరోవిధంగా చెప్పాలంటే సమాజశాస్త్రం అధ్యయనం చేయవలసిందిసామాజిక నిర్మితి (Social Structure) ని కాదు, సామాజిక కార్యాన్ని (Social Function). ఇతడు సమాజ శాస్త్రాన్ని శుద్ధ సమాజం శాస్త్రం (Pure Sociology) అనీ, అనుప్రయుక్త సమాజశాస్త్రం (Applied Sociology) అనీ రెండు భాగాలుగా విభజించాడు. శుద్ద సమాజశాస్త్రం సైద్ధాంతికమైంది. ఇది శాస్త్ర సూత్రాలను వివరిస్తుంది. అను ప్రయుక్త సమాజ శాస్త్రం ఆచరణాత్మకమైంది. సామాజిక జీవనాన్ని మెరుగుపరచడానికి ఏమి చేయాల్సి ఉంటుందో ఇది చెబుతుంది. ఇతడు సమాజానికి స్థిరతాశీల శాస్త్రం, సమాజిక గతిశీల శాస్త్రాల మధ్య తేడాలను గూడ చెప్పాడు.

**1.2.8. ఏమిలి డర్క్‌హైమ్ (1858-1917) :** ఇతడు ఫ్రాన్స్ దేశస్తుడు. సామాజిక విశ్లేషణకు సమాజాలను ముఖ్య యూనిట్లుగా భావించాడు. "తులనాత్మక సమాజశాస్తం సమాజశాస్త్ర శాఖ కాదు. అదే సమాజశాస్త్రం" అంటాడితడు. ఇతడి దృష్టిలో సామాజిక సత్యం వ్యక్తి కాదు, సమూహం. సామూహిక జీవితాన్ని సామాజిక వాస్తవాలుగా (Social Facts) విడగొట్టాలి. సామాజిక వాస్తవాలంటే ఉమ్మడి ఆలోచన, అనుభూతి చర్యల విధానాలు. ఇవి వ్యక్తినుంచే వస్తున్నప్పటికీ అవి అతనికి బాహ్యాలు. ఇవి వ్యక్తిపై వెలుపలినుంచి ఒత్తిడి తెస్తాయి. అందువలన సమాజశాస్త్రంపై "సామాజిక వాస్తవాలను" అధ్యయనం చేయాలంటాడు.

**1.29. మాక్స్ వెబర్ (1864-1920) :** ఇతడి దృక్పథం దాదాపు పూర్తిగ డర్క్ హైమ్ దృక్పథానికి వ్యతిరేకం. ఇతడికి 'వ్యక్తి' ప్రాథమిక యూనిట్. సమాజశాస్త నియమాలన్నీ 'వ్యక్తి' ని అర్థం చేసుకోవడానికే. సామాజిక నియమాలన్నీ, అతడి ప్రకారం, సామాజిక 'ప్రవర్తనయొక్క అనుభావిక నిశ్చిత సంభావ్యతలు (Emperically determined probabilities) లేదా గణాంక సాధారణీకరణాలు. సామాజిక ప్రవర్తనను ప్రేరకాలు, ఉద్దేశాలుగా విడగొట్టవచ్చు అన్నాడు.

**ప్రత్యేక శాస్త్రంగా నెలకొనడానికి దారితీసిన పరిస్థితులు :** మొదట్లో సాంఘిక శాస్త్రాలన్నీ తత్త్వ శాస్త్రంలో అంతర్భాగాలుగా ఉన్నాయి. ఆ తరువాత పాశ్చాత్య నాగరికత వికసించిన కొలది అవి ఒక్కొక్కటే విడిపోయాయి. పందొమ్మిదో శతాబ్దిలో సంభవించిన కొన్ని చారిత్రక పరిణామాల కారణంగా సమాజశాస్త్రం ఇతర శాస్త్రాల కంటె భిన్నంగా, ఒక ప్రత్యేక శాస్త్రంగా ఆవిర్భవించింది. పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి విప్లవాలతో సమాజశా'స్త్రం నూతన శాస్త్రంగా ఆవిర్భవించినది.

**1.2.10. పారిశ్రామిక విప్లవం :** ఇది ఎన్నో మార్పులను తెచ్చింది. సామాజిక సంబంధాలనే మార్చి వేసింది. మానవ సంబంధాల పాత నమూనాలను ధ్వంసం చేసింది. పల్లె ప్రజలు బస్తీలకు ఎగబ్రాకారు. రైతులు కూలీలయ్యారు. పల్లెలు బస్తీలయ్యాయి. దీనితో భౌతిక స్థాయిలోను, సామాజిక స్టాయిలోను ఉత్తమ జీవితాన్ని కావాలని కోరుకొన్నారు. ఈ మార్పులు చదువుకొన్నవారి ఆశలను పెంచాయి. మానవ జీవితాలు ఇంతగా మారిపోతున్నాయంటే నాటి ఐరోపాలో జనానికి నమ్మశక్యం కాకుండా పోయింది. అంతకు ముందున్న సమాజం పటాపంచలై పోతుంటే "అసలు సమాజం అంటే ఏమిటి?'' అది ఎలా మారుతున్నది? దానిని ప్రస్తుతావసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం ఎలా? అనే ప్రశ్నలు మొదటిసారిగా ఉత్పన్నమయ్యాయి. అప్పుడు సమాజాన్ని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని తట్టింది. సామాజిక శాస్త్రవేత్తలు కుటుంబం, వర్గం, సముదాయం, సంఘం మొదలైన వాటిని గురించి ఆలోచించారు.

**1.2.11. ఫ్రెంచి విప్లవం :** (ఫ్రెంచి విప్లవానికి భౌతిక కారణం జ్ఞానయుగం (Age of Enlightenment) ఇది సంప్రదాయిక విధానాలను భంగపరచినది. విప్లవంతో విద్య ప్రాముఖ్యాన్ని వహించినది. ఆస్తి కుటుంబానికి చెందినది కాదనీ, వ్యక్తికి చెందినదనే భావన నిలదొక్కుకున్నది. కుటుంబం మార్పులకు గురైంది. పాత విధానము పోయి స్వేచ్ఛాసమతాభావనలు కుటుంబంలో ప్రవేశించాయి. వాస్తవానికి విప్లవం కుటుంబ బంధాలను బలహీనం చేసినది. దీనితో కుటుంబ ప్రాముఖ్యం తగ్గిపోయి 'వ్యక్తి' ప్రాముఖ్యం పెరిగినది. చర్చి అధికారం దిగజారినది. సామాజిక సంబంధాలు పెళుసుబారాయి. ఈ పరిస్థితులలో సమాజశా(స్త్రం ఒక ప్రత్యేక శాస్త్రంగా ఆవిర్భవించినది. తిరిగి కుటుంబాన్ని నిలబెట్టడం ఎలా అనే ఆలోచన ప్రాతిపదికగా కామ్టెలాంటి వారు తమ దృష్టిని కేంద్రీకరించారు.

## 1.3 ఇరవయ్యో శతాబ్ది సమాజశాస్త్రం - నిర్వచనము :

పందొమ్మిదో శతాబ్దిలో దిగజారిన పరిస్థితులకు ప్రతిస్పందనగా సమాజశా'స్త్రం ఆవిర్భవించినప్పటికీ, అది ఇరవయ్యో శతాబ్దంలోనే బాగా అభివృద్ధి చెంది ప్రత్యేక శాస్త్రంగా నిలదొక్కుకొంది. ఇతర శా'స్త్రాలలాగే ఇదీ తన పరిశీలనా విధానాలను మెరుగుపరచుకొంది. విషయసేకరణ, విశ్లేషణ విధానాలను శాస్త్రీయం చేసింది. ఈనాడు ఇందులో రాజనీతి సమాజశా'స్త్రం, (గ్రామీణ, నగర సమాజశా'స్త్రాలు, సామాజిక గతిశీలత నేర, పారిశ్రామిక, మత, విద్యా సమాజశా'స్త్రాలు, సామాజిక జనాభా శాస్తం, సామాజిక ఉద్యమాలు, ప్రణాళికలు మొదలైన ఎన్నో విభాగాలు ఉన్నాయి.

ఒకప్పుడు సామాజికతత్వం (Social Philosophy) గా చరిత్ర తత్వం (Philosophy of history) గా పరిగణింపబడిన సమాజశాస్త్రం పందొమ్మిదో శతాబ్దంలో ఒక ప్రత్యేక శాస్త్రంగా ఆవిర్భవించిందని తెలుసుకొన్నాం. అంతేకాదు, ఫ్రాన్స్ దేశీయుడైన ఆగస్ట్ కామ్టె దీని 'పిత' అని గూడ చెప్పుకొన్నాము. అసలు 1839లో "సోషియాలజీ అనే పదాన్ని "సోషియస్'' (సహచరుడు) అనే లాటిన్ పదాన్ని "లోగోస్'' (శాస్త్రం) అనే గ్రీకు పదాన్ని కలిపి తయారు చేశాడు. దీనికి సమానార్థకంగా మనం తెలుగులో "సమాజశా'స్త్రం'' అనే పదాన్ని ఉపయోగిస్తున్నాము. కనుక సోషియాలజీ అంటే సమాజాన్ని అధ్యయనం చేసే శాస్త్రం అవుతుంది. దీనికే జాన్ స్టూవర్ట్‌మిల్ అనే 19వ శతాబ్ది దార్శనికుడు ఇతోలజీ (Ethology) అనే పదాన్ని ఉపయోగించాడు. అయితే హెర్బర్ట్ స్పెన్సర్ సమాజానికి సంబంధించిన విషయాలను క్రమబద్ధమైన అధ్యయనానికి గురిచేస్తూ 'సోషియాలజీ' అనే పదాన్ని వాడాడు. ఆ విధంగా 'సోషియాలజీ' అనే పదమే తరువాత వారికి అనుసరణీయమైనది.

'సమాజశాస్త్రం అంటే ఏమిటి?'' అనే విషయాన్ని అర్థం చేసుకోవాలంటే సమాజ శాస్త్రాన్ని నిర్వచించాలి. సమాజశా'స్త్రాన్ని నిర్వచించడం అంత తేలికకాదు. దీనికి ఎందరో ఎన్నో నిర్వచనాలను ఇచ్చారు. ఏ ఒక్క నిర్వచనాన్ని అందరూ అంగీకరించలేదు. ఎంత మంది సమాజ శాస్త్ర వేత్తలున్నారో, వాస్తవానికి అన్ని నిర్వచనాలున్నాయి. అందువలన ముఖ్యమైన కొన్ని నిర్వచనాలను ఇచ్చి, వాటిల్లో ఉన్న సామాన్య విషయాలను పరిశీలిద్దాము.

"సామాజిక సంబంధాలకు సంబంధించిన శాస్త్రీయ విజ్ఞానమే సమాజశాస్త్రం'' అని క్యూబర్ (Cuber) నిర్వచించాడు. సమాజశ్శాస్త్రంమానవుని ఒక జీవిగా కాక, ఇతర మానవుల తోడి పరస్పర చర్యతో పాలుపంచుకొనే మనిషిగా పరిగణిస్తుంది. అంతేగాని దానికి అతడు సాధించిన విజయాలతో నిమిత్తం లేదు. అతడి చరిత్రతో పనిలేదు. అతడికి ఇతరుల మధ్య ఉన్న సంబంధాలతోనే దానికి ఉన్న పని అంతా.

గిలిన్, గిలిన్ అనేవారు, సమాజశాస్త్రాన్ని విస్తృతార్థంలో నిర్వచించాలంటే "ప్రాణులు కలిసి జీవిస్తున్నకారణంగా అందులోనుండి జనించిన 'పరస్పర చర్యల'' అధ్యయనంగా దానిని వర్ణించాలి'' అన్నారు. మానవులు కలిసి జీవిస్తున్నప్పుడు పరస్పరం సంబంధాలు ఏర్పరచుకొంటారు. ఈ పరస్పర సంబంధాల ద్వారా మానవులు ప్రభావితులవుతారు. అలా ప్రభావితులైన 'ప్రవర్తననే సామాజిక ప్రవర్తన అంటారు. ఆ ప్రవర్తన సమాజశా'స్త్ర అధ్యయన విషయం అవుతుంది.

కొందరు సమాజశా'స్త్రాన్ని, "సామాజిక జీవనాన్ని అధ్యయనం 'చేసే శాస్త్రమనీ, సామాజిక దృగ్విషయశాస్త్రమనీ ఉమ్మడి ప్రవర్తనాధ్యయమనీ, సామాజిక సంబంధాల అధ్యయనమనీ, ఇతర మానవులతో సంబంధిత మానవునిగా మనిషిని అధ్యయనం చేసే శాస్త్రమనీ, సామాజిక చర్యలు వాటి మధ్య ఉండే అంతస్సంబంధాల అధ్యయనమనీ'' చెప్పారు.

చాలామంది చెప్పిన నిర్వచనాల కంటె మారిస్ జిన్స్‌బర్గ్, నిర్వచనం చాలా వరకు సంతృప్తికరంగా ఉంటుంది. అతడు సమాజశాస్త్రాన్ని ఇలా నిర్వచించాడు: "మానవ పరస్పర చర్యలను, అంతస్సంబంధాలను, వాటి పరిస్థితులను, పర్యవసానాలను అధ్యయనం చేసే శాస్త్రమే సమాజ శాస్త్రం.'' సమాజశాస్త్రం ముఖ్యంగా సమూహంలోని వ్యక్తి జీవితాన్ని అధ్యయనం చేస్తుంది. ఎందుకంటే సామాజిక 'పరస్పర చర్య'' సమూహాల్లోనే జరుగుతుంది. అనేక రూపాల సామాజిక సంబంధాలను సృష్టించుకొనే శక్తి ఒక్క మానవునికే ఉంది. ఈ సంబంధాలే అతడిని సమాఖింలో నివసించడానికి ఆయత్తం చేస్తాయి. సమాజశా'స్త్రం, సంబంధాలను సృష్టించుకొనే ఈ శక్తి పైనే కేంద్రీకరిస్తుంది. ముఖ్యంగా మొత్తం మీద తేలింది ఏమంటే సమాజశాస్తం సమాజాన్ని అధ్యయనం చేస్తుందనీ, సమాజం అంటే "మనుషుల రాశి'' కాదనీ, వారి మధ్య "సంబంధాల అల్లిక'' అని అర్థం చేసుకోవాలి.

మనం చెప్పిన నిర్వ్వచనాలలో ముఖ్యమైన రెండు పదాలున్నాయి. అవి (1) పరస్పర చర్య (2) సామాజిక సంబంధం. ఈ రెండింటిని గురించిన అవగాహన అవసరం.

## 1.4 సామాజిక పరస్పర చర్య (Social Interaction) :

ఇతరుల చర్యలకు ప్రతిస్పందించే ప్రక్రియయే పరస్పర చర్య, ఉదాహరణకు ఒక మనిషికి మరోమనిషి ఎదురైనప్పుడు మొదటివాడు ప్రక్కకు తప్పుకొని రెండోవానికి దారి ఇచ్చాడనుకోండి. అక్కడ పరస్పర చర్య జరిగినట్లే. అంటే ఒకరి ప్రవర్తన రెండవవారిని ప్రభావితం చేసిందన్న మాట. అలా ప్రభావితం చేయడంవల్లనే రెండోవాని ప్రవర్తనలో మార్పు వచ్చింది. అంటే ఒకరి ప్రవర్తన రెండవవారి ప్రవర్తనను పరిగణనలోకి తీసుకొని తగువిధంగా తన (ప్రవర్తనను 'మార్చుకొంటాడు. ఇదే పరస్పర చర్య.

మరో ఉదాహరణ : గురువుగారు క్లాసులోకి ప్రవేశించగానే పిల్లలు లేచి నిలబడతారు. అంటే "గురువుగారు క్లాసులోకి రావడం'' అనే ప్రవర్తన (ఉద్దీపన) పిల్లలను ప్రభావితం చేయగా వారు లేచి నిలబడతారు (ప్రతిస్పందన). ఆ తరువాత 'పిల్లలు నిలబడడం' అనే ప్రతిస్పందన గురువుగారు చేసే ప్రతిస్పందన అవుతుంది. ఈ విధంగా ఒకరి ప్రవర్తన మరొకరికి ఉద్దీపన ఆ మరొకరి ప్రతిస్పందన మొదటి వారికి ఉద్దీపనం అవుతుంది. ఈ ఉద్దీపన ప్రతిస్పందన ప్రవర్తనే పరస్పర చర్య అవుతుంది.

## 1.5. సామాజిక సంబంధము : (Social Relationship) :

%పరస్పర చర్య (క్రమ పద్ధతిలో జరిగి అది ఒక నిర్దిష్టరూపం తీసుకొంటే అది సామాజిక సంబంధం అవుతుంది. వ్యక్తుల మధ్య 'క్రమబద్ధ పరస్పర చర్య ఒక నిర్దిష్ట క్రమబద్ధ నమూనా రూపాన్ని తీసుకొని "తల్లీబిడ్డల సంబంధం'' అవుతుంది. అలాగే మిత్రత్వ సంబంధాలు, సోదర సంబంధాలు.

## 1.6. సారాంశము :

మానవుడు సమాజాల్లో నివసిస్తాడు. ఇతరులతో సంబంధాలు ఏర్పరచుకొంటాడు. ఆ సంబంధాలను అధ్యయనం చేయడమే సమాజశాస్త్రం చేసే పని. ఈ సమాజశాస్త్రం ఒక విధంగా ప్లేటోతో ప్రారంభమై సమాజశాస్త్ర పిత అయిన ఆగస్ట్ కామ్టెతో వేగం పుంజుకొని, స్పెన్సర్, వార్డ్ డర్క్‌హైమ్‌ల చేతుల్లో నిరిష్ట రూపాన్ని సంతరించుకొని, పారిశ్రామిక, ఫ్రెంచి విప్లవాలతో ప్రభావితమై పందొమ్మిదో శతాబ్దికి అది ఒక ప్రత్యేక నిర్దిష్ట శాస్త్రంగా ఆవిర్భవించింది.

సమాజశాస్త్రం సమాజాన్ని అధ్యయనం చేస్తుంది. కాని సమాజం అంటే 'మానవరాశి' కాదు. వారి మధ్య సంబంధాలు. ఆ సంబంధాల అల్లిక సమాజం. అటువంటి సమాజాన్ని అధ్యయనం చేసేదే సమాజ శాస్త్రం.

## 1.7 పారిభాషిక పదములు :

1. పరస్పర చర్య : Interaction
2. సామాజిక వాస్తవం : Social fact

## ప్రశ్నలు :

1. సమాజ శాస్త్రాన్ని నిర్వచించి, వివరించుము.
2. సమాజశాస్త్రం ఒక ప్రత్యేక శాస్త్రంగా ఎలా పరిణమించిందో వివరించుదుము.
3. సమాజశాస్త్ర ఆవిర్భావమును వివరిరచుము.
4. సమాజశాసస్త్ర పుట్టు పూర్వోత్తరాలను వివరించుము

## 1. క్లుప్తంగా సమాధానాలు వ్రాయండి (Short Notes)

ఎ) ఆగస్టుకామ్టె

బి) హెర్బర్ట్ స్పెన్సర్

సి) పారిశ్రామిక విప్లవం

డి.) ఫ్రెంచి విప్లవం

రచయిత

**ఎ. వెంకటేశ్వరరెడ్డి**

పాఠం - 2

# సమాజశాస్త్ర స్వభావం - పరిధి

## (SOCIOLOGY - NATURE AND SCOPRE)


2.0 లక్ష్యం

2.1 సమాజశాస్త్ర స్వభావము ?

2.2 సమాజశాస్త్ర పరిధి - ప్రాముఖ్యత.

2.3 సమాజశాస్త్ర క్షేత్రం

2.4 సారాంశము


### 2.0 లక్ష్యం :

ఒకటో పాఠంలో సమాజశాస్త్రం సమాజాన్ని అంటే సామాజిక సంబంధాలను అధ్యయనం చేస్తుందని చెప్పుకొన్నాం. ఈ పాఠంలో ఆ సామాజిక సంబంధాల స్వభావాన్ని పరిధిని అధ్యయనం చేస్తాం.

2.1. సమాజశాస్త్ర స్వభావం : ఎ) సమాజశాస్త్రానికి తనదైన పాఠ్య విషయం తనకు ఉంది. కాని దీనిని కొంతమంది విమర్శించారు. సమాజశాసస్త్రానికి ప్రత్యేకంగా అధ్యయన విషయమంటూ ఒకటి లేదని అది ఆ శాస్త్రం నుంచి కొంత, ఈ శాస్త్రం నుంచి కొంత గ్రహిస్తుందని, ఆర్థికశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రం మొదలైనవి విశిష్టశాస్త్రాలని. సమాజశాస్త్రం చేసేదంతా వాటినుంచి సంగ్రహించడమే అని అన్నారు.

కాని ఈ విమర్శ సరైనది కాదు. ఎందుకంటే, సమాజ శాస్త్రం ఈనాడు ఒక ప్రత్యేక శాస్త్రంగా నిలబడడమే కాక, అది ఇతర అన్ని సాంఘిక శాస్త్రాలకు “తల్లి (మాతృక వంటిది) అని పిలువదగిన స్థాయిని ఆర్జించింది. ఇది కేవలం కలగూర గంప కాదు. సమాజశాస్త్రం పరిశీలించే విషయాలను ఏ ఇతరశాస్త్రమూ పరిశీలించడం లేదు. ఉదాహరణకు సామాజిక సంస్థలైన ‘కుటుంబం’, ‘ఆస్తి, ‘మతం’, ‘రాజ్యం’ ఆచార వ్యవహారాలను సామాజిక ప్రక్రియలైన పోటీ, ఘర్షణ, విలీనీకరణలాంటి వాటిని, సామాజిక వర్గాలను, సామాజిక పరివర్తనను సామాజిక నియంత్రణను, నేరం, ఆత హత్యలను, బాల నేరాన్ని ఏ ఇతర శా(స్త్రమూ అధ్యయనం చేయడం లేదు. అందువల్ల దీనికి ప్రత్యేక అధ్యయన విషయం లేదనడం తప్పు.

దీని అధ్యయన విషయాన్నంతా మనో విజ్ఞాన శాస్త్రం, ఆర్థిక శాస్తం, మానవశా’స్తం లాంటివి పంచేసుకొన్నాయి. దీనికి మిగిలింది ఏమీ లేదనేది రెండవ విమర్శ. పోనీ వీరి విమర్శే సరైనదను కొన్నా, ఈ శాస్రాలున్నంత మాత్రాన సమాజశా’స్త అవసరం లేకుండా పోదు. ఈ శాస్త్రాలన్నీ ప్రత్యేకాంశాలను పరిశీలిస్తే, మరి ఈ వివిక్త విభిన్న, విశేష విశిష్ట ప్రత్యేకాంశాలను కలిపి జీవితానికి ఒక సమగ్ర, సాధారణ దృక్పధాన్ని ఇచ్చే శాస్తం కావాలికదా! ఆపనిని సమాజశాస్త్రం చేస్తుంది.

ఇక మూడో విమర్శ సమాజశా’స్త్రం వివిధ సాంఘిక శాస్త్రాల నుండి సంగ్రహిస్తుంది అనేది. అసలు ఏ శాస్తం అభివృద్ధి చెందాలన్నా ఇతర శాస్త్రాల నుంచి సంగ్రహించవలసిందే. ఒక శాస్తం రుజువు చేసిన విషయాలను మరోశాస్త్రం తిరిగి రుజువు చేయడం వ్యర్థం. అందువలన కాలాన్ని, ధనాన్ని, శ్రమను పొదుపు చేసుకోవాలంటే ఇతర శాస్త్రాల వినిగమనాలను (Conclusions) ఉపయోగించు కోవాల్సిందే - ఈ విధంగా సంగ్రహించి సంచయనం చేయడం వల్ల వాటిని నూతన దృక్పధంతో చూసి, నూతన వ్యాఖ్యానాలను త్రిపాదించవచ్చు. సమాజశాస్త్రం ఇతర సాంఘిక శాస్త్రాల నుంచి విషయాన్ని గ్రహించినా ఇది వాటికి నూతన ఆకృతిని, అర్థాన్ని కల్పిస్తుంది.

సమాజశాస్త్రానికి దాని పాఠ్య విషయం దానికి ఉంది. అది "సామాజిక జీవితం మొత్తాన్ని'' అధ్యయనం చేస్తుంది. ఆ జీవితం ఆధారపడిన సామాన్య సూత్రాలను ఇది అన్వేషిస్తుంది.

సమాజశాస్త్రం కేవలం విషయాలను అధ్యయనం చేస్తుందే కాని వాటిని ఎలా ఉపయోగించాలనే విషయాన్ని గురించి ఆలోచించదు. సమాజశాస్త్రం మానవ ప్రవర్తన ఆధారపడిన సామాన్య సూత్రాలను అధ్యయనం చేస్తుందే కాని, ఈ సూత్రాలను ఉపయోగించి, సమాజశాస్త్ర వేత్తలు, సామాజిక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించరు. అది వారి లక్ష్యం కాదు. ఇతరులు ఈ సూతత్రాలనే ఉపయోగించి, మానవ సమస్యలను పరిష్కరించిన పరిష్కరించ వచ్చుగాక, ఉదాహరణకు 'నేరసమస్య'నే తీసుకొందాం. సమాజశాస్త్రవేత్త నేరానికి దోహదం చేసేకారణాలైన పేదరికం, హీనసంస్కృతి, కుటుంబ విచ్ఛిత్తి లాంటి కారణాలను విశ్లేషించి సూత్రాలను తయారుచేస్తాడు. అంతవరకే, ఈ రాన్ని ఎలా నిరోధించాలని, ఎలా తగ్గించాలనే అనుప్రయుక్త ప్రశ్నలను వేయడు, వాటి జోలికిపోడు. ఇతరులు ఆ జ్ఞానాన్ని ఉపయోగించి సమాజంలో నేరాన్ని అరికట్టవచ్చు. ఈ శాస్త్రం అనుభవికం, అనుభవికం - అంటే ఈ శాస్తం మానవ అనుభవంలోకి వచ్చే అంశాల మీద ఆధారపడుతుంది. అందుకని దీనిని మనం శాస్త్రంగా భావించవచ్చు.

ఏ విషయం అయినా అనుభవ సాధ్యమైతేనే పరిశీలించగలం. పరిశీలించినప్పుడే సమస్య ఉత్పన్నమవుతుంది. అప్పుడే ఆ సమస్యకు వివరణ ఇవ్వగలుగుతాం. ఈ వివరణలను ఇతర శాస్త్రజ్ఞులు తమ నిశిత వస్తుగత (Objective) దృష్టికి గురిచేసి నిగ్గుదేలుస్తారు. అంటే ప్రపంచాన్ని అనుభవికంగా చూడడం. దాని మీద ఒక 'ప్రాక్కల్పనను చేయడం, ఆ ఫలితాలను రుజువుకు పెట్టడం జరుగుతుంది. ఇదే శాస్రీయ విధానం. ఈ విధానాన్నే సమాజశాస్త్రం అవలంభిస్తుంది కనుక ఇది శాస్త్రమే (Science). ఆ తరువాత ఇలాంటి అనేక పరిశీలనలను జరిపి, సాధారణీకరణాలు (Generalisations) చేస్తుంది.

సమాజశాస్త్రం విషయాన్ని "ఉండాల్సినట్టు'' (as it ought to be గాక దాన్ని ఉన్నట్టు (as it is) అధ్యయనం చేస్తుంది. "ఉండాల్సినట్టు'' అధ్యయనం చేయడం అంటే మనస్సులో ఒక ప్రమాణాన్ని పెట్టుకొని, ఆ ప్రమాణానుగుణంగా విషయాన్ని అధ్యయనం చేయడం. ఉదాహరణకు తర్కశా'స్త్రం "ప్రామాణికాసూచన'' ను దృష్టిలో పెట్టుకొని విషయాన్ని పరిశీలిస్తుంది. ఆ 'ప్రామాణికొలైన ఆలోచనలను వదిలివేస్తుంది. "ఉన్నదానిని ఉన్నట్టుగా'' అంటే "యథాతథంగా'' అధ్యయనం చేయడం అంటే ఒక విషయాన్ని అధ్యయనం చేసేటప్పుడు అది ఎలా ఉందో అలాగే అధ్యయనం చేస్తారు తప్ప, మరొక వెలుపలి ప్రమాణాన్ని దృష్టిలో పెట్టుకొని అధ్యయనం చేయం. ఉదాహరణకు భౌతిక పదార్థాలను అధ్యయనం చేసేటప్పుడు అవి ఎలా ఉన్నాయో అలాగే వాటిని అర్థం చేసుకోవాలని 'ప్రయత్నిస్తుందిగాని మరే వెలుపలి ప్రమాణాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశీలించదు.

ఈ శాస్త్రం వినైతికమైంది (a moral) దీనికి విలువలతో పనిలేదు. సమాజశా'స్త్రానికి విలువలతో సంబంధం లేదూ అంటే అర్థం మానవ విలువలను అధ్యయనం చేసేటప్పుడు అవి సరైన వైనా, కాక పోయినా ఒకే దృష్టితోచూస్తుంది. మానవుల సంబంధించి విశ్వాసాల మంచి, చెడులతో దానికి పనిలేదు. అంటే మంచి విశ్వాసాలైతే అధ్యయనం చేయడం మంచివి కాకపోతే వదిలివేయడం అనే ప్రసక్తి లేదు. అన్నిరకాల విలువలను, విశ్వాసాలకు "తటస్టం''గా చూస్తుంది. మరో విషయం ఏమంటే శాస్త్రజ్ఞుడు తన స్వంత విలువలను విషయాలకు ఆపాదించి, అధ్యయనం చేయడు.

సమాజశాస్త్రం విషయాన్ని సమాజ కోణం నుంచి అధ్యయనం చేస్తుంది. సమస్యలన్ని మానవ పరస్పర చర్యలను, సంబంధాలను సామాజిక దృక్కోణం నుంచి పరిశీలించే ఒక విధానాన్ని ఈ శాస్త్రం పెంపొందించుకొంది. ఉదాహరణకు ఆత్మ హత్యకు కారణం మామూలుగా వైయుక్తకమని భావిస్తాము. మానసిక, మూర్తి మత్వకారణాల ద్వారా దానిని మనం వివరిస్తాం. కాని దీనిని డర్క్‌హైమ్ అంగీకరించక, సామాజిక కారణాల ఫలితంగా ఆత్మ హత్యలు పెరగడం, తరగడం జరుగుతుందని రుజువు చేశాడు. యుద్ధానంతరం

ఐరోపాలో, విప్లవానంతరం ఇంగ్లాండ్‌లో ఆత్మహత్యల సంఖ్య పెరిగింది. దీనిని వైయక్తిక కారణాలతో ఎలా వివరిస్తారు. అలాగే కాథలిక్కులలో కంటె. ప్రొటెస్టంట్‌లలో ఆత్మ హత్యలు ఎక్కువని రుజువు చేశాడు.

## 2.2. పరిధి - ప్రాముఖ్యత

సమాజ శాస్త్ర పరిధిని ఈ క్రింది రెండు దృక్పథాలలో పేర్కొనవచ్చును.

ఎ) విశిష్ట లేదా ఆకృతిక (Formal) సంప్రదాయం

బి) సంశ్లిష్ట (Stuthetic) సంప్రదాయం.

విస్తృతార్థంలో చెబితే, సమాజశాస్త్రం మానవ పరస్పర చర్యలను, పరస్పర సంబంధాలను, వాటి పరిస్థితులను పర్యవసాలను మొత్తంగా అధ్యయనం చేస్తుందని చెప్పవచ్చు. సమాజంలో "మనిషి జీవితం' మొత్తం దీని క్రిందకు వస్తుంది. అంటే మనిషి క్రియాశీలంగా మనిషి - మనిషి మధ్య సంబంధాలను నిర్దేశించే నియమాలు, విశ్వాసం, విజ్ఞానం, శక్తి యుక్తులు అలవాట్లు - అన్నీ దీని క్రిందికే వన్న...ఇంత బరువును తలకెత్తు కొంటే, ఏ విజ్ఞాన శాస్త్రం గూడా కొంచెం గూడ ప్రగతిని సాధించలేదు. మరి ఇంత విషయాన్ని పరిమితం చేయడం ఎలా?

దీనికి రెండు వర్గాల వారు రెండు రకాల సమాధానాలు చెప్పారు. పరిధిని గురించి రెండు దృక్పథాలు ఏర్పడ్డాయి. ఒక వర్గానికి జర్మన్ సమాజశాసస్త్ర వేత్త సిమెల్ (Simmel) అతని అనుచరులు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరు సమాజశా(స్త్రాన్ని ఇతర సాంఘిక అధ్యయన శాఖల నుంచి స్పష్టంగా విడగొట్టాలనీ, అది కేవలం నిర్దిష్ట మానవ సంబంధాల కొన్ని పక్షాలను మాత్రమే అన్వేషించాలనీ చెప్పారు. రెండో వర్గం సామాజిక పరిశోధన చాలా విస్తృతమైందనీ, దానిని పరిమితించకపోతే కొంచెం ప్రగతి గూడా సాధ్యం కాదనీ భావిస్తుంది. అందువల్ల ప్రగతి సాధించాలంటే, విశిష్టీకరణం (Specialisation) శ్రమ విభజన (Division of labour) ఉండి తీరాలన్నారు. అలా అంటూనే వీరు మరో విషయాన్ని నొక్కి చెప్పారు. ఆర్థికశాస్త్రం, మానవశాస్త్రం, రాజనీతి శాస్త్రం లాంటి ప్రత్యేక సాంఘిక శాస్త్రాలు కాక అదనంగా సాధారణ సామాజిక శాస్త్రం (General Social Science) - అంటే సమాజశాస్త్రం (Sociology) ఆవశ్యకత ఉందనీ, ఇది మిగతా సాంఘికశా'స్త్రాల ఫలితాలను సమన్వయం చేసి, ఏ ఇతర శాస్త్రం చేపట్టని అతి సాధారణ సామాజిక జీవన పరిస్థితులను అధ్యయనం చేయాలన్నారు.

ఈ విధంగా సమాజశాస్తం ఒక విస్పష్ట నిర్వచిత విశిష్ట శాస్తమనే వాదానికి, కాదు అది అన్ని సాంఘిక అధ్యయనాల 'సంక్షిష్ట సమాహారం' అనే వాదానికి అనుచర వర్గాలున్నాయి.

**2.2.1. ఆకృతిక వాదం (Formal School) లేదా విశిష్టశాస్త్రం :** ఈ వాదం అనేక దారులు తొక్కింది. మనం ఇక్కడ అతి ముఖ్యమైన దానినే ఇక్కడ పరిశీలిద్దాము. సిమెల్ (Simmel) సమాజశా'స్తం, సంబంధాల ఆకృతి (Formal), విషయం (Content) ల మధ్య తేడాను గుర్తించడం పై ఆధారపడి ఉంది. అంటే ఇతడు సంబంధాల 'ఆకృతుల'నే అధ్యయనం చేయాలంటాడు. అందుకని ఈ. వాదాన్ని ఆకృతిక సంప్రదాయం' (Formal School) అని గూడా అంటారు. ఇతడి వాదాన్ని అర్థం చేసుకోవడోనికి మనం ముందు "ఆకృతి' 'విషయం'" ల మధ్య తేడాను తెలుసుకొని దానిని సామాజిక సంబంధాలకు అన్వయించాలి.

ప్రపంచంలో ప్రతి వస్తువుకు ఒక 'ఆకృతి' (Formal) "విషయం'' (Content) ఉంటుంది. ఉదాహరణకు ఒక ఖడ్గాన్ని తీసుకోండి. ఈ ఖడ్గానికి ఒక 'ఆకారం (ఆకృతి) అంటే 'ఖడ్గాకారం' ఉంది. అలాగే ఇది ఒక పదార్థంతో చేయబడింది. ఈ పదార్థమే "విషయం'' (Content) ఇదే 'ఖడ్గాకృతి'ని ఇనుము, రాగి, ఇత్తడి లాంటి పదార్థాలతో చేయవచ్చు. అటువంటప్పుడు 'విషయం'

మారుతుంది గాని, ఆకృతి మారలేదు. ఈ విశ్లేషణను మనస్సులో ఉంచుకొని మనం సామాజిక సంబంధాలను పరిశీలిద్దాం. ప్రతి సామాఖిక సంబంధానికి గూడా ఒక "ఆకారం' (ఆకృతి) ఉంటుంది. ఇద్దరు అపరిచిత వ్యక్తులు తారసపడితే చర్య "బౌద్దేశికం' (intentional) కాదు కనుక ఆ పరస్పర చర్య సామాజిక ప్రవర్తన క్రిందికి రాదు. కాని ఆ తరువాత వారిద్దరు ఒకరికొకరు క్షమాపణలు చెప్పుకోవడం, లేదా ఒకరి నొకరు దూషించుకోవడంలాంటి జౌద్దేశిక పరస్పర చర్యలు సామాజిక ప్రవర్తన క్రిందకు వస్తాయి. ఈ రకమైన ప్రవర్తనల ఆకృత్లీ, సంభావ్యతలకు సంబంధించినదే సమాజశాస్త్రం. వీటికి సంబంధించిన సాధారణీకరణలే సమాజశాస్త్ర నియమాలు (Laws)

ఈ వాదం ప్రకారం సమాజశాస్త్రం సామాజిక సంబంధాలను మాత్రమే - (వాటిని ప్రత్యేకంగా) - అధ్యయనం చేయవలసి వుంటుంది. ఇలా అధ్యయనం చేయవలసిన అవసరాన్ని ఎవరూ కాదనరు. మరి సామాజిక సంబంధాలను కేవలం ఇలా అమూర్తభావనలుగా ఎంచి అధ్యయనం చేస్తే దానివల్ల ఉపయోగం ఏమిటి? ఉదాహరణకు పోటీని ఆర్థిక, రాజకీయ మొదలైన రంగాల నుంచి విడగొట్టి, వాటికి దూరంగా అధ్యయనం చేయడం వల్ల ఉపయోగం లేదు. అంతేకాదు, ఏ "ఆకృతి' అయినా కొంత వరకు దాని 'విషయం', మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 'విధేయత' అనేది కుటుంబంలో ఒకరకంగా ఉంటే, రాజ్యంలో మరో విధంగా ఉంటుంది. రెండూ విధేయతలే. కాని రెండింటి మధ్య తేడా ఉంది. అందువల్ల సమాజశా'స్త్రం విస్తృతార్థంలో సామాన్యంగా. ఇటువంటి సామాజిక సంబంధాల అధ్యయనం చేస్తూనే, ఈ సామాజిక సంబంధాలకు సంబంధించిన ప్రత్యేక సమాజశాస్త్రాల (Special Sociologies) ను కలుపుకోవాలి.

**2.2.2** సంశ్లిష్ట లేదా సాధారణ సమాజశాస్త్రం **(Synthetic or general sociology) :** సమాజం ఒక జాతి అయినా కాకపోయినా, దాని స్వభావంలో కొంత వ్యవస్థీకృత లక్షణం ఉంది. ఈ లక్షణం ఉన్నప్పుడు వ్యవస్థలో ఏదైనా ఒక భాగం కొంచెం మార్పు వస్తే, ఆ మార్పు ఎ ప్రభావం మొత్తం మీద పడుతుంది. ఈ కారణంగా సమాజాన్ని ఒక మొత్తంగా (Whole) భావించి అధ్యయనం చేయాలంటుంది. ఈ వాదం విశిష్ట శాస్త్రజ్ఞులు కేవలం తమ శాఖలనే ప్రత్యేకంగా అధ్యయనం చేయడం వలన వారికి సమ(గ్ర దృక్పథం, అవగాహన కొరవడతాయి. అందువల్ల సంక్లిష్ట లేదా సాధారణ సమాజశా'స్త ఆవశ్యకత ఉంది. ఈ దృక్పథం ఫ్రాన్స్‌కు చెందిన డర్క్ హైమ్, ఇంగ్లాండ్‌కు చెందినహాబ్‌హౌస్‌ల దృక్పథాలకు అనుగుణంగా వుంది.

డర్క్ హైమ్, ప్రకారం సమాజశాస్త్రంలో మూడు ముఖ్యమైన విభాగాలుంటాయి. అవి 1) సమాజ శరీర నిర్మాణ శాస్త్రం (Social Morphology) 2) సమాజ శరీర ధర్మ ప్రకార్య క్రమ శాస్త్రం (Social Physiology) 3) సామాన్య సమాజ శాస్త్రం (General Sociology). మొదటిదైన సమాజ శరీర నిర్మిత శాస్త్ర విభాగం - ప్రజా జీవనానికి వారుండే ప్రదేశానికి మధ్య సంబంధాన్ని, దానికి సామాజిక వ్యవస్థాపనానికి మధ్య సంబంధాన్ని, జనాభా సమస్యలను (జనసాంద్రత, పంపిణీలు) అధ్యయనం చేస్తుంది. రెండవదైన శరీర ధర్మ శాస్త్రం చాలా సంక్లిష్టమైంది. దీనిని మత సామాజిక శాస్త్రం, నీతి సమాజ శాస్త్రం, న్యాయ సమాజశా'స్త్రం, ఆర్థిక సమాజ శాస్త్రం, భాషా సమాజ శాస్త్రాలుగా విడగొట్టాలి. ఇవన్నీ వాటి వాటి విషయాలను ప్రత్యేకంగా అధ్యయనం చేసేవే. ఇక మరి మూడోదైన సామాన్య సమాజశా'స్త్రం చేసే పని ఏమిటంటే, ఈ ప్రత్యేక శాస్త్రాలు ప్రతిపాదించిన, కనుగొన్న విషయాలను సమన్వయం చేసి, అవి అన్నీ ఒక సామాన్య సమాజ నియమానికి ఉదాహరణలేమో చూడవలసి ఉంటుంది. విశ్లేషణ, విశిష్టీకరణం (Specialisation) ల ద్వారా లభించిన విషయాల వాస్తవికతల పై ఆధారపడి సంక్లిష్టిత (Synthisim) విలువ ఆధారపడి ఉంటుందని అతడు భావించాడు.

హాబ్‌హౌస్ దృక్పథం ప్రాధమికంగా డర్క్‌హైమ్ దృక్పథంతో ఏకీభవిస్తుంది. అతడి ఉద్దేశంలో సమాజశాస్త్రం అనేది అనేక సాంఘికాధ్యయనాల సమాహారం. కాని సమాజశా(స్త్రం వెంటనే చెయ్యాల్సిన పని ద్వివిధంగా ఉందన్నాడు. మొదటిగా సమాజశాస్త్రవేత్త ఒక 'స్పెషలిస్టుగా, సామాజిక క్షేత్రంలోని తన ప్రత్యేక విభాగాన్ని అధ్యయనం చేయాలి. రెండవది, అతడు, అంతిమ సంక్లిష్టతకు

దారి తీసేట్టుగా రంగాన్ని తయారు చెయ్యాలి. ఈ రంగాన్ని తయారు చేయడానికి అతడు, అటువంటి సంక్లిష్టతను రూపొందించే కేంద్రీయ భావనల (Central Conceptions) తర్కించి, సామాజ సంబంధాల సామాన్యశీల లక్షణాన్ని విశ్లేషించి, స్థిర, చల కారకాలను పరిశీలించి సామాజికాభివృద్ధి పరిస్థితులను స్వభావాన్ని అధ్యయనం చేయాలి.

ఇంతవరకు మనం చర్చించిన ఆకృతిక సంప్రదాయం, సంక్లిష్ట సంప్రదాయాల మధ్య పై వైరుధ్యం కనిపించినా, వాస్తవానికి ఈ రెండు వాదాల మధ్య అటువంటిదేమీ లేదు. 'విషయాన్ని' వదిలేసి ఆకృతులను మాత్రమే అధ్యయనం చేసినా వాటి ఫలితాలను రుజువు చేసుకోవడానికి 'విషయాల' దగ్గరకు పోవలసిందే. వీటిని సాధించిన వారు విశిష్ట వాదులే. అదే విధంగా మనచేత సామాన్య సమాజశా'స్త్రంగా పిలువబడేది కేవలం రక్తమాంసాలు లేని దానిగా ఉండి పోవడానికి వీలు లేదు. దాని 'పస'ను నిరూపించుకోవడానికి సామాజిక సంస్థలలో, మానవశా'స్త్రంలో, చరిత్రతో జోడించి చూడాలి. కనుక సంశ్లిష్టత, విశిష్టతలు - రెండూ అవసరమే. ఈ సందర్భంలో సమాజశాస్త్రాన్ని మనం జీవశాస్తంతో పోల్చవచ్చు. జీవశాస్త్రం అనేక శాస్త్రాల సమాహారమే అయినప్పటికీ, జీవశాస్త్రం అనావశ్యకమని ఎవరూ అనలేరు. సామాన్య స్థమాజశాస్త్రమూ అంతే. ఈ అర్థంలో సామాన్య సమాజశా'స్తం అన్ని సమాజశా'స్త్ర శాఖల సమాహారం అవుతుంది. మరో అర్థంలో అది ఒక ప్రత్యేక శాస్తం అవుతుంది. ప్రత్యేక శాస్త్రంగా అది ఇతర శాఖల మధ్య సంబంధాలను కనుగొని, సామాజిక సంబంధాల సామాన్య శీలాన్ని తెలియ జేస్తుంది.

## 2.3. సమాజశాస్త్ర క్షేత్రం

సమాజశాస్త్రం మొత్తం మీద సామాజిక సంబంధాల మీదనే తన దృష్టిని కేంద్రీకరిస్తుంది. ముఖ్యంగా వ్యవస్థీకృతమైన సంబంధాలను పరిగణనలోకి తీసుకొంటుంది. వ్యవస్థీకృత సంబంధాలంటే సంస్థల, సంఘాల, సమూహాల, సముదాయాల లోని సంబంధాలు. వీటిని పరిశీలించి వీటి వెనుక ఏమైన సూత్రాలు ఇమిడి ఉన్నాయేమో చూస్తుంది.

సామాజిక జీవనం విస్తృతమైంది. దీనికి అనేక ముఖాలున్నాయి. ఉదాహరణకు ఆర్థిక, రాజకీయ, మత, నైతికరంగాలన్నీ సమాజ జీవనానికి ఉన్న ముఖాలే. మరి ఈ ముఖాల మధ్య ఉన్న సంబంధం ఎలాంటిది? ఆ సంబంధాన్ని నిర్ణయించడానికి ఇది ప్రయత్నిస్తుంది.

సమాజం. నిత్యం మార్పుకు లోనవుతుందనేది జగమెరిగిన సత్యం. ఈ పరివర్తనలో సమాజంలోని కొన్ని అంశాలు వేగంగాను, కొన్ని అంశాలు చాలా నెమ్మదిగాను - అంటే అసలు మార్పే లేదన్నంత నెమ్మదిగాను - మారతాయి. ఈ రెండింటిని దృష్టిలో ఉంచుకొని అధ్యయనం చేస్తుంది సమాజశాస్త్రం.

సామాజిక సంబంధాలు వ్యక్తుల స్వభావం మీద, ఆ వ్యక్తుల సంబంధాల మీద ఆధారపడి ఉంటాయి. వ్యక్తుల సంబంధాలంటే వ్యక్తికీ-వ్యక్తికీ మధ్య సంబంధాలు కావచ్చు, వ్యక్తుల - సముదాయం మధ్య సంబంధాలు కావచ్చు, వ్యక్తుల - బాహ్య పరిసరం మధ్య సంబంధాలు కావచ్చు. అందువల్ల సమాజశాస్త్రం అటువంటి (ప్రాథమిక అనుభవిక సాధారణీకరణల నుంచి మానసిక, జైవిక సాధారణీకరణలను చేరి, అక్కడ నుంచి విస్పష్టమైన సామాజిక నియమాలను చేరడానికి అన్వేషణ జరుపుతుంది. ఇటువంటి సామాజిక నియమాలు అద్వితీయాలు, అనన్యాలు అయి ఏమాత్రం జీవనాన్ని, మనస్సును నిర్దేశించే నియమాలలోకి అపరివర్తనీయాలు.

## 2.4. సారాంశము : .

సమాజశాస్త్రం ఒక శాస్త్రం. దీనికి తనదైన పాఠ్య విషయం ఉంది. ఇది కేవలం కలగూరగంపకాదు. మానవ ప్రవర్తనను ఇది అధ్యయనం చేస్తుంది. ఇతర శా(స్త్రాలున్నప్పటికీ ఈ శాస్త్ర ఆవశ్యకత ఉంది. దీని ముఖ్య లక్ష్యం మానవ ప్రవర్తన యొక్క సామాజిక కోణాన్ని అర్థం చేసుకోవడం అర్థం చేసుకొని ఆ ప్రవర్తన వెనుక ఏమైనా నియమాలున్నవేమో కనుక్కోవడం. అంతేకాని ఈ

కనుగొన్న నియమాలను (Laws) సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఇది ఉపయోగించదు. ఆ పనిని అనుప్రయుక్త శాస్త్రాలు చేస్తాయి.

సమాజ జీవితాన్ని మొత్తాన్ని అధ్యయనం చేయాలంటే ఒక్క శాస్త్రా సహాయంతో జరిగే పనికాదు. అందుకని విశిష్టీకరణం (Specialisation) అవసరం. దీనికి అనుగుణంగా సామాజిక సంబంధాల ఆకృతులను అధ్యయనం చేయాలన్నారు జార్జి సిమ్మెల్, అతని అనుచర వర్గం. కేవలం ఒక ప్రత్యేకాంశాన్నో, ఒక ప్రత్యేక కోణం నుంచో అధ్యయనం చేస్తే, సమగ్రాకృతిని కోల్పోయే ప్రమాదం ఉంది. ఏ అంశానికా అంశాన్ని విడివిడిగా అధ్యయనం చేస్తే ఆ అంశాల మధ్య సంబంధాలు బహిర్గతం కావు. అందుకని వాటిని కలిపి మొత్తంగా పరిశీలించవలసిన ఆవశ్యకత ఉంది. ఈ ఉద్దేశంతోనే డర్క్ హైమ్ సంప్రదాయానికి చెందిన వారు సంక్లిష్ట సంప్రదాయాన్ని నెలకొల్పారు. అందుకని సమాజశాస్త్రం రెండు దృక్పధాల నుంచి అధ్యయనం చేస్తుంది. సమాజశాస్త్రం మొత్తం మీద సామాజిక సంబంధాలను పరిశీలిస్తుంది. ముఖ్యంగా వ్యవస్థీకృత సంబంధాలను అంటే సంస్థలకు, సమూహాలను అధ్యయనం చేస్తుంది. అలా పరిశీలించి అవి ఏవైన నియమాల మీద ఆధారపడి నడుస్తున్నాయేమో చూసి, ఆ నియమాలకు నిర్దుష్టంగా అభివ్యక్తం చేయ ప్రయత్నిస్తుంది.

**ప్రశ్నలు :**

**I.** 1. సమాజశాస్త్ర స్వభావాన్ని తెలియచేయండి.

**II** 2. సమాజశాస్త్ర పరిధిని తెలియపరుచుము.

**II.** **క్లుప్తంగా సమాధానము వ్రాయుము**

ఎ) సమాజశాస్త్రం ఒక సాధారణ శాస్త్రము

బి) సమాజశాస్త్రం సామాజిక సంబంధాల అధ్యయన శాస్త్రము

సి) సమాజ శాస్త్రము ఒక సంశ్లిష్ట శాస్త్రము.

**ఉపయుక్త గ్రంథాలు**

1. సమాజశాస్త్రం పరిచయం సూత్రాలు (తెలుగు అకాడమీ)
2. Sociology : Monnis Ginsberg
3. The Making of Society : Ed. Bierstedt
4. Sociology : C.N. Sankara Rao

రచయిత

**ఎ. వెంకటేశ్వరరెడ్డి**

పాఠం -3

# సమాజ శాస్త్రానికి ఇతర సాంఘిక శాస్త్రాలకు మధ్య గల సంబంధం

## SOCIOLOGY ITS RELATION WITH OTHER SOCIAL SCIENCES

3.0 లక్ష్యము

3.1 సమాజశాస్త్రం - ఇతర సాంఘిక శాస్త్రాలు

3.2 సమాజశాస్త్రం- సామాజిక మనో విజ్ఞాన శాస్త్రం

3.3 సమాజశాస్త్రం - మానవశాస్త్రం

3.4. సమాజశాస్త్రం - ఆర్థిక శాస్త్రం

3.5 సమాజశాస్త్రం - రాజనీతి శాస్త్రం

3.6. సమాజశాస్త్రం - చరిత్ర

3.7. సారాంశము

### 3.0 లక్ష్యం

ఆర్థిక, మానవ, మానసిక, రాజనీతి శాస్త్రాల లాంటి శాస్త్రాలు మానవ ప్రవర్తనను తమ తమ కోణాలనుంచి అధ్యయనం చేస్తున్నాయి. సమాజశాస్త్రమూ మానవ ప్రవర్తననే అధ్యయనం చేస్తుంది. అన్నీ మానవ ప్రవర్తననే అధ్యయనం చేస్తున్నప్పుడు వాటి మధ్య - ముఖ్యంగా - సమాజశాస్త్రం - ఇతర సాంఘిక శాస్త్రాల మధ్య ఉన్న సంబంధం ఏమిటో పరిశీలించడమే ఈ పాఠం ముఖ్యోద్దేశం.

### 3.1. సమాజశాస్త్రం - ఇతర సాంఘిక శాస్త్రాలు

సమాజశాస్త్రం సామాజిక దృగ్విషయాన్ని అధ్యయనం చేస్తుంది. వివిధ సాంఘిక శా(స్త్రాలు మానవుని సాంఘిక జీవనాన్ని వివిధ కోణాలనుంచి అధ్యయనం చేస్తాయి. అంటే చరిత్ర, మానవశా'స్త్రం, సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం, ఆర్థికశా(స్త్రం, రాజనీతి శాస్త్రం మొదలైనవి అదే సత్యాన్ని - అదే సామాజిక పరిసరాన్ని - వివిధ ముఖాల నుంచి అధ్యయనం చేస్తాయి. మరి సహజంగానే వీటి మధ్య దగ్గర సంబంధం ఉంటుంది. ఈ పరిస్థితులలో సమాజశాస్త్ర విద్యార్థి, తను అభ్యసించే సమాజశాస్త్రం ఏ విధంగా ఇతర సాంఘిక శాస్త్రాల కంటె భిన్నమైందీ, ఏ విధంగా వాటికి సదృశ్యమైంది అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది అంత తేలికైన విషయం కాదు. ఎందుకంటే, కొన్ని సార్లు కొన్ని సాంఘిక శాస్త్రాలు, సమాజ శాస్త్రంతో పాటు ఒకే విషయాన్ని వివిధ స్థాయిలలో అధ్యయనం చేస్తాయి.

ప్రస్తుతం సాంఘికశాస్త్రాల మధ్య 'అంతరధ్యయనం' ఎక్కువైంది. ఒక సాంఘిక శాస్త్రాన్ని అర్థం చేసుకోవడానికి మరొక సాంఘిక శాస్త్రాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇంకా సమాజశాస్త్రం ఇతర సాంఘిక శాస్త్రాల నుంచి ఎన్నో విషయాలను గ్రహించి మళ్ళీ తిరిగి తన సామాజిక విజ్ఞానంతో ఇతర సాంఘిక శాస్త్రాలను సుసంపన్నం చేసింది.

## 3.2. సమాజశాస్త్రం - సామాజిక మనో విజ్ఞాన శాస్త్రము (Social Pshychology)

సమాజశాస్త్రం, మనోవిజ్ఞానశాస్త్రం - రెండూ పరస్పరం దోహదం చేసుకొంటాయి. థౌలస్ మాటల్లో చెప్పాలంటే, మనోవిజ్ఞాన శాస్త్రం మానవ అనుభవాన్ని, మానవ ప్రవర్తనను అధ్యయనం చేస్తుంది. డర్క్‌హైమ్ ప్రకారం, మనోవిజ్ఞాన శాస్తం మానసిక వాస్తవాలను (Psychological facts) ను, సమాజశాస్త్రం సామాజిక వాస్తవాలను (Social facts) అధ్యయనం చేస్తాయి.

**3.2.1.** సామాజిక మనో విజ్ఞాన శాస్త్రం : సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం వ్యక్తికి - సమాజానికి మధ్య వారధి లాంటిది. "వ్యక్తి సమాజంలో ప్రవర్తించే తీరును అధ్యయనం చేసే శాస్త్రమే సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం" అన్నారు శైచ్: క్రచ్‌ఫెల్డ్‌లు. మనిషిని సామాజిక జీవిగా పరిగణించి అతని మానసిక ప్రక్రియలను అధ్యయనం చేస్తుంది. అంతేకాక ఈ శాస్త్రం వ్యక్తి - సమూహం మధ్య సమూహం సమూహాల మధ్య పరస్పర చర్యలను అధ్యయనం చేస్తుంది. వ్యక్తి మూర్తి మత్వం అనేది సామాజిక, సాంస్పతిక కారకాలు, వ్యక్తి ప్రాధమిక శారీరక మానసిక లక్షణాలు పరస్పరచర్య కారణంగా రూపొందుతుందని మనో విజ్ఞాన శాస్తం అంటుంది.

**3.2.2.** రెండు శాస్త్రాలు పరస్పరాధారాలు : మానవ స్వభావాన్ని, ప్రవర్తనను అర్ధం చేసుకోవడానికి సామాజిక మనోవిజ్ఞాన శాస్తం సమాజశాస్త్రం మీద ఆధారపడుతుంది. అలాగే సామాజిక, సాంస్కృతిక లక్షణాలు, వ్యక్తి (ప్రాధమిక శరీరక మానసిక లక్షణాలు పరస్పరచర్య కారణంగా రూపొందుతాయని మనోవిజ్ఞాన శాస్త్రం అంటుంది. స్వభావాన్ని, ప్రవర్తనను అర్ధం చేసుకోవడానికి సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం సమాజశాస్త్రం మీద ఆధారపడుతుంది. అలాగే సమాజశాస్త్ర వేత్తలు సమాజ మనోవిజ్ఞాన శాస్త్రం మీద మానసిక కారణాల విశ్లేషణ కొరకు ఆధారపడుతుంది. ఎందుకంటే, సమాజ నిర్మితిలో వచ్చే మార్పులకు మానసిక కారకాలు దోహదం చేస్తాయనే విషయం వారు గుర్తించారు. అంతేకాదు రెండు శాస్త్రాలు వ్యక్తి వైకల్యం, నేరం, సామాజిక విచ్ఛిన్నం, ప్రచారం, నాయకత్వం, సామాజికీకరణం (Socialisation) సూచన మొదలైన వాటిని కలిసే అధ్యయనం చేయవచ్చు.

ఈ రెండు శాస్త్రాల మధ్య సంబంధాన్ని గురించి చెబుతూ లాపైర్ (Lapiere) ఇలా అన్నాడు. జీవశాస్త్రం, రసాయన శాస్తం ఈ రెండు శాస్తాలకూ జీవ రసాయన శాస్త్రం (Biochemistry) కు మధ్య ఎలాంటి సంబంధం ఉందో. సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రంతో మనోవిజ్ఞాన శాస్త్రం, సమాజశాస్త్రాలకు అలాంటి సంబంధమే ఉంది. మై కైవర్ ఇలా అంటాడు. సమాజశాసస్తానికి ముఖ్యంగా మనో విజ్ఞాన శాస్త్రము ఎలా ప్రత్యేక సహాయాన్ని అందిస్తుందో అలాగే మనోవిజ్ఞాన శాస్త్రానికి సమాజశాస్త్రం ప్రత్యేక సమాచారాన్ని అందిస్తుంది. మర్భి మాటల్లో చేప్పాలంటే, వ్యక్తి సామాజిక సమూహం (Social Group) లో సభ్యుడై, పనిచేసే తీరు తెన్నులను మనోవిజ్ఞాన శాస్త్రం అధ్యయనం చేస్తుంది.

### 3.2.3. రెండు శాస్త్రాల మధ్య తేడాలు :

| | సమాజ శాస్త్రం | | సామాజిక మనోవిజ్ఞాన శాస్తం. |
|---|---|---|---|
| 1. | సమాజశాస్త్రం వ్యక్తిని గురించి, అతడి, మూర్తి మత్వాన్ని గురించి కాక, సమాజాన్ని, సామాజిక సమూహాలను అధ్యయనం చేస్తుంది. | 1. | సమూహంలోని, సమాజంలోని వ్యక్తి ప్రవర్తనను సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం అధ్యయనం చేస్తుంది. దీని దృష్టిని సమాజంపై కాక వ్యక్తి పై కేంద్రీకరిస్తుంది. |
| 2. | సామాజిక ఆకృతులు, నిర్మితులు అంటే దీనికి ఆసక్తి, | 2. | మనో విజ్ఞాన శాస్త్రం, సామాజిక మనో విజ్ఞాన శాస్త్రాలు వ్యక్తుల ప్రవర్తనపైనే ఆసక్తి చూపుతాయి. |

3. సమాజాన్ని సామాజక దృక్కోణం నుంచి అధ్యయనం చేస్తుంది

3. సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం వ్యక్తి ప్రవర్తనను మానసిక కారకాల దృక్పథం నుంచి అధ్యయనం చేస్తుంది.

## 3.3 సమాజశాస్త్రం - మానవ శాస్త్రం :

సమాజశాసస్త్రానికి, మానవ శాస్త్రానికి. (Anthropology) మధ్య ఉన్న సంబంధాన్ని నేడు ప్రపంచమంతా గుర్తించింది. క్రోబర్ అనే మానవ శాస్త్రవేత్త ఈ రెండింటిని సోదరీమణులుగా భావించాడు. మానవ శాస్త్రం, సమాజశాస్త్రంలాగే, ఒక సాధారణ శాస్తం. మానవశాస్త్రం అంటే మనిషిని గురించి అధ్యయనం చేసేది. అంత్రోపోస్ (Anthropos) "మానవుడు' అనే గ్రీకు పదం, లోగోస్ (Logos) 'శాస్త్రం' అనే రెండు గ్రీకు పదాల నుంచి ఆంత్రోపాలజీ మానవశాస్త్రం ఉత్పన్నమైంది. క్రోబర్ దీనిని మనిషి అతడి పనుల, ప్రవర్తన శాస్త్రమని నిర్వచించాడు. మానవశాస్త్రం ఒక ప్రత్యేకమైన మనిషిని కాక, సమూహంలోని మనిషిని-గురించి, జాతుల గురించి, ప్రజల (Peoples) గురించి, వారికి జరిగే సంఘటనల గురించి, వారు చేసే పనుల గురించి అధ్యయనం చేస్తుంది. మనిషిని గురించిన ఎన్నో విషయాలను ఇది చెప్పింది. వీటితో సమాజశాస్త్రం ఎంతో సంపన్నమైంది.

శారీరక మానవ శాస్త్రం, సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం నరవర్గ మానవశాస్త్రం, పురావస్తు మానవశా(స్తం, భాషా మానవ శాస్త్రాల లాంటి విభాగాలు మానవశాస్త్రంలో ఉన్నాయి. వీటిలో సామాబిక, సాంస్కృతిక మానవశాస్త్రం సమాజ శాస్త్రంతో అత్యంత సన్నిహిత సంబంధాన్ని కలిగి వుంది.

### 3.3.1. రెండింటి మధ్య సంబంధం

విస్తృతార్థంలో చూసినట్లయితే రెండు శాస్త్రాలు ఒకటే నంటాడు హెూబెల్. సామాజిక మానవ శా(స్త్రమె సమాజశాస్త్రం అంటాడు ఇవాన్స్‌పిచర్డ్:. ప్రస్తుత సామాజిక దృగ్విషయాన్ని అర్థం చేసుకోవడానికి మానవ శాస్త్రం అందించే గతానికి సంబంధించిన విషయాలపై సమాజ శాస్త్రజ్ఞులు ఆధారపడాలి. రాడ్ క్లిఫ్‌బ్రౌన్, బి. మలినో వస్కీ, లింటన్‌బీ లోవీ, రేమండ్‌ఫిర్త్ మార్గరెట్ మీడ్‌ల పరిశోధనలు సమాజశాస్త్రానికి ఎంతగానో ఉపయోగించాయి. కుటుంబం, వివాహం, వ్యక్తిగత ఆస్తి, మతాలు ఎప్పుడు ఎలా ఆరంభమయ్యాయనే విషయాలకు మనం మానవ శాస్త్ర విజ్ఞానం ఆధారంగానే బాగా అర్థం చేసుకోగలుగుతాం. తరువాత శరీర నిర్మితి ఆధారం, ఒక జాతి మారోజాతి గొప్పదనే సిద్దాంతాన్ని మానవ శాస్త్రం, తప్పని రుజువు చేసింది. సాంస్కృతిక ప్రదేశం (Cultural area), సాంస్కృతిక లక్షణాంశ (Cultural traits) సాంస్కృతిక విలంబనం (Cultural Lag) సాంస్కృతిక సమగ్రాకృతి (Cultural Configurations) లాంటి భావనలను సమాజశాస్త్రం సామాజిక సాంస్కృతిక మానవశాస్త్రంలో గ్రహించింది. అయితే మానవశాస్రజ్ఞులు గూడ సమాజశాస్త్రం మీద ఆధారపడకపోలేదు. ఆధునిక సమాజంలోని వ్యక్తిగత ఆస్తి భావన నుంచే ఆదిమ కమ్యూనిజం ఉందని మార్గన్ ఊహించాడు. ఇది సాధ్యం కావడానికి సమాజశాస్త్రం దోహదం చేసింది.

### 3.3.2. రెండింటి మధ్య తేడాలు :

| సమాజశాస్త్రం | మానవశాస్త్రం |
|---|---|
| 1. సమాజ శాస్త్రం సంశ్లిష్ట సమాజాలను మాత్రమే అధ్యయనం చేస్తుంది. | 1. మానవశాస్త్రం సరల, అనాగరిక, ఆదిమ, నిరక్షరాస్య సమాజాలను మాత్రమే అధ్యయనం చేస్తుంది నేటి మానవశాస్త్రం ఆధునిక సమాజాలను గూడా అధ్యయనం చేస్తుంది |

| | | | |
|---|---|---|---|
| 2. | సమాజ శాస్త్ర వేత్తలు తరచు సమాజ భాగాలనే అధ్యయనం చేస్తారు. సంస్థలను, కుటుంబాన్ని వివాహాన్ని ప్రత్యేకాధ్యయనం చేస్తారు పరివర్తన, గతిశీలతలను గూడ విశిష్టంగా అధ్యయనం చేస్తాడు. | 2. | మానవశాస్త్రవేత్తలు సమాజం లోని భాగాలను గాక, వాటిని మొత్తంగా (410169) అధ్యయనం చేస్తారు. వారు ఒక సాంస్కృతిక ప్రదేశం (ఉదా. నాగలాండ్) మీద కేంద్రీకరిస్తారు. |
| 3. | సామాజిక శాస్త్రవేత్తలు, చిన్న పెద్ద సమాజాలను పరిశీలిస్తారు | 3. | మానవ శాస్త్రవేత్తలు సాధారణంగా నాగా, గోండ్, బిల్ లాంటి చిన్న సమాజాల మీద కేంద్రీకరిస్తారు. |
| 4. | పరిశీలన, ఇంటర్వ్యూ, సామాజిక సర్వే, ప్రశ్నావళి, లాంటి పద్ధతులను సమాజశాస్త్రవేత్తలు ఉపయోగిస్తున్నారు. | 4. | మానవశాస్త్ర వేత్తలు తాము అధ్యయనం చేసే సమాజాలలో నివసిస్తూ అధ్యయనం చేస్తారు. ప్రత్యక్ష పరిశీలన ఇంటర్వ్యూలను ఉపయోగిస్తారు. |

## 3.4. సమాజశాస్త్రం - ఆర్థిక శాస్త్రం

సాంఘిక శా(స్త్రాలుగా సమాజ, ఆర్థిక శాస్త్రాల మధ్య ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. ఒకటి రెండవదాని శాఖ అని భ్రమపడే (ప్రమాదం గూడ ఉంది. థామస్ అనే ఆయన ఆర్థికశాస్త్రం సమాజశాస్తం శాఖయే అన్నాడు. ఆర్థికశాస్త్రం మానవుని ఆర్థిక క్రియాశీలతలను అధ్యయనం చేస్తుంది. అర్థికశా'స్తం మనిషిని సంపదను ఆర్టించేవానిగా, దానిని పంపిణీ చేసే వానిగా అధ్యయనం చేస్తుంది. అది వెల, సరఫరా, లో పెట్టు (input) కెలిపె పెట్టు (output) ల నిష్పత్తి ధన ఆర్జన, ఉత్పత్తి పంపిణీ మొదలైన విషయాలను అధ్యయనం చేస్తుంది. ఆర్థిక పరివర్తనలను సామాజిక పరంగా వివరిస్తుంది.

ఒక ప్రక్క సామాజిక సంబంధాలు మనిషి ఆర్థిక క్రియాశీలతలను ప్రభావితం చేస్తుంటే, మరోప్రక్క ఆర్థిక సంబంధాలు సామాజిక (క్రియాశీలతలను ప్రభావితం చేస్తాయి. అందుకేనేమో సంబార్ట, మాక్స్‌వెబర్, పారిటో మొదలైన వారు ఆర్థిక మార్పులను సామాజిక పక్షంగా (Social aspect) భావించారు. మానవ సమాజాన్ని అర్థం చేసుకోకుండా ఆర్థిక విషయాలను అధ్యయనం చేయడం నిరర్థకమన్నారు. అసలు ఆర్థిక వ్యవస్థ సామాజిక వ్యవస్థలో అంతర్భాగమే. సామాజిక నిర్మితి, వ్యవస్థలు, సంస్థలు, దాని బలహీనతలు, బలాలు ప్రజల ఆర్థిక క్రియాశీలతను ప్రభావితం చేస్తాయి. మాక్స్‌వెబర్, మత, నైతిక విషయాలు ఏ విధంగా ఆర్థిక విషయాలను ప్రభావితం చేస్తాయో చూపించాడు. ప్రొటెస్టంట్ నీతి పెట్టుబడి దారీ విధానానికి ఎలాదారి తీసిందో చూపించాడు.

### 3.4.1. సామాజిక పరివర్తనలను ఆర్థిక పరంగా వివరించటం

సామాజిక పరివర్తనల నన్నింటిని ఆర్థిక శక్తులతో వివరించవచ్చని మార్క్స్, వెబ్లెన్‌లు చెప్పారు. సమాజం యొక్క అధోభాగ నిర్మితి అంతా ప్రజల ఆర్థిక సంబంధాలే అన్నారు. ఇది మరీ అతిగా చెప్పడం అవుతుంది. సామాజికశాస్త వేత్తలు ఆరిక, ఆర్జికేతర శక్తుల మధ్య పరస్పర సంబంధాన్ని అర్థం చేసుకొంటున్నారు. ఆర్థిక వ్యవస్థ యొక్క వివిధ పక్షాలకు సంబంధించిన ఎంతో సమాచారాన్ని సమాజశాస్త్ర వేత్తలు అందించారు. ఆస్తి, శ్రమ, విభజన, వృత్తి, పారిశ్రామిక వ్యవస్థీకరణం మొదలైన వాటి గురించి సమాజశాస్త్రవేత్త ఎంతో వెలుగును 'ప్రసరింపచేశాడు. శ్రామిక సంబంధాలు, యజమాని కూలీ సంబంధాలు, సామాజిక వర్గాలు, సామాజిక ఆర్థిక ప్రణాళికలు, సంస్కరణలు మొదలైనవి ఇద్దరికీ - సమాజ శాస్త్రవేత్తకూ, ఆర్థిక శాస్త్రజ్ఞునికి - పాఠ్యాంశాలయ్యాయి.

ఈ రెండు శాస్త్రాల మధ్య సహకారం గూడ ఎక్కువైంది. ఆర్థిక ప్రగతికి దోహదంచేసే సామాజిక కారణాలను ఆర్థిక శాస్త్ర వేత్తలు అధ్యయనం చేస్తున్నారు. సమాజ శాస్త్రజ్ఞులు ఆర్థిక శాస్త్రజ్ఞులు కలసి అభివృద్ధి చెందని దేశాలలో ఆర్థికాభివృద్ధిని అధ్యయనం చేస్తున్నారు. పేదరికం, బిక్షాటనం, నిరుద్యోగం అధిక జనాభా, అనియంత్రిత పారి(శ్రామికాభివృద్ధి లాంటి సమస్యలను రెండు శాస్త్రాలు కలిసే అధ్యయనం చేయాలి. చేస్తున్నాయి.

### 3.4.2. రెండింటి మధ్య తేడాలు :

| | సమాజశాస్త్రం | | ఆర్థికశాస్త్రం |
|---|---|---|---|
| 1. | అన్ని రకాల సామాజిక సంబంధాలను అధ్యయనం చేస్తుంది. | 1. | ఆర్థికశాస్త్రం ఆర్థిక లక్షణం ఉన్న సామాజిక సంబంధాలనే అధ్యయనం చేస్తుంది. |
| 2. | సాధారణ సాంఘిక శాస్త్రం | 2. | విశిష్ట లేదా ప్రత్యేక సాంఘికశాస్త్రం |
| 3. | దీని పరిధి విస్తృతం దీనికి సమగ్రావగాహన దృక్పథం ఉంది | 3. | దీని పరిధి పరిమితం దీని దృష్టి అంత సమగ్రమైంది కాదు. ఎందుకంటే కేవలం ఆర్థిక విషయాలకే ఇది పరిమితమైంది. |
| 4. | ఈ శాస్త్రం ఇటీవలనే ఆవిర్భవించింది. | 4. | ఆర్థిక శాస్త్రం కొంత ప్రగతి సాధించి పరిణత చెందింది. |
| 5. | దీని స్తభావం అమూర్తం. అందువల్ల అంత నిర్దిష్టంగా ఉండదు. సామాజిక చరాలను కొలవడం చలా కష్టం. | 5. | దీని స్వభావం మూర్తం ఈ శాస్త్రంలో ఉపయోగించే చరాలీను కొలవచ్చు. |

## 3.5. సమాజ శాస్త్రం - రాజనీతి శాస్త్రం

సమాజ, రాజనీతి శాస్త్రాల మధ్య సంబంధం సన్నిహితమైంది. రాజనీతి శస్తం మానవుని రాజకీయ (క్రియాశీలతలను అధ్యయనం చేస్తుంది. సర్వసత్తాక రాజ్యం అధీనంలో రూపొందిన మానవ సమూహాలను ఇది అధ్యయనం చేస్తుంది. రాజ్యం, ప్రభుత్వం రెండూ దీని పరిధి క్రిందికే వస్తాయి. ఇది ముఖ్యంగా రాజ్యం ఎలా పుట్టింది, ఎలా వ్యవస్థీకృతమైందీ? ప్రభుత్వ రకాలేమిటి? రాజ్యాంగాలు ఎన్నిరకాలు, చట్టం, అంతర్జాతీయ సంబంధాల ఎన్నికలు, వోటింగ్: రాజకీయోద్యమాలు, రాజకీయ ఆదర్శాలు, దృక్పధాలు - మొదలైన ఎన్నో విషయాలను రాజనీతి శాస్తం అధ్యయనం చేస్తుంది.

### 3.5.1. రెండింటి మధ్య సంబంధం : .

చారిత్రకంగా చూస్తే సమాజశాస్త్ర మూలాలు రాజనీతి శాస్త్రంలో ఉన్నాయన్నాడు జీన్స్‌బర్గ్. ప్లేటో ఆదర్శ రాజ్యం, ఆరిస్టాటిల్ రాజనీతి, కౌటిల్యుని అర్థశాస్త్రాలు, రాజనీతి గ్రంథాలే అయినా వాటిలో సామాజిక విషయాలు చర్చించబడ్డాయి.

రెండింటి మధ్య సరిహద్దు రేఖ గీయడం కష్టం. రాజనీతి క్రియాశీలత, సామాజిక క్రియాశీలతలో ఒక భాగమే. ఈ విధంగా చూసినపుడు రాజనీతి శాస్తం సమాజ శాస్త్ర శాఖ అవుతుంది. కాని ఇలా అనడం కుదరదు. మానవుని సామాజిక జీవితాన్ని రాజనీతి ప్రభావితం చేయడమేగాక దానితో ప్రభావిత మవుతుంది. ఈ విషయం మనకు ఈ దిగువ వాక్యం ద్వారా అవగతమవుతుంది.

"ప్రజలు ఎలాంటి వారో వారికి అలాంటి ప్రభుత్వమే లభిస్తుంది.'' (People get the government they deserve)

రాజ్యం ప్రభుత్వాల, వ్యవస్థాపనల గురించి సమాజశాస్త్రానికి రాజనీతి శాస్త్రం విషయాలను అందిస్తే, రాజనీతి శాస్త్రం సమాజశాస్త్రం నుంచి "రాజకీయాధికార ఆవిర్భావం'' గురించిన సమాచారాన్ని అందుకొంటుంది. రాజనీతి శాస్త్రం రాజ్యాన్ని గురించి అధ్యయనం చేస్తుంది. అలాగే సమాజ శాస్త్రమూ రాజ్యాన్ని గురించి అధ్యయనం చేస్తుంది. కాని ఇది (సమాజశాస్త్రం) రాజ్యాన్ని ఒక సంస్థ (Institution) గా భాగించి అధ్యయనం చేస్తుంది.

**రెండూ అధ్యయనం చేసే సామాన్య విషయాలు :**

సామాజిక, రాజనీతి శాస్త్రవేత్తలు ఇద్దరూ అధ్యయనం చేసే సామాన్య అంశాలు ఉన్నాయి. ఉదాహరణకు యుద్ధం, ప్రజోద్యమాలు, విప్లవాలు, ప్రభుత్వ నియంత్రణ, ప్రజాభిప్రాయం, ప్రచారం, నాయకత్వం, ఎలక్షన్లు, రాజకీయంగా అల్పవర్గాలు, సామాజిక శాసనాలు - మొదలైన అంశాలు రెండింటి మధ్య సామాన్య అంశాలు.

## 3.5.2 రెండింటి మధ్య తేడాలు :

| | సమాజశాస్త్రం | | రాజనీతి శాస్త్రం |
|---|---|---|---|
| 1. | సమాజాన్ని అధ్యయనం చేసేది సమాజ శాస్త్రం | 1. | రాజనీతిశాస్త్రం రాజ్యాన్ని, ప్రభుత్వాన్ని అధ్యయనం చేస్తుంది. |
| 2, | వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత సమాజాలను అధ్యయనం చేస్తుంది. | 2. | రాజకీయంగా వ్యవస్థీకృతమైన సమాజాలను మాత్రమే రాజనీతి శాస్తం అధ్యయనం చేస్తుంది. |
| 3. | పరిధి విస్తృతం | 3. | పరిధి అల్పం. |
| 4. | మానవుని ఒక సామాజిక జంతువుగా పరిగణించి సమాజశాస్తం అధ్యయనం చేస్తుంది. | 4. | మనిషిని రాజకీయ జంతువుగా పరిగణించి అధ్యయనం చేస్తుంది. |
| 5. | సమాజశాస్త్రం సామాన్య సాంఘిక శాస్త్రం. అందువలన ఇది అన్ని రకాల సామాజిక సంబంధాలను అధ్యయనం చేస్తుంది. | 5. | ఇది ప్రత్యేక సాంఘిక శాస్త్రం ఎందుకంటే ఇది రాజనీతికి సంబంధించిన సంబంధాలనే ఇది పరిశీలిస్తుంది. అధ్యయనం, చేస్తుంది. |
| 6. | దీని ఉపగమం సామాజికం దీని అన్వేషణలో ఇది శాస్త్రీయ పద్ధతినే కాక దాని స్వంత పద్ధతులను ఉపయోగిస్తుంది. | 6. | దీని ఉపగమం రాజనీతి. దీని అధ్యయన పద్ధతులు - చారిత్రక, తాత్విక, తులనాత్మక, గణాంక పద్ధతులు ఉపయోగిస్తుంది. |
| 7. | ఇది ఇటీవలనే ఆవిర్భవించిన శాస్త్రం. దీనికి రెండు శతాబ్దాలు గూడా నిండలేదు. | 7. | సాపేక్షంగా ఇది చాల పురాతనం. దీని చరిత్ర అనేక శతాబ్దాలకు విస్తరించింది. |

## 3.6. సమాజశాస్త్రం - చరిత్ర

**3.6.1. చరిత్ర :** సమాజశా'స్త్రం, చరిత్రలమధ్య సంబంధం ఎంతో సన్నిహితమైంది. వాన్‌బ్లో అనే రచయిత ఈ రెండూ వేరు కాదన్నాడు. మానవజాతి గతానుభవానికి సంబంధించిన ఒకరికార్డే చరిత్ర మానవుడు సాధించిన విజయాలను ఇది ప్రాచీన కాలం నుండి నేటి వరకు రికార్డ్ చేస్తుంది. చరిత్ర కారులు కాలం మీద వరుస (క్రమంలో ప్రపంచ సంఘటనలను పేర్చి వాటిని వ్యాఖ్యానిస్తారు. ఒక సంఘటన జరిగితే ఆ సంఘటన ఎలా జరిగింది, ఎందుకు జరిగింది. అది తరువాత సంఘటనలకు ఎలా దారి తీసింది వివరించ ప్రయత్నిస్తాడు చరిత్రకారుడు. ప్రతి సంఘటనను అతడు తెలిసికోవాలని అనుకుంటాడు అంతేకాక ఆ సంఘటనలోని అనన్యతను (Uniqueness) ఎత్తిచూపుతాడు అతనికి గతం అంటేనే మక్కువ.

**3.6.2. సమాజశాస్త్రం :** సామాజశాస్త్రం గతం కంటే ప్రస్తుతానికి ప్రాముఖ్య మిచ్చి సమాజాన్ని అధ్యయనం చేస్తుంది అది మానవ సంబంధాలను -వాటి సంక్లిష్టత, వైవిద్యాలతో సహా అధ్యయనం చేస్తుంది. అంతేకాదు, సమాజాలు చారిత్రికంగా ఎలా అభివృద్ధి చెందాయో ఆ విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. ఇది మానవ జీవితంలోని వివిధ దశలను, ఆచారవ్యవహారాలను, ఇవి సంఘాల, సంస్థల రూపంలో ఎలా వ్యక్తమయ్యాయి అనే విషయాలను అధ్యయనం చేస్తుంది. ఈ పనిచేయటానికి అది చరిత్ర మీద ఆధారపడుతుంది.

**3.63 సమాజశాస్త్రానికి కావలసిన సమచారాన్ని చరిత్ర అందిస్తుంది :** చరిత్ర నుండి సామాజిక విషయాలపై సమాచారమే కాక్క మానవ జీవితంలోని వివిధ దశల జీవన విధానాల, ఆచారవ్యవహారాల సామాజిక సంస్థలపై ఎంతో సమాచారం లభిస్తుంది. గతానికి సంబంధించిన ఈ సమాచారం సమాజ శాస్త్రవేత్తకు ఎంతో ఉపయోగం ఉదాహరణకు వివాహ సంస్థలను గురించి అధ్యయనం చేయాలంటే దానిగత చరిత్ర సమాజశాస్త్ర వేత్తకు కావాలి. ఇది చరిత్ర నుంచే అతనికి లభిస్తుంది. ప్రస్తుతాన్ని అర్ధం చేసుకోవాలంటే గతానికి సంబంధించిన జ్ఞానం అవసరం. ఈ అవసరాన్ని చరిత్ర తీరుస్తుంది.

**3.6.4 సమాజశాస్త్రం చరిత్రకు దోహదం చేస్తుంది :** చరిత్రకు సమాజశా(స్త్రం ఎంతో సహాయపడుతుంది. చరిత్ర అధ్యయానికి కావలసిన "సామాజిక నేషధ్యాన్ని" సమాజశాస్త్రం అందిస్తుంది. సామాజికంగా అర్ధవంతమైన సంఘటనను పరిగణనలోకి తీసుకోకపోతే అటువంటి చరిత్ర వ్యర్థం.

**3.6.5.** పరస్పర సంబంధం : జి.ఇ. హెూవర్డ్ అనే శాస్త్రజ్ఞుడు వీటి మధ్య సంబంధంపై (వ్రాస్తూ "చరిత్ర గతసమాజ శాస్త్రం, సమాజశా'స్త్రం నేటి చరిత్ర'' అని పేర్కొన్నాడు. పీటర్ వర్లీ ఇలా అన్నాడు. వాస్తవానికి మంచి చరిత్ర అనేది ఏదైనా ఉంటే అది సమాజ శాస్త్రమే. అది గతానికి సంబంధించిన చరిత్ర.

**3.6.6.** రెండింటి మధ్య తేడాలు :

| | సమాజశాస్త్రం | | చరిత్ర |
|---|---|---|---|
| 1. | సమాజశాస్త్రం ప్రస్తుతానికి సంబంధించినది | 1. | మానవుని గతానికి సంబంధించినది ప్రస్తుతాన్ని గురించి ఇది ఏమీ మాట్లాడదు. |
| 2. | ఇది ఇటీవలనే ఆవిర్భవించిన శాస్త్రం. దీని చరిత్ర బహుకొద్ది. ఇది పుట్టి రెండు శతాబ్దాలు కూడా కాలేదు. | 2. | చరిత్ర ప్రాచీన సాంఘిక శాస్త్రం 1 దీని చరిత్ర 2000 సంవత్సరాలు |

3. ఇది విశ్లేషణాత్మకం

3. ఇది వర్ణనాత్మకం

4. దీని స్వభావం అమూర్తం. ఇది సార్వత్రిక, పునరావృత్త, క్రమత కల్గిన విషయాలను అధ్యయనం చేస్తుంది. చరిత్రలో అన్ని యుద్దాలను ఇది అధ్యయనం చేయదు. కొన్ని యుద్ధాలను ఘర్షణ ప్రక్రియగా అధ్యయనం చేస్తుంది.

4. చరిత్ర మూర్తం. చరిత్రకారునికి అనన్యత, విశేషణతలపై మక్కువ. ఇతడు అన్ని యుద్ధాలను వాటి వాటి విశేషాలకోసం అనన్యత కోసం అధ్యయనం చేస్తాడు.

5. ఇది సాధారణీకరణ శాస్త్రం. సామాజిక దృగ్విషయాన్ని పరిశీలించి సాధారణీ కరణాలు చేస్తుంది.

5. చరిత్ర వైయక్తీకరణ శాస్త్రం (Individualising Science) సంఘటనల అనుక్రమణిక కోసం ప్రయత్నిస్తుంది.

6. సమాజశాస్త్రం విషయాలను సామాజిక దృక్కోణం నుంచి అధ్యయనం చేస్తుంది.

6. చరిత్ర, విషయాలను కాలక్రమంలో అధ్యయనం చేస్తుంది. దీని దృష్టి చారిత్రకం.

## 1.7. సారాంశము :

సమాజ శాస్త్రానికి ఇతర సాంఘిక శాస్త్రాలకు ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. అన్ని సాంఘిక శాస్త్రాల సంబంధాలనే అధ్యయనం చేసినా అవి తమతమ కోణాలనుంచి మాత్రమే అధ్యయనం చేస్తాయి. ఉదాహరణకు రాజనీతి శాస్తం మానవ సంబంధాలను రాజకీయ ధృక్పధం నుంచి ఆర్థిక శాస్తం ఆర్థిక కోణం నుంచి అధ్యయనం చేస్తాయి. యధాతధంగా మానవ సంబంధాలను అధ్యయనం చేసేది ఒక్క సమాజశా'స్త్రం మాత్రమే. అందుకని అన్ని శాస్త్రాలకు మూలమైన మానవ సంబంధాలను సమాజశాస్తం అధ్యయనం చేస్తుంది. కనుక ఇది ఒక విధంగా అన్ని సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన సామాన్య శాస్తం అవుతుంది. ఆ విధంగా ప్రతి సాంఘిక శ్వాస్తానికి దీనికి సంబంధం ఉంటుంది.

అంతేకాదు అనేక సాంఘిక శాస్త్రాలు అధ్యయనం చేసే అంశాలను సమాజ శాస్తం అధ్యయనం చేస్తుంది. అటువంటి అంశాలకు సంబంధించి వాటికి సమాజశా'స్తానికి మధ్య ఇచ్చిపుచ్చుకొనే సంబంధాలు ఉంటాయి. ఈ విధంగా సమాజశాసస్త్రానికి ఇతర సాంఘిక శాస్త్రాలకు ఎంతో బాంధవ్యం ఉంది.

## ప్రశ్నలు :

I
1. సమాజశాస్త్రానికి ఇతర సాంఘిక శాస్త్రాలకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరించుము?
2. సమాజ శాస్త్రానికి మానవ శాస్త్రానికి మధ్య గల సంబంధాన్ని వివరించుము?
3. సమాజశాసస్తానికి సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రానికిగల సంబంధాన్ని వివరించుము?
4. సమాజ, రాజనీతి శాస్త్రాల మధ్య సంబంధాన్ని వివరించుము?
5. సమాజశాస్త్రం, చరిత్రల మధ్య సంబంధాన్ని వివరించండి.

**II** ఈ క్రింది శాస్త్రములను క్లుప్తంగా వ్రాయుము.

ఎ) సమాజ శాస్త్రము

బి) మానవ శాస్త్రము

సి) ఆర్థిక శాస్త్రము

డి) రాజనీతి శాస్త్రము

ఇ) చరిత్ర

రచయిత

ఎ. వెంకటేశ్వరరెడ్డి

పాఠం - 4

# సామాజక శాస్త్ర ఆలోచనకు ఆధ్యుడు, ఆరాధ్యుడు - ఆగస్ట్ కౌమ్తే

## మానవాభివృద్ధి సూత్రాలు

విషయక్రమం


**4.0** ఆశయాలు

**4.1** పరిచయం

**4.2** పురోగతి సూత్రం

**4.3.** ముఖ్యపదాలు

**4.4** శాస్త్రాల వరుస క్రమాన్ని సూచించే ఆశయం

**4.5** పరిచయం

**4.6** ముఖ్య పదం

**4.7** ప్రశ్నలు

**4.8.** చదవదగిన గ్రంథాలు


### 4.0 ఆశయాలు

నేర్చుకోబోయే ఈ పాఠం ఆశయం కాంప్టే యొక్క మానవాభివృద్ధి సూత్రాలు లేక మూడు దళల సూత్రాలు గూర్చి అవగాహన చేసుకొనుట.

### 4.1 పరిచయం

గతం నుంచి వాటిల్లిన అభివృద్ధిని గూర్చి, మరియు భవిష్యత్ గూర్చి చెప్పగలిగే సమాజశాస్త్రాన్ని కౌంమ్టే రూపొందించదలచాడు. ఆయన అన్ని చారిత్రక దశలలో సమాజం నిలకడగా ఉండే స్థితి గతులను వివరించడానికి కృషి చేసాడు. ఆయన ఆలోచనల్లో ప్రధానమైనవి సోషల్ సాటిక్స్ (స్థిరత)బీ సోషల్ డైనమిక్స్ (గతిశీలత).

సైన్సు సబ్బక్టులు మాదిరిగానే, సమాజ శాస్త్రం కూడా సమాజాన్ని క్షుణ్ణంగా, పట్టుదలతో అధ్యయనం చేయాలని భావించాడు. మిగత్తా సృష్టిలాగా కాస్మాన్ యననివర్స్ లాగానే సమాజం కూడా మౌలిక సూత్రాలతో నడుస్తున్నది.

### 4.2 పురోగతి సూత్రం :

ఈ నూతన శాస్త్రాన్ని మొదట కామ్టే సోషల్ ఫిజిక్స్ అని నామకరించాడు. ఆ తర్వాత సమాజ శాస్త్ర పదాన్ని వాడాడు. లాటిన్ భాషలోని సొసైటస్, గ్రీక్ భాషలోని లాగోస్, అనే పదాలను కలిపి సమాజ శాస్త్ర పదాన్ని రూపొందించాడు. ఈ నూత్న

శాస్త్రాన్ని దాని ప్రకార్యాలను, పరిశోధనలను నాచురల్ సైన్సు మాదిరే నిర్వహించి వ్యక్తుల స్థితి గతులు మెరుగు పరచడానికి తోడ్పాడాలని భావించాడు. 1822 సైయింట్ సైమన్ అనుచరినీగా ఉంటున్నప్పటి నుంచి వరుసగా, వెంట వెంటగా వాటిల్లిన మూడు అభివృద్ధి దశలగూర్చి కనిపెట్టాలని ఉవ్విళ్ళూరుతూ, ఉత్సాహపడుతూ ఉండేవాడు కామ్టే. ఈ చారిత్రక దశల పోలికతో మానవ పురోగతిని గూర్చిన కేంద్ర సూత్రాన్ని కామ్టే ప్రతిపాధించాడు, వెల్లడించాడు. మానవ ఆలోచనాపరంపర పరిణామం0 మానవ పుదస్సు పరిణామంతో సమానాంతరంగా పెంపొందింది. మానవజాతి ఆలోచనా ప్రవంతి అంతా మూడు దశలలలో, పెంపొందింది.

1. Theological of fiotitious
2. Metaphysical or Abstract and Scientific or positive

కామ్టే ప్రకారం

అవి 1. మత పరమైన లేక ఊహాజనిత దళ
2. ఆదిభౌతిక దశ లేదా ఆమూర్త దళ
3. వాస్తవిక లేదా శాస్త్రీయదశ

మతపర లేక ఊహజనిత దశలో కార్య కారణ సంబంధాలన్ని అతీతశక్తుల వల్ల ఏర్పడ్డవనీ మానసిక భావన ఏర్పడింది. ఆది భౌతిక దశలో మానసిక భావనల వల్ల సామాజిక దిగ్విషయాలుంటాయి.

వాస్తవిక లేదా శాస్త్రీయ దశలో చరాచర సృష్టి సామాజిక దిగ్విషయాలకు వెనువెంటనే వాటిల్లే దశల అధ్యయనానికి మనస్సును అప్పై చేయడం జరుగుతుంటుంది.

కామ్టే.ప్రకారం 'ప్రతి-పరిణామ, అభివృద్ధి దశలో క్రితం దశకన్నా తేజస్సుగా మానవ మేదస్సు పెంపొందుతూ వచ్చింది. పాత వ్యవస్థ లక్షణాలు దిగజారినప్పుడే నూత్న వ్యవస్థ వస్తుంది. పాత వ్యవస్థలో నున్న మానసిక స్టితి యొక్క శక్తులు మారినప్పుడే, పాత వ్యవస్థ పోయి క్రొత్త వ్యవస్థ ఉద్భవిస్తుందని, ఎంతటి మేధావి అయినా కూడా రాబోయే దశ లక్షణాలను మున్ముందుగా గాక, ఆ లక్షణాలు బయట పడ్డాక్క వెల్లడయ్యాక తెసులుకొంటాడు. సామాజిక వ్యవస్థ యొక్క ప్రతి అభివృద్ధి దశ, పరిణామం దళ మానసిక పెంపుదలతో సమానాంతరంగా వాటిల్లాయి. ప్రగతి పరంగ్రా మానసిక అభివృద్ధితో బాటు సమాజ అభివృద్ధి జరిగింది. మానవ జాతి చరిత్ర సమస్తం నిండా క్లిష్టదశ, సాధారణ స్థితి దశలతో నిండి ఉంది. సాధారణ దశలో సమాజంలో నిలకడ, సమతుల్యం ఉంటుంది. క్లిష్ట దశలో సమాజంలో సమతుల్యం పోయి అ వ్యవస్థ ఏర్పడుతుంది. కామ్టే కాలంలో సమాజం అస్తవ్యస్థంగా ఉంది. ప్రతి సమాజ పరిణితి దశలో మానసిక స్థితి మార్పు దశలో ఏదో విధమైన ఆధిపత్యం ఉంటుందని కామ్టే భావించాడు. మత పరదశలో పురోహితుల ఆధిపత్యం, ఆది భౌతికదశంలో చర్చి పెద్ద లాయర్ల ఆదిపత్యం, శాస్త్రీయ దశలో సైంటిష్టుల, పారిశ్రామిక వేత్తల ఆదిపత్యం ఉంటుంది. మానవ పురోభివృద్దిలో మేధో పరక్రమాభివృద్ధి యొక్క పాత్ర గణనీయం. జనభా పెరుగుదల, పని విభజన అనేవి కూడా సామాజిక అభివృద్దికి తోడ్పడ్డాయి. 'ప్రొపణ శక్తి మానసిక అభివృద్దిదశే అని కామ్టే భావించాడు.

## 4.3 ముఖ్య పదాలు

1. Inedogical Stage మత పరదశ సామాజిక దిగ్విషయాలు అతీత శక్తుల వల్ల ఏర్పడింది.

2. Metaphysical Stage ఆది భౌతికదశ :- ఈ ధశలో మానసిక భావనలు సామాజిక దిగ్విషయాలకు కారణం అనే భావనుంటుంది.

3. Positive Stage : ఈ దశలో చరాచరసృష్టి సామాజిక దిగ్విషల, దశల అధ్యయనానికి మనస్సును అప్పై చేయడం జరుగుతుంటుంది.

# వివిధ శాస్త్రాల క్రమం

## 4.4 ఆశయం

ప్రటైటిల్ సూచిస్తున్నట్లు శాస్త్రాల వరుస క్రమాన్ని వివరించడమే ఈ పాఠ్యాంశం ఉద్దేశం.

## 4.5 పరిచయం

ఆగష్టు కాంమ్టే యొక్క మరొక గొప్ప విశేష ఆలోచన శాస్త్రాల వరుసక్రమం. ఈ క్రమం కాంమ్టే మానవాభివృద్ధి దశల సూత్రానికి పెనవేసుకొని ఉంది. ఎలాగంటే, కాంమ్టే సమాజశాస్త్ర సిద్ధాంతంలో రెండు అంశాలున్నాయి. అవి .1. మానవ పురోభివృద్ధి గూర్చి మూడు దశలు. 2. శాస్త్రాల వరుస క్రమం. ఈ వరుసలో సమాజ శాస్త్రం ప్రథమస్థానాన్ని పొందుతుంది.

వివిధ దశల గుండా మానవాభివృద్ధి వాటిల్లినట్టే, సైంటిఫిక్ జ్ఞానం కూడా అనేక దశలలో పెంపొందింది. వివిధ దశలలో వివిధ శాస్త్రాలు అభివృద్ధి గాంచాయి.

కాంమ్టే ప్రకారం శాస్త్రాలు కొన్ని సిద్ధాంతపరంగాను, మరికొన్ని ఆచరణాత్మకంగా ఉంటాయి. సిద్ధాంతపరంగా ఉండే వాటిని వర్ణనాత్మమైనవిగా మరియు జనరల్‌గా ఉండేవిగా పేర్కొనవచ్చు. ఆయాశాస్త్రాలు వివరించే దిగ్విషయాలననుసరించి వరసక్రమస్థానాన్ని ఆక్రమించుకొంటాయి. అడుగున మథమాటిక్స్, అడుగునుంచే అస్ట్రానమీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఆ శాస్త్రాల లిస్టులో ఉంటాయి. కామ్టే ప్రకారం ఆ ఆప్టులో ప్రథమసానాన్ని పొందే శాస్త్రం సమాజశాస్త్రం. సమాజ శాస్త్రాన్ని శాస్త్రాలన్నిటీకి రాణిలాంటిదని కామ్టే భావిస్తాడు.

జ్ఞాన సంపద యొక్క మూడు దశలు కూడా మూడు పీరియడ్‌లలో పెరిగాయి. అన్ని శాస్త్రాలు ఆయా దశలలో ఓకేసారి, ఏకకాలమందు వృద్ధిగాంచవు కాని, పై స్థానాన్ని (వరుసలో) పొందిన శాస్త్రం దళలననుసరించి పెంపొందుతుంది. క్లుప్తీకరణలో, స్వతందత్రతతో, జనరాలటాలో ప్రతి శాస్త్రం పాజిటివ్ దశకు అభివృద్ధి చెందుతుంది. కాంప్టే ప్రకారం వివిధ శాస్త్రజ్ఞానవిభాగాలు పాజిటివ్ దశకు చేరాయి. సోషియాలజి అవతరణతో ఆ లిష్టు సంపూర్తయింది.

సమాజశాస్త్రం - (సాధారణత్వం తక్కువ, క్లుప్తీకరణ తక్కువ, ఎక్కువ సంక్షిష్టత)

బయాలజీజి

కెమిస్ట్రీ

ఫిజిక్స్‌జి

అస్ట్రానమీ

మేథమాటిక్స్ (సాధరణత్వం ఎక్కువ, క్లుప్తీకరణ ఎక్కువ, ఆతి తక్కువ సంక్లిష్టత)

మానవ మేధస్సుకొక ఆయుధం మేథమేటిక్స్ ఆ శాస్త్రం అన్నిటికి బేస్ లాంటిది. అంతేగాదు పురాతనమైందికూడా. పైగా అదిపర్‌ఫెక్ట్ శాస్త్రం. మాథమాటిక్స్‌లో అత్యుత్తమైనది కాలుకలన్. శాస్త్రపరంగా, కాలుకలస్ ప్రయోజనం ఎంతో ఉంది.

అంతరిక్షాన్ని అధ్యయనం చేసేది అస్ట్రానమీ, మేథమేటిక్స్ తర్వాత క్లుప్తీకరత్వం, సాధారణత్వంగల శాస్త్రం అస్ట్రానమీ, మాథమాటిక్స్‌ని బేస్ చేసుకొని అస్ట్రానమి పెంపొందుతుంది. ఫిజిక్స్, కెమిస్ట్రి కన్నా సాధారణత్వం ఎక్కువ పొంది ఉంది. ఫిజిక్స్ మొత్తాన్ని, మాస్‌ని అధ్యయనం చేస్తుంది. కాని మూలాంశలను - పంచభూతాలను అధ్యయనం చేయదు. కెమికల్ దిగ్విషయం

ఫిజిక్స్ సూత్రాల మీద ఆధారపడుతుంది. ఇన్, ఆర్గానిక్ అంశాలు అస్థానమా, ఫిజిక్స్, కెమిస్ట్రీ, అధ్యయానాంశాలుగా ఉంటాయి. ఆర్గానిక్ దిగ్విషయం వ్యక్తి సమూహం అంశాలను అధ్యయనం చేస్తుది. బయాలజీ కెమిస్ట్రి, ఫిజిక్స్, మాథమాటిక్స్ మీద ఆధారపడతాయి.

సోషియాలజీ మిగతా సబ్జెక్స్ కన్నా ఆలస్యంగా వెలుగుచూసింది. ప్రతి సబ్జక్టు గతంలో చెప్పబడిన మూడుదళల గుండా అభివృద్ధి చెందాయి. మాథమేటిక్స్ పాజిటివ్ దశకు చేరింది. సోషియాలజీకూడ పాజిటివ్ దశకు చేరుతుంది. కామ్టే రాజకీయ శాస్త్రం సమాజ శాస్త్రం మధ్య తేడాలను గుర్తించలేదు. ఆయనకు సమాజశాస్త్రం పరిణితి చెందిన రాజకీయశాస్త్రం. అతని రాజకీయ శాస్త్ర పర ఆలోచనలు కూడా సైకాలజీ, థియాలజీ, ఎథిక్స్, ఎకనామిక్స్ లాంటి వాటితో సంభందం కల్గి ఉంటాయి. మానవాభివృద్ధి పరంపరలో కామ్టే ప్రకారం ప్రతి మానవీయశాస్త్రం ఒక మౌలిక విశేషదశ.

సోషియాలజీ మెథడాలజీ లక్షణాలు వేరేగా ఉంటాయి. బయాలజీలో సోషియాలజీలో మెథడాలజీ సంపూర్ణ రీతిలో ఉ ంటుంది. "సైన్సు సబ్బక్టుల అధ్యయన అంశాలకు, బయాలజీ, సోషియాలజీ అధ్యయన అంశాలకు తేడా ఉంది ఇన్ - ఆర్గానిక్. సైన్సులలో సామాన్యంగా తెలిసిన అంశాలే ఉంటాయి గనుక సూక్ష్మం నుండి కాంపౌండ్ దాకా అధ్యయనం జరపాలి.. ఈ పద్ధతికి వ్యతిరేకంగా, వ్యక్తి - సమాజం అధ్యయనం సాగుతొంది. ఎందుకంటే వ్యక్తి సమాజం మొత్తంగా సామాజిక వ్యవస్థగానే, వివిధ భాగాల గురించి తెలుసుగన్క.

ఒకానొక విశిష్ట సంఘటన చారిత్రక పరిణామంలో అర్థవంతమవుతుంది. ఉదాహరణకు 19 వ శతాబ్దంలో ఫ్రెంచి సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఫ్రాన్స్ చరిత్రలో చారిత్రక సంఘటనను ఫ్రెంచి చరిత్ర అధ్యయన సంధర్భంలో విశ్లేషించాల్సిన అవసరం ఉంది. కాంమ్టే చారిత్రక దిగ్విషయాల పోలికల మెథడ్‌కు ప్రాముఖ్యతిచ్చాడు.

కామ్టే తన క్రమానుగత శాస్త్రాల వర్గీకరణలో సామాజిక శాస్త్రానికి అత్యున్నత స్థానాన్ని ఇచ్చాడు. సమాజాన్ని మానవుని ప్రవర్తనను. సమగ్రంగా అర్థం చేసుకోవడానికి పరిశీలన, పోలిక లాంటి శాస్రీయ పద్దతులద్వారా ఫలితాలను రాబట్టవచ్చని భావించాడు. సైంటిస్టు ఒక దిగ్విషయాన్ని గూర్చి ఎలా విశ్లేషిస్తాడని భావిస్తారో, అలాగే సమాజ శాస్త్రం కూడా దిగ్విషయాన్ని గూర్చిన వాస్తవాలను బహిరంగపరచి, విశ్లేషించాలని కాంమ్టే భామించాడు. కానే వ్యక్తి స్వేచ్ఛ సంకల్పానికి తక్కువ ప్రాముఖ్యం ఇచ్చాడు.

## 4.6 ముఖ్య పదం :

Entity over element ఇన్ ఆర్గానిక్ సైన్స్‌లలో భాగాలు, మొత్తం కన్నా వివరంగా ఉంటాయి. సోషయాలజీలో, బయోలజీలో భాగాలకన్నా మొత్తం బాగా తెలుస్తుంది.

## 4.7 ప్రశ్నలు :

1) మానవాభివృద్ధి యొక్క మూడు దళలను పోల్చి వివరింపుము ?

2) కాంమ్టే భావన ప్రకారం సైన్సుల యొక్క వరసక్రమాన్ని పరిశీలింపుము ?

## 4.8 చదవదగిన గ్రంథాలు :

1. Masters of Socialogical Thought by Lewiscoger

2. Socilogical theroy by Timashef

3. Main currents in sociological thought by Aaron. R

యూనిట్ - 2

## తొలి ఆలోచనా పరులు - మార్గ దర్శకులు

# హెర్బెర్ట్ స్పెన్సర్ పరిణామ సిద్ధాంతం

విషయ క్రమం


**4.9** ఆశయాలు

**4.10** పరిణామ భావన

**4.11** పరిణామ సూత్రం

**4.12** విశ్వవ్యాపిత సత్యాలు

**4.13** పరిణామం

**4.14** రెండు ఆలోచనా ధోరణులు

**4.15** మిలిటెంట్ సమాజం

**4.16** సామాజిక వ్యవస్థ

**4.17** ముగింపు

**4.18** ముఖ్య పదాలు


జీవి - సమాజ పోలిక


**4.19** పరిచయం

**4.20** పోలికలు

**4.21** తేడాలు

**4.22** ముగింపు (జీవి - సమాజ పోలిక)

**4.23** ముఖ్య పదాలు

**4.24** ప్రశ్నలు

**4.25** చదువదగిన గ్రంధాలు


## 4.9 ఆశయాలు

ఈ పాఠం ఉద్దేశం, ఆశయం పరిణామ సూత్రాలు తెలుసుకోవడం మరియు ఆర్గానిక్ లేక అంగిక నమూనా భావనను తెలుసుకోనడం.

## 4.10 పరిణామ భావన :

హెర్బర్ట్ స్పెన్సర్ అన్ని దిగ్విషయాలను మూడు కేటగిరీలుగా విభజించాడు. అవి : ఇన్ - ఆర్గానిక్ లేక ప్రాణ రహిత వస్తు సముదాయం

(2) ఆర్గానిక్ లేక ప్రాణంలో ఉన్నవి

(3) సూపర్ - ఆర్గానిక్ : సమాజాలుగా ప్రాణ జీవులుగా రూపొందడం,

స్పెన్సర్ ప్రకారం ఈ మూడింటి మధ్య కామన్‌గా కొన్ని విషయాలున్నాయి. అవన్నీ పరిణామ సిద్ధాంతం వల్ల గైడ్ చేయబడతాయి. స్పెన్సర్ ప్రకారం మూడు కూడా పరిణామ సిద్ధాంతం వల్ల నిర్వహించబడుతున్నాయి.. పరిణామ సిద్ధాంతం అన్నిటికీ ప్రధానమైంది. దాని ప్రభావానికి లోనుకాకుండా, బద్ధుడు కాకుండా ఏదిఉండదు. అంటే సంభవించే ప్రతిస్థితి పరిణామం నిర్ణయిస్తుంది.

స్పెన్సర్ ప్రకారం పరిణామం ప్రాణ జీవులలోనూ, సమాజాలలో గమనం గనుక, ఉంటుందిగనుక అవగాహనకు అనుకూలంగా ఉంటుంది. పరిణామ ప్రాసెస్‌ను అర్థం చేసుకొని దాని స్వభావాన్ని గూర్చి తెలుసుకోవచ్చు. (అయితే దురదృష్టవ శాత్తు, స్పెన్సర్ వ్యక్తులు, సమాజాల పరిణామం, సమాజ స్వభావాన్ని ఏ విధంగా తెలియజేస్తుందో వివరించలేదు.)

పరిణామ భావన స్పెన్సర్ మనస్సులో ప్రభలంగా ఉంది. సమాజగతి శీలత పరిణామ ప్రాసెస్ నుంచి ఊపందుకొంటుంది. పరిణామ ప్రాసెస్ సమాజ హేతువుగా కారణంగా ఉంటుంది. ఈ స్థితి సమాజగతిశీలతను వివరిస్తుందని "స్పెన్సర్ భావిస్తాడు. కాబట్టి అతని ప్రకారం సమాజ శాస్త్రం, సమాజాన్ని పరిణామ ప్రాసెస్ దృష్టితో అధ్యయనం చేయాలి. సోషియాలజీ సైన్సుగా రూపొందాలంటే, తప్పకుండా పరిణామ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకోవాలని భావిస్తాడు.

## 4.11 పరిణామ సూత్రం :

అభివృద్ధితో స్వాతంత్రత ఉండి, ఒక దశకు మరి ఒక దళకు భిన్నత ఉండి, తర్వాత దశ అంతకు పూర్వపు దశ మోద అభివృద్ధిని సూచించే ప్రక్రియ పరిణామం. ఇది విశ్వవ్యాపితలక్షణం. ప్రతి దానిలోనూ పరిణామము జరుగుతుంది. క్లుప్తంగా చెప్పాలంటే విశ్వంలో నున్న సమస్తం రూపాంతరం చెందుతంది. ఈ విధమైన విశ్వవాపిత పరిణామ భావన, నేపధ్యంలో "స్పెన్సర్ పరిణామ సిద్ధాంతాన్ని రూపొందిస్తాడు, ఫిజిక్స్ సూత్రాలననుసరించి సిద్ధాంతాన్ని అభివృద్ధి చేస్తాడు. "జనరల్ పరిణామ సూత్రం అనే పేరుతో ఆ సూత్రం వస్తు సముదాయానికి, ప్రాణంతో ఉన్నవాటికి వ్యక్తులకు, సమాజాలకు అన్వయించబడుతుంది. ఈ సూత్రం మూధు విశ్వవ్యాపిత సత్యాలను, నాల్గు ప్రతిపాదనలు కల్గి, ఒకదానిమోద ఒకటి ఆధారపడి, అన్నీ పరిణామ సిద్ధాంతం మోద ఆధారపడి ఉంటాయి.

## 4.12 విశ్వవ్యాపిత సత్యాలు :

1. శక్తి యొక్క నిరంతరత్వం పరిణామం వాతావరణంలో ఉండే శక్తి ప్రేరణతో వాటిల్లుతూ, జ్ఞానాన్ని ఉన్నత దశకు పెంపొందిస్తుంది. అవి ఎల్లప్పుడూ ఉంటాయి. ఆ నిరంతరత్వం వల్లనే పరిణామం ఎల్లప్పుడు సంభవిస్తుంది.

2. ద్రవ్య పదార్థం : ద్రవ్య పదార్థం యొక్క నాశనం లేని తనం : పరిణామ ప్రాసెస్‌లో పదార్థ వినాశనం ఉంటుంది. ఆ వివాశనం పూర్తి పతనాన్ని కల్లజేయుదు పైగా, మరొక దశలో ద్రవ్య పదార్థం సమన్వయం చెంది నాశనం లేని తనాన్ని బుజావు చేసుకొంటుంది. ఏ విధమైన మార్పులలోనైనా, ద్రవ్య పదార్థం ఉండటమేగాక లేకుండాపోదు.

3. పదార్థం నిరంతరత్వం : పదార్థం ఒక రూపం నుంచి మరొక రూపానికి మారుతున్నపుడు, పదార్థంలో ఇమిడి ఉన్న శక్తి మొదటి రూపం నుంచి తర్వాత రూపానికి చేరుతుంది. పదార్థం రూపాంతరం చెందుతూ శక్తిని నిరంతరం కొనసాగిస్తూంటుంది.

ద్వితీయ ప్రతిపాదనలు : ఇవి నాల్లు ఈ నాల్లు ప్రతిపాదనలను ఈక్రింది విధంగా పేర్కొనవచ్చును.

1. పరిణామాన్ని ప్రోద్బలం చేసే శక్తులు పరస్పర సంబంధితాలయి ఉంటాయి. వాటి మధ్య సంబంధం తాత్కాలికం కాదు పర్మనెంట్‌గా "నిరంతరం. కొనసాగుతుంది.

2. పదార్ధ శక్తులు పోవు పైగా సమానత్వాన్ని పొందుతాయి.

3. పరిణామక్రమంలో, పదార్థం ఏ విధమైన ఆటంకం ఏ శక్తి నుంచి ఉండని విధంగా పదార్థం మార్పు జరుగుతుంది.

4. ఈ విధమైన మార్పులో రిథమ్ ఉంటుంది. అన్వయించబడే భావాలు ఈ మూడు విశ్వవాపిత సూత్రాలు నాల్గు ద్వితీయ ప్రతిపాదనలు కలిపి పరిణామ సిద్ధాంతం అవుతుందని స్పెన్సర్ భావించాడు. ఆ సిద్ధాంతం పరిపూర్ణం కావడానికి అతడు. నాల్గుభావాలు కూడా కలుపుతాడు.

1) సజాతీయమైన వాటిల్లో నిలకడలేని తనం : సజాతీయమైన పదార్థంలో నిలకడలేని తనం ఉంటుంది. వాతావరణంలో మార్పు కలగజేపే ఈ .శక్తుల ప్రభావం వల్ల అది సజాతీయత కోల్పోయి అనేక రూపాలయి తేడాలతో ఉంటుంది.

2) ప్రభావాలు రెట్టింపు : అనేక రూపాలయి, తేడాలుచ్చాక, అది జాయమెట్రిక్ రేషియోలో (అంటే 1,2,3, లాగా గాక 2,4,8 లాగా) రెట్టింపవుతుంది. స్వయం పోషకత్వంతో, క్రిత్రరంగా తయారవుతుంది. చాలా భాగాలు పెరిగి అనేక తేడాలు కల్గి ఉ ంటాయి.

3) వేరు చేయుట : విభేధీకరణ ఒక సారి తటస్థించాక, యూనిట్లలో స్పెషలైజేషన్ పెరుగుతుంది, ఈయూనిట్టు వేటికవే, ప్రత్యేకంగా పనిచేస్తున్నా, ఒక దశలో అవిమొత్తంగా తయారవుతాయి. ఒకేరకమైన యూనిట్లు కలసి మొత్తంగా రూపొందుతాయి.

4) సమతుల్యం : మొత్తంగా తయారయినది మరల విడిపోయే ప్రాసెస్‌కు లోనవుతుంది. అయితే ఈ ప్రాసెస్‌లో కంట్రోల్ హద్దు ఉంటుంది. పదార్థం, వాతావరణం మధ్యసమన్వయం ఏర్పడ్డాక, వాతావరణంలోని వివిధ శక్తులకు పదార్థం చక్కగా సర్దుబాటుచేసుకొన్నాక విభేదీకరణ ప్రాసెస్‌కు లిమిట్, హద్దు ఏర్పడుతుంది.

## 4.13 పరిణామం :

ఈ పై నాల్గు అన్వయించబడే భావాలతో స్పెన్సర్. యొక్క పరిణామ సిద్ధాంతం పూర్తవుతుంది మరియు పరిణామ ప్రాసెస్ యొక్క పూర్తి చిత్రం రూపొందుతుంది. పరిణామసిద్ధాంతం ప్రకారం ఏ పదార్థం అయినా తొలుత మిశ్రమము కాకుండా ఐక్యతగానే ఉంటుంది. సజాతీయమైను అచ్చమైన పదార్థం అనివార్యంగా నిలకడలేని విధంగా ఉంటుందీ. పదార్థం వాతావరణంలోని మార్పుకు అనుకూల శక్తుల ప్రభావానికి లోనవుతుంది. గనుక పాత స్థితిలో పదార్థం ఉండలేదు. మిశ్రమంకాని, అచ్చమైన పదార్థంలో విభేదీకరణ సంభవిస్తుంది. ఆ స్థితిలో వివిధ ప్రత్యేకతరహా యూనిట్లు పదార్థంలో నెలకొంటున్నాయి. ఈ ప్రాసెస్‌లో పదార్థం నానావిధాలైన రూపాలుగా తయారువుతంది. ఒకే తరహా యూనిట్లన్నీ గుత్తగా, సమూహంగా తయారవుతాయి. ఆ సమూహం క్రీయమైన విభేదీకరణతో 'మరియు మొత్తంగానూ కొనసాగుతుంది. ఈ నిరంతర ప్రాసెస్ (దీనినే పరిణామం అంటాడు స్పెన్సర్ సమతుల్యం దళ ఏర్పడేదాకా కొనసాగుతుంది.

సూపర్ ఆర్గానిక్ పదార్థం అయిన సమాజ వ్యక్తులు కూడా పరిణమం ప్రాసెస్‌కు లోనవుతారు. మొదట్లో సమాజం చిన్నదిగా ఒకే విధంగా, మొత్తంగా ఉండేది. కొద్ది భాగాలతో అటే వాటిల్లో తేడాలు లేకుండా, దాదాపు అవే ప్రకార్యాలు నిర్వర్తిస్తూ ఆ భాగాలుండేవి. ఏభాగం ఏ విధమైన క్రార్యల నిర్వర్తించేది చెప్పగలిగే స్థాయి కూడా లేదు. ఆభాగాలకు కలసి ఉండటంలో పోందిక ఈ సూపర్ ఆర్గానిక్. భాగాలలో ఉండదు. సమాజం ఏ బంధంతో కలసి ఉండదు. పైగా, సమాజవ్యవస్త ఖచ్చితంగా ఇదమిద్దంగా రూపొందలేదు. మొత్తాన్ని విడిపోకుండా ఏ రూలుగాని, పద్దతిగాని లేదు.

స్వాభావికమైన పరిణామ సిద్ధాంతం ప్రభావంతో సమాజం పొందికలేని మొత్తం నుంచి ఖచ్చితమైన పొందికగల వేర్వేరు లక్షణాలు గల దశకు చేరుతుంది. మార్పును ఆపాదించే, తెచ్చే శక్తుల ప్రభావం వల్ల మార్పుకు లోనయి. పరిణామం వైపు మొగ్గుచూపుతుంది. స్పెన్సర్ తన ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషియాలజీలో ఈ క్రింది పరిణామ కారకాలను గుర్తిస్తాడు.

**1) ఒరిజినల్ బహిర్ కారకాలు :**

వాతావరణం, పుష్ప వృక్ష ఫల, సముదాయం, పర్వతాలు, సముద్రాలు మొదలయినవి.

**2) ఒరిజినల్ అంతర్గతకారకాలు :**

భౌతిక, మేధోపర, ఎమోషనల్, ఉద్రేకపరమైన మానవుల లక్షణాలు

**3) ద్వితీయ కారకాలు :**

1. సమాజంచే వాతావరణాన్ని ప్రగతి శీలపరంగా సర్దుబాటు
2. జనసాంద్రత - సమాజసైభా
3. వ్యక్తి - సమాజం పరస్పర (ప్రభావం
4. వ్యక్తులు - సమాజంలో పోగైన సంపద

(a) భౌతిక పర అపెయన్స్స్ (b) భాష (c) జ్ఞాన పెంపుదల (d) ఆచార వ్యవహారాలు, నీతి నియమాలు, సంస్థలు

(e) సమాజం మరియు ఇరుగుపొరుగు సమాజాల మధ్య సంఘర్షణ

ఈ పై చెప్పబడిన నిరంతరంగా మర్పు తెచ్చే వివిధ శక్తుల ప్రభావ ఫలితంగా సమాజం మార్పుకులోనవుతుంది. మొత్తంగా కలిసి మెలసి ఉండే క్షణం పోయి, వేర్వేరు అనేక రూపాలు లక్షణాలు గలదిగా సమాజం రూపొందుతుంది. 'సమాజ భాగాల వ్యవస్థాపరమైనవే గాక, కారకపరమైనవి. అవి పొందిక లేని కార్యక్రమాలు జరుపతాయి. ఈ కార్యక్రమాలన్నీ వేరే వేరేగా "స్పెషలైజ్డ్‌గా కూడా ఉంటాయి. ఒక కార్యక్రమం ఒకే భాగం నిర్వర్తిస్తుందేగ్గాని మిగతా భాగాలు ఏవిధంగానూ భాగస్వాములుకావు. ఆ స్థితిలో మొత్తం అనేది ముక్కలుగా అయే ప్రమాదం ఉంది. అంటే మొత్తంలో ఉన్న భాగాలు ఎప్పుడైతే వేటికవే పనిచేస్తు ఉన్నపుడు, సహజంగా ఆ మొత్తం అని వార్యంగా ముక్కలుగా అవుతొంది. అయితే, ఈ ప్రమాదం వివిధ భాగాల మధ్య నున్న కలివిడి నుంచి తప్పిపోయింది. భాగాలు వాటికవే పనిచేస్తున్నా, ఈ భాగాలు కలిసి యూనియన్‌గా పనిచేస్తాయి. ఈ పరస్పర సంభందమే సమగ్ర సమతుల్య మొత్తాన్ని రూపొందిస్తుంది.

సమగ్రమైన మొత్తం చక్రీయమైన తేడాలుగా, వేరువేరు భాగాలుగా ఉంటుంది. ఈ ప్రక్రియ సమాజం, వ్యక్తులు మరియు వాతావరణంలోని మార్పుతెచ్చే శక్తుల మధ్యసమన్వయం, సమ((గ్రత ఏర్పడిన దాకా ఉంటుంది.

## 4.14 రెండు ఆలోచనా ధోరణులు :

స్పెన్సర్ సిద్ధాంతంలో రెండు ఆలోచనా ధోరణులున్నాయి. అందులో ఒకటి మరొకదానికన్న కూడా స్పెన్సర్ పరిణామ సిద్ధాంతానికి అతి దగ్గరగా ఉంటుంది.

సింపిల్ కాంపౌండు డబ్లీ కాంపౌండ్ ట్రిబ్లీ కాంపౌండ్

మొదటి ఆలోచనా ధోరణి ప్రకారం పరిణామం సిద్ధాంతంలో సింపిల్‌గా ఉన్న సమాజం కాంపౌండ్‌గా రూపొందుతుంది. అంటే సమాజం చిన్న దశనుండి పెద్దదళకు చేరుతుంది. ఈ పరిణామ ప్రక్రియలో నాల్గు తరహా సమాజాన్ని గుర్తించడం జరిగింది. అవి సిరిపిల్, కాంపౌండ్, డబ్లీ కాంపౌండ్ మరియు ట్రిబ్లీ కాంపౌండ్ మొత్తంగా అయే ప్రక్రియలో ఈ తరహా సమాజం తయారవుతుంది. చిన్నతరహా సమాజాలనుంచి కాంపౌండ్ సమాజాలు,. మళ్లా డబ్లీ కాంపౌండ్ సమాజాలుగా ట్రిబ్లీ కాంపౌండ్ సమాజాలు పెంపొందుతాయి. ఏ తరహాకు అదే అంటే వ్యవస్త సంక్షిష్టతననుసరించి ఒక సమాజం నుంచి. మరొక సమాజాన్ని. గుర్తించవచ్చు. వాటిల్లో నుండే క్లిష్టథనుబట్టి వాటి ప్రత్యేకతను గమనించవచ్చు. సింప్ల్ సమాజం కుటుంబాలను, కాంపౌండ్ సమాజం (క్లాన్‌కు) గోత్రం గుంపును, డబ్లీ కాంపౌండ్ సమాజం తెగలను ట్రిబ్లీ కాంపౌండ్ సమాజం జాతులను రాష్ట్రాలను కల్గి ఉంటాయి.

సైజు, వ్యవస్థ పెరిగేకొద్దీ అధికార వ్యవస్థలో జీవన విధానంలో తేడాలోస్తాయి. చిన్న తరహా సమాజాలలో జీవితం .దేశ దిమ్మరిగా ఉంటుంది. నియంత్రణ కేంద్రం, ప్రజల మంచి కోసం, ఉండదు. సమాజం కాంపౌండ్ అయాక దేశ దిమ్మరితనం తగ్గుతుంది. పైగా సమాజ నియంత్రణ కేంద్రం ఏర్పడుతుంది. ఇంకా సమాజం కాంపౌండ్ అయాక, దేశ దిమ్మరతనం ఇంకా తగ్గాక, జీవితంలో స్థిరత్వం వస్తుంది. సమాజం ట్రిబ్లీ కాంపౌండ్ అయాక జీవితంలో బాగా స్థిరత్వం ఏర్పడి సమాజ వ్యవస్థ నిలకడగా, పక్కాగా ఉండి మంచి బలమైన గట్టి. ప్రభుత్వం ఏర్పడుతుంది.

ఈ క్రింది చార్ట్ ద్వారా వివరాలు గ్రహించవచ్చు.

| సమాజరకం | హెడ్ షిప్ లేక నాయకత్వం | జీవిత విధానం |
|---|---|---|
| చిన్న సమాజం | నాయకత్వం లేని (దశ) | దేశ దిమ్మరిత్వం |
| కాంపౌండ్ సమాజం | కథాజిత్తుగా అప్పుడప్పుడూ నాయకత్వం (ఏర్పడేదళ) | పూర్తిగా స్థిరపడని దళ |
| డబ్లీ కాంపౌండ్ | నిలకడలేని నాయకత్వం | స్థిరపడని లేదా స్థిరపడిన దళ |
| ట్రిబ్లీ కాంపౌండ్ | నిలకడ గల నాయకత్వం | స్టిరపడిన దళ |

మిలిటెంట్ పారిశ్రామికమైన :

ఇంతముందు, స్పెన్సర్ యొక్క రెండు ఆలోచనల ధోరణుల గూర్చి చెప్పుకొన్నాం. రెండో ఆలోచన ప్రకారం మరో రకమైన వేరే విధమైన బిపరిణామం ఏర్పడి మిలిటెంట్ సమాజం నుంచి పారిశ్రామిక సమాజం దశకు చేరుతుంది. ఆ విధంగా రెండు తరహాలైన సమాజాలను గుర్తించడం జరిగింది. ఈ రెండు తరహా సమాజాలు మిలిటెంట్, ఇండస్ట్రియల్ దేనికదే పోలిక లేకుండా ఉంటాయి.

## 4.15 మిలిటెంట్ సమాజం :

మిలిటెంట్ సమాజం ఆ పదమే సూచిస్తున్నట్టు మిలిటరీ కార్యక్రమాల లక్షణాలతో ఉంటుంది. ఆ తరహా సమాజ వ్యవస్థకు మిలిటరీ నాయకత్వం ఉంటుంది. ఆ నాయకత్వం అధ్వర్యంలో కార్యక్రమాలు సమాజంలో నిర్వహించబడుతూ ఉరిటాయి. - అన్ని అధిశాలలో మత పరమైనవి కూడా - మిలటరీ నాయకత్వం నిరంకుశంగా ఉంటారు. ప్రజలు 'క్రమశిక్షణగా ఒక విధంగా చెప్పాలంటే ప్రజలు బానిసలుగా ఉంటారు. ప్రజల ప్రభుత్వం మధ్య బలవంతపు బ్రాహ్మణార్ధంలాగా సహకారం ఉంటుంది. ప్రైవేట్ జీవితం,

పబ్లిక్ జీవితం మధ్య స్పష్టమగు ప్రత్యేక గుర్తింపు అతి దగ్గరగా ఉంటుంది. రాజ్యం ప్రైవేట్ జీవితంలోని అన్ని అంశాలలోనూ జోక్యం చేసుకొంటుంది. ఎప్పుడూ అవసరం అనుకొంటే అపుడు, వేళా, పాళా లేకుండా సమయ సందర్భం కూడా లేకుండా ప్రైవేట్ జీవితాల్లో జోక్యం చేసుకొంటుంది. మానవ, వ్యక్తిగత హక్కులుండవు. పైగా సమాజ సభ్యులు మొత్తం కోసం అంటే సమాజం కోసమేగాని, మొత్తం భాగాలుకోసం కాదు అనే వాదన మిలిటెంట్ సమాజంలో వ్యక్తి స్వేచ్ఛ ఆటంకాలను, అవరోధాలను సమర్థిస్తుంది.

## 4.16 సామాజిక వ్యవస్థ

సామాజిక వ్యవస్థ పనితీరు మిలిటరీ - పొలిటికల్ స్థితి ననుసరించి (క్రమపద్దతిలో ఉంటుంది. ఏ విధమైన చలనశీలత లేకుండా వ్యక్తులు గ్రేడులలోకి, నిర్ణీత స్థానాల్లో ఉంచబడతారు.

పారిశ్రామిక తరహా సమాజం ఉన్నత దళకు చెందినదై ఉంటుంది. మిలిటెంట్ సమాజం లాగా ఉండదు. పారిశ్రామిక సమాజానికి మిలిటెంట్ సమాజానికి తేడా పరిశ్రమల సంఖ్యలో లేదు ఎందుకంటే మిలిటెంట్ సమాజంలో కూడా పరిశ్రమలుంటాయి. అయితే తేడా రెండిటి మధ్య పారిశ్రామికాభివృద్ధి మొదట కేంద్రీకరించడంలో ఉంది. పారిశ్రామిక సమాజంలో ముఖ్యమైనవి పరిశ్రమలు. పారిశ్రామిక విధానాలు మిలటరీ అంశాలకన్నా 'ప్రాముఖ్యతతో ఉంటాయి. మిలిటరీ కార్యకలాపాలు, రెగ్యులేటరీ సిస్టమ్, పారిశ్రామిక అంశాలకన్నా ప్రాముఖ్యత లేకుండా నేపథ్యంలోకి నెట్టి వేయబడుతాయి. అంటే పారిశ్రామిక అంశాలకే ప్రాముఖ్యత ఉంటుంది. వ్యక్తి స్వేచ్ఛ, సృజనాత్మకత పారిశ్రామికాభివృద్ధికి మౌలికమైన అత్యవసరమైనవి గనుక రాజ్యం వ్యక్తి హక్కులను, సృజనాత్మకతను 'ప్రోద్బలిస్తుంది, ఊతమిస్తుంది. వ్యక్తి స్వేచ్ఛకు సృజనాత్మకతకు ప్రాముఖ్యత, తగిన గుర్తింపు ఉంటుంది. వ్యక్తుల పారిశ్రామిక కార్యకలాపాల్లో రాజ్యం జోక్యం చేసుకోకుండా ఉంటుంది. అతి తక్కువ, నామమాత్రమైన కంట్రోలు మాత్రమే ఉంటుంది. ఒక విధంగా సపోర్టు రాజ్యం నుంచి ఉంటుంది కూడా.

కంట్రోలు, వత్తిడి, ఆధిపత్యం, నియంత్రత్వపోకడలు లేనపుడు వ్యక్తుల సహకారం రాజ్యానికి సహజంగా ఉంటుంది. పెత్తం దారీపోకడలు రాజ్య వ్యవస్థలో లేనపుడు స్తిరీకరణలో కూడా సంక్లిష్టత, రెజిడిటీ కఠినత్వం ఉండదు. పైగా వ్యక్తులు ఒక స్థానం నుంచి మరొక స్టానానికి స్వేచ్ఛగా గతిశీలత చెందుతూంటారు.

స్పెన్సర్ ప్రకారం భవిష్యత్‌లో పారిశ్రామికత్వం పరిపక్వత చెందే కొద్దీ, పరిణామ ప్రక్రియ బాగా వాటిల్లి నీతి వంతమైన, నైతిక విలువలతో ఉండిన రాజ్యం అవతరిస్తుంది. ఆ రెజీమ్‌లో ఆ ప్రభుత్వ అధ్వర్య దశలో మానవుని నైతిక తనం, స్వభావం సమాజ ప్రధాన ఆశయంగా ఉంటుంది.

## 4.17 ముగింపు :

రెండు విధాలైన పరిణామ స్కీమ్‌లు, స్పెన్సర్ ఉద్ఘాటించినా కూడా, చిన్న సమాజ దళశనుంచి పెద్ద సమాజ దశ వరకు, పరిణామం చెందే విధానమే అతని సిద్ధాంతంలో ప్రాముఖ్యత వహించింది. పరిణామం క్రమంగా, ప్రగతి పరంగా యూనిఫార్మ్‌గా, ఒకే విధంగా వాటిల్లుతుందనేది మౌలికమైన భావన, ప్రధానమైన భావన స్పెన్సర్‌ది.

అయితే కొంత మంది విమర్శకుల ప్రకారం పరిణామం ఎల్లప్పుడూ ప్రగతి పరంగా ఉండదు. అపుడపుడు, కొన్ని సమయాల్లో పరిణామానికి వ్యతిరేకంగా, యూనిఫారం కాకుండా మల్టీ ఫారంకు అనుకూలంగా ఉంటుందని విమర్శకులు వాదిస్తారు. నిజానికి స్పెన్సర్ కూడా పరిణామం ఎల్లప్పుడూ ప్రగతి పూర్వకంగానే ఉండకపోవచ్చని అంటాడు. అనుకూల పరిస్థితులు, స్టితిగతులున్నపుడు మాత్రమే 'ప్రగతిపరంగా పరిణామం ఉంటుంది. సమాజభిన్నత్వానికి అనుకూలంగా, మరియు సమాజ ప్రగతి. పూర్వకంగా చర్యలున్నంత వరకు పరిణామం ప్రగతి పరంగా ఉంటుంది. లేనట్లయితే సమాజంలో వ్యతిరేక ప్రక్రియ నెలకొంటుంది.

## 4.18 ముఖ్యమైన పదాలు

| | | |
|---|---|---|
| Compound Society | : | క్లిష్టతరమైన, విభేదీకరణ పరంగా ఉండే సమాజం. గోత్రాల ఏక వంశీయుల ప్రాతిపదికపై ఏర్పడ్డ బంధు సమూహం తరహా కుటుంబాలు కల్గి ఉంటుందా సమాజం. |
| Doubly compound Society | : | కాంపౌండ్ సమాజం కన్న ఎక్కువ క్లిష్టతరమైన, విభేదీకరణతో ఉన్న తరహా సమాజం. |
| Industrial Society | : | తెగలతో కూడిన సమాజం అది. మిగతా అన్నిటికన్నా మిన్నగా పారిశ్రామిక కార్యకలాపాలే ఎక్కువగల సమాజం. |
| In - organic | : | జీవంలేని |
| Militant Society | : | మిలటరీ కార్యకలాపాలు గల సమాజం |
| Organic | : | జీవం కలది |
| Simple Society | : | యూనిఫార్మ్‌గా ఉండి, విభేదీకరణ లేని సమాజం దీనిలో కొన్ని కుటుంబాలుంటాయి. |
| Super Organic | : | స్పెన్సర్ ప్రకారం జీవంగల వ్యక్తులతో కూడిన సమాజం సూపర్ ఆర్గానిక్ సమాజం. విడి వ్యక్తులకంటె అది ఎక్కువైనది. |
| Tribly Compound Society | : | కాంపౌండ్ సమాజం కన్న అధిక క్లిష్టతరమైన, విభేధీకరణ పొందిన సమాజం తెగల కలయిక వల్ల ఏర్పడిన జాతులను కల్గి ఉన్న సమాజం. |

# జీవి - సమాజ పోలిక (Organic Analogy)

## 4.19 పరిచయం :

వ్యవస్థ, ప్రకార్యం, నిర్వహణ సందర్భంలో, సమాజాన్ని ఎనలైజ్ చేయడానికి హెర్బర్ట్‌స్పెన్సర్ అనుకూలమైన, తన వివరణలకు పనికివచ్చి, ఉపయోగపడే పనిముట్టులాంటిది పెంపొందించాడు. ' అదే, ఆ పనిముట్టు ఆర్గానిక్ ఎనాలజీ, సమాజాన్ని - జీవిని పోల్చడం, 1830 లో ప్రకటించిన తన సోషల్ స్టాటిక్ పుస్తకంలో సామాజిక జీవి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఆ పుస్తకముల ముద్రణలో సమాజం జీవి పోలికల్ని వివరించాడు.

స్పెన్సర్ సమాజాన్ని మానవ జీవితో, లేక జంతువుతో కూడా పోల్చదగినదిగా భావిస్తాడు. సమాజం, కూడా వ్యక్తికున్న వ్యవస్థలాగానే నిర్వర్తించబడింది. అతనిప్రకారం రెండిటికి ఒకే నిర్వచనం వాడవచ్చు, ఉపయోగించవచ్చు. జీవిలాగానే, సమాజం కుడా రూపం మారేటపుడు, "పెరగడం, వికసించడం, పతనమవడం దశలిపుడు, జీవిలాగానే మార్పుకు లోనవుతుంది.

## 4.20 పోలికలు

విశేషమేమంటే, ప్రత్యేకంగా స్పెన్సర్ సమాజం-జీవి మధ్య పోలికలు వ్రాసాడు.

1) జీవి - సమాజం ప్రాణరహిత వస్తువులలాగా కాకుండా సైజులో పెరుగుతూ ఉంటాయి.

2) జీవి - సమాజం సైజులో పెరిగి, ఆ రెండిటి వ్యవస్థలు క్లిష్టఓజఊరమవుతాయి. తొలిగా జీవి కేవలం ఒకే సెల్యులర్ ఎనీటిటీగా, సైజు పెరిగాక సెల్స్‌సంఖ్య పెరుగుతుంది. పైగా, వివిధ అంగాల మధ్య తేడా ఏర్పడుతాయి. సమాజంలోనూ అదే జరుగుతుంది మొదట్లో, సమాజ వ్యవస్థ చిన్నదిగా, సింపుల్‌గా ఉండేది. ఆ చిన్నసమాజంలో ఒకటో, రెండో బాగాలుండేవి. ఆయా కొద్దిభాగాలు తేడా లేకుండా ఒకేరకంగా ఉండేవి. సమాజం పెరిగేకొద్ది అందులోని భాగాలు తేడాలలో, పోలిక లేకుండా ఉంటాయి. ఫలితంగా సమాజం క్లిష్టతరమవుతుంది.

3) సమాజం - జీవిలలో అభివృద్ధితో గూడిన. తేడాలున్న వ్యవస్థతోబాటు వాటి (ప్రకార్యాలలో కూడా తేడాలుంటాయి. మొదట్లో అట్టి తేడాలతో లేని భాగాలు అన్ని ఒకే విధమైన క్రార్యాలు నిర్వర్తిస్తుంటాయి. ఫలితంగా, ఏభాగం ఏప్రకార్యాన్ని నిర్వర్తిస్తుందో కనుక్కోడానికి వీలుగాదు. కాని, భాగాలలో తేడాలొచ్చేసరికి, వాటి ప్రకార్యాలలోని తేడాలను గమనించవచ్చు. 'ప్రతియొక్క భాగం ఏదో ఒక ప్రకార్యాన్ని విడిగా, అంటే మిగతాభాగాలకన్నా వేరుగా, నిర్వర్తిస్తుంది.

4) జీవి, సమాజంలో కూడా సైజులో, వ్యవస్థలో, ప్రకార్యాలలో వచ్చే తేడాలు కథాజిత్తుగా, ఎడాపెడా రావు, ఏర్పడవు. . పైగా, ఆ రెండిటి స్వభావాలు పరిసరాల కారకాలకు సర్దుబాటు చేసుకొన్నాక,.సర్దుబాటు అయాక తేడాలు ఏర్పడతాయి. జీవి, సమాజం కూడా పరిసరాల సమస్యలను, పరిసరాల సవాళ్ళను ఎదుర్కొంటాయి. జీవి, సమాజం యొక్క స్వభావాలకు పరిసరాల సవాళ్ళకు, సమస్యలకు పొందిక కుదిరినపుడు, ఆ పొందిక ఫలితంగా సైజులో, వ్యవస్తలో, ప్రకార్యాలలో తేడాలు సంభవిస్తాయి.

5) జీవి, సమాజం రెండూ కూడా విడిభాగాలజాతిగా ఉంటుంది దేనికదే..ఆ భాగాలు మొత్తంగా ఉన్నా, అవి వేటికవే పనిచేస్తాయి. అవి కొంత మేరకు స్వాతంత్ర్యం, కంటి న్యూటీ పొంది ఉంటాయి. మొత్తాన్ని వినాశనం చేసినప్పటికి, జీవి, సమాజంలో కొన్ని భాగాలు పనిచేస్తూనే ఉంటాయి. ఉదాహరణకు జీవి చనిపోయాక, కొన్నిభాగాలు ప్రాణంతో కొంతసేపు ఉండవచ్చుకాని,

అవి వాటి ప్రకార్యలు నిర్వహించలేవు. అదేవిధంగా సమాజంభూకంపం యుద్ధం లేక ఏదైనా విపత్తువల్ల నాశనం అయినా, సమాజం మొత్తం అవ్యవస్థకు లోనయినా కొన్నిభాగాలు పనిచేస్తూ ఉంటూ ఉంటాయి. ఉదాహరణకు కుటుంబాలు, మతపర ఆచారాలు, స్థానిక సమూహాలు.

6) జీవి, సమాజం మధ్య మరొక పోలిక ఉంది. జీవి తన ప్రకార్యాలు నిర్వర్తించడానికి కొన్ని వ్యవస్థలు బాధ్యత వహిస్తాయి. అంటే జీవి తన ప్రకార్యాలు చేయడానికి కారణం వ్యవస్థలే. జీవిలో జీర్ణవ్యవస్థ, నరాలవ్యవస్థ, రక్తప్రసార వ్యవస్థ ప్రధానమైనవి. అదేమాదిరిగా సమాజంలో కూడా రెగ్యులేట్ వ్యవస్థ (అంటే ప్రభుత్వం,) దృఢముగా నిర్వహించు వ్యవస్థ (అంటే పరిశ్రమ మరియు వ్యవసాయం) మరియు పంపిణీ వ్యవస్థ (అంటే యాత్రా, ప్రసార సౌకర్యాలు) ఉంటాయి. ఈ పైమూడు వ్యవస్థలు జీర్ణవ్యవస్థ, రక్తప్రసారణ వ్యవస్థ, నరాల వ్యవస్థలు జీవిలో పని చేసినట్లే సమాజం పనిచేయడానికి సహాయం చేస్తవి, దోహదం చేస్తవి.

ఈ పైవిధంగా స్పెన్సర్ జీవికి సమాజానికి ఉన్నపోలికలను వివరించాడు: అయితే ఆ పోలికవలన సమాజ స్వభావ వివరణ మీద పెద్దగా వెలుతురు ప్రసరింపబడలేదు. అంటే సమాజ స్వభావాన్ని స్పెన్సర్ తన జీవి సమాజం పోలికలలో వివరణ సంపూర్ణంగా ఇవ్వలేదు. స్పెన్సర్ పోలికలు నిజానికి శృతిమించాయి. పోలికలు ఎంతవరకు లాగేడంటే, పొడింగించాడంటే ఇంగ్లాండులోని రాజుకౌన్సిల్ని మనస్సులోని ప్రధానమైన భాగమైన మెడుల్లా అబ్లాంగటాతో హౌస్ ఆఫ్ లార్డ్స్ని సెరిబిల్లమ్ మరియు హౌస్ ఆఫ్ కామన్స్ని సెర్బ్రమ్తో పోలుస్తాడు. జీవి సమాజం మధ్య పోలికను అతిగా చేసి చెప్పాడు స్పెన్సర్.

## 4.21 తేడాలు :

పోలికలతోబాటు స్పెన్సర్ జీవి - సమాజం మధ్య ముఖ్యమైన తేడాలను గుర్తించాడు.

1) మొదటి తేడా ఏమంటే, జీవిలోని వివిధ భాగాలు సమగ్రంగా, మొత్తంగా, కలసిమెలసి ఉన్న భౌతిక అంశంలాగా, ఉంటాయి. జీవిలో భాగాలు అతి సామీప్యంగా ఉంటాయి సమాజంలో భాగాలు విడివిడిగా విసిరేసినట్టు ఉంటాయి.

ఉదాహరణకు కుటుంబాలు దేశంలో వివిధప్రాంతాల్లో, విస్తరించి, ఉంటాయి. అదేవిధంగా స్కూళ్ళు, వ్యాపారసంస్థలు, సమూహాలు, సంస్థలు కనక్షన్ లేకుండా, విడిగా, సపరేట్గా ఉంటాయి. సమాజంలో రెండోతేడా ఏమనగా జీవిలో చేతన చిన్న మొత్తంలో కేంద్రీకరించి ఉంటుంది. దానినే బ్రెయిన్ అంటారు. సమాజంలో చేతన మొత్తంలోకి విస్తరించబడి ఉంటుంది. సమాజంలో అన్ని' విభాగాలలో వాటి చేతన స్థానాలుంటాయి.

మూడో తేడా ఏమంటే జీవిలో ఏ భాగానికి ఉండే ప్రకార్యం, ఆ భాగానికి ఉంటుంది. ఒక భాగం బాధ్యత, పని, ప్రకార్యం మరొక భాగం నిర్వర్తించదు. ఉదాహరణకు బ్రెయిన్ ఆలోచనా కేంద్రం ఆలోచించడం అనేది బైయిన్ మినహా మరోభాగం చేయలేదు. అలాగే జీర్ణకోశం అరుగుదల బాధ్యతను నిర్వర్తిస్తుంది. ఈ ప్రత్యేక కార్యక్రమాలను జీవిలో ఉన్న ఇతర భాగాలు ఏవీ చేయలేవు, చేయవు, పైగా ఇన్ సెన్సిటివ్గా ఉంటాయి. సమాజంలో పరిస్థితి వేర్వేరుగా ఉంటుంది. సమాజంలో ఏ భాగం స్పెషలైజ్డ్గా, ప్రత్యేకంగా అందుకోసమే, ఆ పని కోసమేనని కేటాయించబడి ఉండదు. ఉదాహరణకు ప్రభుత్వం ఒక్కటే అధారిటీ కేంద్రంగా ఉండదు. అలాగే మతం ఒక్కటే నమ్మకానికి కేంద్రంగా ఉండదు. కొంతమేరకు, ప్రభుత్వం మతం భాధ్యతలను, పనులను, సమాజంలోనున్న మరికొన్ని ఏజన్సీలు కూడా నిర్వర్తిస్తాయి.

నాల్గో తేడా ఏమంటే, జీవిలోనున్న వివిధ భాగాలు మొత్తంయొక్క యోగక్షేమం కోసం పనిచేస్తాయి. జీవిలో మొత్తం అనేది భాగాలకన్నా 'ప్రాముఖ్యంతో ఉంటుంది. భాగాలు, మొత్తం కోసం పని చేస్తాయి... మొత్తం అనేది పరమావధికాని, మార్గం, మీన్స్గాదు.

పైగా దానికదే అంతం. జ్ఞానేంద్రియం, బుద్ధి ప్రతి భాగంలో విడిగా లేకుండా, కామన్‌గా ఉండటంవల్ల ఈ స్థితి నెలకొంటుంది. సమాజంలో మొత్తం భాగాలకోసం అంటే వ్యక్తుల కోసం ఉంటుంది. కామన్‌గా జ్ఞానేంద్రియంలేకుండా, వ్యక్తిగత జ్ఞానేద్రియం వల్ల మొత్తం ముఖ్యంగాదు, అంచేత, సహజంగా ఆ స్థితిలో మొత్తం యొక్క యోగక్షేమం మాత్రమే పరమావధిగాదు ముఖ్యం ఏమిటంటే భాగాలయోగక్షేమం.

స్పెన్సర్ చెప్పిన ఈ తేడాలతోబాటు, ఆధునిక విమర్శకులు ఇంకా విశేషమైన తేడాలు జీవికి, సమాజానికి మధ్య ఉన్నాయని పేర్కొంటారు. ఒకవేళ సమాజం, జీవిలాగా ఉంటే, సహజంగా అది పుట్టుక, పెరుగుదల, వృద్దాప్యం, మరణం లాంటి దశలు ఎదుర్కొనాలి. కాని, లెస్టర్‌వార్డ్ తదితర ఆధునిక తర్వాత రచయితలు పేర్కొన్నట్టు సమాజం మరణించడం జరగదు. సమాజంలో వ్యక్తులున్నంతవరకు, వారిమధ్య సంబంధాలు, చర్యలున్నంతవరకు, ప్రణాళికలున్నంతవరకు సమాజం మరణించడం అనే సమస్య ఉద్భవించదు.

స్పెన్సర్ జీవి-సమాజం మధ్య తేడాలు గుర్తించినా, పోలికలను కాదనలేదు. అతను వ్రాసిన పుస్తకంలో ప్రిన్సిపల్స్ ఆఫ్ షోషియాలజీలో రెండో భాగంలోని సెంట్రల్ థమ్ జీవి-సమాజం పొలికే అయితే ఆ సిద్ధాంతానికీ కట్టుబడి ఉన్నట్టు కాదంటాడు అతను. అతను తన భావనను ఈ క్రింది విధంగా 'పేర్కొన్నాడు "నేను జీవి సమాజ పోలిక సిద్ధాంతాన్ని మంచెలాగా, పరంజు, సారువలాగా వాడాను. మంచె, పరంజు తీసివేస్తే, వివరణకు మిగులుతుంది తన కాళ్ళమీద కాని దురదృష్టవశాత్తు అతను ప్రయత్న పూర్వకంగా, నిరంతరంగా సోషల్ ఆర్గానిజమ్ అనే పదాన్ని సమాజం పదం స్థానంలో వాడతాడు. జీవి - సమాజంపోలికనేది స్పెన్సర్‌కు ఆబ్‌సెషన్ లాంటిది. అతని మనస్సులో అదే ఆలోచన నిరంతరంగా ఉండిపోయింది. పైగా అతని ప్రిన్సిపల్స్ ఆఫ్ సోషియాలజీలో ఒక చాప్టర్ పేరు "సొసైటి ఈజ్ యాన్ ఆర్గానిజమ్" .

## 4.22 ముగింపు (జీవి - సమాజపోలిక)

స్పెన్సర్ సమాజాన్ని జీవిగా వివరించినా. నిజానికి అతనికి సమాజం జీవి కాదని రెండిటి మధ్య తేడలున్నాయని ఆతనికి అవగాహన ఉంది.

సెన్సర్ థియరీ మీద విమర్శ కేంద్రీకరణ దేనిమోద జరిగిందంటే, జీవిసమాజ పోలిక అనేది మంచెగాదని, ఆ పోలికే ఆధారం అని స్పెన్సర్ భావించడం అనే భావనమిద.

## 4.23 ముఖ్య పదాలు:

| | | |
|---|---|---|
| House of commons | = | బ్రిటీష్ పార్లమెంట్‌లో లోయార్‌హౌస్ |
| House of Lords | = | అప్పర్ హౌస్ |
| Kings Council | = | బ్రిటిష్ మంత్రి వర్గం |
| Organic Analogy | = | జీవితో సమాజాన్ని పోల్చడం |
| Telic Concept | = | అంతిమ ఉద్దేశం, గురి ప్రాముఖ్యతను చెప్పేబావన. |

## 4.24 ప్రశ్నలు

1) స్పెన్సర్ యొక్క సమాజం-జీవి పోలికకు చెప్పిన ఆధారాలేవి ?
2) స్పెన్సర్ సిద్ధాంతమైన సమాజం-జీవి పోలికను గూర్చి వ్యాఖ్యానించుము.
3) పరిణామ సిద్ధాంత పరంగా స్పెన్సర్ యొక్క జనరల్ లా వివరింపుము ?
4) సామాజిక పరిణామ సిద్ధాంతం స్పెన్సర్ పేర్కొన్న రెండు స్కీమ్‌లు పరిశీలించుము ?

## 4.25 చదవదగ్గ పుస్తకాలు :


1) Sociological thought from to Sorokin by Abraham Francis and norgan, John Henry
2) An Introduction to the history of sociology by Barnes, Harry Elmer
3) Masters of Social Thought coser
4) The making of Socilogy Fletcher Ronaled
5) Sociological Theory its Nature, growth Timasheff, Nicholas.

యూనిట్ -3

# మార్గదర్శక ఆలోచనా పరులు

# కార్ల్ మార్క్ (1818 - 1883)

**విషయ క్రమం**


**4.26** ఆశయాలు

**4.27** వర్గం గతి తార్కిక భౌతిక వాద సిద్ధాంతం

**4.28** మార్క్స్

**4.29** క్లుప్తంగా మార్క్స్ భావవలు - అంచనా

**4.30** గతి తార్కిక భౌతికవాదం - మార్క్స్ సిద్ధాంతం

**4.31** చారిత్రిక భౌతికవాదం

**4.32** ముఖ్యపదాలు

**4.33** చదవదగిన గ్రంథాలు

**4.34** ప్రశ్నలు


## 4.26 ఆశయాలు :

సామాజిక సిద్ధాంతాలు ప్రవచించి వారిలో అగ్రగణ్యుడయిన కార్ల్‌మార్క్స్ రచనలు విద్యార్థికి పరిచయం చేయడమే ఈ పాఠ్యాంశం ఉద్దేశ్యం. బి (కార్ల్‌మార్క్స్) వర్గం, గతి తార్కిక భౌతిక వాదం గూర్చి కార్ల్‌మార్క్స్ భావనలు విధ్యార్థికి తెలియజేయడం ఈ పాఠ్యాంశం మరో ఆశయం.

## 4.27 వర్గం, గతితార్కిక భౌతిక వాదం సిద్ధాంతం :

తత్వవేత్తలు ప్రపంచాన్ని ఎన్నో విధాలుగా వివరించారు, వ్యాఖ్యానించారు అయితే అసలు ముఖ్యమైన పాయింట్ ఏమంటే ఈ ప్రపంచాన్ని మార్చడం,

**మార్క్స్ :** ఈ శతాబ్దంమీద మార్క్స్ ప్రభావం అమోఘం, అద్వితీయం. ఏ వ్యక్తి అంత ప్రభావం కల్పించలేదు. బి అందుకే మార్క్‌ను ఇరవయ్యోశతాబ్దం వ్యక్తిగా చెప్పవచ్చు. ఆయన సోషలిష్టు, ఆర్థిక సిద్ధాంత వేత్త, ఆర్గనైజర్, ప్రపంచ స్థాయి విప్లవోద్యమానికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అతను గొప్ప రచయిత, బహుముఖ ప్రజ్ఞావంతుడు. ఆర్థిక, చరిత్ర, తత్వశా(స్త్రాలలో గొప్ప స్కాలర్. అంతే కాక అతను సోషల్ ప్రాఫెట్ మరియు యుటోపియన్. ప్రపంచాన్ని ఊపేసి, మేధావులందర్నీ ఆలోచింపచేసి, బహుళ ప్రచారం పొందిన రచనలు కమ్యూనిష్టు మానిఫెస్టో (ఇది ఏంజల్స్‌తో 1848 లో కలసి వ్రాసారు) దాస్ కాపిటల్ (1867-1894) మరియు. పశ్చిమ సమాజాల గూర్చి, సామాజిక భావనలు.

మార్క్స్ పెట్టుబడీదారీ సమాజం యొక్క ఫాక్టరీ వ్యవస్థలోని ఆర్థిక మనిషిని ప్రొలిటీరియట్‌గా రూపొందించాడు. ఆర్గనైజ్ చేసుకునే హక్కుగల వానిగా దోపిడీకి, సామాజిక అన్యాయానికి, వత్తిడికి వ్యతిరేకంగా ఉద్యమించే వానిగా తయారు చేసాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ బీదవారికి కనీస డిగ్నిటీ లేకుండాగనూ దాని సాధనే నూత్న సామాజిక, ఆర్థిక నెలకొనాలని ఊహిస్తాడు. అతని భావాలన్నా, "పేరు అన్నా అనుయాయులకు, అభిమానుకు ఉద్వేగం కల్గితే, శత్రువులకు కలవరం పుడుతుంది. సోవియట్ యూనియన్ పడిపోక ముందు. ఆ దేశ పార్టీ చేసిన వాఖ్యలు, అఫిషియల్, మార్క్సిస్టు సిద్ధాంతాలు ఉండేవి. నేడు చైనా, వియత్నాం తమ దేశ సామాజిక వ్యవస్థ కనుగుణంగా మార్క్స్ బోధనలను అమలు చేస్తున్నాయి. నేడు అభివృద్ధి చెందిన దేశాల మీద కూడ మార్క్స్ బోధనల ప్రభావం ఎంతో ఉంది. ప్రత్యేకంగా, సమాజశాస్త్రం మీద మార్క్స్ రచనల ప్రభావం ఎనలేనటువంటిదిబీ గణనీయమైనది. ఇక ముందు పేజీలలో ఈ క్రింది అంశాల అవగాహన చేసుకొందాం.

1. మార్క్స్ జీవిత చరిత్ర బీ అతని కంట్రిబ్యూషన్స్
2. మార్క్స్ మీద ఇతరుల ప్రభావం
3. వర్గం, వర్గఘర్షణ
4. గతితార్కిక భౌతిక వాదం

తర్వాతి 3.2 పాఠంలో మార్క్స్ దృష్టిలో సామాజిక మార్పులగూర్చి 3.3 పాఠంలో వూర్క్స్ యొక్క భావనలైన అదనపు విలువ పరాయీ కరణను గూర్చి తెలుసుకొందాం. ఆయన సిద్ధాంతాల మీద విమర్శ కూడా తెలుసుకొందాం.

## 4.28 క్లుప్తంగా మార్క్స్ భావనలు - అంచనా

కట్టె కొట్టె, తెచ్చె అనే పద్ధతిలో చెప్పుకోవాలంటే ఈక్రింది విధంగా ముఖ్యమైన పాయింట్స్ పేర్కొనవచ్చు.

1. ఇంతవరకు వచ్చిన సమాజాల 'చరిత్ర అంతా వర్గ సంఘర్షణ చరిత్రే
2. వ్యక్తుల చైతన్యం మానవ అస్థిత్వాన్ని నిర్దేశించదు. సామాజిక అస్థిత్వం అతని చైతన్యాన్ని నిర్ధేశిస్తుంది.
3. ఏ యుగంలోని ప్రాబల్య భావనలు ఐనా, పాలకవర్గ భావనలై ఉంటాయి.
4. సామాజిక అభివృద్ధి దశలు గుండా జరుగుతుంది.
5. సమాజంలో ఆస్తివ్యవస్థా స్వరూపం చాలా ముఖ్యమైంది.
6. ఆర్థిక నిర్ధారణ వాదం.
7. ద్విధావర్గ విభజన వర్గ సంఘర్షణ
8. అదనపు విలువ సిద్ధాంతం దరిద్రీకరణ
9. విప్లవం
10. కమ్యూనిస్ట్ సమాజ అవతరణ, వర్గరహిత సమాజం, రాజ్యం లేకుండాపోవడం.

మార్క్స్‌మీద ఇతరేతర రచయితల, తాత్వికులబిప్రభావం బాగా ఉందని చెప్పవచ్చు. హెగెల్, ఆడమ్ ఫెర్గూసన్, ఆడమ్‌స్మిత్, డెవిడ్ రియార్డో, జాన్ స్టూవర్డ్ మిత్, సైయింట్ సైమన్ ఫొరియల్: ప్రొధక్ష్‌లూవిస్ బ్లాంక్, చార్లెస్ డార్విన్ మొదలగువారి రచనల ప్రభావం మార్క్స్ రచనలమీద ఉంది.

అనాటి సామాజిక అవ్యవస్థా స్థితిగతులు కూడా మార్క్స్ రచనలను ప్రభావితం చేసాయి. మార్క్స్ కాలంలోని మేధో పరవాతావరణం కూడా మార్క్స్ భావాలను ప్రభావం' చేసాయి. 'జ్యాయిన్' పరిసరాల ప్రభావం మార్క్స్ భావనల మీద మార్క్స్ తొలిదశలలో లేకపోలేదు. సత్య జీవితం మీద ఎడతెగని అభిమానం, మార్క్స్‌కుండేది. జీవితం కాంతి, చీకటి మధ్య ఘర్షణ అనే భావనతో బాటు, వెలుతురు చీకటి అనే వాటి వధ్య రాజీ ఉండదనే భావన కూడా మార్క్స్ కుండేది. పనికిరాని, ఉపయోగంలేని ప్రభుత్వాలను, మతాలను, సామాజిక నీతులను మార్క్స్ ద్వేషించాడు.

నాలుగు దశాబ్దాలపాటు నిత్యం కార్మికవర్గ కార్యాచరణతో సంబంధంలో వుంటూనే మరోవైపు ఆనాటి యూరోపియన్ సైద్ధాంతిక భావజాల రంగంలో అవిశ్రాంతమైన కృషి సలిపి, వేలాది పేజీల ఆలోచనలు, వాదనలు, విశ్లేషణలు, వివరణలు, నూతన సైద్ధాంతిక  ఆవిష్కరణలు వెలువరించిన మార్క్స్ మానవ మేధో చరిత్రలో అసాధారణమైన ప్రభావం చూపారు. చూపుతున్నారు.

కార్ల్ మార్క్స్ సహచరుడు ఫ్రెడరిక్ ఎంగెల్స్ మాటల్లో చెప్పాలంటే సేంద్రీయ ప్రకృతి అభివృద్ధి సూత్రాన్ని డార్విన్ కనిపెట్టినట్టుగానే, మూనవ చరిత్ర అబివృద్ధి సూత్రాన్ని మార్క్స్ కనిపెట్టాడు. మానవ సమాజ పురోగతి ఏ చలన 'సూత్రాల మీద అధారపడి సాగుతున్నదో మార్క్స్ విశ్లేషించినాడు. గత సమాజ గతి సూత్రాలను విశ్లేషించిన తర్వాత అవే గతి సూత్రాల -అధారంతో భవిష్యత్ మానవ సమాజం ఏ దిశగా పయనిస్తున్నదో మార్క్స్ పరికల్పన లిచేశారు. ఆ సామాజిక చలన సూత్రాలు ప్రకృతి చలన సూత్రాల వలెనే అనివార్యమైనవని ఆయన ఊహించారు.

మార్క్స్. సామాజిక, తాత్విక, ఆర్థిక, రాజకీయ, .త్తదితర రంగాలలో చేసిన ఆలోచనలను మొత్తంగా ఆయన ప్రతిపాదించిన సామాజిక సిద్ధాంతాన్ని మార్క్సిజం అని పిలుస్తున్నాం. అన్యోన్యమైమసాహచర్యం వల్ల భావాలలో ఆచరణలో అపూర్వమైత్రి వల్ల ఎంగెల్స్ స్వతంత్రంగా. చేసిన రచనలను కూడా మార్క్సిజంలో భాగంగానే పరిగణించడం జరుగుతోంది.

ఇప్పటి యురోపియన్, ప్రధానంగా బ్రిటిష్ జర్మన్ పెట్టుబడిదారీ సమాజాల నేపథ్యంలో 1840 ల నుంచి 1890 ల దాకా మార్క్స్ మరణం 1883, ఎంగెల్స్ మరణం 1895) వెలువడిన మార్క్స్, ఎంగెల్స్‌ల రచనలు ఆ తర్వాత ఒకటిన్నర శతాబ్దాలు గడిచిన తర్వాత కూడా ఆలోచనల మీద ప్రభావం చూపుతున్నాయి. ఆచరణకు ప్రేరేపిస్తున్నాయి. భావాలు భౌతిక శక్తిగా మారుతాయి. అని వారు చేసిన ఛూత్రీకరణ ఆ తర్వాత గడిచిన శతాబ్దానికి పై బడిన కాలంలో ఎన్నోసార్లు రుజువైంది. మనిషిని మనిషి దోపిడీ చేయడానికి  వీలులేని సమాజాన్ని మనుషులే రూపొందించుకోగలరని వాళ్లు కన్న స్వప్నం ఇవాల్టికీ ఎందరినో ఉత్తేజితులను చేస్తోంది. దోపిడి, పీడన, దౌర్జన్యం, అసమానత కొనసాగినంతకాలం వాటి రద్దును కలగన్న మార్క్సిజానికి సంబంద్దత వుంటుంది.

ఈ సంబద్దత సాధించడానికి మార్క్సిజంలోని మూలాధారమైన అంశాలేమిటి ? మార్క్సిజం ఎంత విస్పృతమైన ప్రభావం కలిగి ఉన్నదో అంత విస్పృతమైన అపార్థానికి లోనయింది.

## జీవిత విశేషాలు :

సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేసిన సమాజశాస్త్రవేత్తల్లో కార్ల్‌మార్క్స్ (1818 - 1883) అగ్రగణ్యులు. ఆయన ప్రతిపాదించిన సిద్ధాంత, దృక్పధాలు సామాజేక సంబంధాలకు కొత్త నిర్వచన ఇచ్చాయి. కార్ల్‌మార్క్స్ 1818 వ సంవత్సరం మే 5 వ తేదీన జర్మనీలోని ప్రష్యాలో జన్మించాడు. ఆయన తండ్రి హెర్బెర్ మార్క్ లెవీ 'ఒక నిరుపేద న్యాయవాది. మార్క్స్ బాల్యం చాలా కాలం పేదరికంలోనే గడిచింది. స్థానిక పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం మార్క్స్ తన పదిహేడవ ఏట న్యాయశాస్త్ర అధ్యయనం కోసం బాన్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. ఐతే అక్కడ మార్క్స్ చదువుపట్ల 'శ్రద్ధచూపకపోవడంతో అతన్ని అక్కడినుంచి

అతని తల్లిదండ్రులు బెర్లిన్ తరలించారు. బెర్లిన్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రం చదివిన కార్ల్‌మార్క్స్ అనంతరం అదే విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. కూడా పూర్తి చేశారు. గ్రీకు తత్వశాస్త్రంలో పిహెచ్‌డి. చేసిన మార్క్స్ బెర్లిన్ విశ్వవిద్యాలయంలో లెక్చరర్ కావాలని కలలుగన్నాడు. ఐతే అతనిలోని విప్లవభావాలు, రాడికల్ ధోరణులను గమనించిన విద్యాశాఖ అతనికి ఉద్యోగం రాకుండా చేయడంతో మార్క్స్ జర్నలిజంలోకి ప్రవేశించాడు. కార్ల్‌మార్క్స్ 1842 నాటికి రెనిష్ గెజిట్ పత్రికకు సంపాదకుడిగా బాధ్యతలు చేపట్టాడు. బి జర్మన్ రైతుల కష్టాలను, ప్రష్యన్ పాలకుల దోపిడీని వివరిస్తూనే అనేక వ్యాసాలు ప్రచురించిన ఈ పత్రిక ఎంతో కాలం నిలబడలేదు. మార్క్స్ సంపాదకీయాలు పాలకులకు కంటగింపుగా మారాయి. దీంతో ఏడాది తిరక్కుండానే ఆ పత్రిక మూతపడింది. ఐతే ఈ పత్రికారచన పుణ్యమా అని మార్క్స్‌కు 1842 లో ఎంగెల్స్‌తో పరిచయం ఏర్పడింది. ఫ్రెడ్రిచ్ ఎంగెల్స్ ఒక సంపన్న కుటుంబానికి చెందినవాడు. అనేక ఫ్యాక్టరీలకు యజమాని. మార్క్స్ ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు, ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎంతగానో తోడ్పడ్డవ్యక్తి. 1844 నాటికి పారిస్‌కు మారిన మార్క్స్ అక్కడ మరో పత్రిక ప్రారంభించాడు. మార్క్స్ రాతల్లోని రాడికల్ ధోరణులు నాటి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాయి. పారిస్ మాన్యుస్క్రిప్ట్‌గా ప్రాచుర్యం పొందిన ఈ రచనలపై 'సెన్సార్‌షిప్ విధించడమే కాక ప్రభుత్వం మార్క్‌ను అరెస్టుకు ఆదేశించింది. అనంతరం మార్క్‌ను పారిస్ నుంచి బహిష్కరించింది.

మార్క్స్ మూడేళ్ళపాటు బ్రస్సెల్‌లో ప్రవాసంలో వుండాల్సివచ్చింది. అక్కడినుంచి 1847 ప్రాంతంలో యూరప్‌లో వస్తోన్న కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితుడైన మార్క్స్, ఎంగెల్స్ లండన్ వెళ్లి-కమ్యూనిస్టు లీగ్ రెండో మహాసభకు హాజరయ్యారు. ఆ 'మహాసభల్లోనే కమ్యూనిస్టు మేనిఫెస్టో రచన బాధ్యత మార్క్స్ - ఎంగెల్స్‌లకు అప్పగించారు. 1848 లో వారు కమ్యూనిస్టు మేనిఫెస్టోను ప్రచురించారు. జర్మన్ విప్లవంలో పాల్గొనేందుకు మార్క్స్ 1948 లో ఎంగెల్స్‌తో కలిసి జర్మనీలోని కొలోన్ వెళ్ళి కొంతకాలం అక్కడే న్యూరెనిష్‌జిట్ అనే పత్రిక సంపాదకత్వం వహించారు. పూర్తిగా కమ్యునిస్టు సిద్ధాంతాలకు కట్టుబడినడిచన ఈ పత్రికను కొనసాగనివ్వకుండా అధికారులు అడ్డుకున్నారు. ఏడాది తిరిగేలోగా ఆ పత్రిక మూత పడింది. ఇలా ఇటు జర్మనిలో అటు ఫ్రాన్స్‌లో బ్రస్సెల్స్‌లో ఒకవైపు పత్రికలు నడిపిస్తూనే మరోవైపు మార్క్ ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. స్థానిక తిరుగుబాట్లకు మద్దతు తెలుపడం ఉద్యమకారులకు ఆయుధాలు కొనివ్వడం వంటి వాటికి ఆయన తన తండ్రి ఆస్థిలో తన వాటాను అమ్మేసుకోవలసి వచ్చింది. అంతేకాక అప్పుల్లో మునిగిపోవలసి వచ్చింది.

మార్క్స్‌పై కత్తిగట్టిన కొలోన్ పాలకులు ఆయన తన పత్రికల్లో' రాసిన రాతలు రాజ్యవ్యవస్థను, పాలకులను కించపరిచే విధంగా వున్నాయని ఆయనపై కేసు నమోదు చేశారు. అప్పటికే ఫ్రాన్స్, బెల్జియం (బ్రస్సెల్స్) ల ఆగ్రహానికి గురయిన. మార్క్స్ జర్మనీలో కూడా తనకు చోటు లేదని గ్రహించి శరణార్థిగా లండన్ చేరుకున్నాడు.

లండన్‌లో కార్ల్‌మార్క్స్, ఆయన సతీమణి జెన్నీ అనేక కష్టాలు ఎరుర్కొన్నారు. పూర్తిగా వలస కార్మికులతో, శరణార్థులతో నిండివుంటే సొహొ (సెంట్రల్ లండన్) లో ఒక చిన్న ఇంట్లో అద్దెకున్న మార్క్స్ దంపతులకు ఆ అద్దె చెల్లించడం కూడా కష్టమై పోయింది. ఇంటి యజమాని మార్క్స్ కుటుంబాన్ని బయటకు గెంటివేశాడు. రోడ్డున పడ్డ మార్క్స్ కుటుంబం తిండిలేక అల్లాడిపోయింది. కటిక పేదరికం, రోగాల బారినపడి మార్క్స్ ముగ్గురు పిల్లలు బాల్యంలోనే మరణించారు. పరిస్థితి తట్టుకోలేక జెన్నీ తన మిగతా పిల్లల్నీ తీసుకొని కొంతకాలం జర్మనీ వెళ్ళిపోయింది. అయినా మార్క్స్ ఇవేవి పట్టించుకోలేదు. తన రచనావ్యాసంగం అపలేదు. రోజుల తరబడి అలా రాస్తూనే వుండిపోయేవాడు. చదవడం, రాయడం తప్ప మార్క్స్‌కు వేరే వ్యాపకం వుండేదికాదు. ఈ కాలంలో మార్క్స్ రాజకీయ అర్థశాస్త్రంపై దృష్టి సారించాడు.

లండన్ జీవితం మార్క్‌ను మరోవైపు విప్లవ రాజకీయాలలో మమేకర చేసింధి. 1864 నుంచి 1872 వరకు మార్క్స్. పూర్తిగా కార్మికోద్యమాలలో పనిచేశాడు. ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్ అసోసియేషన్‌కు పూర్తికాలం వెచ్చించారు. కార్మికుల హక్కులకోసం

పనిచేసిన ఈ సంస్థ ప్రపంచ కార్మికులను కూడగట్టే ప్రయత్నం చేసింది ఇలా ఉద్యమాల రూపకల్పనతో పాటు మార్క్స్ తన రచనలను ప్రచురించే పనిని కూడా వేగిరం చేశాడు. సమాజగతిన పూర్తిగా మార్చివేసిన పెట్టుబడి మొదటి సంపుటాన్ని 1867 లో తొలిసారిగా ప్రచురించారు. ఇది జర్మనీలో ప్రచురితమైంది. తరువాత 1872 లో రష్యన్ భాషలోకి అనువదించారు. పెట్టుబడి ఇంగ్లీషులో అనువాదం కావథానికి ఇరవయ్యేళ్ళు పట్టింది. ఈ పుస్తకం కోసం మార్క్స్ రెండు దశాబ్దాలు కష్టపడ్డా అది పూర్తికాలేదు: తరువాత ఏంగెల్స్ "పెట్టుబడి" రెండు, మూడు సంపుటాలను వరుసగా 1885, 1894 లో ప్రచురించాడు. ఈ రెండు సంపుటాలు మార్క్స్ మరణానంతమే వెలుగులోకి వచ్చాయి.

1883 మార్చి 14 వ తేదిన తన చదువుకొనే గదిలో మార్క్స్ కన్ను మూశాడు. అప్పటికే భార్య జెన్నీ కూతురు చనిపోవడంతో బాధతో ఒకంటరితనం కుంగిపోయిన మార్క్స్ పుస్తకం చదువుకుంటూనే చనిపోయారు. మార్క్స్ జీవితంలో రచనల్లో కష్టసుఖాల్లో ఎంగెల్స్ ఒక విడదీయరాని భాగంగా వున్నారు. మార్క్స్ కృషిని విశ్లేషస్తూ ఆయన "మానవజాతి వికాస క్రమాన్ని అర్థం చేసుకునే మౌలిక సూత్రాన్ని ఆవిష్కరించిన మహామేధావి" అని ఏంగెల్స్ కొనియాడారు. ఇది సత్యం కూడా. మార్క్స్ చనిపోయి శతాబ్దాలు గడుసున్నా ఇప్పటికీ సామాజిక ఆర్థిక, రాజకీయ విశ్లేషణ అంతా ఆయన సిద్ధాంత చట్రంలోనే తిరుగుతుండడమే అందుకు తిరుగులేని సాక్ష్యం,

## 4.29 గతి తార్కిక భౌతిక వాదం : మార్క్స్ సిద్ధాంతం

యూరోపియన్ తాత్విక ధారలో భిన్నంగా ఉంటూ వచ్చిన భౌతిక వాద దృక్పథాన్ని గతి తార్కిక సంవిధానాన్ని ఏకం చేసి గతితార్కిక భౌతికవాద ఆలోచనా ధోరణిని సుసంపన్నం చేసిన ఘనత కార్ల్‌మార్క్స్‌కు దక్కుతుంది. క్రీస్తుపూర్గం నుంచి కొడా యూరోపియన్ తాత్విక చర్చలలో గతితార్కిక పద్ధతి అమలులో ఉన్నది. భౌతికవాద దృక్పథపు బీజాలు కూడా క్రీస్తు 'ర్వపు యూరోపియన్ తాత్విక దృక్పథంలో మాత్రమేకాక భారతీయ తాత్వికచింతనతో సహా అనేక ప్రాచీన సంప్రదాయాలలో ఉంటూ వచ్చింది.

గతితర్కం అనేది ఒక తార్కిక పద్ధతి. ఒక విషయాన్ని చర్చించడానికి, వాద ప్రతివాదాలతో ప్రశ్న జవాబులతో నిర్ధారణలకు రావడానికి ఉపయోగించే తార్కిక పద్ధతిని సోక్రటీస్, ప్లేరో అరిస్టాటిల్‌లతో సహా గ్రీకు తత్వవేత్తలు గతితర్కంగా అభివర్ణించారు. కాల క్రమంలో ప్రకృతితో సమాజంలో, దృగ్గోచరాంశాల అభివృద్ధిని, విధ్వంసాన్ని విశేషించడానికి - అంటే ఒక క్రమాన్ని విశ్లేషించడానికి కూడా గతితార్కిక పద్ధతి ఉపయోగ పడుతుందని యురోపియన్ తత్వవేత్తలు భావించారు. ఈ పద్ధతిని అత్యున్నత స్థాయిలో ఉపయోగించి చైతన్యం నుంచి గతితార్కిక సూత్రాలను కనిపెట్టిన ఘనత పందొమ్మిదో శతాబ్దపు జర్మన్ తత్వవేత్త హెగెల్‌కు దక్కుతుంది.

అయితే హెగెల్ ప్రధానంగా భావవాది. తత్వశాస్త్ర. దృక్పధాలన్నింటినీ స్థూలంగా రెండు శిభిరాలుగా విభజిస్తే భావవాద, భౌలికవాద దృక్పధాలుగా విడగొట్టవచ్చు. భావవాదం ప్రకృతి, ప్రపంచం, మానవ సమాజం ఒక సంకల్పంనుచి, భావం నుంచి, పరమాత్మనుంచి, ఉద్భవించాయని భావిస్తుంది. భౌతికవాదం ప్రకృతి, సమాజం ప్రాథమికమైనవని, భౌతిక జగత్తునుంచే భావాలు, చైతన్యం ఉద్భవిస్తాయని భావిస్తుంది. పదార్థం, చైతన్యం ఈ రెండింటిలో పదార్థం ప్రాథమికమని భౌతికవాదం ప్రతిపాధించగా, చైతన్యం ప్రాథమికమని భావవాదం ప్రతిపాదిస్తుంది.

గతితర్కం ప్రదానంగా ప్రకృతికీ, పదార్థానికి చలన నియమమని, దాన్ని భావవాదంతో జోడించడం అసమంజసమని మార్క్స్ ఎంగెల్స్ వాడిన గతితార్కిక పద్ధతిని పూర్తిగా తలక్రిందులు చేయడం ద్వారా, అంటే భావవాద దృక్పథాన్ని వదిలి, భౌతికవాద దృక్పథానికి అనుసంధానం చేయడం ద్వారా మాత్రమే ప్రకృతికీ, సమాజానికీ, మానవమేధకూ గల చలన సూత్రాలను వాస్తవికంగా

అర్థం చేసుకొవచ్చునని మార్క్స్, ఎంగెల్స్‌లు భావించారు. హెగెల్‌ను, యువ హెగెలియన్ల నాయకుడైన ఫ్యూయర్‌బాను విమర్శించి, వారి సిద్ధాంతానికి ప్రత్యామ్నాయంగా మార్క్స్, ఎంగెల్స్‌లు 'ప్రతిస్పంధించిన సిద్ధాంతాన్నే గతితార్కిక భౌతికవాదం అని పిలుస్తారు.

గతితార్కిక భౌతికవాదం ప్రాకృతిక, సామాజిక పరిణామానికి గల సూత్రాలను సాదారణ ఆమూర్తస్థాయిలో ప్రకృతిలో సమాజంలో 'ప్రతివస్తువూ, ప్రతి దృగ్గోచరాంశమూ ఒక దానితో ఒకటి కలిసి ఉన్నాయని, ఒక దానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయని, ఒక దాన్ని మరొకటి నిర్ణయిస్తున్నాయనీ గతి తార్కిక భౌతికవాదం విశ్లేషిస్తుంది. నిరంతరాయంగా మార్పు చెందుతూ ఉండడమే వాస్తవిక సూత్రమని గతి తార్కికభౌతిక వాదం అంటుంది. ప్రకృతిలోనూ, మానవ ప్రపంచంలోనూ కూడా ఏ ఒక్కటీ జఢాత్మకంగా ఉండజాలదని, పరివర్తన కూడా క్రమానుగతంగా మాత్రమే గాక, హింసాత్మకంగా, విప్లవాత్మకంగా, గంతుల రూపంలో ఉంటుందని గతితార్కిక భౌతికవాదం అంటుంది.

ప్రకృతినీ, సమాజాన్ని మానవ మేధసూ విశ్లేషించడానికి సమర్థవంతమైన పరికరంగా గతితార్కిక భౌతికవాదాన్ని మార్క్స్, ఎంగెల్స్‌లు తమ రచనలన్నింటిలోనూ వాడుకున్నారు. ఎంగెల్స్ గతితార్కిక భౌతికవాదానికి మూడు మూల సూత్రాలున్నాయని వివరించాడు.

వస్తువులో మార్పుకు మూలం అంతర్గతంగా ఉంటుందని, ప్రతీ వస్తువులోనూ రెండు విరుద్ధాంశాలు ఉంటాయని, ఆ రెండూ విరుద్ధాంశాల మధ్య ఐక్యత, ఘర్షణ కొనసాగుతుండడమే గతితార్కిక భౌతికవాదపు మొదటి సూత్రమని ఎంగెల్స్ వివరించాడు. రెండు పరస్పర విరుద్ధాంశాలుగా విభజించడానికి వీలులేని వస్తువేది ప్రకృతిలో లేదు : పదార్థం ఒక విశిష్ట వస్తువుగా ఉనికిలో ఉండడానికి అవిరుద్ధాంశాల ఐక్యత వీలు కల్పిస్తుండగా, అ వస్తువు అభివృద్ధి చెందడానికి ఘర్షణ వీలు కల్పిస్తుంది. రెండు విరుద్ధాంశాలలో ఒకటి యధాతథ స్థితిని నిలిపి ఉండడానికి ప్రయత్నిస్తుండగా, మరొకటి పూర్తిగా భిన్నమైన స్థితిని సాధించడానికి ప్రయత్నిస్తుంది. అందువల్ల ఏర్పడే ఘర్షణ ఫలితంగా వస్తువు గుణాత్మకంగా కొత్త స్థితిని పొందుతుంది. మళ్ళీ కొత్త వైరుధ్యాలు ఆ స్థితిని కూడా మార్చడానికి ఘర్షణ పడుతాయి.

గతితార్కిక భౌతికవాదపు రెండో సూత్రంగా ఎంగెల్స్ 'వ్యతిరేకించినది వ్యతిరిక్తమవుతుంది' అనే సూత్రాన్ని నిర్వచించారు. మొదటి సూత్రం ప్రకారం ఒక స్థితిని రద్దుచేసి మరొక స్థితి ఉనికిలోకి రావడం ప్రకృతి చలన సూత్రం కాగా, కొత్త స్థితిని కూడా రద్దుచేసి మరొక వైరుధ్యం దాని గర్భంలోనే పుట్టి పెరగడం అనివార్యమైన నియమం. వ్యతిరేకించడమనేది వాస్తవిక అభివృద్ధిలో అనివార్యమైన అంతర్భాగమని మార్క్స్ అన్నాడు. 'ఏరంగంలోనైనా సరే, ఇతఃపూర్వ మనుగడ స్థితిని వ్యతిరేకించకుండా, రద్దుచేయకుండా, అభివృద్ధి, సాధ్యంకాదు'' అని మార్క్స్ అన్నాడు.

వ్యతిరేకించినది వ్యతిరిక్తం కావడం రద్దు చేసినది తాను కూడా రద్దయిపోవడం అనే గతితార్కిక భౌతికవాద సూత్రానికి ప్రకృతిలోనూ, సమాజాలలోనూ మానవ మేధలోనూ ఎన్నో ఉదాహరణలున్నాయి. ఈ రద్దు చేయడమనేది కూడా. ఒక వస్తువు మీద బయటి నుంచి పడే ప్రభావ ఫలితం కాదు. అంతర్గత కారణాల వల్లనే ఈ మార్పు జరగుతుంది. అంతేకాక, రద్దయిన తర్వాత ఏర్పడే వస్తువులో పాత వస్తువు నుంచి ఎంతో కొంత కొనసాగింపు కూడా ఉంటుంది.

మార్పు క్రమం అనేది సాధారాణంగా ఉండదని, సంక్షిప్తంగా ఉంటుందని, 'ప్రతీమార్పులోనూ మొదటి పరిమాణాత్మక మార్పును, ఆ పరిమాణం ఒక దశకు చేరినప్పుడు విప్లవాత్మకంగా గుణం మారిపోయి, కొత్త వస్తువు ఏర్పడే మార్పును గుర్తించవచ్చునని గతితార్కిక చౌతికవాదం అంటోంది.

## 4.30 చారిత్రక భౌతికవాదం

చరిత్ర పట్ల భౌతికవాదం దృక్పథం అనుసరించి చేసే విశ్లేషణను చారిత్రక భౌతికవాదం అంటారు. చరిత్రను రాజవంశాల చరిత్రగానో, తారీఖులు, దస్తావేజులుగానో, ఆయాకాలాల పాలకుల, ప్రజల మంచి చెడ్డల ఫలితంగానో చూడకూడదని, చరిత్రకు భౌతిక పునాది వున్నదని మార్క్స్ నిరూపించాడు. భౌతిక జీవితావసరాల ఉత్పత్తి క్రమంలోనే మానవ సమాజం పురోగమిస్తున్నదని, ఉత్పత్తి సాధనాలను ఉపయోగిస్తూ, మారుస్తూ అభివృద్ధి చేస్తూ ప్రజలు తమ సామాజికాచరణల ద్వారా కొన్ని సంబంధాలలోకి వస్తారని, ఈ ఉత్పత్తి శక్తుల, ఉత్పత్తి సంబంధాల సమూహాన్నే సమాజం అంటున్నామని మార్క్స్ అన్నారు. సామాజిక పరిణామక్రమంలో ఉత్పత్తి శక్తులలో ప్రధాన భాగమైన ప్రజల చైతన్యం పెరుగుతుండగా, ఉత్పత్తి సాధనాలలో శాస్త్ర ప్రయోగాల వల్ల మార్పులు వస్తుండగా, ఉత్పత్తి సంబంధాలలో మాత్రం మార్పులను అడ్డుకునే శక్తులు ఉంటాయని మార్క్స్ అన్నారు. కొనసాగే ఉత్పత్తి సంబంధాల వల్ల లాభపడుతున్న వర్గయయధాస్థితిని నిలిపి ఉంచడానికి ప్రయత్నిస్తుందని తత్ఫలితంగా ఉత్పత్తి శక్తులకూ ఉత్పత్తి సంబంధాలకూ మధ్య ఘర్షణ ఏర్పడుతుందని మార్క్స్ అన్నాడు. ఆ క్రమంలో ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఉత్పత్తి సంబంధాలే ఆటంకంగా నిలిచినప్పుడు ఒక గుణాత్మకమైన గంతు ద్వారా విప్లవాత్మకమైన మార్పు ద్వారా ఉత్పత్తి శక్తులు పాత ఉత్పత్తి సంబంధాలను రద్దుచేసి కొత్త ఉత్పత్తి సంబంధాలను నెలకొల్పుతాయి.

మార్క్స్ 1859 లో ప్రచురించిన ఏ కాంట్రిబ్యూషన్ టు ద క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ, గ్రంథం ఉపోద్ఘాతంలో ఈ చారిత్రక భౌతికవాద అవగాహనను స్పష్టంగా వివరించాడు.

చారిత్రక భౌతికవాదం ప్రకారం సామాజిక చరిత్ర ఇప్పటికి నాలుగు దశలు' గడించి ఐదో దశకు ప్రవేశించడానికి సిద్దంగా ఉంది. మొట్టమొదటి దశ ఆదిమ కమ్యూనిస్టు సమాజం అప్పుడు ఉత్పత్తి సాధనాలు అతి ప్రాధమికమైనవి. ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందలేదు. అందువల్ల ఏర్పడిన ఉత్పత్తి సంబంధాలలో కూడా సహకారం, పరస్పర సహకారం, సమానత్వం ఉంటూ ఉండేవి. . ఉత్పత్తి సాధనాల మీద వ్యక్తి గత యాజమాన్యం ఉండేదికాదు. ఆదిమ తెగల మానవులు అటు. ఆహార సేకరణ దశలోగానీ, పశు పోషణ దశలోగానీ, ఆదిమ వ్యవసాయ దశలోగానీ ఉత్పత్తి సాధనాలను ఉమ్మడిగా, సమిష్టిగా వాడుకునేవారు. ఉత్పత్తిర సాధనాలలో రాతి, కర్ర సాధనాల నుంచి లోహసాధనాలు రావడం ఈ సమాజంలో ఒక ముఖ్యమైన ముందడుగు. కొత్త ఉత్పత్తి సాధానాల వల్ల ఉత్పాదకత పెరిగింది. కుటుంబం, సొంత ఆస్తి అనే భావనలు తలెత్తి మిగులును అనుభవించడం, శ్రమలో పాల్గొనకుండా ఇతరుల శ్రమను అనుభవించడం అనే పద్ధతులు ఉనికిలోకి వచ్చాయి. సమాజంలో ఉమ్మడి తత్వం, సహకారం రద్దు కావడం మొదలయింది. ఉమ, గడి, సామూహిక జత్పత్తి సంబంధాలకు ఉత్పత్తి సాధనాల మీద, మిగులు మీద వ్యక్తిగత అధిపత్యానికి మధ్య ఘర్షణ పెరిగింది. ఈ ఘర్షణ తీవ్రతరమై ఆదిమ కమ్యూనిస్టు సమాజం రద్దయిపోయింది.

ఆదిమ కమూనిస్టు సమాజంలోని సమాన సంబంధాల స్థానంలో అసమ సంబంధాలతో మొదటి వర్గ సమాజమైన బానిస సమాజం ఏర్పడింది. ఉత్పత్తి సాధనాల మీద, అధిపత్యం ఉన్న బానిస యజమానులు, ఉత్పత్తి సంబంధాల మీద అధిపత్యం లేని బానిసలను కూడా తమ సొంత ఆస్తిగా భావించారు. మనుషులు, శ్రమజీవులు కూడా ఆస్తిగా, సంపదగా భావించబడిన ఈ సమాజంలో ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతున్న కొద్ది కొనసాగుతున్న అమానుషీయ సంబధాలతో ఘర్షణ పెరిగింది. ఎన్నో బానిస తిరుగుబాట్లు జరిగాయి. ఉత్పత్తి శక్తులలో. ప్రధానభాగమయిన బానిసలు తమ జీవితాలకు, భద్రతకు, అభివృద్ధికి ఆటంకంగా మారిపోయిన బానిసత్వ సంబందాలను బద్దలు కొట్టడానికి ఎన్నో పోరాటాలు చేశారు.

ఆ పోరాటల ఫలితంగా, ఉత్పత్తి శక్తుల వికాస ఆకాంక్షలు పెల్లుబికి కాలం చెల్లిన ఉత్పత్తి సంబంధాలను రద్దుచేసిన ఫలితంగా, మూడో సామాజిక దశ అయిన భూస్వామ్యదశలోకి మానవ సమాజం అడుగుపెట్టింది. భూస్వామ్యా దశలో ఉత్పత్తి

శక్తులు గణనీయంగా అ వృద్ధి చెందాయి. వ్యవసాయంలో నీటిపారుదల, వాయుశక్తి వంటి. కొత్త ఉత్పత్తి సాధనాలను వాడడం ద్వారా ఉత్పాధకత పెరిగింది. మి లు పెరిగింది. భూక్షేత్రాలే ప్రధాన ఉత్పత్తి సాధనాలు కాగా వాటిమీద సంపూర్ణ ఆధిపత్యం ఉండిన భూస్వాములు వ్యవసాయ భూములలో తగిన ఫలితం లేకుండా కట్టుబడి శ్రమ చేయవలసిన రైతుకూలీలు భూస్వామ్య సమాజంలో ప్రధాన వర్గాలు.

కానీ, భూస్వామ్య సమాజంలో ఉత్పాదకత, మిగులు పెరిగిన కొద్దీ పట్టణాలు, అదనపు వృత్తులు, వర్తక వాణిజ్యాలు పెరిగిపోయాయి. ఆ విధంగా భూస్వామ్య సమాజ గర్భంనుంచే పాత ఉత్పత్తి సంబంధాలను రద్దుచేయదలచిన కొత్త వర్గాలు పుట్టుకురావడం మొదలైంది. భూస్వాముల దగ్గర అర్ధబానిసలుగా బతుకుతున్న రైతుకూలీలు కొన్ని చోట్ల పట్టణాలకు పారిపోవడం, కొన్ని చోట్ల భూస్వాముల మీద తిరుగుబాటు చేయడం మొదలయింది.

ఈ ఘర్షణ పరిమాణాత్మకంగా పెరిగి పెరిగి ఒక దశకు చేరేసరికి గుణాత్మక మార్పుగా మారి భూస్వామ్య సమాజాన్ని కూలదోసి పెట్టుబడిదారి సమాజం ఉనికిలోకి వచ్చింది.

కార్ల్‌మార్క్స్‌కు ప్రధానమైన విశ్లేణావస్తువు పెట్టుబడిదారీ సమాజమే. పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పత్తి శక్తుల అభివృద్ధి కనీవిని ఎరుగనంత విస్తారంగా, వేగంగా జరిగింది. కానీ ఉత్పత్తి సంబంధాలలో పెట్టుబడిదారుకూ, వేతన శ్రామికుడికి మధ్య అసనుసంబంధాలు ఇంకా తీవ్రతరమయ్యాయి. పెట్టుబడిదారీ సమాజంలో. ఉత్పత్తి ప్రక్రియ అంతకు ముందెన్నటికంటె ఎక్కువగా సామాజికమవుతుంది. లక్షలాది మంది, కోట్లాది మంది వేతన కార్మికులు భారీ కార్మగారాలలో సంఘటితంగా పనిచేస్తుంటారు. కానీ అదే సమయంలో శ్రమ ఫలితాన్ని అనుభవించడం, ఉత్పత్తి సాధనాల మీధ యాజమాన్యం అనేది అంతకంతకూ ఎక్కువగా వ్యక్తిగతమవుతూ గుత్తాధిపత్యంగా మారుతుంటుంది.

పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో ప్రధానమైన వైరుధ్యం సామాజిక ఉత్పత్తి ప్రక్రియకు, వ్యక్తిగత యాజమ్యాన్యానికి మధ్య ఉండేదే. ఈ వైరుధ్యం ఘర్షణకు, ఆర్థిక సంక్షోభాలకూ, నిరుద్యోగానకి' దారి తీస్తుంది. కార్మికవర్గం సంఘటితమయ్యే అవకాశం. పెరగడంతో వారిలో వర్గ చైతన్యం పెరిగి, క్రమ శిక్షణాయుతమైన సమీకృత పోరాటాలు పెరుగుతాయి. అంటే కార్మికవర్గం అనే ఒక వర్గాన్ని సృష్టించడం ద్వారా పెట్టుబడిదారీ వర్గం తన సనూధి తవ్వే వాళ్లను తన గర్భంలోంచే సృష్టించుకొంటుందని మార్క్స్ అన్నారు. ఈ ఘర్షణలు, పోరాటాలు మార్పులకు దారితీస్తూ చివరికి ఒక గుణాత్మక గంతుగా కార్మికవర్గం పెట్టుబడిదారీ వర్గాన్ని కూలదోసి పెట్టుబడిదారీ సమాజానికి చరమగీతం పాడుతుంది.

పెట్టుబడిదారీ సమాజం తర్వాత కొత్త సమానత్వ సమాజం - ఆర్థిక సామాజిక వ్యవస్థ - ఏర్పడుతుందని, అందులో మొదటి దశలో పాతవర్గ సమాజ అవశేషాలు కొనసాగుతాయని మార్క్స్ అన్నారు. ఈ మొదటిదశను. సామ్యవాద సమాజం అని పిలుస్తారు. పాత యాజమాన్య శక్తులు తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తారు. కనుక ఆ ప్రయత్నాలను అడ్డుకోవడానికి ఈ దశలో శ్రామిక వర్గ నియంత్రత్వ పాలన అవసరమువుతుంది. ఈ పాలన అన్ని ఉత్పత్తి సాధనాలను ప్రజలవరం చేసి, వ్యక్తిగత యాజమాన్యాన్ని రద్దుచేసి, ఉత్పత్తి ఫలితాన్ని ప్రజల అవసరాల 'మేరకు పంపిణీ చేస్తుంది.. ఉత్పత్తి శక్తుల అభివృద్ధిపై ఆటంకాల్ని తొలగించడం, ఉత్పత్తి సంబంధాల్ని సమానత్వంతో నింపడం ఈ దశలో సాగుతాయి. ఆ తర్వాత వర్గాలే లేని వ్యవస్థ రూపొందుతుంది. అంటే రాజ్యాంగ యంత్రంగానీ, 'శ్రామికవర్గ నియంత్రత్వంగానీ అవసరంలేని స్థితి వస్తుంది. ఈ దశను కమ్యూన్రు సమాజం అంటారు.

## 4.31 ముఖ్యపదాలు :

వర్గం : ఉత్పత్తి సాధనాలకు సంబంధించిన స్థాయి కలిగినది. ఇది ఒక ముఖ్యమైన సమూహం

ప్రొలెటేరియన్ : సముదాయము యొక్క నిమ్న సామాజిక, ఆర్థిక వర్గ ప్రతినిధి.

## 4.32 చదవదగిన గ్రంథాలు :

Althusser L. (1971) Lenin and Philosophy and other Essays London, New leff books

Bell D. (1976) The cultural contradictions of capitalism, London heinemann.

Bottomore, T. and Rubel, M (196) 'Karl Marx' : Selected Writings Harmondsworth, Pen

Habermas, J. (1976), Legitimation Crisis, London, Heinemann.

## 4.33 ప్రశ్నలు :

1. మార్క్ గతి తార్కిక భౌతికవాద భావనను చర్చింపుము. మార్క్స్. చారిత్రాత్మక భౌతికవాద సిద్ధాంతం ద్వారా చరిత్రను ఏ విధంగా విశ్లేషించాడో తెలియజేయుము?
2. మార్క్స్ ప్రకారం వర్గం అనగానేమి? వర్గాలు ఏ విధంగా రూపొందుతాయో చర్చించుము?
3. వర్గ పోరాటం ఏవిధంగా ఏర్పడుతుంది, వర్గపోరాట పరిణామాలను వివరింపుము?

పాఠం-5

# ఎమైల్ దుర్‌ఖైమ్ - సామాజక వాస్తవాలు

## (EMAILE DURKHELM : SOCIAL FACTS)

**విషయ క్రమం**


5.0 ఆశయాలు

5.1 లక్షణాల వివరణ

5.2 భౌతిక - అభౌతిక వాస్తవికాంశాలు

5.3 సాధారణ మరియు అవ్యవస్తా వాస్తవికాంశాలు

5.4 ముఖ్యమైన పదాలు

మతపర జీవితం యొక్క ప్రాథమిక రూపాలు

5.5 పరిచయం

5.6 పవిత్రమైనవి

5.7 సేక్రైడ్‌కు సంబంధించినవి

5.8 మతపుట్టుక

5.9 ఆదిమ మత ఎన్నిక

5.10 టోటమిజమ్

5.11 ముగింపు

5.12 ముఖ్య పదాలు

5.13 ప్రశ్నలు


## 5.0 ఆశయాలు :

ప్రస్తుత పాఠ్యాంశం యొక్క ఆశయాలు

1) సామాజిక వాస్తవాలను వివరించడం

2) వివిధ భాగాల లేక మూలాల గూర్చి తెలుసుకోవడం,

దుర్‌ఖైమ్ ప్రకారం సమాజశాస్త్రం విశేషమైన, నిష్పక్షపాత సైన్సే అయినప్పటికీ, సమాజశాస్త్రం రియల్ నిక్కచ్చితమైన సైన్సుగా రూపొందాలంటే అది ఇతర సైన్సులయొక్క మాదిరిగానే ఉండాలి. ఈ. ఆశయ సాధనకు అది రెండు అంశాలు నిర్వర్తించాల్సిన

అవసరం ఉంది. ఒకటేమిటంటే, సమాజశా'స్త్రం అంశాలు స్పెసిఫిక్‌గా-ఉండాలి. సమాజశా((స్త్రం సైన్స్ అయినప్పటికీ, మొత్తం. సామాజిక జీవనం మీద అధ్యయన పరిధిని కల్గి ఉండరాదు. మిగతా సైన్సులలాగా దాని అధ్యయన అంశాలుగా సామాజిక జీవనంలో ప్రత్యేకమైనవి లేక ప్రత్యేక సామాజిక చర్యలు లేక ముఖ్యఘటనలు ఉండాలి. సమాజశాసస్త్రానికి ఒక నిర్దిష్ట అధ్యయనాంశం ఉండటమే గాక అది పరిశీలించడానికి అనువుగా ఉండాలి. అంతేగాదు, అది వివరించడానికి అనుకూలంగా ఉండాలికూడా. మిగతా 'సైన్సుల యొక్క అధ్యయనాంశాలు పరిశీలనకు, వివరణకు అనువుగా ఉన్నట్లే సోషియాలజీలో కూడా ఉండాలి.

సమాజశాస్త్ర అధ్యయనానికి సామాజిక వాస్తవాంశాలను దుర్‌ఖైమ్ సూచిస్తాడు. సామాజిక వాస్తవాంశాన్ని వస్తువుగా (వస్తువును) పరిగణిస్తాడు. నమ్మకాల వ్యవస్థలను, ఆచారాలను సంస్థలను కూడా అన్ని వస్తువులు ఘటనలాగానే పరిగణించాలి. అంచేత, సామాజిక వాస్తవాంశాలను నేరుగా పరిశీలించవచ్చు. సామాజిక వాస్తవికాంశాలు వ్యక్తుల చేతనలోకి చొరబడ్డా, వ్యక్తులకు సామాజిక వాస్తవాంశాలు బహిర్గతంగానే ఉంటాయి. ఉదాహరణకు భాష నమ్మకాల వ్యవస్థలు, వ్యక్తుల దృష్టి ప్రభావాన్ని చేసినా సామాజికాంశాలు వ్యక్తులకు బహిర్గతమైనవే, స్వతంత్రమైనవే. అవి వ్యక్తులకు ఆవల ఉంటాయి. గనుక పక్షపాతరహితంగా, బయట అన్ని వస్తువులను అధ్యయనం చేసినట్లు సామాజిక వాస్తవిక అంశాలను అధ్యయనం చేయవచ్చు. సమాజాన్ని దుర్‌ఖైమ్ వాస్తవంగా భావించాడు. సమాజ స్వభావం సభ్యుల స్వభావానికి భిన్నంగా ఉంటుంది. ఇలాంటి సమాజాన్ని అధ్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రం అని దుర్‌ఖైమ్ భావించాడు.

దుర్‌ఖైమ్ సామాజిక వాస్తవాంశాలను ఈ క్రింది విధంగా నిర్వచించాడు. "ఆలోచన, నడక, ఉద్వేగం అనేవి వ్యక్తిని బహిరంగంగా ప్రభావితంచేసే శక్తులు. ఇవి సహజంగా సమాజమంతా వ్యాపించి ఉంటాయి. పైగా వ్యక్తులను అవి ప్రభావితం చేసినా, సామాజిక వాస్తవ అంశాలు స్వతంత్రమైనవి.

ఇంతకు ముందే, ప్రస్తావించినట్లు సామాజిక వాస్తవాంశాన్ని దుర్‌ఖైమ్ వస్తువుగా (thing object) పరిగణిస్తాడు. అది బహిర్గతంగా దానంతట అది ఉంటుంది. అంటే వ్యక్తిగత చేతనకు సంబంధం లేకుండా, స్వతం((త్రంగా ఉంటుంది. ఈ భావనను. ఆధారం చేసుకొని సామాజిక వాస్తవాంశాలను ఆలోచనా విధానాలను భావనలను థింగ్స్‌గా (things objects) వస్తువులుగా ఉ ంటాయని చెప్పాడు దుర్‌ఖైమ్.

లక్షణాలు : దుర్‌ఖైమ్ యొక్క సామాజిక వాస్తవాంశాల యొక్క మూడు లక్షణాలను ఈక్రింది విధంగా చెప్పవచ్చు. అవి (1) బహిర్గత (2) సాధారణత (3) నియంత్రణ లేక పరిమితి.

## 5.1 లక్షణాల వివరణ :

(1) వ్యక్తికి సామాజిక వాస్తవాంశాలు బహిర్గతంగా ఉంటాయి. ఒకవేళ అవి చేతనలో వ్యక్తి లెవల్గో ఇంటర్నల్: అంతర్గతం అయినా కూడా సామాజిక వాస్తవాంశాలు వ్యక్తి చేతనకు స్వతంత్రంగానే ఉంటాయి. అవి అతనికి బహిర్గతాలైనటువంటివి. ఉ దాహరణకు విలువలు, మతపర నమ్మకాలు, ఆచారాలు ఇంటర్నలైజ్ అయినా కూడా సామాజిక వాస్తవాంశాలు బహిర్గతాలే. శాసనాల్లో ఆచారాల్లో మతంలో స్పష్టంగ .వివరించి, నిర్వచించబడిన వాస్తవాంశాలున్నాయి. వ్యక్తి ఆయా వాస్తవాంశాలన్నీ తనకు తెలిసి, తన భావాలకు అనుగుణంగా ఉన్నా కూళా, ఖాటిని వ్యక్తి సృష్టించనంత వరకు అలాంటి వాస్తవికాంశాలన్నీ బహిర్గతాలే. ఆ వ్యక్తి పుట్టుకకు ముందే అవి ఉన్నాయి. రెడీమేడ్‌గా అవి ఉన్నాయని గమనించి, వాటిని గూర్చి సామాజీకీకరణ ((ప్రక్రియ ద్వారా తెలుసుకొని, నేర్చుకొంటాడు. ఈ సామాజిక దిగ్విషయాలు వ్యక్తి కన్నా ముందు ఉండటమేగాక, బహిర్గతమైనవి. బయట నుండి అతనికి. అవి వస్తాయి. అంటే, క్లుప్తంగా సామాజిక వాస్తవాంశాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయి.

(2) పరిమిత లేక నియంత్రణ : మరో కోణం ప్రకారం సామాజిక వాస్తవాంశాలకు నియంత్రణ అధికారం ఉంటుంది. ఎందుకంటే వ్యక్తి ఆలోచనలతో నిమిత్తం లేకుండా అవి ఉంటాయి. సామాజిక వాస్తవాంశాలు బహిర్గతాలు, వాస్తవాలు అవి కూఢా.భౌతిక బయాలబికల్. పరిసరాల లాగానే వ్యక్తిని నియంత్రణ లేక పరిమితి చేస్తాయి. ఈ విధమైన నియంత్రణ ప్రక్రియ లక్షణం వల్లనే సామాజిక వాస్తవాంశాలకు కట్టుబడి చర్యలు ఉంటాయి. ఎడమవైపు వాహనాలను నడపడం, కుడిచేత్తో ఆహారం తీసుకోవడం, బట్టలు ధరించడం లాంటివి చిన్నతనం నుంచి వ్యక్తులు చేస్తారు కాని, వాటిని వ్యక్తులు నిర్ణయించలేదు. అయితే అలా ఆ పనులు చేయడానికి బద్దులై, అలవాటయి ఉంటారు. సామాజిక వాస్తవాంశాలకు కట్టుబడి ఉన్నంతకాలం వ్యక్తులు వాటి నుంచి నియంత్రణ ఫీల్‌కారు. వాటిని అమలు చేయనపుడే వాటి తాలూకూ నియంత్రణ ఫీల్ అవుతారు వ్యక్తులు. ఆచార వ్యవహారాలను, శాసనాలను వ్యక్తులు అధికమించి, అశ్రద్ధ చేసి, అమలు చేయనపుడు, ప్రజాభిప్రాయం చెక్ చేస్తుంది. ఎగతాళి చేయడం, వెలి వేయడం శిక్ష లాంటివి చెక్స్‌లాగా పనిచేసి, వ్యక్తులు సామాజిక వాస్తవాంశాలను అతిక్రమించకుండా ఆటంకపరుస్తాయి.

దుర్‌ఖైమ్ ప్రకారం సామాజిక సత్యాలన్నీ సమాజపరమైనవే, ఎందుకంటే, సమాజం వాటికి ఆధారం గనుక సామాజిక సత్యం నిలదొక్కుకున్నాక, సంస్థాపరమైనాక, వ్యక్తులతో ఇన్‌వాల్వ్ కాకుండా ప్రత్యేకంగా ఉంటుంది. ఈ భావనకు అనుకూలంగా దుర్‌ఖైమ్ నాల్గురకాల ఉదాహరణలు ఇస్తాడు. మొదటిది : ఆపాదించబడ్డ వ్యక్తుల విభేదీకరణ మరియు సామూహిక మనస్సు. వ్యక్తులు ఎవరికి వారే అయినా, వారికి సామూహిక మనస్సుంటుంది. జాతీయ విపత్తుల సమయాలలో సామూహికంగా దేశభక్తి భావన ఉంటుంది. ఈ దేశ భక్తి భావన వ్యక్తిగత అభిప్రాయాలకన్నా గొప్పది.

రెండవ తరహా ఉదాహరణగా. వ్యక్తి ఆలోచనలు, ప్రవర్తనల మధ్య తేడాలు. ఈ తేడాలు గ్రూపు స్టితి ననుసరించి వస్తుంది. గుంపులో వ్యక్తి వేరేవిధంగా ఆలోచిస్తాడు, చేస్తాడు. ఈ స్థితి ఒక విషయాన్ని తెలియజేస్తుంది. ' అదేమంటే వ్యక్తి అంటే ఇతర వ్యక్తులతో కలసినపుడు అతని పరిస్థితి మరొకరకంగా ఉంటుంది. ఈ నూత్న స్టితి వ్యక్తుల ఆలోచనల, చర్యలమోద ప్రభావం చూపుతూ మార్పుకు లోను చేస్తుంది.

మూడవ తరహా ఉదాహరణ సోషల్ స్టాటిక్స్ ఒకే విధంగా,ఉండే విధానాన్ని అనుసరించి వస్తుంది. చోలావరకు, నేరాలు, పెళ్ళిళ్ళు, ఆత్మహత్యలు లాంటి సామాజిక వాస్తవాంశాలు. ప్రతి సంవత్సరం దాదాపు అవే సంఖ్యలో ఉంటాయి. సామాజిక వాస్తవాంశకాలు వ్యక్తులతో సంభందించిందే, కాని అవి ఒకే విధంగా వ్యక్తుల లక్షణాలను, కోరికలననుసరించి ఉండవు.

నాల్గో తరహా ఉదాహరణ- కెమికల్ ఎలిమెంట్స్ మరియు వాటిని కలిపితే వచ్చిన మెత్తాన్ని గూర్చిన సంబంధం నుంచి తీసుకోబడింది. కెమికల్ ఎలిమంట్స్ కలిసినపుడు, %ళి%క్రొత్తది తయారవుతుంది. ఈ క్రొత్తది ఒరిజినల్ ఎలిమెంట్స్‌లో లేదు, పైగా మెత్తం కలవడం వల్ల వచ్చింది. అదేవిధంగా సమాజం వ్యక్తుల మనస్సుల పరస్పర చర్యలవల్ల పెంపొందుతుంది. అయినా అది వ్యక్తులకన్నా గొప్పదిగా ఉంటుంది. భాగాల కన్నా మొత్తం గొప్పదిగా ఉన్నట్టు ఉంటుంది. సమాజం వ్యక్తుల కన్నా కూడా గొప్పది.

జనరాలటీ : సామాజిక వాస్తవాంశాలు జనరల్‌గా ఉంటాయి. సమాజంలో విడి విడిగా ఉంటాయి. సామాజిక వాస్తవాంశాలు జనరల్‌గా ఉన్నాకూడా, జనరల్‌గా ఉన్నవన్నీ సామాజిక వాస్తవాంశాలు కావు. గాబ్రియేల్ టార్డ్ అనుకరణను సామాజిక వాస్తవాంశంగా పరిగణిస్తాడు. కాని దుర్‌ఖైమ్ అనుకరణ సామాజిక వాస్తవికాంశం కాదంటాడు.

బహిర్గతంగానున్న సామాజిక వాస్తవాంశం ఉమ్మడిదై ఉంటుంది. అంతేగాక, సమాజంలోని' వ్యక్తులు మోద అది ఆధిపత్యం కల్గి ఉంటుంది. సామాజిక వాస్తవాంశాలు ఆధిపత్యం కల్గిఉన్నా, అవి అన్నీ సంస్థాగతంగా ఉండవు. ' అవి రెండు రకాలు, సంస్టాపరంగా, సంస్థాపరంగా లేనివి.

సంస్థాగతంగా ఉన్న సామాజ్మిక వాస్తవాంశాలు జనరల్‌గా ఉండి, సమాజం అంతా విస్తరించి ఉంటాయి. అవి క్రిష్టలైజ్‌డ్ రూపంలో ఉంటాయి. సమాజం మొత్తం సామూహిక చేత్రనకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ కాటగిరీ క్రింద సమాజంలో లీగల్, నీతి పర నిబంధనలు, మత పర సిద్ధాంతాలు, నమ్మకాలు, ఆచార వ్యవహారాలు వస్తాయి. సంస్థాపరంగాని సామాజిక: వాస్తవాంశాలు కూడా దాదాపుగా జనరల్ ఉండి సమాజం మొత్తానికి వ్యాపించి ఉంటాయి. అవి క్రిస్టలైజ్‌డ్ రూపం పొందవు. తాత్కాలికంగా అవి నెలకొన్నా, వ్యక్తులను తమ గుప్పిటలో పెట్టుకొంటాయి. ఏదైనా ప్రత్యేక పరిస్థితి నుంచి వచ్చే అధికోత్సాహం యుద్ధంలో విజయం ముఖ్య సమస్య మిద. ఆందోళన, ఏదైనా ప్రత్యేక సంఘటన ఎడల జాలి, దయ కల్గడం లాంటివి. సామాజిక వాస్తవాంశాలు అఖండంగా, నిరంతరంగా ఉంటాయి. అవి కొన్ని నిర్మితీయమైనవి, స్వరూప సంబంధమైనవి. సామూహిక జీవితంలో అవి అంతర్భాగంగా ఉంటాయి. ఉదా : జనాభా పంపిణీ, కమ్యూనికేషన్ వ్యవస్థ.

## 5.2 భౌతిక అభౌతిక వాస్తవికాంశాలు :

దుర్‌ఖైమ్ సామాజిక వాస్తవాంశాలలో మరో రెండు విధాల సామాబిక్ష వాస్తవాంశాలు గూర్చి వ్రాస్తాడు. అవి 1) భౌతిక, 2) అభౌతిక వాస్తవికాంశాలు ఆర్కిటెక్చర్, లా అనేవి భౌతిక వాస్తవికాంశాలు అంతర్గతం కాకుండా, బలవర్ధకాలుగా, క్లియర్‌గా లేకుండా ఉంటాయి. కార్యనిర్వాహకుల మనస్సులో అవి ఉంటాయి. అభౌతిక సామాబిక వాస్తవికాంశాల ఉదహరణలుగా దుర్‌ఖైమ్ విలువలను పద్దతులను పేర్కొంటాడు. అవి మానసిక దిగ్విషయాలకు సంబంధించి ఉన్నా. సైకాలజీకి సంబంధం లేనివి దుర్‌ఖైమ్ రెండు రకాల సామాజిక వాస్తవికాంశాలలో భౌతిక పరమైనవాటికే ప్రాముఖ్యతిస్తాడు. భౌతిక పరమైన వాటిల్లో మార్పులు, భౌతికేతర సామాజిక వాస్తవికాంశాలలో ప్రతిబింబిస్తాయి. అంచేత సమాజ్య శాస్త్రవేత్త భౌతికపరమైన వాటిని అభౌతికేతర వాటిని అవగాహన కోసం అధ్యయనం చేయాలి.

## 5.3 సాధారణ మరియు అవ్యవస్థా సామాజిక వాస్తవికాంశాలు :

దుర్‌ఖైమ్ చేసిన మరో ముఖ్యమైన విభజన ఏమిటంటే, సాధారణ, అవ్యవస్థా సామాజిక పాస్తవాంశాల మధ్య తేడా. సామాజిక వాస్తవాంశం సాధారణంగా ఎప్పుడు ఉంటుందటే అది సమాజ అవసరాలకు ప్రయోజనం చేకూర్చినపుడు నేరం అనేదాన్ని మనం అవ్యవస్థా స్రితిగా భావిస్తాం కాని, సైంటిఫిక్‌గా నేరం అసాధరణమైంది కాదని దుర్‌ఖైమ్ వాదిస్తాడు. అన్నీ సమాజాలలో నేరం ఉంటుంది. మామూలుగా ఉండే పాత పద్దతుల్లో మార్పు లేకపోతే వ్యక్తుల ప్రవర్తనలో మార్పు ఉండదు. నేరం నైతికత్వంను పెంచడానికి దోహదం. చేస్తుందని చూపించడానికి దుర్‌ఖైమ్ సోక్రటీస్ ఉదాహరణ పేర్కొంటాడు. సోక్రటీస్ ఆనాటి శాసనాల ప్రకారం నేరస్టుడు. సోక్రటీస్ నేరం కేవలం ఆలోచనా విధానంలో స్వతంత్ర విధానం ఉండాలనడం. సోక్రటీస్ నేరం ఏథెన్సుకు ప్రయోజనం చేకూర్చింది. ఈనాడు మానవ జాతి స్వేచ్ఛా వాయువులు పీలవడానికి సోక్రటీస్ లాంటి వారి పుణ్యమే.

సామాజిక.వాస్తవాంశం ఎందుకు సాధారణం లేక అసాధరణం అవుతోంది ? నేర ప్రవృత్తి చర్యలు విపరీతమైనపుడు, స్టిరంగా ఉన్న స్తితి అసాధారణంగా తయారవుతుంది. అలాగే ఆత్మహత్య అనేది సాధారణ వాస్తవికాంశమే. ఆత్మహత్యలు బాగా ఎక్కువైనపుడు, ఆ స్థితి అసాధారణ సామాజిక వాస్తవికాంశం. ఆ స్తితి భాధాకరమైనది కూడా, దుర్‌ఖైమ్ సాధ్రారణ అసాధారణ సామాజిక వాస్తవాంశాల అధ్యయనంలో ఆసక్తి కనపరిచాడు. అతని ప్రకారం రెండు రకాల వాస్తవికాంశాల అధ్యయనం వల్ల వాటి స్వభావం తెలుస్తుంది. వైద్యులు మానవ శరీరాన్ని రోగాల క్షణాలను పరిశీలించే పద్దతిని దుర్‌ఖైమ్ సామాజిక వాస్తవికాంశాల అధ్యయనానికి అప్లై చేస్తాడు.

### 5.4 ముఖ్య పదాలు :

Institutionalised Socialafct = స్ఫటికంలాగా గడ్డకట్టుకొని, సమాజంలో నిలదొక్కుకొని ఉన్న సామాజిక సామాబికాంశము.

Material Social Fact = భౌతిక సామాజిక వాస్తవాంశం వివరంగా చూడటానికి తగినట్టు ఉండే సామాజిక వాస్తవికాంశములు.

Non - Institutional Social fact = సాధారణంగా ఉండి, విశాలంగా విస్తరించి, ఘనీభవించకుండా ఉన్న సామాజిక వాస్తవాంశాలు.

Non - Material Social fact= వివరంగా లేకుండా, కేవలం చర్యల ద్వారా వెల్లడయే, అవగాహనయే భౌతికేతర సామాజిక వాస్తవికాంశం

Paterogical Social fact = అసాధారణ ఫలితాల కలుగజేసే, అస్వస్థతా సామాజిక వాస్తవికాంశం.

Social Fact = ఒక సామాజిక దిగ్విషయం లేక ఖచ్చితమైన సామాజిక చర్య. దుర్‌ఖైమ్ భావన ప్రకారం అది బహిర్గతమైనది.

# మార్గదర్శక ఆలోచనాపరులు

## మాక్స్ వెబర్ ఆదర్శ నమూనాలు, నమూనాలు సామాజిక శాస్త్రాల మెథడాలజి

### 5.5 లక్ష్యం :

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ విషయాలు గురించి తెలుసుకుంటారు.

మాక్స్ వెబర్ యొక్క ఆదర్శ భావన, మెథడాలజీ గూర్చి విద్యార్థికి పరిచయం చేయడం

వెబర్ రచనలోని సామాజిక చర్య నమూనా వివరణ, ప్రాముఖ్యతను తెలియజేయడం.

### విషయసూచిక :


5.6 పరిచయం

5.7 మానవీయ శాస్త్రాల మెథడాలజీ

5.8 సామాజిక చర్య యొక్క ఆదర్శ భావన నమూనా

5.9 కఠిన పదాలు

5.10 నమూనా ప్రశ్నలు

5.11 చదువదగిన గ్రంథాలు


### 5.6. పరిచయం :

ఈ యూనిట్లో సామాజిక శాస్త్రానికి ఆద్యులైన, మూలపురుషులలో ఒకరైన మాక్స్ వెబర్ (1864- 1920) రచనలను విద్యార్థికి పరిచయం చేయడం జరుగుతుంది. మొదటి పాఠం తొలిభాగంలో ఆధర్శనమూనాలను గూర్చి మరియు మానవీయ శాస్త్రాలలో ఆదర్శనమూన భావనల ప్రయోజనాల వాడకాన్ని గూర్చి వివరించడం జరుగుతుంది. మొదటిపాఠం మలిభాగంలో సామాజిక శాస్త్రాలలో మెథడాలజి గూర్చి వెబర్ భావనలను తెలియజేయడం జరుగుతుంది. మాక్స్‌వెబర్ సంపద కల్గిన కుటుంబంలో

జన్మించాడు. లా, ఆర్థిక శాస్త్రాలలో మాక్స్‌వెబర్ విశేషమైన ట్రెయింగ్‌ను తర్ఫీదును పొందాడు. అతని తండ్రి జర్మనీ దేశరాజకీయాలలో నేషనల్ లిబరల్ పార్టీలో చురుకుగా పాల్గొనే వాడు. 1893 లో వెబర్ పెయిర్ బర్గ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా నియమింపబడి, ఆ తర్వాత హెడిల్ బర్గ్. విశ్వవిద్యాలయాలలో చేరాడు. 1900 లో వెబర్ మానసికంగా దెబ్బతిని విద్యావ్యాసంగాలను మాని వేశాడు. ఈ దశలో వెబర్ యునైటెడ్ స్టేట్స్ దర్శించాడు. ఆ టూర్ అతనికి ఎన్నో వ్యాసాలు, పుస్తకాలు. వ్రాయడానికి ఊపును, ఉత్సాహాన్ని ఇచ్చింది. మానవీయ శాస్త్రాలలో మెథడాలజీ ప్రొటెస్టెంట్ ఎదిక్స్ మరియు కాపిటలిజమ్ స్పిరిట్ మీద వ్యాసాలు ఈ సందర్భంలో వ్రాశాడు. ఇంకా ఫాక్టర్ రాజకీయ అంశాలను అధ్యయనం చేసాడు. టానీస్, సిమ్మేల్‌తో కలిసి జర్మన్ సోషియాలబికల్ సొసైటీని స్థాపించాడు. వెబర్ జాతీయవాది అయినప్పటికీ , జర్మనీ నాయకుల పాలసీలను, యుద్ధాన్ని వ్యతిరేకించాడు. 'స్వేచ్ఛారాజకీయ వ్యవస్థని అభిలాషించాడు. 1918-29 లలో వెబర్ జర్మనీ రాజకీయాలలో చురుకుగా పాల్గొన్నాడు. 1919 లో వర్సైల్స్‌శాంతి సమావేశానికి వెళ్ళి ఆ ప్రతినిధి బృందానికి సలహాదారుగా ఉన్నాడు. 1915-20 లలో వెబర్ తన రచనలు పూర్తి చేసాడు.

రెలిజియన్-ఆఫ్ చైనా,

కన్ఫూసియానిజమ్ అండ్ టావోజిమ్ 1915 లో

ది రిలిజియన్ ఆఫ్ ఇండియా

ది సోషియాలజి ఆఫ్ హిందూఇజమ్ బుద్ధిజమ్ 1916- 1917లో ఏన్షియంట్ జూడాయిజమ్ 1917లో 'ప్రకటించబడ్డాయి.

1920 జూన్ 14న వెబర్ కాలధర్మం చెందాడు.

మొదటి నుంచి వెబర్ కు మానవుల చర్యలను, మానవుల మధ్య సంబంధాలను శాస్రీయబద్ధంగా విశ్లేషించే అవసరం గూర్చి, ఎంతో ఆసక్తి ఉండేది. వెబర్ ప్రకారం మానవ ప్రవర్తనకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయనాలు, వివరణలు సైంటిఫిక్ ఎనాలసిస్ కొరకు ఒక అంశంగా చేర్చవలెను. వెబర్ దృష్టిలో సమాజశాస్త్రంలో వ్యక్తి జ్ఞానం, ఆలోచనాస్రవంతి వ్యక్తి చర్య అవగాహనను అనుసరించి ఉంటుంది. సమాజ శాస్త్ర సైంటిఫిక్ ఎనాలసిస్ యొక్క కేంద్రబిందువు లేక ప్రధానవాస్తవం, వెబర్ ప్రకారం చర్య, కొలత అనేవాటి మిశ్రమమైన లక్షణాలే. సమాజశాస్తం ఒక సైన్సు. ఆ సైన్సు సామాజిక చర్యన్తు గూర్చిన వివరణాత్మకమైన అవగాహనద్వారా చర్య యొక్క కోర్సు ఫలితాలను వివరించేదిగా. వెబర్ సామాబిక శాస్త్రాన్ని నిర్వచించాడు. వెబర్ పెట్టుబడిదారీ విధానాన్ని పుట్టుకను గూర్చి తెలుసుకోవడానికి ఎంతో ఆసక్తి చూపి, కృషి చేసాడు. వెబర్ ఆధునిక ప్రపంచ ప్రత్యేక లక్షణం గూర్చి మరియు ఆ ప్రత్యేక లక్షణంతోనున్న ఆధునిక ప్రపంచం పెంపొందడానికి పెట్టుబడిదారీ విధానం యొక్క మహత్తర పాత్రలను గూర్చి కన్విన్స్ అయ్యాడు.

క్రొత్త ప్లేటోనిజమ్ , డిల్తీయొక్క హిస్టోరిసిసమ్ - సామాజిక తదితర అంశాల ఎనాలసిస్ లో చరిత్ర సోర్స్‌ను పరిగణలోకి తీసుకునే విధానం- మరియు కెనిటియన్ మిటాఫిజిక్స్ అనే సిద్దాంతాల మిశ్రమ ప్రభావం, వెబర్ యొక్క మహత్తర విశేష సామాజిక సిద్దాంతాభివృద్ధికి ఐడియల్ టైప్ సిద్దాంతానికి- దోహదం చేసింది. . 1904 లోని వ్యాసంలో ఈ క్రింది విధంగా వెబర్ పేర్కొంటాడు. "ఎకనమిక్ థియరీలో స్వేచ్ఛా పోటీ , రేషనల్ ప్రవర్తన ఉన్న మార్కెట్‌లో వస్తు సముదాయ మార్కెటింగ్ యొక్క ఐడియల్ పిక్చర్ నిస్తుంది. ఈ భావనాధోరణి కొన్ని సంబంధాలను, ఘటనలను అంతర్గత పొందికున్న వ్యవస్థగా తలంచబడుతుంది. మార్కెట్ వాస్తవ పరిస్థితిని ఐడియల్ ట్రప్ రిఫరిన్స్‌తో అర్థం చేసుకోవచ్చు.

వెబర్ చరిత్రకారుడు వెబర్‌కు సాంస్కృతిక సందర్భాలలో సాంస్కృతిక విభాగాల మీద బాగా ఆసక్తి ఉంది. వెబరోకు సామాజిక దిగ్విషయాలమీద, దాని జనరల్ వివరణలమీద ఆసక్తి వెబర్ అనుసరించాడు. ఆదర్శనమూనా ద్వారా వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేయడానికి వినియోగించాడు.

వెబర్ ప్రకారం ఏ శాస్త్రీయ విధానమైనా మొత్తం వాస్తవాన్ని యథాతదంగా, దృగ్విషయాలలో నున్న సర్వకోణాలను సంపూర్తిగా అవగాహన చేసుకొలేదు. అన్ని శాస్త్రాలు సెలక్టు చేసుకొంటాయి. భావన మోడల్ ను నిర్ణయించుకొనేటపుడు సోషల్ సైంటిస్టు తోచని స్థితిలో ఉంటాడు. సోషల్ సైంటిస్టు యొక్క భావనలు జనరల్‌గా ఉన్నపుడు వాటిల్లో అసమానమైనవి, ప్రత్యేకమైన వాటిని వదిలేసే అవకాశముంది. ఒకవేళ అతను సాంప్రదాయకమైన భావన ఉపయోగిస్తే దృగ్విషయాన్ని స్పెషల్, ప్రత్యేకంగా చేస్తే అపుడు సంబంధిత దృగ్విషయంతో పోలిక చేయడం కుదరదు. ఈ క్లిష్టపరిస్థితి నుంచి తప్పుకొనే మార్గాన్ని ఆదర్శ భావన నమూనా కల్పిస్తుంది.

సామాజిక చర్య అధ్యయనంకు వెబర్ భావననుసరించి ఆదర్శ నమూనా భావన కావాలి. వెబర్ దీన్ని కవినూత్న పరిశోధనగా భావించలేదు, పైగా సైంటిఫిక్ స్టడీలో నిత్యం, మామూలుగా వాడే ప్రొసీజర్‌గా పరిగణించాడు.ఈ ప్రొసీజర్‌ను తన ముందువారి నుండి ప్రత్యేకంగా కార్ల్ మార్క్స్ రచనలనుండి తీసుకొన్నాడు. ఈ విషయం వెబర్ కృతజ్ఞతతో ఒప్పుకొంటాడు. పరిశోధకుని దృష్టిలో ఆ సంస్కృతిలో విలువల ఆదర్శనమూనా భావన తయారీలో ప్రవేశించవచ్చు.

షిల్స్ మరియు ఫిన్చ్ ప్రకారం ఆదర్శనమూనా భావన అంటే ఒకే ఆలోచనాధోరణి లేక అనేక ఆలోచనావిధానాలను మరియు వివిధ గొప్ప దృగ్విషయాలను సమన్వయం చేసే ప్రత్యేక దృష్టితో ఎరేంజ్ చేయబడ్డది.

ఆదర్శభావన యథాతదంగా ఉన్నా వాస్తవానికి అచ్చుగుద్దినట్టు ప్రతిగా దీటుగా ఉండదు. కాని కొద్దిగా ఆవలకుంటుంది. రియాలటీ తో కూడిన విభాగాలతో నిర్మితమై సంక్షిప్తంగా రూపొందుతుంది. నిజానికి, ఈ'స్థితి రియాలటీలో ప్రొటెస్టెంట్ ఎథిక్ యొక్క ఎంపరిక్ రూపుగాని ఆదర్శవంతమైన ష్ఫెట్‌గాని, సమ్మోహన కెరిస్మాటెక్ నాయకుడు గాని ఎప్పుడూలేర్డు.

ఆదర్శభావన నమూనా పరిశోధకునికి పరికల్పన ఏర్పరచుకోవడానికి దోహదం చేస్తుంది. ఆదర్శభావన నమూనా జరిగిన ఈవెంట్‌తోటి పరిస్థితులతో ఫలితాలతో సంబంధం ఏర్పడేటట్టు చేస్తుంది. ఆధునిక పెట్టుబడీదారీ విధానం మతపునాదులు అధ్యయనం చేయాలని భావించినపుడు రిఫర్మిషన్ వాలంలో పెంపొందిన కాల్వినిజమ్ ప్రిస్ బైటీరియనిజమ్ లక్షణాలలో నున్న ప్రొటెస్టెంట్ మతంను ఆదర్శ భావన నమూనాగా రూపొందించుకోవాలి. అపుడు 17 వ శతాబ్దంలో ఇంగ్లండులోని ప్రొటెస్టెంట్స్ నమూనా పోలి ఉన్నాడా లేక తేడాగా ఉంది అనే అంశం నిర్ణయించవచ్చు . ఈ విధమైన నమూనా ద్వారా ప్రొటెస్టెంట్ కాథలిసిజమ్‌లను అనుసరించిన వారిని కూడా విభజించవచ్చును.

జూలియన్ ఫ్రాయన్డ్ ప్రకారం ఆదర్శ నమూనా భావన మన మనోగత భావన కొక పద్దతి చూపిస్తుంది. ఈ పద్ధతితో నిజమైన అభివృద్ధిని మరియు వాస్తవ పరిస్థితిలో ముఖ్యమైన భాగాలను వివరించవచ్చు.

ఆదర్శ భావన నమూనా సామాజిక ఎనాలసిస్‌కు అవసరం అయిన స్టాటిస్టికల్ యావరేజ్ తో విభేదిస్తుంది. ఆదర్శనమూనా భావన ప్రత్యేకమైన నియమావళి ప్రవర్తనా పద్ధతికి ప్రాముఖ్యతనివ్వడానికి అడ్డం పడుతుంది.

ఆదర్శ నమూనా భావన పరికల్పినగాదు, అదొక పనిముట్టు. ఆ పనిముట్టు చారిత్రిక ఘటనలను, పరిస్థితి వివరించడానికి ఉపకరిస్తుంది. దానికి సంక్షిప్త భావనలు, నిర్వహింపబడిన స్టాండర్డ్ కావాలి. ఆదర్శ నమూనా భావన వాస్తవాన్ని వివరించేదిగాదు. కాని అది ఆ వివరణకు స్పష్టతతో గూడిన ఎక్స్'ప్రెషన్‌కు మార్గం సుగుమం చేస్తుంది. క్లుప్తంగా ఆదర్శ నమూనా భావన పరికల్పనగాదు, యావరేజ్ గాదు, వాస్తవ. వివరణగాదు, పైగా మోడల్ కూడా గాదు. వేటినైతే పరిశోధకుడు దృగ్విషయం యొక్క లక్షణాలని భావిస్తాడో వాటిని మరియు వాస్తవ పరిస్థితిలో గమనించలేని వాటిని తెలియజేస్తుంది ఆదర్శ నమూనా భావన.

వెబర్ యొక్క మూడు విధాలయిన ఆదర్శ నమూనా భావనలను వాటి సారాన్ని బట్టి విభజింపవచ్చు. అబ్యు వాస్తవాన్ని వెబర్ ఆదర్శ నమూనా భావనా పోలి ఉండదు. కాని, ఒక అడుగు ఆవల ఉంటుంది. ఆ ఆదర్శ నమూనా. "వన వాస్తవాంశాల నుంచి, లాజికల్, క్లుప్తంగా నిర్మించబడిందే కాని, అతీత శక్తుల మీద నమ్మకాల ఆధారంతో గాదు.

వెబర్ ప్రకారం రేషనలైజేషన్ అంటే ఊహకందని, మర్మమైన శక్తుల పాత్ర కాకుండా, ఒకే ప్రిన్సిపల్ ద్వారా అన్నిటినీ లెక్క ప్రకారం సాధన పొందడం. అతీతశక్తుల మీద నమ్మకమున్న ఆది -మానవుడిలాగ మంత్ర, తంత్రాలతో తోడ్పాటు తీసుకోనక్కర్లేదు.

వెబర్ ప్రకారం రేషనలైజేషన్ అంటే పశ్చిమదేశాల సమాజాల సంస్కృతిలో పెంపొందిన సైంటిఫిక్ స్పెషలైదేషన్ మరియు టెక్నాలజీ రేషనలైజేషన్ వెబర్ పరిపూర్ణతకు ప్రయత్నించడం, జీవిత విధానం నాగరితపరచడం, మెరుగు పరచడం, మరియు బాహ్యప్రపంచం పై ఆధిపత్యం వహించడంగా వివరిస్తాడు. నమ్మకాలలో మార్మికత్వం లేకుండా, సెక్యులర్ ఆలోచనలు, నమ్మకాలు రేషనలైజేషన్ కు (ప్రధానమైనవి. రేషనలైజేషన్ లో చట్టాలు, వ్యవస్థలు క్రమపద్ధతిలో ఉంటాయి.

ఆధునిక పశ్చిమదేశాల సమాజాలలో రేషనలైజేషన్ లక్షణాలు జ్విక్రియేషన్ చర్యలలో- ఈ అంతిమ ఆశయాల సాధన చర్యలలో- నిఖిడీకృతమై ఉంటాయి. అందుకు రేషనలైజేషన్ పరిధి ఆర్థిక, రాజకీయ, మతపర వ్యవస్థలకు కూడ విస్తరించబడింది. వెబర్ రేషనలైజేషన్ భావనను అతని సామాజిక చర్యలు, వివిధ ప్రక్రియలు, వ్యవస్థలు, సంస్థల అధ్యయనాల్లో వినియోగించాడు. రేషనాలిటీని వెబర్ సైంటిఫిక్ పరిశోధనలో రీతిగా, మోడ్‌గా విధానంగా వాడారు. వెబర్ రేషనాలిటీని తన రచనల్లో రెండు ప్రధాన మార్గాలలో, విధానాలలో వాడాడు, చర్చించాడు... వాటిని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. (2) రేషనాలిటీ ప్రక్రియగా సమాజం (0) అనుపూర్వక పరికరంగా రేషనాలిటీ.

(2) రేషనాలిటీ (ప్రక్రియః కొద్దిస్థాయిలోబీ పాతవిధానాలతోనున్న వివేకత్వం, నూత్న, అధికమైన వివేకత్వ స్థాయికి, రేషనల్‌స్టాయికి పరివర్తన చెందుతుంది. ఈ ప్రక్రియను రేషనలైజేషన్ గా వెబర్ అంటే రీజన్ చరిత్రలో ప్రముఖపాత్ర వహిస్తుంది. ప్రొటెస్టెంటానిజమ్, కాపిటలిజమ్ మరియు బ్యూరోక్రసీ అనేవి రేషనలైజన్ యొక్క క్రమమైన పద్ధతులు.

(19) అనుపూర్వక శేషనాలిటీ: రేషనాలిటీని వెబర్ పరిశోధనా పరికరంగా, సిద్ధాంతంగా, ఎంక్వేరీ ఎత్తుగడగా కూడా భావిస్తాడు. అతని ఆశయం ఏమిటంటే వివిధ వ్యవస్థల పద్ధతుల, ప్రక్రియల లాజిక్‌ను అవివేకత్వంతో లేక ఇగ్రేషనల్‌గా ఉన్నప్పటికీ నాన్ రేషనల్‌గా ఉన్నప్పటికీ సంపూర్తిగా వివరించడం. ఈ విధంగా ఉన్న రేషనాలిటీ అనేది ఒక ఎంక్వేరీ విధానం. ఆ విధానం రీజన్‌ను, కారణాన్ని సామాజిక అభివృద్ధిలో కనిపెడుతుంది.

వెబర్ మూడు విధాలైన ఆదర్శభావన నమూనాలను అభివృద్ధి చేస్తాడు. వాటిని సారాంశం దృష్టిలో ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు .

(1) చారిత్రక వివరాలతో గూడి ఆదర్శ్య,భావన నమూనా. ఈ ఆదర్శ భావన నమూనా ఆధునిక పశ్చిమనగరం ప్రొటెస్టెంట్ ఎథిక్స్, ఆధునిక పెట్టుబడీదారీ విధానం లాంటి ప్రత్యేకతతో కూడిన చారిత్రక సత్యాలను పరిశోధిస్తుంది, తెలియజేస్తుంది.

(2) బ్యూరోక్రసీ, ఫ్యూడలిజమ్ లాంటి సంస్కృతీ చారిత్రక సందర్భాలతో నున్న చారిత్రక వాస్తవాలను పరిశోధిస్తుంది, తెలియ బరుస్తుంది.

(3) ప్రత్యేక ప్రవర్తనను పునర్నిర్మించే విధానాన్ని రేషనలైజ్ చేసేది మూడో ఆదర్శభావన నమూనా. ఆర్థిక సిద్ధాంతాల ప్రతిపాదనల వివరాలు ఈ ఆదర్శ భావన నమూనాతో ఉంటాయి.

ఆదర్శ భావన నమూనా. వాడకంలో ఈ క్రింది లోటుపాట్లు జరగవచ్చు .

(i) వాస్తవసత్యాల దృష్టిలో ఆదర్శ భావన నమూనా నిర్మించేటపుడు కన్ఫ్యూజ్ కావచ్చు.

(ii సేకరించిన డేటానుసరించి ఆదర్శ భావన నమూనాను ఫిట్ చేద్దామనుకోవడం

(iii) పరికల్పన వాస్తవ శక్తుల రూపం దాల్చవచ్చు.

పైన చెప్పిన ప్రమాదాలను తప్పించుకొంటే ఆదర్శ భావన నమూనా చాలా ప్రయోజనకరమైన పనిముట్టు. ఆదర్శ భావన నమూనా గతాన్ని అభివృద్ధి చెందుతున్న దశలను వివరించే నమూనాగా నిర్మించవచ్చు. ఆదర్శ భావన నమూనాను పరికల్పనగా రూపొందించవచ్చు.

సృజనాత్మకతతో గూడి ఉన్న వెబర్ యొక్క రెండు ప్రధాన భావనా ధోరణులు కలవడం వల్ల వర్‌స్‌ట్‌హెన్ మరియు కాజుయల్ వివరణ ఆదర్శ భావన నమూనా రూపొందింది.

## 5.7 మానవీయ శాస్త్రాల మెథడాలజీ :

వెబర్, భౌతిక మానవీయ శా(స్త్రాల ఆశయాలు ఒకే విధంగా ఉంటాయనే పాజిటివిస్ట్ వాదనను, తిరస్కరించాడు. వ్యక్తిని బయట ప్రవర్తనను బట్టీ గాక, వ్యక్తి ప్రవర్తన వెనుకనున్న హేతువును, ఆలోచనను, మోటివ్‌ను బట్టి కూడా అతని ప్రవర్తనను అవగాహన చేసుకోవచ్చని వెబర్ తలంచాడు. వెబర్. జర్మనీ హిస్టారిసిస్ట్ సిద్ధాంఛమైన మానవుల చర్యల గూర్చిన విశ్లేషణను తిరస్కరిస్తాడు.

వెబర్ ప్రకారం సైన్సుమెథడ్ దాని అంశాలు వ్యక్తులుగాని, వస్తువులు గాని, సారాన్నిబట్టిగాని, జనరలైజేషన్ బట్టిగాని రూపొందుతుంది. భౌతొక్ట శాస్త్రాల, మానవీయ శాస్త్రాల మధ్య తేడాలు పరిశోధకుని ఆకాంక్షలు, ఆసక్తులను బట్టి ఉంటాయి గాని, మానవచర్యల సైంటిఫిక్ తృధ్యయనం నుంచి పెంపొందిన సూత్రాలు అప్లై చేయలేకపోయి ఉన్నందువల్ల గాదు. భౌతిక, మానవీయ శాస్త్రాల మధ్య తేడా పరిశోధనా పద్ధతులలో నున్న తేడా వల్ల ఏర్పడ్డ తేడాగాదు. ఆ తేడా కేవలం పరిశోధకుని అభిలాషలవల్ల పెంపొందింది.

రెండు విధాలైన సైన్సులు వాస్తవాంశాలనుండి. సారాన్ని, పొందుతాయి. పైగా, భౌతిక, మానవీయ శాస్త్రాలలో ఎన్నిక, సెలక్షను ఉంటుంది. ప్రకృతిలో, చరిత్రలో వాస్తవాలు కోకొల్లలు. సంపూర్తి వివరణ ఏ శాస్త్రాలలోనైనా ఫెయిలవుతోంది. ఫిజిక్స్‌లో కూడా, భవిష్యత్‌ను అన్ని వివరాలతో నిర్ధారణ చేయడం అసాధ్యం. “

ఏ సైంటిఫిక్ మెథడ్ అయినా వాస్తవాంశాల నుంచే సెలక్టు చేసుకోవాలి. సామాజిక శాస్త్రవేత్త యొక్క ‘జనరలైజేషన్స్ వాస్తవాంశాల అధ్యయనం నుంచి పెంపొందుతాయి. నిర్ధారించబడు వ్యక్తుల చర్యను కేస్‌ల పరిగణించబడుతాయి. అవి జనరల్ సూత్రీకరణలలో మిళితం అవుతాయి. వ్యక్తిగత పూర్వకమైన పద్ధతిలో జనరల్ అంశాలను అశ్రద్ధచేసి, చారిత్రాత్మకమైన పాత్రధారుల ప్రత్యేకమైన లక్షణాలకు ప్రాధాన్యతివ్వడం వాటిల్లుతుంది.

సెర్చిటాపిక్ సెలక్షన్ దానిని గూర్చి వివరణ పరిశోధకుని విలువలు, ఆసక్తులననుసరించి ఉంటాయని వెబర్ భావన. సమస్య ఎన్నుకోవడం అనేది ఎల్లప్పుడూ విలువకు సంబంధించే ఉంటుంది. అంచేత, భౌతిక, మానవీయ శాస్త్రాల ప్రొసీజర్స్‌లో ఎడతెగని బహుదూరపు అగాధంలేదు. కాని, వారు విషయ(%ళి%(గ్రహణంలో, గమనించడంలో, ఆసక్తులలో, వివరణలో విభేదిస్తారు.

వెబర్ ప్రకారం ప్రకృతిని గూర్చిన జ్ఞానం వివరాలు బయటనుంచి రావలెను. బయట వాటిల్లే ఘటనలు గమనించి ఘటనల పోలికలను నమోదు చేయగల్లుతాం. మానవచర్యలను కేవలం సీక్వెన్సీస్‌ను రికార్డు చేయడమే గాక, మానవ చర్యలు, మాటలు వెనుకనున్న మోటీవ్‌లను అర్థం చేసుకోవడం జరుగుతోంది. సమాజవాస్తవాలు అవగాహన చేసుకోదగ్గ వాస్తవాలు.

పాత్రధారులు తమ చర్యలను, ఇతర పాత్రధారుల చర్యలను వారి ప్రవర్తనకు పాత్రధారులు అపాదించే అర్థాన్ని లోతుగా పరిశీలించి అవగాహన చేసుకోవచ్చును. మానవ సమూహాల సమాజశా'స్త్రానికి ఇతర శాస్త్రాలకన్నా ఒక సదుపాయం లాభం, ప్రయోజనం ఉంది. అదేమంటే వ్యక్తుల ప్రవర్తనను లోతుగా దాని అంతర్గత అర్థాన్ని, మోటివ్‌ను తెలుసుకోగల్లడం, గమనించగల్లడం. అంచేత వెబర్ సమాజశాస్త్రాన్ని, సమాజ ప్రవర్తనను అవగాహన చేసుకొని, ఆ ప్రవర్తనకు కారణాలు, ఫలితాలు, కోర్సులు వివరించగలిగే శాస్త్రంగా అభివర్ణిస్తాడు.

తొలుత చరిత్రకారులైన డ్రోసన్, డిల్తీ అనేవారితో అవగాహనతో వివరణ అనే భావన మొదలైంది. వారు ఆత్మజ్ఞానానికి రేషనల్ కర్యాకారణ వివరణ కన్నా ప్రాముఖ్యతనిచ్చారు. కాని, ఏ సిద్ధాంత వివరణ అయినా కాజువల్ వివరణగా అయితేనే ఆ వివరణ సైంటిఫిక్ ప్రతిపాదన అవుతుంది. ఆత్మజ్ఞాన అర్థాలు, వివరణలు అన్నీ ఆమోదించబడే, చెల్లుబడి అయ్యే జ్ఞానంగా సిద్ధాంతకీకరణ అయిన వ్యవస్థలుగా రూపొందినపుడే వీలవుతుంది. పరిశోధకుని విలువలు, పరిశోధన యొక్క వివరణ మీద ప్రభావం చూపుతాయి అనే విమర్శకు వెబర్, పరిశోధనా వివరణల నిరూపణకు, బుజువుకు, సబ్‌మిట్. చేయవచ్చని భావించాడు. ఇక పరిశోధనాంశం సెలక్షన్‌లో భౌతిక శాస్త్రాల పరిశోధకుడు కూడా తన విలువల ప్రభావం నుంచి తప్పుకోలేడు.

వెబర్ విలువలు పరిశోధన అనే అంశం మీద బాగా ఆసక్తి చూపాడు. పరిశోధకుని విలువ తప్పకుండా సెర్చిటాఫిక్ సెలక్షన్‌ను ప్రభావితం చేస్తుందని వెబర్ నమ్మకం. పరిశోధకుడు తన నైతికత్వాన్ని అనుసరించాలి, కాని, ఈ స్థితి సామాజిక శాస్త్రాల నిష్పక్షపాతాన్ని బుజువు చేయవు. విలువ టాపిక్ సెలక్షన్ సందర్భంలో ప్రభావం చూపుతుంది. కాని, పరికల్పన వివరణ సందర్భంలో విలువ ప్రభావం ఉండదు.

విలువ యొక్క అన్వయము, సంబంధం మొదలగు వాటిని విలువ వీటి యొక్క నిష్పక్షమైన, మధ్యస్థముగా నున్న స్థితినుండి విడిగా పరిగణించాలి. ఎందుకంటే ఆ రెండు వేర్వేరు భావనా ధ్రంతులను రిఫర్ చేస్తాయి గనుక నైతికత్వ నిష్పక్షపాత స్థితిననుసరించి, సామాజిక శాస్త్రవేత్త స్వంత విలువలు పెండింగ్‌లో ఉంచి, సేకరించిన డేటాను బట్టి ప్రోసీడ్ కావాలి. స్వంత విలువలను అతడు డేటా మీదగాని, ఫలితాల మీద, తీర్మానాల మీద రుద్దకూడదు. ఒక వేళ తన విలువలకు వ్యతిరేకంగా ఫలితాలు వచ్చినా, ఏ డేటాను తప్పుగా వివరించకూడదు.

పక్షపాతరహిత విలువ మరొక అంశాన్ని కూడా రిఫర్ చేస్తుంది. అదేమంటే వాస్తవాల, విలువల మధ్య నిమిత్త మాత్రమైన లక్షణం కల్గి ఉండటం. అనుభవైక ప్రామాణ్యమున్న సైన్సు, వెబర్ ప్రకారం, ఎన్నడూ కూడా పలానిది చేయమని సలహా ఇవ్వలేదు. కాని, ఆ సైన్సు ఏమి చేయవలె, లేక ఏమిచేయగల్గి ఉందో అనే విషయం క్లారిఫై చేస్తూ సహాయకారిగా ఉండగలదు.

వెబర్ ప్రకారం శాస్త్రవేత్తలు బహుశా జరుగబోయే ఫలితాలను అంచనా వేయవచ్చు కాని, విలువతో కూడిన తీర్పులను ఇవ్వలేరు. సైన్సు, వెబర్ ప్రకారం ఈనాడు వృత్తి వ్యాపారం అయింది. స్పెషల్ డిసిప్లైటగా వ్యవస్త్రీకరించబడి అనేక వాస్తవాల జ్ఞానాన్ని పొంది ఉంది. నీతిపర విలువలు భగవంతుని సంబంధించినవి అయినాయి. ఏమిచేద్దాం? అనే ప్రశ్నకు సమాధానం చెప్పగలస్థితిలో నేడు సైంటిస్టులు లేరు. మేధోపర భవిష్యత్ జోస్యం వివేకవంతమైన సముదాయాన్ని తయారు చేయలేదు. సైంటిస్టులు నాయకత్వానికి ప్రయత్నించరాదు. సైంటిస్టు సత్యాన్వేషణలో డిగ్నిటీ కనుగొంటాడు.

## 5.8 సామాజిక చర్య - ఆదర్శ భావన నమూనా :

మాక్స్‌వెబర్ యొక్క సమాజ' శాస్త్ర భావనలు, సామాజిక చర్య గూర్చిన వివరమైన, విస్తారమైన సైన్సు తనకన్నా ముందున్న శాస్త్రవేత్తలు సామాజిక వ్యవస్థలమీద ఫోకస్ చేస్తే వెబర్ చర్యలు నిర్వర్తించే వారి మీద ఫోకస్ చేసాడు. స్పెన్సర్, డుర్కేహైమ్, మార్క్స్ సిద్ధాంతాలకు భిన్నంగా, వెబర్ తనకన్నా ముందు చెప్పబడినదానికన్నా విశేషంగా మానవులు తమ చర్యలకు సామాజిక చారిత్రక స్థితిలో ఇచ్చే అర్థాన్ని గొప్పగా వివరించాడు. తమ, తమ చర్యలకు, ప్రవర్తనకు సామాజిక చారిత్రక స్థితిలో ఇచ్చే అర్థం లేకపోతే, ఆ ప్రవర్తన సమాజశాస్త్ర పరిధికి ఆవలకు చెందుతుంది.

వెబరీయన్ ఆదర్శ భావన నమూనాలు. నాల్గు రకాలుగా పేర్కొనబడ్డాయి. అవి (1) వ్యక్తులు ఉద్దేశపూర్వకంగ్గా లేక ఒక ఆశయంతో చేసే వివేకవంతమైన చర్య (2) వివేకంతో విలువలు కల్గిన చర్య (3) మానవులు ఉద్వేగభావనతో చేసే ఎమోషనల్ చర్యలు (4) వ్యక్తులు నిమగ్నమయ్యే సాంప్రదాయక చర్యలు. ఒక ఆశయంతో చేసే రేషనల్ చర్యలలో అంతిమ అశయం, మార్గం వివేకంతో ఎన్నుకోబడటం జరుగుతుంది. ఉదాహరణగా మంచి టెక్నిక్‌తో అంతిమ ఆశయంతో మంచి మార్గంలో ఇంజనీర్ వంతెనని నిర్మించడం పేర్కొనవచ్చు. విలువలతో కూడిన రేషనాలిటీలో మార్గం వివేకవంతముగా ఉంటుంది. అంతేగాని కేవలం అంతిమ ఆశయం వివేకవంతముగా ఉండదు. ఉదాహరణగా సతి సహగమనంలో భర్త చితిపైనే భార్య సహగమనం చేయడం మానవులు ఉద్వేగంతో చేసే చర్యలో కార్యనిర్వాహకులలో ఎమోషనే ప్రధానంగా ఉంటుంది గాని చర్యను గూర్చిన వివేకత్వాన్ని గూర్చిన ఆలోచనుండదు. ఉదాహరణగా మతపర కార్యకలాపాలలో పాల్గొనడం, తల్లి బిడ్డను ముద్దాడడం పేర్కొనవచ్చు. సాంప్రదాయక చర్యలు గతంనుంచి వస్తున్న ఆచారాలననుసరించి గైడ్ చేయబడతాయి. ఉదాహరణగా యూదులు, అర్థొడాక్స్, బ్రాహ్మణులు నిర్వర్తించే చర్యలు.

సామాజిక చర్యను క్లాసిఫై చేయడం వల్ల వెబర్ ఆధర్శభావన నమూనాను కనిపెట్టడానికి వీలు కల్గింది. అంతే గాక, పశ్చిమసమాజాల చారిత్రక అభివృద్ధి ప్రక్రియను, కోర్సును అధ్యయనం చేయడానికి సామాజిక చర్యను క్లాసిఫై చేయడం వల్ల ఆధారం దొరికింది. వెబర్ పశ్చిమసమాజాల అధ్యయనానికి తన దృష్టిని (ఆశయ సాధనకు) రేషనాలిటీ మీద నిలిపాడు. వివేకత్వాన్ని రీజన్‌ను జీవితంలో వివిధ చర్యలకు, వివిధ విభాగాలకు అప్లైచేయడం అనే ప్రక్రియను 'రేషనాలిటీ అంటారు.

వెబర్ ప్రకారం ఆధునిక ప్రపంచం వివేకత్వం రేషనాలిటీ అనే లక్షణాన్ని ప్రధానంగా కల్గి ఉంది. వివేకత్వ లక్షణం, వివేకత్వంతో కూడిన శక్తుల అవగాహనతో, తోడ్పాటుతోనే ఆధునిక సమాజాన్ని అర్థం చేసుకోగల్గుతామని వెబర్ భావించాడు. ఆధునిక ప్రపంచం వెబర్ ప్రకారం రేషనాలిటీల లక్షణంతో కూడి ఉంది. అంతేగాక, ఆధునిక కాలంలో వ్యక్తుల చర్యలు పద్ధతైన క్యాలుక్యులేషన్ వల్ల నిర్వర్తించబడతాయి. గతంలో వ్యక్తుల చర్యలు సాంప్రదాయం అనే హేతువు మీద ఆధారపడి జరుపబడుతూ ఉండేవి. వెబర్ యొక్క పశ్చిమదేశాలేతర సమాజాల అధ్యయనాలు పశ్చిమదేశాలలో పెంపొందిన రేషనాలిటీని హైలైట్ చేయడానికి ఉద్దేశింపబడ్డాయి. కార్ల్ మాస్ హైమ్ పేర్కొన్నట్టు మాక్స్ వెబర్ చేసిన విశేష కృషి అంతా పశ్చిమ సమాజాల నాగరికతలో రేషనలైజేషన్. రావడానికి ఏయే సామాజిక శక్తులు కారకాలు దోహదం చేశాయి అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి డైరెక్ట్ చేయబడది.

ఆధునిక సమాజంలో రాజకీయాలలో గాని, ఆర్థిక అంశాలలోగాని, లా లోగాని వ్యక్తిగత సంబంధాలలో గాని, అంతిమ ఆశయమే ప్రధానమైంది. పరిమాణమును గణించుట, రాబోవు దానిని ముందుగా తెలియజేయు, రెగ్యులారిటీ అనేవి ముఖ్యముగా రూపొందాయి.

వ్యక్తులు ఎక్కువగా లాజిక్, రీజన్, క్యాలుక్యులేషన్ మీద ఆధారపడతారు కాని సాంప్రదాయం మీద నమ్మకాల మీద గాదు.

## 5.9 కఠిన పదాలు:

| | | |
|---|---|---|
| Idial Type | = | ఆదర్శ భావన నమూనా వెబర్ దానినే తన అధ్యయనాలకు మెథడాలజికల్ టూల్‌గా వాడాడు. సామాజిక శాస్త్రవేత్త ఉన్న వాస్తవాన్ని పోల్చడానికి వాడతాడు. |
| Value | = | విలువ |
| Vaerstenhen | = | అవగాహన జర్మన్ పదం |
| Wertrational | = | విలువలతో కూడిన రేషనల్ చర్య |
| Zweerational | = | అంతిమ ఆశయం కోసం చేసిన రేషనల్ చర్య |
| Affective action | = | భావోద్వేగం చేసిన చర్య |
| Traditional Act | = | సాంప్రదాయకంగా చేసిన చర్య |
| Rationality | = | వివేకత్వం |

## 5.10. నమూనా ప్రశ్నలు:

(1) వెబర్ యొక్క ఆదర్శ భావన నమూనాను వివరింపుము.

(2) వివరణాత్మక అవగాహన సోషల్ సైంటిస్టుకు ఎలా ప్రయోజనకారి అవుతుంది.

(3) వెబర్ సామాజిక చర్య యొక్క ఆదర్శభావన నమూనా (ప్రాముఖ్యతను వివరింపుము.

## 5.11 చదువదగిన గ్రంథాలు:


(1) A Short Hisotry of Sociological Thought : Alano Swing Wood

(2) Max Weber - Frank parkinson

(3) Ideology and Development of Sociological theroy

(4) Master's of Sociological Thought - Lowe'es Coser

(5) Sociological Theroy, Its Origin and Growth - Nicholas Timosheff

(6) Main Currently in Sociogical Thought - Raymond Arrow.

పాఠం - 6

# మానవుడు - సమాజము

# మానవ సమాజము - స్వరూప - స్వభావము

# HUMAN SOCIETY, NATURE & CHARACTERISTICS

6.0 లక్ష్యం

6.1 మానవ సమాజం - నిర్వచనము - స్వభావము

6.2 సామాజిక జీవనము - ప్రయోజనాలు

6.3 మానవ సమాజం - పునాదులు

6.4 మానవ సమాజం - మానవేతర సమాజం

6.5 మానవ - మానవేతర సమాజాల మధ్య తేడాలు

6.6 డేగ మానవసమాజాలు - జంతుసమాజం

6.7 సారాంశము

## 6.0. లక్ష్యం

సమాజశాస్త్ర అధ్యయనమున (ప్రధానాంశము సమాజము. సమాజశా(స్త్రం సమాజమును శాస్త్రీయముగా అధ్యయనం చేయును. సమాజం అనగా ఏమిటో అవగాహన లేకుండా సమాజ శాస్త్రమును అధ్యయనము చేయుట కష్టతరమైనది. అందువలన సమాజశాస్త్రం సమాజమును శాస్త్రీయంగా చర్చించుటయే కాక సమాజమును వివిధ దృక్పధముల నుండి పరిశీలించును. దీనిద్వారా సమాజ స్వరూప స్వభావాలను, సమాజ జీవనము వలన కలిగే లాభములను, మానవునికి సమాజానికి మధ్యగల సంబంధము, మానవ, మానవేతర సమాజాల మధ్యగల తారతమ్యములు మొదలైన అంశములను తెలుసుకొనవచ్చును. ఆరిస్టాటిల్ అభిప్రాయము ప్రకారము "మానవుడు సంఘజీవి'' అనగా మానవుని జీవనము సమాజముతో పెన వేసుకొని ఉండును. అందువలన ప్రతి వ్యక్తికి సమాజము యొక్క అవగాహన ఎంతైనా "అవసరము. ఆ విధమైన సామాజిక అవగాహన సమాజశాస్త్ర అధ్యయనము ద్వారా కలుగుతుంది. సమాజము మానవ నిర్మితమైనది. జనసంచారము లేని ఏ ప్రదేశమును గాని, ప్రాంతమును గాని'సమాజమన జాలము. సాధారణముగా మానవుడు సమాజములోనే నివసించును. ఒంటరిగా ఏ వ్యక్తి నివసించలేడు. సమాజము లేని వ్యక్తి జంతువైనా లేదా దైవాంశ సంభూతుడైనా లేక దేవుడైనా అయి వుంటాడని అరిస్టాటిల్ పేర్కొనెను. మానవుని సమాజము నుండి వేరుచేయలేము. అలాగే సమాజాన్ని మానవుని నుండి విడదీయలేము. కావున ప్రతి వ్యక్తి స్వతహాగా ప్రకృతి సిద్ధంగా సంఘజీవి. ప్రతి మానవుడు పుట్టుక నుండి, మరణము వరకు, సమాజముతో ఏదో ఒక విధమైన విడదీయరాని సంబంధము కలిగియుంటాడు. సామాజిక జీవనము వలన ఆలోచనలు, మాటలు, వృత్తులు, సంస్కృతి, నాగరికత, వేషభాషలు, సహకారము, అవగాహన, సర్దుబాటు, అవసరాలను ఎట్లా తీర్చుకోవలెన్ను మొదలైన అంశాలను అలవరచుకొనును. సమాజమున మానవ సంబంధములు అత్యంత

ప్రధానమైనవి. ఈ సంబంధములు కొన్ని సామాన్యము గాను మరి కొన్ని సంకీర్ణముగాను ఉండును. కొన్ని శాశ్వతముగాను మరికొన్ని తాత్కాలికముగాను ఉండును. ఈ విధమైన సామాజిక సంబంధాల అల్లికల అవగాహనవలన మానవ సమాజమును సులభముగా అర్థము చేసుకొన వచ్చును.

## 6.1. మానవ సమాజం - నిర్వచనము స్వభావము

సమాజము సర్వవ్యాపితమైనది. ప్రతి దేశమున సమాజము వుంటుంది. మానవునికి సమాజానికి విడదీయరాని సంబంధము కలదు. ప్రతి మానవుడు ఏదో ఒక సమాజంలో సభ్యుడై ఉంటాడు. సమాజమునకు వెలుపల లేదా దూరముగా నివసించే వ్యక్తి సంపూర్ణ మానవత్వమును పొంద లేడు. మానవ సమాజము నిరంతరము మార్పులు, చేర్పులకు గురి అవుచుండును, దీనినే సామాజిక గతిశీలతగా పేర్కొనవచ్చును. అందుచే సమాజము నిరంతరముగా కొనసాగే సాంఘిక వ్యవస్థ. ప్రతి సమాజమున సభ్యులు పుట్టుచూ, మరణిస్తూ ఉంటారు. కాని సమాజము మాత్రము శాశ్వతంగా ఉండును. మానవ సమాజమున అనేక భాగములు ఉండును. అందులో కుటుంబాలు, సామాజిక వర్గాలు, లింగ, వయో పరమైన సముదాయాలు, సంస్థాగతమైన వ్యవస్థలు, చేరి యుండును. ఈ వ్యవస్థలు, సంస్థలు మానవ ప్రయోజనము కొరకు ఉద్దేశించబడినవి. వీటి ద్వారా ప్రతి వ్యక్తి సమాజమున ప్రాథమిక, భౌతిక, సాంఘిక, ఆర్థిక మొదలైన అవసరాలను తీర్చుకొనును. ఒకే సామూహిక గుర్తింపు కలిగి సుహృద్భావంతో జీవించుటకు అవసరమైన పరిస్థితులను కల్పించగల సంఘటితమైన ప్రజల సమూహమును మానవ సమాజముగా పేర్కొనవచ్చును.

సాధారణ వ్యావహారిక భాషలో "సమాజము" "సముదాయము" "సమూహము" అనే పదాలను ఒకే అర్థములో వాడుచుంటాము. కాని నిత్య వ్యవహారములో సమాజము అనగా వ్యక్తుల సముదాయమని అర్థము. కాని సామాజిక శాస్త్ర దృష్టిలో వ్యక్తుల మధ్య సాంఘిక సంబంధాలు కలిగి, పరస్పర సాంఘికచర్య ఉండే సమూహమును సమాజముగా పేర్కొనవచ్చును. అందువలన కేవలము వ్యక్తుల సమూహము సమాజము కానేరదు. వ్యక్తుల మధ్య ఏర్పడే సాంఘిక సంబంధములు, చర్యలు తరచూ మారుచుండును. ఈ విధమైన సామాజిక మార్పు సమాజ సహజ లక్షణము. మానవ సమాజమును అర్థము చేసుకొనుటకు ప్రధానంగా రెండు అంశములు గుర్తించుకొనవలెను. అవి ఒకటి నిర్మాణము రెండు ప్రకార్యము. కొన్ని సమూహాలు, సంస్థలు, వ్యవస్థలు కలిపి పేర్కొనుటను సమాజ నిర్మితి అనవచ్చును. ఇవన్నియు సమాజములోని వివిధ భాగాలు, వాటికి తగిన ప్రకార్యములు కలిగిఉంటాయి. కావున మెకైవర్ అభిప్రాయము ప్రకారము సమాజము" సాంఘిక సంబంధాల అల్లిక", అనగా సాలెగూడు వంటిదని పేర్కొనెను. సాంఘిక సంబంధముతో కలసి జీవిస్తున్న మానవుల సమూహమే సమాజము.

**6.1.1 మానవ సమాజము - నిర్వచనములు :** మానవ సమాజమునకు సంబంధించిన నిర్వచనములు అనేకములు. అనేక మంది సామాజిక శాస్త్ర వేత్తలు మానవ సమాజమును అనేక విధములుగా నిర్వచించిరి. వాటిలో ప్రధానమైనవి.

మెకైవర్ నిర్వచనము : మెకైవర్ తన గ్రంథమైన 500160 (సమాజము)లో సమాజమును ఈ విధముగా నిర్వచించెను. "సమాజమనగా ప్రమాణాలు, ఆచారాలు, ధర్మాలు, విధానాలు కలిగియున్న వ్యవస్థ. ఇది మానవ ప్రవర్తనను, స్వేచ్ఛను అమలులో ఉంచుతుంది. నిరంతరము పరివర్తన స్వభావముగా కలిగియున్న వ్యవస్థనే సమాజము.

'డైజ్లర్ నిర్వచనము : ఒక ప్రత్యేకమైన నిరంతర జీవన విధానాన్ని లేదా సంస్కృతిని కలిగి, వారి మధ్య ఐక్యభావము యుండే ప్రజా సముదాయమును సమాజము.

ఎఫ్.హెచ్. గిడ్డింగ్స్ నిర్వచనము : "సామూహిక, సముదాయకమైన ప్రయోజనముల కొరకు, అభిప్రాయ సామరస్యము కలిగియున్న వ్యక్తులు ఒకనినొకరు గుర్తించి కలిసి మెలసి పనిచేయుటను సమాజము"గా పేర్కొనెను.

స్వభావము : పై నిర్వచనముల ప్రకారము ప్రతి సమాజము కొన్ని సమూహాల సంస్థల కలయికవలన ఏర్పడినది. అది సాంఘిక సంబంధములతో కలసి జీవిస్తున్న మానవుల సమూహము. ఈ సాంఘిక సంబంధములు తరచూ మారుచూ తిరిగి పునర్నించుకోబడుతాయి. సమాజము మానవ ప్రవర్తనను అదుపు చేయును. సమాజము మానవ నిర్మితమైనప్పటికి వ్యక్తులను అనేక విధములుగా నియంత్రించుటయేగాక కొన్ని హద్దులతో స్వేచ్ఛను కూడ కల్పించును. ప్రతి సమాజమున కొన్ని ప్రమాణాలు ఉండును. ఆ ప్రమాణాలకు తగిన విధంగా మానవ ప్రవర్తనను తీర్చి దిద్దును. సమాజము భిన్న వ్యక్తుల సముదాయము. వారి మధ్య సామ్యమేగాక భిన్నత్వము కూడ ఉండును. ఈ భిన్నత్వము లింగ, వృత్తి, సంస్కృతి, వయస్సు, ఆర్థిక, రాజకీయ, మత ఇత్యాది అంశములపై ఆధారపడియుండును. ఈ భిన్నత్వము సమాజములోని వ్యక్తులను వివిధ వర్గాలుగా విభజించుటయే గాక శ్రమ విభజనకు అవకాశము కల్పించును. (శ్రమవిభజన ద్వారా వ్యక్తుల మధ్య సామరస్యము ఏర్పరచి ఏకత్వ భావమును పెంపొందించును.

సమాజము సాంఘిక సంబంధ బాంధవ్యముల కలయిక వలన ఏర్పడినది. ఈ సంబంధములు నిరంతరము కొనసాగుచూనే ఉండును. కాని వారి మధ్య పరస్పర జ్ఞానముతో సంబంధాలు ఏర్పడినప్పుడే అది సమాజమని పేర్కొన వచ్చును. ప్రతి సమాజము సంక్లిష్టమైనది. (Complex) అందువలన సాంఘిక సంబంధాలు అనేక రకములుగా ఉండును. అవి స్నేహపూరితమైనవి (Associative) లేదా అవరోధమైనీవి (Dis associative) కూడా కావచ్చును. సమూహాలమధ్యగాని, వ్యక్తికి, వ్యక్తికి మధ్యగాని, వ్యక్తికి సమూహానికి మధ్యగాని పరస్పర చర్యద్వారా సంబంధ మేర్పడినట్టయితే అది సాంఘిక సంబంధమగును. కావున సమాజమున మానవుల మధ్య సహకారము, సమన్వయము ఎంతైనా .అవసరము. ఈ విధమైన వివిధ రకాల సాంఘిక సంబంధాలను పరస్పర చర్యలను అధ్యయనము చేయుటయే సమాజశాస్త్ర లక్ష్యము.

సమాజము విభిన్న సామాజిక, సాంస్కృతిక, భౌగోళిక ఎల్లలు కలిగిన సంఘటిత వ్యవస్థగా ఏర్పడును. ఒకే సామూహిక గుర్తింపు గలిగి, సద్భావముతో జీవించుటకు అవసరమైన పరిస్థితులను కల్పించగల సంఘటితమైన ప్రజాసమూహమును మానవ సమాజముగా పేర్కొనవచ్చును. ఆ విధమైన సామాజిక వ్యవస్థలే మానవ సమాజాలు. ప్రతి సమాజము ఆ సమాజములోని వ్యక్తుల సంక్షేమము కొరకు, అవసరాలను తీర్చుటకు, పరస్పర ఒప్పందాలు చేసుకొనుటకు దానికి అనుకూల పరిస్థితులను ఏర్పరచుటకు దోహదపడును. ప్రతి సమాజమున పుట్టుక నుండి మరణించే వరకు వ్యక్తి సమాజ ప్రభావమునకు నియంత్రణకు లోనగును. మానవ వ్యక్తిత్వము (Personality) నాగరికత, సంస్కృతి (Culture & Civilization), సాంఘికీకరణ ద్వారా (Socialization) ప్రభాతమగును. ఇది కేవలము సమాజమున మాత్రమే సులభమగును. సాంఘికేకరణ లేని వ్యక్తి జంతువుతో సమానుడు. ఇది ప్రతి వ్యక్తి సమాజములో జీవించుటకు పరిపక్వము చెందుటకు అత్యంత అవసరము. సమాజము సాంఘిక నియంత్రణ (Social Control) ద్వారా వ్యక్తిగత ప్రవర్తనను అదుపు చేయుటయే కాక వ్యక్తి జీవితమునకు అత్యంత అవసరమైన ప్రమాణాలను నిర్ణయించి సంపూర్ణుడుగా తీర్చిదిద్దును. కావున మానవులందరూ సామాజిక జీవనము అలవరచుకొందురు. ఆ విధంగా మానవులు సమైక్యముగా ఉండేందుకు తోడ్పడే పరస్పర వ్యవస్థల సమ్మేళనమే మానవ సమాజము.

## 6.2 సామాజిక జీవనము - ప్రయోజనాలు :

అరిస్టాటిల్ అభిప్రాయము ప్రకారము "మానవుడు సంఘజీవి''. ప్రతి వ్యక్తి సమాజానికి జీవనమునకు అలవాటుపడును. సమాజమునకు బాహ్యంగా ఏ వ్యక్తి నివసించలేడు. 'ప్రాణరక్షణకు, ప్రాథమికావసరములను నెరవేర్చు కొనుటకు, సంస్కృతి, నాగరికత అలవరచు కొనుటకు, సుఖశాంతులలో జీవన మనుగడ సాగించుటకు సామాజిక జీవనము ఎంతైనా అవసరము. సమాజములో నివసించుట ద్వారా వ్యక్తులు తమను అంతర్, బాహ్య దురాక్రమణల నుండి రక్షించుకోగలుగుతారు. తమ జాతిని

వృద్ధిని చేసుకొనుటకు వంశాను క్రమమును నిలబెట్టు కొనుటకు, అవసరమైన సంతానోత్పత్తికి మేలుకలగడమేగాక, సంతానానికి కావలసిన రక్షణ, పోషణ లభించును. సమాజములోని సభ్యులు కలసి మెలసి జీవిస్తూ, సాంఘిక జీవనాన్ని నిర్వహిస్తే వారికి ఉమ్మడి శక్తి వ్యక్తిగత భద్రత, అవసరాలను తీర్చుకొనుట సులభ తరమగును. సామాజిక జీవనము వలన అనేక రకముల సంబంధములు పెంపొందును. మానవుడు సంఘ జీవి కావున అతని సామర్ధ్యము, అభివృద్ధి సమాజము లేకుండా జరుగవు. ప్రతి వ్యక్తికి తన అవసరాలను తీర్చుకొనుటలో ఇతరుల సహాయ, సహకారములు అవసరమగుటచే తప్పనిసరిగా ఇతరులతో సంబంధాలు పెంపొందించుకొనవలెను. ఈ విధమైన సంబంధాలను సాంఘిక సంబంధములుగా పేర్కొనవచ్చును. ఈ సంబంధాలు పరస్పర అవగాహనకు, ప్రవర్తనకు దారి తీయును. వ్యక్తుల మధ్యగల సామాజిక సంబంధాలు వారి పట్టగల ఒకే రకమైన, (ప్రయోజనాలు, భావాలు, ఆశయాలు, అవసరాలు మొదలగువాటిపైన ఆధారపడి, సమాజ నియంత్రణకు లోబడి పెంపొందును. ఈ సంబంధాలలోనే, వివిధ వ్యక్తులు, భిన్న వయస్కులు, వృత్తివారు, (స్త్రీ పురుషులు, తమకు సముచితమైన స్థానములను పొందుతారు. ఈ విధంగా సమాజములోని వివిధ అంతర్భాగాలు తమ తమ శక్తులను జీవిత గమ్యం కొరకు వినియోగిస్తారు. తత్ఫలితముగా శ్రమ విభజన, 'ప్రత్యేకీరణలతో కూడిన కార్య క్రమములకు వీలు కలుగును.

## 6.3 మానవ సమాజము పునాదులు :

మానవ సమాజ లక్షణములు - విధులు క్రార్యములు అర్ధము చేసుకొనుటకు ప్రధానంగా తోడ్పడునవి, ప్రకృతి సిద్ధమైన పరిస్థితులు. వీటి ద్వారా సమాజం ఏర్పడక మునుపు నెలకొని యున్న పరిస్థితులను తెలుసుకొనవచ్చును. ఈ పరిస్థితులు సమాజము ఏర్పడుటకు ఏ విధముగా తోడ్పడినది, వివిధ సమాజాల మధ్యగల పోలికలు, తేడాలు తెలుసుకొనవచ్చును. ఈ ప్రకృతి సిద్ధమైన పరిస్థితులలో (ప్రధాన అంశములు : భౌగోళిక, జీవ సంబంధమైన, జనాభా సంబంధమైన అంశములు.

### 6.3.1 భౌగోళిక కారకాలు :

మానవ సమాజములు ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రదేశము లేదా భూ భాగమున నెలకొని వుంటాయి. కావున ఆ ప్రదేశము ఆ సమాజముపై అధిక ప్రభావము చూపును. అందువలన భౌగోళిక అంశములకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. ఈ అంశములలో భూమి, నీరు, శీతోష్ణస్థితి, ప్రకృతి వనరులు, భూభ్రమణములు మొదలగు అంశాలు చేరి ఉంటాయి. ఇవి మానవ సమాజానికి ఆవశ్యకాలు ఎందుచేతననగా ఈ అంశముల ద్వారా మానవ సమాజంలో ఏవి సాధ్యమో, ఏవి అసాధ్యమో నిర్ధారించుటకు అవకాశము కలదు. కాని, సమాజంలో నెలకొనియున్న పరిస్తితుల వివరణకు సహాయపడవు. మానవ సమాజాలు సంక్లిష్టం (Complex) అవుతున్న కొలది, సంస్కృతి పెరుగుచున్న 'కొలది భౌగోళిక అంశాలు సామాజికంగా ప్రాధాన్యత కోల్పోవుచున్నవి.

### 6.3.2 జైవిక కారకాలు :

జీవసంబంధమైన అంశాలు, మానవ సమాజాల సామాజిక ప్రయోజనాలకు కొన్ని పరిమితులు విధించుటయే గాక, యీ సమాజాల రూపం, నిర్మాణము అనేక విధాలుగా నిర్ణయిస్తాయి. అవి జైవిక కారకాలు. ప్రతి వ్యక్తి శారీరకంగా కొన్ని సామర్థ్యాలు, కొన్ని అశక్తతలు, కొన్ని ప్రతిభలు, కొన్ని లోపాలు, అసాధారణ సమర్ధతలు, అపారమైన పరిమితులు కలిగిఉన్నాడు. సామాజిక శాస్త్రవేత్తలు కొన్ని జైవిక (Biological) అంశాలను, అవి సమాజముపై, మానవునిపై చూపే ప్రభావమును నిర్లక్ష్యం చేయలేరు. కాని మానవుల శరీర నిర్మాణములో తేడాలు, వారి వారి సమాజాలలో కనిపించే 'బేధాలకు కారణమని చెప్పలేము. మానవుని శరీరక నిర్మాణము అతని సామాజిక ప్రవర్తనపై ప్రభావము చూపుతుందని కూడా చెప్పలేము. కావున మానవుని జీవితానికి, సమాజానికి జీవ సంబంధమైన అంశాలు మూలాధారములైనప్పటికి అవి సమాజ స్వరూప స్వభావములను వివరించడానికి పూర్తిగా సహాయపడవు.

### 6.3.3 జనాభా కారకాలు :

జనాభా సంబంధమైన అంశములో అనేక విషయములు చేరియుండును. అవి భూమిపై నివసించుచున్న జనాల సంఖ్య, జనాభా పెరుగుదల, వివిధ ప్రదేశాలలో, ప్రాంతములలో జనసాంద్రత, జనన, మరణాలు, సంతానోత్పత్తి, మరణాల రేటు, సమాజ సరిహద్దులలో వెలుపలి ప్రజల కదలికలు, (Mobility) వీటన్నింటిలో కలిగే మార్పులు మొదలగు అంశాలు చేరియుంటాయి. ప్రజలు లేకుండా ఏ సమాజము ఏర్పడదు కావున జనాభాకు సంబంధించిన ఈ అంశములు సమాజాలపై ప్రభావము చూపుతాయి. జనాభా పెరుగుదల తత్ఫలితముగా ఏర్పడే సమస్యలు, జనాభా తరుగుదల తత్ఫలితముగా ఏర్పడే సమస్యలు తెలుసుకొనవచ్చును. జనాభా సంబంధమైన సంతానోత్పత్తి శక్తి మరణాలు, ప్రజల వలస మొదలగునవి, వైద్య విజ్ఞాన, మత సంబంధమైన నమ్మకాలు, సాంఘిక, సాంస్కృతిక సూత్రాలు, విలువలు మొదలగు వాటితో సంబంధము కలిగి ఉంటాయి.

### 6.3.4 సాంఘిక, సాంస్కృతిక కారకాలు :

మానవ సమాజాలను భౌగోళిక, జీవ సంబంధమైన, జనాభా సంబంధమైన కారకాలు కొంత వరకు ప్రభావితము చేస్తాయి. అదే విధముగా సాంఘిక, సాంస్కృతిక అంశములు సమాజమును, మానవ శరీరపు కార్యకలాపములను, జన సాంద్రతను ప్రభావితము చేస్తాయి. ఏ సమాజమునైనా అవగాహన చేసుకొనుటకు ఈ కారకాలు తోడ్పడును. సమాజమును అర్థము చేసుకొనుటకు ఆ సమాజములోని మానవుల సాంఘిక, సాంస్కృతిక అంశములు పరిశీలించవలెను. ఇవి మానవునికి వారసత్వముగా లభించును. ఈ అంశములే ప్రధానంగా మానవ సమాజమును జంతు సమాజము నుండి వేరు చేయుటకు తోడ్పడును.

## 6.4. మానవ సమాజము - మానవేతర సమాజం :

సమాజము కేవలం మానవునికే పరిమితమైనది కాదు. విశ్వసృష్టిలోని అన్ని జీవరాసులకు సంఘజీవనము కలదు. వ్యవస్థాపూర్వకమైన సాంఘిక జీవనము జంతువులలో కూడా కనిపించును. కొన్ని క్రిమి కీటకాలు సాంఘిక కీటకాలుగా పేరు పొందినాయి. ఉదా : తేనెటీగలు, చీమలు, పక్షులు మొదలైనవి. ప్రాణికోటి అంతా ఏక కణజీవి నుంచి బహుకణ జీవి అయిన మానవుని వరకు ఒక సాతత్వంలో (Continum) అమర్చబడినది. మానవుడు జంతువు నుండి పుట్టినాడనే చార్లెస్ డార్విన్ సిద్ధాంతము ఇందుకు నిదర్శనము. ఈ సాతత్వంలో జీవులలో విభిన్నత కాక సంక్లిష్టత కూడా ఉంటుంది. సాతత్వంలో మొదటి మెట్టు మీద ఉన్న ప్రాథమిక జీవులైన ఏక కణజీవులకు, మానవునికి మధ్య ఉన్న బేధాన్ని దృష్టిలో ఉంచుకొని సాంఘిక జీవనాన్ని పరిశీలిరుట ఎంతైనా అవసరము.

జంతు సమాజాలను పరిశీలించుటకు ఉదాహరణములుగా ఏకకణ జీవులను, కీటకాలను, పక్షులను, క్షీరదాలను తీసుకోవచ్చు. ఏక కణ జీవులు ఏదైనా ఒక మాధ్యాన్ని మీడియం ఆధారంగా గుంపులు గుంపులుగా (Groups of Crowd) జీవిస్తూ ఉంటాయి. వీటి సమీకరణము కేవలము అకస్మికమైంది. ఈ జీవుల భౌతికమైన (Physical) చేరికనే సాంఘిక జీవనము (Social living) గా చెప్పవచ్చును ఏక కణజీవులు కేంద్రక పదార్థాన్ని (Nuclear matter) మార్పిడి చేసుకొనే దాకా జంటలు జంటలుగా కలిసి ఉంటాయి. తత్ఫలితంగా కొత్త జీవులు సృష్టి జరుగుతుంది. ఈ జీవులలో భౌతిక, శారీరక భేదాన్ని అనుసరించి శ్రమ విభజన ఉంటుంది. ప్రోటోజువస్ కాలనీలలో ఉన్న అన్ని రకాల జీవులలోను సాంఘిక సంబంధాలు భౌతికమైనవి. శారీరక ధర్మాన్ని అనుసరించి మాత్రమే ఈ సంబంధాలు లైంగికమైనవి, ప్రత్యుత్పత్తికి సంబంధించినవి.

### 6.4.1 మానవ సమాజము జంతు సమాజాల మధ్య సారూప్యత :

జంతువులు కూడ వ్యవస్టీకృతమైన జీవులు. ఇవి గుంపులు గుంపులుగా సంఘ జీవనాన్ని సాగిస్తూ ఉంటాయి. వీటి సంఘ నిర్మాణము శ్రమ విభజనమీద ఆధారపడి ఉంటుంది. వీటిమధ్యకూడ శారీరక నిర్మాణములో తేడాలుంటాయి. కావున జంతువులలో కన్పించే సంఘ జీవనము శారీరక సహజ ధర్మాల మీద ఆధారపడి యున్నది. అందుచే పరివర్తనగాని అభివృద్ధిగాని కనబడదు. వీటి మధ్య భావ ప్రసారము. భౌతికంగా భిన్నత్వము ఉన్నప్పటికి, తమను రక్షించుకొనుటలో ఐక్యతను కనబరుస్తాయి.

పరిణామదశను, క్షీరదాల సంఘాలను పరిశీలించిన కీటక సమూహాలకు, క్షీరదాల సమూహాలకు ఉన్న ప్రధానమైన భేదము శారీరక నిర్మాణమే. క్షీరదాలలో మగ, ఆడ బేధపరంగా శరీర నిర్మాణంలో ప్రత్యేకత ఉంటుంది. ప్రతి ఆడ జీవికి ప్రత్యుత్పత్తి చేసే శక్తి యుంటుంది. వీటి మధ్య సాంఘిక ప్రతిస్పందనలు (Social Responses) కొంతవరకు అలవరచుకొనగా వచ్చినవి. ఈ సమూహాలలో సాంఘిక వర్తనగాని, సమూహ కార్యకలాపాలు గాని నిశ్చితమైనవిగా ఉండవు అవి కేవలము నేర్చుకోవడము ద్వారా ఏర్పడుతాయి. ఉదా. కోతులు, కొండముచ్చులు చింపాంజీలు మొదలైనవి ఈ కోవకు చెందినవి. శారీరకంగా మానవుడు కూడ ఈ కోవకు చెందినవాడు. జంతు సమాజమున మగ, ఆడ లింగపరమైన (Sexual) బేధము సమూహ సంసక్తి. ప్రధాన పాత్ర వహించును. ఇతర ప్రాణులవలె జంతువులకు ఒక నిర్దిష్టమైన సంగమకాలము (Mating season) లేదు. అందువలన వీటి సమూహ కార్యకలాపములు ఎక్కువ భాగము లైంగిక వర్తన (Sexual behaviour) మీద ఆధారపడి యుండును. మానవ సమాజము వలె బలవంతమైన జంతువులు బలహీనమైన జంతువులను అనేక విషయాలలో అధిగమిస్తుంటాయి. ఈ విధముగా మానవ సమాజము - జంతు, సమాజాల మధ్య కొన్ని అంశముల దృష్ట్యా సారూప్యము కలదు. ఈ రెండు సమాజాల మధ్య సారూప్యముతోపాటు మరికొన్ని తేడాలు కూడా కలవు.

## 6.5 మానవ - మానవేతర సమాజాల మధ్యగల తేడాలు :

మానవ జంతు సమాజాలమధ్య ఒకే రకమైన కొన్ని లక్షణాలు ఉన్నప్పటికి ఇతర విషయములలో తేడాలు కలవు. అవి :

1. మానవ సమాజం జంతు సమాజం కన్నా పరిమాణాత్మకంగా భిన్నమైన పునాదులు కలిగిఉన్నది. జంతు సమాజం సహజ జ్ఞానం, శరీర నిర్మాణ తేడాలు, బాహ్య ప్రవర్తనను ప్రత్యక్షంగా అనుకరించడము మొదలగు వాటిపైన ఆధారపడియుండును. మానవ సమాజము కూడ శరీర నిర్మాణములో అనుకరణలో తేడాలను కలిగియుండును.

2. మానవ సమాజము నిరంతరము అభివృద్ధి చెందుచున్న విజ్ఞానమును నిర్మించుకొనేందుకు తన సభ్యులు ఒకరికొకరు సమాచారమును అందించుకొనేటట్టు ఏర్పాట్లు కలిగియుండును. కాని జంతువులలో అధిక శాతము ఒంటరి జీవితం గడుపుతాయి. కాని మానవుడు సాంఘిక జీవనము గడుపును.

3. మానవ సమాజాలు సాధారణ నమ్మకాలు, సాంప్రదాయములు అలవాట్టు, కట్టుబాట్టు మొదలగు వాటిపై ఆధారపడి ఉంటాయి. కాని జంతు సమాజాలలో అటువంటి వాటికి అవకాశము ఉండదు.

4. సమాజములో అనురూపత, సర్దుబాటు, కలిసి జీవించడము మొదలగునవి సంఘ జీవనమునకు తోడ్పడును. కాని మానవుడు సంఘ జీవనము గడిపే కీటకాలతో పోటీపడలేడు. కీటకాలవలె సాంఘిక జీవనము కలిగిఉంటే సంఘ విద్రోహశక్తులను అదుపుచేయడం కాని, అణచివేయడంగాని, చేయనవసరములేదు. ఎందుచేతననగా ఆ విధమైన ధోరణులు ఉండేందుకు అవకాశములేదు.

5. మానవ సమాజమువలె జంతు సమాజమున కూడ శ్రమ విభజన ఉండును. కాని జంతు సమాజమున శ్రమ విభజన సహజంగా ఏర్పడుతుంది. మానవ సమాజాలు సామాజిక పరిణామము ద్వారా ఏర్పడితే, జంతు సమాజాలు జంతు సంబంధమైన పరిణామాల ద్వారా ఏర్పడును.

6. మానవ సమాజాలలో శ్రమ విభజన, లైంగిక సంబంధాలు, అధికారం చెలాయించడము లేదా లొంగిపోవడము అనే ప్రవర్తన శారీరక బేదములను బట్టిగాక సామాజిక పౌరసత్వము, ఆర్థిక, రాజకీయ కారణములను బట్టి ఏర్పడును. కాని జంతు సమాజమున ఆ అంశములకు అవకాశము ఉండదు.

7. మానవ సమాజం గతిశీల లక్షణాన్ని కలిగియుంది. జంతు సమాజంలో స్వచ్ఛందమైన కొన్ని లక్ష్యాలు, సూత్రాలపై ఆధారపడిన సామాజిక జీవనం లేదు. వీటన్నిటితో పాటు ప్రతి మానవుడు జంతువుకు భిన్నంగా తనదైన ఒక ప్రత్యేక సంస్కృతిని కలిగి యుండును. కావున మానవ సమాజము నుండి జంతు సమాజమును వేరు వేయుటకు ప్రధానంగా తోడ్పడే అంశము సంస్కృతి.

| 6.6. మానవ సమాజాలు | జంతు సమాజాలు |
|---|---|
| 1. మానవ ప్రవర్తన ఎక్కువగా నేర్చుకోవడము వల్ల వచ్చింది. | 1. జంతువులో ప్రవర్తన అధిక శాతము సహజాతాల (Instincts) మీద ఆధారపడి ఉండుటవలన, నేర్చుకోవడము వలన వచ్చిన ప్రవర్తన తక్కువగా ఉంటుంది. |
| 2. మానవుల సాంఘిక జీవనము కేవలం ప్రాథమిక అవసరాలకు మాత్రమే పరిమితంకాక అనుషంగిక అవసరాలకు కూడా విస్తృతమై ఉంటుంది. | 2. జంతువుల సాంఘిక జీవనము కేవలం ప్రాథమిక అవసరాలు తీర్చుకోవడానికి మాత్రమే పరిమితమైనది. |
| 3. మానవ సమాజం అనేక కార్యముల వ్యవస్థ. సంఘ పరమైన శ్రమ విభజన ఉండుటచే ప్రతివ్యక్తి ప్రత్యేకమైన అంతస్థులను పాత్రలను వహించవలసి యుండును | 3. జంతు సమాజాలలో సాంఘిక సంబంధమైన ప్రకార్యాలుగాని శ్రమ విభజనకాని కనబడదు. |
| 4. మానవ సమాజాలు సాంప్రదాయాలు, ఆచారాలు, అలవాట్లు, కట్టుబాట్లు సంస్రృ్కతి, మతము మొదలైన అంశములపై ఆధారపడి ఉంటాయి. | 4. జంతు సమాజంలో అభ్యాసంతో కూడిన ప్రవర్తన లేకపోవడమువలన సంస్కృతి కనిపించదు. అ ఈ అంశమే జంతు సమాజాన్ని ప్రధానంగా మానవ సమాజము నుండి వేరు చేయుచున్నది. |
| 5. మానవ సమాజానికి భాష విశిష్ట లక్షణము, భావ ప్రసారము ప్రధానంగా భాష మాద్యముగా మీడియం ఉండును. | 5 జంతు సమాజాలలో భావ ప్రసారము ధ్వనులద్వారా, సంకేతాల ద్వారా ఉండును. కాని వ్యవస్థాయుతమైన భాష జంతువులకు లేదు. |

| | | | |
|---|---|---|---|
| 6. | భాష సంస్కృతి కారణంగా ఒక మానవ సమాజం మరొక మానవ సమాజం కంటే భిన్నంగా ఉంటుంది. సంస్కృతిలో విభిన్నతల వల్ల మానవ సమాజాలు వివిధ స్థాయిలలో ఉంటాయి. కొన్ని సంక్లిష్టమైనవి మరికొన్ని సామాన్యమైనవి. | 6. | ఒకే జాతికి సంబంధించిన జంతు సమాజాలు అన్ని ప్రాంతములలోను ఒకే రీతిగా ఉండును. సాంస్కృతిక సంబంధమైన భేదాలు లేనందువలన ఒక జాతి జంతువుల సంఘ జీవనం ఒకే స్థాయిలో ఉంటుంది. |

## 6.7. సారాంశము

సమాజ శాస్త్రమున అత్యంత ప్రధానమైన అంశము సమాజము. ఆ సమాజమును శాస్త్రీయంగా అధ్యయనము చేయునది సమాజ శాస్త్రము. అందుచే మానవ సమాజమును వివిధ దృక్కోణాలనుండి పరిశీలించవలెను. దీని అనంతరము. మానవ సమాజ స్వరూప స్వభావములను, సామాజిక జీవనము వలన వ్యక్తులకు కలిగే లాభాలు తెలుసుకొనవలెను. జనాభా, సామాజిక సాంస్కృతిక వ్యవస్థల మధ్యగల పరస్పర సంబంధము సమాజ అవగాహనకు, సమాజ శాస్త్ర అధ్యయనమునకు తోడ్పడును. సమాజము సర్వ వ్యాపితమైనది. అందువలన సమాజ అవగాహనకు జంతు సమాజాలను, మానవ సమాజము నుండి వేరు చేసి అధ్యయనము చేయుటవలన సామాజిక అవగాహన ఏర్పడును. సమాజమునకు మానవునికి విడదీయరాని సంబంధము కలదు. ప్రతివ్యక్తి ఏదో ఒక సమాజములో సభ్యుడుగా ఉంటూ సామాజిక కార్యకలాపములతో ప్రత్యక్షంగానో పరోక్షంగానో భాగస్వామి అగుచున్నాడు. సమాజ పురోభివృద్ధి మానవునిపైబీ మానవుని వికాసము సమాజముపై ఆధారపడి ఉన్నది. కావున సమాజము మానవ నిర్మితమైనది. సామాజిక జీవనము వలన వ్యక్తి సంపూర్ణ మానవత్వమును పొందుచున్నాడు. సమాజము వ్యక్తుల కలయిక అయినా వ్యక్తుల కంటే భిన్నమైనది. మానవాతీతమైందని సమాజమునకు స్వతంత్ర ప్రతిపత్తి కలదు. సోరోకిన్ "నేటి సామాజిక సిద్ధాంతాలు (Sociological Theories of Today) అనే గ్రంథమున సామాజిక ద్విగ్విషయాన్ని వైయుక్తిక రీతితో (Individualistic approach) విశేషించెను. సమాజము ఒక పూలదండ వంటిది. అందులోని మానవులు పువ్వులు. సమాజమనే దండ పువ్వులనే మానవుల సాంఘికచర్య, సామాజిక పరస్పర చర్య అనే దారముతో పోల్చి చెప్పవచ్చును. సమాజము ఒక అరణ్యము వంటిది. అందులోని వ్యక్తులు వృక్షములవంటివారు. కావున సమాజము పరస్పర చర్యతో కూడుకున్న వ్యక్తుల సమూహము.

### ప్రశ్నలు :

I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూపములో జవాబులు వ్రాయండి (20 మార్కులు)

1. మానవ సమాజమును నిర్వచించి, సామాజిక జీవనమువలన కలిగే లాభములను వివరించుము.
2. మానవ సమాజం, జంతు సమాజాల మధ్యగల తేడాలను తెలుపుము.
3. సమాజము యొక్క (ప్రాథమిక ప్రకార్యాలను తెల్పుము.
4. సామాజిక జీవనము వలన కలిగే ప్రయోజనాలను వివరించుము.
5. మానవ సమాజము స్వభావమును వివరించుము
6. మానవ సమాజ పునాదులను వ్రాయుము.

II ఈ క్రింది ప్రశ్నలకు సంగ్రహంగా సమాధానం వ్రాయండి (10 మార్కులు)

1) జంతు సమాజము

2) మానవ సమాజ పునాదులు

3) మానవ సమాజము స్వభావము

4) సమాజ పరిణామదశ.

# మానవుడు - సమాజము

## మానవ సమాజము - లక్షణములు - విధులు

## (Characteristics & Functions of Human Society)

6.8 లక్ష్యము

6.9 మానవ సమాజము - లక్షణములు

6.10 భౌగోళిక ప్రాంతము

6.11 ప్రజలు

6.12 సంస్కృతి

6.13 సాంఘిక వ్యవస్థాపన

6.14 ఐక్యత - శ్రమ విభజన భిన్నత్వము

6.15 సాంఘిక పరివర్తన

6.16 సమాజ విధులు (లేక ) ప్రకార్యాలు

6.17 అర్థం, ప్రయోజనం కొనసాగింపు

6.18 సారాంశము

### 6.8 లక్ష్యము

సమాజ శాస్త్రము ప్రధానంగా సమాజమును పరిశీలించే శాస్త్రము సమాజమును పరిశీలన చేయుటలో ప్రధానంగా రెండు అంశములు కలవు. అవి ఆటమిజమ్ (Atomism), హెూలిజమ్ (Holism). సామాజిక దృగ్విషయాన్ని వైయక్తిక రీతి (Individualistic approach)తో విశ్లేషించి పేర్కొనుటను 'ఆటమిజమ్' అని సోరోకిన్ తన 'నేటి సామాజిక సిద్ధాంతాలు'' గ్రంథములో వివరించెను. ఈ సిద్ధాంతమును ప్రతిపాదించినవారి దృష్టి మొత్తం సమాజము మీదకన్న సమాజములోని వ్యక్తులమీద కేంద్రీకృతమై ఉంటుంది. ప్రతి సమాజము వ్యక్తుల సముదాయము. వ్యక్తుల సంక్షేమము, శ్రేయస్సుకు సమాజము అవతరించెనని సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయము. ఆ ప్రకారము వ్యక్తుల సంక్షేమము కొరకు ప్రతి సమాజము కొన్ని విధులను, లక్షణాలను కలిగియుండును. సమాజమునకుగల ప్రధానలక్షణములు మరియు సమాజ విధులను వివరించుట ఈ పాఠం యొక్క ప్రధాన లక్ష్యం.

సమాజము వ్యక్తులకలయిక అయినప్పటికి అది వ్యక్తుల కంటే భిన్నమైనదని, స్వతంత్ర ప్రతిపత్తి విరుద్ధమైనది. హొలిజమ్ వ్యక్తికి గాక సమాజానికి అధిక ప్రాధాన్యత నిచ్చును. అందువలన ఈ సిద్ధాంతము ప్రకారము వ్యక్తి లేకుండా సమాజముకాని, సమాజము లేకుండా వ్యక్తిగాని ఉండరు. కావున సమాజము వ్యక్తుల సముదాయము. సర్వవ్యాపితమైనది. మానవునికి సమాజానికి విడదీయరాని సంబంధము కలదు. మానవ సమాజాల మధ్యగల సంబంధమును తెలుసుకొనుటకు సమాజ లక్షణాలు - విధులు గురించి తెలుసుకొనవలెను. వ్యక్తులు సమాజములో సభ్యులు. వారి అవసరాలను తీర్చుట సమాజము యొక్క ప్రధాన కర్తవ్యము లేక కార్యము. ఒక సమాజములోని లక్షణాలను బట్టి విధులు ఆధారపడియుండును. సమాజ లక్షణాలు - విధులు సామాజిక జీవనానికి, సమాజశా'స్త్ర అధ్యయనానికి ఎంతో అవసరము.

## 6.9. సమాజం లక్షణాలు :

సమాజాలు మానవ నిర్మితాలు. ప్రతి సమాజమున ప్రధానమైన, విశ్వజనీనమైన లేక సార్వజనీనమైన లక్షణము వ్యక్తులు. కావున సమాజ ఆవిర్భావము, పురోభివృద్ధి ఆ సమాజములోని వ్యక్తులను బట్టి ఆధారపడి యుండును. ప్రతి సమాజము మానవ సంక్షేమము కొరకు ఏర్పడినది. కావున సమాజము వ్యక్తుల సంక్షేమము కొరకు అనేక విధులను నిర్వహించవలెను. సమాజ శాస్త్ర దృష్టిలో వ్యక్తులమధ్య సాంఘిక సంబంధాలు ఉన్నప్పుడు కాని, పరస్పరచర్యలు జరుగుచున్నప్పుడుగాని అటువంటి సమూహమును సమాజము అనిపిలుస్తాము. కేవలం వ్యక్తుల సమూహమును సమాజంగా వ్యవహరించలేము. సమాజసభ్యులైన మానవులమధ్య ఏర్పడే సాంఘిక సంబంధాలు, పరస్పర చర్యలు నిరంతరం చైతన్యవంతాలై యుండును. అందుచే సమాజము ఒక ప్రక్రియ (Process). అది ఒక వస్తువుకాదు, సమాజానికి ఒక నిర్మితి (Structure) ఉన్నప్పటికి, అది కదలిక (Motion) లేనిదికాదు. అయినా సమాజము అనగా కేవలం ఒక ప్రక్రియ అనిగాని, నిర్మితి అనిగాని వివరించడం సబబుగాదు. సమాజాన్ని సంపూర్ణంగా వర్ణించుటకు రెండు ప్రధాన అంశములు దృష్టిలో ఉంచుకొని వివరించవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు. అవి 1) నిర్మితి 2) ప్రకార్యము.

నిర్మాణాంశం దృష్ట్యా సమాజము కొన్ని సమూహాల, సంఘాల, సంస్థల, వ్యవస్థల, వ్యక్తుల కలయిక. కావున వాటికి నిర్మాణ స్వరూపము కలదు. వాటికి ప్రకార్యాలు కలవు. అదేవిధంగా ప్రకార్యాంశం దృష్ట్యా సమాజము అంటే సామాజిక దృగ్విషయము. అది ఒక సామాజిక ప్రక్రియ. అది సాంఘిక సంబంధాలతో ఏర్పడినసాలెగూడు వంటిది (Web of Social relationship). కావున నిర్మితి ప్రకార్యములతో కూడినది సమాజము. సమాజ స్వరూపమును కేవలం నిర్మాణాంశాల ద్వారా లేదా ఏ ప్రకార్యాంశముల ద్వారా వివరించి ఖచ్చితంగా ఇది సమాజము అని చెప్పలేము. సమాజము వ్యక్తుల సమూహము. సాంఘిక సంబంధ బాంధవ్యాలతో ఎప్పటికప్పుడు పునరి గంచుకొనే వ్యవస్థ. ఆ వ్యవస్థ తన సభ్యులను అనేక విధాలుగా అదుపులో ఉంచుతూ మార్గదర్శిగా ఉ ంటుంది. ప్రతి సమాజము సామ్య, భిన్నతా సూత్రాలపై ఆధారపడి యుండును. సామ్య, భిన్నతా సూత్రాలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అందుచే అది నిరంతర మార్పులకు ఒక నమూనా వంటిది. సమాజము సంక్లిష్టమైనందువల్ల సాంఘికసంబంధాలు కూడ వివిధ రకములుగా ఉండి క్లిష్టమై ఉంటాయి.

ప్రతి సమాజము నిరంతరము కొనసాగే వ్యవస్థ. మానవులున్నంత కాలము సమాజాలు యుండుట యేగాక, దినదినాభివృద్ధి చెందుచుండును. ఆ విధంగా కొనసాగుటకు కొన్ని ప్రధానమైన లక్షణాలు ఉండవలె. మానవ సమాజము సంక్లిష్టమైన వ్యవస్థ అయినప్పటికి దానికి కొన్ని సామాన్యమైన ప్రాథమిక లక్షణాలు కలవు.

## 6.10. భౌగోళిక ప్రాంతము (Territory) :

ప్రతి సమాజమున ప్రజలు జీవించుటకు ఒక ప్రదేశమును ఆక్రమించుకొందురు. కావున ప్రతి సమాజము ఒక నిర్ణీత ప్రదేశము కలిగియుండును. ఆ నిక్షిత ప్రదేశ సరిహద్దులలోపలగల సమాజమును ఒక దేశము లేక రాజ్యముగా పేర్కొనవచ్చును.

ఈ నిర్ణీతమైన సరిహద్దులు ఒక దేశమును మరొక దేశము నుండి భౌగోళికముగాను, 'భౌతికము గాను వేరు చేయును. ఒకే ప్రాంతములోగాని లేదా ఒకే ప్రదేశము లేక దేశములోగాని నివసించే ప్రజలమధ్య సామరస్యము, సమతా, సహనము మొదలగు భావాలు ఏర్పడతాయి. అంతేగాక సమాజము స్థిరంగా ఉండుటకు, అభివృద్ధి చెందుటకు ఒక నిర్ణీత భౌగోళిక ప్రాంతము ఎంతైనా అవసరము. ఈ భూభాగాలు సరిహద్దులు, నదులు, కొండలు, అడవులు, కాలువలు, వంటి ప్రకృతి సిద్ధమైనవి లేదో రాజకీయ, మత, సాంస్కృతిక, జాతీయ కారణాల వల్ల ఏర్పడినవి అయివుంటాయి. ఆ భూభాగములో నివసించే వారందరూ అక్కడి సమాజవనరులను పంచుకొందురు. అందుచే వారి మధ్య ఐక్యత, సమగ్రత, భద్రత, సమూహిక అప్రమత్త కలుగుతాయి.

## 6.11. ప్రజలు (Population) :

ప్రతి సమాజము మానవ నిర్మితమైనది. కేవలం భౌగోళిక ప్రాంతము సమాజము కాదు. నిర్మానుష్యమైన, అడవులు, పర్వతాలు, సముద్రాలు సమాజాలు కాజాలవు. ఆ ప్రదేశంలో ప్రజా సముదాయము కూడ ఉండాలి. ప్రతి సమాజమున ప్రజలు ఎంత మంది ఉండాలనే బి ఖచ్చితమైన నిర్ణయము లేదు. సమాజములోని ప్రజాబాహుళ్యాన్ని వివిధ తరగతులుగా విభజించవచ్చును. ఈ విభజన లింగభేదాన్ని బట్టి, స్త్రీలు, పురుషులుగానుబీ వయస్సునుబట్టి పిన్నలు, యువకులు, పెద్దలు, వృద్దులుగానుబీ ఆర్థికాంశములనుబట్టి ఉన్నవారు, లేనివారు, భూస్వాములు, కూలీలు, పెట్టుబడిదారులు, శ్రామికులుగాను, కొన్ని ప్రత్యేక శారీరక జీవ లక్షణములను బట్టి కొన్ని జాతులుగాను ఉంటుది. ఉదా : తెల్లవారు, నల్లవారు, మంగోలులు, ఆర్యులు, ద్రావిడులు, ఆ'స్ట్రోలాయిడ్, ప్రోటోలాయిడ్, కాకసాయిడ్, బ్రాచిచెపాల్స్ మొదలైన జాతులు. ఈ ప్రజలు తరతరాలుగా కొనసాగుచూ యుందురు. ప్రతి సమాజమున మానవులు పుట్టుక, పెరుగుదల, మరణం అనే పరిణామ దశలకు గురి అవుతారు. మరణాలు, ప్రజలు వలసపోవడము (Migration) జనాభాను తగ్గినట్టు పుట్టకలు ప్రజలు ఆ ప్రదేశానికి వలస రావడము ఈ లోటును భర్తీ చేయును. అంతేగాక సమాజాభివృద్ధి ఆ సమాజములోని వ్యక్తుల శక్తి సామర్థ్యాలపై ఆధారపడియుండును.

## 6.12 సంస్కృతి (Culture)

మానవ సమాజములన్నియు ఒకే మాదిరిగా ఉండవు. ఒక సమాజమునుంచి మరొక సమాజమును వేరు పరచేది సంస్కృతి. ఒక్కొక్క సమాజమునకు ఒక్కొక్క సంస్కృతి ఉంటుంది. ఒక సమాజ సంస్కృతి లక్షణాలను మరొక సమాజము అనుసరించవచ్చును. కావున సంస్కృతి అనే పదము సమాజ శాస్త్ర అధ్యయనమున ప్రధానాంశము ఈ సంస్కృతే మానవసమాజాన్ని, జంతు సమాజాన్నుంచి వేరు చేయుచున్నది. ఒక సమాజములోని సంస్కృతి లక్షణాలు (Cultural Traits) ఆ సమాజములోని భౌగోళిక పరిసరాలు, జైవ, భౌతిక వనరులు, వివిధ జాతుల మధ్య సంపర్గాలు, ఆ జాతుల సమ్మేళనము, చారిత్రాత్మక అనుభవాలు, శాస్త్రీయ సాంకేతిక స్థాయిలు, సాంఘిక విలువలు, ఆచారాలు, సాంప్రదాయాలు, అలవాట్లు మొదలైన అంశములపై ఆధారపడి ఉండును. ఇవన్నీ సంస్కృతి ప్రత్యేకలక్షణాలు, ఇవి సంస్కృతికి విశిష్టతను సమకూరుస్తాయి. ఈ విధమైన లక్షణాలు సమాజమున ప్రతి అంగములోను, సాంఘిక సమాజమునకు మూలకాల వంటి సంస్కృతి లక్షణాలు సమాజమున కొంత కాలము పాటు 'భలంగా ఉండి ప్రజల అవసరాలను తీర్చుటయే గాక, నియంత్రణ చేయును. ఈ విధమైన సంస్కృతి మానవ నిర్మితము. సంస్కృతి యందు భౌతిక అభౌతిక అంశములు ప్రధానంగా ఉండి భౌతిక సంస్కృతి (Material Culture) అభౌతిక సంస్కృతి (Non-Material) లుగా విభజించవచ్చును. హెర్స్‌కోవిట్సీ అనే శాస్త్రజ్ఞుడు సంస్కృతిని పైన పేర్కొనినట్టు రెండు అంశములుగా వివరించెను. వస్తు రూపములో మనము చూచి చెప్పగలిగే భౌతిక సంస్కృతి, ఉదా : భవనాలు, పనిముట్టు, యంత్రాలు, ప్రయాణ సాధనాలు, మొదలైనవి. వస్తురూపములో కన్పించని అభౌతిక సంస్కృతి. ఇది కేవలము భావము ద్వారా, నడవడిక ద్వారా, వ్యక్తపరచబడును. ఉదా : మతమ్ము, కుటుంబము, వివాహము, సాంఘిక వ్యవస్థలు, నీతినియమాలు, ఆచారవ్యవహారాలు, సాంప్రదాయాలు, భాష కళలు

మొదలగునవి. ఈ సంస్కృతి కొంత జన్మతః అధిక శాతము తోటి మానవులతో కలిసి జీవిస్తూ అనుకరణ ద్వారా నేర్చుకొన్నది. ప్రతివ్యక్తి మూర్తిమత్వము (Personality) అతడు జీవించే సమాజ సంస్కృతిపై ఆధారపడి ఉండును.

### 6.13. సాంఘిక వ్యవస్థాపన (Social Organisation) :

ప్రతిసమాజము సాంఘిక వ్యవస్థాపన పై ఆధారపడిఉండును. ఈ సామాజిక వ్యవస్థాపన సాంఘిక సంబంధాలవల్ల ఏర్పడుతుంది. సామాజిక జీవనము సాంఘిక వ్యవస్థల ద్వారా క్రమబద్ధము చేయబడును. సమాజములోని వ్యక్తులు వివిధ సమూహాలుకు చెందిన వారై వివిధ కార్యకలాపాలలో పాల్గొంటారు. ఈ సమూహాలు కొన్ని తాత్కాలికముగాను, మరికొన్ని శాశ్వతంగా తరతరాలపాటు కొనసాగుతుంటాయి. సమాచిజములోని వ్యక్తుల తిండి, బట్ట, నివాసమువంటి కనీస అవసరాలను తీర్చుకోడానికి సామాజిక సంస్థలు అవసరము. ఈ సంస్థలు, వ్యవస్థలు, సమూహాలు మానవుని ప్రవర్తనను నియంత్రణ చేయుచూ సామాజిక సంక్షేమానికి.తోడ్పడుతాయి. సమాజములోని వ్యక్తులలో క్రమత ఏర్పడేటట్టుగా సామాజిక సంస్థలు కొన్ని నియమనిబంధనలపై ఆధారపడి ఉంటాయి. కావున సమాజ సభ్యులు సామాజికంగా వ్యవస్థీకృతులై (Organised) ఉంటారు. వారు సమాజంలో వివిధ సమూహాలకు చెంది వాటిలో పాల్గొంటారు. వీరిని స్థానిక సమూహాలుగా (Local Groups), బంధు సమూహాలుగా (Occupational Groups) విభజించవచ్చును. అందువలన ఒక క్రమములో పనిచేయుటకు సమూహములోని సభ్యులంతా ఒకరికొరకు ఒకరు సహకరిస్తూ ఉంటారు.

### 6.14. ఐక్యత - శ్రమ విభజన - భిన్నత్వము (Unity and Functional Differences) :

'ప్రతిసమాజంలో సభ్యుల మధ్య పరస్పరచర్య, గుర్తింపు భావము, ఎడతెగని, సంసర్గాలు ఉంటాయి. వారిలో అధిక శాతము ఐక్య భావం ప్రబలి ఉంటుంది. మానవుడు సంఘజీవి, కావున ప్రతివ్యక్తి ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ఇతరులపై ఆధారపడి ఉంటాడు. తనపై ఇతరులుకూడా ఏదోవిధంగా ఆధారపడి ఉంటారు. ఇటువంటి భావము వారు సంబంధీకులుగా ఉ ండుటకు కలసిమెలసి జీవించుటకు, ఒకే రకమైన అనుభవాన్ని పొందుటకు తోడ్పడును. అంతమాత్రం చేత వారిలో సాదర్మశ్య (Homogeneity) స్వభావము ఉండదు. ఒకే ప్రాంతములో నివసించమువల్ల, ఒకే కాలంలో నివసించి ఉండటంవల్ల వారందరు తమను విశిష్టమైన ఒక వర్గము (Unity)గా భావించుకొందురు. వారు సాముదాయకమైన ప్రయోజనాలతో ఒకే శక్తిగా మెలుగుతుంటారు.

ప్రతి సమాజమున ఐక్యతతోబాటు భిన్నత్వము వుంటాయి. ఒకే సమాజములోని ప్రజలు సాధారణముగా ఒకే విధమైన సంస్కృతిని కలిగి ఒకే జీవిత విధానాలు కలిగి యున్నప్పటికి వారి మధ్య భిన్నత్వము కూడ ఉండును. సారూప్యమున్న ప్రజల మధ్య ఐక్యత, ఏకత్వము కనిపిస్తుంది. కాని సారూప్యమున్న ప్రజలనే లింగ భేదాన్ని బట్టి, స్త్రీ పురుష వయోభేదాన్ని బట్టి పిన్నలు, యువకులు, పెద్దలు, వృద్ధులవంటి భిన్నత్వము కన్పిస్తుంది. ఇది కేవలం శారీరకమైన భిన్నత్వము, శ్రమ విభజన ద్వారా కూడా వృత్తులలో భిన్నత్వము కలదు. సమాజములోని అన్ని వర్గాల ప్రజలు ఒకే వృత్తిని కలిగి ఉండరు.

ఉదా : కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, సాలె, మేదరి, చాకలి, మంగలి మొదలగు వృత్తుల వారు వారి వారి వృత్తులపై ఆధారపడి జీవిస్తారు. వివిధ వృత్తులు, ప్రకార్యాలు చేపట్టిన వారి మధ్య పరస్పర సహకారము అవసరము. అందుచేత వృత్తి రీత్యా భిన్నత్వము ఉన్నప్పటికి, వారి వారి 'ప్రకార్యాలను, విధులను సక్రమంగా నిర్వర్తించుట ద్వారా పరస్పరము ఆధారపడి సహకారము కల్గియుందురు. తత్ఫలితముగా స్టరీకరణము పొందుదురు. పై విభజనలన్నియు ఒకే యూనిట్‌లో వివిధ అవస్థలు. అవన్నియు కలిసి మెలసి పనిచేయుట ద్వారా సమైక్యత ఏర్పడును.

### 6.15. సాంఘిక పరివర్తన (Social Change) :

మానవ సమాజం నిత్య నూతన స్రవంతి. అనునిత్యము మారుచున్న కాలమాన, పరిస్థితులకు అనుగుణముగా సమాజము

మార్పులకు, చేర్పులకు గురి అగుచుండును. కావున సమాజము ఎల్లప్పుడూ మార్పు చెందుచుండును. సమాజ నిర్మాణములోగాని, ప్రవృత్తినందుగాని పరిణామములు రావచ్చును. సామాజిక పరివర్తన అభివృద్ధికిగాని (Progressive) క్షీణతకుగాని (Regressive) దారితీయవచ్చును. పరివర్తన పయత్నుపూర్వకమైనా కావచ్చును, లేదా సహజ పరిస్థితులవల్లనైనా జరుగవచ్చును. మారుచున్న వర్తమానకాల పరిస్థితులను బట్టి సాంఘిక విలువలు, సామాజిక వ్యవస్థలు మార్పు చెందుట సహజము. శాస్త్రీయ విజ్ఞానము, సాంకేతికాభివృద్ధి ఫలితముగా సమాజములో అనేక మార్పులు జరుగుచుండును. తత్ఫలితంగా మానవ నైజము, విలువలు, అవసరాలు జీవనసరళులు మార్పులకు గురి అగుచుండును.

ఈ విధంగా సమాజకార్యకలాపాలు, సంబంధాలు, వ్యవస్థీకృతమైన విధానాలు, ప్రకార్యమైన ఐక్యభావమనే చక్రంలో ఇమిడి ఉంటాయి. అందువలన ప్రతి సమాజ ప్రకార్యాలు, లక్షణాలు అనునిత్యము మన జీవన విధానమున అంతర్భాగాలై ఉంటాయి. కావున సమాజమును స్వయంగా పునరావృత్తము. అవిచ్ఛిన్నము, దీర్ఘకాలికముగా భావించవచ్చును. సమాజములోని వ్యక్తులందరి స్వభావాలు ఒకే రీతిగా యుండవు. భిన్న మనస్తత్వాలు కలిగి ప్రవర్తిస్తుంటారు. అందుచే సామాజిక జీవనము అనేక నియంత్రణలకు లోబడి ఉండును. లేనిచో ఆ సమాజము అవ్యవస్థతకు లోనగును. తత్ఫలితంగా రక్షణ, భద్రతలోపించును. వివిధ సమూహాలను, వివిధ వ్యవస్థలను, వ్యక్తులను సక్రమ పద్ధతిలో నడిపించుటకు అంతర్గతముగాను, బహిర్గతముగాను సమాజాన్ని కాపాడడానికి అధికారము కలిగిన సాంఘిక వ్యవస్థ అవసరము. ఈ విధమైన సాంఘిక అధికారము కలిగిన వ్యవస్థ సమాజము. ఈ అధికారము కుటుంబము, బంధువర్గము లేదా సంఘ పెద్దలకు ఆదిమ సమాజాలలో ఉండేది. కాని ఆధునిక సమాజంలో ఈ అధికారము, రాజ్యము, ప్రభుత్వము, మొదలగు ప్రత్యేక రాజకీయ వ్యవస్థచేతిలో ఉన్నది.

## 6.16. సమాజ విధులు (లేక) ప్రకార్యాలు (Funcations of Society) :

మానవుడు సంఘజీవి కావున ఒంటరిగా జీవించలేడు. సామాజిక జీవనము వలన ప్రతి వ్యక్తి తన అవసరాలను తీర్చుకొనును. మూర్తిమత్యము, సంస్కృతి, భావ ప్రసరణ, ప్రేరణ, సాంఘికీకరణ, సంస్కృతి మొదలగు సామాజికావసరములు వ్యక్తి అభివృద్ధికి దోహదపడును. ఇవి సమాజ ప్రధాన కార్య పరపూర్వ ఆ పేక్షితాలు. తద్వారా మానవుడు ఎంతగానో అభివృద్ధి చెందుటకు తోడ్పడును. అంతేగాక మానవుని 'ప్రాథమిక్క భౌతిక అవసరాలను తీర్చి అతనిని సంతృప్తి పరుచును. ఇందుకు ప్రతి సమాజము తప్పనిసరిగా కొన్ని విధులను, ప్రకార్యాలను నెరవేరుస్తుంది. ప్రతి సమాజము స్థిరంగా కొనసాగుటకు అందులోని సభ్యుల అవసరాలను తీర్చవలెను. సమాజము మానవసంక్షేమము కొరకు ఆవిర్భవించెను. కావున ప్రతి సమాజము మానవ సంక్షేమము కొరకు వివిధ పథకాలను రూపొందించి అమలు పరచవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు. ఏ సమాజమైనా నిర్దిష్టమైన కారణాలు లేకుండా ఏర్పడదు. సమాజానికి ఉనికి మాత్రమే చరమలక్ష్యంకాదు. సమాజం ప్రకార్యాలను సక్రమంగా నిర్వహించకపోయిన మానవులు జీవించలేరు. కావున మానవులకు సమాజం వ్యవస్థితమై ప్రకార్యాలున్న ఒక సాముదాయక ఉపకరణము. అది ఒక కార్యరంగము. కార్యాచరణలోనే సమాజం రూపొందినది. సమాజ ఉనికి కూడ అనేక ప్రకార్యముల కొరకు ఏర్పడినది. సమాజ ప్రాథమిక క్రార్యాలు, కార్యపరపూర్వ ఆపేక్షితాలను ఈ క్రింది విధముగా పేర్కొనవచ్చును.

**6.16.1. భౌతికావసరాల తృప్తి (Satisfaction of Physical Needs)** : సమాజ ఆవిర్భావ ప్రధాన ఉద్దేశ్యం మానవుని కనీస భౌతికావసరాలు తీర్చడము. సమాజములోని వ్యక్తిగత సభ్యుల ప్రాథమిక అవసరాలైన తిండి, బట్ట, నివాసము మొదలగు అవసరాలను సంతృప్తిపరచడమేగాక, వారిని అంటువ్యాధులనుండి, అంతరంగిక, ప్రమాదాలనుండి, బాహ్య దురాక్రమణల నుండి రక్షించుట కూడ ప్రధాన కర్తవ్యము. పసిపిల్లల, వృద్ధుల, అనాథల పట్ల ప్రత్యేక శ్రద్ధవహించుట, కూడా సమాజ ప్రకార్యాలలో ఒక ప్రధానాంశము. మానవుడు తన ప్రాథమిక అవసరాలను తీర్చుకొనుటలో సమాజములోని ప్రకృతి పరిసరాలను అనుగుణముగా

తీర్చిదిద్దుకొనవలెను. సమాజమున క్రమత యుండాలన్న ఉత్పత్తి పంపిణీ, మారకము యుదలగు ఆర్థిక సంబంధమైన ఏర్పాట్లు సక్రమంగా జరగాలి. అంటువ్యాధులనుండి వ్యక్తులను పరిరక్షించుటకు వైద్యశాలలను స్థాపించుట ప్రజలను వరదలు, భూకంపాలు మొదలైన (ప్రకృతి సంక్షోభాలు, సమ్మెలు, ఘోరావ్‌లు, మొదలగు సామాజిక సంక్షోభాలనుండి ప్రజలను రక్షించుటకు ముందు జాగ్రత్త చర్యగా అనేక చర్యలను తీసుకోవలసిన బాధ్యత సమాజముపై కలదు. కావున సమాజము ప్రజలకు రక్షణ కల్పించుట మరియొక ప్రధాన ప్రకార్యము. ఈ విధమైన 'ప్రకార్యాలు సమాజ ఉనికికి అభివృద్ధికి తోడ్పడతాయి.

**6.16.2. జనాభా పూరణం - సాంఘికీకరణము : (Replacement & Socialization) :** ఏ సమాజమైనా నిరంతరము కొనసాగాలన్న ఆ సమాజములో ప్రజలు అత్యంత అవసరము. ప్రజలు లేని లేక అరుదుగా ప్రజలుండే సమాజాలు. అభివృద్ధి చెందకపోగా శాశ్వతత్వ లక్షణము కోల్పోవును. సమాజమున జనన, మరణాలు నిరంతరము కొనసాగుచుండును. సమాజమున కొంతమంది వ్యక్తులు చనిపోతూ వుంటారు. ఆ ఖాళీని భర్తీ చేయుట సమాజ జీవనానికి అవసరము. కావున జనాభా ప్రత్యుత్పత్తి అవసరము. సమాజము భౌతిక, సామాజిక సంక్షోభాల నుండి మాతాశిశు రక్షణ కల్పిస్తుంది. సమాజములోని వ్యక్తులకు తమ తమ పాత్రలను నిర్వహించడానికి, సామాజిక విలువలను తెలుసుకొని సమాజములో సమన్వయమును పొందటానికి సమాజము తగిన తర్ఫీదు ఇస్తుంది. దీనిని సాంఘికీకరణమందురు. సాంఘికీకరణమును ద్వారా ప్రతి వ్యక్తి సామాజిక జీవనమునకు అలవాటు పడును. సమాజ మనుగడకు ప్రధానమైన అవసరమైనది జనాభా పూరణము - సాంఘికీకరణము. జనాభా పూరణలు కొరకు ప్రజలను అంటువ్యాధుల, అనారోగ్యాల నుండి రక్షించుటయే గాక వారి క్షేమాభివృద్ధులకు తగిన ఏర్పాట్లు కల్పించవలెను. ప్రతి సమాజము నిరంతరం చేరే కొత్త సభ్యులవల్ల కొనసాగును. వేరు సమాజంలో ప్రకార్యమైన సభ్యులుగా రూపొందడానికి సాంఘికీకరణ అవకాశాలు ఉండవలె. సంస్కృతి అనుగుణంగా యువతను మలచడానికి, సమాజంలో వారి వారి పాత్రలను నిర్వహించడానికి, సమాజ ప్రకార్యాలు కొనసాగడానికి దగిన పరిస్థితులుండవలె. సామాజిక జీవనము కొరకు సామాజిక అవగాహనకు అత్యంత అవసరమైనది సాంఘికీకరణము. సాంఘికీకరణము సమాజము యొక్క ప్రధాన (ప్రకార్యముగా పేర్కొనవచ్చును.

**6.16.3. భావ ప్రసార సౌకర్యాలు (Means of Communication) :** మానవుడు సంఘజీవి. కావున సమాజములో సభ్యులకు తగినంత సంసర్గము ఏర్పడుటకు సమాజము దోహదకారి కావలెను. సంసర్గం లేకుండా సమాజ సభ్యుల మధ్య పరస్పర కార్యాచరణముగాని, సాంఘిక సంబంధాలు నెలకొనడం గాని, తద్వారా సామాజిక కార్యకలాపాలు కొనసాగడం గాని జరుగవు. మానవ సమాజంలో సంసర్గము భాష ద్వారా జరుగుతుంది. ఆధునిక సమాజాలలో అక్షరాస్యత సంకేత పూర్వకమైన ఉపకరణము. మానవుని అనుభవాలను ప్రసారం చేయడానికి, పరస్పర అవగాహనకు, 'సాంఘీకరణకు భాష బాగా తోడ్పడును. ఒక రైలు బోగీలో రెండు అంచుల మధ్య కూర్చున్న వ్యక్తుల మధ్య భావ ప్రసారము లేకపోతే వారి మధ్య సాంఘిక సంబంధం ఏర్పడదు. సమాజములోని వ్యక్తులు సామాజిక జీవనమునంలో ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకోవడాలు, ఒకరికొకరు సహాయ సహకారాలు పొందుటకు ప్రధానమైన మార్గము భావ ప్రసారాలు. కావున ఒకరి భావాలు, ఇంకొకరు తెలుసుకొనుటకు, ఒకరిని మరొకరు అర్థము చేసుకొనడానికి, సాంఘిక జీవనానికి భావ ప్రకటనయే ప్రధాన సాధనము. కావున భావ ప్రకటన లేనిదే సామాజిక కార్యకలాపాలు జరగవు. సాంఘిక జీవనము ఎటువంటి ఒడుదిడుకులు లేకుండా సాఫీగా కొనసాగును. కావున సమాజము ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా సమాచార సౌకర్యాలను కలగజేయాలి.

**6.16.4. ప్రేరణ :** ప్రతి సమాజమున వ్యక్తులు సామాజిక కార్యకలా అవసరము ఎంతైనా కలదు. ప్రజలు తమ అవసరాలను తీర్చుకొనుటకు సమాజము తగినంత గ్రేరణ కలిగించవలెను. వ్యక్తులు, సమూహాలు సాంఘికంగా పాల్గొనడానికి వారి కార్యచరణలకు సమాజ సమ్మతమైన ప్రేరణ అవసరము. వ్యక్తులు సామాజిక కార్యకలాపాలలో పాల్గొనడానికి సమాజము యొక్క (ప్రేరణ అవసరము. ఈ ప్రేరణ వివిధ సంస్థల ద్వారా జరుగును. మానవుల ప్రవర్తనను ప్రోత్సహించడానికి, అవసరమైతే శిక్షించడానికి సమాజము

నిరంతరము కృషి చేస్తుంది. సమాజము ఏ కారణాల వల్లనైనా విచ్ఛిన్నము అయ్యే ప్రమాదము ఏర్పడినపుడు దానిని ఎదుర్కొనడానికి ప్రేరణ తోడ్పడుతుంది. దీనికి నిరంతర శిక్షణ కూడ అవసరము. అంతేగాకుండా సంస్థాపరంగా జరిమానాలు, ప్రశంసలు కూడా దోహదపడును. సమాజములో ప్రేరణ లేకుండా సామాజిక స ధమైన ఏ పనికొనసాగదు. సమాజానికి విచ్ఛిత్తి, నశింపు వంటి ప్రమాదాలు ఏర్పడినపుడు వీటిని ఎదుర్కొనడానికి ప్రేరణ దోహదపడును.

**6.16.5. సంస్కృతి అభివృద్ధి (Culture and Development) :** మానవ సమాజము జంతు సమాజము నుండి వేరు చేయునది సంస్కృతి. సంస్కృతి కేవలం మానవ సమాజాలకే పరిమితము. కాని ఒక సమాజమునకు మరియొక సమాజమునకు సంస్కృతి పరంగా ఏకత్వము మరియు భిన్నత్వము ఉండును. కావున సంస్కృతి కేవలం మానవుని మాత్రమే తెలుసు. సమాజాభివృద్ధికి సమాజ వికాసమునకు తోడ్పడునది సంస్కృతి. శాస్త్రీయ సాంకేతికాభివృద్ధి వలన నూతన పద్దతుల నలన సంస్కృతి అభివృద్ధి చెందును. సంస్కృతి ఒక తరము నుండి మరొక తరమునకు సామాజికంగా సంక్రమించును. దీనినే సాంఘిక వారసత్వమంటారు. కాని సామాజిక వారసత్వము మరియు సమాజాలు ఒకే రీతిగా వుండవు. ఒక సమాజం నుంచి మరొక సమాజమును నేరు పరిచేది ఆ సమాజ సంస్కృతి. ఉదా : భారత దేశ సంస్కృతిని మన పాశ్చాత్య సంస్కృతి నుండి వేరు చేయుచున్నది. ఒక్కొక్క సమాజానికి ఒక్కొక్క సంస్కృతి ఉంటుంది. ఒక సమాజ సంస్కృతి లక్షణాలను మరొక సమాజము అనుకరించవచ్చు తద్వారా ఆ రెండు సమాజాల మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడి అభివృద్ధికి దోహదకారి అగును. కావున సమాజము సాంప్రదాయ సిద్ధంగా వచ్చే పద్ధతులేగాక నూతన పద్ధతుల అవసరం ప్రకారం ప్రోత్సహించడం సమాజం ముఖ్య విధి. ఈ విధంగా చేయడం వలన సమాజంలో మారుచున్న పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు జరుగుతుంది.

## 6.17. అర్థం-ప్రయోజనం కొనసాగింపు (Meaning Utility and Continuity)

మానవ సమాజమున సభ్యులందరూ ఏదో ఒక ప్రయోజనం, లక్ష్యం కలిగి ఉండేటట్టు శ్రద్ధ నహించాలి. ఆ విధంగా జరుగకపోయినచో వ్యక్తులలో సాంఘిక జీవనం గడపాలనే కోరిక నశిస్తుంది. అందుచేత ప్రతి సమాజం, ఆ సమాజములోని జీవన విధానం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిఉందని తెలియచేసే ఒక సిద్ధాంతం కలిగిఉండాలి. ఒక వ్యక్తి జీవితం పరమార్ధం, ఒక వర్గంలోని సభ్యులకు ఆ వర్గ జీవిత పరమార్థం కొన్ని విలువలు, ఆశయాలపై ఆధారపడియుంటుంది. ఈ విలువలు, ఆశయాలు అసాధారణంగా వుంటాయి. ఒక వ్యక్తి ఇటువంటి పరమార్థాన్ని మతంలో కనుగొంటే, మతసంబంధమైన విశ్వాసాలను నిరాకరించే శాస్త్రజ్ఞులు ఆసరమార్థాన్ని మానవజాతి భావి సంక్షేమానికి దోహదం చేసే విజ్ఞానం కనుగొంటారు.

## 6.18 సారాంశము :

సమాజములో మానవులు సహకారము ద్వారా సహజీవనాన్ని గడుపుదురు. ఘర్షణ లేకుండా సామాజిక జీవనము సాఫీగా, సక్రమంగా కొనసాగించడమే సమాజము యొక్క ముఖ్య వుద్దేశ్యము. అంత్నేర్లుక సమాజములో వ్యక్తి సాధన సంపత్తుల రూపంలో, ఆధ్యాత్మికంగా, మేధోపరంగా అభివృద్ధి చెందడానికి ఇతరులవల్లవచ్చే ప్రతి చర్యల ఫలితంగా అసంతృప్తి చెందకుండా, ఇతరుల సంక్షేమానికి భంగంగాని రీతిలో ప్రతి వ్యక్తి సంపూర్ణంగా సంతృప్తి చెందడానికి సరి అయిన ఏర్పాట్లు సమాజము కల్పించవలెను. ఘర్షణ లేకుండా సాఫీగా, సమర్థంగా, కొనసాగుటకు అవకాశములు కల్పించవలసిన బాధ్యత సమాజ వ్యవస్థమీద ఆధారపడియుండును. కావున ప్రతి సమాజమును కొన్ని ప్రధాన లక్షణములతోపాటు అనేక విధులను నిర్వహించవలసియుండును.

## 6.19 పారిభాషిక పదములు :

1. భావ ప్రసారము : Communication
2. నిర్మితి : Structure
3. వైయక్తిక : Individualistic
4. కదలిక : Motion
5. సంస్కృతి : Culture
6. సామాజిక నియంత్రణ : Social Control
7. భౌతిక : Material
8. అభౌతిక : Non-Material
9. మూర్తిమత్వము : Personality
10. వలస : Kinshipgroups
11. బంధు సమూహాలు : Kinshipgroups
12. వ్యవస్థీకృతమైన : Organised

## ప్రశ్నలు

**ఎ. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూపములో జవాబులు వ్రాయండి. (20 మార్కులు)**

1. మానవ సమాజ లక్షణాలను వివరింపుము.
2. సమాజము యొక్క ప్రాథమిక కార్యాలను తెలుపుము.
3. సమాజ లక్షణములను పేర్కొని, సమాజ (ప్రధాన విధులను వివరించుము.

**బి. ఈ క్రింది ప్రశ్నలకు సంగ్రహంగా సమాధానం వ్రాయండి. (10 మార్కులు)**

1. సంస్కృతి అనగా నేమి?
2. సాంఘిక వ్యవస్థాపన అనగా నేమి?
3. సాంఘీక పరివర్తనను, సామాజిక నియంత్రణను వివరించుము.
4. శ్రమ విభజన,
5) సామాజిక ఐక్యత
6) సమాజ విధులు లేక ప్రకార్యాలు
7) సాంఘిక పరివర్తన
8) సంస్కృతి అభివృద్ధి.

పాటం -7

# మానవుడు - సమాజము

## వ్యక్తి - సమాజము
## (INDIVIDUAL AND SOCIETY)

7.0 లక్ష్యము

7.1 వ్యక్తి-సమాజము మధ్య సంబంధము

7.2 సామాజిక ఒడంబడిక సిద్ధాంతము

7.3 హాబ్స్ అభిప్రాయము

7.4 లాక్ అభిప్రాయము

7.5 రూసో అభిప్రాయము

7.6 సామాజిక ఒడంబడిక సిద్ధాంత విమర్శ

7.7 సామాజిక జీవ సిద్ధాంతము

7.8. సమాజిక జీవ సిద్ధాంత విమర్శ

7.9. సమూహ మనస్తత్వ సిద్ధాంతము

7.10 సమూహ మనస్తత్వ సిద్ధాంత విమర్శ

### 7.0 లక్ష్యము

సమాజశాస్త్ర ప్రధాన అధ్యయనాంశము సమాజము. సమాజమును అధ్యయనం చేసే శాస్త్రము సమాజ శాస్త్రము. సమాజమును గురించి వివరముగా తెలుసుకొన్న అనంతరము అందులో సభ్యుడైన వ్యక్తికి, సమాజానికి గల సంబంధాన్ని తెలుసుకోకపోతే పరిశీలన సంపూర్తికాదు. ఇంతవరకు మనము సమాజ సాధారణ లక్షణాలను, ప్రకార్యాలను, మానవ, జంతు సమాజాల మధ్యగల భేదములు గురించి తెలుసుకొన్నాము. సమాజంలో భాగాలను (Components) అందులో వివిధ అంశాలను గురించి తెలుసుకోవడానికి కొన్ని ప్రధాన అంశములు ముఖ్యము. అవి మానవుని సాంఘిక స్వభావం ఎటువంటిది? సమాజానికి, వ్యక్తికి ఉన్న సంబంధము ఎటువంటిది? సమాజము ఎందుకు ఏర్పడినది. ఎట్లా ఏర్పడినది. సమాజాభివృద్ధి, మానవ సమాజము పరిణామము మొదలైన అంశములను అధ్యయనము చేయుట ఈ పాఠము ప్రధాన లక్ష్యము. ఈ చర్చల ఫలితంగా మూడు ప్రధాన సిద్ధాంతములు ఏర్పడినవి. అవి 1. సామాజిక ఒడంబడిక సిద్ధాంతము (Social Contract Theory) 2. సామూహిక జీవ సిద్ధాంతము (Social Organic Theory) 3. సమూహ మనస్తత్వ సిద్ధాంతము (Group Mind Theory)

### 7.1 వ్యక్తి - సమాజము మధ్య సంబంధము :

రాజనీతి తత్వవేత్త, గ్రీకు శాస్త్రవేత్త అయిన అరిస్టాటిల్ మానవుడిని సంఘజీవిగా వర్ణించెను. అనగా సమాజములోని ప్రతి మానవుడు సంఘ జీవియే. అలా సామాజిక జీవనము లేని వ్యక్తి మానవాతీతుడైనా అయి వుండాలి లేదా మానవుని కన్నా దిగువ స్థాయిలో ఏ జంతువైనా అయి వుండాలి. కావున ప్రతి సాధారణ, సామాన్యమైన మానవుడు సంఘజీవి. మానవుడు పుట్టుక నుండి మరము వరకు ఏదో ఒక విధముగా, ప్రత్యక్షముగానో, పరోక్షముగానో సమాజముపై ఆధారపడి ఉంటాడు. తల్లి గర్భములో ఉన్నప్పటినుండి కూడ మానవుడు పరాన్న జీవిలాగా తల్లిపై నాధారపడి ఉండును. తల్లి గర్భములో నుండగా శిశువుయొక్క పెరుగుదల

లేదా ఆరోగ్యము తల్లి ఆహారము, ఆరోగ్యము మీద ఆధారపడి ఉండును. పుట్టిన తరువాత కూడ తన ప్రాథమిక అవసరాల కొరకు తన తల్లిదండ్రులపైనగాని కుటుంబ సభ్యులపైన గాని, లేక బంధువులు, ఇతరులపై ఆధారపడి జీవించును.

మానవుడు సమాజములో పుట్టి, పెరిగి, సమాజములోనే మరణిస్తాడు. కావున సమాజము అతని అభివృద్ధికి తోడ్పడును. ప్రతి సమాజము నిరంతరము కొనసాగాలన్న మానవులుండాలి. లేకపోయినచో సమాజ మనుగడకే ముప్పు వాటిల్లును. సమాజానికి వ్యక్తికియున్న సంబంధమును మెకైవర్ సొసైటి అనే గ్రంథములో సోదాహరణముగా తెలిపెను. ఉదా. అమల, కమల అనే కవలలను తీసుకొన్న అమలను సమాజమున, కమలను మానవ సమాజానికి దూరంగా అడవులలో వుంచిరి. ఆమె 17వ యేట అడవులనుండి బయటకు తీసుకొని రాబడినది. 17 సంవత్సరములు వయస్సు వచ్చినా ఆమె ప్రవర్తనలో మార్పు లేక జంతువు లక్షణాలతో ప్రవర్తించెను. భాష సంస్కృతి లేకపోవుటచే ఆమెకు అవి నేర్పించాలని ప్రయత్నించినప్పటికీ సాధారణ వ్యక్తి కాలేకపోయెను. దానికి కారణము సమాజ ప్రభావము లేక పోవుటయే. మేధస్సు వృద్ధి చెందలేదు. 2. మరొక ఉదాహరణ : కాస్పర్ హాసర్ అనే వ్యక్తిని కొన్ని కారణాల వల్ల మానవ సమాజానికి దూరముగా అడవులలో వుంచిరి. అతని 17వ ఏట అడవుల నుండి బయటకు తీసుకొని రాబడినాడు. అతనికి 17 సంవత్సరముల వయస్సు వచ్చినా అతని ప్రవర్తన పిచ్చి వానివలె ఉండేది. అర్థములేని మాటలు గొణిగేవాడు. అతనికి మాటలు, విద్య నేర్పటానికి ప్రయత్నించినా వాస్పర్. సాధారణ మానవుడు కాలేకపోయాడు. 3. మరొక ఉదాహరణ మానసిక శాస్త్రవేత్తలు సమాజ శాస్త్రజ్ఞులు 'అన్నా' అనే అమెరికా అనాథ బాలికను ఆరవ నెల నుండి సామాజానిక్షి దూరంగా పెంచిరి. ఆ బాలికకు ఆరు సంవత్సరాలు వయస్సు వచ్చేవరకు ప్రత్యేక గదిలో వుంచిరి. పాలు, మొదలైన ప్రత్యేక సదుపాయాలు ఆ గదిలోనే ఏర్పాటుచేసిరి. ఐదు సంవత్సరాల వరకు ఆ బాలిక యే ఇతర వ్యక్తులను చూడలేదు. ఆరవ యేట ఆ గదినుండి బయటకు తీసుకొని వచ్చిరి. మనస్తత్వ శాస్త్ర వేత్తలు ఆమెను పరిశీలించగా సాధారణంగా 5 సం.ముల బాలికకు ఉండవలసిన శారీరక, మానసిక లక్షణాలుగాని, పెరుగుదలకాని కన్పించలేదు. వయస్సుకు తగినట్టుగా మాట్లాడటంగాని, నడవడంగాని లేక తన చుట్టయున్న వ్యక్తులను గమనించటంకాని చేసేదికాదు. అనంతరము సక్రమమైన శిక్షణ ఇచ్చుట ద్వారా ఆమెకు సామాజిక అవగాహన ఏర్పడి పరిపూర్మ వ్యక్తి కాగలిగెను.

పైన పేర్కొనబడిన మూడు ఉదాహరణల ద్వారా ఒక విషయము స్పష్టమగును. సమాజ ప్రభావము లేనిదే, మానవుడు సంపూర్మ వ్యక్తి కాజాడు. శారీరకముగా మానవ లక్షణాలు కలిగిఉంటారేగాని, మానసికమైన మానవ స్వభావాన్ని, సంస్కృతిని పొందలేరు. కావున సమాజము సాంఘిక సంబంధాల అల్లిక. ఆ విధమైన సాంఘిక సంబంధాలు ప్రతి వ్యక్తిని సంపూర్ణ మానవుడుగా తీర్చి దిద్దును. అందుచేత వ్యక్తి తనతోటి మానవులతో సంబంధములు లేకుండా జీవించలేడు. ఒకవేళ జీవించినా పైన పేర్కొన్న ఉదాహరణల జాబితాలోనికి చేరుతాడే తప్ప సంపూర్ణ వ్యక్తిత్వమున్న మానవుడు కాలేడు. పుట్టిన ప్రతి పసికందు ఏమీ తెలియని ఒక రక్తపు ముద్ద. ఒక ముడి పదార్థము. శారీరకంగా భౌతికంగా మానవాకృతిని మాత్రమే కలిగిఉండును. ఆ విధమైన రక్తపు ముద్ద అనబడే ముడి పదార్థాన్నుండి, సమాజమనే యంత్రము ఒక ఉపయుక్తమైన వస్తువు అనబడే మానవుని తయారు చేయును.

సమాజమున ప్రతి వ్యక్తికి కొన్ని ప్రాథమిక అవసరాలుంటాయి. వాటిలో తిండి, బట్ట, నివాసము ప్రధానమైనవి. తనకు ఎంత విలువైన సంపద ఉన్నప్పటికి, 'ప్రాథమికావసరాల సంతృప్తికి ప్రతి వ్యక్తి ఇతరులపై ఆధారపడి జీవించవలసి ఉండును. ఉదా. చెరకును పండించిన రైతు ఆ చెరకు గడను పంచదారగా వినియోగించలేడు. అతడు కేవలం పంచదారను తయారు చేయుటకు ముడి పదార్థాన్ని అందించగలదు. అతడు తనకు కావలసిన పంచదార కొరకు ఇతరులపై ఆధారపడ వలసియుండును. కావున అన్ని రంగములలోను, సమాజములలోను వివిధ వృత్తులవారు ఉందురు. సమాజమున శ్రమ విభజన ద్వారా భిన్నత్వము యున్నప్పటికి సభ్యులందరూ పరశ్చరాశ్రయులు. సహజీవనము, సహకారము ప్రధాన లక్షణాలుగా కలిగియున్నది సమాజము, ప్రతి వ్యక్తి కష్ట సుఖాలలో ఇతరులతో భాగస్వామియై, ఇతరుల కష్ట సుఖాలలో తాను పాలు పంచుకొని సహజీవనమును గడుపును. పుట్టిన శిశు

వు పెరిగి పెద్దవాడవటానికి రక్షణ భద్రత అవసరము. అవి కేవలము సమాజమునందు మాత్రమే కేంద్రీకృతమై కుటుంబము అనే ప్రాథమిక సమూహములో లభించును. అందుచే సమాజము వ్యక్తుల ఆలనా, పాలనా ప్రధాన కర్తవ్యముగా ఉండును. ప్రతివ్యక్తి తోటి మానవులలో సంబంధమ్ము కలిగియున్నప్పుడే తన అవసరాలను తీర్చుకొనుటయేగాక, సంస్కృతి భాషను పెంపొందించుకొంటాడు. సంస్కృతిని పొందుటకు, అభివృద్ధి చేసుకొనుటకు, తరతరాలుగా కొనసాగించడానికి సమాజము ఎంతో తోడ్పడును. శారీరక లక్షణాలు వారసత్వముగా పొందినప్పటికీ, సంస్కృతి, పరిజ్ఞానము, భాష మొదలగునవి సమాజము నుండి గ్రహిస్తాడు. వ్యక్తి మూర్తి మత్వమునకు సాంఘిక వారసత్వము దోహదకారలి అగును. వేషభాషలు, ఆచార అలవాట్లు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు మొదలైనవి వ్యక్తి సమాజము ద్వారానే సంక్రమింపజేసుకొనును లేదా నేర్చుకొనును. అందుచే సమాజాలలో వ్యక్తి సక్రమముగ నడచుకోవాలంటే, సామాజిక జీవనాన్ని సక్రమంగా గడపాలన్నా, ప్రతి వ్యక్తికి సామాజిక వారసత్వము తోడ్పడుతుంది. కావున సమాజములో ప్రతి వ్యక్తి సాంఘిక, మానసిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక భౌతిక, శారీరక ' అవసరాలను తీర్చుకొనుచూ తన సమగ్రమూర్తి మత్వాన్ని పొందించుకుంటాడు.

సాంఘికీకరణ ప్రక్రియ ప్రతివ్యక్తి జీవన విధానమున అధిక ప్రభావము కలిగి యుండును. తన నడవడిక, ప్రవర్తన, భాష తీరుతెన్నులు మొదలైనవి నేర్చుకొనే దానికి ప్రధాన మూలము సమాజము. దీనినే మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు సాంఘీకరణగా పేర్కొనిరి. సాంఘికీకరణ పుట్టుక నుండి మరణము వరకు అవిచ్ఛిన్నంగా కొనసాగే సాంఘిక ప్రక్రియ. ఈ సాంఘిక ప్రక్రియ మొదట కుటుంబముతో ప్రారంభమగును. కుటుంబమున పిల్లలు అనేక అంశాలు నేర్చుకొందురు. ఆ తరువాత ప్రవర్తనలో పెద్దవారిని అనుకరించడము సర్వ సాధారణ అంశము. ముఖ్యంగా ఆడపిల్లలు తల్లి జీవనాన్ని అనుకరించడము, మగ పిల్లలు తండ్రిని అనుకరించడము ఉదాహరణ. వ్యక్తి పెరుగుచున్న కొలది అతని సాంఘిక సంబంధాలు విస్తతమవుతాయి. కుటుంబముతో ప్రారంభమైన సాంఘికీకరణము, ఇరుగుపొరుగు, తోటి సహచరులు, సాంఘిక వ్యవస్థలు, మొదలగునవి ప్రముఖ పాత్ర వహిస్తాయి. సాంఘికీకరణ పొందని వ్యక్తి మామూలు మనిషి కాలేడు. అందుచే సమాజము లేనిదే మనిషికి సంస్కృతి, సంస్కారము అలవడదు. అందుచే మానవుని నిత్య జీవితము ప్రసాదించి సాంఘిక జీవిగా తీర్చిదిద్దేది సమాజము. అందువలన "మానవుడు సంఘజీవి" అనుటలో అతిశయోక్తి లేదు. మానవుడు సమాజము ఒకే నాణానికిగల "బొమ్మ బొరుసు" (Two sides of the same coin) అని సమాజ శాస్త్ర వేత్తల అభిప్రాయము. అందుచే మానవుణ్ని సమాజము, నుండి సమాజాన్ని మానవుణ్ణి నుండి వేరు చేయలేము. మానవుడు సమాజము రెండునూ పరస్పరాధారాలు, పరస్పరాశ్రయాలు.

## 7.2. సామాజిక ఒడంబడిక సిద్ధాంతము (Social Contract Theroy) :

మానవులు కొన్ని ప్రయోజనాలను సాధించుటకొరకు ఇచ్ఛాపూర్వకముగా సమాజమును ఏర్పరచుకొన్నారు. ఈ అభిప్రాయం క్రీ.పూ. 5వ శతాబ్దమునుంచి చాలా మంది శాస్త్ర వేత్తలకు కలిగినది. కాని వివిధ తత్వవేత్తలు వివిధరకములుగా వూహించి, వివిధ సిద్ధాంతాలను రూపొందించినారు. ఈ సిద్ధాంతాలను, పరిస్థితులను, పరిశీలిస్తే సమాజ ఆవిర్భావమునకు తోడ్పడిన పరిస్థితులను అర్థము చేసుకొనవచ్చును. మానవుడు - సమాజము అనే ప్రధాన సమాజ శాస్త్ర అధ్యయ్యమున ఈ సిద్ధాంతము సమాజము ఏర్పడేదానికి దోహదపడిన అంశములతో పాటు సమాజము- మానవుడు మధ్యగల సంబంధములను తెలియజేయును. సమాజము సామాజిక ఒప్పందమువలన ఏర్పడినదని భావించిన తత్వవేత్తలలో ప్రముఖులు థామస్ హాబ్స్, రూసో జాన్‌లాక్‌లు కాని మరికొంతమంది తత్వ వేత్తలు సమాజము పరిణామ ప్రక్రియ ద్వారా అతి సామాన్యదళ నుండి ఆధునిక సంక్లిష్ట దశవరకు చేరుకున్నాయని పేర్కొనిరి. 17వ శతాబ్దంలో థామస్ హాబ్స్ వంటి కొంతమంది శాస్త్ర వేత్తలు సమాజం మానవుల రక్షణ కొరకు ఏర్పడినదని భావించిరి. సమాజము ఏర్పడకముందు మానవులందరూ స్వేచ్ఛా జీవులని, అటువంటి స్వేచ్ఛ వలన ఏర్పడే ప్రమాదాలను నుంచి తమ్ము తాము కాపాడుకోవటానికి సమాజాన్ని ఏర్పరచుకొన్నారని వీరి అభిప్రాయము. కావున థామస్ హాబ్స్, లాక్ రూసోల

ప్రకారము మానవులు తమ తమ ఆశయాలను సాధించుకొనుటకు సమాజమును ఏర్పరచుకొనిరి, సమాజము ఏర్పడక ముందు మానవులు ప్రాకృతిక వ్యవస్థలో జీవించేవారు. ప్రాకృతిక వ్యవస్థలో మానవుని జీవితము చాలా దుర్భరముగా యుండేదని, ఆవిధమైన పరిస్థితుల నుండి మానవులు బయటపడడానికి, తమ్ము తాము రక్షించుకొనేదానికి, సుఖ జీవనము గడిపేదానికి సమాజాన్ని ఏర్పరచుకొన్నారని ఈ సిద్ధాంత సారాంశము. సారాంశము ఒకటే అయినప్పటికీ వారి అభిప్రాయాలలో కొన్ని విభేదాలు కూడా కలవు. ఆడమ్‌స్మిత్ మొదలైన ఆర్థిక శాస్త్రవేత్తలు సమాజం ఆర్థికపరమైన ఏర్పాటుకోసం ఏర్పడినదని భావించిరి. 18వ శతాబ్దమున మరికొంతమంది వైయక్తికవాదులు (Individualists) మానవులు సహజస్థితి (State of Nature) లో స్వేచ్ఛగా సమానమైన హెూదాతో జీవించారని, కాని ఇచ్ఛాపూర్వకంగా తమ స్వేచ్ఛను వదిలి ఆత్మ రక్షణ కోసం సామాజిక ఒడంబడిక ఏర్పరచుకొన్నారని అభి'ప్రాయపడిరి. హాబ్స్, లాక్స్ రూసో వంటి వైయుక్తిక వాదులు బలపరచిన ఈ సిద్ధాంతాన్ని వైయక్తిక సిద్ధాంతమని (Individualistic Theory) అందురు. సమాజము ఒక ఒప్పందం మీద ఆధారపడిందనీ ఈ ఒప్పందం వ్యక్తులమధ్యగాని, ప్రభుత్వానికి ప్రజల మధ్యగాని జరిగి ఉండవవచ్చునని ఈ వాదాలు తెలియ జేయుచున్నవి.

## 7.3 థామస్ హాబ్స్ అభిప్రాయము :

థామస్ హాబ్స్ తన “లెవియధాన్'' అనే గ్రంథమున సమాజము ఆవిర్భావింపక మునుపు మానవుడు (ప్రాకృతిక వ్యవస్థలో జీవించినట్టు పేర్కొనెను. దీనినే సామాజిక పూర్వయుగమని పేర్కొనవచ్చును. ఆ యుగములో మానవుల మధ్య ఎటువంటి సంబంధము ఉండేది కాదని ఎవరికి వారే సహజ స్థితిలో జీవిస్తూ ఉండేవారని పేర్కొనెను. కాని సహజ స్థితిలో మానవుని జీవన విధానాన్ని గురించి హాబ్స్, రూసోల మధ్య అభిప్రాయ భేదములు కలవు. హాబ్స్ తన %ళి%గ్రంథమున మానవ స్వభావాన్ని వివరించెను. మానవుడు స్వతహాగా స్వార్థపరుడు, క్రూరుడు, ఎల్లప్పుడూ తన భద్రతను గురించి, అధికారముగురించి తాపత్రయపడతాడు. ఇతడు సంఘ వ్యతిరేక జంతువని భావించెను. ఆ కాలమున మానవులందరూ స్వతహాగా సమాన శక్తివంతులు కావడంచేత వారి సుఖం కోసం, గౌరవం కోసం, అధికారం కోసం ఒకరితో ఒకరు పోటీపడేవారు. తత్ఫలితముగా అసంఘర్షణకు దారితీసి నిరంతర యుద్ధాలకు దారితీసెను. ఆనాటి మానవులకు ప్రాణానికి, ఆస్తులకు, భద్రత లేదు, మానవుడు ఒంటరిగా దారిద్ర్యంతో పశువుగా, అల్పాయుష్షుతో జీవించేవారని ఆ విధమైన దుర్భర జీవితము నుండి బయటపడడానికి మానవులు ఒకరితో మరొకరు ఒడంబడిక చేసుకొని, తద్వారా సమాజాన్ని రూపొందించుకొన్నారని అభిప్రాయపడెను. ప్రజలు తమకు స్వేచ్ఛను యేవిధమైన నిబంధనలూ లేకుండా తమ యిష్టానుసారం స్వేచ్ఛను వదలుకొని, భద్రత, రక్షణల కోసం ఒప్పందాలు కుదుర్చుకొన్నారు.

## 7.4 లాక్ అభిప్రాయము :

జాన్‌లాక్ తన గ్రంథమైన “టుట్రిటైజస్ ఆఫ్ గవర్నమెంట్''''లో సామాజిక ఒడంబడిక సిద్ధాంతమును వివరించెను. ఇతడు 17వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఆంగ్ల రాజకీయ తత్వవేత్త. థామస్ హాబ్స్ వలె జాన్‌లాక్ కూడ ఆదిమ యుగంలో మానవులు ప్రాకృతిక వ్యవస్థలో ఉండేవారని అభిప్రాయ పడ్డాడు. కాని లాక్ అభిప్రాయాలు, హాబ్స్ అభిప్రాయాలు కొంత భిన్నత్వమును కలిగియున్నవి. లాక్ ఊహించిన ప్రాకృతిక వ్యవస్థ, హాబ్స్ ఊహించిన ప్రాకృతిక వ్యవస్థకు భిన్నమైనది. లాక్ అభిప్రాయము ప్రకారము ప్రాకృతిక వ్యవస్థలో మానవుడు రాజకీయజీవనము లేకపోయినా సాంఘికంగా సమర్థుడు, సహజసిద్ధంగా మంచివాడు, సంఘజీవి, పరస్పర సహకారముతో జీవించేవాడు. వ్యక్తుల మధ్య తక్కువ, ఎక్కువ అనే తారతమ్యాలు లేక అందరూ సమానంగా జీవించేవారు. అందరికీ సమాన స్వేచ్ఛ ఉండేది. కావున ప్రాకృతిక వ్యవస్థ అరాచకమైందికాదు. మానవుల ప్రవర్తనను నియంత్రణ చేయడానికి సహజన్యాయ ముండేది. మానవునికున్న న్యాయా న్యాయ విచక్షణాజ్ఞానమే సహజ న్యాయము. అందుచే హాబ్స్ భావించినట్లు హక్కుల కొరకు ఇతరులకు భంగము కల్పించే వారు కాదని మానవులందరూ సహజ హక్కులు అనుభవించేవారు. 'ప్రాణహక్కు, స్వేచ్ఛ హక్కు ఆస్తిహక్కు సమానంగా అనుభవించేవారని పేర్కొనెను.

ప్రాకృతికావస్థలో ప్రజలు శాంతియుత జీవనాన్ని గడిపినప్పటికి ఆదశలో ఇతర ఇబ్బందులు కూడ ఉండెను. సహజ న్యాయాన్ని వివరించె అమలుజరిపే హక్కు ప్రతి వ్యక్తికి ఉండేది. అందుచే నేరముకంటే శిక్ష ఎక్కువగా ఉండేది. ఆ యుగమున సర్వజనసమ్మతమైన శాసనాలు లేవు. వాటిని నిష్పక్షికంగా వివరించే న్యాయమూర్తులు లేరు. అందువలన వాటిని అమలు పరచడానికి కార్యనిర్వాహక శాఖలేదు. అందుచే ప్రాకృతికావస్థలోని ప్రజలు కొన్ని సమస్యలకు గురైనారు. వారి హక్కులకు తరుచూ భంగము కలుగుతుండేది. ప్రజల మధ్య అశాంతి సంఘర్షణలు ఏర్పడేవి. అందుచే ఈ సమస్యలనుండి తమ్ముతాము రక్షించుకొనడానికి ఒడంబడిక చేసుకొనిరి. లాక్ సిద్ధాంతము ప్రకారము ప్రధానంగా రెండు ఒడంబడికలు జరిగాయి. మొదటిది సామాజిక ఒడంబడిక రెండోది ప్రభుత్వ ఒడంబడిక. సామాజిక ఒడంబడిక ద్వారా వ్యవస్టీకరించబడిన సమాజము ఏర్పడినది. తత్ఫలితంగా ప్రాకృతిక వ్యవస్థ అంతమొందింది. ఈ ఒడంబడిక ప్రతి ఒక్కరి మధ్య ఏర్పడినది. తద్వారా సహజ న్యాయాన్ని అమలు చేసే హక్కును ప్రజలు స్వచ్ఛందంగా సమాజానికి ఇచ్చివేశారు.

## 7.5 రూసో అభిప్రాయము :

రూసో 18వ శతాబ్దమునకు చెందిన ప్రముఖ ఫ్రెంచి రాజనీతి తత్వవేత్త. ఇతడు అనేక వ్యాసాలను, %ళి%గ్రంథాలను రచించాడు. వాటిలో ప్రధానమైనది సామాజిక ఒడంబడిక. ఇతడు హాబ్స్, లాక్‌లవలె సామాజిక ఒడంబడిక సిద్ధాంతమును (ప్రాకృతికావస్థనుండి ప్రారంభించెను. కాని ఆంగ్ల తత్వవేత్తలైన హాబ్స్, లాక్‌ల అభిప్రాయాలకు విభిన్నంగా ప్రాకృతిక వ్యవస్థను మానవ స్వభావాన్ని చిత్రీకరించెను. ఇతని అభిప్రాయము ప్రకారము ప్రాకృతిక వ్యవస్థ నిరంతర యుద్ధస్థితికాదు. ఆనాటి అనాగరిక మానవుడు స్వయం సిద్ధంగా మంచివాడు. అందుచే ఆదిమ మానవుని Noble Savage గా వర్ణించెను. అతడు దయామయుడు, స్నేహశీలి, ఆరోగ్యవంతుడు. దొరికిన దానితో సంతృప్తి చెంది సుఖంగా, హాయిగా, స్వతంత్రంగా జీవించేవాడు. సంపూర్ణ స్వేచ్ఛ, సమానతలను అనుభవిస్తూ ప్రశాంతమైన జీవితాన్ని ప్రాచీన అనాగరిక మానవులు గడిపేవారని రూసో భావించినాడు. ఆ విధమైన జీవనస్థితి కొంతకాలము కొనసాగెను. అనంతరము సమాజములో వచ్చిన కొన్ని మార్పులవల్ల, మానవుని పతనము %ళి%ప్రారంభమయ్యెను. నాగరికత విజ్ఞానము అభివృద్ధి చెంది సమాజమున మార్పులేర్పడెనని ఇతని వాదన. జనాభా పెరుగుదల, వ్యక్తిగత ఆస్తి సమాజంలో అశాంతికి కారణాలయ్యెను. వ్యక్తిగత ఆస్తి మానవుని స్వార్థ పరునిగా మార్చివేసినది. తత్ఫలితంగా అసమానత్వము పెరిగి బలవంతులు బలహీనుల్ని, ధనవంతుడు పేదవాడిని అణచివేయడము ప్రారంభమయ్యెను. వీటన్నిటికి మూలము. సొంత ఆస్తి అని రూసో భావించెను. తత్ఫలితంగా సామాజిక ఒడంబడిక వీరి మధ్య ఏర్పడి సమాజ ఆవిర్భావమునకు దారితీసెను.

కాని సహజ స్టితిలో మానవుని జీవన విధానాన్ని గురించి హాబ్స్, రూసోల మధ్య అభిప్రాయ బేధాలున్నాయి. మానవుడు నాగరికత లేకపోవడం వల్ల పశుప్రాయుడుగా జీవిస్తూ బలహీనులను పీడిస్తూ ఉండేవాడనీ, అందుచేత తన కుటుంబాన్ని, ఆస్తిపాస్తులను రక్షించుకొనడానికి మానవుల మధ్య శాంతి భద్రతలను నెలకొల్పడానికి, తన స్వేచ్ఛను వదలుకొని సామాజిక ఒప్పందానికి అంగీకరించాడని హాబ్స్ అభిప్రాయము. కావున రూసో అభిప్రాయము ప్రకారము శాంతి భద్రతలను పరిరక్షించుకొనుటకు, హక్కులను కాపాడుకొనుటకు మానవులు ఒక అంగీకారానికి రావడము వలన సమాజం ఏర్పడినదని పేర్కొనెను.

## 7.6 సామాజిక ఒడంబడిక సిద్దాంత విమర్శ :

1. హాబ్స్ వరించిన ప్రాకృతిక వ్యవస్థలో సమాజ జీవనముగాని, రాజకీయ జీవనము గాని లేదు. అటువంటి స్థితిలో ఉన్న స్వార్థపరులు 'క్రూరులైన మానవులను ఒక్కసారిగా ఒప్పందము ద్వారా సమాజాన్ని స్థాపించాలనే ఆలోచన రావడము ఆశ్చర్యకరమైన అంశము.

2. మానవుడు హాబ్స్ వర్ణించినట్లు క్రూరుడు, నీచుడు కాదు. స్వభావ సిద్ధంగా మానవుడు సంఘజీవి అని అరిస్టాటిల్ పేర్కొనెన్లు. కావున మానవుడు సంఘజీవేగాని, ఒంటరిగా ఎప్పుడూ జీవించలేదు.

3. ప్రాకృతిక వ్యవస్థలో మానవులు హక్కులను అనుభవించారని హాబ్స్ వర్లించెను. వీరి మధ్య బాధ్యతలు ఉండేవి కాదు. కావున బాధ్యతలు లేని హక్కులు ఏ విధంగా అనుభవించారో ఊహాతీతమైనది.

4. ఈ సిద్ధాంతములో పేర్కొన్న ఒప్పందము నిర్ణీతమైన కాలంలో జరిగినట్లు కాని మానవులు ఒప్పందం ప్రకారం ప్రవర్తిస్తున్నట్లు కాని నిదర్శన పూర్వకమైన వివరణ లేదు. అంతేకాక సమాజం లేకుండానే మానవులు సమాజానికి దూరంగా జీవించగలరనే ఊహకు కూడ అవకాశము కలదు.

5, సామాజిక ఒడంబడిక సిద్ధాంతము ప్రకారము మానవులు సమాజంలో అడుగు పెట్టక పూర్వము కేవలం వ్యక్తులుగా తమ జీవితాలను, ఆస్తులను హక్కులను రక్షించుకొనడానికి సామాజిక క్రమాన్ని ఏర్పరచుకొన్నారని తెలుస్తున్నది. కాని మానవుడు, సమాజము వేరని తలచినప్పుడే ఈ విధమైన ఊహకు అవకాశముంటుందని, మానవ పరిణామ చరిత్రలో వ్యక్తికి గాని, సమాజానికి గాని ఆధిక్యత కనబడదని మెకైవర్ ఈ వాదాన్ని తన %ళి%గ్రంథమైన "సొసైటీలో" ఖండించెను. కావున సామాజిక ఒడంబడిక సిద్ధాంతం సమాజశాస్త్ర దృష్టిలో పరిశీలించిన అంగీకార యోగ్యం కాదు.

## 7.7 సామాజిక జీవ సిద్ధాంతము (Organisamic Theory)

సమాజానికి వ్యక్తికి ఉన్న సంబంధాన్ని వివరించిన మరియొక ప్రధాన సిద్ధాంతము సామాజిక జవ సిద్ధాంతము. సమాజములోని, వివిధ అంశాలను గురించి. తెలుసుకోవడానికి పూర్వం కొన్ని మౌలికమైన ప్రశ్నలు ఏర్పడును. వాటి సమాధానము సమాజ అధ్యయనానికి, సమాజానికి వ్యక్తికి ఉన్న సంబంధము తెలుసుకొనడానికి తోడ్పడును. మానవుని సాంఘిక స్వభావము ఎటువంటిది? వ్యక్తికి సమాజానికి గల్ల సంబంధమేమి? సమాజానికి వ్యక్తికి గల సంబంధమేమి? ఈ పరస్పర ఆశ్రయంలో వున్న స్వభావం ఎటువంటిది? సాంగిక సమూహాలతోను, పరస్పర సంబంధాలతోను ఏర్పడిన సమాజంలో వాటి ఐక్య స్వరూపం ఎటువంటిది? వ్యక్తికంటే సమాజానికి గాని, సమాజం కంటే వ్యక్తికి గాని ఆధిక్యత వుందా? సమాజానికి వ్యక్తికి వున్న సంబంధాన్ని గురించిన ఈ ప్రశ్నలు సమాజ శాస్త్ర పుట్టుక ముందునుంచే కలవు. అనేకమంది రాజనీతి శాస్త్రవేత్తలు (Political Philosophers) సమాజం పుట్టుక గురించి, సమాజ స్వభావం గురించి చర్చలు జరిపిరి. ఈ చర్చల సారాంశంగా ప్రధానమైన మూడు సిద్ధాంతములు ఏర్పడినవి. అవి 1. సామాజిక ఒడంబడిక సిద్ధాంతము 2. సామాజిక జీవ సిద్ధాంతము 3. సమూహ మనస్తత్వ సిద్ధాంతము. సామాజిక ఒడంబడిక సిద్ధాంతము వ్యక్తి ఆధిక్యతను గుర్తిస్తే, సామాజిక జీవ సిద్ధాంతము, సమూహ మనస్తత్వ సిద్ధాంతము సమాజ ఆధిక్యతను వ్యక్తం చేస్తున్నాయి.

సమాజానికి, వ్యక్తికి ఉన్న సంబంధాన్ని వివరించడానికి సామాజిక జీవ సిద్ధాంతం ప్రయత్నించింది. సమాజాన్ని జీవి (Organisam) తో పోల్చడం అతి ప్రాచీన భావము. గ్రీకు తత్వవేత్త "ప్లే న "రిపబ్లిక్" (Republic) అనే ((గ్రంథంలో ఈ వాదమును ప్రతిపాదించెను. ప్లేటో రాజ్యాన్ని మానవ ప్రాణితో పోల్చినాడు. బ్లంట్ ష్లి (Blunt Schlie) దీనికి వివరణంగా రాజ్యానికి గుణవిశేషణాలను (Qualities) ఆపాదించినాడు. అతడు రాజ్యానికి పురుష లక్షనాలున్నాయని, చర్చికి స్త్రీ లక్షణాలున్నాయని పేర్కొనెను. జర్మనీ దేశస్థుడైన హెగెల్ కూడ ఈ వాదమును బలపరచి ఇందలి అంశములను రాజ్యాంగ విధానమునకు వర్తింపజేసినాడు. సామాజిక జీవసిద్ధాంతమును ప్రతిపాదించినవారిలో ప్రముఖుడు హెర్బర్ట్ స్పెన్సర్ (Herbert Spencer). ఇతడు సమాజమును ఒక జీవ జంతువు లేక శరీరముతో పోల్చి వివరించెను. జీవికి మోస్తరుగానే సమాజానికి కూడ అభివృద్ధి, పరిణితి (Maturation), పతనము (Decline) మొదలైన దశలున్నాయని చెప్పినారు. అదే విధంగా జీవికి గల శారీరక అంగాలను, మానసిక విభాగాలను సమాజములోని వివిధ సంస్థలు, సంఘాలతో పోల్చి, అవిసమాజంయొక్క వివిధ అంగాలని వివరించెను. సమాజములోని వ్యక్తులు నికి జీవ

కణాల్లాంటివారిని భావించెను. జీవి పుష్టికరంగా వుండటానికి ఈ వివిధ అంగాలు తోడ్పడుతాయి. అలాగే సమాజమున వ్యవసాయము, పరిశ్రమలు, పుష్టికి తోడ్పడతాయి. ఊపిరితిత్తులు, జీర్ణకోశము, రక్తనాళాలు మొదలైన శారీరక అంగాలున్నట్లుగానే దేశానికి రవాణా, ప్రసారాలు, ప్రభుత్వము ఉన్నాయని ఇతడు వర్ణించాడు. స్పెన్సర్ సమాజంలోని వుత్పత్తికి సంబంధించిన వ్యవసాయక, పారిశ్రామిక రంగాలను ప్రాణి జీర్ణ మండలముతో పోల్చి చెప్పెను. ప్రసార, రవాణా సాధనాలను జీవిలోని రక్తప్రసరణ క్రియగాను, సమాజములోని ప్రభుత్వాన్ని జీవి యొక్క నాడీ మండలముతోను పోల్చి పేర్కొనెను.

స్పెన్సర్‌ను అనుసరించిన మరికొందరు శాస్త్రవేత్తలు సామాజిక జీవ సిద్ధాంత వాదాన్ని స్పెన్సర్ వివరించిన ధోరణిలోనే ముందుకు సాగించారు. వీరి అభిప్రాయము ప్రకారము వ్యక్తులు సమాజానికి జీవకణాల్లాంటివారని, వారి కార్యకలాపాలన్ని సమాజాన్ని ఉద్దేశించి ఉంటాయని వీరందరి అభిప్రాయము. -ఈ సిద్ధాంతమును అనుసరించి జీవజంతువులో జీవకణాలకు ఎట్లా ప్రత్యేకత లేదో అట్టాగే సమాజంలో వ్యక్తులకు కూడ ప్రత్యేకమైన విశిష్టత ఏదీ లేదు. సమాజము ఉనికి వ్యక్తుల ఉనికికి కారణము. సమాజము లేకుండా వ్యక్తి లేడు. వ్యక్తలందరు సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తమ వైయక్తిక భావాలను, (ప్రయోజనాలను విడనాడాలి. వ్యక్తులందరూ సమాజమునందు మిళితమై, సమాజప్రయోజనాలే తమ ప్రయోజనాలుగను, సమాజాభివృద్ధి తమ అభివృద్ధిగా, వ్యక్తిగత స్వార్థములను మరచి సమాజశ్రేయస్సుకు ప్రాధాన్యమివ్వవలెను. సమాజ వ్యతిరేక భావములన్నింటినీ విడనాడి సమాజాభివృద్ధికి కృషి చేయవలెను. ఈవాదాన్ని ఫాసిస్టులు, నాజీలు మొదలైన నిరంకుశ పక్షపాతులు సంపూర్ణంగా ప్రోత్సహించారు.

## 7.8 సామాజిక జీవసిద్ధాంత విమర్శ

సమాజాన్ని జీవితో పోల్చినప్పటికినీ, దానిలో జీవికున్న లక్షణాలన్నీ కానరావు. ఇందులో ప్రధానమైనది. 1. ప్రతి ప్రాణి, మరొక ప్రాణిని, ప్రత్యుత్పత్తి చేయగలగడం, సమాజం పునసృష్టి చేయలేదు. 2. జీవిలో జ్ఞానేంద్రియము (Sensorium) లేదా నాడీ మండలము వున్నది. అది ప్రాణి యొక్క చర్యలన్నింటిని అదుపులో సెట్టగలదు. కాని సమాజములో కేంద్రీకృతమైన జ్ఞానేంద్రియ మండలము లేదు. ఆశక్తి సమాజ సభ్యులైన మానవులలో వున్నది. 3. ప్రాణికి భౌతికమైన శారీరక రూపమున్నది. కాని సమాజానికి భౌతిక స్వరూపము లేదు. సమాజము కొన్ని వ్యవస్థల, సంస్థల రూపములో యుటుంది. కాని వ్యక్తిలాగా కనిపించదు. 4. ప్రాణి దేహములో ఏదైనా ఒక అవయవము: అస్వస్థత పొందితే ప్రాణి శరీరము మొత్తం బాధకు గురి అగును. ఆ ప్రాణి సక్రమముగా విధులను నిర్వర్తించలేడు. కాని సమాజంలో ఒక సమూహంగాని, కుటుంబంగాని ఏదైన బాధకు గురి అయితే ఆ సమాజం మొత్తం బాధపడదు. సమాజ జీవ సిద్ధాంతము అనేక విమర్శలకు గురి అయినప్పటికినీ, సమాజంలోని అనేక మార్పులకు ఇది నాంది అయినట్టు చెప్పబడుచున్నది. అవి గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు నేడు అన్ని వ్యవస్థలు పునర్వ్యవస్థీకరించబడుతున్నాయి. గతంలో కంటే నేడు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాలను విడనాడి ఐకమత్యముతో (Unity) సమాజ ప్రగతికి (Social Progress) తోడ్పడుట తమ ప్రధాన కర్తవ్యముగా భావిస్తున్నారు. ఆధునిక ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు. అందుచే వ్యక్తి శ్రేయస్సు కంటే సమూహ శ్రేయస్సే ప్రధానంగా గుర్తించబడుతున్నది. సమానత్వము, సౌభ్రాతృత్వము, సామాజిక ఆర్థిక, రాజకీయ శ్రేయస్సు ప్రధానోద్దేశంగా సాంఘీక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు పునర్యవస్థీకరించబడినవి. వ్యవసాయ భూములపైన, ఆదాయము పైన, పట్టణ ఆస్తులపైన అనేక పరిమితులను విధిస్తూ అనేక చట్టాలను రూపొందిస్తున్నారు. వ్యక్తుల్లో ఈ విధమైన మార్పుకు సామాజిక జీవ సిద్ధాంతం నాందిగా పేర్కొనవచ్చును. కావున పైన పేర్కొనబడిన లోపాలను మినహాయించిన స్పెన్సర్ ప్రతిపాదించిన సామాజిక జీవ సిద్ధాంతం ఆధునిక నిర్మాణం ప్రకార్య సిద్ధాంతానికి (Structural Functionalism) మూలమని చెప్పవచ్చును.

## 7.9 సమూహ మనస్తత్వ సిద్ధాంతము (Group Mind Theory)

సామాజిక జీవ సిద్ధాంతానికి దగ్గరగా నున్న మరొక సిద్ధాంతము సమూహ మనస్తత్వ సిద్ధాంతము. ఈ సిద్ధాంతము సమాజాన్ని సామూహిక మైన మనస్సు (Group Mind) తో పోల్చును. ఇటువంటి అభిప్రాయాలను ప్లేటో రచించిన "రిపబ్లిక్ (Republic) అనే గ్రంతములోను, హెగెల్ రాజనీతి తాత్వికవాదంలోను వివరించడం జరిగింది. మెక్‌డగల్ అనే ప్రముఖ మనో విజ్ఞాన శాస్త్రవేత్త ఈ సిద్ధాంతమును విపులముగా విశదపరచినాడు. మెక్‌డగల్ 1920వ సంవత్సరంలో "ది గ్రూప్ మైండ్'' (The Group Mind) అనే గ్రంథాన్ని ప్రచురించినాడు. ఇతడు తన గ్రంథంలో సమాజాన్ని గురించి ఈ విధంగా వివరించెను.

సమాజం వ్యక్తుల సముదాయం. దానికి ప్రత్యేకమైన వ్యక్తిత్వమున్నది. అటువంటి వ్యక్తిత్వమే సమాజంలో వివిధ భాగాల కార్యకలాపాలను, వాటి స్వభావాలను నిర్ణయిస్తుంది. అదీగాక సమాజానికి మానసిక జీవితముంది (Mental Life). అది కేవలం సమాజములో వ్యక్తులు, మానసిక జీవితాల కలయిక కాదు. కేవలం వ్యక్తుల మనస్తత్వం తెలుస్తుకున్నంత మాత్రాన సమాజ మనస్తత్వాన్ని తెలుసుకొనలేము.

సామాజిక మనస్తత్వ సిద్ధాంతాన్ని బలపరచినావారు కొందరు వ్యక్తులకో సమూహానికి భేదం కల్పించారు. మెక్ దగల్ మనస్సును "ఇచ్ఛా పూర్వకమైన కొన్ని శక్తుల కలయిక లేదా మానసిక వ్యవస్థా విధానం'' అని నిర్వచించారు. ఇట్లా నిర్వచించినప్పుడు ప్రతీ వ్యవస్థాపూర్వకమైన మానవ సమాజానికి సామూహిక మైన మనస్సు వుంటుందని చెప్పవచ్చు. ఒక్కొక్క సమాజముగాని, సమూహముగాని, కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగివుంటుంది. (An organised system of menal or positive forces and in the sense so defined every heighly organised human society may properly be said to possess a collective mind) ఉదాహరణకు అమెరికన్లుగాని, రష్యన్లుగాని ఒక విషయంలో సామూహికంగా ప్రత్యేకమైన విభిన్నమైన దృక్పథాలను కలిగి యుండవచ్చును. అంతమాత్రాన సమాజాన్ని ఒక మొత్తంగా ఒక సామూహికమైన మనస్సుతో పోల్చడం సమంజసం కాదు. అంతేగాక, సమాజంలోని సభ్యులందరి మనస్తత్వం ఉమ్మడిగా ఒకే విధంగా వుంటుందనడం సమంజసం కాదు.

## 7.10 సమూహ మనస్తత్వ సిద్ధాంత విమర్శ :

సమాజమును ఒక 'ప్రాణమున్న జీవిగా, మానసిక అస్థిత్వం వున్న దానిగా భావించి మాట్లాడుతుంటాం. ఇది వరకే సాహిత్యపరమైన భావాల వ్యక్తీకరణ మాత్రమే. సామాజిక వ్యవస్థలో ఒక అంతర్గతమైన ఐక్యత వుంటుంది. అటువంటి ఐక్యతా సంబంధమైన విషయాలలో వ్యక్తులు పరస్పరాశ్రయాన్ని కలిగి వుంటారు. ఇటువంటి అంశములలో సాదృశ్యాన్ని వివరించడానికి ఒక సమూహాన్నే, సముదాయాన్నే సామూహిక మనస్సుతో పోలుస్తుంటారు. సమూహ మనస్తత్వ సిద్ధాంతము సమాజ స్వభావాన్ని గురించి మాత్రమే చర్చించినది. సమాజానికి, వ్యక్తికజీ గల సంబంధాన్ని ఈ సిద్ధాంతం పూర్తిగా వివరించలేకపోయినది.

## 7.11 పారిభాషిక పదములు :

1. సామాజిక భాగములు : Social Components
2. రాజకీయతత్వ వేత్తలు : Political Philoscophers
3. సామాజిక ఒడంబడిక సిద్ధాంతము : Social Contract Theroy
4. సామాజిక జీవ సిద్ధాంతము : Social Organismic Theroy

5. సమూహమనస్తత్వ సిద్ధాంతము. : Group Mind Theroy
6. మానవుల సహజస్థితి : State of Nature
7. వైయక్తిక వాదులు : Individualistic
8. వైయక్తిక సిద్ధాంతము. : Qualities of Sex
9. గుణ విశేషాలు : Maturation
10. పరిణతి : Decline
11. పతనము : Sensorium
12. జ్ఞానేంద్రియ మండలము : Structure - Functionalism
13. నిర్మాణ, ప్రకార్య సిద్ధాంతము : Structure - Functionalism
14. మానసిక జీవితము : Mental Life
15. జీవ చక్రము : Organic Cycle

**ప్రశ్నలు :**

1. వ్యక్తి సమాజానికి మధ్య సంబంధాన్ని సోదాహరణముగ తెల్పుము
2. వ్యక్తి జీవితములో సమాజపు ప్రాముఖ్యతను వివరించుము.
3. సామాజిక ఒడంబడిక సిద్ధాంతమును విమర్శనాత్మకంగా వివరించుము.
4. సామాజిక ఒడంబడిక సిద్ధాంతమును హాబ్స్, లాక్, రూసోల అభిప్రాయాన్ని వ్రాయుము?
5. సామాజిక జీవ సిద్ధాంతమును గురించి క్లుప్తముగా వ్రాయుము?
6. సమూహ మనస్తత్వ సిద్ధాంతాన్ని గురించి క్లుప్తంగా వ్రాయుము?

పాఠం - 8

# సంస్కృతి- మూర్తిమత్వం - సామాజిక వారసత్వం

**(Cultural and Personality)**


8.0 లక్ష్యము

8.1 సంస్కృతి అర్ధ వివరణ

82 సంస్కృతి నిర్వచనము

8.3 సంస్కృతి లక్షణములు

8.4 సంస్కృతి - ప్రాముఖ్యత

8.5. మూర్తిమత్వము - అర్ధవివరణ

8.6 మూర్తిమత్యము నిర్వచనములు

8.7 మూర్తిమత్వము - ప్రాముఖ్యత

88. మూర్తి మత్వం రూపాలు

8.9 అవ్యవస్థిత మూర్తి మత్వాలు - కారణాలు

8.10 సారాంశము


## 8.0 లక్ష్యం

మానవ సమాజమును జంతు సమాజమునుండి వేరు చేయునది సంస్కృతి. సంస్కృతి సమాజములోని మూర్తిమత్వమును ప్రభావితము చేయును. మానవ సమాజమును సమగ్రంగా అర్థము చేసుకొనుటకు సంస్కృతి ఎంతగానో తోడ్పడును. సమాజమున సభ్యుడుగా మానవుని ఆలోచనలను, పనులను, భావాలను, ఆచార సాంప్రదాయాలను, జీవన సరళులను ప్రభావితము చేయునది సంస్కృతి. ఈ సంస్కృతి వారసత్వముగాను, నేర్పదగినదిగాను ఉండును. ప్రతి సమాజము తనదైన ఒక సంస్కృతిని కలిగి ఉంటుంది. వ్యక్తుల సంబంధ బాంధవ్యాలకు ఈ సంస్కృతి మూలాధారంగా ఉండి వ్యక్తి మూర్తిమత్వాన్ని సామాజిక వారసత్వాన్ని (ప్రభావితం చేస్తుంది. ఇందు విజ్ఞానము, కళలు, నీతి సూత్రాలు, చట్టాలు, ఆచార వ్యవహారాలు సమాజంలో సభ్యుడుగా మానవుడు సంపాదించిన ఇతర సామర్థ్యాలు చేరి ఉంటాయి. ఈ పాఠమున సంస్కృతి - మూర్తి మత్వాల మధ్యగల సంబంధమును పరిశీలించుటయేగాక మూర్తిమత్వముపై సంస్కృతి ప్రభావమును వివరించడమైనది.

## 8.1 సంస్కృతి అర్ధ వివరణ

19వ శతాబ్దములో మానవ శాస్త్రవేత్తలు సంస్కృతి నాగరికతలను ఒకే అర్థములో వాడేవారు. క్రమముగా సంస్కృతి, నాగరికత వేర్వేరు భావాలుగా రూపొందినాయి. సంస్కృతి ప్రజల జీవన విధానమును తెలియజేయును. నాగరికత భౌతిక అంశాలకు సంబంధించినది. సంస్కృతిలో విజ్ఞానము, నమ్మకాలు, ఆచారాలు, నైతిక నియమాలు, శాసనాలు, ఆధ్యాత్మిక వ్యవస్థ మొదలైనవి అన్నీ కూడా సంస్కృతిలో భాగాలు. ఒక సంస్కృతికి, వేరొక సంస్కృతికి మధ్య వ్యత్యాసాలు ఉండవచ్చు. సంస్కృతిలేని సమాజం ఉండదు. ఆదిమ. మానవుల నుంచి ఆధునిక మానవుల వరకు అన్ని సమాజాలలోను సంస్కృతి ఉంది.

## 8.2 సంస్కృతి నిర్వచనములు

సంస్కృతి అనే పదాన్ని సమాజ శాస్త్రజ్ఞులు పలురకాలుగా నిర్వచించారు. నిత్య వ్యవహారములో సంస్కృతి అనగా "వేషభాషలు, నడవడి విధానం, మతం, కళలు, మొదలైన వాటి సమ్మేళనం'' అని చెబుతారు. ఇ.బి. టైలర్ (E.B. Tylor) సంస్కృతిని ఈ విధంగా నిర్వహించినాడు. సంస్కృతి అనేది సంశ్లిష్టమైన వ్యవస్థ. మానవుడు, సమాజ సభ్యుడుగా సముపార్చించుకున్న విజ్ఞానం, విశ్వాసాలు, కళలు, నీతి, శాసనాలు, సంప్రదాయాలు ఇంకా ఇతర శక్తి సామర్థ్యాలు, అలవాట్లు మొదలైనవన్నీ సంస్కృతిలో అంతర్భాగాలు.

## 8.3 సంస్కృతి లక్షణాలు :

సంస్కృతికి కొన్ని లక్షణాలు కలవు. వాటిలో ముఖ్యమైనవి ఈ క్రింద వివరించబడినవి.

**8.3.1 విశిష్టత :** ప్రతి సమాజానికి ఒక సంస్కృతి దానికి ఒక విశిష్టత ఉంటుంది. అందువల్లనే మనం భారతీయ సంస్కృతీ, చైనా సంస్కృతి, అమెరికా సంస్కృతి మొదలైనవి పేర్కొంటాం. పెద్ద సమాజాలలో ఉండే ఉప సమాజాలకు ఉప సంస్కృతులు ఉంటాయి. ఉదాహరణకు మన భారతీయ సంస్కృతిలో ఎన్నో సంస్కృతులు ఉంటాయి.

**8.3.2 భౌతిక భౌతికేతర అంశాలు :** ఒక సమాజం యొక్క సంస్కృతిలో కొన్ని భౌతిక విషయాలకు మరికొన్ని భౌతికేతర విషయాలకు సంబంధించి ఉంటాయి. సంగీతం, నృత్యం శిల్పం మొదలైనవి భౌతికేతర సంస్కృతి కాగా వాటిని ప్రదర్శించడానికి వినియోగించే వస్తు సామగ్రి భౌతిక సంస్కృతి. నాగరికత, సంస్కృతి రెండు సమాజ అంతర్భాగాలు.

సంస్కృతి పుట్టుకతో వచ్చేదికాదు. ఇది అభ్యసన ప్రక్రియ. అంటే సంస్కృతి వ్యక్తి జన్మతో వచ్చేది కాదు. మన సంస్కృతిలోని అనేక అంశాలను సమాజంలో వివిధ సమూహాల్లో పుట్టి, పెరిగి, వాటి కార్యకలాపాల్లో పాల్గొనడం వల్లనే నేర్చుకొని, వాటిని చిన్నప్పటినుంచే పాటించి అంతర్లీనం చేసుకోవడం వల్ల అవి సహజంగా, స్వభావ సిద్ధంగా సంతరించుకొన్నవిగా తోస్తాయి. అందువల్లనే సంస్కృతి అభ్యసన ప్రక్రియగా చెప్పవచ్చును.

**8.3.4 సామాజిక వారసత్వం :** సంస్కృతి ఒక తరం నుంచి మరియొకతరం వారికి అనువంశికంగా అందించబడుతుంది. మన నిత్య జీవితంలో వాడుకొనే వస్తు సామాగ్రి నడవడి విధానాలు, రీతి రివాజులు, ఆచార వ్యవహారాలు, విజ్ఞానం, కళలు మొదలైనవి మనకు తరతరాలుగా సంప్రదాయకంగా వస్తున్నవి. ప్రతి తరంలోను ఈ ప్రవంతిలో కొన్ని అంశాలను అదనంగా చేర్చడం జరగవచ్చు. ఇట్లా ఈనాటి మన సంస్కృతి కొన్ని తరాలుగా సంతరించుకొన్న నిధిగా చెప్పవచ్చు. అందువల్లనే కొంతమంది శాస్త్ర వేత్తలు సంస్కృతిని సామాజిక వారసత్వం అని చెబుతారు.

**8.3.5 సంస్కృతి ప్రజల జీవన విధానం :** సంస్కృతి ప్రజల సమాజంలో ఏ విధంగా ప్రవర్తించాలి అనేది తెలియజేస్తుంది. అందువల్లనే సంస్కృతి అంటే ప్రజల జీవన విధానం అని చెప్పడం జరుగుతుంది. (ప్రజల ఆలోచనా విధానాలను, భావాలను, కార్యాచరణను సంస్కృతి నిర్ధారిస్తుంది. అంటే తలదాచుకోవడం శరీరాన్ని వాతావరణాన్నుంచి కాపాడుకోవడం, లైంగిక వాంఛలను తీర్చుకోవడం మొదలైన జైవిక, శారీరక అవసరాలను తీర్చుకోవడానికి సంబంధించిన విషయాలను సంస్కృతి తెలియజేసి సభ్యుల ప్రవర్తనను నియంత్రిస్తుంది.

**8.3.6 సంస్కృతిలో గతిశీలత :** ఒక సమాజ సంస్కృతి కొంత స్థిరంగా ఉండి తరతరాలుగా కొనసాగుతుంటుంది. అయితే ఒక సమాజ సంస్కృతి ఎప్పటికి మార్పు లేకుండా ఉంటుందని చెప్పలేము. ప్రతి తరంలోను సంస్కృతిలో కొన్ని అంశాలను చేర్చడంగాని, విస్మరించడం గాని, జరగవచ్చు. సామాజిక జీవనంలో మార్పులు కలిగి సంస్కృతిలో మార్పులు రావచ్చు. ఈనాటి

మన భారతీయ సంస్కృతి అనేక సంస్కృతుల సమ్మేళనమని చెప్పవచ్చు. అయితే ఏ సమాజం కూడా దాని మౌలిక, విశిష్ట అంశాలను నిలిపి ఉంచడానికి ప్రయత్నిస్తుంది. అందువల్ల భౌతికేతర అంశాలకంటే భౌతిక అంశాలలోనే ఎక్కువ మార్పులు జరుగుతున్నాయి. సమాజం వలె సంస్కృతికి గతిశీల స్వభావము కలిగిఉన్నది. సమాజ సభ్యుల సామాజిక జీవనాన్ని సాఫీగా సాగించడానికి సంస్కృతి తోడ్పడుతుంది.

## 8.4 సంస్కృతి - ప్రాముఖ్యత :

1. వ్యక్తి ఆలోచనా విధానాన్ని, అతని ఆచరణను, భోవాలను, అలవాట్లను, వస్తువులను చాలా వరకు సంస్కృతి నిర్ధారిస్తుంది అంతే గాక వ్యక్తుల ఆకాంక్షలను వారి ఉప సంస్కృతులను నియంత్రిస్తుంది.

2. సమాజంలోని ఆచార వ్యవహారాలను, ప్రమాణాలను, సంస్థలు మొదలైన వాటిని, ఆ సమాజ సంస్కృతినందె అవగాహన చేసికొని ఆ సామాజిక అంశాలను గురించి తెలుసుకోలేం. చారిత్రకంగా సామాజిక సంస్థలలో సామాజిక జీవనాలలో మార్పులు కలుగుతుంటాయి. వీటిని గురించి అవగాహన చేసుకోవాలంటే ఆయా సమాజాల సంస్కృతిని గురించి మొదట తెలుసుకోవాలి.

3 సంస్కృతి సమాజానికి ఒక ప్రత్యేకతను కల్పిస్తుంది. ఈ కారణం వల్లనే ఒక సమాజం మరియొక సమాజం కంటే భిన్నముగా ఉంటుంది. సమాజ సంస్కృతి సమాజ సభ్యులలో సమైక్యాన్ని కల్గిస్తుంది.

4. సంస్కృతి సమాజానికి నిర్దేశకత్వాన్ని కల్పిస్తూ గమ్యాలను నిర్ధారిస్తుంది. ప్రతి సమాజానికి కొన్ని నిర్దేశిక అంశాలుంటాయి. ఉదాహరణకు భారతీయ సమాజంలో అనాదినుంచి శాంతి, అహింస, సౌభ్రాతృత్వం, సహనం, సర్వజన (శ్రేయస్సు మొదలైన విలువలకు ప్రాముఖ్యమున్నది. అందువల్లనే స్వాతంత్రానంతరం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనేవి మన దేశ గమ్యాలుగా నిర్ణయించుకొని, వాటిని సాధించడానికి కృషి చేయడం జరుగుతుంది.

ప్రతి సమాజంలోను, ఆ సమాజానికి చెందిన వారికి తమ సంస్కృతి ఉత్కృష్టమైనది, విశిష్టమైనదని భావన ఉంటుంది. అందువల్ల వేరొక సమాజమునకు చెందిన వారిని తక్కువ భావంతో చూడడం జరుగుతుంది. సంస్కృతి (ప్రతి సమాజ మనుగడకు మూలము. సంస్కృతి లేకపోయిన సముదాయానికి మనుగడ ఉండదు. అయితే మానవ సమాజాలను జంతు సమాజాలనుంచి వేరుపరిచే అంశాలలో ముఖ్యమైన సంస్కృతి అని చెప్పవచ్చు. సంస్కృతి వ్యక్తుల జీవన విధానాన్ని నిర్ధారిస్తూ, సమాజానికి ప్రత్యేకతను ఆపాదిస్తూ, అంతిమ లక్ష్యాలను గమ్యాలను నిర్దేశించి 'ఆ మార్గంలో నడిపిస్తుంది. ఒక మాటలో చెప్పాలంటే సంస్కృతి..యొక్క ప్రభావం ఆ సమాజ సభ్యుల మూర్తిమత్వం మీద ప్రబలంగా ఉంటుంది.

## 8.5 మూర్తిమత్వము- అర్ధ వివరణ :

మనము వ్యక్తులను గూర్చి అతను శాంత స్వభావుడని, కోపిష్టి అని అనడము పరిపాటి. దీనిని బట్టి అతనిలో ఉన్న ప్రబలమైన స్వభావము తెలియును. కొంత వరకు ఇటువంటి భావాలు ఆలివ్యక్తి యొక్క మూర్తిమత్వమును తెలుసుకొనుటకు ఉపయోగపడును. మూర్తిమత్వము అనే పదము మనము వాడుకొనుటకు, శాస్త్రములో వాడుటకు చాలా వ్యత్యాసము ఉన్నది. మూర్తిమత్వమునకు శాస్త్రములో ఒక శాంకేతిక పరమైన అర్ధము ఉన్నది. మూర్తిమత్వాన్ని శాస్త్రములో ఒక వ్యక్తి యొక్క స్వభావమును తెలిపే భావనలో వాడుతారు. ఒక్కమాటలో చెప్పాలంటే వ్యక్తియొక్క స్వభావాలను మూర్తి మత్వము అని చెప్పవచ్చు.

## 8.6 మూర్తి మత్వము - నిర్వచనములు

మూర్తి మత్వాన్ని నిర్వచించుటలో వివిధ సమాజ శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించినారు. (Park & Burgees పార్క్, బర్గెస్) : సమూహంలో వ్యక్తి పాత్రను అతని అంతర్గత గుణాలే నిర్దేశిస్తాయి. ఈ గుణాల సముదాయమూ, సంఘటనయే మూర్తిమత్వము అని పేర్కొనెను.

Guy E. Swencen (గీ. ఈ. స్వెన్‌సన్) అనుశాస్త్రజ్ఞుని సిద్ధాంతం ప్రకారం సాంఘిక అనుభవము ద్వారా రూపొందించబడిన ప్రవర్తనను మూర్తిమత్వము అందురు.

Kimbal Young (కింబల్ యంగ్) అనుశాస్త్రవేత్త సామాజిక సహభాగిత దృష్ట్యా మనిషి వ్యవస్త్రీకరించుకొన్న భావాలు, ప్రతి బింబాలు ధృక్పధోలు వీటి మొత్తమే మూర్తిమత్వము అని నిర్వచించెను.

## 8.7 మూర్తిమత్వం - ప్రాముఖ్యత :

సమాజంలో బాగా సర్దుకొన్న వ్యక్తులను గురించి కాని, ఆ వ్యవస్థిత వ్యక్తులను గురించి తెలిసికొనవలెనంటే మూర్తిమత్వ %ళి%ప్రాముఖ్యతను గురించి తెలుసుకొనవలెను. సామాజిక మనో విజ్ఞాన శాస్త్ర దృష్టితో పరిశీలించినప్పుడు ఏ మనిషికైతే సమాజంలో అంతస్తు ఉంటుందో అతనికి మూర్తి మత్వం కూడా ఉంటుంది. ఇటువంటి భావనలో అనువంశికంగా గాని, లేదా పెంపకంలో లోపాలవల్ల గాని, సమూహంలో విలీనం గానప్పుడు, సాంఘిక సంబంధాలు లేనప్పుడు మనిషి మూర్తి మత్వము అవ్యవస్థతమవుతుంది. సాంఘిక వాతావరణానికి అనుకూలంగా అతడు ఏ విధంగా సర్దుకుంటాడో దానిని బట్టి మనిషి మూర్తి మత్వం నిర్ధారితమవుతుంది. ప్రతి వ్యక్తికి కొన్ని విశిష్ట లక్షణాలు ఉంటాయి. ప్రతిభలో విస్పష్టమైన భేదం ఉంటుంది. వ్యక్తి కుటుంబ వ్యవస్థ ద్వారా అటు తరువాత సహచరులు, ఇరుగుపొరుగువారు, సహధ్యాయులు, అధ్యాపకులు మొదలైన వారి వలన సాంఘికీకరణం చెందుతారు. సమాజం ఇతని స్థాయిని, అంతస్తును కల్పిస్తుంది. అప్పుడే మనిషి వ్యక్తిత్వం ఏర్పడుతుంది. సమాజంలో భాగస్వామిని వ్యక్తి సంతోషిస్తాడు. వ్యక్తులతో సంబంధాలు పెట్టుకొని తన స్థాయిని పెంపొందించుకోవడానికి ప్రయత్నిస్తాడు.

థామస్ (Thomas) అభిప్రాయం ప్రకారం - 1) క్రొత్త అనుభవము (New Experience) 2) భద్రత (Security) 3) ప్రతి స్పందన (Response) 4) గుర్తింపు (Recognition) ఈ నాలుగు ఆకాంక్షలను మనిషి తృప్తిగా అనుభవించినప్పుడు అతని వ్యక్తిత్వం పెరుగుతుంది అని చెప్పెను. తల్లి దండ్రుల ఆదరణలేని వ్యక్తి అనాధలైన పిల్లలు కొన్ని ప్రత్యేకకారణాల వల్ల ఉద్యోగం కోల్పోయినవారు అవ్యవస్థిత వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొనే అవకాశం ఉంది. మనిషి అంగస్థితి అతడు జీవితంలో ఏవిధంగా సర్దుకోగలడో నిర్దేశిస్తుంది. వీరు సామాజిక పరిస్థితుల కనుగుణంగా సమర్థవంతంగా సర్దుకోలేరు. ఒకప్పుడు తాత్కాలికంగా, మరొకప్పుడు శాశ్వతంగా వ్యక్తిత్వం అవ్యవస్థితమవుతుంది.

## 8.8 మూర్తి మత్వం రూపాలు :

సాధారణంగా మూర్తి మత్వాలను మూడు రకాలుగా విభజించవచ్చు. 1) బాహ్య వర్తనుడు 2) అంతర్ వర్తనుడు 3) ఉభయ వర్తనుడు.

**8.8.1 బాహ్యవర్తనుడు (Extrovent) :** స్వీయ జ్ఞానం కూడా. చాలా వరకు తక్కువ. ఇతనికి జీవితంలోని నిబిడీకృతమైన అర్థాలను అన్వేషించడం సరిపడదు. ఆదర్శ్యవాదం పాలు చాలా తక్కువ. ఇటువంటి వ్యక్తి ఇతర వ్యక్తులతో సామాజిక సంబంధాలు ఉండి తన పనులను చక్కగా నెరవేర్చుకొంటాడు. ఆత్మ విశ్లేషణలో ఈ వ్యక్తికి ఏమాత్రం శ్రద్ధ ఉండదు. ఇతనికి భౌతిక, ప్రాపంచిక

కార్యకలాపాలలో ఆశక్తి ఎక్కువ క్రియాత్మక దృష్టి ఇతని మూర్తిమత్వ భూమికి ఉద్యోగ పూర్ణమైన అనువర్త కూడా చాలా తక్కువ. ఉదాహరణగో వ్యవహారాలను, "రాజకీయ నాయకులను, సినిమా నటులను ఇటువంటి వ్యక్తులుగా చెప్పవచ్చు.

**8.8.2 అంతర్వర్తి (Introvert) :** అంతర్వర్తికి సామాన్యముగా క్రీడా, వ్యాపార రంగాలలో ఎక్కువ అభిరుచి ఉండదు. సిద్ధాంతాలు, భావనలు, ప్రణాళికలు మొదలైన వాటిలో అభిరుచి ఉంటుంది. ఇటువంటి వ్యక్తులు సాధారణంగా కవులుగా, సంగీతజ్ఞులుగా, చిత్రకారులుగా, తత్వవేత్తలుగా, మతాచార్యులుగా, ఆధ్యాపకులుగా జీవిస్తూ ఉంటారు. వీరి దృష్టి అంతా వ్యక్తిలోని అంతర్గత జీవితం చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది.

**8.8.3 ఉభయవర్తనుడు :** అంతరబాహిర జీవిత్తాలకు ప్రాధాన్యమిచ్చే వాళ్ళకు జీవితము, ప్రపంచము ఈ రెండింటిపట్ల సమాన వు దృక్పధముంటుందని. కాంక్లిన్ (Conclin) చెప్పినాడు. ఈ వ్యక్తిత్వాలు పరస్పర విరుద్దాలు కావు. కొంతమంది భౌతిక కార్యకలాపాలు చేస్తూ, సామాజిక సంబంధాలు పెట్టుకొని ఉంటూ కవిత్వం తదితర కళారంగాలలో నిష్ణాతులుగా ఉంటారు. వీళు ళ ఈ పనులన్ని ఒక దాని తరువాత ఒకటి కాని లేదా ఒకేసారిగాని చేయవచ్చు.

ఈ మూడు మూర్తిమత్వాలేకాకుండా మానసిక రుగ్మతకు చెందిన నాలుగురకాల మూర్తిమత్వాలున్నాయని మనోరోగ చికిత్సా శాస్త్రజ్ఞుడు రోసానాఫ్ చెప్పెను. అవి : సమాజ వ్యతిరేక మూర్తిమత్వము (Anti - Social personality) చక్రవిక్షిప్త మూర్తిమత్వము (Cyclothemic), స్వైర మూర్తిమత్వము (Artistic Personality) మూర్ఛరోగ మూర్తిమత్వము (Epileptic Personality)

**8.8.4 సమాజ వ్యతిరేక మూర్తిమత్వము :** సమాజ వ్యతిరేక వ్యక్తిత్వం ఉన్న మనుషులను గురించి చెబుతూ మోషా వీళ్ళు ఎక్కువుగొ పస్మారం (Hysteria) బాధపడుతుంటారని, అనాలోచితంగా అబద్దాలాడుతుంటారని, నేరాలకు గురి అవుతుంటారని విశదీకరించినాడు.

**8.8.5. చక్ర విక్షిప్త మూర్తిమత్వము :** వీరు ఉన్మాద, ఆస్తి మిత మానసిక ప్రవర్తనతో సంచరిస్తూంటారని రోసాసాఫ్ చెప్పినాడు.

**8.8.6 స్వైర మూర్తిమత్వము :** ఈ వ్యక్తిత్వం ఉన్న మనుషులలో మానసిక సంచంనాలు తీవ్రంగా ఉంటాయి. ఇటువంటి వ్యక్తులు బయట ప్రపంచంతో చాలా తక్కువ సంబంధాలు పెట్టుకొంటారు. వీళ్ళు తమ అంతరంగిక జగత్తులో నివసిస్తూంటారు. లోలోపలనే ఆలోచిస్తూ ఆలోచనా కవాటాల మధ్య బందీలుగా ఉంటారు. ఇటువంటి మూర్తిమత్వాన్నే నిర్భంధ వ్యక్తిత్వం అని కూడా అంటారు.

**8.8.7 మూర్ఛరోగమూర్తిమత్వం :** మూర్ఛరోగమూర్తిమత్వం కలవారు కూడా మానవ వికాసానికి దోహం చేసినారు. సమాజాభివృద్ధికి నిర్మాణాత్మకమైన కృషి చేయగలిగినారు.

మనిషి మూర్తిమత్వ లక్షణాలను బట్టి ఎన్నో రకాల అవ్యవస్థిత మూర్తి మత్వాలు మనకు కనిపిస్తాయి. సామాజిక సమయోజనము దృష్ట్యా వీటిని స్థూలంగా మూడు రకాల్లుగా వర్గీకరించవచ్చు. 1) సంఘటితమైన మూర్తి మత్వాలు 2) సాధారణమూర్తి మత్వాలు 3) అవ్యవస్థిత మూర్తి మత్వాలు.

## 8.9 అవ్యవస్టిత మూర్తినముత్వాలు - కారణాలు : .

అవ్యవస్థిత మూర్తిమత్వం జనించడానికి ముఖ్యంగా రెండు కారణాలు చెప్పవచ్చు. అవి : మనిషి జైవిక నిర్మాణము, సామాజిక అనుభవాలు.

**8.9.1 మనిషి జైవిక నిర్మాణం :** మనిషి దేహ నిర్మాణంలో అనేక అంగాలుంటాయి. నరాల వ్యవస్థకు మనదేహంలో కేంద్రస్థానమున్నది. నరాల వ్యవస్థ శరీరంలోని జీర్ణకోశము, రసగ్రంథులు పనిచేసే దానిమీద ఆధారపడి ఉంటుంది. మనిషి మనస్సుకూడా ఆంగిక నిర్మాణం మీద ఆధారపడి ఉంటుంది. ఆ మరణానంతరం మనిషి పొందే అనేక అనుభవాలు జైవిక స్థితిమీదనే ఆధారపడి ఉంటాయి.

**8.9.2 సామాజిక అనుభవాలు :** కౌమారదశవరకు జరిగే సాంఘికీకరణలో వ్యక్తి వివిధ రకాల అనుభవాలను పొందుతాడు. ఎప్పుడైతే వ్యక్తి క్రూరమైన, బాధాకరమైన అనుభవాలను పొందుతాడో అప్పుడే అతను సామాజిక నియమాలను, హద్దులను ఉల్లంఘిస్తాడు. ఆ పరిస్థితులలో అవ్యవస్థిత వ్యక్తిగా తయారవుతాడు.

## సారాంశము :

మూర్తిమత్వంమీద సంస్కృతి యొక్క ప్రభావం ప్రబలముగా ఉండును. ఏ సంస్కృతిలో పెరిగినవారు ఆ సంస్కృతి యొక్క లక్షణాలను పొందుతారు: ఉదాహరణకు జూని ఇండియన్స్ అను ఆదిమ తెగలవారు సాధు స్వభావము కలిగి యుందురు. "క్వాకిటాల్" అను ఆదిమ తెగవారు 'పోటీ స్వభావమును, డోబూన్సే అను ఆదిమ తెగలవారు అనుమాన స్వభావమును, '"అరాపేష్' అను ఆదిమ "తెగలవారు స్నేహస్వభావమున్ను, ముందు.గోయర్ అను ఆదిమ తెగలవారు మోసపూరిత స్వభావమును కలిగి ఉందురు. వీరు అటువంటి సంస్కృతులలో పెరిగ్గినవారు కాబట్టి వీరి ఆ సంస్కృతి లక్షణాల స్వభావం అలవడినాయి. ఈ విధముగా సంస్కృతి మూర్తిమత్వము మీద తన ప్రభావం కలిగి ఉన్నది.

## 8.10 పారిభాషిక పదములు :

1. సంస్కృతి : Culture
2. మూర్తిమత్వము : Personality
3. సంస్కృతి కరణము : Sanskritisation
4. విలీనీకరణం : Assimilation
5. అంతర్నిహితాలు : Implication
6. సారూప్యం : Identical
7. భౌతిక సంస్కృతి : Material Culture
8. అభౌతిక సంస్కృతి : Non-material culture
9. సామాజిక వారసత్వము : Social heritage
10. సంస్కృతిక వ్యాప్తి : Diffusion of Culture
11. సంస్కృతీకరణ : Acculturation
12. పాశ్చాత్యకరణ : Westernisation

13. సంస్కారీకరణ : Sanskritisation

14. లౌకికీకరణ : Seculatisation

15. సామాజిక - గతిశీలత : Social Mobility

16. చేతన : Conscious

17. అచేతన. : Unconscious

18. స్పందన : Response

**ప్రశ్నలు :**

1. సంస్కృతిని నిర్వచించి ప్రధాన లక్షణములను పేర్కొనుము.
2. మూర్తిమత్వము అనగానేమి? మూర్తిమత్వంపై సంస్కృతి ప్రభావమును పేర్కొనుము?
3. సామాజిక వారసత్వమును వివరించుము.
4. వివిధ రకాలైన సంస్కృతులను, మూర్తి మత్వాలను వివరించుము.
5. అవ్యవస్థిత మూర్తిమత్వాలు అనగానేమి? ప్రధాన కారణాలు తెల్పుము.
6. మూర్తి మత్వము ప్రాముఖ్యత.
7. మూర్తిమత్వ వివిధ రూపాలను వ్రాయుము.
8. అవ్యవస్థిత మూర్తిమత్వ కారణాలు వివరించుము.

పాఠం - 9

# సామాజిక వ్యవస్థాపన - నిర్మితి

**(Social Organisation & Social Structure)**


9.0 లక్ష్యము

9.1 సామాజిక నిర్మితి - అర్థవివరణ

9.2 సామాజిక వ్యవస్థాపన అర్థవివరణ

9.3 సామాజిక వ్యవస్థాపన - రకాలు

9.4 సామాజిక వ్యవస్థీకరణ - సామాజిక నిర్మితి - ప్రకార్యకరణ

9.5 సామాజిక ప్రక్రియలు.

9.6 సారాంశము


## 9.0 లక్ష్యము

ప్రతి సమూహం (Group), ప్రతి సముదాయం (Community), ప్రతి సమాజం (Society), వ్యవస్థలు (Systems) గా చూడబడుచున్నవి. వ్యవస్థకు నిర్మితి (Structure) 'ప్రకార్యం (Function) ఉంటాయి. వ్యవస్థ అనగా క్రమబద్ధమైన ఏర్పాటు అని అర్థం. సామాజిక వ్యవస్థ అంటే క్రమబద్ధమైన ఏర్పాటు కలిగిన సామాజిక సమూహం, సముదాయం, సమాజం మొదలైనవి. వ్యవస్థ అనగా ఒక క్రమము, ఐక్యత అని అర్థము. కొన్ని వేరు, వేరు భాగాల సమన్వయాన్ని లేదా సంకలనాన్ని వ్యవస్థ అంటారు. ప్రతి సమాజం తనదైన ఒక ప్రత్యేక వ్యవస్థ-విధులును కలిగిఉంటుంది. వ్యవస్థలో అనేక భాగాలు ఉండి వాటి మధ్య స్థిరమైన సంబంధాలు ఉంటాయి. సామాజిక వ్యవస్థలకు ఉదాహరణలు - ప్రమాణాలు, అంతస్తులు, పాత్రలు, విలువలు, అధికారం, వర్గాలు మొదలైనవి. ఈ అంశములను ముందు పాఠములలో విపులీకరించడమైనది. సామాజిక వ్యవస్థాపన సమాజములోని వ్యక్తుల జీవన విధానాన్ని ప్రవర్తనలను నిర్దేశిస్తుంది. మొత్తం సమాజాన్ని అధ్యయనం చేసేటప్పుడు ఆ సమాజం మొత్తాన్ని ఒక యూనిట్‌గా అధ్యయనం చేస్తాము. కాబట్టి ఆ సమాజం ఒక వ్యవస్థగా తీసుకోబడుతుంది. ప్రతి సామాజిక వ్యవస్థ ఒక నిర్మితిని, చేయడానికి కొన్ని విధులను కలిగి. ఉంటుంది. ఈ విధులను ప్రకార్యాలు అని కూడా పిలుస్తారు. కావున నిర్మితి అంటే సామాజిక వ్యవస్థ నిర్మాణం మరియు స్థిరమైన పరస్పర సంబంధాలు కలిగిన వివిధ భాగాలు.

## 9.1 సామాజిక నిర్మితి - అర్థ వివరణ :

సామాజిక నిర్మితి అనే భావన బ్రిటీష్ సామాజిక మానవ శాస్త్రంలోని నిర్మితి ప్రకార్య సిద్ధాంతంలో కీలక స్థానం వహించింది. సామాజిక మానవ శాస్త్రంలో సామాజిక నిర్మితిని సామాజిక వ్యవస్థాపనకు బదులుగా ఉపయోగించేవారు. రేమండ్ ఫర్త్ (Raymond Firth) అనే మానవ శాస్త్రవేత్త 'ఎలిమెంట్స్ ఆఫ్ సోషల్ ఆర్గనైజేషన్' (Elements of Social Organization) 'సోషల్ ఛేంజ్ ఇన్ టికోపియా' (Social Change in Tikopia) అనే రెండు గ్రంథాలలో సామాజిక నిర్మితికి, సామాజిక వ్యవస్థాపనకు గల తేడాలను వివరించాడు. అతని అభిప్రాయం ప్రకారం వ్యవస్థాపన అంటే సామాజిక ప్రక్రియలోని సర్దుబాట్లు లేదా సామాజిక సంబంధాలలో

ఇమిడి ఉన్న తీర్పులు అని అర్థము. సామాజిక నిర్మితి అంటే "సామాజిక ఉద్దేశాలను సాధించడానికి వ్యక్తులు విభిన్న అంతస్థులు, ప్రమాణాలు అనుసరిస్తూ, పాత్ర, అంతస్తులను రూపొందించుకొంటారు. వీటితో కలిసి ఏర్పడిన సామాజిక సంబంధాల చట్రాన్నే సామాజిక నిర్మితి'' అంటారు. సామాజిక నిర్మితిని గూర్చి కొంతమంది సమాజ శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాలను ఈ క్రింది విధంగా వెల్లడించారు.

ఫోర్ట్ (Forts) అభిప్రాయం ప్రకారం సామాజిక నిర్మితి అంటే "సమాజంలోని వేరు వేరు అంశాలు క్రమమైన పద్ధతిలో అమరి, పరస్పర సంబంధ సహకారములతో పని చేయుట.'' ఇవాన్స్ ప్రిచర్డ్ (Evans Pritchard) అనే శాస్త్ర వేత్త తన ది నెవర్ (The Nwer) అనే పుస్తకంలో "సమూహాల మధ్యగల సంబంధాలు'' అని మాత్రమే చెప్పెను. ఈ విధంగానే మాలినోవెస్కి (Malinowski), మర్డాక్ (Murdock), నాడెల్ (Nadel) మొదలైన సామాజిక మానవశాస్త్ర వేత్తలు సామాజిక నిర్మితి అనే భావనను పలురకాలుగా నిర్వచించారు. "సమాజశాస్త్రంలో కూడా సామాజిక నిర్మితి అనే భావన తరచుగా వాడుచున్నారు. కాని ఈ భావనను కొంతమంది శాస్త్రవేత్తలు నియమక్రమానికి వాడుతుంటే మరికొంతమంది వ్యవస్థకు బదులుగా వాడుతున్నారు. కాని నిర్మితి అంటే మానవ శాస్త్రంలో మాదిరిగానే సమాజశ్వాస్రంలో కూడ ప్రకార్య సిద్ధాంతపు తీరులలో ముఖ్యమైనదని నమ్ముతున్నారు. పాత్రలకు, స్థితులకు మధ్య గల సంబంధ సామీప్యాలను నిర్మితి తెలియజేస్తుందని వీరి అభిప్రాయం.

కొన్ని విభాగాలను, సమన్వయపరచి, సంఘటితపరచి ఒక క్రమ పద్ధతిలో అమర్చిన దానిని నిర్మితి అనవచ్చు. ఉదాహరణకు రేడియో, భవనము. ఈ నిర్మితులు అనేక విభాగాలతో కలిసి ఏర్పడినటువంటివి. అట్లాగే మానవులు సమాజ నిర్మితిలో అంశాలుగా ఉంటారు. వీరు సామాజిక నిర్మితిలో విభిన్న స్థానాలను పొందియుంటారు. సామాజిక జీవనము ఎప్పుడూ కొనసాగుతూ ఉండాలంటే ఒక క్రమమైన పద్ధతి ఉండాలి. సామాజిక నిర్మితిలో ఇమిడి ఉన్న సంబంధాలు అల్లిక మానవులను వారికి ఇష్టం వచ్చినట్లుగా వదలక, సామాజిక ప్రమాణాలకు బద్దులుగా చేస్తుంది. వ్యక్తుల నడవడి, ప్రవర్తన, చర్యలు ఈ ప్రమాణాలకు లోబడి ఉండాలి.

అందువల్లనే సామాజిక్ష నిర్మితిలోగల ఏ సంబంధంలోనైనా, వ్యక్తి ఏ ఏ ప్రమాణాలకు కట్టుబడి ప్రవర్తించవలెనో ముందుగానే ఆలోచించుకొని, తోటి మానవులు కూడా అదేవిధంగా ఉండాలని ఆశిస్తూంటాడు. మానవుల మధ్య సన్నిహిత సంబంధము నిర్మితిలో ఒక భాగము. ఉదాహరణకు బంధుత్వము. ఈ బంధుత్వ నిర్మితి వ్యక్తులమధ్య అనేక సంబంధాలను నెలకొల్పుతుంది. ఉదా. తండ్రి కొడుకుల మధ్య, తల్లి పిల్లల మధ్య, మేనమామలకు మేనల్లుళ్ళకు మధ్య ఇట్లాంటి సంబంధాలతో కూడి ఉన్నది బంధుత్వ నిర్మితి. సమాజంలో వ్యక్తులు నిర్వహించే పాత్రలను బట్టి, వ్యక్తులలో, వర్గాలలో ఏర్పడే విభేదీకరణ సామాజిక నిర్మితిలో రెండవ భాగము. పాత్రలను బట్టి పురుషులు స్త్రీలు, ఉద్యోగాలిచ్చేవారు, ఉద్యోగస్థులు, ప్రభువులు సేవకులు, మొదలయిన విభేదాలు ఏర్పడతాయి.

రాడ్ క్లిఫ్ బ్రౌన్ (Rad Cliff Brown) "విభాగాల మధ్య ఉన్న సంబంధాలవల్ల, విభాగాల మధ్య ఉన్న పరస్పర చర్యల ప్రభావం వల్ల నిర్మితి ఏర్పడుతుందని'' నిర్వచించెను. అతడు సామాజిక నిర్మితికి, శారీరక నిర్మితికి పోలిక చెప్పెను. అయితే శారీరక నిర్మితికి, సామాజిక నిర్మితికి ఒక ముఖ్య బేధం ఉంది. ఏ చర్యలు శారీరక నిర్మితికి నిర్వచనాన్ని ఇస్తున్నాయో, ఆ చర్యలే దాని నిర్మితిని నడిపించడానికి శక్తిని కూడా పొంది ఉన్నాయి. సామాజిక నిర్మితిలో సమాజంలోని ప్రజలు అనేక చర్యలు, పనులు, ఇతరుల సహకారంతో జరుపుతుంటారు. కాని ఈ చర్యలు సామాజిక నిర్మితిని నడిపించడానికి ఎంత వరకు తోడ్పడుతున్నాయో చెప్పడం కష్టము. ఎందుకంటే మానవులు అనేక చర్యలు జరుపుతుంటారు. వాటిలో కొన్నిటిని తమ సొంత ప్రయోజనాలకు ఉ పయోగించుకోవచ్చు.

ఒక్క మాటలో చెప్పాలంటే సమాజంలోని వివిధ భాగాలు తగినరీతిలో తగిన స్థితులలో పొందుపరచి ఉన్న విధానాన్ని సామాజిక నిర్మితి అని చెప్పవచ్చు. ఒక శారీరక నిర్మితిలో ఎన్నో అవయవాలు వివిధ స్థితులలో వివిధ ప్రకార్యాలతో కూడి ఏ

విధంగా పనిచేస్తాయో సమాజంలో కూడా అనేక సమూహాలు, వ్యవస్థలు, పాత్రలు, వాటి వాటి స్థితులు క్రమమైన పద్ధతిలో ఇమిడి ఉండి, సమాజానికి ఒక రూపాన్ని నిర్మితిని ప్రసాదిస్తాయి. ఒక కుటుంబంలో తల్లి తండ్రి, భార్య, భర్త పిల్లలు మొదలయిన వారు వివిధ అంతస్థులు గలవారుంటారు. వీరంతా కలిస్తే కుటుంబ నిర్మితి ఏర్పడుతుంది. ఆ విధంగా సామాజిక నిర్మితికి ఈ క్రింది అంశాలు ఉంటాయని చెప్పవచ్చును.

1) సామాజిక సంబంధాలతో ఉన్న వ్యక్తులు, సమూహాలు 2) అనేక రకాలైన పాత్రలు 3) సామాజిక ప్రమాణాలు, ఆమోదాలు 4) విలువలు.

సమాజమున వ్యక్తుల ప్రవర్తనను క్రమబద్ధము చేయుటకు ఈ అంశాలు తోడ్పడును. అంతేగాక మానవుని ప్రాథమిక, ద్వితీయ అవసరాలను తీరుస్తాయి. అందుచేత సాంఘిక వ్యవస్థలను పరిశీలించి, అధ్యయనం చేయుటయే సమాజశాస్త్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా కొంతమంది శాస్త్రజ్ఞులు పరిగణించినారు. ప్రతి సామాజిక వ్యవస్థకు రెండు ముఖ్య అంశాలుంటాయి. అవి నిర్మితి, ప్రవృత్తి. నిర్మితి అనగా వ్యవస్థ యొక్క నిర్మాణమునకు సంబంధించినది. ప్రవృత్తి అనగా ఆ వ్యవస్థ నిర్వహించే ప్రకార్యాలు లేదా విధులని అర్థము. ఒక సామాజిక వ్యవస్థ యందలి వివిధాంగములను వివిధస్థాయిలో క్రమబద్ధంగా పొందుపరచుటను నిర్మితి అందురు. ఇందు వివిధ సమూహాలు, అంతస్సులు, పాత్రలు, విలువలు, ప్రమాణాలు, ఆంక్షలు, వివిధాంగాలుగా ఉండును. ప్రతి సమాజమందలి సామాజిక వ్యవస్థల యొక్క ముఖ్యవిధి వ్యక్తుల కోర్కెలను సిద్ధింప చేయుటయే.

## 9.2 సామాజిక వ్యవస్థాపన - అర్థ వివరణ :

వ్యవస్థాపన అంటే పరస్పర సంబంధాలు కలిగిన విభాగాలు ఒకదానిమీద మరొకటి ఆధారపడి ఉండటమని అర్థము. సామాజిక నిర్మితిలో ఉన్న సమూహాల విభాగాలుగాని, సముదాయాల విభాగాలు గాని లేదా సంస్థల విభాగాలు గాని పరస్పర సహకారంతో పరస్పర ఆధారంతో కలిసి ఉంటే దానిని సామాజిక వ్యవస్థాపన అంటారు. సహకారం, సంఘర్షణ మొదలైన సామాజిక పరస్పర చర్యల, సామాజిక ప్రక్రియల పర్యవసానంగా సామాజిక వ్యవస్థాపన రూపొందుతుంది. సామాజిక వ్యవస్థాపన అనే భావనలో రెండు ప్రయోజనాలు ఉన్నాయి. అవి సన్నిహితం చేసే పరస్పర చర్యలే కాకుండా వేర్పరచే పరస్పర చర్యలు. వ్యవస్థాపన వివిధ భాగాల అమరికను మాత్రమే. సూచిస్తుంది. అంతేగాని సామాజిక సంబంధాలలోని సంక్లిష్టతనుగాని, వాటి నాణ్యతనుగాని సూచించదు.

అగస్టెకాంట్ వ్యవస్థాపన అంటే సమాజం యొక్క సాధారణపు ఒప్పందము అని చెప్పాడు. హెర్బర్ట్ స్పెన్సర్ (Herbert Spencer) తన "సమాజ శాస్త్రము దాని సూత్రాలు" అనే గ్రంథంలో వ్యవస్థాపన అంటే సమాజంలో రాజకీయ, ఆర్థిక, మత విభాగాలు వ్యత్యాసాలతో ఉన్నప్పటికి, సమన్వయం పొంది, పరస్పర సంబంధంతో కూడుకొని ఉండటమే అని చెప్పెను. చార్లెస్ కూలే ప్రకారం సమాజంలో ఎన్ని వ్యత్యాసాలు ఉన్నప్పటికి, అవి అన్నీ పరస్పరక చర్యలతో కూడుకొని, సమన్వయాన్ని పొంది పనిచేయడమే సామాజిక వ్యవస్థాపన.

## 9.3 సామాజిక వ్యవస్థాపన - రకాలు :

ముందుకు సాగిపోతున్న సమాజాన్ని విశ్లేణం చేయడంలో తోడ్పడే ముఖ్య భావన వ్యవస్థాపన. నిర్మితి విధానాలను రూపాలను అవి పనిచేసే పద్దతులను, వాటి వాటి ప్రక్రియలను బట్టి వ్యవస్థాపనలు 4 రకాలు, అవి : 1) సాంస్కృతిక వ్యవస్థాపన (Cultural Organization), 2) జనాభా వ్యవస్థాపన (Demographic Organization), 3) ఆవరణ వ్యవస్థాపన Ecological Organization) 4) సామాజిక వ్యవస్థాపన (Social Organization)

బ్రూమ్, సెల్జెనిక్ (Broom and Selzlinick) అనేవారు తమ సోషియాలజి (Sociology) అనే గ్రంథంలో సామాజిక వ్యవస్థాపన మీద ఒక అధ్యాయాన్ని కేటాయించారు. వారు సామాజిక వ్యవస్థాపనను మూడు స్థాయిలలో విశ్లేషణ చేయవచ్చు అని సూచించారు. అవి : 1) వ్యక్తులో పరస్పర సంబంధ స్థాయి 2) సముదాయము, సంఘ స్థాయి 3) సమాజ స్థాయి.

సామాజిక వ్యవస్థాపన పురాతన కాలం నుంచి ఉంటున్నదే. సమాజంలోని వివిధ భాగాలు వాటి స్థితులలో, నిక్షిప్త కార్యాలతో ఏర్పడి సంఘంలో సమన్వయ స్థితిని నెలకొల్పుతూ, సభ్యుల కోర్కెలను నెరవేరుస్తూ వారి మధ్య సామరస్యాన్ని సహకారాన్ని పెంపొందింపచేసే ప్రక్రియనే సామాజిక వ్యవస్థాపన అని చెప్పవచ్చును. ఇంకొక విధంగా చెప్పాలంటే సమాజంలోని పలువిభాగాలు, విభేదీకరణలో ఉంటూ, పరస్పరం ఆధారపడుతూ, ప్రకార్య పూర్వకంగా ఒకదాని కొకటి సంబంధం ఉండి, తద్వారా సమన్వయం పొంది, కొన్ని సూత్రాలకు, ప్రమాణాలకు నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తూ, ఒక లక్ష్యాన్ని ప్రయోజనాన్ని పొందుతున్న మొత్తం ప్రక్రియనే వ్యవస్థాపన అంటారు.

## 9.4 సామాజిక వ్యవస్థీకరణ - సామాజిక నిర్మితి - ప్రకార్యకరణ :

సామాజిక వ్యవస్థాపన అనే భావనలో నిర్మితీకరణ (Strucuralization), ప్రకార్యకరణ (9610%012?22%01) అనే రెండు ప్రక్రియలు కలిసి ఉంటాయి. అసలు నిర్మితి అంటే నిర్మితీకరణమన్నట్టే, ప్రకార్యమంటే ప్రకార్యకరణమన్నట్టే. నిర్మితీకరణ, ప్రకార్య కరణాలనే రెండు వ్యవస్థాపన ప్రక్రియలు సమాజంలో ఉంటాయి. ఆవిధంగానే నిర్మితి వికరణము, ప్రకార్య వికరణము అనే రెండు అవ్యస్థిత ప్రక్రియలు కూడా ఉంటాయి. సామాజిక వ్యవస్థ నిశ్చలంగా ఉండక, ఎప్పుడూ సజీవంగా ఉంటూ నిర్మితిలోను, ప్రకార్యాలలోను పరివర్తనలు కలిగిస్తూ ముందుకు సాగిపోతుంది. ఉదాహరణకు కాలేజీలో ఎన్నో సమూహాలు ఉండవచ్చు. వాటిలో కొన్ని శాశ్వతమైనవి, క్రమబద్ధమైనవికావచ్చు. మరికొన్నింటిని ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడానికి తాత్కాలికంగా రూపొందించవచ్చు. కాలేజి విద్యార్థులు ఈ రెండు రకాల సమూహాలలో సభ్యులుగా ఉండి, కాలేజి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ వాటి లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తూ ఉండవచ్చు. ఈ సమూహాల్లో ఏది ఎంత సమర్థవంతంగా పనిచేస్తూ, కళాశాల ప్రయోజనాలను సాధిస్తుంది అనే విషయం కళాశాల వ్యవస్థాపన చార్జును చూడటాన్ని బట్టి మనం తెలుసుకోలేం. అనుభవాన్ని శాస్త్రీయ పద్ధతిలో పరిశీలించడం ద్వారా కాలేజీ వ్యవస్థాపన తెలిసికొనవచ్చును. కళాశాల వ్యవస్థాపన ప్రధానాచార్యుని బట్టి, ఆచార్య వర్గం 'బట్టి, విద్యార్థులను బట్టి రూపొందె భావన దానిలోనె అవ్యవస్థాపన అనేభావము కూడా ఇమిడి ఉంటుంది. అంటే సమాజంలో. ఎల్లప్పుడూ వ్యవస్థాపన (క్రమబద్దంగా ఉండక, అప్పుడప్పుడు అవ్యవస్థిత పరిస్థితులు తలెత్తుతాయి. అయితే సమాజంలో తిరిగి వ్యవస్థాపన జరగడానికి ప్రయత్నం జరుగుతుంటుంది. దీన్నే పునఃవ్యవస్టీకరణ (Reorganization) అంటారు. ఏ విధంగా చూసినా మానవుడు స్వతంత్రుడు కాడు. మానవుడు సంఘజీవి. సామాజిక వ్యవస్థాపన అండగాలేకపోతే అతడు తన వ్యక్తిగత ముఖ్యావసరాలను, సామాజికావసరాలను, సాంస్కృతికమైన అవసరాలను తీర్చుకోలేడు.

## 9.5 సామాజిక ప్రక్రియలు :

ఎన్నో సామాజిక ప్రక్రియల కలయికనే సామాజిక వ్యవస్థాపన అని కూడా అంటారు. సామాజిక ప్రకార్యాలు అంటే సమాజంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ, మత వ్యవస్థలు ఈ సామాజిక ప్రక్రియల మూలంగా ఏర్పడినవే. ఇవి వ్యక్తుల మధ్య సమూహాల మధ్య చర్యలు సృష్టించి సంబంధాలు పటిష్టం చేస్తాయి. ఈ పరస్పర సంబంధాలను నెలకొల్పే సామాజిక ,క్రియా విధానాలనే సామాజిక ప్రక్రియలుఅంటారు. సామాజిక ప్రక్రియలు రెండు రకాలు అవి : అనుబంధ ప్రక్రియలు (Associative Process), విచ్ఛిన్న ప్రక్రియలు (Disassociative Proceses)

**9.5.1 అనుబంధ ప్రక్రియలు :** ఇవి వివిధ వర్గాలలోని సభ్యులను సమన్వయపరచి, సహకార, సంఘీభావాలతో జీవించేటట్టు చేస్తాయి. సహకారము (Co-operation), సర్దుబాటు (Accommodation), విలీనీకరణ (Assimilation) మొదలైనవి అనుబంధ ప్రక్రియలు.

**9.5.2 విచ్ఛిన్న ప్రక్రియలు :** ఇవి వ్యక్తుల మధ్య సమూహాలమధ్య పోటీ నెలకొల్పి ఘర్షణలను రేకెత్తించి, మనస్పర్థలను పెంపొందించి, సమాజంలో విఘటనలకు దారితీస్తాయి. ఘర్షణ (Conflict), పోటీ (Competition), పృథక్కరణ (Isolation) మొదలైనవి విచ్ఛిన్న ప్రక్రియలు.

## 9.6 సారాంశము :

ఏ సమాజంలోనైనా అనుబంధ, విచ్ఛిన్న ప్రక్రియలు రెండూ ఉంటాయి. ఒక్కొక్కప్పుడు అనుబంధ ప్రక్రియలతో బాటు, విచ్ఛిన్న ప్రక్రియలూ కూడా సమాజ వికాసానికి తోడ్పడతాయి. విలువలు, ప్రమాణాలు, పాత్రలు, అంతస్థులు, శక్తి అధికారము మొదలైనవి సామాజిక వ్యవస్థాపనకు ముఖ్య కారకాలు. కొన్ని వ్యతిరేక, విచ్ఛిన్నకర దుష్టశక్తుల ప్రభావంవల్ల, తరచు సంభవించే పరివర్తనవల్ల ప్రకృతి వైపరిత్యాలవల్ల, జనాభా పెరుగుదల వల్ల, సమాజంలో అసమయోజనం సంభవించి, సామాజిక అత్యవసర పరిస్థితులు ఏర్పడకుండా సామాజిక నియంత్రణ అవసరము. సామాజిక నియంత్రణ ద్వారా సమాజాన్ని అవ్యవస్తత పరిస్థితులనుండి కాపాడి పునర్వ్యవస్త్రీకరించవచ్చును. సమాజములోని వ్యక్తుల మధ్య సంబంధాలు అనేక రకాలుగా ఉంటాయి. ఈ సంబంధాల వ్యవస్తాపన వేరు వేరు సూత్రాలపై ఆధారపడి జరుగుతుంది. ఏ సమాజంలోనైనా సరే సామాజిక వ్యవస్థాపనలో ముఖ్యముగా ఆరు సూత్రాలు గోచరిస్తాయి. అవి బంధుత్వము, స్వామిభక్తి లేదా రాజభక్తి సామాజిక అంతస్తు, ఒడంబడిక, విశిష్టీకరణ, వివేకవంతమైన సమన్వయము, మరియు ప్రాదేశిక సామీప్యము. కావున సామాజిక నిర్మితి వ్యవస్థాపన అనేక అంశాలతో కూడుకొని ఉన్నవి. ఈ అంశాలు సమాజములోని వ్యక్తుల జీవితాలపై ప్రభావాన్ని చూపిస్తూ ఉంటాయి.

## 9.7 పారిభాషిక పదములు :

1. వ్యవస్థాపన : Organisation
2. నిర్మితి : Structure
3. ఉద్దీపన : Stimulus
4. ప్రతిస్పందన : Response
5. సాంఘిక అనుసరణ : Social Conformity
6. ప్రకార్యాలు : Functions
7. సామాజిక నిర్మితి : Social Structure
8. వికార్యం : Dysfunction
9. అభివ్యక్త ప్రకార్యం : Manifest function
10. అనభివ్యక్త ప్రకార్యం : Latent Function

**ప్రశ్నలు :**

1. సామాజిక వ్యవస్థాపనను, నిర్మితిని నిర్వచించి, వ్యవసీకరణ లక్షణాలేను వివరించుము?

2. సామాజిక వ్యవస్థాపన రకాలను పేర్కొనుము.

3. ప్రకార్యకరణ అనగా నేమి వివరించుము.

# సామాజిక నిర్మితి - వ్యవస్థాపన

**(Social Organisation Social Structure)**

**9.8** లక్ష్యం

**9.9** సముదాయము - అర్థ వివరణ

**9.10** సముదాయము - నిర్వచనాలు

**9.11** సముదాయము - లక్షణాలు

**9.12** సముదాయము - ఇరుగు పొరుగు

**9.13** సముదాయము - వర్గీకరణ

**9.14** సముదాయము వర్గీకరణ - లక్షణాలు

**9.15** సారాంశము

## 9.8 లక్ష్యము

సమాజ శాస్త్రం యొక్క భావనలలో సముదాయము ముఖ్యమైనది. మానవులు ఒంటరిగా లేదా ఏకాంతముగా జీవించలేరు. ఇతరులతో కలసి ఒక సమూహముగా ఏర్పడతారు. మానవులు ప్రపంచములో అన్ని సమూహాలలో సభ్యులుగా మసలలేరు. తమకు దగ్గరగా ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతములో నివసిస్తున్న ప్రజలతో సంబరిధములు ఏర్పరచుకుంటారు. ఈ విధముగా స్థిర, భౌగోళిక ప్రాంతములో నివసించుట వలన ఉమ్మడి సాంప్రదాయాలు, ఉమ్మడి సామాజిక ఆదర్శాలు అందరము ఒకటేనన్న భావన వృద్ధి చేసుకుంటారు.

## 9.9 సముదాయము - అర్ధ వివరణ :

సమాజములోని వ్యక్తి పూర్తిగా ఏదో ఒక వ్యవస్థాపనలో నివసించలేడు. ఉదాహరణకు వ్యాపార వ్యవస్థాపనలోనో, మత వ్యవస్థాపనలోనే నివసించలేడు. కాని సముదాయములో ఒక వ్యక్తి తన జీవితమంతా గడపగలడు. సముదాయములోని వ్యక్తులలో అన్ని రకాలైన సామాజిక సంబంధాలు ఉండి సమూహాలకంటే ప్రత్యేకముగా ఉంటుంది. ఈ విధముగా సముదాయము సమాజశా'స్త్ర అధ్యయన విషయంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. సముదాయమును నిర్వచించుటలో సమాజశా'స్త వేత్తలు

ఏకాభిప్రాయమునకు రాలేకపోయారు. అందువలన వివిధ సమాజ శాస్త్రవేత్తలు సముదాయమును వేరు వేరు విధములుగా నిర్వచించినారు.

## 9.10. సముదాయము - నిర్వచనాలు :

సముదాయ నిర్వచన విషయంలో సమాజశాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయము లేనందువలన పలువురు సమాజశాస్త్ర వేత్తలు సముదాయమును ఈ క్రింది విధముగా నిర్వచించినారు. అవి:

1) Bogardus అభిప్రాయం ప్రకారం "మేము లేక మనము'' అన్న భావనతో ఒక నిర్ణీత ప్రాంతములో నివశించెడి ఒక సామాజిక సమూహము. "

2) Ogburn మరియు Nimkoff అభిప్రాయములో "నిర్దిష్టమైన ప్రాంతములో సామాబిక జీవిత వ్యవస్థాపనయే'' సముదాయము.

3) Kingsley Davis అభిప్రాయములో "ఒకే సామాజిక జీవితమును కలిగి ఉన్న చిన్న భౌగోళిక ప్రాంత సమూహము.''

4) Maciver మరియు Pags అభిప్రాయములో "ఒక సమూహములోని వ్యక్తులు (చిన్న పరిమాణముగాని పెద్ద పరిమాణముగాని) ఒకే ప్రాంతములో నివశిస్తూ సాధారణ జీవితములో అన్ని స్థితులను పాలుపంచుకుంటున్న సమూహము.''

పై నిర్చచనములను బట్టి సాధారణముగా స్థిర నివాసాన్ని బట్టి సముదాయమును నిర్వచింప వచ్చునని అర్థమగుచున్నది. సముదాయమునకు ఉదాహరణగా తెగ, (గ్రామము, నగరము చివరకు దేశమును కూడా ఉదహరింపవచ్చునని కొందరు సమాజ శాస్త్ర వేత్తలు అభిప్రాయపడినారు.

## 9.11 సముదాయము - లక్షణాలు :

సముదాయము ఈ క్రింది లక్షణములను కలిగి ఉన్నది.

**9.11.1 స్థానిక స్థిర ప్రాంతము :** సముదాయము యొక్క మొదటి లక్షణము స్థిరమైన నిర్దిష్టమైన భౌగోళిక ప్రాంతమును ఆక్రమించుకొని జీవించుట. ఈ విధముగా ఒకే ప్రాంతంలో స్థిర నివాసముండుట వలన వ్యక్తుల మధ్య (ప్రాంతీయతా భావము పెరిగి దారుఢ్యము పొందుచున్నారు. ఇక్కడ (ప్రాంతము యొక్క వైశాల్యాన్ని పరిగణలోనికి తీసుకోనవసరము లేదు. (గ్రామం అంత చిన్నదై ఉండవచ్చును. దేశ మంతా పెద్దదై ఉండవచ్చును. ఇటీవల అభివృద్ధి చెందుచున్న రవాణా సౌకర్యాల వలన స్థిర భౌగోళిక ప్రాంతము అనే ఈ లక్షణము బలహీన పడుచున్నది.

**9.11.2 సముదాయ భావన :** సముదాయ భావన అనగా మేము లేక మనము అన్న భావన ఆ ప్రాంతములో నివసించు ప్రజలమధ్య వృద్ధి చెందుట. ఈ భావన వలన సభ్యులు సముదాయములో తమ విధులను గుర్తించి వాటిని నిర్వర్తించుటకు ప్రయత్నిస్తుంటారు.

**9.11.3 శాశ్వతము :** సముదాయము యొక్క మరియొక లక్షణము శాశ్వతము. అనగా గుంపులాగానో మూకలాగానో ఇది అశాశ్చతము కాదు. అనగా ఒక నిర్దిష్ట ప్రాంతములో నిరంతరము కొనసాగుతుండేది.

**9.11.4 సహజమైనది :** సముదాయము ఇష్ట పూర్వకముగా తయారు చేయబడినదిగాని నిర్మించబడినది గాని కాదు. కాని సహజముగా నిర్మితములై ఉన్నటువంటి సముదాయములో వ్యక్తి జన్మిస్తాడు.

**9.11.5 సాధార్మ్యత :** సముదాయములో భాషా, కట్టుబాట్టు, రీతులు, సాంప్రదాయాలు మొదలగువాటి పరముగా ఏకసారూప్యత ఉంటుంది. అనగా సముద్దాయములోని సభ్యులందరూ ఒకే విధమైన భాష కట్టుబాట్టు, రీతులను కలిగి ఉంటారు.

**9.11.6. సహజ లక్ష్యాలు :** సముదాయములో వ్యక్తులు ఏదో ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్ని సాధించాలనో లేక పొందాలనో ఏకమవరు. సముదాయము యొక్క లక్ష్యాలు విశాల దృక్పధముతో భావాలతో నిర్మితమై ఉంటాయి. తద్వారా ఈ లక్ష్యాలు కృత్రిమముగాక సహజముగా ఉండును.

**9.11.7 ప్రత్యేకమైన పేరు :** Lumley అభిప్రాయములో ప్రతిసముదాయము తనకంటూ ఒక ప్రత్యేకమైన పేరును కలిగి ఉంటుంది. ఈ పేరు ద్వారా సముదాయము గుర్తించబడుతూ ఉంటుంది. పైన చెప్పిన విధముగా సముదాయము వివిధ లక్షణములను కలిగి ఉన్నది. సముదాయము యొక్క పరిమాణము పెద్దదిగానూ, 'చిన్నదిగానూ ఉండవచ్చును. సముదాయము యొక్క పరిమాణమును పెద్దదిగా ఊహించినప్పుడు ఒక దేశమును ఉదాహరణగా తీసుకొనవచ్చును. అటువంటప్పుడు అనేక చిన్న సముదాయము సమూహములు దగ్గర సంబంధమును కలిగిఉండి ఉమ్మడి లక్షణములను కలిగి ఉంటాయి. చిన్న పరిమాణము కలిగిన సముదాయమునకు ఉదాహరణగా గ్రామము, ఇరుగుపొరుగులను ఉదాహరణగా చెప్పవచ్చును.

## 9.12 సముదాయము - ఇరుగుపొరుగు :

మానవుడు ప్రాచీన కాలములో సంచారక జీవితమును కలిగి ఉన్నప్పుడు సముదాయములు అభివృద్ధి చెందలేవు. ప్రాచీన మానవుడు పశుపోషణ, వ్యవసాయము కనుగొనుట వలన స్థిర నివాసము ఏర్పరచుకొనవలసిన ఆవశ్యకత ఏర్పడినది. కొందరి సమాజశాస్త్ర వేత్తల అభిప్రాయము ప్రకారము నిర్లీతమైన భౌతిక ప్రదేశములో నివశిస్తూ సాంఘిక చర్యలు పరస్పర సంబంధాలు కలిగిఉన్న ఇరుగుపొరుగును సముదాయ పరిమితి రూపంగా భావించినారు. ఇరుగు పొరుగు వారికి తామంతా ఒకే సమూహానికి ఒకే ప్రాంతానికి చెందిన వారమన్న భావన ఉంటుంది.

## 9.13 సముదాయము - వర్గీకరణ :

సముదాయాలను మూడు తరగతులుగా వర్గీకరించవచ్చును. అవి : 1. గిరిజన సముదాయము, 2. గ్రామీణ సముదాయము, 3. నగర సముదాయము. ఈ మూడు రకముల సముదాయములలో సమాజ శాస్త్ర వేత్తలు గ్రామీణ నగర సముదాయముల మీద ఎక్కువగా దపష్టిని కేంద్రీకరించుట జరిగినది. ఈ సముదాయాల గురించి క్లుప్తముగా క్రింద వివరించబడింది.

**9.13.1 గిరిజన సముదాయము :** గిరిజన సముదాయమును ఈ క్రింది విధముగా అవగాహన చేసుకొనవచ్చును. "ఒకే పేరును, ఒకే భాషను కలిగిఉండి స్థిర భౌగోళిక ప్రాంతమును ఆక్రమించుకొని నివసించు కొన్ని కుటుంబాల అంతర్ వివాహ సమూహము". అనగా స్థిర భౌగోళిక ప్రాంతమును కలిగిఉండి ఒకే భాష ఒకే పేరు, ఒకే మతము, ఒకే సంస్కృతిని. కలిగి ఉండి రక్త సంబంధాల భావనతో ప్రత్యేకమైన రాజకీయ వ్యవస్థాపన కలిగిఉన్న ఒక సమూహము.

**గిరిజన సమూహము - లక్షణాలు :** 1) స్థిర భౌగోళిక ప్రాంతము, 2) ఐకమత్య భావన : గిరిజన సముదాయము పై చెప్పిన స్థిర భౌగోళిక ప్రాంత లక్షణమును కలిగిఉన్నప్పటికిని ఐకమత్యభావన లేకపోయినట్లయితే ఆ సముదాయములో గిరిజన సముదాయమని పిలుచుటకు వీలు లేదు. 3) ఒకే భాష, 4) అంతర్ వివాహ సమూహము, 5). రక్తసంబంధ -బాంధవ్యాలు, 6) రాజకీయ వ్యవస్థాపన, 7) మతమునకు విశిష్టమైన ప్రాముఖ్యత, 8) ఒకే పేరు.

**9.13.2. గ్రామీణ సముదాయము :** ప్రపంచములో దాదాపుగా అన్ని సముదాయములు గ్రామీణ సముదాయములుగా ఉండేవి. కాలక్రమేణా వివిధ కారణాల ఆధారముగా వీటిలో కొన్ని నగర సముదాయములుగా మార్పు చెందినవి. నేటికి ప్రపంచ జనాభాలో అధికభాగం గ్రామాలలో నివసిస్తున్నారు. ఈ లక్షణము భారత సమాజములో ఎక్కువగా కనపడుచున్నది. గ్రామీణ సముదాయము యొక్క లక్షణములను ఈ క్రింది విధముగా అవగాహన చేసుకొనవచ్చును. అవి.

**9.13.3. స్థిర నివాసము - చిన్న పరిమాణము :** గ్రామీణ సముదాయము యొక్క లక్షణములలో మొదటిది చిన్న పరిమాణము, స్థిర నివాసము. గ్రామ సముదాయములోని వ్యక్తులు సిరమైన భౌగోళిక. ప్రాంతమును కలిగి ఉండుటయే కాకుండా దాదాపుగా చిన్న పరిమాణమున్న ప్రాంతంలో నివసిస్తూ ఉంటారు. బయట సమూహమునకు చెందినవారు. లేక సముదాయమునకు చెందినవారు గ్రామమునకు వచ్చి స్థిరపడుట ఎప్పుడోగాని జరుగదు. స్థానికులు అక్కడే జన్మించుట పెరుగుట, జీవించుట, మరణించుట, జరుగుతుంది. ఈ విధముగా బయటవారు ప్రవేశించుట జరుగదు. కనుక పరిమాణము చిన్నదిగానే ఉండును. కాని ఆధునిక సమాజములో రవాణా సౌకర్యములు భావ ప్రసరణలు అభివృద్ధి చెందటం వలన గ్రామ సముదాయములలో జనాభా అధికమై నగర సముదాయములుగా మార్పు చెందుచున్నవి.

**9.13.4. సాముదాయక భావన :** గ్రామీణ ప్రజలలో ముఖాముఖి సంబంధాలు ఒకరికొకరు తెలిసి ఉండుట భౌతిక సామీప్యతను కలిగి ఉండుట వలన సామాజిక సత్సంబంధాలను సంబంధాలను కలిగి ఉండి ఐక్య భావనను కలిగి ఉంటారు. వీరు ఉమ్మడి సాంప్రదాయాలు కట్టుబాట్టు సంస్కృతి కలిగి ఉంటారు. ఒక్కమాటలో చెప్పవలెనంటే వీరిలో సాముదాయక భావన అధికముగా ఉంటున్నది. నిర్మాణాత్మకంగానూ, ప్రాకార్యత్మకంగానూ, గ్రామమును ఒక యూనిట్‌గా చెప్పవచ్చును.

**9.13.5. ఇరుగు పొరుగు :** గ్రామీణ సముదాయము యొక్క మరియొక విశిష్టమైన లక్షణము ఇరుగుపొరుగు భావన. ముఖాముఖి పరిచయములు భౌతిక సామీప్యత. వలన గ్రామీణ సముదాయ ప్రజలు ఇరుగుపొరుగు వారి యొక్క కష్ట సుఖాలలో పాలుపంచుకొంటూ ఉంటారు. ఒకరికొకరు సహకరించుకొంటూ సంతృప్తికరమైన ఇరుగుపొరుగు సంబంధాలను కలిగి ఉంటారు.

**9.13.6. సమిష్టి కుటుంబ వ్యవస్థ :** సమిష్టి కుటుంబ వ్యవస్థ నగర సముదాయములలో దాదాపుగా లేకపోయినప్పటికినీ గ్రామీణ సముదాయములలో ఈనాటికి తన పట్టును కలిగి ఉన్నది. ఇందుకు ముఖ్య కారణము (గ్రామీణ సముదాయము వ్యవసాయరంగంపై ఆధారపడి 'ఉండుటయే. వ్యవసాయ వృత్తులు కుటుంబ సభ్యుల మధ్య సహకారమును పెంపొందింపజేసి తద్వారా సమిష్టి కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నము కాకుండగా కాపాడగలుగుచున్నది. ఉదాహరణకు కుటుంబములోని పురుషులు పొలం పనులు, స్త్రీలు గృహ పనులు, మరియు కోతకోయు పనులు, పిల్లలు పశువులను మేపుట పశు%ళి%గ్రాసమును సమకూర్చుట మొదలగు పనులను చేస్తూ ఉంటారు.

**9.13.7. మతము యెడల విశ్వాసము :** గ్రామీణ సముదాయ (ప్రజలు వ్యవసాయమును ముఖ్యమైన వృత్తిగా కలిగి ఉండుట వలన ప్రకృతికి చాలా దగ్గరగా, ఒక విధముగా చెప్పవలెనంటే ప్రకృతిలో జీవిస్తూ ఉంటారు. కనుక వీరు ప్రకృతి శక్తుల యెడల భయము కలిగి ఉండి వాటిని పూజిస్తూ ఉంటారు.

**9.13.8. సాధారణ జీవితం :** గ్రామీణ సముదాయ ప్రజలలో మతము యెడల విశ్వాసము అధికముగా ఉండుట శ్రమతో జీవించుట సహకరించుకొనుట మొదలగు అంశముల ఆధారముగా నిజాయితీని కలిగి ఉండి నేరప్రవృత్తి లేకుండగా సాధారణ జీవితమును కలిగి ఉంటారు. (గ్రామీణ సముదోయ ప్రజలు విలువలు, ('ప్రామాణికతలు, సాంప్రదాయాలు, కట్టుబాట్టు మొదలగు వాటి పరముగా నియంత్రించబడుతూ ఉంటారు.

పై చెప్పుకున్న లక్షణములతోపాటుగా గ్రామీణ సముదాయములో మరికొన్ని లక్షణాలను కూడ చూడవచ్చును. అవి :1) స్వయం సంవృద్ధిని కలిగి ఉండుట, 2) శాంతి సమాధానము కలిగి ఉండుట, 3) సనాతన పరాయణత్వము, 4) పేదరికము మరియు నిరక్షరాస్యత, 5) స్వయం పరిపాలన విధానము.

గ్రామీణ సముదాయానికి పైన చెప్పిన లక్షణాలు - నేటి ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానము అభివృద్ధి చెందుట వలన రవాణా సౌకర్యములు, భావ (ప్రసరణలు అభివృద్ధి చెందుట వలన - మార్పులకు గురి అవుతుంది.

**9.13.9. నగర సముదాయము :** నగర సముదాయాలను గుర్తించుటలో ఏకాభిప్రాయము లేదు. సాధారణంగా పెద్ద పరిమాణం కలిగి ఉండి సాంఘిక వైధర్య్వత కలిగివున్న జన నివాసాలను నగర సముదాయంగా గుర్తించటం జరిగింది. ఏది ఏమైనప్పటికి ఒక సముదాయం గ్రామ సముదాయమా లేక నగర సముధాయమా అని నిర్ధారించుటకు జనాభా సంఖ్యపై ఆధారపడటం జరిగింది. కాని జనాభాసంఖ్య నిర్ణయం వివిధ దేశాలలో వివిధ రకములుగా ఉంది. ఉదాహరణకు ఫ్రాన్స్ దేశంలో 2,000 జపాన్ దేశములో 30,000 కంటే జనాభా అధికముగా ఉంటె సముదాయాలను నగర సముదాయాలుగా గుర్తించారు. భారత సమాజములో నగర సముదాయాలను నిర్ణయించటానికి ఈ క్రింది ప్రామాణాలను తీసుకొన్నారు. అవి :

1) మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటి, నోటిఫైడ్ ఏరియా, కంటోన్‌మెంట్ పాలన (క్రింద వున్న ప్రదేశాలు.

2) జనసాంద్రత ఒక నిర్లీత ప్రదేశములో చదరపు మైలుకు 1,000 కంటే అధీకముగా ఉన్నప్పుడు.

3) ఒక నిర్లీత ప్రదేశంలో మొత్తం జనాభా 5,000 కంటే అధికంగా ఉన్నప్పుడు, ?

4) ఒక నిర్లీత ప్రదేశములోని మొత్తం జనాభాలో 75% కంటె అధికంగా వ్యవసాయ రంగంమీద ఆధారపడి ఉన్నప్పుడు.

5) ఒక నిక్షీత ప్రదేశానికి నగర లక్షణాలు ఉన్నవని సెన్సెస్ కమీషన్ తృప్తి చెందినప్పుడు.

## 9.14 నగర సముదాయము వర్గీకరణ లక్షణాలు :

నగర సముదాయము ఈ క్రింది లక్షణాలు కలిగి ఉన్నవి. అవి :

**9.14.1. పెద్ద పరిమాణము :** నగర భౌగోళిక ప్రాంతము ఇతర (ప్రాంతాలలో రవాణా సౌకర్యములు ద్వారా కలుపబడి ఉంటుంది. కాబట్టి నిరంతరము క్రొత్త వ్యక్తులు నగరాలకు వచ్చి స్థిరపడుతూ ఉంటారు. ఫలితంగా నగర సముదాయము విస్తరించె లక్షణాన్ని కలిగి ఉంటుంది.

**9.14.2 వైధర్మ్యత :** గిరిజన సముదాయంలో, గ్రామీణ సముదాయంలో ఉమ్మడి సాంప్రదాయ్యాలు, కట్టుబాట్టు, శ్రమ విభజన తీవ్రత ఉండదు. కనుక సాధార్యత (Similarity) కనుపిస్తుంది. కాని నగర సముదాయములోని వ్యక్తులలో విభిన్న సంస్కృతులు ఆలోచనలు, లక్ష్యాలు, సిద్ధాంతాలు చోటుచేసుకొని ఉంటాయి. కనుక వైధర శ్రైత కనుపిస్తుంది. ధనవంతులు, పారిశ్రామిక వేత్తలు, ఉన్నత ఉద్యోగస్తులు, చిన్న ఉద్యోగస్తులు, పెద్ద వ్యాపారస్తులు, చిన్న వ్యాపారస్తులు, శ్రామికులు, బిచ్చగాళ్లు ఉండి వివిధ వర్గాలుగా వర్గీకరింపబడి ఉంటారు. ఒక్కొక్క వర్గంవారు ఒక రకమైన జీవిత విధానం, లక్ష్యం, ఆలోచన కలిగిఉండి సాధార్మ్యత కనిపించదు.

**9.14.3. గతిశీలత :** గిరిజన సముదాయంలో, గ్రామీణ సముదాయంలో కనుపించకుండా నగర సముదాయంలో కనిపించె మరియొక లక్షణము గతిశీలత. నగర సముదాయ ప్రజలు అవకాశమును బట్టి మంచి ప్రదేశాలకు, వృత్తులకు అవసరమైతే, మరొక నగరానికి మారుతూ గతిశీలత పొందుతుంటారు.

**9.14.4. వ్యష్టికుటుంబము :** నగర సముదాయాలలో సమిష్టి కుటుంబ వ్యవస్థను కొనసాగించుట సాధ్యంకాదు. ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యాబివివాహంకాగానే తమ కుటుంబాల నుండి వేరయపోయి వ్యష్టి కుటుంబాలను ఏర్పాటుచేస్తూ ఉంటారు. కుటుంబము, కుటుంబ సభ్యులపై (గ్రామ సముదాయములోవలె పటిష్టమైన నియంత్రణ శక్తిని కలిగి ఉండదు.

**9.14.5. గేణ సంబంధాలు :** నగర సముదాయ పరిమాణం పెద్దదిగా ఉండటం వలన ముఖాముఖి సంబంధాలుగాని ఒకరికొకరు భౌతిక సామీప్యతనూ గాని కలిగి ఉండక వ్యక్తుల మధ్య సంబంధాలు పరోక్షంగా ఉంటాయి. అనగా గేణ సంబంధాలను నగర సముదాయ ప్రజలు కలిగి ఉంటారు.

**9.14.6. గేణ నియంత్రణ :** నగర సముదాయము యొక్క పరిమాణం పెద్దదిగా ఉండుట, వ్యక్తులు గేణ సంబంధాలను కలిగి ఉండుట వలన ప్రాథమిక నియంత్రణ సాధ్యపడదు. అనగా ప్రామాణికతలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు ప్రజలను వారి ప్రవర్తనలను నియంత్రించగల శక్తిని కలిగి ఉండవు. నగర సముదాయ ప్రజలు ప్రత్యేక వ్యక్తిత్వమును కలిగి ఉంటారు. అందువలన నగర సముదాయ ప్రజలపై పోలీసు, చట్టము, కోర్టులు, ప్రభుత్వము మొదలైన సామాజిక నియంత్రణ సాధనముల ద్వారా. మాత్రమే నియంత్రణ జరుగుతుంటుంది. ఈ విధముగా నగర సముదాయములో వ్యక్తుల (ప్రవర్తనలు, చర్యలు, గేణ నియంత్రణ ద్వారా నియంత్రించబడుతూ ఉంటాయి.

**9.14.7. లౌకికత్వ భావన :** నగర సముదాయాలలో వివిధ మతాలు, భాషలు, ప్రాంతాలు, జాతులు, సంస్కృతులకు చెందిన ప్రజలు నివశిస్తూ ఉంటారు కనుక, ఆచార సాంప్రదాయాల పరంగా లౌకిక దృక్పథమును కలిగి ఉంటారు. ఆచార సాం'ప్రదాయాలకంటే శచికి, శుభ్రతకు, ఆరోగ్యానికి వీరు ప్రాధాన్యతను ఇస్తారు.

**9.14.8. శ్రమ విభజన ప్రత్యేక నైపుణ్యతలు :** నగర సముదయాలలో సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా ఉంటుంది. అనగా పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, ఖార్కానాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రేటురంగ కార్యాలయాలు ఉండుటవలన వివిధ రకములైన (శ్రమవిభజన దానికి సంబంధించి ప్రత్యేక నైపుణ్యతల ఆవశ్యకత ఎక్కువగా ఉంటుంది. ప్రత్యేక నైపుణ్యతల లోపము వలననే నగర సముదాయములలో నిరుద్యోగ సమస్య ఏర్పడుచున్నది.

**9.14.9. సామాజిక సమస్యలు - నేరస్వభానము :** పెద్ద పరిమాణము నిరంతరము పెరిగె జనాభా, ఆచార సాంప్రదాయాలకు గౌరవము లేకపోవుట వలన నగర సముదాయాలలో అనేక సామాజిక సమస్యలు ఉత్పన్నమవుతూ ఉంటాయి. ఉదాహరణకు గృహ సమస్య, నిరుద్యోగ సమస్య, బిక్షుక సమస్య, పేదరికము, అశాంతి మొదలయినవి, నగర సముదాయాలలో ప్రాథమిక నియంత్రణాశక్తి బలహీనంగా ఉండుటవలన, గేణ నియంత్రణా శక్తి ద్వారా మాత్రమే వ్యక్తులను నియంత్రించవలసి వచ్చుట వలన నేరములు నేర ప్రవృత్తి నగర సముదాయ ప్రజలలో ఎక్కువగా ఉంటుంది. తద్వారా నగర సముదాయాలలో, గ్రామీణ సముదాయములో ఉండే శాంతి ఉండదు. హింస, దౌర్జన్యము అధికముగా ఉంటుంది.

**9.14.10 ఇతర లక్షణములు :** పై లక్షణములతోపాటు నగర సముదాయాలలో వ్యక్తులు వ్యక్తిత్వమునకే ప్రాధాన్యమును ఇచ్చుట, వ్యక్తి శ్రేయస్సు కొరకే ప్రతివ్యక్తి పాటుపడుట, యాంత్రిక కృత్రిమ జీవన విధానమునకు అలవాటు పడుట, వేగముతో కూడిన జీవన విధానమును కలిగి ఉండుట, మొదలగు లక్షణములను కలిగి ఉంటారు.

## 9.15 సారాంశము

పూర్వకాలంలో సముదాయాలు వీలైనంతవరకు స్వయం సమృద్ధిని కలిగిఉండేవి. కాని నేటి సముదాయాలు పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నవి. సహజంగా సముదాయాలు ప్రారంభదశలో సరళంగా ఉండి కాలక్రమేణా అభివృద్ధి చెంది సంక్షిష్టం అవుతాయి. గిరిజన సమూహాలు ఈనాడు సభ్య నాగరికతా సమాజంలో కలిసిపోవుచున్నవి. అదే విధముగా గ్రామీణ సముదాయాలు కాల క్రమేణా నగర సముదాయాలుగా మారుచున్నవి.

## 9.16 పారిభాషిక పదములు :

1. సముదాయము : Community
2. స్థిర భౌగోళిక ప్రాంతము : Definite Common Territory
3. వ్యవస్థాపన : Organisation
4. మేము లేక మనము అన్న భావన : Feeling of oneness
5. సముదాయక భావన : Community Sentiment
6. సాధార్మ్యత : Similarity
7. ఏకసారూప్యత : Likeness
8. ఇరుగు పొరుగు : Neighbour - hood
9. గిరిజన సముదాయము : Tribal Community
10. గ్రామీణ సముదాయము : Rural Community
11. నగర సముదాయము : Urban Community
12. అంతర్ వివాహ సమూహము : Endogamous Group
13. సమిష్టి కుటుంబ వ్యవస్థ : Joint Family System
14. సాధారణ జీవితం : Simple Life
15. స్వయం సంవృద్ధి : Self Sufficient
16. సనాతన పరాయణత్వము : Conservatism
17. స్వయం పరిపాలన : Local - Self - Government
18. గతిశీలత : Mobility
19. వ్యష్టి కుటుంబము : Nuclear Family
20. గేణ సంబంధాలు : Secondary Relations

21. ప్రాథమిక సంబంధాలు : Primary Relations

22. గేణ నియంత్రణ : Secondary Control

23. ప్రాథమిక నియంత్రణ : Primary Control

24. లౌకికత్వము : Secularism

25. శ్రమ విభజన : Division of Labour

26. ప్రత్యేక నైపుణ్యతలు : Specialised Skilss

**ప్రశ్నలు :**

1. సముదాయమును నిర్వచించి లక్షణములను గురించి వ్రాయుము.

2. సముదాయములను వర్గీకరించి వాటి లక్షణాలను వివరింపుము.

3. ఈ క్రింది ప్రశ్నలకు సంగ్రహముగా సమాధానములు వ్రాయుము 10 మార్కులు

   ఎ. గిరిజన సముదాయము బి. గ్రామీణ సముదాయము, సి. నగర సముదాయము.

## అనువంశికత (వారసత్వము) - సామాజిక వాతావరణం వ్యక్తిపై వాటి ప్రభావము

## (HEREDITY AND ENVIRONMENT - ITS INFLUENCE ON INDIVIDUAL)

**9.17** లక్ష్యం

**9.18** అనువంశికత - అర్ధవివరణ

**9.19** పరిసరాలు - అర్ధవివరణ

**9.20** అనువంశికత ఆధారంగాజాతుల వర్గీకరణ

**9.21** వారసత్వము జైవిక సిద్ధాంతాలు.

**9.22** అనువంశికతా లక్షణాలు

**9.23** సంస్కృతిపై వారసత్వము .యొక్యపాత్ర

**9.24** చారసత్వము - ప్రజ్ఞ మల

**9.25** కుటుంబాల పరిశీలన, అమవంశికత.

**9.26** నియంత్రిత పరిశీలన .

**9.27** పరిసరము - అర్ధవివరణ - నిర్వచనాలు

**9.28** పరిపరము వర్గీకరణ

**9.29** సామాజిక పరిసరము - సామాజిక వారసత్వ,

**9.30** వారతస్వము - పరిసరము వాటి ప్రాముఖ్యత

**9.31** సంస్కృతిపై పరిపరాల పాత్ర,

**9.32** అనువంశికత పరిసరాల సమ్మేళన ప్రభావము

**9.33** సారాంశము

### 9.17 లక్ష్యం

పర్సనాలిటీ అనే పదం 'పర్సొన'.అనే లాటిన్ పదం నుండి వచ్చింది. రానురాను లాటిన్ భాషలో పర్సాన్అనే.పదం నుంచి పర్సనిబీ లిటీ అనే ఇంగ్లీషు మాట వ్యవహారంలోకి వచ్చింది. దీనినే తెలుగులో మూర్తిమత్వము అంటారు. 'మూర్తి' అనగా ఆకారము 'తత్వము' అనగా మానసిక స్థితి లేక ఆలోచనలు, విజ్ఞానము, ప్రజ్ఞ మొదలగునవి. ఈ రెండు కలిసినట్టయితే దాన్సిని మూర్తిమత్వము అని అందురు. శారీరక, మానసిక లక్షణముల సమగ్రరూపమే మూర్తిమత్వము అని అందురు.

కింబాల్ నిర్వచనము ప్రకారం "సోమాజిక' సహభాగిత దృష్ట్యా మనిషి వ్యవస్థీకరించుకున్న భావాలు, ప్రతిబింబాలు, దృక్పధాలు వీటి మొత్తమే మూర్తి-మత్వము''. మానవుని వర్తనా విధానము, శీలంబీ విజ్ఞానం, ప్రత్యేక నైపుణ్యాలు, వైఖరులు, ఆశయాలు మొదలగు వాని యొక్క సంపూర్ణ సమ్మేళనమే అతడి మూర్తిమత్వము అని నిర్వచించవచ్చు. పరిసరాలతో సర్దుబోటు చేసుకోవడాన్ని నిర్ణయించే వ్యక్తి యొక్క అలవాట్లు, ఆలోచనలు, లక్షణాలు మూర్తిమత్వమని ఆల్‌పోర్టు అభిప్రాయం. రాబర్ట్ ఉడ్‌వర్త్ Robert S. Woodworth నిర్వచనము ప్రకారం మూర్తిమత్వము జక వ్యక్తి ప్రవర్తనలోని మొత్తం గుణాలను తెలియజేస్తుంది.

మానవుని ప్రవర్తన ఫిరంతరం మారుతుంటుంది. ఒక్కొక్క విధముగా వ్యక్తే ప్రవర్తించడం జరుగుతుంది. వ్యక్తి ప్రవర్తించడం జరుగుతుంది. వ్యక్తి ప్రవర్తనను, అతని మూర్తిమత్వ లక్షణాంశములను అవగాహన చేసుకొనవలెనంటే అతని వారసత్వాన్ని పరిసరాలను అవగాహన చేసుకొనవలెను. వ్యక్తి సరిఅయిన, సమగ్రమైన అభివృద్ధికి, అతనిలో శారీరక మానసిక లక్షణాల లోపాల కారణము. ఆ వ్యక్తి యొక్క వారసత్వము, పరిసరాలు, వ్యక్తిపైనే కాకుండా సమాజం పైన కూడా ఎక్కువగా ప్రభావాన్ని కలిగిస్తాయి. సమాజంపైన అనగా ముఖ్యముగా సంస్కృతిపై కూడా వారసత్వము పరిసరాలు ప్రభావము ఎక్కువగా కలదు.

### 9.18. అనువంశికత - అర్థ వివరణ (Meaning of Heridity)

వంశపారంపర్యంగా తల్లిదండ్రుల, తత ముత్తాతల అమ్మమ్మ నాయనమ్మల, వారి పూర్వీకుల నుంచి సంతానానికి సంక్రమించే జైవిక లేదా మానసిక లక్షనాలను అనువంశికత లేదా వారసత్వము అని అందురు. వ్యక్తులలో, సమూహాలలో కనపడే భిన్నతకు ముఖ్యంగా వారసత్వము కారణమని చెప్పుకుంటాము. మానవులలో వారి సమాజాలలో ఉండే భిన్నతలను వివరించడానికి వారసత్వము ప్రభలమైన నిర్ణేత అని భావిస్తాము. మరియు ఆరోగ్యము ప్రజ్ఞ వంటి గుణాలు వారసత్వము మీదే ఆధారపడతాయి.

### 9.19. పరిసరాలు అర్థ వివరణ (Meaning of Environment)

ఒక ప్రాణి చుట్టూ ఆవరించి ఉండేదంతా పరిసరమని చెప్పవచ్చు. పరిసమంటే కేవలం బయట ప్రపంచమని గాని, చుట్టు ఆవరించి ఉన్న వస్తు సముదాయమని గాని భావించకూడదు. ఒక జీవి పుట్టి పెరిగిన పరిసరాల ఫలితంగానే దాని నిర్మాణం గాని, గుణ గణాలు గాని రూపొందుతాయి. జీవి శక్తి సామర్థ్యాలు, స్వభావాలు అవి పెరిగే పరిసరాల మీద ఆధారపడి ఉంటాయి. అంతేగాక ఆచారాలు, నమ్మకాలు, నైతిక విలువలు మొదలైన సాంఘిక గుణాలు పరిసరాల మీద ఆధారపడి ఉన్నాయని భావిస్తాము. మానవులు ఒక పరిసరం నుంచి మరొక పరిసరానికి, అవసరాన్ని బట్టి మారగలరు. అయినప్పటికీ వారు పరిసరాలకి అతీతులుగాను, పరిసరం నుండి వేరు గాను జీవించలేరు. మానవ జీవితాన్ని పరిసరం చిత్రాతిచిత్రంగా మారుస్తుంది. ఉదా :- ఉత్తర హిందూస్థానం వారికి, దక్షిణ హిందూస్థానం వారికి సాంగికాచార వ్యవహారాలలో భిన్నత్వం గోచరిస్తుంది. పర్వత ప్రాంతాలలో నివసించే వారి కంటే తీర ప్రాంతాలలో నివసించే వారి ఆలోచనానుభూతులు వేరుగా ఉంటాయి.

### 9.20 అనువంశికత ఆధారంగా జాతుల వర్గీకరణ

మానవులంతా ఒక జాతికి చెందిన వారే. కానీ శారీరక లక్షణాలను బట్టి మానవ శాస్త్రజ్ఞులు మానవులను మూడు రకాలుగా జాతులుగా విభజించినారు. 1. కాకాసాయిడ్ లేదా శ్వేతవర్ణజాతివారు. 2. మంగోలాయిడ్ లేదా పసుపువర్ణ జాతి వారు. 3. నిగ్రోయిడ్ లేదా నలుపు వర్ణ జాతి వారు.

**9.20.1. కాకపాయిడ్ జాతి :** ఈ జాతి వారి ఛాయ తెలుపు నుంచి గోధమ రంగు వరకు ఉంటుంది. కొంచెం వెంట్రుకలు మృదువుగా వుండి నిటారుగా గాని, ఉంగరాలుగా గాని ఉంటాయి. కంటి పాపలు నీలంగా గాని, గోధమ రంగుగాని ఉంటాయి. నాసిక ఎత్తుగాను, సన్నగాను ఉంటుంది. ముఖం వంకర లేక తీర్చిదిద్దినట్లు ఉంటుంది,.. శరీరం మీద రోమాలు పలుచగా పెరిగి వుంటాయి. శిరస్సు పొడుగుగా కొంచెం విశాలంగా వుంటుంది. ఈ జాతి వారిని మూడు ప్రధాన ఉపజాతులుగా విభజించారు. 1) నారిక్ 2) ఆల్‌ఫైన్ 3) మధ్యధర. ఈ జాతి లక్షణాలున్న ప్రజలు ఎక్కువగా యూరప్, ఉత్తర ఆఫ్రికా, పశ్చిమ ఆసియా, భారతదేశాలలో ఉన్నారు.

**9.20.2. మంగోలాయిడ్ జాతి :** ఈ జాతి వారి చర్మం పసిమిరంగు లేదా కొంచెం గోధమ ఛాలోనపు ఉండి, కేశాలు మృదువుగా, నిటారుగా ఉంటాయి. శరీరం మీద రోమాలు పలుచగా వుంటాయి. రెప్పలు కలిసే చోట, చర్మం ముడతలు పడి వుండటం ఈ జాతి లక్షణాలు శిరస్సు ఆమాన్యంగా గుండ్రంగా వుంటుంది. చెక్కిలి ఎముకలు ఎత్తుగా ఉంటాయి. ముఖం దాదాపు చదునుగా వుంటుంది. నానిక పొట్టిగా వుండి చప్పిడిగా కనకపడుతుంది. ఈ జాతి వారు ఎక్కువగా మంగోలియా, మంచూరియా, చైనా, కొరియా, జపాన్ మొదలైన దేశాలలో కనిపిస్తారు.

**9.20.3. నీగ్రోయిడ్ జాతి :** ఈ జాతి ప్రజలు శరీరచ్ఛాయ ముదురు గోధుమ వన్నె మొదలుకొని నలుపురంగు వరకు వేరు వేరు ఛాయలలో ఉంటుంది. వారి శిరోజాలు మెలికలు తిరిగి ఉన్ని మోస్తరుగా మొత్తగా, నల్లగా ఉంటాయి. శరీరం పైన రోమాలు పరిమితంగా పెరుగుతాయి. ముక్కు చదునై వెడల్పుగా ఉంటుంది. కళ్ళు నల్లగా ఉన్నా కళ్లలో తెల్లని భాగం పసుపు పచ్చగా ఉన్నట్లనిపిస్తుంది. నోరు పెద్దది. పెదవులు పైకి తిరిగి ఉంటాయి. ఈ జాతి వారు ఎక్కువగా దక్షిణ ఆఫ్రికాలో నివసిస్తారు. బుష్మెన్లు, హాటెన్టాట్లు ఈ జాతికి చెందినవారే.

## 9.21. వారసత్వము - జైవిక సిద్ధాంతాలు :

వారసత్వమంటే జైవికంగా, మానసికంగా తల్లిదండ్రుల నుంచి సంతానానికి సంక్రమించే కొన్ని లక్షణాలు. స్త్రీ - పురుషుల కలయిక జరిగినప్పుడు స్త్రీ గర్భంలో అండకణంతో, శుక్రకణం (Sperm) కలిసినప్పుడు సంయుక్త భాజనం మైటాసిస్ అనే కణ విబజన చెందుతుంది. ఈ విధంగా ఏర్పడిన ప్రతి కణంలోనూ **24** జత క్రోమోజోమ్లు ఉంటాయి. ప్రతి జతలోనూ ఒకటి తల్లికి సంబంధించింది. రెండోది తండ్రికి సంబంధించింది అయి ఉంటుంది. గుణకారం ప్రకారం కణ విబజన చెంది. కోటానుకోట్లుగా విబజితమవుతుంది. కొన్ని కొన్ని కణసముదాయాలు ఒక్కొక్క అవయవంగా ఏర్పడి, పూర్తి తొమ్మిది నెలల తరువాత తల్లి గర్భం నుండి బయటకు రావటం జరగుతుంది. అంటే పుట్టే సంతానంలో తల్లి వంశం నుండి సగం, తండ్రి వంశం నుండి సగం లక్షనాలు వస్తాయి. ఈ క్రోమోజోమ్స్లో జీన్స్ అనే పదార్థం ఉంటుంది. ఈ జీన్స్ తల్లిదండ్రుల నుంచీ, వారి వంశాల నుంచి వ్యక్తికి కొన్ని శారీరక, మానసిక లక్షణాల్ని సంక్రమింపజేస్తూ ఉంటాయి. వీటినే అనువంశికత లక్షనాలు అని అంటారు. అనువంశికత ద్వారా వ్యక్తి శరీరం భౌతిక క్షనాలు, అంటే పొడవు, పొట్ట, లావు, సన్నం మొదలైన లక్షణాలు శరీరం రంగుని, తలవెంట్రుకల స్వరూపాన్ని కనుగుడ్ల రంగునీ, విజ్ఞానం, ప్రజ్ఞ మొదలైన అంశాల్ని వంశపారంపర్యంగా సంక్రమింపజేసుకుంటూ ఉంటాడు. ఈ లక్షణాలన్ని జీన్స్ ద్వారా సంభవిస్తాయి.

**9.21.1. కవలపిల్లలు** (Twins) : కొందరూ కవల పిల్లల్లను కనడం, జరుగుతుంది. అవి రెండు రకాలు. **1)** సాధారణ కవలలు **(2)** వీకరూప కవలలు

రెండు కానీ అంతకన్నా ఎక్కువ మంది కానీ పిల్లలు పెరుగలేరు. వీరు పూర్తిగా ఒకరినొకరు పోలి ఉండరు. ఒక్కక్కప్పుడు కవల పిల్లల్లో ఆడా, మగా తేడాలు కూడా ఉంటాయి. ఇటువంటి కవల పిల్లల్ని మనం సాధారణంగా చూస్తూనే ఉంటాం. అయితే ఏకరూప కవలలు అపురూపమైన వారు. వీరు అసాధారణమైన వ్యక్తులు, ఇటువంటి కవలలు ఎప్పుడో కాని ఎక్కడో కాని పుట్టడం సంభవించదు. స్త్రీ పురుషుల కలయిక వల్ల సంయుక్తభీజనం ఏర్పడుతుంది తెలుసుకున్నాం. ఈ సంయుక్త భీజనం మొదట కణ విభజన జరగగానే రెండు కణాలుగా విడిపోతుంది. ఈ రెండు కణాల విడివిడిగా పెరిగితే ఏకరూప కవలలు పుడతారు. సంయుక్త భీజకణం నుండి ఇద్దరు పిల్లలు పుట్టడం వల్ల ఈ ఇద్దరి పిల్లలోనూ ఒకే రకమైన జీన్సు ఉంటాయి. అందువల్ల జన్మించే పిల్లలు ఇద్దరూ నూటికి నూరుపాళ్ళు ఒకే రకంగా ఉంటారు. వారిలో ఏ మాత్రం తేడాలుండవు. ఒకరినొకరు పూర్తిగా పోలిఉంటారు. వారిద్దరిలోనూ ఒకే రకమైన వంశపారంపర్య లక్షణాలుంటాయి. అంటే వారిద్దరి అనువంశికత ముమూర్తులా ఒక్కటే.

9.21.2. లింగబేదము : స్త్రీ పురుషుల కలయిక అనంతరం స్త్రీ విడుదల చేసే అండంలో 23 జతల క్రోమోజోములు ఉంటాయి. పురుష బీజకణంలో 22 ×× క్రోమోజోమ్స్. ఒక్క జత × 4 క్రోమోజోములుంటాయి. స్త్రీ అండంతో 23 ఉకోమోజోములు × గానే ఉంటాయి. పురుషుడు విడుదల చేసే 23వ క్రోమోజోమ్ 4 అయినప్పుడు స్త్రీ అండంలో ఉండే × తో కలిసి ×+4 అవుతుంద. ఆ జన్మించే శిశువు మగప్లివాడు అవుతాడు. పురుషుడు విడుదల చేసే 23 వ క్రోమోజోము × అయినప్పుడు స్త్రీ అండంలోని × తో కలసి ×+× ఏర్పడి ఆడశిశువు జన్మిస్తుంది.

## 9.22. అనువంశికతా లక్షణాలు : .

వారసత్వము అనునది తల్లిదండ్రుల తాతముత్తాతల జైవిక మరియు మానసిక లక్షణాలను సంక్రమింపచేస్తుంది. అంటే వ్యక్తి యొక్క భౌతిక లక్షణాలైన పొడుగు, పొట్టి, తెలుపు, నలుపు, స్తన్నము, లోవు అనేవి నిర్ణయంపబడతాయి. ముఖ్యముగా సమూహాలలో కనపడే భిన్నత్వమునకు వారసత్వమే కారణమని చెప్పవచ్చును. రెండవదైన, ఆరోగ్యము, ప్రజ్ఞాపాటవాలు కూడా వారసత్వ లక్షణాలే.

## 9.23. సంస్కృతిపై వారసత్వము యొక్క పాత్ర :

సంస్కృతి అనునది ప్రతి సమాజానికి, సముదాయానికి, సమూహానిక్తి వ్యక్తికి తప్పనిసరి అయినది. జనాభా పెరిగిన కొలది ప్రచార, ప్రయాణ సాథనాలు పెరుగుతున్న కొలది సంస్కృతి విస్తృతమవుతుంద్ర. సంస్కృతి అనునది ముఖ్యముగా ఒక తరం, నుండి ఇంకోతరానికి వారసత్వము రీత్యా సంక్రమిస్తుంది. వారసత్వ రీత్యా వర్పడే జనాభాకు 'సారఘికీకరణ ద్వారా సామాజిక వ్యక్తులుగా తయారు చేస్తుంది. సంస్కృతిలో ముఖ్యమైన సాంఘిక నియంత్రణను వారసత్విము కాపాడుతుంది. ప్రస్తుతం -వున్న సాంఘిక, అర్థిక, రాజకీయ, సాంకేతిక పరమైన విజ్ఞానము పూర్వం మన్న ముందు తరాలవారు సమీకరించిన విజ్ఞానాన్ని ఆధారంగా చేసుకొని మనము (ప్రస్తుతము' ఉన్న విజ్ఞానాన్ని ఏర్పరచుకొని ఉపయోగించుకోగల్లుతున్నాము. ఇది అంతయు వారసత్వము చలన సాధ్యపడగలదు.

## 9.24. వారసత్వము - ప్రజ్ఞ :

ఉన్నత సామాజిక స్థాయిలో వుండి ప్రజ్ఞావంతులైన వారి సంతానం ప్రధానంగా విశిష్టులైన వ్యక్తులై ఉంటారని కొన్ని రిశోధనల వల్ల తేలింది ఉదా : రాజకుంటుంబాలలో ఎక్కువమంది విశిష్ట వ్యక్తులుంటారు. అంతేకాక వృత్తిపరంగా కూడా ప్రజ్ఞ విబిన్న స్థాయిలలో ఉంటుందని కొన్ని అధ్యయనాల వల్ల తేలింది. ఉదా : ఉన్నత వృత్తి వర్గాలలో ఉన్న తల్లిదండ్రుల సంతానికికి ఒక భిన్నమైన జ్ఞ ఉంటుంది. ఒక రకంగా గుమాస్తాలు, నిపుణ వృత్తులలో ఉన్న వారిక సంతానానికి ప్రజ్ఞ ఒక రకంగా, శ్రామిక వర్గంలో ఉన్న వారి సంతానికి ప్రజ్ఞ ఒక రకంగా ఉంటుందని కొన్ని పరిశోధనల వల్ల తేలింది. ప్రజ్ఞా పాటవాలలో విశిష్టులుగా తయారు కావడానికి పూర్తిగా వారసత్వమే ప్రబలమైన కారకమని నిర్ణయించడానికి వీలులేదు. ఉదా : నీగ్రో, శ్వేత జాతుల వారిలో జరిపిన ప్రజ్ఞా పరీక్షల ఫలితాలను బట్టి వారసత్వానికి, పరసరాలకు ఉన్న ప్రభా

## 9.25. కుటంబాల పరిశీలన : అనువంశికత

అనువంశికతా ప్రభావాన్ని సమర్థించడానికి, అనేక అధ్యయనాలు జరిగాయి. వాటిలో ఒకటి జూక్ వంశం పైన, మరొకటి' ఎడ్వర్డ్ వంశం వారిపైనా జరిగింది. ఎడ్వర్డ్.వంశానికి చెందిన వారిని ఏ.ఇ. విన్‌షిప్ అధ్యయనం చేశాడు.

న్యూయార్క్ నగరంలో 1720 వ సంవత్సరంలో జన్మించిన జాక్ ఒకే వంశానికి చెందిన 1200 మందిని గుర్తించి, వారికి సంబంధించిన అనేక విషయాలను 1877 వ సంవత్సరంలో సేకరించి అధ్యయనం చేశోర్. వీరిలో 420 మంది వికలాంగులుగాను, రోగులు గానూబి "ఉన్నారు. 310 మంది తిరుగుబోతుల్లు, 130 మంది నేరస్థులు. ఈ నేరస్థులలో 7 మంది హంతకులుగానూ గుర్తించబడ్డారు. వీరిలో 300 మంది బలహీనత వల్ల మరణించారు. ఈ జాక్ వంశానికి చెందిన స్త్రీలలో సగానికి పైగా పడుపు వృత్తిలో తమ జీవినాన్ని కొనసాగించడం జరిగింది.

1900 సంవత్సరంలో గుర్తింధబడ్డ జొనాధన్ ఎడ్వర్డ్ వంశస్థుల గురించి తెలిసిన సమాచారాన్ని బట్టి ఈ వంశానికి చెందిన వారిలో కనీసం 295 మంది కాలేజీల్లోవదివి డిగ్రీలు పొందారు. 13 మంది వారు చదివిన కాలేజీలకు ప్రెసిడెంట్లుగా ఉన్నారు. ఈ వంశస్థులు చాలా మంది వివిధ వృత్తుల్లోనూ, వ్యాపార రంగంలోనూ ఎంతో నైపుణ్యాన్ని సంపాదించారు. ఈ వంశస్థులలో ఒకరు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వైస్ ప్రెసిడెంట్‌గా చేయడం కూడా జరిగింది. మిగతా వారిలో కూడా చాలా మంది గౌరవనీయమైన వృత్తులను చెపట్టి సమాజంలో హెూదా, ప్రతిష్ట పొందారు. ఈ రెండు అధ్యయనాలు మనిషిపైన అనువంశికత ప్రభావమే చాలా ఎక్కువగా ఉంటుందని తేలింది. ఒక్కొక్కప్పుడు తల్లిదండ్రులకుండే మంచి లక్షణాలు సంతానానికి సంక్రమించక వాటిస్థానే ఉ ండే చెడు లక్షణాలే సంక్రమించవచ్చు. అందువల్ల ఇద్దరు జాక్‌లుగాని, ఎడ్వర్డ్‌లు గాని ఒకరినొకరు పోలి ఉండరు.

## 9.26 నియంత్రిత పరిశీలన :

వారసత్వ ప్రభావాన్ని గురించి పైన చెప్పిన పరివోధనలన్నింటినీ అనియంత్రిత పరిశోధనలుగా చెప్పుకోవచ్చు. ఇందులో ఏ కారణాన్ని కూడా నిశ్చలంగా ఉంచి పరిశీలన జరపలేదు సమాజ శాస్త్రజ్ఞులు వారస్తవము, పరిసరము అన్ని వాటి పాత్రలను నిర్ణయించడానికి కొన్ని నియంత్రిత ప్రయోగాలను చేసేవారు. ఉదా : ఒకే వారసత్వాన్ని పంచుకున్న ఇద్దరు కవల పిల్లలను విభిన్న పరిసరాలలో పెంచి పరిసర ప్రధాన్యాన్ని ఆపాదించినారు. అందువల్ల వ్యక్తి ప్రవర్తన మీద వారసత్వ పరిసరాల ప్రభావాన్ని ఇదమిద్దంగా చెప్పలేదుము.

వారసత్వము, పరిసరము అన్న ఈ రెండింటి పరస్పర చర్యల పర్యవసానమే మానన ప్రవర్తన. ఈ రెండింటి పరస్పర చర్యలను విస్తరించి, ఒక కారకాన్ని విస్మరించడానికి వీలులేదు, ప్రతిస్థితిలోనూ రెండింటి ప్రభావమూ ఉంటుంది. ఒక ప్రత్యేకమైన స్థితిని కల్పించడంలో 'లెండూ కక్రియాత్మకంగా -పనిచేస్తాయి. అన్ని స్థితులలో పరిసరము వారసత్వము. ఒకే విధంగా. సంయోగాన్ని పొందలేవు. వారసత్వము, పరిపరము అనే ఈ రెండు: రకాలు భిన్నమైన విధాలుగా సంయోగం చెంది మూర్తిమత్వాన్ని రూపొందిస్తాయి.

## 9.27 పరిసరము - అర్థవివరణ నిర్వచనాలు (Environment) :

మానవుని చుట్టూ ఉండే మొత్తం పరిసరాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికి దాన్ని కొన్ని రకాలుగా విభజిచడం జరిగింది. కాని నిజానికి మనం అనుకొన్నట్టు . మానవుడు తన అనుభవంలో పరిసరాన్ని వేర్వేరుగా విభజించి చూడలేడు. ఉదా : నిర్జన ప్రాంతాన్ని ఆశ్రమించుకున్నప్పుడు లేదా ఇకాత్రదేశంలో నివసించడానికి ఇల్లు కట్టుకొన్నప్పుడు మానవుని భౌగోళిక పరిసరము. సామాజిక పరిసరంగా మారుతుంది. కాబట్టి ఆతసీ అనుభవంలో పరిసరంలో భౌతిక సమాజికాంశాలు అన్నీ కలిసి ఒకే పరిసరంగా ఉంటాయి.

మొత్తం పరిసరము అనే భావాన్ని మెకైవర్ వివరించినాడు. వ్యక్తి జీవితం మొత్తం పరిసరం నల్ల ప్రభావితమవుతుంది. ఇందులో అతడు భౌతిక సామాజికాంశాలను రెండింటిని వేరు పరచి చూపినాడు. పరిసరాలకు సరబంధించిన ఈ వర్గీకరణం స్థూలమైంది. కొందరు సహజ పరిసరము, కృత్రిమ పరిసరము, సామాజిక పరిసరము 'అనె మూడు పరిసరాలను ప్రస్తావించారు.

## 9.28 పరిసరము వర్గీకరణ :

సహజ, పరిసరము, కృత్రిమ పరిసరము కలసి మానవుని భౌతిక పరిసరమని చెప్పవచ్చు. మానవ నిర్మిత పరిసరాన్ని రెండు రకాలుగా విభజించినారు. అవి : 1) బాహ్యపరిసరము 2) అంతర పరిసరము.

**9.28.1. భౌగోళిక పరిసరము (Geographical Environment) :** మానవుని భౌతిక పరిసరంలో 'భౌగోళిక కారకాలు చేరి ఉన్నాయి. వ్యక్తుల లేదా సమూహాల ప్రవర్తనను నిర్ణయించడంలో భౌగోళిక పరిసరం విశిష్టమైన పాత్రను వహిస్తుంది. భౌగోళిక పరిసరానికి  సామాజిక పరిసరానికి ఉన్న సంబంధాన్ని వివరించడానికి సమాజ శాస్త్రంలో మాంటెస్కోనాటి నుండీ ప్రయత్నాలు జరుగుతూ వచ్చినాయి. ఈ విషయంలో లీస్లే, డెమొలిన్స్, 'బ్రూన్‌హెన్ వంటి ఫ్రెంచి రచయితలు చాలా పరిశోధనలు జరిపినాట్. భౌతిక నివాసానికీ, సామాజిక నివాసానికీ ఉన్న సంబంధాన్ని బట్టి రెండు వాదాలు ఏర్పడినాయి. అవి : ఆవరణవాదము, ప్రాంతీయ వాదము.

**ఆవరణ నాదము :** ఈ వాదాన్ని అనుసరించి సమాజ-శాస్త్రజ్ఞులు కొన్ని పరిశీలనలను చేశారు. మానవుల సామాజిక సాంస్కృతిక దృగిషయం మీద గ్రామీణ, నగర పరిసరాల 'ప్రభావాస్తాఫరిక్షీలించినారు.

**ప్రాంతీయ వాదము :** మానవుల, సామాజిక బీనవన్నమీద భౌతిక పరిసరాసికి ప్రభావం ఉంటుందన్న వాదనను జర్మనీ దేశం వాట్టెల్ అనే. శాస్త్రజ్ఞుడు మొట్టమొదట సారిగా ప్రారంభించారు. ఇంగ్లండు లో ఒకాల్. అమెరికాలో టర్ఫొల్ డ్ఫెటర్ హంటింటన్ అనే శాస్త్రవేత్తలు ఈ వాదాన్ని బలపరిచారు.

మార్చలేనివి, అనియంత్రిత కారకాలైన భూమి, ఉపరితలం, దాని భౌతిక లక్షణాలుబీ సహజవనరులైన నేల, నీరు, పర్వతాలు, పీఠభూములు, ఖనిజాలు, చెట్లు, జంతువులు, సముద్రపు ఆటుపోటులు, బుతువులు, వర్షము, గాలులు మొదలైన వాటిని మానవుడు తన విజ్ఞానాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి తన అవసరాలకు కమగుణంగా మార్చుకొంటున్నాడు, ఉదా : బుతువు క్రమాన్ని మార్చలేక పోయినప్పటికీ వాటినుంచి తనను రక్షించుకోగలుగుతున్నాడు. అలాగే పర్వతాల స్థానాన్ని మార్చలేకపోయినప్పటికీ వాటిని తొలిచి అందులో నుంచిరహదారుల ఏర్పరుస్తున్నాడు.

ఒక జాతికి ప్రత్యేకమైన లక్షణాలు ఏర్పడటానికి భౌగోళిక ప్రదేశము, వాతావరణము దోహదం చేస్తాయి. ఉదా: మధ్య ఆఫ్రికా ఉష్ణ మండలంలో ఉంది. ఉష్ణ వాతావరణం వల్ల అక్కడి ప్రజలు నల్లగా ఉన్నారు. అ దేశపు నాగరికత అక్కడి ప్రజలు సమకూర్చుకొన్నదే. కాబట్టి వాతావరణం మానవ శరీరం మీద సమాజం మీద తన ప్రభావాన్ని చూపిస్తుంది. శరీరం భౌగోళిక పరిసరాల ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. శరీరం భౌగోళిక పరిసరాల ప్రభావాన్ని బట్టి మార్పు చెందుతూ, ఆ వాతావరణానికి సర్దుబాటు చేసుకుంటుంది.

ఉదా : ఎస్కిమోల నాసిక రంధ్రాలు చాలా చిన్నవిగా ఉంటాయి.. అందువల్ల వారు చలిగాలి పీల్చినప్పుడు ఆ గాలి చర్మం ద్వారా లోనికి పోవడం వల్ల కొంత వెచ్చదనాన్ని అనుభవించడానికి వీలుగా ఉంటుంది.

మరికొందరి పరిశోధనలో జనాభా పెరుగుదలకు, వలసలకు భౌగోళిక స్థితిగతులు కొంతవరకు కారణం ఉందనితేలింది. నదీ ప్రాంతాల్లోను, సారవంతమైన పీఠభూములలోనూ జనసాంద్రత ఏర్పడి నగరాలు బయలుదేరి నాగరికత అభివృద్ధి చెందింది. నదుల మోస్తరుగానే సముద్ర తీరాలు కూడా నాగరికత స్థితిగతులను నిర్ణయిస్తాయి. నౌకాయానంలో ప్రత్యేకతను సంపాదించుకున్న బ్రిటిష్ వారి చరిత్ర ఈ విషయాన్ని స్పష్టం చేస్తుంది. వివిధ ప్రాంతాలలో నివసించే పారిలో ఉన్న భిన్నతలు కూడా భౌగోళికపరమైనవే. ఆర్థిక పరిస్థితులు కూడా భౌగోళిక పరమైనవే. ఉదా : ప్రజల నివాసము, రహదారులు, వ్యవసాయము, పశు సంపద. ప్రపంచంలోని గొప్ప నాగరికతలు లు సమశీతోష్ణ మండలంలోనే ఏర్పడ్డాయి.

**9.28.2 సాంకేతిక పరిసరము (Technological Environment)** : మానవ నాగరికతా పరిణామాన్ని పరిశీలిస్తే సమాజంలో మనిషి తాను సంపాదించుకున్న సాంకేతిక విజ్ఞానం యొక్క పాత్ర స్పష్టం అవుతుంది. తాను సంపాదించుకున్న విజ్ఞానం సహాయంతో కొన్ని ధాతువులను తీసుకుని మూలపరిసరాల నుంచి వాటిని వేరు చేసి పనిముట్లు యంత్రాలు మొదలైనవాటిని రూపొందించినారు. మానవులు. "ఇతర జంతువులవలె జైవికమైన అవసరాలను-తృప్తిపరచుకొని సంతృప్తి చెందలేదు. మానవ నాగరికతా పరిణామం "ఆహారం, గృహము, లైంగిక వాంఛ.వంటి ముఖ్యావసరాలను అధిగమిస్తూ సాగింది. ఆహారాన్వేషణ కొరకై మానవుడు సంక్లిష్ట పరిస్థితులు సంభవించిన కొద్దీ ఆతని సాంకేతిక నైపుణ్యమూ, భౌతిక సంస్కృతీ వృద్ధి పొందినాయి. నిప్పుచేయడం, ఇళ్ళు కట్టుకోవడం మొదలైనవి ప్రథమ దశలలో జరిగాయి. సాంకేతిక నైపుణ్యాన్ని అనుసరించి ప్రాచీన శిలాయుగమని, నవీన శిలాయుగమని, లోహయుగమని సంస్కృతిని మూడు దశలుగా పేర్కొన్నారు.

**9.28.3. జైవిక పరిసరము (Biological Environment) :** మానవుడు తనకు సన్నిహితాలైన ఏప్‌కంటే భిన్నమైన లక్షణాలను సముపార్జించుకోవడం వల్ల వేరుపడ్డాడు. ఇటీవల కాలం వరకు మానవుడు తానొక విశిష్ట సృష్టిని భావిస్తుండేవాడు. కొన్ని శాస్త్రీయమైన పరిశోధన వల్ల ఉన్నతస్థాయి జంతవులకు మానవునికీ పుట్టక సమానమని నిరూపించడం జరిగేంది. సహజవరణ ప్రక్రియ మరియు జన్యువులు మ్రార్చిడి కూడా జీవించటానికి ఎవరు అర్హులో నిర్ణయిస్తుంది. అందువలనే ప్రపంచంలో మానవులదరు వారివారి శారీరక లక్షణాలను కైనుసరించి వివిధ జాతుల క్రింద విడిపోయినారు.

## 9.29. సామాజిక పరిసరము - సామాజిక వారసత్వము :

భౌతిక పరిసరం మోస్తేరుగానే 'సావూజిక పరిసరం కూడా వ్యక్తికి సర్‌బరిధిరిచిన మొత్తిం'పరినరంలో ఒక భాగము. మానవుడు" తనకు సంక్రమించిన వారసత్వానికి జంతువ్వుల, వలె సంతృప్తి చెందక మరికొంత జతపరచగలుగు తున్నాడు. గ్రాహంవాలెస్ అనేవాడు సామాజిక వారసత్వాన్ని ఈ విధంగ్జానిర్వచించినాడు. ఒక తరం నుండి మరొక తరానికి మానవుడు వివిధ సమూహాలలో పాల్గొనడం చేత విద్య ద్వారా వచ్చే జ్ఞానాన్ని అభ్యాస్తాలను రూపొందించుకొన్న సాధనోపరికరణాలను కలిపి మొత్తంగా, సూచించడానికి "సామాజిక వారసత్వమన్న" పదాన్ని వాడినాడు.' సమాబంలో కళలుబీ సాధనాలు పురాణగాధలు, రీతి, రివాజులు మొదలైనవి ఒక తరం నుండి మరొక తరానికి సామాజికంగా సంక్రమిస్తాయి. వ్యక్తి వికాసానికి సామాజిక వారసత్వం మీద పూర్తిగా ఆధారపడినాడు. సామాజిక, వారసత్వం సహాయం లేకుండా వ్యక్తి జైవికమైన జీవిగా మనుగడ సాధించలేడు. అయితే సామాజిక వారసత్వాన్ని సమాజంలోని అన్ని అంశాలను ఏ ఒక్క పూర్తిగా సాధించలేడు. అందుచేత సామాజిక వారస, సమాజ సభ్యులంతా సమంగా సముపార్జించలేరు.

## 9.30 వారసత్వము, పరిసరము వాటి ప్రాముఖ్యత :

మానవుని ప్రవర్తనను వారసత్వము, పరిసరము అన్నవి రెండూ ప్రభావితం చేస్తాయి. అయితే ఈ రెండింటిలో ఏది ముఖ్యమైన, ప్రబలమైన కారకము అన్న ప్రశ్నసామాన్యంగా బయలుదేరుతుంది. ఈ విషయాలు ఒక నిర్ణయానికి వచ్చేముందు దీనిని గురించి జరిగిన కొన్ని పరిశోధనలను పరిశీలించడం ముఖ్యము. వారసత్వాన్ని ప్రబలమైన కారకంగా ప్రతిపాదించే వారిలో గాల్డన్ కారల్ పియర్‌సన్, మెక్‌డగాన్ జిబి. వాట్సన్ మొదలైనవారు ముఖ్యులు. వీరందరూ వారసత్వానికి ఎక్కువ ప్రాధాన్యతను ఆపాదించినారు. దీని ద్వారా విశిష్టమైన ప్రజ్ఞ ఉన్న తల్లిదండ్రులకు ప్రజ్ఞావంతులైన బిడ్డలు కలిగే అవకాశాలున్నాయని వివరించినాడు. కుటుంబాల పరిశీలన ద్వారా వారసత్వము ప్రముఖమైన పాత్ర పోషిస్తున్నదని చెప్పవచ్చును. ఉదా : జూక్స్, ఎడ్వర్డ్స్ కుటుంబాలు.

కార్ల్‌పియర్సన్ కూడా మానవ విభిన్నతలలో పరిసరం కంటే వారసత్వమే ప్రధానమైన పాత్ర వహిస్తుందన్న నిర్ణయానికి వచ్చినాడు. అతడు దీనికి నిదర్శనంగా ఒకే సముదాయంలో ఒకే పరిసరాలలో జీవించే జాతిలో పరిసరం కంటే వారసత్వమే ఏడు రెట్లు ప్రబలమైందని వివరించాడు. వీటినన్నింటిని నియంత్రిత పరిశీలనల ద్వారా నిరూపించారు.

## 9.31. సంస్కృతిపై పరిసరాల పాత్ర

నేటి ఆధునిక కాలంలో పరిసరాల ప్రభావం రోజురోజుకీ పెరుగుతున్నది. జె.బి. వాట్సన్ అనే శాస్త్రవేత్త వ్యక్తి పరివర్తనపై పరిసరాల ప్రభావాన్ని వివరిస్తూ 6 నెలల పిల్లవాడిని నాకిచ్చినట్లయితే 20 సం. తరువాత ఏ విధంగా కవాలంటే ఆ విధంగా తయారు చేస్తానని చెప్పి నిరూపించాడు. ఏ ప్రాంతలోనైతే సరి అయిన సహజ వనరులు లేదా భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా ఉంటాయో అక్కడ సంస్కృతి, నాగరికత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. పరిసరాలు మూడు రకాలు. భౌగోళిక, కృత్రిమ మరియు సామాజిక పరిసరాలు. అనగా వ్యక్తి చుట్టూ ఉన్న సమాజము, సంస్థలు, సమితులు, సాంఘికీకరణ, సంస్కృతీకరణము, సామాజిక మార్పు, సామాజిక నియంత్రణ మొదలైనవి. కనుక తప్పనిసరిగా సంస్కృతికి మధ్య సహజ సంబంధం ఉంటుంది

## 9.32. అనువంశికత పరిసరాల సమ్మేళన ప్రభావము : -

మనిషిపైన అనువంశికతా ప్రభావం ఎక్కువగా ఉంటుందా? పరిసర ప్రభావం ఎక్కువగా ఉంటుందా? అనే దానిపై ఎన్నో పరిశోధనలు జరిగాయి. యదార్థానికి ఒకే ధృవరాన్ని కలిగిన ఈ రెండు సిద్ధాంతాల్ని మనం వ్యతిరేకించాలి. ఎందుకంటే అనువంశికత, పరిసరాలు రెండూ విడదీయలేనివి.ఈ.రెండు అంశాల సమ్మిశ్రమ ఫలితమే మానవుని మూర్తి మత్వము. మానవ జీవితంలో ఏర్పడ్డ సరిఘటనలన్నీ ఈ రెండు అంశోలు ప్రభావము వల్ల ఏర్పడతాయి. మానవునికి శారీరకమైన అన్ని శక్తులూ అనువంశికత వల్ల ఏర్పడతాయి. ఈ శక్తులను ఎలా ఉపయోగించుకోవాలి, తమ వాంఛల్ని ఎలా నైరవేర్చుకోవాలీ అనే విషయాలు పరిసరాల మీద ఆధారపడి ఉంటాయి. మానవుడు పెద్దవాడౌతున్న కొద్దీ అతనిలో శారీరక, మానసిక శక్తులు అనువంశికత ద్వారా సం%ళి%క్రమిస్తూ ఉంటాయి. ఈ, శక్తియుక్తుల్ని ఉపయోగించుకోవం, తిరిగి వాటిని అభివృద్ధి పరచుకోవడం అనేవి ఒక వ్యక్తి నివసిస్తున్న పరిసరాలపైన ఆధారపడి ఉంటుంది.

ఈ శారీరక శక్తి యుక్తులను అభివృద్ధి పరచుకునే సవకాశాలు ఎక్కువగా ఉంటాయా లేదా తక్కువగా ఉంటాయా అనే విషయం ఆ వ్యక్తి నివసిస్తున్న -వరిసరాల మీద ఆధారపడి ఉంటుంది. ఒక ప్రత్యేక అనువంశికత %ళి%గల వ్యక్తులు పరిసరాలను ఎలా ఉపయోగించుకుంటున్నారు, పరిసరాలలో ఎటువంటి మార్పును తీసుకు వస్తున్నారు అనే విషయాలను అవగాహన చేసుకోవడం కాక దానితో పాటు ఒక ప్రత్యేక పరిసరం, ఒక ప్రత్యేకమైన అనువంశికత కలిగి యున్న వ్యక్తుల ప్రవర్తనలో ఎటువంటి మార్పులు తీసుకువస్తుంది, వారి మూర్తిమత్వ రూపకల్పన ఏ విధంగా తోడ్పడుతుంది అనే విషయాన్ని కూఢడ మనము దృష్టిలో పెట్టుకోవాలి.

## 9.33 సారాంశము :

యదార్థానికి వ్యక్తి మూర్తిమత్వము, అనువంశికత! పరిసరాల "ప్రభావముపై ఆధారపడి యుండును. కావున ఈ రెండు అంశాల ప్రభావము విడదీయరానిది. వీటి సమ్మేళన ఫలితముగ వ్యక్తి మూర్తిమత్వాన్ని పొందగలుగుతాడు. ఒక్కొక్కప్పుడు వ్యక్తి పరిసరాలకు బానిస అగుటయ్యే కాక వాటిని కూడ 'అదుపులో పెట్టగలుగును. తన అనువంశికత ప్రభావము- వలన పరిసరాలలో. మార్పులు. త్రీసుకువచ్చి సంస్కృతి, మూర్తిమత్వములో ప్రగతిని సాధిస్తాడు. అనువంశికత మానవునికి శారీరకంగా ఒక ప్రాణికి లభించే అన్ని లక్షణాలను కలుగజేయగా, ఈ ప్రాణి సామాజిక జీవిగా రూపొందటానికి పరిసరాలు దోహదం చేస్తాయి. అనువంశికత

లేకపోతే జీవము ఉండదు. అనువంశికతలో జన్మ ఎత్తిన వ్యక్తి పరిసరాల ప్రభావము. లేకపోతే మనిషిగా, సంఘజీవిగా మారడం అసంభవం. కావున దీనిని బట్టి మనకు 'తెలిసేది ఏమిటంటే, వ్యక్తిపై సర్వకాల సర్వావ్యవస్టలలోను అనువంశికత, పరిసరాల ప్రభావము ఉంటాయి. ఈ రెండు అంశాలు అవిభాజ్యాలు. ఆంటే విడదీయరానివి.

## ప్రశ్నలు

1. వారసత్వము లేక అను వంశికత అనగా నేమి? వ్యక్తిపై దాని ప్రభావాన్ని వివరించుము?
2. వ్యక్తిపై అనువంశికత - పరిసరాల ప్రభావమును వివరించుము ?
3 అనువంశిక మరియు పరిసరాల ప్రాముఖ్యతను వివరించుము ?
4. వ్యక్తి మూర్తిమత్వముపై అనువంశికత, వార్తసత్వాల ప్రభావమును వివరించుము ?
5. వివిధ రకాలైన పరిసరాలను విరించి వ్యక్తిపై వాటి ప్రభావమును వివరించుము ?
6. సంస్కృతిపై వారసత్వము పగిసరాల పాత్రను వివరించుము ?
7. వారసత్వముపై జైవిక సిద్ధాంతములను వ్రాయుము ?
8. అనువంశికత ఆధారంగా జాతులను వర్గీకరించుము ?

**పాఠం - 10**

# సామాజిక సమూహాలు - ప్రాథమిక గౌణ సమూహాలు

**(Social Groups - Primary & Secondary)**


**10.0** లక్ష్యం

**10.1** సమూహము - నిర్వచనము

**10.2** సమూహము - ముఖ్య లక్షణాలు

**10.3** సమూహోము - ప్రకార్యాలు

**10.4** సామాజిక సమూహాలు - వర్గీకరణ

**10.5** ప్రాథమిక గౌణ సమూహాలు - నిర్వచనాలు

**10.6** ప్రాథమిక సమూహాల లక్షణాలు

**10.7** ప్రాథమిక సమూహాలు - ప్రకార్యాలు

**10.8** గౌణ సమూహాలు - నిర్వచనాలు

**10.9** గౌణ సమూహాల లక్షణాలు

**10.10** అంతః సమూహము - బాహ్య సమూహము


## 10.0. లక్ష్యం :

ఈ పాఠంలో సమూహమంటె ఏమిటో వివరించి, సమూహాన్ని నిర్వచించి, లక్షణాలు మరియి వివిధ రకాల సమూహాల గురించి తెలుసుకోవటం. మానవ సమాజంలో సమూహము అంటే వ్యక్తుల కలయికగా చెప్పవచ్చు. సమాజశాస్త్రంలో సమూహము అనే భావనకు ఒక ప్రత్యేకమైన అర్థాన్నిస్తారు. సమూహము సామాజిక నిర్మితిలో ఒక విభాగము. సాధారణంగా సమూహము అంటే ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తుల కలయిక. అంతేగాక వారి మధ్య సామాజిక సంబంధాలు ఉన్నప్పుడే అది 'సమాజశా'స్త్ర రీత్యా సమూహము అని పిలువబడుతుంది. సామాజిక సంబంధాలు కలిగి ఉండటమే సమూహములో ముఖ్య అంశంగా పేర్కొనవచ్చు.

సమాజశాస్త్రంలో పరిశీలించవలసిన ముఖ్యమైన సామాజిక విభాగం ఈ సమూహము. ఈ సమూహం సామాజిక వ్యవస్థాపనలో ఎన్నో పనులను (ప్రకార్యాలను) నెరవేరుస్తూ ఉంటుంది. ప్రతి వ్యక్తి ఏదో ఒక విధంగా ఏదో ఒక సమూహంలో సభ్యునిగా ఉండి తీరవలసిందే. ఏదో ఒక సమూహానికి చెందకుండా ఉన్నట్టయితే అతనికి జీవనం కష్ట సాధ్యమవుతుంది. అంటే అతనికి మనుగడ సాధ్యపడదని చెప్పవచ్చు. సమూహాలు లేకపోతే వ్యక్తి ఎందుకూ పనికిరాడు. అందుకే సమాజానికి ముఖ్య విభాగము (Unit) సమూహమే గాని వ్యక్తిగాదు. అందుచేతనే సమాజశాస్త్రంలో వ్యక్తిని గాకుండ సమూహాన్ని గురించే ప్రముఖంగా లేదా ప్రధానంగా అధ్యయనం చేయటం జరుగుతుంది. అంటే సమాజ శాస్త్రంలో సమూహానికే ఎక్కువ ప్రాధాన్యం ఉన్నదని అర్థమవుతుంది.

మానవుడు సామాజిక జీవి అని అరిస్టాటిల్ ఏనాడో చెప్పాడు. మృగాలు, దేవుళ్ళు, మాత్రమే సమాజంతో సంబంధం లేకుండా ఉంటారని కూడ చెప్పాడు. మానవుడు సామాజిక జీవిగా, సమాజంలో పుట్టి, సమూహంతో సంబంధం కల్గి, సమూహంతో

పరస్పర చర్యలు కల్గి ఉండి తన మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసుకోగల్గుతాడు. వ్యక్తి రకరకాల సమూహాలతో పరిచయం, సంబంధం కల్గి ఉంటాడు. కుటుంబ సమూహము, స్నేహితుల సమూహము, ఇరుగు పొరుగువారు, నివాసము ఉండే స్థానిక ప్రదేశములో సమూహం ఈ విధంగా ఎన్నో సమూహాలతో పరిచయం కల్గి ఉంటాడు. అంటే సమాజము వివిధ రకాల సమూహాల సముదాయమే ఈ వివిధ సామాజిక సమూహాలు (లేదా విభేదాలు) సామాజిక నిర్మితిలో పరస్పర సంబంధాలతో పరస్పర చర్యలతో ఉండి సమాజ జీవితాన్ని పటిష్టంగా నడుపుతూ ఉంటాయి. అయితే సమూహాలు వాటి రూపాన్ని బట్టి పరిమాణాన్ని బట్టి, కాల పరిమితిని బట్టి, నిర్మితిని బట్టి, ప్రయోజనాన్ని, అవి చేసే ప్రకార్యాలను బట్టి వేర్వేరు రకాలుగా ఉంటాయని అర్థం చేసుకోవాలి.

## 10.1 సమూహము - నిర్వచనము :

A.W. Small అనే సామాజిక శాస్త్రవేత్త "సమూహం అంటే పరస్పర సంబంధాలను ఏర్పరచుకొనడానికి రూపొందించుకున్న వ్యక్తుల కలయిక'' అని నిర్వచించాడు. వ్యక్తుల కలయిక అని చెబుతూ, ఆ వ్యక్తుల మధ్య పరస్పర సంబంధాలుండి, ఆ సంబంధాలతో వారు ఐక్యతతో కలిసికట్టుగా పనిచేయటమే సమూహము అని వివరించాడు. పార్క్ మరియు బర్జెస్ అనే సమాజశా'స్త వేత్తలు, "సామాజిక సమూహం ఒక ఉమ్మడి లక్ష్యాన్ని గాని లేదా ధ్యేయాన్ని గాని కలిగి ఉండి చైతన్యంతోగాని, చైతన్య రహితంగా గాని ఒకే రీతిలో నిశ్చలమైన చర్యకు అర్హులైన వ్యక్తుల కలయిక'' అని నిర్వచించారు. "వ్యక్తుల ఉమ్మడి అభిరుచులే సామాజిక సమూహానికి మూలం'' అని ఎడ్వర్డ్ సావిర్ భావించాడు. సమూహానికి ఉమ్మడి అభిరుచి ఆధారమని చెబుతూ ఈ సాముదాయక అభిరుచి మాత్రమే సమూహాన్ని ఒక ఐక్యతతో కూడిన భాగంగా నడుపుతుందని అభిప్రాయపడినాడు. "క్రమశిక్షణ కల్గి వ్యవస్థీకృతమైన వ్యక్తుల కలయికను సమూహము'' అని శామ్యూల్ కోనిగ్ (Samuel Koenig) నిర్వచించాడు. స్థూలంగా చెప్పాలంటే, ఉమ్మడి లక్ష్యాల సాధనకు పరస్పర సంబంధాలు కలిగిఉన్న వ్యక్తుల కలయికనే సామాజిక సమూహంగా సమాజశా'స్త్ర వేత్తలు భావిస్తారు.

## 10.2 సమూహము - ముఖ్య లక్షణాలు :

**10.2.1 భావ ప్రసారము :** సమూహంలో సభ్యుల మధ్య ప్రత్యక్ష లేదా పరోక్షమైన భావ ప్రసారాలుండాలి. భావాలను భాషద్వారా గాని, సంకేతాల వల్లగాని వ్యక్తపరచవచ్చు. వ్యక్తుల మధ్య ఉన్న ఈ భావ ప్రసార లక్షణము సమూహ సభ్యులు తమ అనుభవాలను, భావాలను తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది. సమూహ లక్ష్యాలు, ప్రయోజనాలు సాధించటానికి, వ్యక్తుల మధ్య ఏవిధమైన సంబంధాలుండాలి అనే విషయం తెలుసుకోవటానికి భావ ప్రసారము చాలా అవసరము. భావప్రసారము వల్లనే సమూహం ఐక్యతను కల్గిఉంటుంది. సమూహ సభ్యుల మధ్య భావ ప్రసారము లోపించినప్పుడు సమూహ ఐక్యత మనుగడ మనం ఊహించవచ్చు.

**10.2.2 సహకారము :** సమూహ సభ్యుల మధ్య సహకారము వారి మధ్యగల సంబంధాలపైనే ఆధారపడి ఉంటుంది. సమూహ మనుగడకు సభ్యుల మధ్య సహకారము చాలా అవసరము. సహకారం లోపిస్తే సమూహము విచ్ఛిన్నమై పోతుంది. ఉదాహరణకు కుటుంబమనే ప్రాథమిక సమూహంలో సహకారము లోపించినట్టయితే అది చితికిపోతుంది. భార్యా భర్తల మధ్య సహకారం లోపించి, సంఘర్షణలకు దారి తీసి, విడాకుల రూపంలో కుటుంబం విచ్ఛిన్నమైపోతుంది. సహకారం ద్వారానే వివిధ సమూహాలు వాటి లక్ష్యాలను సాధించగలవు.

**10.2.3 ఉమ్మడి అభిరుచులు, లక్ష్యాలు :** సమూహానికి ఒకటి గాని అంతకన్న ఎక్కువ గాని ఉమ్మడి లక్ష్యాలు, అభిరుచులు ఉంటాయి. వాటి ద్వారానే సభ్యులు సన్నిహితులవుతారు. ప్రతి సమూహము దాని లక్ష్యాలను విపులంగా వ్యక్తులకు

తెలియపరిచినప్పుడే వ్యక్తులు వాటి సాధనకై కృషి చేయగలరు: ఉమ్మడి లక్ష్యాలున్నప్పుడు వ్యక్తులు ఎటువంటి త్యాగాలకైనా వెనుకాడరు. ఆటల జట్టు పోటీలో గెలుపొందవలననే లక్ష్యము కల్గి ఉండుట ద్వారానే వారు ఉమ్మడి భావనతో తమ లక్ష్యాన్ని సాధించగలరు. ఆ లక్ష్యమే పట్టుదలకు కార్యసాధనకు పురిగొల్పుతుంది. అదే సామాజిక ప్రగతికి నాంది. ఈ ఉమ్మడి అభిరుచులు, లక్ష్యాలు సమాజాన్ని, వ్యక్తులను, సమూహాలను ముందుకు నడిపిస్తాయి. ఆ సంబంధాలే అభివృద్ధికి తోడ్పడతాయి. ఐక్యతకు, సామాజిక ప్రగతికి దారితీసి ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచుతుంది.

**10.2.4 సజాతి చేతనత (Consciousness of kind) :** వ్యక్తి సమూహ అభిరుచులే తన అభిరుచులుగా వ్యక్తి భావిస్తాడు. తన అవసరాలకంటే సమూహ అవసరాలనే తీర్చటానికి వ్యక్తి ప్రాధాన్యాన్నిస్తాడు. ఈ విధమైన భావనను డర్క్‌హైమ్ (0641610) "సౌభ్రాతృత్వము'' అని, కూలె "మేము'' అని గిడ్డింగ్స్ "సజాతి చేతనత'' అని, సమలీర్ "స్వవర్గవాదం'' అని పేర్కొన్నారు.

**10.2.5. పరస్పర చర్యల నమూన :** సమూహ సభ్యుల మధ్య నియమ బద్ధమైన పరస్పర సంబంధాలు కలిగి ఉండటము ఒక లక్షణము వారి మధ్య జరిగే పరస్పర చర్యలు ఆమోదించబడిన లేదా అంగీకారమైన పద్ధతి ప్రకారము జరుగుతాయి. సమూహానికి చెందిన ప్రతి వ్యక్తి అంతస్తును పాత్రలను సభ్యులందరు గుర్తించటమే గాక వాటిని ఆమోదిస్తారు.

**10.2.6. సమూహ సభ్యుల మధ్య చైతన్యవంతమైన ఐక్యత :** సమూహములోని సభ్యులు ఏ వయస్సుకు చెందినవారయినా కావచ్చు. లింగబేధము ఉండవచ్చు. అంటే సభ్యులు స్త్రీలు కావచ్చు లేదా పురుషులు కావచ్చు. ఏ మతానికైనా, ఏ జాతికైనా, ఏ ఆదాయ వర్గానికైనా చెంది ఉండవచ్చు. కాని వారందరు ఒకే సమూహానికి చెందినవారు కావటం వల్ల అందరు ఐక్యముగాను చైతన్యంగాను ఉంటారు. ఈ ఐక్యతా ప్రకార్యమ్యు వల్ల వ్యక్తులు మంచి సంబంధాలు కల్గి ఉంటారు. సమూహములో ప్రతి వ్యక్తి సమూహ శ్రేయస్సు కొరకు పాటుపడుతూ ఉంటాడు. ఆ విధంగా ఘన సమూహము, పర సమూహము అనే భావన పొంది ఉ ంటారు.

**10.2.7 ఉమ్మడి మనస్తత్వము :** ఐక్యత, ఉమ, డి లక్ష్యాలు, అభిరుచులు వీటన్నిటిమూలంగా సమూహము ఒక విధమైన మనస్తత్వాన్ని పెంపొందించుకుంటుంది. సమూహ సభ్యులకు ఒకేవిధమైన ఆదర్శాలు, అలవాట్లు ఆచారాలు ఉంటాయి.

**10.2.8 వేరు చేసిన అస్తిత్వము :** ఒక సమూహములోని వ్యక్తులు వారి సమూహాన్ని ఒక వేరు చేసిన అస్థిత్వంగా గుర్తిస్తారు. ఇతర వ్యక్తులు, ఇతర సమూహాలు కూడా అదే సమూహాన్ని విడదీసిన లేదా వేరుచేసిన అస్థిత్వంగా గుర్తిస్తారు. ఇతర వ్యక్తులు, ఇతర సమూహాలు కూడా అదే సమూహాన్ని విడదీసిన లేదా వేరుచేసిన అస్థిత్వంగా చూస్తారు.

**10.2.9 సామాన్య అభిరుచి, లక్ష్యము :** సమూహంలోని సభ్యులు అభిరుచిని లక్ష్యాన్నిబట్టి ఏ సమూహంలో సభ్యత్వాన్ని పొందవలెనో లేదో నిర్ణయించుకొంటారు. ఈ అభిరుచి, లక్ష్యమే సభ్యులను దగ్గరకు చేర్చుతుంది. ఇదే సమూహానికి సమూహ సభ్యులకు విలువలను ప్రసాదిస్తుంది.

**10.2.10 వ్యక్తిగత ప్రమాణాలు :** ప్రతి సమూహము కొన్ని ప్రమాణాలను కల్గి ఉంటుంది. సభ్యుల ప్రవర్తన ఈ ప్రమాణాలకు కట్టుబడి ఉండవలెను. ఈ ప్రమాణాలు సభ్యులందరు కలిసి నిర్ణయించుకున్నవే. ఇవి వ్యక్తుల ప్రవర్తనకు క్రమములో ఉంచుతుంది. క్రమ పద్ధతిలో ముందుకు నడిపిస్తాయి. ఇవి రాతపూర్వకంగా వుండవచ్చు లేదా ఉండకపోవచ్చు. ఈ ప్రమాణాలు సభ్యుల బాధ్యతలను హక్కులను, పమలను సూచిస్తాయి.

**10.2.11 ప్రతి సభ్యునికి ఒక పాత్ర :** సమూహంలోని ప్రతి సభ్యునికి ఒక పాత్ర (1010 ఉంటుంది. ఈ ప్రమాణాలు ఏ వ్యక్తికి ఏ పాత్ర నిర్వహించాలో నిర్ణయిస్తాయి. అయితే వ్యక్తి తాను చేయవలసిన లేదా నిర్వహించవలసిన పాత్రను ప్రమాణాలకు లోబడి పోషించవలెను. పాత్రను బట్టి వ్యక్తికి అంతస్థు, హోదా, అధికారము లభిస్తాయి.

కాబట్టి సమూహ సభ్యుల మధ్య మనఃపూర్వకమైన సంబంధాలు, ఉమ్మడి అభిరుచులు, సామూహికంగా పాల్గొనటానికి అవసరమైన పరస్పర ప్రభావాలు ఎప్పుడు తగ్గిపోయి రూపుమాసిపోతాయో అప్పుడు అది సమూహమని పించుకోదు. ఉదాహరణకు బంధుత్వము ఒక సమూహము. కాని బంధుత్వములోని సభ్యులు విడిపోయి, దూర ప్రాంతాలకు పోయి, బంధుత్వాలు తెగతెంపులై సంబంధాలు తెగిపోయినప్పుడు అది సామూహికతను కోల్పోయినట్లు భావించవలెను.

## 10.3 సమూహము కార్యాలు :

మానవుడు సామాజిక జీవి. సమూహము లేనిదే వ్యక్తి జీవించలేడు. ప్రతి వ్యక్తి ఏదో ఒక సమూహములో. సభ్యుడిగా ఉండి తీరవలసినదే. సమూహానికి చెందని వ్యక్తి మానవుడు కాక జంతువో లేక దేవుడో అయి ఉంటాడని గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ పేర్కొన్నాడు. సమూహం ద్వారానే వ్యక్తి భాష నేర్చుకుంటాడు. సమూహం వల్లనే వ్యక్తి మానసికంగాను, సమాజపరంగాను అభివృద్ధి చెందగలడు. సమూహం వల్లనే వ్యక్తి ఇతరులకు పరిచయం అవుతాడు. వ్యక్తి కంటే సమూహమే ముందు అని, ఆధిక్యత కలిగినదని పి.ఎ. సోరోకిన్ తన అభిప్రాయాన్ని వ్యక్తపరచినాడు. అంటే సమాజానికి ప్రధానమైనది సమూహమే గాని వ్యక్తి కాదు అని చెప్పవచ్చు. అందుచేతనే సమాజశా'స్త్ర అధ్యయనంలో వ్యక్తి ప్రవర్తన కంటే సమూహ ప్రవర్తనకు ఎక్కువ 'ప్రాధాన్యమున్నది. సామాజిక సమూహాలు ఎన్నో .ప్రకార్యాలను కల్గి ఉంటాయి. వాటిని ఈ విధంగా చెప్పవచ్చు.

**10.3.1** సమూహాల ముఖ్య ప్రకార్యాలలో ఒకటి, వ్యక్తికి కనీస అవసరాలైన ఆహారము, నివాసము, కట్టుకోవటానికి బట్ట మొదలయిన ప్రాథమిక అవసరాలను తీర్చటం కుటుంబ సంస్థ శిశు సంరక్షణ, శిశు పోషణ ప్రకార్యాలను నెరవేర్చకపోతే జన్మించిన జీవి జీవించలేడు.

**10.3.2. తన మూర్తిమత్వ అభివృద్ధి (Personality Development) :** వ్యక్తియొక్క మూర్తిమత్వము సమూహాల ద్వారానే అభివృద్ధి చెందుతుంది. సమూహములో ఒక వ్యక్తిగా ఉంటూ ఆ సమూహంతో పూర్తిగా తాదాత్మ్యం చెందుతాడు. సమూహపరంగానే వ్యక్తికి మూర్తిమత్వం అభివృద్ధి చెందుతుంది. ఏ విధంగా ఆహారం తీసుకోవాలో, ఏ విధంగా ప్రవర్తించాలో, పెద్దలను ఏ విధంగా గౌరవించాలో ఇవన్నీ సమూహం ద్వారానే నేర్చుకొంటాడు. వీటిపైనే తన మూర్తిమత్వం ఆధారపడి ఉంటుంది.

**10.3.3. వ్యక్తులకు అంతస్తులను ప్రసాదించటం :** సమూహము తన సభ్యులకు అంతస్తును ప్రసాదిస్తుంది. అవి సామాజిక ప్రమాణాలకు, విలువలకు అనుగుణంగా ఉంటాయి. వ్యక్తి సామాజిక అంతస్తుకు అనుగుణంగా తన పాత్రలను పోషిస్తాడు. సామాజిక అంతస్తుకు అనుగుణంగా పాత్రలను పోషించిన వ్యక్తిని ధర్మానువర్తిగా సమూహము గుర్తించటం జరుగుతుంది. ఆ విధంగా ప్రవర్తించిన వ్యక్తి సమూహము అందించె బహుమతులను, గౌరవ మర్యాదలను పొందుతాడు. అంతస్తు భిన్నంగా ప్రవర్తించే వ్యక్తి శిక్షకు గురవుతాడు.

**10.3.4. సామాజిక నియంత్రణకు తోడ్పడుట :** సమూహాలు వ్యక్తుల ప్రవర్తనను క్రమబద్ధం చేస్తూ సామాజిక నియంత్రణకు తోడ్పడతాయి. సమూహము కొన్ని సామాజిక ప్రమాణాలను, విలువలను రూపొందించి సభ్యుల ప్రవర్తన ఏవిధంగా. ఉండాలో నిర్వచిస్తుంది. వ్యక్తుల ప్రవర్తనను అదుపులో ఉంచి సామాజిక క్రమాన్ని పెంపొందిస్తుంది. దానివల్ల సమాజము నిలకడగా ఉండి పటిష్టంగా ఉంటుంది. సమాజ అభివృద్ధికి, మార్పుకు దారితీస్తుంది. కాబట్టి సమాజ మనుగడ సమూహాలపై ఆధారపడి ఉంటుందని చెప్పవలెను.

**10.3.5 రక్షణ ప్రకార్యము :** సమూహాలు వ్యక్తికి రక్షణ కల్పిస్తాయి. సమూహము దీనిలోని సభ్యులకు రక్షణ కల్పిస్తూ, బాహ్య శక్తుల నుండి, అంతర్గత శక్తుల నుండి కాపాడుతుంది. సమూహ సభ్యుడై ఉండడం ద్వారానే భద్రత, రక్షణ పొందగల్గుతున్నాడు.

**10.3.5 సామాజిక పరివర్తనకు దోహదం చేయుట :** సామాజిక పరివర్తనకు సమూహాలు దోహదం చేస్తాయి. సమూహ సభ్యులు మార్పును కోరినప్పుడే సమాజములో మార్పు, ప్రగతి సాధ్యపడతాయి. సమూహంంద్వారానే సమాజములో మార్పు తీసుకురాగలము. కొన్ని సమూహాలు సమాజములో మార్పుకు అవరోధాలుగా పనిచేస్తే మరికొన్ని దానికి చేయూతనిస్తాయి. ఆ విధంగా సామాజిక ప్రగతికి, మార్పుకు సమూహాలు తోడ్పడతాయి.

## 10.4 సామాజిక సమూహాలు - వర్గీకరణ

సామాజిక సమూహాలను సమాజశా'స్త వేత్తలు ఎన్నో రకాలుగా వర్లీకరించినారు. వాటిని వర్గీకరించడానికి కొన్ని ప్రమాణాలున్నాయి. అవి: 1. పరిమాణము, 2. పరస్పర చర్యలు, 3. సామూహిక అభిరుచులు 4. కాలపరిమితి, 5. వ్యవస్థాపన. కూలె అనే సమాజశాస్త్రవేత్త సమూహాలు రెండు రకాలుగా ఉంటాయని తెల్పినాడు. అవి 1. ప్రాథమిక సమూహాలు, ఉదా : కుటుంబము, ఆటల సమూహము, ఇరుగు పొరుగు వారు మొదలయినవి.

2. గౌణ సమూహాలు. ఉదా : సముదాయము, కులము, జాతి, కార్మిక సంఘాలు మొధలయినవి.

సమ్మర్ (Summer) అనే శాస్త్రవేత్త సమూహాలను రెండు రకాలుగా విభజింపవచ్చునని తెలిపినాడు అవి :1. అంతస్సమూహాలు (In-group), 2) బహిస్సమూహాలు (Out-group) వీటినే స్వసమూహాలు, పర సమూహాలు అని కూడ చెప్పవచ్చు. ఈ వర్గీకరణ వ్యక్తి సభ్యత్వంపై ఆధారపడి ఉంటుంది. వ్యక్తి ఏ సమూహానికైతే చెంది ఉంటాడో అంటే ఏ సమూహంలో సభ్యత్వము కలిగి ఉంటాడో ఆ సమూహాన్ని అతస్సమూహాలుగాను, సభ్యత్వం లేని సమూహాలను బహిస్సమూహాలుగాను పరిగణిస్తారు. ఉదా : వ్యక్తికి కుటుంబము, జాతి, మతము రాజకీయ పార్టీలు అంతస్సమూహాలు. వ్యక్తి ఏ సమూహానికి చెందాడో అది బాహ్య సమూహమవుతుంది.

సోరోకిన్ అవి సమాజశా'స్త వేత్త సమూహాలను రెండు తరగతులుగా విభజించినాడు. అవి : 1. సమస్తరీయ సమూహాలు (Horizontal groups) ఉదా : దేశము, మతము, జాతి మొదలయినవి. 2. విషమస్తరీయ సమూహాలు (Vertical groups) ఉదా : వృత్తి సంఘాలు, ఆర్థిక వర్గాలు.

శాండర్సన్ అనే సామాజిక శాస్త్రవేత్త సమూహాలకు ఏడు తరగతులుగా విభజించాడు అవి :

1. అనైచ్ఛిక సమూహాలు. ఉదా : కుటుంబము, దేశము, జాతి
2. ఐచ్ఛిక సమూహాలు. ఉద్గా : ఆటల జట్టు, వ్యాపార సముహాలు
3. ప్రాతినిధ్య సమూహాలు. ఉదా : విధానసభ, పార్లమెంటు, యు.ఎన్.ఓ., కార్మిక సంఘాలు.
4. దీర్ఘకాలిక సమూహాలు. (Long lived groups) ఉదా : విశ్వవిద్యాలయాలు, మత సంస్థలు.
5. స్వల్పకాలిక సమూహాలు. (Short lived groups) ఉదా : ప్రమాదం జరిగినచోట చేరే గుంపు.
6. స్వేచ్ఛా సమూహాలు (Open groups) ఉదా : మత సంస్థ, చర్చి.
7. సంకుచిత సమూహాలు. (Closed groups) ఉదా : కుటుంబము, స్నేహితుల సమూహాలు.

5. గిల్లిన్ అండ్ గిల్లిన్ (Gillion & Gillion) అనే శాస్త్రవేత్త ప్రకారము సమూహాలు నాలుగు రకాలు. అవి :

1. రక్త సంబంధ సమూహాలు. ఉదా : బంధుత్వ సమూమాలు.
2. శరీర లక్షణాలు, ఉదా : వయస్సమూహాలు, లింగ సమూహాలు, జాతి సమూహాలు.

3. భౌతిక సామీప్యతను బట్టి తాత్కాలిక సమూహాలు, ఉదా:గుంపు, ప్రేక్షకులు. శాశ్వత సమూహాలు. ఉదా :సముదాయాలు

4. ప్రాదేశిక సమూహాలు. ఉదా : గిరిజన తెగలు, రాష్ట్రాలు

అ పైన చెప్పిన సమూహాలేగాక సమాజశాస్త్రవేత్తలు వివిధ రకాల సమూహాలను పేర్కొన్నారు. అవి :

1. క్రమ ప్రకార సమూహాలు (Formal groups)

   క్రమ రహిత సమూహాలు (Informal groups)

2. సభ్యత్వ సమూహాలు (Membership groups)

   పరామర్శ సమూహాలు (Reference groups)

3 వ్యవస్థాపిత సమూహాలు (Organised groups)

   అవ్యవస్థాపిత సమూమాలు (Unorganised groups)

## 10.5 ప్రాథమిక - గౌణ సమూహాలు

ఇవి మూడు రకములు అవి :

1. ప్రాథమిక సమూహాలు - గౌణ సమూహాలు (Primary Groups - Secondary Groups)

2. అంతఃసమూహాలు - బాహ్య సమూహాలు (In-groups - Out groups)

3. 'క్రమప్రకార సమూహాలు - క్రమ రహిత సమూహాలు (Formal groups - Informal Groups)

ప్రాథమిక సమూహాలు : సమూహాలను ప్రాథమిక సమూహాలని, గౌణసమూహాలని సి.హెచ్. కూలే పేర్కొనెను.

నిర్వచనము : అన్ని సమాజాలలో ప్రాథమిక సమూహం చాలా ప్రధానమయినది. అన్ని రకాల సమూహాలలో మొదటిది, చిన్నది. ప్రాథమిక సమూహాల ద్వారా వ్యక్తి మొట్టమొదటిసారిగా, సమాజానికి పరిచయమౌతాడు. అట్టి పరిచయమైన వ్యక్తికి తన శైశవ దశలో కుటుంబం వంటి ప్రాథమిక సమూహాల్లోనే సామాజికీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రాథమిక సమూహంలో సభ్యులు కొద్దిమంది మాత్రమే ఉండి, వారు సాహచర్యం కోసం, తోడుకోసం, పరస్పరం సహాయం కోసం ముఖాముఖి సంబంధాలు కలిగి ఉండి, ఉమ్మడి పద్ధతుల ద్వారా తమ లక్ష్యాలను నెరవేర్చుకొంటారు. ఈ విధంగా ఒకే విధమైన లక్ష్యం ఉండటం వల్ల వారు "మనం" అనే భావాన్ని లేదా "ఆత్మీయ" భావాన్ని వ్యక్తపరుస్తారు.

"మానవుని అవసరాలను సిద్ధింపజేసే సమూహాలు కనుక వీటిని ప్రాథమిక సమూహా"లని చెప్పవచ్చు. ప్రాథమిక సమూహాలు అనే భావను తొలిసారిగా సి.హెచ్. కూలే తన "సోషియల్ ఆర్గనైజేషన్" అనే %ళి%గ్రంథంలో "కొన్ని సమూహాలలో ముఖాముఖి సంపర్కం, సన్నిహిత సహకారంతో కూడిన పరస్పర చర్యలు" అని పేర్కొన్నారు. ఈ పరస్పర చర్యల యొక్క ప్రక్రియ సభ్యులలో "మనము" అనే భావనను పెంపొందించి ఒకరినొకరు అర్థం చేసుకోవటానికి, గుర్తించడానికి, దయాదాక్షిణ్యాలు చూపుకోవడానికి వీలు కలిగిస్తుంది. ఈ ప్రాథమిక సమూహాల ద్వారానే వ్యక్తి సాంఘీకీకరణను, మూర్తిమత్వాన్ని పొందుతాడు.

## 10.6 ప్రాథమిక సమూహాల లక్షణాలు

ప్రాథమిక సమూహ లక్షణాలను కింగ్స్ లే డేవిస్ (Kings-lay-Davis) అనే ప్రఖ్యాత సామాజిక శాస్త్రవేత్త "మానవ సమాజం" (Human Society) అనే (గ్రంథంలో వివరించినారు. అవి :

**10.6.1. భౌతిక సామీప్యం :** ప్రాథమిక సమూహ ముఖ్య లక్షణము పరిమితమైన, చిన్న పరిమాణంతో ఉండటమే. అంటే సమూహంలో సభ్యులు తక్కువగా ఉంటారు. ఈ విధమైన లక్షణం ప్రాథమిక సమూహాలలో కలిగి ఉండటం వలన వ్యక్తులు ఒకరికొకరు ముఖాముఖి సంబంధాలు కలిగిఉండి, ఒకే చోట నివసిస్తూ, ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాలుపంచుకుంటూ ఉంటారు. ఎక్కువ సభ్యులతో కూడిన సమూహమైతే కేంద్రీకరణకు బదులుగా విక్షేపణ జరుగుతుంది. అంతేకాకుండా సభ్యుల మధ్య ఉ మ్మడి అభిరుచిని పెంపొందించడం కష్టతరమవుతుంది.

**10.6.2 ఇచ్చిపుచ్చుకొనే ధోరణి :** సభ్యుల మధ్య ఇచ్చి పుచ్చుకొనే స్వభావము ఎక్కువైనప్పుడు వారు తమ ఆత్మాభిరుచులను మరచిపోయి, సంఘీభావంతో జీవిస్తారు. సభ్యుల దృష్టిలో సమూహపు అభిరుచి సమూహపు లక్ష్యమే ఉంటాయి. కాని వ్యక్తిగత లక్ష్యము, వ్యక్తిగత అభిరుచి వారిలో చోటు చేసుకోవు. ప్రాథమిక సమూహంలోని సభ్యులు పరస్పరం అనుకూలంగా ఉండటమే కాకుండా, అనుభవంలోను, లోకజ్ఞానంలోను స్థాయిలో ఉంటారు. ప్రతివాడు ఉచిత రీతిలో విరాళాలను ఇస్తాడు. అవసరం వస్తే తిరిగి పొందుతాడు. ఈ విధంగా ఇచ్చిపుచ్చుకొనే ధోరణి కలిగి ఉండి సహకార జీవనాన్ని కొనసాగిస్తాడు.

**10.6.3. శాశ్వత సంబంధాలు :** ప్రాథమిక సమూహాలు శాశ్వతమైనవి. కాబట్టి శాశ్వత సంబంధ బాంధవ్యాలు ఇందులోని సభ్యులు కలిగి ఉంటారు. శాశ్వత సంబంధాలు లేదా దీర్ఘకాలిక సంబంధాలు ఉన్నప్పుడే సమూహ సభ్యులు ఒకరినొకరు పూర్తిగా అవగాహన చేసుకోవటం జరుగుతుంది. ఈ సమూహాలు ఏదో ఒకదానిని సాధించటానికి ఏర్పడటం, వెంటనే విడిపోవడం కాకుండా, ఎక్కువ కాలం నిలిచి పనిచేస్తాయి. ఒక లక్ష్యం నెరవేరగానే సమూహం మరొక లక్ష్యసాధనకోసం పాటుపడతాయి. ఉదా : భార్యా భర్తలు లేదా తల్లి దండ్రులు

**10.6.4.** ప్రాథమిక సమూహంలో ఉన్న సభ్యులు భౌతికంగా చాలా దగ్గరలో ఉంటారు. భుజాలు భుజాలు రాసుకుంటూ, చేతులు కలుపుకుంటూ పనిచేస్తారు. దగ్గరగా ఉండటం వల్ల తమ కష్టసుఖాలు చెప్పుకుంటారు. సమంగా పంచుకుంటారు. ఆపదలో ఆదుకొంటారు. ఉదా : స్నేహితులు

**10.6.5. సమగ్ర సాంఘిక సంబంధాలు :** ప్రాథమిక సమూహ సభ్యుల సంబంధ బాంధవ్యాలు సమ(గ్రంగా ఉంటాయి. వ్యక్తియొక్క మూర్తిమత్వము పూర్తిగా అవగాహన చేసుకోవటానికి వీలుంటుంది. అందువల్లనే ప్రాథమిక సమూహాలు సమ(గ్ర సామూహిక సంబంధాలు కలిగి ఉంటాయి.

**10.6.6. సహజ సాంఘిక సంబంధాలు :** ప్రాథమిక సమూహ సభ్యుల సంబంధాలు ఒక ప్రత్యేక ఒడంబడికవల్ల కాక్క, అత్యంత. సహజంగాను, అనైచ్ఛికంగాను ఉంటాయి. అంతేగాక వీరి సంబంధ బాంధవ్యాలు మనస్ఫూర్తిగాను, భావగర్భితంగాను ఉంటాయి. ఉదా : తల్లి దండ్రులు, పిల్లల మధ్య సంబంధాలు, అక్క చెల్లెండ్రు, అన్నదమ్ముల సంబంధాలు పేర్కొనదగినవి.

## 10.7 ప్రాథమిక సమూహాలు - ప్రకార్యాలు

10.7.1. క్రియాత్మక ప్రకార్యము : ప్రాథమిక సమూహ్యామెక్య ముఖ్య ప్రకార్యము ఒక వ్యవస్థాపనను నెలకొల్పుకొనడం. వ్యవస్థాపన ఉంటేనే ప్రకార్యాలు జరుగుతూ ఉంటాయి. సభ్యులు అనేక క్రియలను వ్యవస్థాపన పూర్వకంగా నడుపుతారు. ఆ క్రియలలో సంతోషమూ, సౌఖ్యమూ ఉంటాయి. వాటిని సభ్యులు అనుభవిస్తారు.

**10.7.2. రక్షణ ప్రకార్యము :** ప్రతి ప్రాథమిక సమూహము తన సభ్యులను రక్షించవలెను. ప్రాథమిక సమూహంలోకి వ్యక్తి తాను కోరుకున్న నైతిక, ఆవేశ పూరిత ఆధారాన్ని పొందగలుగుతాడు. బాహ్యశక్తులు బారినుండి కాపాడుకుంటాడు.

**10.7.3. మూర్తిమత్వ ప్రకార్యము :** వ్యక్తులకు సంపూర్ణ మూర్తిమత్వము ఈ సమూహాలలోనే లభిస్తుంది. వ్యక్తి బాల్యదశలోనే సమాజం యొక్క ఆచార వ్యవహారాలను, సంప్రదాయాలను తెలుసుకొంటాడు. తాను సమాజంలో ఏ విధంగా ప్రవర్తించాలి, తన నడవడిక ఏ రీతిలో ఉండవలె, తోటివారితో ఏ రకమైన సంబంధాలు కలిగి ఉండాలో తెలుసుకుంటాడు. కాబట్టి ప్రాథమిక సమూహము వ్యక్తి సమాజంలో ఏ విధంగా పాల్గొనవలెనో, ప్రవర్తించవలెనో తెలుపుతుంది.

**10.7.4. భావ ప్రసార సమైక్యము :** సంశ్లిష్ట సమాజంలో మానవుడు అన్ని విషయాలను తెలుసుకోలేడు. వ్యక్తి ప్రాథమిక సమూహాలలో ఉన్నప్పుడు ఆ సమూహమే భావ ప్రసారాలను వ్యక్తుల మధ్య ఏర్పాటు చేస్తుంది. కాని ఎప్పుడు గౌణ సమూహాలలో ప్రవేశిస్తాడో అప్పుడు ఈ (ప్రాథమిక సమూహాల అవసరం ఎంతైనా ఉంటుంది.

## 10.8 గౌణ సమూహాలు - నిర్వచనములు

ప్రాథమిక సమూహాలకు వ్యతిరేకమయిన వాటిని గౌణ సమూహాలుగా పేర్కొంటారు. నేటి ఆధునిక సమాజాల్లో గౌణ సమూహాల ప్రభావం మెండుగా ఉంది. గౌణ సమూహాలలోని సభ్యులు సన్నిహితంగా ఉండరు. పరిచితులు కూడా చాలా తక్కువ. వ్యక్తుల మధ్య సంబంధాలు తాత్కాలికమైనవి. వాటిస్థానే వ్యక్తుల మధ్య సంబంధాలు తాత్కాలికంగాను, యాంత్రికంగాను ఉంటున్నాయి. ఉదాహరణకు పెద్ద పెద్ద నగరాలలో మానవుని సంబంధాలు, బాంధవ్యాలు చాలా యాంత్రికంగాను, తాత్కాలికంగాను ఉంటాయని చెప్పవచ్చు. ఎంతోమంది వ్యక్తులు కలవడం, విడిపోవటం మొదలయిన గౌణ సంబంధాలు హెచ్చుగా ఉంటాయి. కనుక మానవుడు అనేక గౌణ సమూహాలలో సభ్యుడై ఉంటాడు. వాటన్నింటిలో ప్రత్యేక సంబంధాలు కలిగి ఉండనక్కరలేదు.

ఆధునికీకరణ వల్ల, జనాభా పెరుగుదల వల్ల, పారిశ్రామికీకరణవల్ల, వర్తక వ్యాపారాల వల్ల, పట్టణాలు నగరాలు హెచ్చుగా పెరగటం వల్ల ప్రజలలో ప్రాథమిక సంబంధాలతో పాటు గౌణ సంబంధాల (ప్రాముఖ్యం పెరిగిపోతుంది. కనుక నేటి ఆధునిక సమాజాలలో అనేక రకాలయిన సమితులు, సంస్థలు స్థాపించటం వల్ల మానవుని నిత్యావసరాలు దినదినాభివృద్ధి చెందటం మానవునిలో గౌణ సంబంధమైన సాంఘిక సంబంధాలు అధికమవుతున్నాయి.

## 10.9 గౌణ సమూహాల లక్షణాలు (Characteristitics of Secondary Groups)

1. గౌణ సమూహాలు పరిమాణంలో చాలా పెద్దవి. అందువల్లనే ఈ సమూహ సభ్యులు ఒకరి ఉనికి మరిఒకరికి తెలియకుండా ఉండవచ్చు.
2. గౌణ సమూహ సభ్యులు ఒకచోట నివాసం లేకుండా వివిధ ప్రాంతాలకు చెంది ఉండే అవకాశం ఉంది.
3. గౌణ సమూహ సభ్యులు పరోక్ష సంబంధాలను కలిగి ఉండటం వల్ల వారిలో సాన్నిహిత్యం తక్కువగా ఉంటుంది.
4. గౌణ సమూహాలు తాత్కాలిక సంబంధాలు కలిగి ఉండటం వల్ల సభ్యులు తమ పని నెరవేరగానే విడిపోతారు.
5. గౌణ సమూహ, సభ్యులు వ్యక్తిగత లక్ష్యాలను కలిగి ఉండి ప్రతి సభ్యుడు తన తోటి సభ్యుని ద్వారా ప్రతి ఫలాన్ని ఆశిస్తాడు. అందువల్లనే వారిలో సామూహిక చైతన్యం తక్కువగా ఉంటుంది.

6. గౌణ సమూహాలలో వ్యక్తులు తమ మూర్తిమత్వాన్ని పూర్తిగా ప్రదర్శించరు. కావున వారి మూర్తి మత్వానికి సంబంధించిన కొన్ని విషయాలను మాత్రమే తెలుసుకోవడం జరుగుతుంది.

## 10.10 అంతః సమూహము - బాహ్య సమూహము

డబ్ల్యు.జి. సమ్మర్ అనే సమాజశా'స్త వేత్త సమూహాలను అంతః సమూహాలు, బాహ్య సమూహాలుగా విభజించెను. ఏ సమూహంలో'' అయితే వ్యక్తి సభ్యత్వం కలిగి ఉంటాడో ఆ సమూహాన్ని అంతఃసమూహము అని, ఆ వ్యక్తి సభ్యత్వం లేనటువంటి ఇతర సమూహాన్ని బాహ్య సమూహము అని పిలుస్తారు. అంతఃసమూహాలలోని సభ్యులు శాంతియుతమైన, (క్రమమైన లక్షణాలతో ఉంటారు. అంతః సమూహ సభ్యులు పరస్పరం అనురాగంతో, దయా దాక్షిణ్యాలతో, సహకారంతో, సహాయంతో నిండి ఉంటారు. వారు సుధృడ భావంతోను, సోదర భావంతోను సమూహం పట్ల విశ్వాసంతో ఉంటారు. అవసరమైతే సమూహం కోసం త్యాగం చేయటానికైనా సిద్ధంగా ఉంటారు. అంతః సమూహాలలోని సభ్యుల మధ్య సత్సంబంధాలు ఉంటాయి. ప్రతి వ్యక్తి అతనికి సంబంధించిన కొన్ని సమూహాలు వుంటాయి. అతని కుటుంబం, స్నేహితులు, వృత్తివారు, జాతివారు, మతస్తులు అతని సమూహాలవుతాయి. తన సమూహం అని చెప్పుకోవడం ద్వారానే కాకుండా, తనను తాను ఆ ప్రత్యేక సమూహంలో గుర్తించుకోవడమే గాక, ఇతరుల చేత గుర్తింపబడుచున్నాడు. ఇవి ఆ వ్యక్తికి అంతఃసమూహాలు అవుతాయి.

అంతఃసమూహ సభ్యులు బాహ్య సమూహం మీదగాని, బాహ్య సమూహ సభ్యుల మీదగాని, ఏహ్య భావాన్ని, అసూయను, శత్రుత్వాన్ని, విరోధభావాన్ని ప్రకటిస్తారు. అంతఃసమూహాలలో నిషేధించిన వాటిని బాహ్య సమూహాలలో తరచు ఆమోదిస్తారు. 'స్వవర్గ వాదము' (60100060615%) అనేది అంతఃసమూహానికి ముఖ్య లక్షణము. అంటే అంతఃసమూహ సభ్యులు వారి సమూహంలోని సంస్కృతి, జీవిత పద్ధతులు, విలువలు, లక్ష్యాలు మొదలైనవి ఇతర సమూహాలకంటె మంచివని నమ్ముతారు. తమ సమూహము గొప్పదని భావించి ఇతర సమూహాలను చులకనగాను, తిరస్కార భావంతోను చూస్తారు.

## 10.11 పారిభాషిక పదములు :

1. ప్రాథమిక సమూహాలు : Primary Groups
2. గౌణ సమూహాలు : Secondary Groups
3. అంతః సమూహాలు : In Group
4. బాహ్య సమూహాలు : Out Group
5. సమిష్టి : Aggregate
6. సంవర్గ : Category
7. నా అంశకం : Unit
8. స్వవర్గవాదం : Ethnocentricism
9. నియత : Formal
10. అనియత : Informal

## ప్రశ్నలు

1. సమూహాల వర్గీకరణను గురించి వ్రాయుము ?
2. సామాజిక సమూహాన్ని నిర్వచించి, లక్షణాలను తెలుపుము.
3. చార్లెస్ కూలే యొక్క సమూహాల వర్గీకరణను పేర్కొనుము.
4. ప్రాథమిక, గౌణ సమూహాలను వివరించుము.
5. ప్రాథమిక, గౌణ సమూహ లక్షణాలను పేర్కొని, వాటి ప్రాముఖ్యతను, భేదాలను వివరింపుము.
6. సమూహ విధులు ప్రాకార్యాలు వ్రాయుము.
7. విలియం సమ్మర్ సామాజిక సమూహాల వర్గీకరణను వ్రాయుమీ.
8. ప్రాథమిక సమూహాల విధులను వ్రాయుము.

పాఠం - 11

# సామాజిక సంస్థలు - సంఘాలు సముదాయాలు

## (Social Institutions : Associations & Communities)

11.0 లక్ష్యం

11.1 సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడానికి -కావలసిన లక్షణాలు

11.2 సంఘ లక్షణాలు

11.3 సంస్థలు

11.4 సంస్థలు అందలి రకములు.

11.5 కుటుంబ సంస్థ - నిర్వచనము ం

11.6 కుటుంబము - రకాలు నం వ.

11.7 వివాహము - రకాలు న

11.8 కుటుంబ ప్రకార్యాలు విధులు

11.9 ఆర్థిక సంస్థలు

11.10 మత సంస్థలు

11.11 మత లక్షణాలు

11.12 రాజకీయ సంస్థలు - ప్రభుత్వము

11.13 నిర్మాణాత్మక - ప్రకారాత్మక లక్షణాలు

11.14 సముదాయము - నిర్వచనము - లక్షణాలు

11.15 సముదాయములో రకాలు

11.16 జానపద సముదాయము

11.17 గ్రామీణ సముదాయము

11.18 గ్రామీణ సముదాల లక్షణాలు

11.19 నాగరిక సముదాయము

11.20 గామీణ సముదాయానికి - నాగరిక సముదాయానికి వ్యత్యాసాలు

## 11.0 లక్ష్యం

సంఘాలు ఒక రకమైన సమూహాలు, సమాజ నిర్మితిలో సంఘము" ముఖ్యమైన: విభాగము. చాలా .రకాలకు .చెందిన వ్యక్తులు కొంతమంది కలిసి ఉమ్మడిగా పనిచేస్తూ హో రూపబద్ధమైన, నియమబద్ధమైన, క్రమబద్ధమైన వ్యవస్థాపనను స్లార్థతంగ నెలకొల్పుకొని కొంతమంది నాయకులను ఎన్నుకొని' ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని" కాన్తో 'సూత్రాలిను, ((ప్రమాణాలను నెలకొల్పుకొని తద్వారా అందరికి కావలసిన, ముందుగా నిర్ణయించుకొన్న అభిరుచులను, ప్రయోజనాలను నెరవేర్చుకొనే సమూహాన్ని.సంఘము అంటారు. అయితే సమూహానికి సంఘానికి తేడా ఏమిటంటే సమూహము ఒక ఐచ్ఛికమైన, క్రమబద్ధం కాని ) వ్యవస్థాపన. సమూహ సభ్యులు ఐచ్ఛిక సంబంధాలను: ఏర్పరచుకొని, వీరు ఒప్పంద విధానంతో చేరరు పనిచేయరు. సంఘం ఒక క్రమబద్ధమైన, నియమబద్ధమైన వ్యవస్థాపన. సంఘ సభ్యులు రూపబద్ధమైన సంబంధాలను ఏర్పరచుకొంటారు. అంతేగాక సంఘంలో సభ్యులు ఒప్పందంతో వచ్చి, ఒప్పందంతో పనిచేసి, వారి లక్ష్యాలను సాధించడ్డనికి పూనుకొంటారు.

## 11.1 సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన, ఉండవలసిన లక్షణాలు :

1) వేరు వేరు రకాలకు చెందిన వ్యక్తులు

2) క్రమబద్ధమైన, నియమబద్ధమైన. వ్యవస్థాపన

3) నెలకొని ఉన్న సూత్రాలు, ప్రమాణాలు

4) నాయకులు, కార్య నిర్వాహక వర్గము

5) ఉమ్మడి లక్ష్యాలు, విలువలు, అభిరుచులు.

పైన చెప్పిన లక్షణాలు ఉంటేనే సంఘం ఏర్పడుతుంది. వీటిలో ఏది లోపించిన అది సంఘం కాదు.

అన్ని ప్రభుత్వ రంగాలలోను, ప్రైవేట్ రంగాలలోను ఇట్లాంటి సంఘాలు ఉంటాయి. ఉదాహరణకు బ్యాంక్, చర్చి, కార్మిక వ్యవస్థాపన, రాజకీయ పక్షాలు, పరిశ్రమ, విశ్వవిద్యాలయము, ఉపాధ్యాయుల సంఘము. కాని ఈ సంఘాల మధ్య సభ్యత్వంలోను, సభ్యుల సంఖ్యలోను, లక్ష్యాలలోను, ప్రమాణాలలోను వ్యత్యాసాలు కనబడతాయి. ఆధునిక కాలంలో సంఘాలు ఎక్కువైపోతున్నాయి. ఆధునిక, పారిశ్రామిక, నాగరికతా సమాజంలో వ్యక్తులలోను, సమూహాలలోను వైదర్యము ఎక్కువై ఉమ్మడి చర్యలు తీసుకోవలసిన అవసరాలు ఏర్పడి సంఘాలు రూపొందుతున్నాయి. వ్యక్తుల ప్రకార్యాలు చైతన్యంతోను, ప్రయోజనాల దృష్టితోనూ సమన్వయంతోను ఉండటం సంఘాలకు ఉన్న విశిష్ట లక్షణం. ఈ ప్రక్రియ సంఘంతోనె పుట్టుకు వచ్చింది.

## 11.2 సంఘ లక్షణాలు :

సంఘానికి ఈ క్రింద వివరించిన లక్షణాలు ఉంటాయి.

**11.2.1 పరిమితమైన అభిరుచులతోను, విలువలతోను ఏర్పడిన వ్యవస్థాపన :** పరిమితమైన, ప్రత్యేకమైన అభిరుచులతో, విలువలతో ఏర్పడిన వ్యవస్థాపననే సంఘముంటారు. సంఘ సభ్యులు వ్యవస్థాపితమైన, సమైక్యమైన తమ చర్యల ద్వారానే తమ లక్ష్యాలను, అవసరాలను నేరవేర్చుకొనవలెనని, తమ్మ ప్రయత్నాలను కొనసాగిస్తారు.

1) వీరి అభిరుచులు ఒకే రకంగా ఉండవచ్చు : ఉదా: ఆర్థిక వ్యవస్థలో సభ్యులందరూ ఒకే రకమైన లక్ష్యాలను సాధించడానికి తమ చర్యలు వినియోగిస్తారు.

2) వీరొ అభిరుచులు ఉమ్మడిగా ఉండవచ్చు. ఉదా : వినోద వ్యవస్థలోని సభ్యులందరూ మూకుమ్మడిగా తమ అభిరుచులను తీర్చుకొంటారు.

3) వీరి అభిరుచులు పూరకాలుగా. ఉండవచ్చు. ఉదా : కార్మిక సంఘం యొక్క ప్రాథమిక లక్ష్యము ఆర్థిక సాంఘిక రక్షణ.

దీనిని బట్టి సభ్యుల అభిరుచులు సంఘానికి వేర్వేరుగా ఉంటాయని తెలుసుకోవచ్చును.

**11.2.2 ఒప్పంద విధానం ద్వారా ఏర్పడటం :** ఒప్పంద విధానం ద్వారా ఏర్పడటం సంఘ రెండవ లక్షణం. అంటే సంఘ సభ్యుల సభ్యత్వము, సంఘాన్ని విడిచిపెట్టడం ఒప్పందం ద్వారా వస్తుంది. సంఘ సభ్యులు సంఘ అభిరుచులను, లక్ష్యాలను ఒప్పందం ద్వారా నెరవేరుస్తారు. వారికి ప్రయోజనాలు ఒప్పందం ద్వారా లభిస్తాయి.

**11.2.3. ప్రయోజనము, నియమావళి :** సంఘాల ప్రయోజనాలను దాని నియమావళిలో పొందుపరచడం జరుగుతుంది. ఉదాహరణకు రాష్ట్రము ఒక సంఘమయితే దాని ప్రయోజనాలు, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు మరియు సభ్యత్వానికి అర్హతలు, షరతులు, హక్కులు, విధులు మొదలగునవి నియమావళిలో పొందుపరచబడి ఉంటాయి. కొంత కాలానికి ప్రతి సంఘము దానికి అవసరమైన తాత్విక సిద్ధాంతాలు నెలకొల్పి వాటిని బట్టి నడుచుకుంటుంది. సభ్యులందరూ వాటిని పాటించవలసినదే.

**11.2.4 సభ్యత్వ నిర్ణయము, సభ్యత్వాన్ని పొందే విధానము :** సంఘంలో సభ్యత్వము, దాని స్వభావము, లక్ష్యాలను బట్టి, ప్రయోజనాలపై ఆధారపడి ఉంటాయి. కొన్ని సంఘాలు ఐచ్ఛిక సంఘాలలో సభ్యత్వము ఇష్టముంటే తీసుకోవచ్చు. తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవలెనని ఉండదు. ఉదాహరణకు యువజన సంఘాలు, మహిళా సంఘాలు. అనైచ్ఛిక సంఘాలలో ఇష్టమున్నా లేకపోయిన సభ్యత్వమనేది అందరికి ఉండాలి'' సంఘాల విరమణ కూడా 'రెండు రకాలు 1) ఐచ్ఛిక విరమణ 2) అనైచ్ఛిక విరమణ. కొన్ని సంఘాలలో వ్యక్తులు ఎప్పుడు కావలెననుకుంటే అప్పుడు సభ్యత్వం నుంచి. విరమించుకోవచ్చు. కొన్ని సంఘాలలో వ్యక్తి చనిపోవడం వల్లు నిర్ణయించిన గడువు ముగియడం వల్ల, బకాయిలు చెల్లించకపోవడంవల్ల, వయస్సును బట్టి పదవీ విరమణ చేయటం వల్ల, విధులు సక్రమంగా నిర్వర్తించక పోవడం వల్ల సంఘంలో సభ్యత్వం పోతుంది.

**11.2.5 సమస్తరీయ స్థాయిలలో వ్యవస్థాపన :** సంఘాల వ్యవస్థాపన ఒక పద్ధతిలో అనేక సమస్తరీయ స్తరాలుగా విడివడి ఉంటుంది. అవి ఒక క్రమ శ్రేణిలో అమరి ఉంటాయి. సంఘంలో ఈ. రకపు అమరిక అధికార, అనధికార సంబంధాలను నెలకొల్పుతుంది. ఇవి సంఘానికి ఎంత్రైనా అవసరం. ఇట్టాంటి సంఘాలలోని స్తరాలలోని వ్యక్తులందరూ వ్యవస్థాపన ప్రయోజనాల కోసం కలిసి కట్టుగా పని చేయాలి. చిన్న చిన్న సంఘాలలో ఈ స్తరాలు, పదవులు తక్కువగాను, పెద్ద తరహా సంఘాలలో స్తరాలు, స్తరాల కార్యాలయాలు ఎక్కువగాను ఉంటాయి. తద్వారా ఎక్కువమంది వ్యక్తులు సమస్తరీయంగాను, విషమస్తరీయంగాను విడిపోతారు. అధికారము పైస్తరాలలోని వాళ్ళ చేతులలో ఉండటం వల్ల, వారు కింది వాళ్ళను అదుపాజ్ఞలో పెడతారు. నిర్ణయాలు తీసుకొంటారు. ఆజ్ఞలు జారీ చేస్తారు. వ్యవస్థనంతటిని తనిఖీ చేస్తారు.

**11.2.6 స్థితులను, పనులను, హక్కులను అప్పజెప్పడం :** సంఘంలోని ప్రతివ్యక్తి పనిచేయాలి. విభిన్న సభ్యులకు విభిన్న హక్కులు, విభిన్న కార్యాలు, విభిన్న స్థితులను కేటాయించి, వాటికి అనుగుణంగా 'ప్రవర్తించమని ఆజ్ఞలు జారీచేస్తారు. అయితే వ్యక్తుల సభ్యత్వ శ్రేణిని బట్టి, నేర్పును బట్టి, మూర్తిమత్వ లక్షణాలను బట్టి ఈ పనులు, విధులు, హక్కులు నిర్ణయిస్తారు.

**11.2.7. నాయకులు మూలశక్తులు :** సంఘానికి నాయకులు ఎంతైనా అవసరము. సంఘాలను నడపవలెనంటె నాయకులు అవసరము. అధికారము, బాధ్యతలు ఒకచోట ఎవరిమీదనైనా నిల్పకపోతే వ్యక్తులు, సమూహాలు కలిసికట్టుగా పనిచేయవు. కాబట్టి

సంఘానికి నాయకులు అవసరము. వారు వ్యవస్థాపితమైన చర్య యొక్క విశిష్టతా ప్రక్రియను సమన్వయం చేయడానికి కావలసిన కార్యాలను నిర్వహిస్తారు. వారు వ్యక్తుల సామర్థ్యాలను పరిశీలించి చర్యల రూపంలోకి మార్చి సంఘాన్ని ఒక 'దశనుండి మరొక దశకు తీసుకు, వెళతారు. అందుకే నాయకులు అవసరము.

**11.2.8 పెద్ద తరహా వ్యవస్థాపనలు :** పెద్ద తరహా వ్యవస్థాపనలో అనేక సంఘాలు పరస్పరం ముడిపడి ఉంటాయి. ఉదాహరణకు, విశ్వవిద్యాలయం అనే వ్యవస్థాపనలో అనేక కళాశాలలు ఉంటాయి. సర్వస్వతంత్రంగా పనిచేయలేవు. అవి ఇతర సంఘాలపై ఆధారపడవలసినదే. సంఘం యొక్క రూపం ఎప్పుడు విస్తృతమవుతుందో, అప్పుడే అది పెద్దతరహాగల, క్రమబద్ధమైన వ్యవస్థాపనగా రూపొందుతుంది. వీటినే "బ్యూరోక్రసీ" (9618206020) అంటారు.

## 11.3 సంస్థలు (Institutions)

సంస్థ ఒక రకమైన సమూహము. సామాజిక వ్యవస్థలో సంస్థ ముఖ్య విభాగము. సంస్థలు 'క్రియాతంత్రాలు, సామాజిక విధానాలను అమలు పరచటంలో సంస్థలు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. సామాజిక సంస్థలు సామాజిక నియంత్రణకు, సామాజిక ప్రగతికి, అభివృద్ధికి మూలశక్తులుగా చెప్పవచ్చును. అసలు సామాజిక సంస్థలంటే సమాజ 'ప్రకార్యాలను బట్టి, సమాజ ఉనికిని బట్టి, దానిలో సభ్యుల మధ్య నెలకొన్న సంబంధాలను బట్టి వ్యక్తుల ప్రవర్తన సహించడంగాని, ప్రోత్సహించడంగాని, నిషేధించడం గాని, ఆదేశించడం గాని జరుపుతుంటాయి. ఇట్లాంటి క్రియాతంత్రాలను సామాజిక సంస్థలు అంటారు.

కొంతమంది సమాజ శాస్త్ర వేత్తలు సంస్థలను అనేక రీతులుగా నిర్వచించినారు. కొందరు పెద్ద తరహా, భారీ వ్యవస్థలను సంస్థలని, చిన్న తరహా వ్యవస్థాపనలను సంఘాలని చెప్పినారు. కాని సాధారణంగా ఏ పరిమాణంలో ఉన్న వ్యవస్థాపననైన్నా సంఘమనీ, ఏ పనినైన వ్యవస్థాపన పూర్వకంగా చేస్తుంటే దానిని సంస్థ అని చెప్పడం పరిపాటి. అయితే సంస్థకున్న నిర్వచనాలు అన్నీ ఒక విషయాన్ని మాత్రం మనకు తప్పకుండా తెలుపుతాయి. సంస్థ అంటే వ్యవస్థాపన పూర్వకమైన సామాజిక సంబంధాల వ్యవస్త, అట్లాంటి వ్యవస్థలో కొన్ని ఉమ్మడి విలువలు, పద్ధతులు, ప్రమాణాలు ఇమిడిఉండి, తద్వారా అది సమాజం యొక్క కొన్ని ప్రాథమిక అవసరాలను తీరుస్తుంది అని చెప్పవచ్చు.

## 11.4 సంస్థలు అందలి రకాలు :

సంక్షిష్ట సమాజంలో ముఖ్యంగా ఐదురకాలైన సంస్థలు ఉంటాయి. అవి-

1) కుటుంబ సంస్థలు (Familial Institutions)
2) మత సంస్థలు (Religious Institutions)
3) ప్రభుత్వ సంస్థలు (Government Institutions)
4) ఆర్థిక సంస్థలు (Economic Institutions)
5) విద్యా సంస్థలు (Educational Institutions)

## 11.5 కుటుంబ సంస్థ : నిర్వచనము

కుటుంబం సామాజిక సంస్థలన్నింటిలోను ప్రధానమయిందిగా సమాజ శాస్త్రజ్ఞులు పేర్కొంటారు. సామాజిక జీవనంలో కుటుంబపాత్ర అద్వితీయమైనది. సమాజంలోని మిగిలిన సంస్థలన్నీ దీనిపైనే ఆధారపడి పనిచేస్తున్నాయి. సమాజం స్వభావ

స్వరూపాలను, నిర్మితిని మార్పు చేసుకోవాలంటే ముందుగా కుటుంబవ్యవస్థను గురించి తెలుసుకోవాలి. మిగిలిన సంస్థల మాదిరిగానే కుటుంబ సంస్థకు కొన్ని ప్రమాణాలు, విలువలు, పద్ధతులు ఉంటాయి. సమాజంలోని ప్రతి వ్యక్తి మొట్టమొదట కుటుంబంలో జన్మించి, పెరిగి పెద్దవాడయి, శిక్షణ పొంది, కుటుంబ సభ్యుడయి చివరకు సమాజ సభ్యుడు అవుతాడు. కుటుంబంలోని క్రమశిక్షణ ప్రవర్తనా విధానంపైనే ఆధారపడి ఆ వ్యక్తికి సామాజిక జీవనం ఉంటుంది. కుటుంబం సక్రమంగా పనిచేయకపోతే వ్యక్తులు సక్రమంగా ఉండరు. తద్వారా సమాజ జీవన విధానాలు అభివృద్ధి సరిగ్గా ఉండక సమాజం అవ్యవస్థతకు దారితీస్తుంది. కనుక కుటుంబ వ్యవస్థపైనే సామాజిక లేదా సమాజ వ్యవస్థ ఆధారపడి ఉంటుంది.

నిర్వచనం : ఆంగ్లంలో వాడే ఫామిలీ (Family) అనే పదం రోమన్ పదం అయిన 'ఫేములస్' (Famulus) అనే పదం నుండి తీసుకోబడిందని కొందరు సమాజ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఫేములస్ అంటే సేవకుడు అని అర్థం. మరికొంతమంది Family అనే పదం -ఫేమిలియా (Familia) అనే లాటిన్ పదం నుండి తీసుకోబడిందని భావిస్తున్నారు. ఫేమిలియా అంటే కుటుంబం అని అర్థం. ఏదయితే నేమి నేడు ఈ పదాన్ని పైన చెప్పిన విధంగా ఉపయోగించడం లేదు.

ఆర్. ఎమ్. మెకైవర్ (Maciver) నిర్వచనం ప్రకారం, "కుటుంబం ఒక సమూహం, ఆ సమూహం లైంగిక సంబంధాలతో ఉండి చాలినంతవరకు సరిపడే విధంగా పిల్లలను కని, పెంచడం కోసం శాశ్వతంగా ఏర్పడింది."

2) ఇ. డబ్ల్యు. బర్జెస్ (E.W. Burgess), హెచ్.జె. లాక్ (H.J. Locke) అనే ఇద్దరు సమాజ శాస్త్రజ్ఞులు "కుటుంబం కొందరు వ్యక్తుల సమూహం. ఇది వివాహ సంబంధం ద్వారా గాని, రక్త సంబంధం ద్వారా గాని, దత్తత వల్లగాని ఏర్పడి గృహాన్ని ఏర్పాటుచేసుకొని వారు ఒకరికొకరు తమ సాంఘిక పాత్రల ద్వారా పరస్పర అంతఃక్రియలు, పరస్పర భావ ప్రకటన ద్వారా భార్యా, భర్త, తల్లి, తండ్రి, అన్నా చెల్లెలుగా, కొడుకు, కుమార్తెగా ఏర్పడి ఒక ఉమ్మడి సంస్కృతిని నిర్మాణం చేసుకొంటారు" అని అభిప్రాయపడినారు.

## 11.6 కుటుంబము - రకాలు :

**11.6.1. దాంపత్యమూలక కుటుంబము (Conjugal Family) :** భార్య, భర్తలు, వారి పిల్లలు కలిసే ఉండే కుటుంబాన్ని దాంపత్య మూలక కుటుంబం అంటారు. లేదా చిన్న కుటుంబం అంటారు. ఆధునిక కాలంలో ఈ రకమైన కుటుంబాలు అధికం.

**11.6.2. ఏక రక్త కుటుంబము (Consanguine Family) :** ఇద్దరు వ్యక్తులు దాంపత్య సంబంధాలతో ఉండటమే కాకుండా, చాలామంది బంధువులు రక్త సంబంధాలతో అల్లుకొని పోయిఉంటారు. దీనిని ఏకరక్త కుటుంబమని, ఉమ్మడి కుటుంబం అని పిలుస్తారు. ఈ రకమైన కుటుంబంలో ప్రేమ, అనురాగము, బాధ్యత వ్యాప్తి చెందుతాయి. పిల్లలు తమ తల్లి దండ్రులతోనేగాక చాలా మందితో సంబంధాలను పెంచుకొంటారు. ఏకరక్త కుటుంబము పిల్లలను కాపాడుతుంది. అయితే ఈ కుటుంబంలో పిల్లలు తమ వ్యక్తిత్వాన్ని పెంచుకోలేక, ఎల్లప్పుడు మరొకరి మీద ఆధారపడి ఉండటానికి ప్రయత్నిస్తారు.

## 11.7 వివాహము - రకాలు

వ్యక్తులు కుటుంబాన్ని నెలకొల్పవలెనంటే వారు మొట్టమొదట వివాహం చేసుకోవాలి. వివాహాలు ఎన్నో రకాలు అవి :

1. అంతర్వివాహము, బహిర్వివాహము (Ecdogmy and Exogamy)
2. ఏక వివాహభార్యాయము, బహు వివాహము (Monogamy and Polugamy)

బహు వివాహము రెండు రకాలు అవి :

1) బహు భర్తృత్వము (Polyandry)

2) బహుభార్యత్వము (Polygyny)

ఏ సమాజంలో నైనా కుటుంబానికి ఐదు లక్షణాలు ఉంటాయి. అవి :

1. మిధున సంబంధం (Mating Relationship)
2. వివాహ రూపాలు (Forms of Marriage)
3. నామకరణ పద్ధతి (System of Nomenclature)
4. ఆర్థిక సదుపాయం
5. ఉమ్మడి నివాసం

## 11.8 కుటుంబ ప్రకార్యాలు - విధులు :

సమాజశాస్త్ర వేత్తలు కుటుంబ ప్రకార్యాలను ఒక్కొక్క విధంగా విభజించినారు. ఆర్గ్‌బర్న్ నిమ్‌కాఫ్ (1) అనేవారు ఈ ప్రకార్యాలను 6 రకాలుగా విభజించారు.

1. వాత్సల్య ప్రకార్యం (Affectional Function)
2. ఆర్థిక ప్రకార్యం (Economic Function)
3. వినోద క్రార్యం (Recreational Function)
4. రక్షణ ప్రకార్యం (Protective Function)
5. మతపరమైన ప్రకార్యం (Religious Function)
6. విద్యాప్రకారం (Education Funtion)

రీడ్ (Read) అనే శాస్త్ర వేత్త కుటుంబ క్రార్యాలను 4 విధాలుగా విభజించాడు. అవి :

1) జాతి సుస్థిరత

2) సాంఘికీకరణ

3) లైంగిక అవసరాల సంతృప్తి, నిబంధనలు

4) ఆర్థిక ప్రకార్యం

మెకైవర్ (Maciver) కుటుంబ కార్యాలను రెండు భాగాలుగా విభజించాడు. అవి :

**1) ఆవశ్యకమైనవి :**

ఎ) లైంగిక అవసరానికి లేదా మిధున వాంఛకు స్థిరమైన సంతృప్తి.

బి) పిల్లలు కనడం, పెంచడం.

సి) గృహ సదుపాయం

**2) అనావశ్యకమైనవి :**

1) మత బోధన

2) విద్య

3) ఆర్థిక ప్రకార్యాలు

4) ఆరోగ్యం

5) వినోదం

పైన పేర్కొన్న కుటుంబ ప్రకార్యాలలో సమాజశాస్త్ర వేత్తలందరూ ఏకీభవించిన ప్రధానమైన ప్రకార్యాలు ఎనిమిది అవి :

**11.8.1 లైంగిక సంబంధాలను అదుపులో ఉంచటం :** వ్యక్తుల మధ్య జరిగే లైంగిక ప్రవర్తన కుటుంబ ప్రమాణాలకు కట్టుబడి, కుటుంబ సభ్యులు అంగీకరించే విధంగా ఉండవలెనని సమాజం ప్రయత్నిస్తుంది. సమాజంలోని సామాజిక రీతులు కూడా లైంగిక ప్రవర్తనను నిర్వచించి, ఏది క్రమమైనదో, ఏది అక్రమమైనదో తెలుపుతుంటాయి. కుటుంబ వ్యవస్థ, మానవుని లైంగిక వాంఛలు తీరడానికి దీని ద్వారా మానవజాతి పెంపొందడానికి వీలు కల్పిస్తుంది.

**11.8.2 పోషణ :** కుటుంబం ఒక నిర్మాణాత్మక క్రమం అయినప్పటికి, అందులో ఉన్న సభ్యులను పోషించడం అనేది ఒక ప్రధాన ప్రకార్యం. పిల్లలు, అశక్తతలకు గురి అయినవారు, వృద్ధులు వీరి పోషణ పూర్తిగా కుటుంబ సంస్థపైనే ఆధారపడి ఉంటుంది.

**11.8.3 సాంఘికీకరణము :** కుటుంబ ప్రకార్యాలలో ప్రధానమయినది సాంఘికీకరణ. కుటుంబంలోనే వ్యక్తి యొక్క సాంఘికీకరణ మొట్ట మొదటగా ప్రారంభమవుతుంది. మొదట పెద్దవారు పిల్లలకు కుటుంబ నియమాలను, ప్రమాణాలను గురించి నేర్పిస్తారు. అంతే కాకుండా పిల్లలకు తల్లిదండ్రులు మంచి ప్రవర్తన నమూనాలను చూపించి, వాటిననుసరించి ప్రవర్తించవలెనని ఆదేశిస్తుంటారు. ఆవిధంగా ప్రవర్తించని పిల్లలను దండిస్తారు, శిక్షిస్తారు.

**11.8.4 అనురాగము :** అనురాగము అనేది కుటుంబంలోనే వీలవుతుంది. అనురాగము, ఆదరణ పొందలేని వ్యక్తి సమాజంలో సరైన వ్యక్తిగా జీవించలేడు. కుటుంబంలో పెద్దలు పిల్లలమీద అనురాగాన్ని, దయను చూపిస్తారు. పిల్లలు వారి మీద ప్రేమను, వినయ విధేయతలనూ చూపిస్తారు. కుటుంబంలో అలాంటి అనురాగాన్ని పొందలేని పిల్లలు సమాజంలో బాల నేరస్తులుగా తయారవుతారు.

**11.8.5. అంతస్థు ప్రకార్యము :** కుటుంబంలో పుట్టిన ప్రతి వ్యక్తికి అంతస్థులు లభిస్తాయి. ఈ అంతస్థు వ్యక్తికి కుటుంబము, మతము, కులము, లింగాన్నిబట్టి, వయస్సునుబట్టి, పుట్టుక క్రమాన్ని బట్టి లభిస్తాయి. ఒకసారి వ్యక్తి ఒక కులానికి లేదా ఒక మతానికి చెందిన కుటుంబంలో పుట్టినట్టయితే వాటికి సంబంధించిన అంతస్తు అతడు చనిపోయేవరకు అలాగే ఉంటుంది.

**11.8.6. సురక్షిత ప్రకార్యము :** కుటుంబము వ్యక్తులకు శారీరక, మానసిక, భౌతిక రక్షణ కల్పిస్తుంది. పగ, నేరము, కక్ష, సిగ్గుచేటు మొదలైనవి కుటుంబ సభ్యులలో ఎవరికి కలిగినా వాటిని సమానంగా అందరూ పంచుకొంటారు. ఆర్థికంగా సభ్యులలో ఎవరైనా ఇబ్బందులలో ఉంటే మిగిలిన వారు ఆదుకొంటారు. కుటుంబంలో యెవరైన అంగవికలులు అయితే మిగిలినవారు ఆదుకొంటారు, రక్షిస్తారు.

**11.8.7 ఆర్థిక ప్రకార్యము :** ఆర్థిక ప్రకార్యం కుటుంబంలో ప్రధానమయింది. కుటుంబ సభ్యులు కలిసి పనిచేసి ఫలితాన్ని ఉమ్మడిగా పంచుకొంటారు. తల్లి దండ్రులు డబ్బును సంపాదించి పిల్లలకు యిస్తారు. వారు వృద్ధులయినప్పుడు పిల్లలు వారిని పోషిస్తారు.

**11.8.8 శ్రమ విభజన :** కుటుంబంలో శ్రమ విభజన జరుగుతుంది. శ్రమ విభజన లింగాన్ని బట్టి, వయస్సును బట్టి జరుగుతుంది. ఈ విధంగా శ్రమవిభజన జరిగి, పనులు వేరైనప్పటికి వారి పనులు పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. సభ్యులు ఐకమత్యంగా జీవించడానికి దోహదం చేస్తుంది.

## 11.9 ఆర్థిక సంస్థలు (Economic Institutions) :

మానవులు తమ భౌతికావసరాలను తీర్చుకోవటానికి కొన్ని ఆచారాలను, అలవాట్లను అభివృద్ధి చేసుకొంటారు. కొంతకాలానికి ఆ ఆచారాలు ప్రమాణాలై ఆర్థిక సంస్థలుగా రూపొందడం జరుగుతుంది. ఈ సంస్థలలో భాగాలు ఏర్పడి పరస్పర సంబంధాలను నెలకొల్పుతుంటాయి. ఆస్థి (Property) శ్రమ విభజన (Division of Labour), వినిమయ వ్యవస్థ (System of Exchange), వర్తక వ్యాపార వాణిజ్యాలు (Business Trade and Commerce) మొదలయినవి ఆర్థిక సంస్థలు. సాంస్కృతిక, భౌతిక పరిస్థితులు ఆర్థిక నిర్మితి స్వరూపాన్ని నిర్ణయిస్తాయి.

ఆర్థిక సంస్థలు స్వతంత్రంగా ఉండవు. అవి సమాజ సంస్కృతిలో ఇమిడిఉండి, మిగిలిన రాజకీయ విద్య, మత సంస్థలమీద వాటి ప్రభావాన్ని చూపిస్తూ, ఇతర సంస్థలతో ప్రభావితమవుతూ ఉంటాయి. అంటే సామాజిక జీవనం నుంచి ఆర్థిక కార్యకలాపాలను వేరు చేయలేము.

**11.9.1 శ్రమ విభజన :** ఆర్థిక సంస్థలు ఏర్పడినప్పటినుండి శ్రమ విభజన కొద్దిగానో, గొప్పగానో ఉంటుంది. శ్రమ విభజన అంటే ఒక పనిని విభాగాలుగా విడదీసి, వాటిని కొంతమందికి వేరు వేరుగా అప్పగించి, వారందరూ కలిసి మొత్తం మీద ఆ పనిని పూర్తి చేయటం. అంటే సమాజంలోని వేర్వేరు రకాలైన వ్యక్తులు రకరకాలైన పనులు చేయటం.

**11.9.2. ఆస్థి (Property) :** ఆదిమ సమాజాలలో ఆస్తి ఉమ్మడిగా ఉండేది. సమాజంలో నూతన కల్పనలు ఎక్కువయి, తద్వారా వస్తువులు ఉత్పత్తి ఎక్కువ అయినప్పటి నుండి ప్రైవేట్. యాజమాన్యం ఏర్పడింది. ఉదాహరణకు పాశ్చాత్య పెట్టుబడిదారి విధానంలో ప్రైవేట్ యాజమాన్యానికి, సొంత ఆస్తి పద్ధతి దోహదం చేసింది. పెట్టుబడిదారి విధానం, నియంత్రిత పెట్టుబడిదారి విధానము, సోషలిజమ్, ఫాసిజమ్, కమ్యూనిజమ్, ఆస్తి, పంపకం, యాజమాన్యాలకు సంబంధించిన భిన్న ఆర్థిక తాత్విక సిద్ధాంతాలు మొదలైనవి.

## 11.10 మత సంస్థలు (Religious Institutions) :

మతాన్ని నిర్వచించవలెనన్నా, అర్థం చేసుకోవలెనన్నా చాలా కష్టము. అందుకే మతాన్ని నిర్వచించడానికి బదులు మతంలోని విభాగాలను, మత లక్షణాలను గురించి తెలుసుకోవడం మంచిది.

**మతానికి సంబంధించిన ప్రవర్తనా పద్ధతులు :**

**11.10.1 విశ్వాసాలు (Beliefs) :** ప్రకృతితో ముడిపడి ఉన్న మానవుని నమ్మకాలు అన్ని మతాలలో ప్రాధమికాంశాలు. విశ్వమంతా రెండు భాగాలుగా విడిపోతుంది. అవి 1) ప్రకృతిసిద్ధమైనది, సహజమైనది. 2) పవిత్రమైనది.

సమాజ సంస్కృతిని బట్టి విశ్వంలోని ప్రతి వస్తువును ఈ రెండింటిలో ఏదో ఒక భాగంలో చేర్చడం జరుగుతుంది. మత సంబంధమైన నమ్మకాలు శాస్త్ర దృష్ట్యా కాక అధికారం చేతగాని, తర్కం దృష్ట్యాగాని, సంప్రదాయాల దృష్ట్యా కాని రూపొంది ఉంటాయి.

**11.10.2 ఆవేశాత్మక భావాలు** (Emotional Feelings) **:** పవిత్రమైన నమ్మకాలు సాధారణంగా భయము, భక్తి, ప్రేమ, వినయము, విధేయత మొదలైన ఆవేశాత్మక భావాలతో కూడి ఉంటాయి. అందుచే వాటిని ఇతరులకు బోధిస్తున్నారు. అయితే ఈ భావాలు మతానికి, మతానికి వేర్వేరుగా ఉంటాయి.

**11.10.3 శాంతి పరచటం** (Propitiation) **:** (ప్రతి మతంలోను కొన్ని ఆచరణాత్మక ప్రవర్తనా పద్ధతులు ఉంటాయి. భగవంతుని సంతోష పెట్టడానికి, శాంతపరచడానికి వ్యక్తులు ఉపవసించడం, కొబ్బరికాయలు కొట్టడం, బలి ఇవ్వడం, నై వేద్యం సమర్పించడం మొదలైన పనులు చేస్తారు. అయితే బలి ఇవ్వడం ఒక మతంలో ఆచారమయితే వేరొక మతంలో నిషిద్ధమవుతుంది. భగవంతునికి ఏవైతే అయిష్టమో వాటిని వ్యక్తులు ఆచరించకూడదు. వాటిని నిషేధాలు (Taboos) అంటారు.

వ్యక్తి పుట్టినప్పటినుండి, చనిక్షయేవరకు మతము, మత సంస్థలు అండదండగా ఉండి సుఖ దుఃఖాలలో అతనిని శాంతింపజేస్తూ, నిరాశలో వెలుతురును ప్రసాదిస్తూంటాయి. మతము వ్యక్తికి బలాన్ని ఇస్తుంది. జీవిత పరమార్థాన్ని చూపిస్తుంది. వ్యక్తులను అదుపులో పెడుతుంది. సామాజిక నియంత్రణను సాధించగలుగుతుంది.

## 11.11 మత లక్షణాలు

1. వినయము, విశ్వాసము, భక్తి గౌరవము మొదలయినవి మత సంస్థలలోని సభ్యుల వైఖరులు, ప్రవర్తనా పద్ధతులు.
2. మత సిద్ధాంతము, మతవాదము, కర్మ సిద్ధాంతము, దాన ధర్మాలు చేయడం మొదలయినవి తాత్విక పద్ధతులు.
3. గుడి, చర్చి, దేవాలయము, మసీదు వాటిలోని సామగ్రి, మతగ్రంథాలు, మొదలగునవి మత సంస్థల సాంస్కృతిక పద్ధతులు.
4. క్రాస్, విగ్రహము, మంత్రము మొదలగునవి సాంస్కృతిక ప్రతీకలు.
5. మత చట్టాలు, పవిత్ర గ్రంథాలు, నిషేధాలు, మత విశ్వాసాలు, వ్రతాలు, వ్రత విధానాలు లిఖిత పూర్వకమైన ఆధారాలు.

## 11.12 రాజకీయ సంస్థలు - ప్రభుత్వము :

ప్రభుత్వం రాజకీయ సంస్థలలో ముఖ్యమైనది. ప్రభుత్వ ఆశయాలు, ఆదర్శాలు, లక్ష్యాలు, ప్రమాణాలు ప్రభుత్వ రాజ్యాంగంలో పొందుపరచబడి ఉన్నాయి. ప్రభుత్వాన్ని, ప్రభుత్వ సంస్థలను నడిపేవారు మానవులే. అయితే వీరు ఎన్నికల ద్వారాకాని, నియామకం ద్వారా కాని, వంశపారంపర్యంగా కాని ప్రభుత్వంలో, ప్రభుత్వ సంస్థలలో వివిధ పాత్రలను చేపట్టి, రాజ్యాంగ నిబంధనల ద్వారా, ప్రమాణాల ద్వారా మొత్తం ప్రభుత్వాన్ని నడుపుతారు. వీరు మిగిలిన ప్రజలను పాలిస్తారు. అందుచేతనే ప్రభుత్వాన్ని సామాజిక సంస్థ అంటారు. ప్రభుత్వ సంస్థ వ్యక్తులను అదుపులో ఉంచుతుంది. ప్రభుత్వానికి ఉన్న అధికారము ఎప్పుడూ చట్టసమ్మతంగానే ఉంటుంది.

అధికారానికి ఆధారం ఏమిటి అనే కోణమునుండి చూస్తే ప్రభుత్వాలు మూడు రకాలు అవి :

1) ప్రజా ప్రభుత్వము 2) సైనిక ప్రభుత్వము 3) నియంతృత్వ ప్రభుత్వము. రాజకీయ పక్షాల దృష్ట్యా చూస్తే రెండు రకాలు 1) ఏకపక్ష ప్రభుత్వము 2) మిశ్రమ ప్రభుత్వం. ప్రభుత్వం ఏ స్థాయిలో ఏర్పడింది అనే కోణంనుండి చూస్తే మూడు రకాలు అవి 1) స్థానిక ప్రభుత్వము (Local Government) 2) రాష్ట్ర ప్రభుత్వము (State Government) 3) కేంద్ర ప్రభుత్వము (Central Governent) ఏ విధమైన ప్రభుత్వమైనప్పటికి అది బ్యూరోక్రసీ ద్వారా పనిచేస్తూ ఉంటుంది.

ప్రభుత్వం, రాజకీయ సంస్థలు వేర్వేరు రకాలైన ప్రకార్యాలను నెరవేరుస్తూ ఉంటాయి. దుష్టశక్తులను అణచివేయడం, ప్రాణరక్షణ, ఆస్థి రక్షణ కల్పించడం, హక్కులను కాపాడటం. విచలనం చెందుతున్న వ్యక్తులను శిక్షించి అదుపులో పెట్టడం, ప్రజా సేవలను, కార్యకలాపాలను చేపట్టడం, న్యాయాన్ని చేకూర్చడం సాంఘికీకరణ ప్రక్రియలో తోడ్పడటం, ప్రభుత్వం ప్రధాన కర్తవ్యాలు.

**11.12.1. ప్రభుత్వం లక్షణాలు :** 1. వినయము, విధేయత, విశ్వాసము, సహకారము, మొదలగునవి సభ్యుల వైఖరులు, ప్రవర్తన పద్ధతులు. 2) సంధులు, ఒడంబడికలు, ప్రభుత్వ చట్టాలు, రాజ్యాంగం మొదలైనవి లిఖితపూర్వకమైన సంహితలు. 3) జాతీయ గీతము, జాతీయ పతాకం, ప్రభుత్వ ముద్ర మొదలగునవి సాంస్కృతిక ప్రతీకలు. 4 జాతీయవాదము, ప్రజాస్వామ్యము, మానవ హక్కులు, సర్వమానవ సౌభ్రాతృత్వము మొదలగునవి ప్రభుత్వ సంస్థల తాత్విక సిద్ధాంతాలు.

**12.12.2 ప్రభుత్వేతర సంస్థలు :** సంస్థలనేవి వాటంతట అవే సమాజ జీవనంలో ఏర్పడుతుంటాయి. ప్రజలు తమ నిత్యావసరాలను తీర్చుకోవటానికి కొన్ని ఆచరణ యోగ్యమైన పద్ధతులను కనిపెడతారు. వాటిని అచరణలో పెట్టిన కొంతకాలానికి అవి అందరు పాటించదగిన ఆచారపూర్వక్షమైన పద్ధతులవుతాయి. మరి కొంతకాలానికి ఇవి కొన్ని జానపద సంప్రదాయాలను చేపడతాయి. ఈ జానపద సంప్రద్దాయాలు ఆచార పూర్వకమైన పద్ధతులకు బలాన్ని, చేయూతను ఇచ్చి చివరకు ఆమోదాన్ని సమకూరుస్తాయి. ఈ విధంగా రాను రాను అవి బలమైన సంస్థలుగా రూపొందుతాయి.

సమాజం యొక్క వ్యవస్థాపనా భారమంతా ఈ సంస్థలే మోస్తుంటాయి. అట్లాంటి సంస్థలను సమాజశా'స్త్ర దృష్ట్యా అధ్యయనం చేస్తే సామాజిక ప్రవర్తనకు సంబంధించిన చట్టాలను, సూత్రాలను, మార్గాలను తయారు చేయటంలో వ్యక్తులకు నేర్పరితనం అర్ధమవుతుంది. వ్యక్తికిగల దైవిక, మానసిక, ప్రాధమిక అవసరాలను, కోర్కెలను, తృష్టలను, తప్పనిసరిగా సమాజము ఒప్పుకొనేటట్టు సంస్థలు చేస్తాయి. మానవునికి కావలసిన సదుపాయాలు అంటే కట్టుకొనడానికి బట్ట, ఉండటానికి వసతి, తినటానికి తిండి, విశ్రాంతి, నిద్ర, లైంగిక సంతృప్తి ఆరోగ్యము, అనుభవము మొదలైనవి సంస్థల ద్వారానే లభ్యం కాగలవు.

కొన్ని స్థిరమైన (ప్రమాణాలను సంస్థలో నెలకొల్పడాన్ని సంస్థీకరణమంటారు. అట్టాంటి ప్రమాణాలు సభ్యులకు, పాత్రలను, అంతస్థులను ఇచ్చి వాటి (ప్రకార్యాలను, పాత్రల ప్రవర్తనా విధానాలను తెలుపుతుంది. 'ప్రమాణమంటే ప్రవర్తనను ప్రతీక్షించడం. కాబట్టి సంస్థీకరణలోని ప్రవర్తన ఆశించినట్టుగా ఒక పద్ధతిలో క్రమరూపంలో ఉంటుంది. ఒకే రకమైన పాత్రను నిర్వహిస్తున్న వ్యక్తుల మూర్తిమత్వం మీద కూడ సంస్థాగత ప్రవర్తన ఆధారపడి ఉంటుంది. ఇట్లాంటి తారతమ్యాలు మూర్తిమత్వాలు చాలా తక్కువ స్థాయిలో కూడా, మొత్తం మీద సంస్థకున్న పాత్రల ప్రవర్తనతోను, సంస్థకు కావలసిన ప్రవర్తనతోను సర్దుకొనిపోతాయి.

విలియమ్ గ్రహమ్ సమ్మర్ (William Graham Summer) సంస్థలు రెండు రకాలని చెప్పాడు అవి :

1) పరివర్ధమాన సంస్థలు (Created Institutions) 2) చట్టబద్ధ సంస్థలు (Enacted Institutions)

పరివర్ధమాన సంస్థలు సహజ సిద్ధంగా, అకస్మాత్తుగా అప్పటికప్పుడు అభివృద్ధి చెందుతాయి. చట్టబద్ధ సంస్థలు ఆ విధంగా కాక ఉద్దేశ్య పూర్వకంగా, సాభిప్రాయంగా, నూతనంగా నిర్మితమవుతాయి. సమ్మర్ ప్రకారం ఇవి పురోగమిస్తున్న నాగరికతకు చెందుతాయి.

## 11.13 నిర్మాణాత్మక - ప్రకార్యాత్మక లక్షణాలు - ప్రధానంగా తొమ్మిది రకాలు. అవి :

1. విలువలు రూపొందడం (Formation of Values)
2. భావనలు, ఆదర్శాలు (concepts and ideals)
3. ప్రమాణాలు (Norms)
4. వైఖరులు, అలవాట్లు, పాత్రలు (Attitudes, Habits and Roles)
5. సంస్కారము, కర్మకాండ (Ritual and Ceremony)
6. సిబ్బంది, మానవుల సంఘాలు (Personnel and Associations of Humanbeings)
7. ప్రతీకలు, ప్రయోజనకరమైన భౌతిక సామగ్రి (Symbolic and Utilitarian Physical Equipment)
8. ప్రవర్తన సంహితలు (Codes of Behaviour)
9. తాత్త్విక సిద్ధాంతాలు (Ideologies)

**11.13.1 విలువలు, భావనలు, ఆదర్శాలు :** ప్రతి సంస్థకు కొన్ని ఆర్థిక, రాజకీయ, మత, శాస్త్రీయ విలువలు ఉంటాయి. వీటితోపాటు కొన్ని భావాలు, ఆదర్శాలు కూడా ఉండి వాటి ద్వారా తమ లక్ష్యాలను సాధించుకోడానికి ప్రయత్నిస్తారు. ఈ విలువలు వ్యక్తుల గత అనుభవం నుంచి, ప్రస్తుత అనుభవం నుండి ఏర్పడి, ఏది మంచో, ఏది కావాలో ఏది అవసరం లేదో తెలుపుతాయి.

**11.13.2 ప్రమాణాలు :** ప్రతి సంస్థకు ప్రమాణాలు కొన్ని ఉంటాయి. ఈ ప్రమాణాలు సంస్థలలోని సభ్యుల ప్రవర్తనను అదుపులో పెట్టి కొన్ని నియమనిబంధనలను ఏర్పరచి, కొన్ని సాంప్రదాయాలను, ఆచారవ్యవహారాలను, నమ్మకాలను పాటించేటట్టు చేయటం జరుగుతుంది. ఈ ప్రమాణాలే సభ్యుల పాత్రలను, ఆ పాత్రలకు తగ్గ అంతస్తులను కేటాయించి నిర్వర్తిస్తాయి.

11.13.3 వైఖరులు, అలవాట్లు, పాత్రలు : సంస్థకున్న విలువలు, తాత్త్విక సిద్ధాంతాలు, సంహితలు ప్రతిసభ్యునికి సంస్థాగత సంబంధాలను నిర్ణయిస్తాయి. చివరికి వ్యక్తి వాటికి అలవాటుపడిపోతాడు. ఆ విధంగా సంస్థకు ఒక స్థిర రూపము ఏర్పడుతుంది. చివరకు అది సభ్యుల వైఖరులలోను, అలవాట్లలోను, పాత్రల ప్రవర్తనలోను ప్రతిబింబిస్తుంది.

**11.13.4 సంస్కారము - కర్మకాండలు :** కొన్ని సంస్కారాలు, కర్మకొండలు సంస్థలకు ఉంటాయి. సంస్థలు సభ్యులకు కొన్ని మార్గాలను సూచిస్తాయి. ఇవి వ్యక్తుల చర్యలను అలవాటుగా మారుస్తాయి. వ్యక్తులు వాటిపట్ల భయంతో, భక్తితో ఆచరణలో పెడతారు. పైగా ఈ సంస్కారాలు, కర్మ కాండలు, సాంప్రదాయాలతోను, విశ్వాసాలతోను, నమ్మకాలతోను కూడి ఉంటాయి.

**11.13.5 సిబ్బంది మానవుల సంఘాలు :** ప్రతి సంస్థలోను వివిధ సంఘాలు ఉంటాయి. సంస్థకు ఎన్నో ప్రకార్యాలుంటాయి. వీటిని నెరవేర్చడానికి కొంతమంది సిబ్బంది అవసరము. ఈ సిబ్బంది కొన్ని కారణాలవల్ల విభేదీకరణ చెందుతూ ఉంటారు. వారు అనేక సంవర్గాలుగా విడిపోతారు. వీరు కొన్ని సంఘాలను ఏర్పరచుకొని తమ లక్ష్యాలను కోర్కెలను నెరవేర్చుకుంటారు.

**11.13.6 ప్రతీకలు, ప్రయోజనకరమైన భౌతికసామగ :** ప్రతి సంస్థకు కొన్ని ప్రతీకలు, ప్రయోజనకరమైన భౌతికసామగ్రి ఉంటాయి. అయితే ఇవి సంస్థకు సంస్థకు మారుతూ ఉంటాయి. ఈ ప్రతీకలను బట్టి వ్యక్తులు తమ తమ సంస్థలను గుర్తించవచ్చు. ఉదాహరణకు కుటుంబానికి ఇల్లుబీ మతానికి గుడి, విద్యకు పాఠశాల, వ్యాపారానికి ట్రేడ్ మార్కు, దేశానికి జాతీయపతాకం,

జాతీయగీతం మొదలగునవి ప్రతీకలు. వీటితోపాటు వాహనాలు, కుర్చీలు, బెంచీలు, పూజాద్రవ్యములు, గంటలు మొదలగునవి భావప్రసార సాధనాలు. వీటి సహాయంతో సభ్యులు తమ చర్యలను, ప్రకార్యాలను నెరవేరుస్తారు.

**11.13.7 ప్రవర్తన సంహితలు :** ప్రతి సంస్థ తన సభ్యుల పాత్ర పోషణకు తర్ఫీదునిస్తుంది. అంతేగాక వారి పాత్రలు పోషించే, విధానాలు, ప్రవర్తనాసరళి మొదలయినవి సంస్థ నియమనిబంధనలలో పేర్కొనటం జరుగుతుంది. ఈ ప్రవర్తనా సంహితలవల్లనే వ్యక్తులు అదుపు ఆజ్ఞలలో ఉంటారు. ఉదాహరణకు వివాహవిధులు, ప్రతిజ్ఞలు మొదలయినవి. పెండ్లినాడు భార్యా భర్తలనుంచి ఎన్ని ప్రమాణాలు తీసుకొన్నా, కొంత కాలానికి ఒకరినొకరు నిందించుకొని ఒకరిమీద ఒకరు అవిశ్వాసాన్ని ప్రకటించుకొని, 'ప్రతీక్షించిన విధంగా ఇద్దరూ ప్రవర్తించక పోవచ్చు. ఈ ప్రవర్తనా సంహితలు వ్రాత పూర్వకంగా లేనప్పుడు వాటిని ధిక్కరించే అవకాశం ఉంది.

11.13.8 తాత్విక సిద్దాంతాలు : తాత్విక సిద్దాంతమంటే కొన్ని ఉద్దేశాల వ్యవస్థ. వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా ఎందుకు ప్రవర్తించవలెనో, వారు ఆశించిన విధంగా ఎందుకు ప్రవర్తించలేక పోతున్నారో తాత్విక సిద్దాంతాలు వివరిస్తాయి. తాత్విక సిద్దాంతాలు సంస్థలకు ఉన్న నమ్మకాలు, ఆశయాలు తెలుసుకొని దానిని బట్టి వ్యక్తులు ఏయే సంస్థలలో సభ్యత్వం కోరవచ్చునోబీ కోరగూడదో తెలుపుతుంది. ఈ తాత్విక సిద్దాంతాలవల్లనే సంస్థల గురించి వాటి ఆశయాలను గురించి, నమ్మకాలగురించి సాధారణ ప్రజలకు తెలుస్తుంది. ఏ తాత్విక సిద్దాంతము గొప్పదో, దేనికి ఎంత విలువ, ప్రతిష్ట ఉన్నాయో చెప్పవలెనంటే ఆ తాత్విక సిద్ధాంతాలలో ఉన్న సంస్థలలోని సభ్యుల సంఖ్యను బట్టి, వారి విశ్వాసాలను బట్టి చెప్పవచ్చు.

సమాజంలోని సంస్థలకు ఐదు జీవితదశలుంటాయి అవి :

1) వ్యవస్థాపన ప్రారంభ దశ : సమాజంలోని సమస్యలను రూపుమాపడానికి, అలజడులను తగ్గించడానికి అనుకూలంగా సంస్థను ఏర్పాటు చేస్తారు. సంస్థ వ్యవస్థాపన లక్షణాలు పొందుపరచుకొంటుంది. నాయకులు సంస్థలలో సంహితలను, చట్టాలను దృష్టిలో ఉంచుకొని వ్యక్తులకు విధులు, ప్రకార్యాలు కేటాయిస్తారు. ఈ దశ అంతమొందేసరికి తాత్విక సిద్దాంతము మొదలైనవి ఏర్పడతాయి.

**2) సామర్థ్య దశ :** వ్యవస్థాపన ఏర్పడి సభ్యులు ఆ వ్యవస్థాపన ద్వారా సంఘటితమై, ఐకమత్యంగా ఉండి, ఎవరి పనులు వారు సక్రమంగా నెరవేర్చుకోవటం వల్ల సభ్యుల అవసరాలు తీరుతుంటాయి. దీనివల్ల సభ్యులలో ఉత్సాహం, సామర్థ్యం పెరుగుతుంది. సంస్థలలో మంచి సమర్ధతతో కట్టుదిట్టంగా లక్ష్యాలు, విలువలు, ప్రమాణాలు ఏర్పడతాయి. వాటిని సభ్యులు అంగీకరించి పాటిస్తారు. యెవరూ ధిక్కరించరు.

**3) రూపబద్ధమైన, నియమబద్ధమైన వ్యవస్థ :** నియమబద్ధత ఎక్కువయ్యేసరికి (ప్రకార్యాలలో సామర్థ్యము తగ్గిపోతుంది. తాత్త్విక సిద్దాంతాలు, సంహితలు ధర్మాలను మరచి వాటి పవిత్రతను మాత్రం వాడుకుంటూ ఉంటారు. సభ్యులు తమ అధికారాలను దుర్వినియోగం చేసుకొంటారు. ఈ విధంగా సంస్థలోని వనరులు తప్పుదారిబట్టి, వృధాఅయి, చివరకు సభ్యుల ప్రయోజనాలను సాధించడానికి తోడ్పడకుండా, నియమాలు నియమాలకోసమే ఉంటాయి, అనే భావన సంస్థతో ఏర్పడుతుంది.

**4) అవ్యవస్థిత దశ :** సంస్థయొక్క వ్యవస్థాపన కుంటుపడుతుంది. అది దానికున్న ప్రభావాన్ని, సమర్థతను కోల్పోతుంది. ప్రమాణాలను సభ్యులు లక్ష్యపెట్టరు. సంస్థమీద విశ్వాసం ఉంచరు. వృత్తిరీత్యా, ఆవేశరీత్యా అందులో ఉన్నవారు తమ సంస్థను పునర్వ వస్థీకరించుకోవాలని ప్రయత్నిస్తారు. అటువంటి స్థితిలో ఉన్న సంస్థయొక్క తాత్విక సిద్దాంతాలను ఎవరూ నమ్మరు పాటించరు.

**5) పతనము లేదా పునర్వ్యవస్థిత దశ :** చివరిదశలో ఉన్న సంస్థ పతనమవుతుంది లేదా పైన చెప్పిన విధంగా పునరుద్దరించ బడుతుంది. అంటే సమాజంలో ఆ సంస్థ తొలగి పోతుంది. లేదా పునర్వ్యవస్థితి పొంది క్రొత్త శాఖలను, 'క్రొత్తసభ్యులను, క్రొత్త ప్రమాణాలను, విలువలను, లక్ష్యాలను, తాత్త్రిక సిద్ధాంతాలను ఏర్పరచుకొంటుంది. అంటే తిరిగి ప్రారంభ దశకు చేరుతుంది. అందుచేతనే సంస్థలోని దశలను జీవిత చక్రంలోని దశలుగా చెప్పవచ్చును.

## 11.14 సముదాయము (Community) నిర్వచనము - లక్షణాలు

సముదాయము సమాజ నిర్మితిలో ఒకటి. నిత్య జీవితంలో సముదాయమనే పదాన్ని అస్పష్టంగా వాడటం జరుగుచున్నది. తరచుగా మనము హిందూ సముదాయమని, కులసముదాయము అని వాడుతుంటాము. వాస్తవానికి సముదాయం అనే పదాన్ని ఆ దృష్టిలో వాడరాదు. సమాజశాస్త్ర దృష్టితో చూసినప్పుడు సముదాయమనే పదాన్ని కొన్ని భౌగోళిక హద్దుల నడుమ ఉన్న స్థలంలో నివసించే ప్రజలు, పరస్పరాధారాలైన శ్రమ విభజనను పొంది ఉండి, వారందరు ఒకే సంస్కృతిని పంచుకొంటూ, తాము ఆ సముదాయానికి చెందినవారమనే భావాన్ని ఏర్పరచుకొంటూ, ఆ సభ్యులందరు కలిసికట్టుగా, వ్యవస్థాపన పూర్వకంగా పనిచేస్తూ ఉ ఁడే ప్రజా సమూహాలను సముదాయమంటారు.

ప్రతి సముదాయములోను కొన్ని సామాజిక సంస్థలు ఉంటాయి. అవి సాంఘిక, దైవిక అవసరాలతో కూడినవి. అట్లాంటి అవసరాలను సంస్థలద్వారా తీర్చటం జరుగుతుంది. సంస్థలలోని సభ్యులు సంస్థాగత పాత్రల పరస్పర చర్యలు జరుపుకోవటం వల్ల సముదాయాలలో నివశిస్తున్న సభ్యులు పరస్పరము అభిరుచులను పెంచుకొని, ఆవేశాత కమైన ప్రేమను పెంపొందించుకొంటారు. అట్లాంటి అన్యోన్య సంబంధాలు, పరస్పరచర్యలు పరిమితమైన హద్దులుగల ప్రాంతంలోనే జరుగుతుంటాయి. కాబట్టి ప్రజలు, పరస్పరచర్యలు, ప్రాంతము అనేవి సముదాయానికి మూలము. ఒకరిని దృష్టిలో పెట్టుకొని మరొకరు ప్రవర్తిస్తూ, మొత్తం మీద సముదాయంలోని వ్యక్తులందరూ పోటి, సంఘర్షణ, సహకారము, సమైక్యము మొదలైన ప్రక్రియలను జరుపుకొంటారు.

'సముదాయము' అనే పదాన్ని సమాజ శాస్త్ర వేత్తలు పలురకాలుగా నిర్వచించారు. మెకైవర్ (Maciver) అభిప్రాయంలో ఏదైనా ఒక ప్రాంతంలో సామాజిక ఐక్యతతో, సామాజిక జీవనాన్ని గడిపితే ఆ ప్రాంతాన్ని సముదాయమనవచ్చు.

**2) బొగార్డస్** (Bogardus) : "ఒక నిర్ణీత ప్రాంతంలో సహభావంతో నివసిస్తున్న సామాజిక సమూహాన్ని సముదాయము'' అని నిర్వచించారు.

**3) కింగ్స్ లేడివిస్** (Kings-lay-Davis) : మాటలో "సాంఘిక జీవనంలోని అన్ని అంశాలను చుట్టి వేయగల చిన్న ప్రాంతీయ సమూహం''

**4) పార్క్, బర్గెస్, హార్వీజోబాగ్** (park, Burgees and Harveyzor Baugh) అభిప్రాయం ప్రకారం "కేవలం గ్రామం, పట్టణం, నగరాలు మాత్రమే సముదాయాలు'' కాని సమాజశా'స్త్రజ్ఞులు అందరూ ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసిస్తూ, పరస్పర గుర్తింపు సంఘీభావం ఉన్న కొందరు వ్యక్తుల సమూహాన్ని సముదాయము అని అంగీకరించారు.

**సముదాయము - లక్షణాలు :**

సముదాయానికి ఈ క్రింది లక్షణాలు ఉంటాయి.

1) ప్రజలు

2) కొన్ని భౌగోళిక హద్దుల మధ్య ఉన్న స్థలము

3) పరస్పరాధారమైన శ్రమవిభజన

4) ఉమ్మడి సంస్కృతి, ఉమ్మడి వ్యవస్థ

5) సభ్యులందరిలోను ఆ సముదాయమునకు చెందినవారమనే భావన

6) చైతన్య పూర్వకమైన వారి ఏకత

7) సభ్యులందరు వ్యవస్థాపన పూర్వకంగా పనిచేయటం.

పైన పేర్కొన్నవాటిలో ఏవి లోపించినా అది సముదాయం అనిపించుకోదు.

### 11.15 సముదాయము - రకాలు :

పరిమితమైన, వ్యివసాయకమైన లేదా విస్తీర్ణమైన, పారిశ్రామిక, వాణిజ్య సంబంధమైన జనాభాను బట్టి సముదాయాలను మూడు రకాలుగా విడదీయటం పరిపాటి అవి.

1) జానపద సముదాయాలు

2) గ్రామీణ సముదాయాలు

3) నగర సముదాయాలు

సాధారణంగా కొన్ని పల్లెలు, జానపద సముదాయాలు కలిసి ఒక (గ్రామంగాను, అట్లాగే కొన్ని (గ్రామాలు కలిసి ఒక పట్టణంగాను రూపొందుతాయి. కొన్ని నగరాలలో (గ్రామీణ లక్షణాలు, (గ్రామాలలో నగర లక్షణాలు కనబడతాయి. అందుచేత భౌగోళిక పరిస్థితులను బట్టిగాక, సముదాయంలోని ప్రజల జీవిత విధానాలను బట్టి నగరాన్ని, (గ్రామాన్ని నిర్ణయించాలి. సముదాయంలోని ప్రజల సంఖ్యను బట్టికూడా నిర్ణయించవచ్చును.

### 11.16 జానపద సముదాయము (Folk Community) :

కొంతమంది సమాజశాస్త్ర వేత్తలు జానపద సముదాయము, గ్రామీణ సముదాయము ఒకటే అనే భావాన్ని వ్యక్తం చేసినారు. రాబర్ట్ రెడ్‌ఫేల్డ్ (Robert Retfiled) మాత్రం జానపద సముదాయం, గ్రామీణ సముదాయం వేర్వేరు అని భావించాడు. రెడ్‌ఫేల్డ్ అభిప్రాయం ప్రకారం జానపద సముదాయము చిన్నది. ఇది ఒంటరిగా ఉంటుంది. ఇది నిరక్షరాస్యులైన వ్యక్తులతో కూడినటువంటిది. అటువంటి సముదాయంలోని ప్రజల జీవిత విధానాలు సంప్రదాయాలుగా ఏర్పడి, తద్వారా జానపద సంస్కృతి ఏర్పడుతుంది. వ్యక్తుల సంబంధాలు బంధుత్వాల ద్వారా అల్లుకొని ఉంటాయి. కుటుంబమే అన్ని ప్రక్రియలకు ఆలవాలము. లౌకికం కంటె మతవిశ్వాసాలే పై చేయిగా ఉంటాయి. ఈ లక్షణాలకు విరుద్ధంగా ఉన్న సముదాయమే గ్రామీణ సమూహము.

### 11.17 గ్రామీణ సముదాయము (Rural Community)

ప్రపంచంలో ఇంచుమించు అన్ని సముదాయాలు గ్రామీణ సముదాయాలుగా ఉండి, కాల క్రమేణ ఆర్థిక వ్యవస్థ సంక్లిష్టమై, ఉన్నతమైన శ్రమ విభజన, విశిష్టీకరణ చోటు చేసుకొని, నగర సముదాయాలుగా మారినవే. నేటికి ప్రపంచ జనాభాలో అధిక భాగం గ్రామీణ సముదాయాలె. పరిమితమైన ప్రాంతములు కలిగి, సభ్యులు ఉమ్మడి అభిరుచులతోను, ఉమ్మడి ప్రకార్యాలతోను ఉండి, వాటిలో భాగస్వాములుగా ఉంటారు. కావున వారిలో వారికి ఎక్కువ సంబంధాలు ఉండి, అవసరం వస్తే అందరూ ఒకతాటిమీద

నిలబడతారు. వీరు ఆచారాలను, నమ్మకాలను, సాంప్రదాయాలను గౌరవిస్తారు, పాటిస్తారు. వీరికి ముఖ్య వృత్తి వ్యవసాయము. పశువుల పెంపకము, పాడి, చేపలు పట్టడం మొదలైనవి కూడా వీరి ప్రధాన వృత్తులు. వీరు ఎప్పుడూ ప్రకృతితో సంబంధం పెట్టుకుంటూ దానిమీద ఆధారపడి జీవిస్తారు. చట్టాల ప్రమేయం ఉండదు. జానపదరీతులు, సామాజిక సంబంధాలు, ఆచారాలు, వ్యక్తులను అదుపులో ఉంచుతాయి. వీరు సామాజిక మార్పులకు ఇష్టపడరు.

## 11.18 గ్రామీణ సముదాయ లక్షణాలు :

**11.18.1 పృథక్కరణము :** గ్రామీణ సముదాయాలు భౌతికంగా ఒంటరిగా ఉంటాయి. దీనికి కారణము కొంతవరకు వారిలో అధిక సంఖ్యాకులు నిరక్ష్యరాస్యులుగా ఉండటము, సరి అయిన వార్తాసౌకర్యాలు లేక పోవడం, రోడ్డు రవాణా సౌకర్యాలు లేకపోవడం. ఏ విధంగా చూసినా గ్రామీణ సముదాయము మిగిలిన సముదాయాలతో సంబంధాలు పెట్టుకోలేక ఒంటరిగా ఉ ంటుంది.

**11.18.2 సాధర్మము :** గ్రామీణ సముదాయము భౌతికంగా ఒంటరిగా ఉండటంవల్ల, సముదాయంలోని ప్రజలు సాధర్మ్య లక్షణంతో ఉంటారు. ఈ సాధర్మ్యము వారి సంస్కృతిద్వారా, సంవర్గలక్షణం ద్వారా కూడా వస్తుంది. సముదాయము ప్రజలలో స్వవర్గవాదాన్ని, సాంప్రదాయకవాదాన్ని పెంపొందించి తద్వారా ఐకమత్యాన్ని, సుధృడత్వము సాధిస్తుంది.

**11.18.3 వ్యవసాయిక ఉద్యోగిత :** (గ్రామీణ సముదాయంలోని ప్రతి వ్యక్తి కొద్దిగానో, గొప్పగానో వ్యావసాయిక జీవిత విధానాలపై ఆధారపడతాడు. వ్యవసాయము ప్రజల ముఖ్యవృత్తి. వీరు ప్రకృతిశక్తులను ఎదుర్కొన వలసివస్తుంది. సముదాయంలోని ప్రజలందరికి సమస్యలు ఇంచుమించు ఒకటే.

**11.18.4 జీవన నిర్వహణ, ఆర్థిక విధానము :** గ్రామీణ సముదాయంలోని వ్యక్తులు తాము ఉపయోగించే వస్తువులను ఉత్పత్తి చేసుకొని, ఇతరులమీద ఆధారపడకుండా జీవిస్తూ ఉంటారు. సముదాయంలో వ్యక్తి అంతస్తు అతనికున్న పొలము పంటలు, పాడి పశువులు, పాలికాపులు మొదలైన వాటిని బట్టి నిర్ణయించడం జరుగుతుంది. పైన చెప్పినవన్నీ ఒకప్పటి (గ్రామీణ సముదాయ లక్షణములు. కాని (గ్రామీణ సముదాయాలలో ప్రస్తుతం ఎన్నో మార్పులు వచ్చినవి. ఇప్పుడు (గ్రామీణ సముదాయాలకు ఉన్న ఒంటరితనము పూర్తిగా పోయింది. ఎక్కడికక్కడ తంతి-తపాల, రవాణా సౌకర్యాలు, రోడ్డు రవాణా సౌకర్యాలు వచ్చినవి. విద్యాధికులు అధికమవుతున్నారు. వ్యవసాయంకూడా ఆధునిక పద్ధతుల ద్వారా కొనసాగిస్తున్నారు. నిరక్ష్యరాస్యతతో పాటు, సంప్రదాయాల, ఆచారాల, నమ్మకాల బలము పూర్తిగా సన్నగిల్లుతుంది.

## 11.19 నాగరిక సముదాయము (Urban Community) :

నాగరికతకు ఆలవాలమైన సముదాయాన్ని నగర లేదా నాగరిక సముదాయమని చెప్పవచ్చు. నాగరిక సముదాయము సామాజిక పరివర్తనలకు ఆలవాలము. శ్రమవిభజన నాగరిక సముదాయంలో ఎక్కువగా ఉంటుంది. వివిధ వృత్తులపైన, సామాజిక వర్గాలమీద, వర్తక, వాణిజ్య, వ్యాపార సాధనాల మీద, ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలపైన ఆదారపడి ఉంటుంది. నగర సముదాయంలో నగరీకరణతోబాటు పారిశ్రామికీకరణ కూడా జరుగుతుంది.

నగరాలను నాగరిక సముదాయాలుగా పిలుస్తాము. నగరాలు మానవ నాగరికతా వికాసాలకు, పురోభివృద్ధికి ఆయువు పట్టు వంటివి. నగరాలు వర్తక వ్యాపారాలకు, పారి'శ్రామికాభివృద్ధికి, విద్యకు, సాంకేతిక పరిజ్ఞానానికి, నాగరికతకు తదితరమైన వాటికి కేంద్రస్థానాలు. నగరం అనే పదం లాటిన్ భాషలోని "సివిటాస్" (Civitas) అనే పదం నుంచి వెలువడిందని చెప్పవచ్చు.

వర్తక, వాణిజ్యాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి ఈ రెండు గ్రామీణ సముదాయాన్ని, గ్రామీణులను, గ్రామీణ జీవిత విధానాలను పూర్తిగా మార్చివేస్తున్నాయి. పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాలైన పట్టణాలలో ఉన్న ఉపాధి అవకాశాల కొరకు %ళి%గ్రామ ప్రజలు వలసరావడం సంభవిస్తున్నది. ఈ విధంగా నగరాలు వైధర్యతను పెంపొందిస్తున్నాయి. అందువలన నగరాల్లో వనరులు తగ్గిపోయి చాలా మందికి అందకుండా ఉన్నాయి.

## 11.20 గ్రామీణ సముదాయానికి - నాగరిక సముదాయానికి వ్యత్యాసాలు

| | గ్రామీణ సముదాయము | | నాగరిక సముదాయము |
|---|---|---|---|
| 1. | గ్రామీణ సముదాయంలోని సభ్యుల మధ్య గెమైన్‌షాఫ్ట్ సంబంధాలు ఉంటాయి. స్నేహము, బంధుత్వము, ముఖా ముఖి సంబంధాలు ఉంటాయి. | 1. | నాగరిక సముదాయంలోని సభ్యుల మధ్య గెమైన్ షాఫ్ట్ సంబంధాలు ఉండవు. అవైయుక్తిక సంబంధాలు సన్నిహిత సంబంధాలు తక్కువ. |
| 2. | గ్రామీణ సముదాయము మతపరమైన సముదాయము సామాజిక పరివర్తనలు సమ్మతించరు. మతపరమైన సంబంధాలు ఉంటాయి. పాత్రలు ఆచారాలతోను, సాంప్రదాయాలతోను నిర్వచించడం జరిగింది. | 2. | నాగరిక సముదాయము లౌకిక సముదాయము. దీనిలో సామాజిక పరివర్తనలు ఎక్కువ. పాత్ర వ్యక్తుల సాధనము మీద ఆధారపడి ఉంటుంది. |
| 3. | ఈ సముదాయము సధర్మ్య సముదాయము. పరిమితమైన ప్రదేశంలో పరిమితమైన వ్యక్తులు నివసిస్తూ ఉంటారు. విభేదీకరణం తక్కువ. | 3. | ఈ సముదాయము వైధర్మ్యం పొందినటువంటిది. వ్యక్తులలో విభేదీకరణము ఎక్కువగా ఉంటుంది. వ్యక్తుల సంబంధాలు కూడా వైధార్మ్యాన్ని పొంది ఉంటాయి. |
| 4. | ఈ సముదాయములోని వ్యక్తి తక్కువమందితో సన్నిహిత సంబంధాలు పెట్టుకొంటాడు. ఆ సంబంధాలు వ్యక్తిగతంగా ఉంటాయి. | 4. | నాగరిక సముదాయంలోని వ్యక్తికి ఎక్కువ మందితో సంబంధాలు ఉంటాయి. కాని వారితో మనస్ఫూర్తి సంబంధాలుండవు. వ్యక్తులలో మనస్ఫూర్తి సంబంధాలుండవు. |
| 5. | వ్యక్తులలో పరిచయాలు ఎక్కువ. సముదాయంలో ఒక వ్యక్తిని గురించి - అతని స్వభావము, ఆస్థి మొదలైన వివరాలు- అందరికి తెలుస్తుంది. | 5. | ఈ సముదాయంలో పరిచితులు తక్కువ, వ్యక్తులు అనామకులుగా ఉంటారు. అతని యొక్క వేషధారణను బట్టి ఏ వ్యక్తి ఎవరో ఏమి చేస్తుంటాడో చెప్పవచ్చు. అంతేగాని అతని గురించి మిగిలినవారికి తెలియదు. |

## 11.21 పారిభాషిక పదములు :

1. సంఘాలు : Associations
2. సంస్థలు : Institutions
3. ఉద్యోగ స్వామ్యము : Bureacucracy

4. వాత్సల్య : Affectional
5. ఏక వివాహము : Monogamy
6. బహు వివాహము : Polygamy
7. బహు భర్తృత్వము : Polyandry

## ప్రశ్నలు

1) సంఘము అనగానేమి? నిర్వచించి ప్రధాన లక్షణాలను వివరించుము?
2) సంస్థలు అనగానేమి? అవి ఎన్ని రకాలు సోదాహరణములుతో వివరించుము?
3) కుటుంబము నందలి రకాలను వివరించుము
4) వివాహము అనగా నేమి? అవి ఎన్ని రకాలు?
5) కుటుంబ విధులను వివరించుము.
6) సముదాయము అనగానేమి? సముదాయ లక్షణాలను అందలి రకాలను వివరించుము.
7) ఆర్థిక - మత సంస్థలను గురించి క్లుప్తంగా ఒక వ్యాసము వ్రాయుము.
8) బి రాజకీయ సంస్థలను వివరించుము.

పాఠం - 12

# శక్తి - అధికారము


12.0 లక్ష్యం

12.1 శక్తి - అధికారము - వివరణ

12.2 శక్తి - నిర్వచనము

12.3 శక్తి - ముఖ్యమైన అంశాలు

12.4 అధికారము - అర్థము

12.5 అధికారము రకాలు

12.6 సారాంశము


## 12.0 లక్ష్యం

సామాజిక వ్యవస్థ పటిష్టముగ ఉండి సామాజిక వ్యవస్థాపన సక్రమముగా కొనసాగుటకు పాత్ర అంతస్థులు ప్రాధాన్యతపై పాఠములో పోత్ర అంతస్తుల ద్వారా వ్యక్తికి సంక్రమించే శక్తి అధికారాలను గురించి తెలుసుకుందాము. సమాజంలోని వ్యక్తులు తమకు కొంత వ్యతిరేకత ఉన్నప్పటికి తమ ప్రయోజనాలను కోర్కెలను తీర్చుకొనే సామర్థ్యాన్ని శక్తి అని చెప్పవచ్చు. ఒక వ్యక్తికి ఉన్న శక్తి సామర్థ్యాలను బట్టి అతను అధికారమును చలాయించడము సహజముగ జరుగుతుంది.

## 12.1 శక్తి - అధికారము - వివరణ :

సమాజంలో కొందరు వ్యక్తులు ఇతరుల కంటే ఎక్కువ శక్తి సామర్థ్యాలను అదే విధంగా ఒక సమూహము మరియొక సమూహం కంటే ఎక్కువ సామర్థ్యమును కలిగి ఉండటం పరిపాటి. అదే విధంగ వ్యక్తులు లేక సమూహాలు తమకు కలిగి ఉన్న శక్తి సామర్థ్యాలను ఆధారము చేసుకొని అధికారమును చలాయిస్తు ఉంటారు. ఈ విధంగ పాత్ర, అంతస్సు, శక్తి, అధికారము మొదలైన అంశముల ఆధారంగ సామాజిక వ్యవస్థ పటిష్టంగ ఉండి సామాజిక వ్యవస్థాపన సజావుగా సాగిపోతుంది.

## 12.2 శక్తి - నిర్వచనము

సామాజిక శక్తి ప్రతి సమాజంలోను సామాజిక ప్రతిచర్యల ద్వారా స్ఫుటమవుతుంది. శక్తి వ్యక్తుల మధ్య ఏర్పడే సామాజిక సంబంధాలలో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తుంది. సామాజిక శక్తిని సమాజ శాస్త్ర వేత్తలు ఈ క్రింది విధంగ నిర్వచించినారు. కింగ్స్ లె డేవిస్ (Kingsley Davis) : వ్యక్తి తనసొంత లక్ష్యాలను సాధించుట కొరకు కలిగియుండెడి ప్రవర్తన.

## 12.3 శక్తి - ముఖ్యమైన అంశాలు :

ఒక వ్యక్తి ఇక సందర్భంలో శక్తి మంతుడై ఉన్నప్పుడు, మరొక సందర్భంలో కూడ శక్తి మంతుడై ఉండవలెనని నియమము లేదు. వ్యక్తి ఇతర వ్యక్తులను ప్రభావితం చేయడంపైనే శక్తి అనేది ఆధారపడి ఉంటుంది. ఇతరులను ప్రభావితం చేయడంలో కొన్ని ముఖ్యమైన అంశాలు వ్యక్తులకు తోడ్పడుతు ఉంటాయి. అవి :

1. ఇతరులకు తెలియని క్రొత్త విషయాలను వారికి తెలియజేసే సామర్ధ్యమును కలిగిఉండుట.

2. తాము కలిగియుండెడి విజ్ఞానాన్ని అనుభవాన్ని సహృదయతను ఆధారము చేసుకొని ఇతరులకు సలహాలు ఇవ్వగలిగెడి సామర్థ్యమును కలిగిఉండుట.

3. ఇతరులను లేక అనుచరులను ఆజ్ఞాపించగలిగెడి అధికార స్వరమును కలిగిఉండటం,

4. చతుర సంభాషణ చాతుర్యమును కలిగిఉండుట.

5. ఇతరులను భయపెట్టకలిగెడి సామర్థ్యమును కలిగి ఉండుట.

6. పనులను ఫలప్రదముగ నెరవేర్చుకొనుటకు ఆజ్ఞలను జారీ చేయుట లేదా వేడుకొనుట, ప్రార్ధించుట.

పైన చెప్పిన అంశాలన్ని కూడ వ్యక్తి అవలంభించి ఇతరులను ప్రత్యక్షముగా కాని పరోక్షంగా కాని ప్రభావితం చేయడం జరుగుతుంది. పైన చెప్పిన అంశములతో పాటుగా వ్యక్తి హెూదా, ధనము, సామాజిక సంబంధాల విస్తృతి, గతకాలంలో సాధించిన ఘన కార్యాలు వాటివలన పొందిన ప్రిష్టలతో పాటుగా శారీరక లక్షణాలైన ఎత్తు, బలము, అందము, మొదలయిన అంశాలు కూడ వ్యక్తి శక్తివంతుడు కావటానికి సహాయపడతాయి.

ఒక సందర్భంలో ఒక వ్యక్తి శక్తి మంతుడుగా ఉన్నప్పటికి వేరొక సందర్భంలో కూడ లేక అన్ని సందర్భములో కూడ శక్తివంతుడై ఉండవలెనని నియమము లేదు... ఉదాహరణకు, ఒక రాజకీయవాది ఓటరుపై ప్రభావము చూపించు శక్తి కలిగి ఉ ండవచ్చు. కాని తన సహ రాజకీయ వాదులపై ప్రభావశక్తి చూపింపలేకపోవచ్చు. అదే విధంగ ఒక విద్యార్థి బలవంతుడై ఉండి పెద్ద బరువులను లేపగలిగెడి శక్తిని కలిగి ఉండవచ్చు. కాని తన స్నేహితులను ప్రభావితం చేసే శక్తి కలిగిఉండక పోవచ్చును.

వ్యక్తి యొక్క శక్తిని అంచనా వేయుటకు ఈ క్రింది రెండు అంశములు సహాయపడతాయి.

1. వ్యక్తి యొక్క శక్తివలన ఎంతమంది వ్యక్తులు ప్రభావితం చెందారు?

2. ఎన్నిసార్లు ప్రభావితం చెందారు?

వ్యక్తులు ఎంత ఎక్కువగా వ్యక్తి లేక నాయకుని ద్వారా ప్రభావితం చెందుతారో అంతగా వ్యక్తి లేక నాయకుడు శక్తిమంతుడై ఉంటాడు. ఉదాహరణకు ప్రధానమంత్రి పదవిని నిర్వహించే వ్యక్తి ఉన్నత అంతస్తునే కాకుండ ఉన్నత శక్తిని కూడ కలిగి ఉ ంటాడు. ఇది సహజము కాని కొన్ని సందర్భాలలో ఏ అంతస్తు, హెూదా లేని వ్యక్తులు కూడ ఇతరులను ప్రభావితం చేసె శక్తిమంతులుగా ఉంటారు. ఉదాహరణకు డా. అంబేద్కర్, రవీంధ్రనాథ్ ఠాగూర్.

## 12.4. అర్ధము - అధికారము

ప్రతి సమాజంలోను అధికారం ఉన్న ఒక వ్యవస్థ ఉంటుంది. అధికారము అనేది సక్రమంగా వ్యవస్థాపితము చేయబడినప్పుడు సామాజిక వ్యవస్థ సక్రమంగా కొనసాగి సమాజములో సామరస్యాన్ని, సమతాస్థితిని నెలకొల్పడం జరిగింది.

## 12.5 అధికారము - రకములు

మాక్స్ వెబర్ అధికారమును మూడు రకాలుగా వర్గీకరించినాడు అవి : 1) సాంప్రదాయ సిద్ధమైన అధికారము (Traditional Authority) 2) చట్టబద్ధమైన అధికారము. (Legal - Rational Authority), 3) సమ్మోహన అధికారము (Charismatic Authority)

**12.5.1 సాంప్రదాయసిద్ధమైన అధికారము :** మాక్స్ వెబర్. అభిప్రాయంలో సాంప్రదాయ సిద్ద అధికారమనగా, సాంప్రదాయాల పరముగా వ్యక్తికి కల్పింపబడెడి అధికారము. వివిధ సమాజాలలో సాంప్రదాయాలు భిన్నముగా ఉన్నట్లుగానే వాటిపై ఆధారపడిన అధికారములు కూడ భిన్నముగా ఉండును. ఉదాహరణకు ఒక సమాజంలో ఒక వర్గమువారు తక్కువగా చూడబడుతున్నారంటే కారణం, ఆ సమాజంలో పూర్వం కూడ వారు తక్కువగానె చూడబడుటయె. అంతేకాని హేతుబద్ధమైన కారణవాదము పనిచేయదు. ఇందుక్తు ఉదాహరణ భారత సమాజంలో అ((గవర్ణాలవారు కలిగియున్న సాంప్రదాయ అధికారములు.

రాజవంశస్థుల, రాజుల పరిపాలనను ఈ రకమైన అధికారము క్రింద ఉదాహరింపవచ్చును. రాజులను, పురోహితులను, పెద్దలను పవిత్రులుగా భావించుటయే కాక కొన్ని సందర్భాలలో పరిపాలకులకు దైవత్వమును ఆపాదించి ఈ రకమైన అధికారమును కలిగి ఉన్నవారిని దైవాంశ సంభూతులుగా భావించెడివారు.

**12.5.2 చట్టబద్ధమైన అధికారము :** ఈ రకమైన అధికారము వ్యక్తికి ఉన్న సామాజిక అంతస్థును, వృత్తిని ఆధారము చేసుకొని కల్పించబడుతుంది. అనగా ఒక వ్యక్తి ఏ వృత్తిని కలిగి ఉండకపోతే ఏ అధికారము కూడ కలిగి ఉండడు. ఈ రకమైన అధికారమును ఆధునిక సమాజాలలో గమనించవచ్చును. ఉదాహరణకు ఒక కార్పొరేషన్ అధికారికి ఆ కార్పొరేషన్‌కు సంబంధించిన అన్ని అంశములపై అధికారము ఉంటుంది.

నేటి ఆధునిక సమాజాలలో ఇటువంటి చట్టబద్ధమైన అధికారాలు ఉన్నవి. ఈ రకమైన అధికారము వ్యక్తి గతమైనది కాదు. చట్టరీత్యా వ్యక్తికి సంక్రమించేది. అధికార వ్యవస్థ అనేది అంతస్థులు వారిగా ఉంటుంది. దీనినే ఉద్యోగ స్వామ్యము అని మాక్స్‌వెబర్ అభిప్రాయపడి ఉద్యోగ స్వామ్యము యొక్క లక్షణాలను, అధికారులకు ఉండవలసిన లక్షణములను, విపులముగా వివరించినాడు. అధికారము అనేది అంతస్థులు వారిగా వ్యాపించి ఉంటుందని చెప్పుకొన్నాము. అనగా క్రింది వారికి కొంత అధికారము, వారిపై వారికి మరికొంత అధికారము. ఈ విధముగా పూర్తిగా పైన ఉన్నవారికి సంపూర్ణమైన అధికారము ఉంటుంది. ఈ రకమైన అధికారములో చట్టము ముఖ్యమైన పాత్రను కలిగి ఉంటుంది. స్థానిక ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు ఈ రకమైన చట్టబద్ధమైన అధికారమును కలిగిఉంటాయి. ప్రజాస్వామ్య దేశాలలో ఈ రకమైన అధికారములను చూడగలము. ఇందుకు ఉదాహరణగా మన భారత దేశమును చెప్పవచ్చును.

**12.5.3 సమ్మోహన అధికారము :** మాక్స్ వెబర్ అభిప్రాయంలో మూడవ రకమైన అధికారము సమ్మోహన అధికారము. ఇది వ్యక్తి పరమైన అధికారము. సమాజాలలో కొందరు వ్యక్తులు చెప్పుకోదగిన సామర్థ్యాలను కలిగి ఉండి పేరు 'ప్రఖ్యాతులను కలిగిఉంటారు. ఇటువంటి వ్యక్తులు సమాజములో గుర్తింపబడి ఒక ప్రత్యేకమైన స్థానమును పొందుటకు లేక ఇతరులపై ప్రభావమును చూపుటకు సాంప్రదాయము యొక్క అవసరం కాని, అంతస్థు, చట్టము యొక్క అవసరం కాని ఉండదు. ఈ విధముగా వ్యక్తులు తమ ప్రజ సామర్థ్యాల ఆధారంగ ఇతరులపై ప్రభావమును కలిగి ఉంటే దానిని వ్యక్తిగత అధికారము అని మాక్స్ వెబర్ అభిప్రాయపడినాడు. మతప్రవక్తలు, సాంఘిక సంస్కర్తలు, ఈ రకమైన అధికారానికి ఉదాహరణలు. అదే విధంగా సాహిత్యము, శాస్త్రీయ విజ్ఞానమును కలిగివున్న మేధావులను కూడ వ్యక్తిగత అధికారమునకు ఉదాహరణగా చెప్పుకొనవచ్చును. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌బి మార్టిన్ లూథర్ కింగ్ మొదలగు వారందరు ఈ సమ్మోహన అధికారానికి ఉదాహరణలు.

కొన్ని సందర్భములలో కొందరు. వ్యక్తులను ఆదర్శముగా తీసుకొని వారికి విధేయులుగా ఉండటము, వారిని పూజించటము (వ్యక్తిపూజ) స్తుతించుటము లేక పొగడుట జరుగుతుంది. అటువంటి గౌరవాన్ని పొందే వ్యక్తిని మనము వ్యక్తిపరమైన అధికారమును కలిగి ఉన్నాడని భావించవచ్చు. ఈ రకమైన అధికారమును కలిగి ఉన్న వ్యక్తులు తమ యొక్క సామర్థ్యం శక్తి ద్వారా ప్రజలను ఆకర్షిస్తూ ఉంటారు.

మాక్స్ వెబర్ అభిప్రాయంలో వ్యక్తిపరమైన అధికారమును పొందకలిగెడి వ్యక్తి సహజముగ ఈ క్రింది లక్షణములను కలిగి ఉంటారు. అవి :

1. శక్తి సామర్థ్యము, ప్రజ్ఞ పేరు ప్రఖ్యాతి కలిగి ఉండుట.
2. ఉపన్యాస నైపుణ్యము కలిగిఉండుట.
3. ధీరోదాత్తతను కలిగి ఉండుట
4. మంత్రముగ్దులను చేసే చర్యలు
5. ఆకర్షణ కలిగి ఉండుట
6. నియంతృత్వ మనస్తత్వము

## 12.6 సారాంశము

పై చెప్పుకొన్న విధంగా శక్తి మరియు అధికారము వ్యక్తులను వివిధ అంతస్థులను, వివిధ రకములైన పాత్రలను పొందుటకు, చేపట్టుటకు తోడ్పడుతుంది. సమాజములలోని వ్యక్తులు తమకు కల్పింపబడిన అంతస్థు పాత్రల ఆధారముగా శక్తిని, తద్వారా అధికారాన్ని చలాయించవచ్చు. మరికొన్ని సందర్భములలో తమలో సహజముగా ఉన్న శక్తి సామర్థ్యాల ద్వారా, అధికారమును హస్తగతము చేసుకొని తద్వారా అంతస్థును పొందె అవకాశం కలదు. ఈ విధంగ అంతస్థు పాత్ర, శక్తి అధికారము సమాజంలో వ్యక్తులను ఉత్తేజపరుస్తు మన జీవిత విధానమును క్రమపరుస్తు సామాజిక వ్యవస్థను కాపాడుతూ సామాజిక వ్యవస్థాపనకు తోడ్పడుతు ఉంటుంది.

## 12.7 పారిభాషిక పదములు :

1. శక్తి : Power
2. అధికారము : Authority
3. చట్టబద్ధమైన అధికారము : Legal Authority

## ప్రశ్నలు

1) శక్తి అధికారము అనగానేమి వివరించుము.
2) శక్తి అనగానేమి నిర్వచించి ప్రధాన అంశాలను వివరించుము.
3) అధికారమును నిర్వచించి వివిధ రకాలైన అధికారాలను వ్రాయుము.
4) మాక్స్ వెబర్ అధికార వర్గీకరణను వ్రాయుము.
5) మాక్స్ వెబర్ అధికార సిద్ధాంతమును వ్రాయుము.

ఫాఠం - 13

# సామాజిక నిర్మితి - వ్యవస్థాపన

**(SOCIAL STRUCTURE & SOCIAL ORGANISATION)**

## ప్రమాణాలు - విలువలు

13.0 లక్ష్యం

13.1. సామాజిక ప్రమాణాలు - సామాజిక విలువలు వివరణ

13.2. ప్రమాణాలు - నిర్వచనము - రకాలు - వివరణ

13.3. సామాజిక ప్రమాణాలు - అమలు చేయబడుటకు దోహదము చేయు కారణాలు

13.4. పామాజిక విలువలు - వివరణ

13.5. వ్యక్తిపరమైన విలువలు - సాంఘికీకరణ - సామాజిక విలువలు

13.6. సారాంశము

## 13.0. లక్ష్యం :

సమాజములో సంక్షోభము అలుముకొని ఉన్నప్పుడు సమాజము గజిబిజిగా తయారయినప్పుడు సమాజ వ్యవస్థాపన పరముగా మనము ఆందోళన చెందుత్తూ ఉంటాము. కాని త్వరలోనే పై చెప్పుకొన్న సంక్షోభాలు గందరగోళ పరిస్థితులు సమసిపోయి నెమ్మది ఏర్పడుతుంది. అలా నెమ్మది ఏర్పడుటకు ముఖ్యకారణము సామాజిక క్రమత. సామాజిక 'శ్రమతలో వ్యక్తుల యొక్క ప్రవర్తనలను క్రమబద్ధము చేయుటకు కొన్ని సామాజిక ప్రమాణాలు ఉండును. సమాజములో నివసించెడి వ్యక్తులు తమ కోర్కెలను, లక్ష్యాలను పొందుటకు ప్రయత్నిస్తూ ఉంటారు. ఆ ప్రయత్నముల ఆధారంగా వారి వారి జీవిత విధానములు జరుగుతూ ఉంటాయి. ఇటువంటి సందర్భములో వ్యక్తుల ప్రవర్తనలను కొన్ని నియమ నిబంధనల ద్వారా నియంత్రించకపోతే క్రమతకు భంగము వాటిల్లి సమాజములో గందరగోళ పరిస్థితులు ఏర్పడవచ్చును. అందువలన సమాజములోని వ్యక్తులు ఏ విధముగా ప్రవర్తించాలో తెలియజేసే నిర్దేశిక సూత్రాలను సామాజిక పమాణాలుగా చెప్ప వచ్చును.

అదేవిధముగ కొన్ని అంశాలు మంచివి అని వాటిని విశ్వసింప వచ్చునని, అవి కావలసినవని భావించ్చెడి వాటిని సామాజిక విలువలు అటారని హరలామ్‌బాస్ (M. Haralambos) అభిప్రాయ పడినాడు. ఏది ఏమైనప్పటికిని సామాజిక క్రమతను కాపాడుటకు వ్యక్తుల యెమీక్క ప్రవర్తనలను చర్యలను క్రమబద్ధము చేయు అంశములే సామాజిక ప్రమాణములు.

## 13.1 సామాజిక ప్రమాణాలు - సామాజిక విలువలు - వివరణ :

సామాజిక ప్రమాణాలు సమాజమునకు సామాజిక వ్యవస్థకు పునాదులు వంటివి. Hobbes ప్రాయములో ప్రమాణాలు లేకుండగా సమాజమును ఊహించుట సాధ్యము కాదు. ఇతని అభిప్రాయములో ప్రమాణాలు లేనటువంటి సమాజము

మృగప్రాయముగా, ఏకాకిగా ఉండును. ప్రమాణాలు మార్గదర్శకముగా ఉండు సమాజములలోని వ్యక్తులు ఏ విధముగా జీవించాలి, ఎలా జీవించాలి, ఏలా జీవించకూడదు అనె నిర్దిష్టమైన సూచనలను ఇస్తూ సమాజములలో క్రమరాహిత్యము ఏర్పడకుండగా కాపాడుతుంది. సామాజిక ప్రమాణాలు, విలువలు మొదలగునవి సమాజమును అవ్యవస్థనుండి కాపాడుతాయని చెప్పుట సత్యదూరము కాదు.

## 13.2. ప్రమాణాలు నిర్వచనము: - రకాలు - వివరణ :

పై ఇచ్చిన వివరణను బట్టి ప్రమాణాలు సామాజిక క్రమతకు దోహదం చేస్తాయని తెలుసుకున్నాము. సమాజములోని వ్యక్తులు ఏ విధముగా (ప్రవర్తించాలో తెలియజేసే కొన్ని నిర్దేశిక సూత్రాలనే ప్రమాణాలుగా నిర్వచించవచ్చు. అందువలన సామాజిక ప్రమాణాలు వ్యక్తుల. యొక్క ప్రవర్తనలను. చర్యలను జీవన విధానములను నిర్దేశించ గలుగుతుంది: సమాజ శాస్త్రవేత్తలు ఈ క్రింది వివిధ రకములైన సామాజిక ప్రమాణాలను గుర్తించి వివరించినారు. అవి:

**13.2.1.** జానపద రీతులు : అమెరిక్నా దేశ సమాజశాస్త్రవేత్త అయిన సిమ్నర్ (Symner) అనునతడు జానపద రీతులు అనే పదమును ప్రప్రథమముగా ఉపయోగించినాడు. జానపద రీతులు అనగా సమాజములోని వ్యక్తులు తమ అవసరాలను తీర్చుకోవడానికి ఇతరులతో సామాజిక సంబంధాలను ఏర్పరచుకోవడానికి మార్గదర్శకంగా అమలు. చేసెడి కొన్ని విధానాలు. ఇవి సమాజములో మనకు తెలియకుండగనే ఒక సాంప్రదాయముగా కొనసాగుతు మనము వీటికి తల ఒగ్గేటట్టుగా చేస్తుంది. పెద్దలను గౌరవించడము, నిద్రకొరకు పక్కను ఏర్పాటు చేసుకోవడము ఉదాహరణగా చెప్పవచ్చును. వీట్ని మనము తప్పనిసరిగా అమలు చేయాలని, అవలంభించాలని నియమము లేదు వీటిని అమలు చేయక పోతే దండన కూడ విధించబడదు. కానీ మనకు తెలియకుండగానే జానపద రీతులకు కట్టుబడి ఉంటాము.

**13.2.2. సామాజిక రీతులు. :** సమాజములో నీతిగా నిర్వచించే విషయాలను సామాజిక రీతులుగా అవగాహన చేసుకొనవచ్చు. ఈ పదమును కూడా అమెరికా సమాజశాస్త్రవేత్త, సిమ్నర్ Latin భాషకు చెందిన Mores అనే పదము ద్వార ప్రప్రథమముగా ప్రవేశపెట్టినాడు. సమాజములోని ప్రతివ్యక్తి సమాజ సంక్షేమాన్ని కోరుకుంటాడు. అందువలన కొన్ని కట్టుబాట్లను విధిగా అనుసరిస్తు ఉంటాడు. ఈ వ్యక్తులు సామాజిక రీతులను ఉల్లంఘించినట్టయితే దండనలకు గురికావలసి వస్తుంది. అందువలన అందరు వీటిని గౌరవించి వాటికి అనుకూలముగా జీవిస్తూ ఉంటారు. వ్యక్తులు సామాజిక రీతులను ఉల్లంఘించినట్టయితే దండనలకు గురికోవలసి వస్తుంది. అందువలన. అందరు వీటిని గౌరవించి వాటికి అనుకూలముగా జీవిస్తూ ఉంటారు. వ్యక్తులు సామాజిక రీతులను వ్యతిరేకించటము కాని, ప్రశ్నించటము కాని దాదాపుగా జరగదు. ప్రతివ్యక్తి వీటిని గౌరవిస్తునె ఉంటాడు. ఈ సామాజిక రీతులలో ఒప్పందాలు చట్టాలు మొదలైనవి చోటుచేసుకొని ఉంటాయి. వీటిని ఉల్లంఘించినప్పుడు వ్యక్తులను శిక్షలకు గురిచేస్తు ఉంటారు.

**13.2.3. విలువలు :** సమాజములో ఆపేక్షణీయమైన అంశాలను విలువలు అంటారు. అనగా ఏవి మంచివి ఏవి వాంఛనీయమైనవి అని గ్రహించి విశ్వసించెడి అంశాలనే విలువలు అంటారు. విలువలను అవగాహన చేసుకొనుటకు చక్కని ఉదాహరణ ప్రజాస్వామ్య ప్రభుత్వము. అభిలషణీయమైన ప్రభుత్వము అనేది ఒక నియమము. అదేవిధముగ ప్రస్తుతము నెలకొని ఉన్నపరిస్థితులను గూర్చిన నమ్మకాల నుండి భవిష్యత్‌లో ఎటువంటి పరిస్థితులు ఉండాలో తెలియజేసే అంశాలే విలువలు. కొన్ని సమాజాలలో విలువలుగా భావించబడే అంశాలు మరియొక సమాజాలలో అంత ప్రాముఖ్యం ఉన్న విలువలుగా భావింపబడక పోవచ్చును.

**13.2.4 ఆమోదాలు :** సమాజములోని సామాజిక ప్రమాణాలను సమర్ధించే వాటిని ఆమోదాలు అని అంటారు. ప్రమాణాలను గౌరవిస్తు, అమలు చేస్తూ, వాటి ప్రకారము నడచుకొనే వారికి బహుమానాలను ఇస్తారు. ఈ బహుమానములు గుర్తింపు రూపేణా, పొగడ్త రూపేణా ఉండవచ్చును. అదే విధముగా సామాజిక ప్రమాణాలను గౌరవించని వారికి లేక వాటికి వ్యతిరేకముగా ప్రవర్తించెడి. వారికి దండనలు ఉంటాయి. ఈ దండనలు వివిధ రకములుగా ఉండవచ్చును. శిక్షించుట, అవహేళన చేయుట, విమర్శించుట, బహిష్కరించుట మొదలగునవి. ఈ దండనలు వ్యక్తిని తమ సమూహమునకు దూరము చేసి ఒంటరి వానిని చేస్తాయి. ఈ విధముగ ఆమోదాలు, సామాజిక ప్రమాణాలను సమర్ధిస్తు వ్యక్తులు వాటిని గౌరవించి వాటి ప్రకారము ప్రవర్తించే విధముగా చేస్తాయి. చట్టాలు కఠినముగా ఉన్నంత మాత్రాన వాటికి గురి అయిన వ్యక్తులు ప్రామాణాలకు అనుగుణముగా ప్రవర్తిస్తారని భావించడం కూడ సరికాదు.

## 13.3 సామాజిక ప్రమాణాలు - అమలు -చేయబడుటకు దోహదము చేయు కారణాలు :

సమాజములో ప్రవేశపెట్టబడియున్న సామాజిక ప్రమాణాలను వ్యక్తులు పైన చెప్పుకున్నట్టుగా దండనలు, బహుమానములను ఆధారము చేసుకొనే లోబడి ఉండరు. కాని వివిధ కారణముల వలన వ్యక్తులు సామాజిక ప్రమాణాలకు కట్టుబడి ఉంటారని బైర్‌స్టెడ్ (Robert Byarsted) అభిప్రాయ పడినాడు. ఇతని అభిప్రాయములో సమాజములోని వ్యక్తులు సామాజిక ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి ఈ క్రింది కారణములు ముఖ్య దోహదకారములు. అవి :

**13.3.1. సిద్ధాంతబోధన :** బిడ్డకు పుట్టుకతో ఏర్పడు సాంఘికీకరణ ప్రక్రియ ద్వార సామాజిక ప్రమాణాల గురించిన వివరణ, జ్ఞానము అందించబడుతుంది. ఉదాహరణకు.పెద్దలను గౌరవించడము, కుడిచేతితో పనులు చేయటము, నియమిత సమయాలలో ఆహారము తీసుకోవటము వంటి ప్రామాణికతలు -ఈ ప్రక్రియ ద్వార బిడ్డకు మొదటి నుండి నేర్పబడతాయి. తరువాతి "కాలములో వ్యక్తి తాను నేర్చుకున్న ప్రమాణాలు తన జీవన విధానమునకు సరియైన మార్గదర్శకాలని వాటిని గౌరవించి అనుసరిస్తూ ఉంటాడు.

**13.3.2. అలవాట్లు :** సమాజములో కొన్ని నియమ నిబంధనలకు మార్గదర్శ సూత్రాలకు పనులకు మనము అలవాటు పడతాము. ఈ విధముగా అలవాటు పడిన అంశములను మనకు తెల్తియకుండగనే చేసుకుంటూ పోతూ ఉంటాము. అలవాట్ల వలన సామాజిక ప్రమాణాలు బలపడతాయి. ఈ విధముగ యాంత్రికంగా వ్యక్తులు సామాజిక ప్రమాణాలకు కట్టుబడి ఉంటారు.

**13.3.3. ఉపయోగము :** వ్యక్తులు సామౌజేక ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి మరియొక కారణము వాటివలన వ్యక్తులు పొందుతున్న ఉపయోగాలు. ప్రతి వ్యక్తి.సమాజ సంక్షేమమును, అందరి సంక్షేమమును. కాంక్షించి. ఇతరులతో సామాజిక సంబంధాలు ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తారు. అనుభవము ద్వారా ప్రతి వ్యక్తి సామాజిక ప్రమాణాల ఉపయోగాలను నుగ్రహించగలుగుతాడు. ఉదాహరణకు Bus Station లో Counter వద్ద టిక్కెట్టు తీసుకొనే విషయములో క్యూ పద్ధతిని పాటించవలెను, అనే ప్రమాణాన్ని గౌరనించడం వల్ల టిక్కెట్టు కొనే ప్రయాణికులందరికి న్యాయము, మేలు, సుఖము ఉంటుంది. ఈ రకమైన ఉపయోగాలను పొందుటకు ప్రమాణాలు తోడ్పడుతూ. ఉంటాయి. కనుక వ్యక్తులు వాటిని గౌరవించడము నేర్చుకుంటారు.

**13.3.4. గుర్తింపు :** సామాజిక ప్రమాణాలను అవలంభించుట ద్వారా వ్యక్తి తాను నివసిస్తున్న సమూహము యొక్క గుర్తింపును పొందగలుగుతాడు. సహజముగ వ్యక్తి ఏ సమూహానికి చెందిబి.ఉంటాడో ఆ సమూహము యొక్క ప్రమాణాలను మాత్రమే అవలంభిస్తు ఉంటాడు. ఈ విధముగ వ్యక్తి ఏ సమూహమునకు చెందినవాడో గుర్తించుట సులభము. పై చెప్పుకొన్న అంశములతోపాటుగా సామాజిక ప్రమాణాలలో ఆచారాలు, ప్యాషన్స్లు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు ప్రజాభిప్రాయమూ ఒప్పందాలు

చట్టాలు మొదలగునవి కూడ చేర్చబడి ఉన్నవి. ఇవి అన్నియు సమాజములో వ్యక్తుల యొక్క ప్రవర్తనలను, క్రమతను కాపాడుటకు తోడ్పడతాయి.

## 13.4. సామాజిక విలునలు - వివరణ :

వ్యక్తులు చేసే ప్రతిచర్యల ప్రయోజనాలే సామాజిక విలువలు. విలువలు ఒక అంశము గురించి అది ఏమిటి అని" వివరించగలవు. అయితే ఆ. అంశాన్ని సాధించటానికి ఆచరించవలసిన చర్యలను గురించి తెలియజేస్తుంది. సమాజములోని. ప్రతివ్యక్తి కొన్ని లక్ష్యాలను కోర్కెలను కలిగి ఉంటాడు. ఈ లక్ష్యసాధనకు కొన్ని విధానాలు అవసరము. ఎటువంటి విధానాలను అనుసరింపవలసి ఉన్నదో అను విషయాన్ని సామాజిక విలువలు రూపొందిస్తాయి.

## 13.5. వ్యక్తి పరమైన విలువలు - సాంఘికీకరణ - సామాజిక విలువలు :

విలువలను మనము రెండు రకములుగా అవగాహన చేసుకొనవచ్చును. ., అవి వ్యక్తిపరమైన విలువలు, సామాజిక విలువలు.

**13.5.1 వ్యక్తిపరమైన విలునలు :** ఈ రకమైన విలువలు వ్యక్తి పరముగా ఉండి అతని యొక్క సంతోషము కొరకు, సంతృప్తి కొరకు నిర్మింపబడి ఉంటాయి. వ్యక్తి ఈ రకమైన విలువలను ఇతరులతో పంచుకొన్నప్పటికి సామాజిక విలువలుగా గుర్తింపబడవు.

**13.5.2. సామాజిక విలువలు :** ఈ రకమైన సామాజిక విలువలు వ్యక్తి పరమైన విలువలకు వ్యతిరేకముగా ఉంటవి. సామాజిక విలువలలో ఇతర వ్యక్తులు, వారి సంక్షేమము ముఖ్యముగా చోటు చేసుకొంటాయి.

ఈ రకమైన సామాజిక విలువలు వ్యక్తి యొక్క మూర్తిమత్వ పరిధిని నిర్ణయిస్తు, అతని. ఆలోచనలను ప్రవర్తనను క్రమబద్ధము చేస్తూ అతడు, సామాజిక క్రమతకు తోడ్పడునట్టుగా చేస్తాయి. కొన్ని సామాజిక విలువలు సమాజానికి, సమాజానికి వేరుగా ఉంటాయి. ఉదాహరణకు భారత సమాజము ఆధ్యాత్మిక చింతనను చాలా ముఖ్యమైన విలువగా భావించుచుండగా శాస్త్రీయ పరముగా ముందుకు వెళుతున్న పాశ్చాత్య సమాజాలలో భౌతిక సంపద విలువకు. ప్రాధాన్యత ఎక్కువ. కాని సత్యమును మాటలాడుట, ధైర్యసాహసాలు తల్లిదండ్రులను గౌరవించుట, మొదలగు అంశములు, విలువలు. అన్ని సమాజాలలో శ్రేష్టమైన విలువలుగా గుర్తించబడి ఉంటాయి.

**13.5.3. సాంఘిశీకరణ సామాజిక విలువలు :** వ్యక్తి జీవితములో అతిముఖ్యమైన సాంఘికీకరణ ((ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశ్యము సామాజిక విలువలను ఆధారము చేసుకొని వ్యక్తి మూర్తిమత్వమును. అభివృద్ధి చేయుట. సంస్కృతి యొక్క నిర్మితి సామాజిక విలువలపై ఆధారపడి ఉంటుంది. అనగా సంస్కృతి నిర్మాణములో విలువలు ఒక ముఖ్యమైన పాత్రను వహిస్తాయి. సాంఘికీకరణ ప్రక్రియ ద్వారా బిడ్డకు సమాజ సంస్కృతి అందించబడుతుంది.

## 13.6. సారాంశము.

సమాజములో క్రమరాహిత్యం ఏర్పడకుండగా సామాజిక వ్యవస్థ చెదరకుండగా సామాజిక వ్యవస్థాపన సజావుగా సాగిపోవలెనంటే సమాజములో నివసిస్తున్న వ్యక్తుల యొక్క ఆలోచనలు ప్రవర్తనలు చర్యలు విధిగా నియంత్రించబడవలెను. ఇది జరగని నాడు సమాజ అవ్యవస్థ తప్పనిసరి అవుతుంది. అందుకనే సామాజికప్రమాణాల ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

## ప్రశ్నలు

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము? (20 మార్కులు)

1. సామాజిక క్రమతను కాపాడుటలో సామాజిక ప్రమాణాల పాత్రను వివరింపుము?
2. సామాజిక ప్రమాణాలు ఆవశ్యకత ప్రజలు వాటిని గౌరవించుటకు గల కారణాలను వివరింపుము?

ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానముల్ను వ్రాయుము (10 మార్కులు)

1. విలువలు - ప్రాముఖ్యత
2. ప్రమాణాలు - ప్రాముఖ్యత
3. సామాజిక క్రమత - సామాజిక ప్రమాణాలు విలువలు.

రచయిత

యం.డి. క్రిష్టాఫర్

పాఠం - 14

# సాంఘికీ కరణం - సాంఘికీకరణ ప్రక్రియ - ఏజన్సీలు

**(Socialisation - Process and Agencies)**

**14.0** లక్ష్యం - ఉపోద్ఘాతము

**14.1** సాంఘీకీకరణం - ఒక అభ్యాస ప్రక్రియ

**14.2** సాంఘీకరణం - నిర్వచనము

**14.3** ప్రాథమిక, గౌణ సాంఘికీకరణాలు

**14.4** సాంఘికీకరణము - సంస్కృతీకరణము

**14.5** సాంఘికీకరణము - ఉపప్రక్రియలు

**14.6** ఆత్మ భావన - అంతర్లతీకరణ వస్తువుగా సాంఘిక పాత్ర

**14.7** సారాంశము

## 14.0 లక్ష్యం

సమాజ శాస్త్ర అధ్యయనమున ప్రధానమైన అంశము సాంఘికీకరణము. మానవుడు సంఘజీవి అన్న అభిప్రాయమును అరిస్టాటిల్ సాంఘీకరణము ద్వారా వ్యక్తీకరించవచ్చును. సమాజాన్ని అధ్యయనం చేయుటకు సమాజ అవగాహనకు దోహదము చేయు అంశము సాంఘికీకరణము. సాంఘికీకరణం చెందని మానవుడు సంస్కృతిని, నాగరికతను అలవరచుకోలేడు. సంస్కృతి, నాగరికత మానవుడిని జంతువునుండి వేరు చేయు ప్రధాన అంశము ప్రతి వ్యక్తి జన్మతః సంస్కృతిని వెంటబెట్టుకొనిరాడు. తాను పుట్టి పెరుగుతున్నప్పుడు సమాజంనుంచి క్రమేణ దానిని గ్రహిస్తాడు. అలాగే సాంఘిక సంబంధాలు కూడా పుడుతూనే సృష్టించుకొనిరావు. ఈ సాంఘిక సంబంధాలను ఇతరుల సంపర్కంవలన ఏర్పరచుకొని వాటిలో భాగస్వామిగా వ్యవహరిస్తాడు. దీనినే మరొక విధంగా చెప్పాలంటే సమాజమే పసి వానిని పుట్టినప్పటి నుంచి తగిన రీతిలో మలిచి, వానికి సంస్కృతిని అందజేస్తుంది. ఇట్లా చేసే ప్రక్రియనే సాంఘికీకరణం అందురు. కావున సాంఘికీకరణము ఒక శిక్షణ వంటిది. సంస్కృతిలో అనుభవములేని పసికందుకు సంస్కృతిని, అందజేస్తూ దాని ప్రవర్తనలో ఆ సంస్కృతిని అంతర్లీనం చేయడమే సాంఘికీకరణమవుతుంది. సాంఘికీకరణము ద్వారా ప్రసరించిన సంస్కృతి వ్యక్తి నడవడికలో అంతర్భాగమై ఉంటుంది.

## 14.1 సాంఘికీకరణం ఒక అభ్యాస ప్రక్రియ (Learning Process) :

సాంఘికీకరణ ద్వారా వ్యక్తి సమాజంలో ఏవిధముగా నడుచుకోవాలో తెలుసుకుంటాడు. సమాజ జీవనానికి ఆవశ్యకమైన సూత్రాలను అభ్యసింపచేసే ప్రక్రియను సాంఘికీకరణమని మెఖైవర్ (Maciver) అభిప్రాయము. సమాజము సుస్థిరముగా ఉంటూ ఏ విధమైన ఒడుదుడుకులు లేకుండా సాగిపోవాలంటే సాంఘికీకరణము అవసరము. కావున ప్రతి వ్యక్తికి సమాజమున సాంఘికీకరణము ముఖ్యము, ప్రాథమికము అయిన సమాజిక ప్రక్రియ (Primary Socialisation Process).

పుట్టినపుడు పసికందు అసహాయుడు. తనకు తానే జీవించలేడు. జీవించటానికి కావలసిన జైవిక వారసత్వము (Biological Inheritance) మాత్రమే ఉండును. దైహికాలైన ఆకలి దప్పికలు ఉంటాయి. ఆకలైతే ఉన్నదికాని, ఎలా తింటే ఆకలి తీరుతుందో, ఏది తినవచ్చో, ఏది తినకూడదో మాత్రం వానికి తెలియదు. ఆకలిదప్పులు తన ఏడుపు ద్వారా అప్రయత్నంగా వ్యక్తము చేయుచూ, తనచుట్టు ఉన్న ప్రపంచాన్ని గుర్తించక ఒక పాశవిక స్థితిని దాటి మానవత్వంలోకి అడుగుపెడతాడు. సమాజం నిర్దేశించిన కట్టుబాట్లను, నియమనిబంధనలను ఆచార వ్యవహారములను, ప్రవర్తనా వైఖరులను అలవాటు చేసుకొని చివరకు సమాజము తనలో అంతర్భాగమైనట్టుగా వ్యవహరిస్తాడు. ఈ విధంగా సమాజ నియమ నిబంధనలు ప్రకారము నడుచుకోగలిగే స్థితిని పొందటాన్నే సాంఘికీకరణమందుము. మానవుడు తన సహచరులతో సమాజ బద్ధంగా ప్రవర్తించే ధోరణిని అలవాటు చేసుకొనే ప్రక్రియనే సాంఘికీకరణముగా పేర్కొనవచ్చును. ఈ సాంఘికీకరణము కేవలము ఒక పసివానికే పరిమితమైనది కాదు. అది వ్యక్తి జీవితాంతం మరణించే వరకు కొనసాగే ప్రక్రియ.

చిన్న బడిలోనుంచి (పాఠశాల) పెద్దబడికి (కళాశాల) వెళ్ళేటప్పుడు విద్యార్థి సాంఘికీకరణము పొందును. అదే విధముగా ఒక "సమాజము నుంచి మరొక సమాజానికి పోయినప్పుడుగాని, ఒక ఉద్యోగము వదలి మరొక ఉద్యోగములోనికి ప్రవేశించినప్పుడుగాని బ్రహ్మ చర్యము నుండి గార్హస్థ్యానికి మారినప్పుడుగాని, ఇటువంటి సమయాలన్నింటిలోనూ అతనిలో ప్రత్యేకమైన సాంఘికీకరణము జరుగుతూనే ఉండును. ఈ ప్రక్రియ ద్వారా వ్యక్తి సమాజంలో విభిన్న పాత్రలను, సమర్థంగా వహించడానికి వీలవుతుంది. ఈ పాత్ర పోషణకు కావలసిన సామర్థ్యాన్ని సాధించడమే సాంఘికీకరణము ఈ విధంగా సాంఘికీకరణము అవిరళంగా కొనసాగే ప్రక్రియ కావున ఆయా సందర్భాలను బట్టి భిన్నమైన ప్రక్రియలను గుర్తించవచ్చును. ల

## 14.2. సాంఘికీకరణము నిర్వచనము

సాంఘికీకరణము ఒక అభ్యాస ప్రక్రియ, తద్వారా వ్యక్తి సమాజంలో ఎట్లా నడుచుకోవాలో తెలుసుకొంటాడు. సమాజజీవనానికి ఆవశ్యకమైన సూత్రాలను అభ్యసింపజేసే ప్రక్రియనే సాంఘికీకరణం అని మెకైవర్ నిర్వచించాడు. సమాజము లేదా కుటుంబములోని అందరూ కలసి పనిచేస్తూ, సామూహిక బాధ్యతను నెరవేరుస్తూ, ఇతరుల సంక్షేమ అవసరాలను ఆదుకోవటానికి జరిగే ప్రక్రియనే సాంఘికీకరణమని బొగార్డస్ (Bogardus) నిర్వచించెను. సాంఘికీకరణము నిరంతరము కొనసాగే ప్రక్రియ కావున ఆయా సందర్భాలను బట్టి భిన్నమైన ప్రక్రియలను గుర్తించవచ్చు.

## 14.3 ప్రాథమిక, గౌణ సాంఘికీకరణాలు :

ప్రాథమిక సాంఘికీకరణం అధికంగా ప్రాథమిక సమూహాలలో జరుగుతుంది. ఈ విధమైన సాంఘికీకరణ ప్రప్రథమంగా శైశవంలో జరుగుతుంటుంది. అన్ని సమాజాలలోనూ ఇది చాలా ముఖ్యమైనది. సమాజ జీవనానికి అవసరమైన ప్రాథమిక సూత్రాలను ఈ సమూహాలలోనే నేర్చుకుంటారు. కావున సమాజ జీవనానికి కావలసిన పునాదులు ప్రాథమిక సాంఘికీకరణములోనే ఏర్పడతాయి. ఇది కుటుంబ సభ్యులు, తోటివారు, ఇరుగుపొరుగు వాళ్ళు, సహ ఆటగాళ్ళతో ఆరంభమవుతూంది, వ్యక్తి యొక్క మూర్తిమత్వ వికాసము ఈ సమూహాలపైననే హెచ్చుగా ఆధారపడి యుండును. భాషనేర్చుకోవడము, ఉద్రేక ఉద్వేగాలను అదుపులోనికి తెచ్చుకోవడము, భుజించడం, విసర్జించడం, వేషధారణ, అలవాట్లు, ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్టు మొదలైన జీవితావసరములు సక్రమ పద్ధతిలో నేర్చుకోవడము ఇందులోని ప్రధానాంశము. అనేక మంది సమాజశా'స్త్ర వేత్తల అభిప్రాయం ప్రకారం జాగరికతమైన ఆత్మ భావమన్నది (Conscious self concept) ప్రాథమిక సాంఘికీకరణంలోనే బయలుదేరుతుంది. ఈ ఆత్మ భావము ఏర్పడుటకు భాష ఇతరుల అభిప్రాయాలు ఊహించ గలిగిన సామర్థ్యం కూడ అవసరము. వ్యక్తి సామర్థ్యాలు కుటుంబము, తోటివాళ్ళు ద్వారా, వారి సాంగత్యము ద్వారా లభ్యమవుతాయి.

సాంఘికీకరణ కేవలము ప్రాథమికంగానేగాక ఇతరత్రా కూడజరుగును. ఈ విధంగా ఇతరత్రా జరిగే సాంఘికీకరణాన్ని గౌణసాంఘికీకరణమందురు. సంశ్లిష్ట సమాజంలో ఈ విధమైన సాంఘికీకరణ ఎక్కువగా జరుగును. అటువంటి సమాజంలో ఈ విధమైన సాంఘికీకరణ అధిక ప్రాధాన్యతను కల్గియుండును. ఆ సమాజాలలో కొన్ని నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేసే సంఘాల ద్వారా లేదా వ్యవస్థల ద్వారా జరుగును. ఈ విధమైన సంఘాలు, సంస్థలు ఆధునిక సంక్లిష్ట సమాజంలో అధికసంఖ్యలో ఉంటాయి. పాఠశాలలో విద్యనేర్చుకోవడము ఈవిధమైన సాంఘికీకరణకు ఒక ముఖ్య ఉదాహరణ. కొన్ని సమాజాలలో విద్య నేర్పడానికి ప్రత్యేకమైన పాఠాశాలలుగాని, విద్యాలయాలుగాని ఉండవు. ప్రధానంగా అనాగరికమైన కొండజాతులు సమాజంలో మనకు 'ప్రస్ఫుటముగా కనిపించును. ఆ విధంగాగాకుండా సంక్లిష్ట నాగరిక సమాజాలలో విద్యా శిక్షణ ఇవ్వడానికి అనేక రకాలైన పాఠశాలలు, విద్యాలయాలు ఉండును. ఈ నిధమైన విద్యా సంస్థలు కొన్ని నియమ నిబంధనలకు లోనై పనిచేస్తారు. ఇందులో శిక్షణ ఇచ్చేవారికి కొన్ని అర్హతలు అవసరమై ఉండును. ఒక విధంగా చెప్పాలంటే ఇది శాస్త్రీయమైన విద్యా విధానము.

## 14.4 సాంఘికీకరణము, సంస్కృతీకరణము (Socialisation & Encul turation) :

సాంఘికీకరణము, సంస్కృతీ కరణము అనునవి సమాజ శాస్త్రమున ప్రధానమైన ప్రక్రియలు, ఈ రెండు ప్రక్రియలకు సన్నిహిత సంబంధముతోపాటు కొన్ని ప్రధాన తేడాలు కూడ కలవు. ఈ తేడాలను పరిశీలించుట వలన సాంఘికీకరణము మరింత విశదమగును. ప్రత్యేకమైన సాంఘికీకరణ ప్రక్రియనే సంస్కృతీ స్వీకరణము అలదురు. అనగా ప్రత్యేక సమాజాలకు సంబంధించిన సాంఘికీకరణాన్ని సరిస్కృతిని నేర్చుకోవడము కావున సాంఘికీకరణము ఒక సర్వసామాన్యమైన ప్రక్రియ, ఒక ప్రత్యేకమైన అభ్యాస ప్రక్రియగా పేర్కొనవచ్చును. సాంఘికీకరణము విశ్వజనీన ప్రక్రియ, కాని సంస్కృతీ స్వీకరణము సమాజాన్ని బట్టి మారును. ప్రత్యేకమైన జక సమాజానికి చెందిన సంస్కృతిని అభ్యసించడమే సంస్కృతీ స్వీకరణము. ఈ రెండు ప్రక్రియల సూత్రాలు ఒకటే అయినా అభ్యసించే అంశము మారుతుంది. ఉదాహరణకు వస్త్రధారణ, అనేది విశ్వజనీనమైన ఒక ఆచారము. కాని సర్వసామాన్యమైన ఈ వస్త్ర ధారణలో అనేక విధానాలు కలవు. ఇవి సమాజాన్ని బట్టి మారుచుండును. అదే విధంగా ఆహార, నియమాలలో కూడా సమాజాల మధ్య తేడాలు కలవు. సాంఘికీకరణానికి సంస్కృతీ స్వీకరణానికి మధ్య తేడాఉన్నప్పటికి దీనిని అందరూ పాటించడము లేదు. ఈ తేడాను అన్ని వేళలా పాటించవలసిన అవసరము కూడా లేదు. అదే విధంగా ఎకనీకరణము Assimilation అనగా ఒక సంస్కృతిలో పుట్టి పెరిగిన వ్యక్తి మరొక సంస్కృతిని స్వీకరించబడడము. అందుచే ఎతీనీకరణాన్ని పునః సంస్కృతీకరణము లేదా పునః సాంఘికీకరణముగా పేర్కొనవచ్చును. ఎందుచేతననగా ఎతీనీకరణము జరుగవలెనన్న మొదట నేర్చుకొన్న సంస్కృతిని విస్మరించి నూతన సంస్కృతిని అభ్యసించవలెను. ఈ విధమైన అభ్యాసమును సంస్కృతీకరణముగా సమాజ శాస్త్ర వేత్తలు పేర్కొనిరి.

## 14.5 సాంఘికీకరణము - ఉపప్రక్రియలు (Sub Processes)

సాంఘికీకరణ ప్రక్రియలో అనేక ఉపప్రక్రియలు జరుగుతుంటాయి. ఈ ఉపప్రక్రియలను అర్థం చేసుకోనిదే సాంఘికీకరణము అర్థం కాదు. కావున సాంఘికీకరణ ప్రక్రియ అవగాహనకు ఎంతగానో ఈ ఉపప్రక్రియలు తోడ్పడును. వాటిలో ప్రధానమైనవి అంతర్గతీకరణము (Internalisation), ప్రతీకాత గక పరస్పర చర్య (Symbolic Interaction), తాదాత్యము (Identification) అనునవి ప్రధానమైనవి. కావున సాంఘికీకరణము ఒక క్లిష్టమైన ప్రక్రియ. సాంఘికీకరణము సక్రమంగా జరుగవలెనన్న కొన్ని పరిస్థితులు సమకూరవలెను. ఈ ఉపప్రక్రియద్వారా ఆ పరిస్టితులు సమకూరును.

సమాజమున మానవ నిర్మాణంలో కొన్ని శక్తులు కలవు. ఈ శక్తులన్నీ ఒకేసారి వృద్ధిపొంది వెల్లడికావు. ఇవి క్రమంగా దశలవారి వృద్ధిపొంది ప్రకటితము కావడాన్ని పరిపక్వ ప్రక్రియ అందురు. ఉదాహరణకు పువ్వు పిందెగాను, పిందెకాయగాను, కాయ పండుగాను వృద్ధి పొందుతూ బహిర్గతం కావడాన్ని పరిపక్వం చెందడము అందుము. అదే విధముగా మానవుని శక్తి సామర్థ్యాలు కూడ శైశవం నుండి కామార్యం, కౌమార్యం నుండి యవ్వనం, యవ్వనం నుండి వార్థ్యక్యం దశల ద్వారా పరిపక్వం చెందును. సాంఘికీకరణం పరిపక్వ ప్రక్రియను అనుసరించక జరిగినట్టయినా సాంఘికీకరణం దుర్లభమవుతుంది ఉదా: చిన్న వయస్సులో ఉన్న వ్యక్తికి కుటుంబ బాధ్యతలను అప్పగించిన వాటిని సక్రమంగా నిర్వర్తించలేడు, దీనికి కారణం పరిపక్వ ప్రక్రియ ద్వారా సాంఘికీకరణం జరుగకపోవడమే. ఈ విధంగా సాంఘికీకరణం కొన్ని ముఖ్యమైన ఉపప్రక్రియల ద్వారా జరుగును. అవి :

**14.5.1 అంతర్గతీకరణము :** అంతర్లతీకరణము, సాంఘికీకరణ - ఉపప్రక్రియలలో ప్రధానమైనది. సమాజమున జన్మించిన పసికందుకు మూర్తిమత్వం ఉండదు. బాహ్య ప్రపంచ సంపర్కము వలన మూర్తిమత్వము (Personality) ఏర్పడుతుంది. మూర్తిమత్వము బాహ్య ప్రపంచ అనుభవాలకు క్షిష్టమైన చిహ్నము. మూర్తిమత్వము ఏర్పడుటకు పసివానిలో 'ఆత్మ భావన' (Self) లేదా 'నేను' అనే జ్ఞానము ఏర్పడవలెను. బయటి ప్రపంచానికి చెందిన సర్వ వస్తువుల సంఘటనలకు చెందిన అనుభవాలను అర్థం చేసుకొని అంతర్గతం చేసుకొన్నప్పుడే మూర్తిమత్వం ఏర్పడును. బయట ప్రపంచములోని వస్తువులను సంఘటనలను ఆకళింపు చేసుకొని మనః ఫలకం మీద చిత్రించుకొనే ప్రక్రియనే అంతర్గతీకరణమందురు. అంతర్జాతీకరణము చెందిన వస్తువులకు రెండు లక్షణాలుంటాయి. అవి 1. బాహ్య వస్తువుల మానసిక శేఖాపటం. 2. అంతర్లతీకరణము చెందిన వస్తువుకు ప్రేరేపకశక్తి. అంతర్గతీకరణం పొందిన వస్తువులు ఉద్వేగపూరితమైన మనః ప్రతీకలు లేదా చిహ్నాలు. ఇవి సమాజంలోని వ్యక్తి ప్రవర్తనను ప్రేరేపిస్తుంటాయి. వాటి ప్రభావము వలన వ్యక్తులు ఆ వస్తువులను కోరడం, లేదా విస్మరించడం, వాటిని పొందే ప్రయత్నం చేయడము, లేజా వాటి నుండి దూరంగా తొలగిపోవడం చేస్తుంటారు. ఒక్క మాటలో చెప్పవలెనన్న వాటివలన మనం కొన్ని అభివృత్తులను, రాగ వికారాలను పొంది ఉంటాము. ఉదా : తల్లి, పాలసీసా, ఆటవస్తువులు మొదలైనవి. కావున బయట ప్రపంచములోని వస్తువులను, సంవంటనలను ఆకళింపు చేసుకొని మనః ఫలకం మీద చిత్రించుకొనే ప్రక్రియను అంతర్లతీకరణమంటారు. ఈ అంతర్గతీకరణను శక్తి రావడానికి ముందు పిల్లవాడు ఆరు దశలలో ప్రయాణిస్తాడని పయాగెట్ (Piaget) అభిప్రాయము. ఇందులో ఆఖరిదశ 15-19 నెలల మధ్య వస్తుందని, ఈ దశలోనే బాలుడు వయోజనుల మాదిరిగా బాహ్య వస్తువుల అనుభవాలను అంతర్గతీకరణం చేసుకోగలుగుతాడని చెప్పినాడు. కావున అంతర్గతీకృతమైన వస్తువు అంటే ఒక వస్తువుకు సంబంధించిన మానసికమైన అనుభవాల జాడ (Trace) ఏర్పడినదని అర్థము. ఈ విధమైన అనేకమైన అంతర్లతీకరణ వస్తువుల జటిలమైన అంతస్సమన్వయ వ్యవస్థనే మూర్తిమత్వం (Personality) అందురు. సాధారణంగా మానవుడు తనకు తానే ఒక అంతర్లతీకరణ వస్తువు. మనలను గురించి మనం ఏమనుకుంటామో, మనను మనమెట్లా భావించుకొంటామో అటువంటి ఆత్మభావన కూడ ఒకముఖ్యమైన అంతర్లీకృత వస్తువు. తాను బాహ్యవస్తువులను ఎట్లా అంతర్లతీకరణం చేసుకొంటాడు. అట్లాగే వ్యక్తి తన్నుతానే ఒక బాహ్య వస్తువుగా అంతర్లతీకరణం చేసుకొంటాడు. ఈ విధంగా నిత్యజీవితంలో ఇతరులతో కలిసి మెలసి వ్యవహరించడం ద్వారా అంతర్లతీకరణ వస్తువులు ఏర్పడతాయి. అనగా ఇవి పరస్పర ప్రక్రియద్వారా వస్తాయి. ఈ పరస్పర ప్రక్రియ ప్రత్యక్షంకావచ్చు లేదా పరోక్షం కావచ్చు.

**14.5.2 ఆత్మభావన - అంతర్గతీకరణ వస్తువుగా సాంఘిక పాత్ర :** సమాజములోని (ప్రతివ్యక్తి తనకు తానే ఒక అంతర్లతీకృత వస్తువు. బాలునికి "నేను" అనే ఆత్మభావన, తనకు తాను గుర్తించి తాను వేరు, ప్రపంచము వేరు, ప్రపంచములోని వస్తువులలో తానుకూడ ఒకడు అని గ్రహించ గలిగిననాడే ఆత్మభావన ఏర్పడిందని చెప్పవలెను. అనగా తనను గురించిన భావనే ఆత్మభావన. ఇందులో తనమూర్తి మతాన్ని గురించి కొన్ని రాగవికారాలు వ్యక్తిలో ఏర్పడతాయి. ఇవి ఆత్మ సంతృప్తి నిచ్చేవిగాని లేదా ఆత్మనిందకు సిగ్గుకు దోహదం కావచ్చును. ఈ విధమైన రాగవికారములను ఆత్మ భావనాంశములుగా పేర్కొన వచ్చును.

అందుచే మామూలు అంతర్లతీకృత వస్తువులకు ఉండే లక్షణాలు రెండూ ఉండును. తనమ్రూర్తి మత్వాన్ని గురించి తనకెటువంటి భావన ఉన్నదో అదే అతని ఆత్మభావన. వ్యక్తిగా తన్నుతాను తెలుసు కొన్నప్పుడే ఇతరులను, ఇతర వస్తువులను కూడ అంతర్గతీకరణం చేసుకోగలుగుతాడు.

సాంఘికీకరణం అనగా సాంఘిక పాత్రలను అంతర్లతీకరణం చేసుకోవడమే. మిగిలిన వస్తువులవలనే వీటికి కూడ అర్థం, విలువ, ప్రేరేపక శక్తి ఉంటాయి. అనగా సమాజము నిర్వచించి నిర్దేశించిన పాత్రలను నిర్వహించడానికి కావలసిన సామర్థ్యాలు, అర్హతలు నేర్చుకోవడం. ఈ పాత్రలను కూడ ఒక అంతర్లతీకరణ వస్తువుగా వ్యక్తి అర్థము చేసుకొనును. అలాజరగనిచో సాంఘికీకరణ జరుగదు. అంతర్గతీయకరణం చెందే వస్తువులలో సాంఘిక పాత్రలు అతి ముఖ్యమైనవి. సాంఘికీకరణమనగా సాంఘిక పాత్రలను అంతర్గతీకరణం చేసుకోవడమే. అందువలన వ్యక్తి దృష్టిలో కొన్ని పాత్రలకు. అర్థం, విల్తువ, ప్రేరేపకశక్తి ఉంటాయి. మరికొన్నింటికి తక్కువగా ఉంటాయి. ఈ. తేడాలు పాత్రను బట్టిగాక వ్యక్తిని బట్టి, సాంఘికీకరణ ప్రక్రియశక్తి స్వభావాన్ని బట్టికూడా మారుతుంటాయి.

**14.5.3. ప్రతీకాత్మక పరస్పర చర్య (Symbolic Interaction) :** సమాజమున పెరుగుతున్న బాలుడు బాహ్య ప్రపంచములో వస్తువులను వాటికి సంబంధించిన అనుభవాలను అంతర్లతీకరణము చేసుకొంటాడు. దాదాపు ఆరుసంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి అతని మనః ఫలక మంతా ఈ విధమైన అంతర్లతీకరణ వస్తువులతో నిండి ఉంటుంది. ప్రధానంగా ఎవరితో ఎక్కువ సన్నిహితంగా ఉంటాడో వారికి సంబంధించిన మనో ముద్రలతో అతని మనస్సు ఎక్కువగా నిండిఉంటుంది. ఈ దశలో తల్లి దండ్రులు, తోడబుట్టినవారు, తోటి స్నేహితులు మొదలైనవారు ఎక్కువగా ఎదురవుతుంటారు. అందుచే ఎక్కువగా వారి మనోముద్రలే అతనిలో అంతర్గతీకరణమవుతాయి. ఈ విధంగా అంతర్లతీకరణమైన వస్తువులు బాహ్య వస్తువుల కంటె కాస్త భిన్నమైనప్పటికి కొంత సారూప్యం కూడ ఉంటుంది. యదార్థానికి బాహ్య వస్తువులకు అసలు ప్రాధాన్యతలేదు. వాటివలన మనస్సులో ఏర్పడే మనో ముద్రలు లేదా ప్రతీకలకే అధిక 'ప్రాధాన్యముంటుంది. ఈ ప్రతీకలు లేదా ముద్రలే అసలైన వాస్తవాలు. ఎందుచేతననగా ఇవే మానవ ప్రవర్తనను నిర్ణయించేవి. ఈ ప్రతీకల రూపంలోనే మనము ప్రపంచాన్నంతటినీ అంతర్లతీకరణము చేసుకొంటాము. అనగా బాహ్యమే మనలో ప్రతీక రూపంగా అంతర్జానమవుతుంది. అందుచే బాలుడు బాహ్య వస్తువుల ఉనికికి, ప్రేరణానికి ప్రతిస్పందిస్తున్నాడంటే, నిజానికి అది కేవలం ఆ వస్తువులకు 'ప్రత్యుత్తరంకాదు. ఆ వస్తువులు సృష్టించిన మానసిక ప్రతీకలను త్ర్యుత్తరము అనగా బాలుని ప్రేరేపించేవి బాహ్య వస్తువులుకావు. అవి కేవలము వాటి అంతర్లత ప్రతీకలు మాత్రమే. అందుచే తల్లి, ఆటబొమ్మ మొదలైనవి అతనికి వస్తువులుకావు. అవి కేవలము కొంత ప్రాధాన్యము, ప్రత్యేకమైన అర్థాలు ధర్మాలుకల్గిన వస్తు ప్రతీకలు మాత్రమే. ఈ విధమైన ప్రతీకలు ద్వారానే బాలుడు బయటి ప్రపంచంలో పరస్పర క్రియ జరుపుతుంటాడు. ఈ ప్రతీకలు ఏర్పడుటలో భాష అధిక ప్రాధాన్యత వహిస్తుంది. అందుచే పరస్పర చర్యను ప్రతీకాత్మక పరస్పర చర్య అందుము. ప్రతి రూపక పరస్పర చర్య మూలంగా వస్తువులకు, ప్రవర్తనలకు, వ్యక్తులకు, సంఘటనలకు సంబంధించిన సాంస్కృతిక నిర్వచనాలు బాలునికి లభ్యమవుతాయి.

**14.5.4. తాదాత్మ్యము (Identification) :** తాదాత్మ్యము సాంఘికీకరణములో ప్రధానమైన ఉపాంగము. ఈ క్రియము అనేక అర్థాలలో వాడుతుంటారు. అవి :

1. ఇతర వ్యక్తుల పట్ల సానుభూతిని కలిగి ఉండడమే తాదాత్మమనవచ్చును. అనగా ఇతరులు ఏ పరిస్థితిలో ఉన్నారో అదే పరిస్థితులను మనము కూడ ఊహించి అనుభవించడమే సానుభూతి. ఇతరులు మనలను ఏ విధంగా ఆథరిస్తున్నారో అదే విధంగా వారిని ఆదరించటము. ఒక్క మాటలో చెప్పాలంటే ఇతరుల మానసిక స్థితిని మనం ఊహామాత్రంగా అనుభవించడము. తాదాత్మ్యము. ఉదా : పేదవాడిని చూచి జాలిపడడము.

2. తాదాత్మ్యానికి మరొక అర్థము ఉంది. అది సాంఘిక పాత్రలను అంతర్గతీకరణము చేసుకొని అవి మనవిగా చేసుకోవడం. లేదా వాటిలో ఐక్యమైపోవడం. అట్టు జరిగినపుడు ఆ పాత్రలను శక్తివంచన లేకుండా త్రికరణ. శుద్ధితో పోషించడానికి కృషి చేయడమన్నమాట. ఆ విధంగా పోషించడానికి కావలసిన సామర్థ్యం పొంది ఆ పాత్రలకు సంబంధించిన ప్రమాణాలను అనుసరిస్తాము.

3. తాదాత్మ్యము స్వంత పాత్రలకే పరిమితముకాక వ్యవస్థలోని ఇతర పాత్రలకు కూడ వర్తిస్తుంది. అనగా వ్యవస్థలోని పాత్రలన్నింటిని అర్థము చేసుకొంటాము. అందుచే వ్యవస్థకు సంబంధించిన అన్ని పాత్రలతోను తాదాత్మ్యం పొందుతాము. దాని ఫలితంగా వ్యవస్థలోని ఇతర పాత్రలన్నింటిని కూడా అంతర్లతీకరణం చేసుకోవడం జరుగును. దాని ద్వారా. ఇతరులు మనపట్ల ఎలా వ్యవహరించవలెనో మొదలైన సాంఘిక సంబంధాల పరిజ్ఞానమంతో అంతర్లతీకరణమగును. అందులన సమాజము లేక వ్యవస్థలోని సభ్యుడు నిర్వహించవలసిన పనులన్నీ చేస్తుంటాము.

4. ఇతరులు తనపట్ల ఏదృక్పథాన్ని అవలంబిస్తారో అదే దృక్పథాన్ని తనకు తానే తనపట్ల అవలంభించుకోవడము కూడా తాదాత్మమనిపించు క్లొంటుంది. అనగా బాలుడు తన్నుతానొక వస్తువుగా పరిగణించడం నేర్చుకొంటాడన్న మాట. ఆ. విధంగా తనకు తానే వస్తువుగా మారి తనను ఇతరులుఎట్లా భావిస్తారో అలాగే ఇతరుల గురించి తాను భావించుకొంటాడు. ఈ విధమైన భావనలవలన ఇతరులతో సక్రమంగా వ్యవహరించడము నేర్చుకోగలుగుతాడు. మరియు ఇతరులు తనవల్ల ఏమి ఆశిస్తారో తెలుసుకోగలుగుతాడు. అందుచే తనంతట తానే తన ప్రవర్తనను అదుపులో యుంచుకొనగలుగును. ఈ విధమైన తాదాత్మ్యం ఆత్మ నిగ్రహానికి దోహదము చేయును.

5. ఇతరులు బాహ్య ప్రదేంచములోని వస్తువులను ఏవిధంగా చూస్తారో తానుకూడ ఆ వస్తువులను అదేవిధంగా చూడడం నేర్చుకొనును. "ఈ విధమైన-చర్యవలన సమాజ సంస్కృతిని క్రమంగా అర్థం చేసుకొని దానిని నేర్చుకొనును. అదే విధంగా ఇతరుల అభివృత్తులను, విలువలను, ఆశయాలను, ఆచారస్రాంప్రదాయాలను.. అర్థం చేసుకొని వాటిలో తాదాత సం పొందుతాడు. తద్వారా ఇతరుల మనస్సుతో, కళ్ళతో, తనచుట్టూఉన్న ప్రపంచాన్ని చూడగలుగుతూ వ్యవహరించగలుగుతాడు.

6. సమాజములోని వ్యక్తులు ఇతరులు తన పట్ల ఏదృక్పథాన్ని అవలంబిస్తారో, తానుకూడ అదేదృక్పథాన్ని మరికొంతమంది పట్ల వహిస్తుంటాడు: ఉదా : తల్లి తనపట్ల ఎలావ్యవహరిస్తుందో చూచి ఒక బాలిక ఆటపాటలతో తానే ఒక తల్లిగా మారి మిగిలిన బాలికలతో అభినయించడము' మొదలుపెడుతుంది. అదే -విధంగా ఒక డాక్టరుగా, లాయరుగా, ఉపాధ్యాయునిగా నటిస్తూ ఆటలాడడంలో తాదాత్మ్యం వ్యక్తమగును. నటనార్పూపమైన ఇటువంటి తాదాత్మ్యం భావిజీవితంలో వ్యక్తులు నిర్వహించవలసిన సాంఘిక పాత్రలకు ప్రాతిపదిక అగును.

పైన పేర్కొనిన అంశాలను బట్టి తాదాత్యమనేది అవిరళంగా జరుగుతూనే ఉంటుంది. ఈ ప్రక్రియ జరిగేటప్పుడు చిన్న వయస్సులో వ్యక్తులకు, మనుష్యులకు (ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. వయస్సు పెరిగే కొద్ది సూత్రాలు, వృత్తులు, లక్ష్యాలు, పాత్రలు ఎక్కువ ప్రాధాన్యం వహిస్తుంటాయి. వ్యక్తులను బట్టి తాదాత్మ్యంలో తర తమ భేదాలు కలుగుతుంటాయి.

## 14.6 సాంఘికీకరణ ఏజన్సీలు :

సాంఘికీకరణకు ప్రధానంగా మూడు ఏజన్సీలను పేర్కొనవచ్చును. అవి 1. కుటుంబము, 2. పాఠశాల, 3. స్నేహితుల సమూహం.

**14.6.1.కుటుంబము (Family) :** సాంఘికీకరణము కుటుంబముతో ప్రారంభమగును. దీనినే ప్రాథమిక సాంఘికీకరణంగా పేర్కొనవచ్చు. ప్రాథమిక సాంఘికీకరణం ప్రప్రథమంగా శైశవంలో (బాల్యంలో) కుటుంబసభ్యులతో ప్రారంభమగును. సమాజ జీవనానికి కావలసిన పునాదులు ప్రాథమిక సాంఘికీకరణంలోనే ఏర్పడతాయి. ఇది కుటుంబ సభ్యులు, తోటివారు, ఆటగాళ్ళు మొదలగు వారితో బి ఆరంభమవుతుంది. భాషలు నేర్చుకోవడము, ఉద్రేక ఉద్వేగాలను అదుపులోనికి తెచ్చుకోవడము, ఆహారం తినడము, స్నానము చేయడము, బట్టలు ధరించడం, మొదలైన దినచర్యలతోపాటు, ఇంట్లోని చిన్న చిన్న పనులు చేయడం, బొమ్మలుగీయటం, ఆటలు ఆడటం, పుస్తకాలు చదువటం, పెద్దలను గౌరవించటం, పిన్నలను ప్రేమించటం, తోటి ఇరుగుపొరుగు వారితో కలిసి మెలసిపోవుట మొదలైనవి కుటుంబ సభ్యులు, అనగా తల్లి దండ్రులు, పెద్దలు ఇతర కుటుంబ సభ్యులు పిల్లలకు ముందు అలవరుస్తారు. కావున కుటుంబ ప్రభావము లేని వ్యక్తి సంపూర్ణవ్యక్తిగా రూపొందలేదు. అందుచే సాంఘికీకరణకు అతి'ప్రధానమైన సాధనం కుటుంబము. బాల్యంలో పొందే అనుభవము తర్వాతి జీవితంలో ప్రధాన పాత్రవహిస్తుంది. వ్యక్తియొక్క మూర్తి మత్వము అభివృద్ధి చెందడానికి కుటుంబము ప్రధాన. బాధ్యత వహిస్తుంది. ఈ కుటుంబము సమాజముచే ఆమోదించబడి సమాజంలో నిర్వహించబడే శాశ్వత సమూహము కుటుంబము. ఈ విధంగా పసిపిల్లలు భౌతికంగా, సాంఘికంగా, మానసికంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన సన్నిహిత, వ్యక్తిగత సంబంధాలను కుటుంబమ్ము కల్గిస్తుంది.

**14.6.2 పాఠశాల (School) :** సాంఘికీకరణ ఏజన్సీలలో మరొక ప్రధాన ఏజన్సీ. పాఠశాల. సాంఘికీకరణలో పాఠశాల ప్రధానమైన పాత్రవహిస్తున్నది. సమాజములోని వ్యక్తులు తమ తమ పాత్రలను సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన నేర్పులను, ధోరణులను విజ్ఞానాన్ని పాఠశాల అందజేయును. సాంఘికీకరణ సాధనముగా పాఠశాల కుటుంబము కంటె భిన్నమైన వాతావరణాన్ని కలిగియుండును. పాఠశాలల్లో పిల్లలకు, సాంస్కృతిక, సాంకేతిక పరమైన బోధన జరుగుతుంది. పాఠశాలలో నియత, అనియత విద్యా విధానము ద్వారా విద్యాబోధన జరుగును. విద్యాబోధనతోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్, వక్తృత్వపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలు, నాటకాలు, పాటలపోటీలు, ఏకపాత్రాభినయాలు మొదలైన ఇతర కార్యక్రమాల ద్వారా పాఠశాలలోని పిల్లల పాత్రలు, ప్రవర్తన సమాజ అవసరాలకు అనుగుణముగా తీర్చిదిద్దడం జరుగును. నేటి విద్యార్థులే రేపటి భావిపౌరులు అన్న సూక్తిని బట్టి పాఠశాల సాంఘికీకరణలో ఎంతటి ప్రధాన పాత్ర వహించునో అర్థమగును. అందుచే పాఠశాలలు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఆలయాలుగా పేర్కొనవచ్చును. పాఠశాలల్లో విద్యార్థులు అనేక నియమ నిబంధనలకు, అధికారానికి తనను తాను సర్దుబాటచేసుకోవడం నేర్చుకొనును. ఆధునిక సంక్లిష్ట సమాజాలలో సామాజికజీవనం విజయవంతమగుటకు ఈ విధమైన సర్దుబాటు ఎంతైనా అవసరము. అందుచే ప్రతి వ్యక్తి సమాజమును కొన్ని నియమనిబంధనలకు విధేయుడైయుంటాడు: పోఠశాలల్లో తోటివారి ద్వారా కొత్త: సంబంధ బాంధవ్యాలను పొందటమేగాక వారి వద్దనుండి అనేక అంశాలు అవగాహన చేసుకొనును. ఈ విధంగా పాఠశాల ద్వారా పిల్లలు అనేక అంశాలను అభ్యసించుట ద్వారా భావి జీవితంలో సంపూర్ణ వ్యక్తిత్వముగల మానవుడుగా సమాజంలో జీవించగలదు.

**14.6.3 స్నేహితుల సమూహం (Peer Group) :** సాంఘికీకరణ ఏజన్సీలలో లేదా సాధనాలలో మరొక అంశము స్నేహితుల సమూహము. ఈ సమూహములో దాదాపు ఒకే వయస్సుగల సభ్యులు ఉంటారు. ఈ విధమైన సమూహములకు సొంతమైన ప్రమాణాలు, విలువలు భాషా కార్యక్రమాలు ఉంటాయి. ఇందుగలసభ్యులు కొన్ని నియమనిబంధనలు కల్గి ఉంటారు. వీరు తోటివారితో సమాన అంతస్తును సంబంధాలను కల్గి ఉంటారు. ప్రతిబాలుడు తోటివారితో ఇచ్చి పుచ్చుకొనే ధోరణిని పెంపొందించుకొనును. తోటివారితో స్నేహము చేయడము వారిపట్ల స్నేహపూరిత సౌజన్యమునకు ప్రదర్శించడం తోటివారిని తనతో సమానులుగా భావించడం మొదలగు విషయాలను బాలుడు ఈ సమూహములోనే నేర్చుకొనును. అందుచే వారిమధ్య ఐక్యత పెంపొందును. ఈ సమూహములోని సంబంధాలు కుటుంబమువలె ముఖాముఖి సన్నిహిత సంబంధాలు కలిగి యుండడము

వలన సాంఘికీకరణలో అవి ప్రధాన పాత్రవహించి పిల్లల మూర్తిమత్వం, ప్రవర్తనలపై ప్రభావాన్ని చూపిస్తాయి. తన సభ్యులతో సన్నిహిత సంబంధాలు పెంపొందించడమేగాక పెద్దలపై ఆధారపడే బాల్యానికి ముగింపు పల్కునని కూడా చెప్పవచ్చును.

సాధారణముగా ఇందు ఇరుగుపొరుగు, పాఠశాలలోని సహ విద్యార్థులు లేక ఆటస్థలంలో కలిసే మిత్రులు చేరి ఉండవచ్చును. ఈ విధమైన సమూహాలకు స్వంతమైన ప్రమాణాలు, విలువలు, భాష కార్యక్రమాలు ఉంటాయి. ఈ సమూహము పెద్ద సమూహాలనుండి పూర్తిగా వేరుగా ఉంటుంది. కావున డేవిడ్ రీస్‌మెన్ అభిప్రాయము ప్రకారము సమవయస్కుల సమూహం సామాజిక ప్రవర్తనలో అతి ప్రధాన పాత్ర వహిస్తుంది.

## 14.7 సారాంశము

పైన పేర్కొనబడిన కుటుంబము, పాఠశాల మరియు సమానవయస్కుల సమూహము స్నేహితుల సమూహములతోపాటు ప్రసార "సాధనాలు కూడా సాంఘికీకరణ ప్రధాన సాధనాలుగా పేర్కొనవచ్చును. ప్రసార సాధనాలైన రేడియో, టెలివిజన్, వార్తాపత్రికలు, వారమాసపత్రికలు, సినిమాలు మొదలైనవి సాంఘికీకరణ సాధనాలుగా సమాజములోని వ్యక్తులను ప్రభావితము చేయుచున్నవి. ఈ సాధనాల ద్వారా సమాజములోని వ్యక్తులు తమ విలువలు, నమ్మకాలు, సాంప్రదాయాలు వ్యక్తము చేయుటయేగాక వాటి ద్వారానే అనేక అంశములను అవగాహన చేసుకొందురు. ఆధునిక సమాజాలలో టెలివిజన్ అన్ని వయస్సుల అన్ని తరగతుల వ్యక్తులపై అధిక ప్రభావము కలిగియున్నది. ఈ సాధనాలు ప్రపంచ నలుమూలల వ్యాపించి ప్రజల మూర్తిమత్వముపై అధిక (ప్రభావమును చూపుతుంది. పిల్లలు. కుటుంబములోను, "షాఠశాలలోను, తోటివారితోను నేర్చుకొన్న అంశాలను దృశ్య, శ్రవణముల ద్వారా తెలుసుకొనగలుగుచున్నారు.' కావున ప్రసార సాధనాలు విజ్ఞానాత్మకంగా, వినోదాత్మకంగా సాంఘికీకరణలో ప్రధాన పాత్రవహిస్తున్నవి. ఈ విధంగా సాంఘికీకరణలో తల్లి గర్భము నుండి ప్రారంభమై మరణించేంతవరకు యథేచ్ఛగా కొనసాగే సాంఘిక ప్రక్రియ. ఈ ప్రక్రియ ద్వారా వ్యక్తి సమాజం ఒకటిగా రూపొందుతారు. సాంఘికీకరణము ద్వారా సమాజములోని ప్రతి వ్యక్తి సంపూర్ణ వ్యక్తిత్వము, మూర్తిమత్వమును పొందును, వీటిద్వారా సమాజమున తన జీవనమనుగడను సులభము చేసుకొనును.

## ప్రశ్నలు :

1. సాంఘికీకరణము అనగా నేమి? దాని ఉపక్రియలను వ్రాయుము?
2. సాంఘికీకరణము నిర్వచించి, వ్యక్తి మూర్తి మత్వవికాసానికి సాంఘికీకరణ ఎలా దోహదము చేయునో వివరించుము.
3. సాంఘికీకరణము అనగా నేమి? సాంఘికీకరణ సాధనాలను (వ్రాయుము.
4. అంతర్గతీకరణము - ఆత్మ భావనలను, ప్రతీకాత్మక పరస్పర చర్య తాదాత్మ్యములను ప్రధానంగా సాంఘికీకరణమును వివరించుము.
5. ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా సంగ్రహంగా వ్రాయుము.

పాఠము - 15

# సామాజిక నియంత్రణ - అర్ధము - రూపాలు

## (SOCIAL CONTROL : MEANING, DEFINITIONS AND FORMS)


15.0 లక్ష్యం

15.1 సామాజిక నియంత్రణ - అర్థవివరణ

15.2 నిర్వచనములు -

15.3 సామాజిక నియంత్రణ రకాలు

15.4 సామాజిక నియంత్రణ-స్వయం నియంత్రణ

15.5 సామాజికి నియంత్రణ - సాంఘికీకరణ

15.6 సారాంశం


### 15.0 లక్ష్యం

ప్రతి సమాజంలో వ్యక్తులు సుఖశాంతులతో జీవించుటకు, సమాజ పురోభివృద్ధికి సమాజంలో శాంతితో బాటు క్రమత అవసరం. సమాజంలో క్రమత పెంపొందించట ద్వారా సుస్థిర మనుగడను సాధించడానికి సమాజం, వ్యక్తులు ఆది నుండి ఎంతో కృషి చేయడం జరుగుతుంది. అలా లేనట్లయితే సమాజం అస్తవ్యస్థంగా వుండి అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. సహజంగా మానవుడు స్వేచ్ఛా జీవిమరియు స్వార్థజీవి. అందుచేత ఇష్టంగా ప్రర్తించటానికి, కోర్కెలను తీర్చుకోడానికి ప్రయత్నిస్తుంటాడు. జీవితో సమాజం అవ్యవస్త్రీకృతంగా తయారౌతుంది. ఈ సమస్యల పరిష్కారానికి, సమాజాన్ని క్రమ పద్దతిలో పెట్టడానికి వ్యక్తుల ప్రవర్తనను అదుపులో పెట్టడానికి పద్దతులను అనుసరిస్తుంది. ఉదా : రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు వాళ్లకు ఇష్టం వచ్చినట్టు ప్రయాణం చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. అందుచేత ట్రాఫిక్ నియమ నిబంధనలను ఏర్పరచి ప్రమాదాలను నివారించవచ్చును.

అధునిక సమాజంలో సామాజిక నియంత్రణ యొక్క అవసరము ప్రాధాన్యత ఎంభైన ఉంది. అటువంటి పరిస్థితులలో వ్యక్తులు తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించినట్టయితే అశాంతి, ఆందోళన ఏర్పడుత్తుంది అందుచేత ప్రతి సమాజం సామాజిక రీతులలో ఏదో ఒక రకంగా అమలు చేస్తుంది. భారతీయ సమాజంలో కూడా అనాది నుండి నేటి వరకు, ఏదో ఒక రూపంలో సాంఘిక నియంత్రణ జరుగుతునే ,ఉంది. ఉదా : వ్యక్తి బాల్యవ్యవస్థలో తల్లిదండ్రుల నియంత్రణలోను యుక్తవయస్సులో, తోటి సమాజ సభ్యుల, ఆచార సాంప్రదాయ, మతపరమైన ప్రభుత్వ శాసాలు, చట్టాలు యొక్క నియంత్రణలోను వృద్దాప్యంలో పిల్లల యొక్క నియంత్రణ లోను వుంటారు.

మొట్టమొదటిసారిగా. సామాజిక నియంత్రణ అనే పదము 1894 వ సంవత్సరములో స్మాల్ (Small) విన్సెంట్ (Wincent) అనే శాస్త్రవేత్తలు తమ "ఇంట్రడక్షన్ టు ది స్టడీ ఆఫ్ సొసైటీ'' అనే గ్రంథంలో వాడిరి. ఆ తరువాత సామాజిక నియంత్రణ గూర్చి విశేషమైన కృషి. ఇ.ఎ. రాస్‌తో ప్రారంభమైనది. తరువాత అనేక మంది శోస్త్రవేత్తలు సామాజిక నియంత్రణ గూర్చి వివరించిరి. ఇ.సి.

హేస్ సామాజిక నియంత్రణను అధికారపూర్వక నియంత్రణ, అనుకరణ పూర్వక ప్రతీకాత్మక నియంత్రణ అని విభజించాడు. ఫ్రెడరిక్ ఇట్టొమ్లి సామాజిక నియంత్రణా పద్ధతుల్ని బల ప్రయోగ పద్ధతులు, ప్రతీక పూర్వక పద్ధతులని వివరించాడు. బిలూథర్ యల్. న్ బెర్నాడ్: నకారాత్మక, సకారాత్మక పద్దతులని రెండు తరహాలుగా విభభించాడు.

పూర్వకాలంలో వ్యక్తుల సామాజిక నియంత్రణకు. మతము, గోత్రము, ప్రముఖ నాయకులు సాధనాలుగా వుండేవి. కాని పారిశ్రామికాభివృద్ధి జరిగిన తరువాత ప్రజల ఆచార వ్యవహారాలలో జీవన విధానంలోను చాలా మార్పు వచ్చింది. మతము యొక్క ప్రాముఖ్యము తగ్గినది. అందుచేత ప్రభుత్వము, చట్టాలు, పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, సాంఘిక నియంత్రణ సాధనాలుగా వున్నాయి. సామాజిక నియంత్రణ. ప్రమాణాలు చట్టబద్ధమైనా, చట్టబద్దము కాక పోయినా సమాజ ఆమోదము ఉండుట. వలన శక్తివంతముగా వుంటాయి.

ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకుంటే సకారాత్మక ఆమోదం, వ్యతిరేకంగా నడుచుకుంటే నకరాత్మక ఆమోదం సమాజం నుంచి స్వీకరించవలసి ఉంటుంది. సకారాత్మక ఆమోదం సాధార్గణంగా మెచ్చికోలు నుంచి గొప్ప. సన్మానం వరకు ఉంటే నకారాత్మక ఆమోదం సాధారణ అక్షేపణ నుంచి ఉరి శిక్ష వరకు. వుంటుంది. మానవ ప్రవర్తన అంతా లాంఛనీయ(ప్రాయం చేసి, అనుబద్ధ సామాజిక నియంత్రణ ద్వారా వ్యక్తిని అదుపులో ఉంచటం, సాధ్యం కాని పని. కేవలం కొంత వరకు.మాత్రం సాంఘిక ప్రవర్తన అనుబద్ధ నియంత్రణ ద్వారా అదుపు చేయబడితే మిగిలినదంతా అసంబద్ధ సామాజిక నియంత్రణ ద్వారా క్రమ పరచబడుతుంది.

ఉత్తమమైన ప్రజాహిత కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రభుత్వ సత్కారం. పొందడం, చొంగతసము చేసి .కారాగార శిక్ష అనుభవించడం, అనుబద్ధ సామాజిక నియంత్రణకు ఉదాహరణగా చెప్పవచ్చును. ఇరుగు పొరుగుతో మర్యాద పూర్వకముగా స్నేహబద్ధంగా వుంటే వారి. వద్ద నుంచి కూడా గౌరవం సహాయం ఉంటాయి అలా లేక వారితో కఠినంగా వ్యవహరిస్తే'వారి నుంచి ప్రతికూల్యాన్ని నిరసనను ఎదుర్కోవలసి. వస్తుంది. అటువంటి (ప్రవర్తన వున్న వ్యక్తి తన ప్రవర్తన మాళ్చుకొనెలా ఆ వ్యక్తిపై సమాజం వత్తిడి తీసుకొని రావడం. అసంబద్ధ సామాజిక నియంత్రణ అవుతుంది. అసంబద్ధ సామాజిక నియంత్రణలో ప్రమాణాలకు వ్యతిరేకంగా ప్రవర్తించే వ్యక్తికి దండన గాని, శిక్షగాని వుండదు కాని అతను తోటి వ్యక్తుల నిరసనను, ప్రతికూలతను ఎదుర్కోవసి వస్తుంధి. ఉదా :-ఒక వ్యక్తి మరో వ్యక్తి కరచాలనానికి కుడిచేయి బదులు ఎడమచేయి అందిస్తే అందుకు శిక్షగాని, దండనగాని వుండదు. కాని అలా చేసిన వ్యక్తి ఎదుట వ్యక్తుల నిరసనకు గురికావలసి వస్తుంది.

చాలా వరకు వ్యక్తి తన ప్రవర్తనపై తనకై తాను నియంత్రణ విధించుకోవడం ద్వారా సామాజిక నియంత్రణ కొనసాగుతుంది. సాంఘికీకరణలో భాగంగా సమాజంలోని సభ్యుడు ఆ సమాజంలోని విలువలను, ప్రమాణాలను, కట్టుబాట్లను గ్గుర్తించి వాటి అంతర్గతీకరించు కుంటాడు. ఈ విలువలు కట్టుబాట్లు ప్రమాణాలు పాటించనప్పుడు ఆ వ్యక్తి ఇతరులతో ప్రమేయం లేకుండా తనంతట తాను. అపరాధ భావనకు లోనవుతాడు. దీనినే స్వయం నియంత్రణగా పేర్కొనవచ్చును. సామాజిక'నియంత్రణ బాహ్యమైంది కాగా స్వయం నియంత్రణ అంతర్గతమైంది.

సాంఘిక నియంత్రణకు ఉపయోగించే ఏజన్సీలు సాధనాలు అన్ని సమాజాలలో ఇంచుమించు ఒకటే అయినప్పటికి వీటిని ఉపయోగించే విధానం, విస్తృతి, పరిధి సమాజాన్ని బట్టి వేర్వేరుగా ఉంటాయి. సంక్షిప్తంగాని (గ్రామీణ సమాజాలు చిన్న సమ్హాజాఖలో ఎక్కువగా అసంబద్ధ విధానాలైన సాంప్రదాయము ఆచారలు, విలువలు వ్యక్తి నియంత్రణ తోడ్పడతాయి. సంక్లిష్టమైన సమాజంలలో పెద్ద సమాజంలలో వ్యవస్థీకృతమైన నియమాలు, చట్టాలు, పోలీసు, న్యాయ వ్యవస్థలు వంటి-సంస్థల ద్వారా నియంత్రణ జరుగుతుంది.

## 15.1. సామాజిక నియంత్రణ అర్ధ వివరణ (Meaning) :

సమాజంలోని సభ్యుల ప్రవర్తన సాంఘికంగా ఆమోదకరమైన రీతిలో వుండేందుకు ప్రతి సమాజం సాంఘిక నియంత్రణ, సాధనాలను ఏర్పరచుకుంటుంది. ఈ సాంఘిక నియంత్రణ సాధనాలు అనుబద్ద లేదా అసంబద్ధ నియంత్రణ విధానాల ద్వారా మరియు. పరోక్ష ప్రత్యక్ష సామాజిక నియంత్రణ ద్వారా వాటి విస్తృతి పరిధిని బట్టివుంటాయి. దీనినే. సామాజిక నియంత్రణ అని అందురు.

## 15.2. నిర్వచనాలు (Definitions) :

సామాజిక నియంత్రణను నిర్వచించడం చాలా కష్టతరమైనప్పటికి అనేకమంది శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

1. **అగ్‌బర్న్ & నిమ్‌కాఫ్** వ్యక్తుల ప్రవర్తనను క్రమబద్ధం చేయటంలో సమాజం చేసే వత్తిడిని సమాజిక నియంత్రణ.

2 **మాన్ హేమ్ :** క్రమ బద్ధతను. కాపాడుటకు, మానవ ప్రవర్తనను ప్రభానితం చేయడానికి సమానంగా ఉపయోగించె పద్ధతులు సామాజిక నియంత్రణ.

3. **మెకైవర్ పేజ్ :** సామాజిక క్రమత పొందికతో నిలిచి మన్నుగడ సాగించడానికి సామాబిక నియంత్రణ పద్దతులు అవసరము.

4. **క్రిమ్ బాల్ మంగ్ :** సమాజంలో ఐక్యతా స్థితిని సుస్టిరతను ఆవ్వవగా కొన్లస్తాగే ఫరిస్టితినీ పెంపాంద్రదిచడమే సామాజిక నియంత్రణ యొక్క ప్రధాన లక్ష్యము.

5. **రోపక్ :** ఏ పద్ధతులు. ద్వారా వ్యక్తులు సామాజిక విలునలను అలవాట్లను జీవన విధానాన్ని: 'ఆలవర్చుకుంటారొ ఆ పద్దతుల మొత్తమె సామాజిక నియంత్రణ.

## 15.3. సామాజిక నియంత్రణ లక్షణాలు :

**15.3.1.** ప్రత్యక్ష సామాజిక నియంత్రణ **(Direct Social Control) :** ఈ పద్దతిలో దగ్గరగా నివసించేవివ్యక్తుల ప్రతి క్రియలను. నియంత్రించడము జరుగుతుంది. ఈ విధమైన నియంత్రణలో కుటుంబము, ఇరుగుపొరుగు వారు, ప్రాథమిక సమూహాలు ఈ పద్ధతి క్రిందకు వస్తారు. వ్యక్తి సహజముగా, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆట సమూహాలలోని. స్నేహితులు చెప్పే విషయాలు ద్వారా గాని, పొగడడం ద్వారా గాని, నమ్మించటం ద్వారా గాని తిట్టడం ద్వారాగాని వ్యక్తి ప్రవర్తనను అదుపులో ఉంచుతారు. ఈ విధమైన నియంత్రణను ప్రత్యక్ష సామాజిక నియంత్రణ అని అందురు.

**15.3.2.** పరోక్ష సామాజిక నియంత్రణ **(Indirect Social Control) :** ఈ విధమైన పరోక్ష సామాజిక నియంత్రణ సహజముగా. సమూహాలలో జరుగుతుంది. ఈ పద్ధతిలో వ్యక్తిని భౌతికంగా దూరంగ్లా నున్న కొన్ని. పద్ధతుల ద్వారా అతని ప్రవర్తన నియంత్రణ చేయడం జరుగుతుంది. ఈ విధమైన నియంత్రణ సాధనాలలో సాంప్రదాయాలు, సంస్థలు, ఆచారాలు,. రాజ్యము, చట్టము, మొదలైన్న వాటిని పేర్కొనవచ్చును. ఈ పద్ధతిలో వ్యక్తులకు ప్రాధాన్యత లేకుండా సూక్ష్మమైన పద్ధతుల. ద్వారా నియంత్రించడం జరుగుతుంది.

**15.3.3.** అనుకూల సామాజిక నియంత్రణ **(Positive Social Control) :** ప్రతిఫలాలు, బహుమతులు వ్యక్తులను అమితంగా ప్రభావితం చేస్తాయి. సమాజంలో ఎక్కువ మంది తమకు మంచీ గౌరవం రావాలని, ఎక్కువ మందీ తమని మచ్చుకోవాలనీ

కోరుకుంటారు, ఈ కారణంగా వారు సమాజంలో నున్న సాంప్రదాయాలను, ఆచారాలను, విలువలను, ఆదర్శాలను అనుకరించడానికి ప్రయత్నిస్తారు. అనేకమంది "సభ్యులు సమాజంలో ఆమోదం పొందిన ప్రమాణాలను అనుక్షరించక పోతే వారికి గౌరవం ఉండదని గుర్తిస్తారు. ఈ విధముగా సభ్యులు సామాజిక ప్రమాణాలను అనుకరించినట్లయితే వారికి సమాజంలో గుర్తింపు, గౌరవం. ఉ ంటాయి. దీనిని, అనుకూల సోమాజిక నియంత్రణ అని అందురు.

**15.3.4.** ప్రతికూల సామాజిక నియంత్రణ **(Negative Social Control) :** ఈ పద్ధతిలో కొన్ని పనులు చేసినట్లయితే శిక్షార్హులవుతారని బెదిరించడము జరుగుతుంది. సమాజం మంచి, పనులు చేసే వ్యక్తులను గౌరవిస్తుంది. ఆ విధంగానే సమాజానికి వ్యతిరేకంగా, వనరుల దుర్వినియోగానికి పాల్పడితే శిక్షించడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఐ వారు చేసే తప్పిదమును బట్టి శిక్షను నిర్ణయించడం జరుగుతుంది. కొన్ని. శిక్షలు శబ్దపరంగాను, మరికొన్ని భౌతిక రూపంలోనూ. ఉంటాము. శబ్దపరమైన శిక్షను మాటల్లతో. దండించడం బిజరుగుతుంది. - వెక్కిరించడం, పరిహాసముగా మాట్లాడటము మొదలైనవి ఉంటాయి. ఈ శిక్షల యందు భయం, వ్యక్తులు సామాజికంగా ఆమోదించబడిన సాంప్రదాయాలు చట్టాలలో విలువలు, ఆదర్శాలు, ఉల్లంఘించకుండా ఉంటానికి సహాయపడుతుంది.

**15.3.5.** నియత సామాజిక వియంత్రణ **(Formal Social Control) :** నియత సామాజిక నియంత్రణా 7 పద్ధతిలో ప్రభుత్వము, చట్టము, ప్రోలీసు వ్యవస్థ సైనిక వ్యవస్థ, పీనల్ కోడ్ మొదలైనవి ఉంటాయి. సమాజాన్నినియంత్రణ చేయడానికీ సమాజాన్ని అదుపులో ఉంచి సక్రమమైన, మార్గంలో న నడిపించటానికి (ప్రజలకు శాంతియుత సహజీవనాన్ని అందించటానికి ప్రస్తుత సమాజంలో వీటి ప్రాముఖ్యత బాగా కనపడుతుంది:

**15.3.6.** అనియత నియంత్రణ **(Informal Social Control) :** అనియత సామాజిక నియంత్రణా సాధనాలు నిర్దిష్టంగా తయారు చేయబడినవి కావు. అవి ఏ ప్రభుత్వము చేత అమలు చేయబడవు. అంటే చట్టబద్ధమైనవి. కావు. అంతేకాక ఎక్కడా కూడా లిఖిత పూర్వకంగా వుండవు. సమాజంలో ఇవి ఇమిడిపోయి ఉంటాయి. సమాజంలోని వ్యక్తుల జీవన విధానంలో ఈ నియంత్రణ సాధనాలు అనేక రూపాలలో కనపడతాయి. ఉదా : జానపద రీతులు, సామాజిక రీతులు, ఆచారాలు, మతము, కళలు, సాహిత్యం, ప్రజాభిప్రాయం మొదలైన రూపాలలో వుంటాయి. వీటికి వ్యతిరేకంగా ప్రవర్తించి. వారికి చట్టబద్ధమైన శిక్షలు ఏమి ఉండవు. కానీ తోటి వ్యక్తుల నిరసన ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే వ్యక్తులు సమాజ ఆమోదమైన కార్యక్రమాలు చేసి ఇతరుల మెప్పు పొందుటకు ప్రయత్నిస్తుంటారు.

## 15.4. సామాజిక నియంత్రణ-స్వయం నియంత్రణ:

చాలా వరకు సామాజిక నియంత్రణ వ్యక్తి తనపై. తాను నియంత్రణ విధించుకోవడం ద్వారా కొనసాగుతుంది. వ్యక్తి సామాజిక ప్రమాణాల విలువలను అంతర్గతీకరించుకుంటాడు. వీటికి భిన్నంగా ప్రర్తించినప్పుడు తనకై తాను అపరాధన భావనకు లోనౌతాడు. ఈ విధంగా వ్యక్తులు తమ ప్రవర్తనపై నియంత్రణను నిర్వహిస్తారు. ఇది అంతర్గత నియంత్రణ. సమాజంలోని. వ్యక్తులు పెరిగే కొలదీ వారి ఆలోచనలలో, జీవన విధానలలో మార్పులు వచ్చినప్పుడు వ్యక్తులను నియంత్రణ చేయఢం చాలా..కష్టతరమైన పని. అంటే సమాజం, అందులోని ప్రతి వ్యక్తినీ పరీక్షించలేము. కాబట్టి ఇటువంటి పద్ధతి చాలా ఉపయోగపడుతుంది. ఈ స్థాయిలకు యించుమించు యాంత్రికంగాను, ఇచ్చా పూర్వకంగానూ వ్యక్తులు నిబద్దులౌతారు. ఇటువంటి నియంత్రణ ఆ సమాజంలో వ్యక్తి యొక్క సామాజికీకరణపై ఆధారపడి వుంటుంది. సామాజిక నియంత్రణ బాహ్యామైంది. స్వయం నియంత్రణ అంతర్గతమైంది.

## 15.5. సామాజిక నియంత్రణ సాంఘికీకరణం :

సాంఘీకరణలో సాంఘిక నియంత్రణ ఒక భాగం. అవి రెండూ కూడా చాలా సన్నిహిత పరస్పర సంబంధాలను కలిగి వుంటాయి. సాంఘికీకరణ సాధనాలైన కుటుంబము, పాఠశాల, సమస్థాయి సముదాయం (Peer Groups), రాజ్యం సామూహిక ప్రసార సాధనాలుగా వుంటాయి. సామాజికీకరణ క్రమం అన్నది సమాజం అంతటా ఒక పద్ధతిలో వుండదు. ఆధునిక సమాజం సాంఘిక పమూహాలను, ఉపసమూహాలను కలిగిఉంది. అది సామాజిక ప్రమాణాలను సమానంగా అందరికి పంచలేదు. వైవిధ్య పూర్వకంగానే సామాజకీక్షరణ ఉంటుందన్నది చాలా నిజం. ఉదా : కొన్ని కుటుంబాలు తమ పిల్లల హింసాయుత ప్రవర్తనను ఆమోదించవు కొందరు పిల్లలు కొన్నిటిని సాధించుకునేందుకు హిరసను ఆశ్రయించక తప్పదనే భావనను కలిగి వుంటారు. తత్ఫలితంగా హింసాత్మకచర్యలన్ను ఆశ్రయించిని వారు నిబద్ధత కలిగిన వారుగాను, యితరులు అసంబద్ధంగాను తయారవుతారు.

## 15.6. సారాంశము :

సామాజిక నియంత్రణ ప్రతి సమాజానికి అత్యవసరము. సమాజములోని వ్యక్తులు సుఖ జీవనం గడపడానికి,.సమాజ పురోభివృద్ధికి, శాంతి భద్రతలకు, క్రమతను పెంపొందించుటకు సుస్థిర మనుగడకు ఈ నియంత్రణ ఎంతైనా అవసరము. ఆధునిక సమాజంలో సామాజిక నియంత్రణ ఆవశ్యకత ఎంతైన కలదు. ఆధునిక సమాజాలు నిరంతరం సాగే పరివర్తన ఆధారంగా గణనీయమైన మార్పులు రావడము వలన పట్టణాల అభివృద్ధి పారిశ్రామీకరణ, జనాభా-పెరుగుదల, ఉత్పత్తిలో మార్పులు ఏర్పడుట వలన సాంప్రదాయ లేక అనియత సాధనాల నియంత్రణ సమర్ధవంతముగా లేకపోవుటవలన నియత సాధనాల ప్రాముఖ్యత ఆవశ్యకత పెరిగెను. అందుచేత చట్టాలు, కొర్ముులు, పోలీసు శాఖ వంటి సామాజిక నియంత్రణ సాధనాలు అభివృద్ధి చెంది. సామాజిక నియంత్రణకు తోడ్పడుచున్నవి.

## ప్రశ్నలు

1. సామాజిక నియంత్రణ అనగానేమి? నిర్వచించి వివిధ రకాలను పేర్కొనుము?
2. సామాబిక నియంత్రణ అనగానేమి వివరించి, నియత, అనియత నియంత్రణలను పేర్కొనుము?
3. సామాజిక నియంత్రణను నిర్వచించి వివిధ రకాలైన నియంత్రణలను వ్రాయుము?
4. సామాజిక నియంత్రణ మరియు స్వయం నియంత్రణలను వివరించుము? .

**పాఠము - 16**

# సామాజిక నియంత్రణ - సాధనోపకరణాలు

**(MEANS OF SOCIAL CONTROL)**


**16.0** లక్ష్యం

**16.1** సాధనోపకరణాలు

**16.2** జానపద రీతులు

**16.3** సామాజిక రీతులు

**16.4** శాసనాలు

**16.5** తాత్విక సిద్ధాంతాలు

**16.6** మర్యాద

**16.7** సంస్కారాలు

**16.8** ఫాషన్

**16.9** ప్రజాభిప్రాయాలు

**16.10** కళలు - సాహిత్యము

**16.11** నాయకత్వము

**16.12** సారాంశము


## 16.0. లక్ష్యం

సమాజిక నియంత్రణకై ప్రత్యక్షంగా కొన్ని, పరోక్షంగా కొన్ని సాధనోపకరణాలు ఉపయోగపపడుతున్నాయి. అవి నియత, అనియత, సాధనాలు. సామాజిక నియంత్రణ ధనాత్మకము కావచ్చు ఋణాత్మకము కావచ్చు. అనియతమైన సామాజిక నియంత్రణ సాధారణంగా పొగడ్త, ప్రజాభిప్రాయం ఫ్యాషన్, పిచ్చాపాటి మొదలైన రూపాలలో వుంటుంది. సమాజంలో నియతమైన సాధనాల కంటే అనియత సాధనాలు శక్తివంతంగా కూడా పరిగణింపబడతాయి.

ఇవి ఎక్కువగా గిరిజన సమూహాలలో, "గ్రామీణ ప్రాంతాలలో అమలులో ఉంటాయి. అక్కడ వ్యక్తి శీలం గుర్తింపబడుతుంది. అనియత్తసాధనాలు-ఒకరు ప్రవేశపెట్టినవి కావు. కాలానుగుణంగా వ్యక్తుల అవసరాలకు అనుగుణంగా ఉద్భవించినవి, ఉదా : 2 బ్రాహ్మణులు మాంసాహారము తినరు. జైనులు పెరుగు తినరు. సగోత్రికుల మధ్య వివాహాలు జరుగవు.

## 16.1 సాధనోపకరణాలు :

నియత సామాజిక సాధనాలు చట్టబద్దంగా లీఫ్ పూర్వకంగా వుంటాయి. పట్టణ మరియు నగరాలలో ఇవి ఎక్కువగా కనపడతాయి ఆధునిక సమాజం వాటి పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది. సామాజిక నియంత్రణలో ఇవి ప్రధాన సాధనోపకరణాలు.

## 16:2. జానపద, రీతులు (Flok ways) :

సమోజంచే గుర్తింపబడిన కొన్ని అలవాట్ల జానపద రీతులు అని అందురు. సమాజంలో వ్యక్తికి వుండవలసిన ప్రవర్తన వద్ధతులనే జానపద రీతులు అని అందురు. విలియమ్ గ్రహమ్ సమ్నర్ అనే శాస్త్రవేత్త Folk Ways అనే గ్రంథములో మొట్టమొదటి సారిగా జానపద రీతులు అనే ఒక పదాన్ని వాడినారు. ఈ పదానికి సామాజిక శాస్త్ర పరిభాషలో చాలా ప్రాముఖ్యత కలదు: ఈ 'జానపద రీతులను సమాజం చట్టబద్ధంగా. శాసించక, పోయినా వ్యక్తులు వీటిని ఆచరిస్తూ ఉంటారు. సాంఘికీకరణ ద్వారా ఒక తరం, నుంచి ఎమరొక తరానికి ఈ జానపద రీతులు సంక్రమిస్తూ వుంటాయి. ప్రతి సంస్కృతిలో ఈ జానపద రీతులు మూలాధారాలు. ఇవి మానవ జాతి ఉన్నంత కాలం వుంటాయి. కానీ ఒక సమాజానికి మరొక సమాజానికి ఉండే జానపద రీతులలో తేడా వుంటుంది. ఉదా : 1. సమాజంలో వ్యక్తులు వీటిని ఆచరించడంలో అశ్రద్ధ చేస్తే సమాజ నిరాదరణకు, పరిహాసానికి గురి అవుతారు. 2. ఇంగ్లండులో వ్యక్తులు ఒకరిచేయి ఒకరి చేతిలో కలపటం ద్వారా అభినందన తెలుపుకోవడం జరుగుతుంది. అదే భారతీయ సమాజంలో నమ్మరతించుట ద్వారా అభినందనలు తెలుపుకోవడం జరుగుతుంది. 3. దేవాలయంలో పాదరక్షలు విడవడం, ఉపాధ్యాయుడు ఎదురైతే నమస్కరించడం, తల్లి దండ్రులను, పెద్దలను గౌరవించడం వంటివి జానపదరీతులు.

## 16.3. సామాజిక రీతులు (Mores) :

W.G. సమ్మర్ Mores అనే పదాన్ని మొట్టమొదట సమాజ శాస్త్రానికి ఉపయోగించాడు. సామాజిక రీతులు అనేవి సమాజ సంక్షేమానికి తోడ్పడేవిగా వుంటాయి. అందుచేత ఇవి బలవంతమైనటువంటివిగా, శక్తివంతమైనటువంటివిగా వుంటాయి. కొన్ని జానపదాచారాలను సమాజ సంక్షేమానికి మార్గదర్శకులుగా, ఉత్తమమైనవిగా ఆ సమాజంలోని ప్రజలు విశ్వసించి వాటిని ఆచరిస్తే అని సామాజిక రీతులుగా గుర్తింపంబడతాయి.

కట్టుబాట్లను. వ్యతిరేకించడం, వీటిని అతిక్రమించడం పెద్ద తపరాధంగా పరిగణించబడుతుంది. వాటిని. వ్యతిరేకించడం అనే చర్యల వలన సమాజాన్ని అస్థవ్యస్థం చేస్తాయని ఆ సమాజంలో అనర్థాలు ఏర్పడుతాయని ప్రజలు భావిస్తారు. మానవుని ప్రాథమిక ఆవసరాలను తీర్చడంలో ఇవి ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తాయి. ప్రాచీన కాలంనుండి వస్తున్న కొన్ని కట్టుబాట్లను ఆధునిక కాలంలో వ్యతిరేకిస్తున్నారు. అయ్యినా, కట్టుబాట్టను మానవ సామాజిక జీవనంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఇవి చట్టం కంటే బలమైనవి. వీటి వెనుక ప్రజాభిప్రాయం చాలా. బలంగా ఉంటుంది. ఉదా : బాల్య వివాహాలు, వరకట్నం, అంటరాని తనం పాటించడం, అక్రమలైంగిక సంపర్కం మొదలైనవి. రామాయణ కాలం నుండి పురుషుడు ఏకపత్నీ వ్రతుడై ఉండవలనే సామాజిక రీతులు భారతదేశంలో వుంటూ వచ్చాయి. ఆంతేకాకుండా అవి సమాజంలోని వ్యక్తుల ప్రవర్తనను తీర్చి దిద్దుతాయి. పెండ్లి ఇండ్లలో ఇరుగుపొరుగు వారు సహాయం చేయడం, ఇలా సహాయపడటమనేది ఒక సామాజిక రీతి రివాజులు. ఎలా ప్రవర్తించాలో చెప్పడంతో పాటు ఏ రకంగా ప్రవర్తించకూడదు చెబుతుంది కూడా. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే వారిలో ఈ సాచూజేక రీతులు ఎక్కువగా ఉంటాయి. కొన్ని సమయాలలో ఈ సామాజిక రీతులు జానపద రీతులు మిళితమై కూడా వుంటాయి. ఉదాహరణకు గ్రామంలో రైతులందరు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఒకేసారి ఏరూపాక సాగించడం.

## 16.4 శాసనాలు LAW :

సమాజంలో క్రమబద్ధమైన జీవన విధానాలు కొనసాగడానికి, సమాజ పురోభివృద్ధికి ఐక్యతను, సుస్థిరతను అవిచ్ఛిన్నంగా కొనసాగడానికి ఆధునిక కాలంలో చట్టాలు శాసనాలు ఎంతో తోడ్పడుతున్నాయి. ఆదిమ సమాజాలలో వాళ్లుకొన్ని విలువలకు, పద్ధతులకు, ఆచారాలకు కట్టుబడి జీవించేవారు. వాటికి భిన్నంగా వున్న వ్యక్తిని గ్రామ పెద్దలు, సముదాయాలు, నియంత్రించే అవకాశం వుండేది.

ఇవి స్వచ్ఛందంగా అభివృద్ధి చెందుతూ వుండేవి. కానీ నేడు ఆధునిక సమాజంలో ఆదిమ సమాజాలలోని విలువలు, ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, ఊహించని విధంగా మారిపోతాయి. అట్టి పరిస్థితులలో సమాజంలోని వ్యక్తుల సామాజిక నియంత్రణకై ఉపయోగకరంగా వున్న రీతి రివాజులు శాసనాలుగా రూపొందాయి. ఇవి లిఖిత పూర్వకంగా వుంటాయి. వీటిని శాసనశాఖ రూపొందిస్తుంది, కార్య నిర్వాహక శాఖ అమలు చేస్తుంది న్యాయశాఖ వీటిని పరిరక్షించుటకు కోర్టులు, పోలీసు శాఖలు తోడ్పడుతాయి.

## 16.5. తాత్విక సిద్ధాంతాలు (Ideology) :

తాత్విక సిద్ధాంతాలు సామాజిక జీవనాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవి సామాజిక వాస్తవాలను కళ్లకు కట్టినట్టు వివరిస్తాయి. ఇవి మానవ కళ్యాణం కొరకు కొన్ని ఆదర్శాలను బోధిస్తాయి. వేటి అసరాగా ఎంతోమంది జీవన యాత్ర గడపుతారు. ఉదా : బ్రిటీష్ సామ్రాజ్య అధిపాత్యాన్ని ధిక్కరించి భారతదేశం ప్రజాస్వామికం కావడానికి గాంధీ సిద్ధాంతాలు ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసాయి.

పారిశ్రామిక సమాజంలో పెట్టుబడి దారుల నిరంకుశత్వాన్నీ పెత్తందారీతనాన్ని కాదనుటకు శ్రామికులంధరికి మార్క్స్ సిద్ధాంతం ఎడతో ఉపయోగపడెంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్నో ఉద్యమాలు నూతన తాత్త్వక సిద్ధాంతాల ప్రభోవ ఫలితంగా బయలుదేరినాయి.

## 16.6 మర్యాద :

మర్యాద పూర్వకంగో ఆచరించే ప్రవర్తనను మర్యాదలు ఆనవచ్చును. ఇవి సమాజానికీ సమాజానికి వేరు వేరుగా ఉంటాయి. అంటే ఇవి వారి జీవన విధానాన్ని బట్టి నర్ణయించబడతాయి. ఉదా : భారతదేశంల్లో పిల్లలు తల్లిదండ్రులు/మొదలైన పెద్దలు కనబడగానే లేచి నుంచుని తమ మర్యాదను తెలుపుతారు: పాశ్చాత్య సమాజాల్లో వారి మర్యాదలు వేరుగా ఉంటాయి.

## 16.7 సంస్కారాలు (Rituals) :

సంస్కారాలు సమాజంలోనిండుదనాన్ని.. ప్రత్యేకతలనుబీ సంతోషన్ని, తృప్తిని కలిగిస్తుంటాయి. ముఖ్యమైన సన్నివేశాల్లు పురస్కచీంచుకొని ఈ సంస్కారాలు జరుపుతారు. ఉదా : పుట్టుక నుండి మరణించువరకు అనేక సంస్కారాలు అనగా సంతానోత్సవ జన్మదిన, నామకరణ, చూరకర్మ మొదలు అంత్యోష్టి (కర్మ కాండలు) వంటీసన్నివేశాలను పురస్కరిచుకొని అనేక సంస్కారాలను నిర్వహిస్తారు. ఉత్తమమైన ఘవకార్యాలను సాదించిన వ్యక్తిని సత్కరించటం, శభసమయాలలో ఒక వయస్సు. నురిఛిన్తురొక వయస్సుకు చేసే ఉత్సవాలు బాల్య దశ నుండి యవ్వన దశకు చేరీ వ్యక్తికి చేసే ఉపనయనము మొదలైనవి, వ్యక్త్ జీవితముల్లో జరిగే కొన్ని సంఘటనభకు సమజము ప్రాముఖ్యాన్ని యిస్తూ జరొపే కర్మకాండలను. సంసాగ్రళాలు అనవచ్చును. ఇది సామాజిక నియంత్రణ, ఉపకరణాలుగా ప్రాముఖ్యత పొందును

## 16.8. ఫాషన్ (Fashion)

మానవుడు సంఘజివి. ఆయితే మానవుడు తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోసాలని ఉబలాటపడతాడు. దావీని.తాను ధరించే వస్తువులలో అభరణాలలో దుస్తులలో తోటి వ్యక్తులకు తెలియజేస్తుంటాడు. ఇవి ఎప్పటికప్పుడు మారిపోతాయి. కళ (Art) సాహిత్య (Literature) విషయాలలో వ్యక్తుల మీద ఫాషన్ ప్రభావము ఉండును. ఇది అనుకోకుండా, బాధ్యతారహితంగా మారిపోతునపుడు FAD అనవచ్చును.

## 16.9. ప్రజాభిప్రాయము (Public Opinion) :

ప్రజాభిప్రాయం. ద్వారా. సామాజిక నియంత్రణ పెంపొందుతుంది. ఆదిమ ప్యూడల్ సమాజాలలో ప్రజాభిప్రాయం పాత్ర ఎంతో ఉండేది. పూర్వం రాజులు మారువేషాలు వేసుకొని ప్రజాభిప్రాయాన్ని సేకరించి వారి అభిప్రాయానికి తగిన విధంగా ప్రవర్తిస్తూ ఉండేవారు. ఆధునిక సమాజములో కూడా ఒక వ్యక్తితనను ఇతరులు పొగడాలని కోరుకుంటాడు. ఏ వ్యక్తి సమాజందే విమర్శింపబడి అపకీర్తి పాలు కావడానికి ఇష్టపడడు. ప్రజలచే నవ్వుల పాలు కావడానికి వ్యక్తులు అవినీతి, సమాజ వ్యతిరేక కార్యక్రమాలు చేయుటకు. పూనుకోరు. కాబట్టి వ్యక్తుల ప్రవర్తనను సక్రమంగా నియమబద్ధంగా ప్రవర్తించుటక్కు ప్రజాభిప్రాయం ఎంతో" తోడ్పడతుంది.. ఇవి కాక, ప్రచోతమ్ముం, వార్తా పత్రికలు, సినిమా, రేడియో, నీతి సూత్రాలు, నాయకత్వము, హాస్యము, . వ్యంగ్యము, కుటుంబము కూడా వ్యక్తుల ప్రవర్తనా క్రమబద్ధం చేయడానికి ఉపయోగపడతాయి.

## 16.10 కళలు - సాహిత్యము (Art & Literature) :

కళలు, సాహిత్యము' సమాజంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. అనేక ప్రజాహిత కార్యక్రమాలలో కళలు, సాహిత్యము' ప్రముఖ పాత్ర వహిస్తున్నవి. ఉదా : ప్రజాహిత కార్యక్రమాలైన కుటుంబ నియంత్రణ, వయోజన విద్య గురించి చిత్రలేఖనాలు మొదలైన వాటి ద్వారా ప్రజలకు తెలియజేస్తూ ఉంటారు. వీటితో పాటు కవిత్వముబీ నవలలు, నాటకాలు, కల్పిత కథలు.'మొదలైన వాటికి 'ప్రజాజీననంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. భారతదేశంలో అనేక కట్టడాలు ప్రజల ఒక గొప్ప సందేశానందిస్తుంటాయి. గాంధీ విగ్రహాన్ని చూసినప్పుడు శాంతి, అహింస, మానవత్వము, మంచితనము, గుర్తుకువస్తాయి.

## 16.11 నాయకత్వము (Leadership) :

నాయకత్వమంటే ఒక సామాజిక సంబంధంలోపలకానీ, బృందం లోపల కానీ ఒక సభ్యుడు లేదా కొందరు చెలాయించే అధికారము అని అర్ధము. సామాజిక న్యాయాలు, అంగీకరించేటట్టు, ప్రవర్తన ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకునేటట్టు వ్యక్తులను నాయకుల వునికి ప్రభావితం చేస్తుంది. ఇది మూడు రకాలుగా వుంటుంది.

**16.11.1. స్థానగత నాయకత్వం :** ఒక వ్యక్తి సమాజంలో ఉన్నత స్థాయిగల కుటుబానికి చెందినవాడై వుంటాడు. ఇది ఆపాదించబడిన న్లాయకత్వమై వుంటుంది. ఉదా : పారిశ్రామిక, రాజకుటుంబాలకు చెందిన వ్యక్తికి ఎలాంటి ప్రత్యేక సామర్ధ్యాలు, నైపుణ్యాలు, మీదగానీ ఆధారపడరు. 'అయినా వీరు నాయకులుగా, ప్రజాభిమానాన్ని సంపాదించి ఉంటారు. సాధారణంగా ఇలాంటి నాయకత్వం సాంప్రదాయక సమాజాలలో కనిపిస్తుంది.

**16.11.2. వ్యక్తిగత నాయకత్వం :** ఇది స్థానగత నాయక్షత్వానికి పూర్తిగా భిన్నమంఖనది. నాయకత్వానికిపూర్తిగా భిన్నమైనది. ఒక వ్యక్తికి గల వ్యక్తిగత గుణాల వల్ల అతను నాయకుడుగా పరిగణింపబడతాడు. వీటిలో కూడా నిపుణ నాయకత్వం, ఆకర్షణ నాయకత్వం, నిర్వహణాధికారిగత నాయయత్వం అను మూడు రకాల నాయకత్వాలు ఉన్నాయి.

నిపుణ నాయకుడుకి ఏదో ఒక రంగంలో ఉదా : అణుశాస్త్రజ్ఞుడు, ప్రముఖ న్యాయవాది, ప్రసిద్ద సంఘసేవకుడు, సినిమాతార, బహుగ్రంథకర్త మొదలైన వాటిలో రాణిస్తూ ఉంటాడు. వీరు తమ తమ రంగాలలో నిపుణులుగా ఉండి ఇతరలు ఆలోచనలను చర్యలను పరోక్షంగా ప్రభావితం చేస్తూ ఉంటారు. ఆకర్షణ నాయకత్వం కేవలరి ఒక వ్యక్తికి ఉన్న ఆకర్షణశక్తికి సంబంధించినది. వీరు ఆయా వ్యక్తిత్వ ప్రతిభతో ఎందరినో ప్రభావితం చేస్తూ ఉంటారు. ఉదా. గాంధి, నెహ్రూ, బోస్. ప్రభుత్వాలలోను, పరిశ్రమలలోనూ, ఇతర సంస్థలలో . కనిపించే నాయకత్వం నిర్వహణాధికారిక నాయకత్వం.

## 16.12. సారాంశము :

ఈ పాఠమున సామాజిక నియంత్రణ సాధనోపకరణాలను తెలుసుకున్నాము. ప్రతిసమాజము తన సభ్యుల ప్రవర్తనను వివిధ యంత్రాంగముల ద్వారా నియత్రించడానికి ప్రయత్నిస్తుంది. సమాజంలో శాంతిని భద్రతను కల్పించేందుకు సామాజిక నియంత్రణ అవసరం.

సామాజిక నియంత్రణ అన్నది ధనాత్మకం కావచ్చు. ఋణాత్మకం కావచ్చు. బృందనియండత్రణ, వ్యవస్థానియంత్రణ, కళా, సాహిత్యం, నాయతకత్వం, ప్రజాభిప్రాయం, (ప్రచారం, మతం, విద్య అనేవి ముఖ్యమైన సామాజిక నియంత్రణ సాధనాలు. కావున సామాజిక నియంత్రణ సమాజములోని సభ్యులను ఒక ప్రత్యేక పద్ధతిలో ప్రవర్తించేటట్టు, సమాజానికి బద్దులుగా ఉ ండునట్లు చేయును. సాపేక్షమై స్థిరత్వాన్ని సమతౌల్యాన్ని సమాజంలో కొనసాగించేందుకు సామాజిక నియంత్రణ తోడ్పడుతుంది.

## ప్రశ్నలు

1. సామాజిక నియంత్రణ అనగానేమి? సాధనోపకరణాలను వివరించుము.
2. సామాజిక నియంత్రణ సాధనాలపైఒక వ్యాసం వ్రాయుము?

## లఘుటీక ప్రశ్నలు :

1) బృంద నియంత్రణ 2) స్థానగత నాయకత్వం 3) ప్రజాభిప్రాయము. సామాజిక నియంత్రణ

4) నియత, అనియత నియంత్రణ సాధనాలు 5) సామాజిక నియంత్రణ విద్య,

6) జానపదరీతులు 7) సామాజిక రీతులు

**పాఠము : 17**

# సామాజిక నియంత్రణ ఏజన్సీలు
## (AGENCIES OF SOCIAL CONTROL)


**17.0** లక్ష్యం

**17.1** సామాజిక నియంత్రణను ప్రభావితము చేసే అంశాలు

**17.2** సామాజిక నియంత్రణ ఏజన్సీలు

**17.2.1.** కుటుంబము

**17.2.2** మతము

**17.2.3** రాజ్యము

**17.2.4.** విద్య

**17.2.5.** శాసనాలు

**17.3.** సామాజిక నియంత్రణ ప్రాముఖ్యత

**17.4** సారాంశం


## 17.0 లక్ష్యం :

సామాజిక నియంత్రణ ద్వారా, సమాజంలో కట్టుబాట్లకు ప్రమాణాలకు అనుగుణ్యత సాధఘటం జరుగుతుంది. సామాజిక నియంత్రణ లేనినాడు సమాజం ఆస్తవ్యస్తం అవుమీంది. సమాజానికీ ఆయోగ్యమైన రీతిలో వ్యక్తి ప్రవర్తించేలా అనుగుణ్యాత సాధించటానికి సమాజం ఉపయోగించే నీ పద్దతుల వ్యవస్తే సామాజిక నియంత్రణ అవుతుంది. మన చుట్టూ జరిగే అనేక విషయాలిను గమనించి మనం సామాజిక నియంత్రణా వ్యవస్థ అమలును గమనించవచ్చు. సాధారణంగా రోడ్డుకు ఎడమవైపు నడవడం, ఉపాధ్యాయుడు పాఠం చెప్పున్నపుడు విద్యార్థులు నిశ్శబ్దంగా వినటం అన్ని సాంఘిక నియంత్రణకు ఉదాహరణలే. సమాజంలో కొద్దిమంది ఈ కట్టుబాట్లు, ప్రమాణాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినప్పటికి అధికులు అనుగుణ్యంగా నడచుకొంటారు. సమాజంలో శాంతి, వ్యవస్తిత నియమ నిబంధనలను అమలుపరచడంలో సమాజం ఉపయోగించే ఒత్తిడి తరహాలే సామాజిక నియంత్రణ అని అగ్‌బర్న్, నియ్‌కాఫ్ పేర్కొన్నారు. సమాజం తన సభ్యులు ఆమోదించి ప్రవర్తనా స్థాయిలకు బద్దుల్లుగా ఉండేలా చేసే సాధనాల వ్యవస్థ సామాజిక నియంత్రణ అని ఇ.ఎ.రాస్ (E.A. Ross) అభిప్రాయపడ్డారు.

వ్యక్తులు 'సమాజంలో ప్రతీక్షణలకు అనుగుణంగా నడుచుకొంటున్నంతకాలం సామాజిక నియంత్రణ ఏజన్సీల వ్యవస్థ ఉనికిని మనం గమనించం. విచలిత ప్రవర్త లేదా నేరం ఉన్నప్పుడు వీటికి వ్యతిరేక్షంగా స్వమాజిక్ర నింస్థంత్రణ ఉనికి అదుపు సృష్టంగా కనిపిస్తాయి. మనం నియంత్రణ ఏజన్సీలను, దాని ప్రభావాన్ని గమనించగలం: కాబట్టి సాంఘకనియమాలు ఉల్లంఘించినపుడు సామాజిక నియంత్రణ వెలుగులోకి వస్తుంధి. సాంఘీకీకరణం సరిగా జరగకపోవడం బలమైన ఆంక్షలలేమి, సాంఘిక నియంత్రణగా ఏజన్సీలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల సాంఘీక నియమాలు ఉల్లంఘించబడతాయి

## 17.1. సామాజిక నియంత్రణను ప్రభావితము చేసే అంశాలు :

సామాజిక నియంత్రణ వ్యవస్థను ప్రభావితం చేసే అంశాలుగా క్రింది విధంగా "పేర్కొంటారు అవి 1) 1 సాంఘికీరణం 2) సాంఘిక అనుజ్ఞ ఆమోదాలు 3) సమూహ ప్రభావం 4) వ్యవస్థాపనా నిర్బంధం 5) సంస్థీకరణం, సాంఘికీకరణంలో (ప్రతి వ్యక్తి ఆ సమాజంలోని విలువలు, నమ్మకాలు, కట్టుబాట్లు, ప్రమాణాలు, పాత్రా నిర్వహణలోని మెలకువలు, ప్రవర్తనను బేరీజు వేయడం సమాజంలో ఇతరుల వల్లే నేర్చుకొంటాడు. దీనివల్ల సామాజంలోని సభ్యులందరూ ఏది తప్పు ఏది ఒప్పు అన్న విషయంలో ఏకాభిప్రాయం కలిగి ఉంటారు. సమాజంలోని సభ్యులు వారి వారి "కార్యకలాపాలలో పాల్గొనేలా సాంఘికీకరణ తోడ్పడుతుంది. ఎలా ప్రవర్తించాలి ఎలాంటి ప్రతీక్షణలు ఉండాలి ఒక ప్రత్యేక ప్రవర్తనకు ఇతరులు ఎలా ప్రవర్తిస్తారు, 'ప్రతిస్పందిస్తారు అనేది. సాంఘికీకరణంలో వ్యక్తులు తెలుసుకొంటారు.

**17.1.1 లక్ష్యాలు :** లక్ష్యసాధనకు ఎంచుకోవలసిన మార్గాలు నిర్ణయించుకోవడానికి కూడా సాంఘికీకరణం తోడ్పడుతుంది. వ్యక్తి మూర్తిమత్వం సాంఘ్లికీకరణం ఫలితంగా ఉంటుంది. సాంఘికీకరణం సామాజిక నియంత్రణలో ముఖ్యమైన భాగంగా ఉంటూ సామాజిక నియంత్రణకు తోడ్పడుతుంది. సాంఘికీకరణం సరిగ్గా లేనినాడు సమాజంలో విచలిత ప్రవర్తన అధికంగా ఉంటుంది. విచలిత ప్రవర్తనను అణచివేయడానికి దండన అనుగుణ్యాతకు పారితోషికం, సమాజం అమలు జరిపే అముజ్ఞ ఆమోదాలు ఉంటాయి.

**17.1.2 అనుజ్ఞ ఆమోదాలు** అనుబద్ధమైనవి కావచ్చు. ఇవి నకారాత్మకమైనవి లేదా నకారాత్మకమైనవిగా' కూడా వుండవచ్చు. అనుబద్ధంకాని అనుజ్ఞ ఆమోదాలు సమాజంలో సభ్యులు అమలుజరిపేవి, ఇచ్చిపుచ్చుకునేవిగా వుంటాయి. చీదరించుకోవడం, కఠినంగా మాట్లాడడం, కోపంగా. చూడటం వంటివి అనుబద్ధంకాని నకారాత్మక ఆమోదాలు కాగా, కరచాలనం చేయటం చిరునవ్వు నవ్వడం, ఉత్సాహపరచడం అనుబద్ధంకాని నకారాత్మక ఆమోదాలుగా గుర్తింపబడతాయి. సాంఘిక ఆమోదాలలో అధిక భాగం అనుబద్ధం కానివిగా వుంటాయి. ముఖకవళికలు, అభిప్రాయాలు, సంజ్ఞలు ఎదుటివారిలో భావ ప్రసారానికి మాత్రమే కాక, వారి ప్రవర్తనను అదుపులో ఉంచడానికి ఉపయోగపతాయి. కాగా అనుబద్ధ సాంఘిక ఆమోదాలు వ్యవస్థీకృతమైన పారితోషిక దండనాలు. సాధారణంగా. అనుబద్ధ సాంఘిక ఆమోదాలు. అధికారం ద్వారా, అధికారంలో నియమితమయిన వ్యక్తుల ద్వారా అమలు పరచబడతాయి. ధైర్యసాహసాలకు ప్రభుత్వం ప్రధానం చేసిన పతకం, స్నాతకోత్సవ పట్టా, అభివృద్ధి చూపినందుకు ఇచ్చిన బోనస్ ఉద్యోగంలో ఇచ్చిన ఉన్నతస్థితి వంటివి. అనుబద్ధ నకారాత్మక సాంఘిక ఆమోదాలుగా జరిమానా విధించడం, కారాగారశిక్ష విధించడం, తీవ్రమైన శిక్షగా ఉరితీయడం వంటివి ఉంటాయి. సాంఘికీకరణ సరిగ్గా లేనినాడు, అనుబద్ధంకాని నకారాత్మక సాంఘిక ఆమోదాల ద్వారా అనుగుణ్యాత సాధించలేనప్పుడు అనుబద్ధ నకారాత్మక సాంఘిక ఆమోదాల ద్వారా వ్యక్తులను అదుపులో ఉంచడం జరుగుతుంది. అనుబద్ధం కాని లేదా అసంబద్ధ ఆమోదాలు సాధారణ ప్రజానీకం ఉపయోగిస్తే, అనుబద్ధ ఆమోదాలు ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు ఉపయోగిస్తాయి. అనుబద్ధ ఆమోదాలలో పోలీసు వ్యవస్థ, న్యాయస్థానం, కారాగారాలు, నకారాత్మకంగా వ్యక్తులను అదుపులో ఉ ంచడానికి ఉపయోగపడతాయి. వ్యక్తియొక్క అధికమైన సాంఘిక చర్యలు, పరస్పర చర్యలు సాధారణంగా చిన్న సమూహాలైన కుటుంబం, స్నేహితులు, సహోద్యోగులు, సమానస్థాయి వారితో ఉంటుంది. వ్యక్తులకు ఈ సమూహాలు అత్యావశ్యకమైనవి. ఈ సమూహాలు వ్యక్తులను అదుపులో ఉంచుతాయి. సమూహ సభ్యత్వానికి సభ్యులు అత్యంత విలువ ఇస్తున్నప్పుడు తన సభ్యత్వం తప్పక కొనసాగాలని వాంఛిస్తున్నప్పుడు వ్యక్తి సమూహం ఘాటకు తప్పక విలువ ఇవ్వాల్సి వస్తుంది. కుటుంబం, దగ్గర స్నేహితులను ఈ చిన్న సమూహాలకు ఉదాహరణగా తీసుకొన్నప్పుడు, ఈ సమూహాలు త్రికూలతా లేదా నకారాత్మక అసంబద్ధ ఆమోదాలు ఎదుర్కోవలసి వస్తుందన్న భయం ఆ వ్యక్తిని అనుగుణ్యాత పాటించేలా చేస్తుంది. వ్యవస్థాపనా నిర్బంధం అని చెప్పడం ద్వారా విచలితులను నిర్బంధించే వ్యవస్థాపనలుగా. అర్థం చేసుకోవాలి. ఈ వ్యవస్థాపనా నిర్బంధాలలో ముఖ్యమైందిగా కారాగారాన్ని

పేర్కొనవచ్చు. కఠినమైన అనుబద్ధ నకారాత్మక సాంఘిక ఆమోదంగా కారాగారాన్ని చెప్పవచ్చు. విచలీతుణ్ణి శిక్షించడానికి సాధారణంగా కొన్ని సందర్భాలలో పునర్ సాంఘికీకరణానికి వ్యవస్థాపనా నిర్బంధాన్ని ఉపయోగించడం జరుగుతుంది. ఇతర సాంఘిక నియంత్రణ పద్దతులు విఫలం అయినప్పుడు వ్యవస్థాపనా నిర్బంధం ఉపయోగించడం జరుగుతుంది. పరస్పర చర్యలను నిర్మితిపరం చేయడం, నమూనాపరం చేయడాన్ని సంస్థీకరణం అని చెప్పవచ్చును. పరస్పర చర్య క్రమబద్ధమై వ్యవస్థీకృత అంతస్తులు స్పష్టమైన ప్రమాణాలు కలిగి వుండి, ప్రతిక్షణ (ప్రవర్తన విస్పష్టంగా నిర్వహింపబడి సందేహాలకు తావులేనిదిగా ఉన్నప్పుడు సాంఘికచర్య, సాంఘిక సంబంధం వ్యవస్థీకృతమై. వుందని గుర్తించాలి. చాలవరకు మానవ జీవితం సంస్థీకృతమై వుంటుంది. ఇంటిలో, పాఠశాలలో, వృత్తి ఉద్యోగాలలోనేకాక్షవినోద వేళలోకూడ ఎలా ప్రవర్తించాలో వ్యక్తి తెలిసికొని వుంటాడు అందుకే సంస్థీకరణ సామాజిక నియంత్రణ అంశంగా సామాజిక శాస్త్రజ్ఞులు గుర్తించారు ఇంటిలో ఒక వ్యక్తి నెమ్మదిగా విశ్రాంతితో, అప్యాయతానురాగాలతో ప్రవర్తిస్తూ వుంటే అదే వ్యక్తి ఉద్యోగ నిర్వహణలో కష్టపడటం, చురుకుగా ఉండటం కోరబడుతుంది. ఈ రెండు 'పాత్రపోషణలు పరస్పర విరుద్ధమైనవి. చర్యలను నమూనాపరం, నిర్మితి పరం చేయడం ద్వారా వ్యక్తి ఏ సందర్భంలో ఎలా మెలగాలో సంస్థీకరణం స్పష్టం చేస్తుంది. ఇందువల్ల ఒకదానితో ఒకటి పొసగని పనులను వేరుచేసి ఆ విధంగా విచలిత (ప్రవర్తనకు దారితీయగల మానసిక ఆందోళనను తగ్గించడం జరుగుత్యుంది. సాంఘిక నియంత్రణ సమాజంలోని అనేక ఏజన్సీల సహాయంతో కొనసాగుతుంది. రాస్ సాంఘిక నియంత్రణ ఏజన్సీల గురించి విస్తృతంగా చర్చించాడు. ప్రజాభిప్రాయం, చట్టం, నమ్మకం, సాంఘిక సలహా, మతం, వ్యక్తి విలువలు, కర్మకాండలు, కళ, మూర్తిమత్వం, విశదీకరించడం, 'భ్రమపరచడం, సాంఘిక మదింపులను సామాజిక నియంత్రణకు సమాజం ఉపయోగించే ఏజన్సీలుగా రాస్ గుర్తించాడు. ఒక చర్యపై సమూహం తీర్పును ప్రజాభిప్రాయం అని చెప్పవచ్చు. ప్రజాభిప్రాయం సామాజిక నియంత్రణలో! ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడుతుంది, ప్రజాభిప్రాయం ఒక వ్యక్తి పూర్తి స్వార్థ చింతనతో కాక నలుగురు మెచ్చే రీతిలో వ్యక్తి నడుచుకొనేలా పనిచేస్తుంది. 'ప్రజాభిప్రాయంగా సమూహం తీర్పు మెచ్చుకోలు, గౌరవించడం, అసహ్యించుకోవడం, ఎగతాళి చేయడం లేదా ఒక చర్యను మంచి లేదా చెడ్డదిగా గొప్పదిగా లేదా, పనికిరానిదిగా గుర్తించడం ద్వారా వ్యక్తమవుతుంది. ఈ విధమైన ప్రజాభిప్రాయ వ్యక్తీకరణలో వ్యతిరేక ప్రజాభిప్రాయానికి వెరచి సమాజం ఆమోదించని రీతిలో ప్రవర్తించేందుకు వ్యక్తులు ఇష్టపడరు. కావున సమాజం చేత నిర్వచించబడి అమలుచేయు అంశాలు సామాజిక నియంత్రణ పరిధిలో చేరిఉంటాయి.

## 17.2. సామాజిక నియంత్రణ ఏజన్సీలు:

**17.2.1. కుటుంబము (Family) :** ఏ సమాజంలోనైనా కుటుంబము అతి ముఖ్యమైన ప్రాథమిక సంస్థ. కుటుంబములో ప్రతీవ్యక్తి సభ్యత్వాన్ని కలిగి వుంటాడు. ఏ వ్యక్తి అయినా కుటుంబము ద్వారా ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను, నీతి నియమాలను, మంచిచెడ్డలను తెలుసుకుంటాడు. అంటే వ్యక్తి సమాజంలోని విభిన్న పరిస్థితులలో వ్యవహరించవలసిన. విధానాలను శిక్షణ ద్వారా అలవరచుకుంటాడు. వీటన్నింటిని కుటుంబము సాంఘికీకరణమనే ప్రక్రియ ద్వారా సభ్యునకు తెలియజేస్తుంది. ఏ సభ్యుడైనా కుటుంబం ఆచరించే విధానాలకు వ్యతిరేకంగా నడిస్తే సభ్యుని శిక్షించి అదుపులో వుంచుతుంది. అంటే కుటుంబము వ్యక్తికి సమాజంలో ఆంతర్గతీకరణ పొందడానికి కావలసిన తర్ఫీదును యిస్తుంది. వ్యక్తి యొక్క, మూర్తిమతము సమాజము: నిర్దేశించిన రీతులలో మలచడానికి  కుటుంబం ప్రధానమైన. పాత్రను పోషిస్తుంది.

అంతేకాక కుటుంబము సభ్యుల మధ్య, సమాజంలో యితర సమూహాల మధ్యకు కూడా.లైంగిక సంబంధాలను క్రమబద్ధం చేస్తుంది.  ఇంకా సంఘవ్యతిరేక చర్యలైన పడుపు వృత్తి, వ్యభిచారము నేరవృత్తి మొదలైనవి ఎక్కువకాకుండా కుటుంబము. వ్యక్తికి తర్ఫీదు నిస్తుంది. కుటుంబము వ్యక్తిలో ఆదర్శవంతమైన లక్షణాలు ఏర్పడేటట్లుగా బాల్యంనుండి ప్రేమతో, అనురాగంతో, ఆప్యాయతలతో వ్యక్తులను తయారుచేస్తుంది. వారిలో. జాతి,-సహకారము, సద్భావము, కరుణ, ఓర్పు వంటి గుణాలు వక్కువగుటకు'

తోడ్పడుతుంది కుటుంబ సభ్యుల మధ్య శారీరక మానసిక, లక్షణాలను పెంపొందిస్తూ వివిధ సంఘటనలలో, సందర్భాలలో ఎలో. ప్రవర్తించాలో. శిక్షణ ఇస్తుంది. సి.ఎ.ఎల్.వుడ్ అను శాస్త్రవేత్త త్యాగ సంబంధమైన భావవృత్తులు కుటుంబము నుండే వ్యక్తికి సంక్రమిస్తాయి.'' అని. అభిప్రాయపడ్డాడు.

పూర్వకాలం నుండి నేటివరకు' కుటుంబం అనె సంస్థ, సామాజిక నియంత్రణా సాధనంగా మానవ సమాజాలలో ప్రముఖమైన పాత్రను పోషించింది. అసలు కుట్రుంబం లేకుండా సామాజిక నియంత్రణ సాధ్య పడదు. నేడు కుటుంబవ్యవస్థలో ఎన్నో మార్పులు సంభవించినప్పటికి నియంత్రణా సాధనంగా సమాజంలో పని చేస్తూనె డింది.

**17.2.2 మతము (Religion) :** సామాజిక నియంత్రణ అమలులో మతము ప్రముఖమైన పాత్రను వహిస్తుంది. మతములో విశ్వాసమున్న వ్యక్తులు ఆ మతములో ఏవైతే నీతిసూత్రాలు, ఆచార సాంప్రదాయాలు వుంటాయో వాటికి కట్టుబడి వుంటారు. ఇంచుమించు వారంతా ఒకేరకమైన ప్రవర్తనావళిని కలిగి ఉంటారు. ప్రతీ మతము కొన్ని సిద్ధాంతాల మీద ఆధారపడి వుంటుంది. మత విశ్వాసమున్న వ్యక్తులు తమ కంటే ఏదో ఒక బలమైన శక్తి తనను నడిపిస్తుందని నమ్ముతూ వుంటారు.

Ogbum and Nimkoff అనే శాస్త్రవేత్తలు మతాన్ని ఈ విధంగా: నిర్వచించారు: "మానవాతీత శక్తులకు సంబంధించిన' భావ వృత్తి'' వీటిని ఆధారం చేసుకుని తమ'తోటి వ్యక్తులకు సహాయపడటం, ఎన్నో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వ్యక్తులు సాంఘిక క్రమతకు, నియంత్రషకు శాంతికి ఎంతో దోహదపడి ఉన్నారు. ప్రపంచంలో వున్న మతాలన్ని భగవంతుడున్నాడని ఆనేక రూపాలలో గోచరిస్తున్నాడని ప్రభోదిస్తున్నాయి. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని పాపపుణ్యాల ఫలితాన్ని వ్యక్తి అనుభవించవలసి వుటుందని నమ్ముతారు. వసేవే చూదవసేవ నమ్మి ప్రతీ వ్యక్తి ఏదో రకంగా తన తోటి వ్యక్తికి సహాయపడాలని ప్రయత్నిస్తుంటాడు. ఇది సమాజంలో పయన ఎంతగానో ఇనిపోదిస్తుద. శాస్త్రవేత్త ఎల్బర్ట్ ఐన్‌స్టీన్ ఈ విధంగా వివరించాడు. ఉదా. : ప్రజలను, న్యాయాన్ని అణచివేయ ప్రయత్నించిన హిట్లర్‌ను చర్చమాత్రమే ధైర్యంగా ఎదిరించగలగింది. ప్రతీ మతము కూడా వ్యక్తిలో వున్న సంఘవ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తుంది. గాంధీజీ కోడో మతం ఒక్కటేనని అది వ్యక్తిని సత్యానికి కట్టుబడేటట్టు చేస్తుందని వివరించాడు. మానవజాతి క్రమాభివృద్ధికి ఇన్ని చళలలోనూ మతము వ్యక్తుల ప్రవర్తనను తీర్చిదిద్దుతుంది.

ఒక మతాన్నీ నమ్మిన వ్యక్తీ ఆ మత సూత్రాలను, సిద్ధాంతాలను ఆచరిస్తూ ఉంటాడు. ఆ నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తించడు. అతడు. హిందువైనా ముస్లిమైనా, క్రైస్తవుడైనా అతని ప్రవర్తనతో మార్పు వుండదు. అందుకే Emile Durkhime తన 'ఆత్మహత్య' (Suicide) అనే గ్రంథంలో భగవంతుని పూజించడానికి ఆల, తరచు కలిసే వ్యక్తులలో అవ్యవస్థారీతులు తక్కువగా ఉంటాయని వివరించాడు. ఒకవేళ భిన్నంగా ప్రవర్తిస్తే భగవంతుడు శిక్షిస్తాడనీ, నరకానికి పోతారనీ భయాన్ని మానవులలో మతం కలుగజేస్తుంది. ఈ విధంగా మతంస్రామాజిక నియంత్రణా సంస్థగా పనిచేస్తుంది. మత గ్రంథాలు కూడా. సాంఘిక నియంత్రణ సాధనాలుగా ఉపయోగపడతాయి.

**17.2.3. రాజ్యము (Staff) :** ప్రజాజీవనంపై ప్రభుత్వం యొక్క పాత్ర ప్రధానమైనది. అన్ని రంగాలలోను వివిధ సాధనోపకరణాలు అయిన, కుటుంబము, మతము సాధించలేనిది ప్రభుత్వం అదుపు ఆజ్ఞలు ద్వారా సాధిస్తుంది. పౌరహక్కులను కోపాడుటలో, మతము సాధించలేనిది ప్రభుత్వం అదుపు ఆజ్ఞలు ద్వారా సాధిస్తుంది. పౌరహక్కులను కాపోడుటలో, శాంతిని నెలకొల్పుటలో, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను అమలుపరచుటలో ఇతరుల బారినుండి ప్రౌరులను రక్షించుటలో ప్రభుత్వం ప్రధానమైన పాత్రను పోషిస్తుంది. ప్రభుత్వము తన పౌరుల సామాజిక లక్ష్యాలను గూర్చి హక్కుల గూర్చి, బాధ్యతల గూర్చి, ఖచ్చితమైన సూత్రాలను లిఖితపూర్వకమైన వివరణతో తెలియజేస్తుంది. సామాజిక సమస్యలను నిర్మూలించుటకు, సమాజ సంక్షేమము కొరకు. సాంఘిక శాసనాలను తయారుచేస్తుంది. వాటిని పోలీస్ శాఖ, న్యాయశాఖల ద్వారా అమలు జరిపి సమాజంలో ఫాంతి

భద్రతలను కాపాడుతుంది. సమగ్ర సమాజాభివృద్ధికి మానవశక్తి సామర్థ్యాలను ఉపయోగించడం, వనరులన్నింటిని అందరికీ అందుబాటులో వుంచడం మొదలైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధమైన కృషితో నిర్వర్తించడం ఒక్క ప్రభుత్వానికే సాధ్యమవుతుంది.

సమాజంలో వ్యతిరేక అరాచక పరిస్థితులు నెలకొన్నప్పుడు సమాజాభివృద్ధి జరుగదు సరికదా సమాజ మనుగడ దుర్లభమవుతుంది. అటువంటి షస్థితిలో ప్రభుత్వము అనేక సాధనాల ద్వారా సమాజంలో అరాచకాన్ని అరికట్టి శాంతిని, సుస్థిరతను నెలకొల్పుత్తుంది. అంతేకాక సమాజ వ్యతిరేక శక్తులను నిర్మూలించి అట్టి చర్యలకు పాల్పడే వారిని చట్టాల ద్వారో శిక్షిస్తుంది. మానసజాతి చరోత్రలో ఎన్నోరకాల ప్రభుత్వ వ్యవస్థలు విలసిల్లుతూ వచ్చాయి. రాచరిక, నియంతృత్వ, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడుతూ వచ్చాయి. ప్రజలలో ఉత్సాహాన్ని ఉద్దేశాన్ని పెంపొందించుటకు. అనేక్షసాంఘిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుంది. వారిలోని సృజనాత్మక శక్తులను దేశాభివృద్ధికి తోడ్పడుటకుగానూ ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెడుతుంది. వీటివలన జాతి సమైక్యతతో పాటు సామ్తాజిక లక్ష్యాలు నెరవేరటం సాధ్యమౌతుంది. ఈ విధంగా ఆధునిక కాలంలో ప్రభుత్వం సామాజిక నియంత్రణలో ప్రముఖపాత్రను వహిస్తుంది.

**17.2.4. విద్య (Education) :** సామాజిక నియంత్రణా సాధసాలో విద్య ప్రముఖమైన పాత్రను కలిగివుంది. ఆధునిక సమాజంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. వ్యక్తికి మంచి లక్షణాలను, హేతుబద్ధమైన విధానాలను, శాస్త్రీయ దృక్పధాన్ని కలిగించాలంటే విద్య ఎంతో ఉపయోగపడుతుంది. అంతేకాక ' వ్యక్తిలోని శక్తి సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు ఆతనికనేక సాంస్కృతిక అంశాలను, సామాజికాంశాలను, సామాజిక విముపలను అవగాహన చేసుకొనుటలోనుబీ తద్వారా వివిధ సాంఘిక పాత్రలను సమర్ధవంతంగా పోషించుటలోను యెంతగానో తోడ్పడుత్తుంది. విద్య వ్యక్తిలో సంపూర్ణమైన. మూర్తిమత్వాన్ని రూపుదిద్ది వ్యక్తిని సమాజంలో లీనం చేసి సామాజిక లక్ష్యసాధనకు దోహదం చేస్తుంది. దేశం బహుముఖంగా అభివృద్ధి చెందాలంటే ఆర్థిక, రాజకీయ, సామాజిక విషయాలపట్ల సరియైన నిర్ణయాలు తీసుకోవడం ఎతైనా అవసరం. వ్యక్తి సాంఘికీకరణ ప్రక్రియలో లో విద్య, వీద్యాసంస్థలు, ఉపాధ్యాయుడు ప్రముఖపాత్ర వహించడటం జరుగుతుంది.

విద్యను పలువురు పలురకాలుగా నిర్వచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠశాలల్లో, కళాశాలల్లో బోధనలద్వారా నేర్చుకున్నదే విద్యకాదు. సమాజంలో వివిధ సమూహాల ద్వారా తెలుకున్నదంతా విద్యే అని చెప్పారు ప్లేటో : వ్యక్తిలో శారీరక, మానసిక పరిపూర్ణతలను ఏర్పరచుటే విద్య లక్ష్యం'' అని అన్నాడు. అరిస్టాటిల్ మానవత్వాన్ని, మంచితనాన్ని, సామాజిక వాస్తవాన్ని అవగాహన చేసికొనేటట్టు వ్యక్తియొక్క సామర్థ్యాలను పెంపొందించేదే విద్య అని నిర్వచించాడు.

**17.2.5 శాసనాలు (Laws) :** సమాజంలో ప్రత్యక్షంగా అంటే నియత సాధనాల ద్వారా సామాజిక నియంత్రణం చేసేవి శాసనాలు. ఇటువంటి పద్ధతులను, శాసనాలను ధిక్కరించిన వారికి శిక్షలు కూడ తప్పవు. ఆధునిక సమాజంలో వీటి పాత్ర ఎంతో ఎక్కువగా వున్నది. జనాభా పెరుగుతున్నప్పుడు వారిని సక్రమ మార్గంలో పెట్టి క్రమతకు సుస్థిరతకు శాసనాలు (ప్రముఖపాత్ర వహిస్తాయి. ఇవి లిఖిత పూర్వకముగా వుంటాయి. వీటిని ప్రభుత్వము, పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థలు అమలు చేస్తాయి. సమాజములో ఉండే సంఘవ్యతిరేక పనులను చట్టాల ద్వారా నిషేధిస్తారు. ఉదా : 1955 హిందూ వివాహ చట్టము, 1948 ఫ్యాక్టరీల చట్టము, కనీస వేతనాల చట్టము, సతీసహగమన చట్టము భిక్షాటన నిరోధక చట్టము.

సామాజిక విలువలకు, పద్ధతులకు భయపడనివారు కూడా వీటికి తప్పక భయపడతారు. ఎందుచేతనంటే వీటిని ధిక్కరించినవారికి శిక్షలు కఠినంగా వుంటాయి. అందుచేత శాసనాలు ప్రతి సమాజంలోనూ సామాజిక నియంత్రణను. అమలు చేయుటలో, ప్రముఖమైన పాత్రను పోషిస్తున్నాయి. ఇవి ఒక్కొక్క సమాజంలో ఒక్కొక్క రకంగా ఉంటాయి.

## 17.3 సామాజిక నియంత్రణ ప్రాముఖ్యత :

మానవ సమాజం ఏర్పడిన తొలిదశనుండి సమాజములో అనేక అంశాలు సమాజాన్ని, వ్యక్తుల ప్రవర్తనను అదుపులో వుంచడానికి ప్రయత్నించడము జరుగుతూనే వున్నది. సామాజిక నియంత్రణం లేనట్టయితే మానవ సమాజము జంతు సమాజము వలె వుంటుంది. సమాజంలో శాంతి, ఏకత్వము, సౌభ్రాతృత్వము సాధించాలంటే ప్రతి సమాజంలోను బిసమర్థవంతమైన సామాజిక నింత్రణా సాధనాలు తప్పనిసరి.

సమాజంలోని వ్యక్తులు భిన్న మనస్తత్వాలలో, భిన్న రీతులలో, ఆలోచనలో వుంటారు: ఏ ఇద్దరూ కూడా సామరస్యత కలిగి ఉండరు. ఒకే కుటుంబములో పెరిగిన ఇద్దరు కవలలు, కూడా ఒకే మనస్తత్వాన్ని పూర్తిగా కలిగి ఉండరు. అందుచేత సమాజ అభివృద్ధికి, క్రమతకు అనేక రకాలైన నియంత్రణా స్త్రాధనాలు అవసరమయినాయి. వీటిని సమాజంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా, నియత, అనియత లాంఛనప్రాయమైన, లాంఛనప్రాయం కాని, నకారాత్మక, సకారాత్మక, మొదలైన పద్ధతుల ద్వారా అమలుపరచి సమాజంలో సుఖశాంతులు, వుండేటట్లుగా చేస్తారు.

పూర్వకాలంలో ఆచారాలు, సాంప్రదాయాలు, విలువలు, పద్ధతులు మొదలైనవి ఎక్కువగా అమలులో వుండేవి. మతము కూడా. ప్రముఖ పాత్ర వహించేది. ఆధునిక కాలంలో దైవముపై విశ్వాసము సడలింది. ఉత్పత్తి సాధనాలు పెరిగిన కొలదీ ప్రజల జీవన విధానంలో వూహించని మార్పులు సంభవించాయి. వాటిని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వాలు శాసనాల ద్వారా సామాజిక నియంత్రణను చేస్తున్నాయి.

**17.3.1. సామాజిక ఐక్యతను-ఏర్పాటు చేయుట (To Establish Social Unity) :** సమాజంలో వ్యక్తుల మధ్య ఐక్యత వుండటానికి సామాఖీక నియంత్రణలు ఎంతో ఉపయోగపడతాయి. కుటుంబ సభ్యులు సామాజిక నియంత్రణను పాటించుటకు కొన్ని ప్రమాణాలను పాటిస్తారు. అలాగే సమాజంలో సభ్యులు ఒక లక్ష్యం కొరకు కలిసికట్టుగా పనిచేయుటకు దోహద పడుతుంది.

**17.3.2. వ్యక్తి ప్రవర్తనమ క్రమబద్ధం చేయుట (Regulating Individual Behaviour) :** సమాజంలోని వ్యక్తులు అందరూ ఒకే రకంగా ఉండరు. ఒకే కుటుంబంలో జన్మించిన పిల్లలు అందరూ కూడా ఒకే.రకంగా ఉండరు. లేదా ఒకే గ్రామంలో నివసిస్తున్న వ్యక్తులు కూడా ఒకే రకంగా ఉండరు. సమాజం మొత్తం మీద చూస్తే సామాజిక జీవనం సంక్లిష్టంగా ఉంటుంది. సమాజంలోని వివిధ రకాలైన వ్యక్తుల ఆలోచనలు, కార్యకలాపాలు సంఘర్షణ పడతాయి. వీటి ఫలితంగా కొట్లాటలు, దొమ్మీలు. హత్యలు మొదలైన అరాచకచర్యలు ఏర్పడతాయి. వీటిని అదుపులో పెట్టటానికి సామాజిక నియంత్రణా సాధనాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అప్పుడు సమాజంలో శాంతి నెలకొల్పబడుతుంది.

**17.3.3. సామాజిక అనుమతి పొందుట (To Provide Social Sanction) :** సమాజంలో అనేకమైన సామాజిక రీతులు, ఆచారాలు, జానపథతీరులు బహుళ వ్యాప్తిలో ఉన్నాయి. ఏ ప్రమాణాలు అనుసరించదగినవో సామాజిక నియంత్రణ వ్రక్రియలు తెలియజేస్తాయి, వ్యక్తి సామాజికంగా ఆమోదించిన ప్రమాణాలను ఉల్లంఘించినట్లయితే సామాజిక నియంత్రణ ద్వారా వ్యక్తిని బలంతంగానైన అనుసరించేటట్టు చేస్తుంది. ఈ విధంగా సామాజిక నియంత్రణ సామాజిక (ప్రమాణాలను స్థిరపరస్తుంది.

**17.3.4. సాంస్కృతిక అక్రమ సంధానమును అదుపులో వుంచుట (To Check Cultural Maladjustment) :** సమాజంలో మార్చు అనివార్యము. ప్రతి మానవ సమాజంలోను నిరంతరము నూతన సిద్ధాంతాలు, కల్పనలు పుడుతూనే ఉంటాయి. అయితే సమాజంలో అందరూ ఈ నూతన మార్పులకు అనుగుణంగా మార్చు చెందలేరు. కొందరు పురోగామిగా ముందుకు పాగిపోతువుంటారు. మరికొందరు పాతభావాలను పట్టుకొని వుంటారు. ఉదా : ఒక గ్రామీణ ప్రాంతంలోని వ్యక్తి పట్టణ ప్రాంతంలోని కొత్త సాంస్కృతక అలవాట్లను నేర్చుకోలేడు. కొందరు మధ్యపానానికి, వేశ్యాగృహానికి ఆ అలవాటు పడటం జరుగుతుంది.

**17.3.5. పూర్వపు పద్ధతిని కాపాడుట :** సమాజంలో వున్న పాత పద్ధతులను ఆచరిస్తూ కొంతమంది వ్యక్తులు: ఉంటారు. ఆ పద్దతులలో మార్పు అవసరమైనప్పటికి మార్పు చెందటానికి ఇష్టపడరు. పాత పద్ధతులనే అవలంభిస్తూ వుంటారు. సమాజంలో వున్న కుటుంబ వ్యవస్థ ఈ లక్ష్యసాధనకై ఉపయోగపడుతుంది.

## 17.4 సారాంశము :

పై విధముగా సామాజిక నియంత్రణ అనునది అన్ని 'సమాజాలలోను. తప్పనిసరి అయనది. సమాజం. సంక్షిష్టం. అయ్యేకొలది. సామాబిక నియంత్రణ సాధనాల పాత్ర పెరుగుతున్నది. అందుచేత సమాజ శాస్త్రవేత్తలు, ప్రజా నాయకులు, విజ్ఞానవేత్తలు మొదలైన వారు సమర్దవంతమైన సామాజిక నియంత్రణా సాధనాలను కనుగొని. వాటిని సమర్థవంతంగా ప్రజలు ఉపయోగించుకునే విధంగా చూచుట ద్వారా వ్యక్తి శ్రేయస్సు తద్వారా సమాజాభివృద్ధికై ప్రయత్నించవలయును.

## ప్రశ్నలు

1. సామాజిక నియంత్రణా ఏజన్సీలను పేర్కొని నియంత్రణలో వాటి పాత్రను వివరించుము.
2. సామాజిక నియంత్రణ అనగానేమి? నియంత్రణా ఏజన్సీలను క్రమముగా వివరించుము.
3. ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా వ్రాయుము.

ఎ) సామాజిక నియంత్రణలో కుటుంబము పాత్ర

బి) మతము-సామాబిక నియంత్రణ

సి) విద్య-షామాజిక నియంత్రణ

డి) సామాజిక నియంత్రణ-రాజ్యము-శాసనాలు

సి) సామాజిక'నియంత్రణ ప్రాముఖ్యతను వ్రాయుము

యఫ్) సామాబిక నియంత్రణను ప్రభావితము చేయు అంశాలు

జి) సామాజిక నియంత్రణలో కుటుంబము శాసనాల పాత్రను వివక్షిరచుము.

హెచ్) విద్య సామాజిక నియంత్రణ పాధనము వివరించుము

పాఠము -18

# కులము - వర్గము స్వభావము - లక్షణాలు - భేధములు

## (CASTE AND CLASS - NATURE - CHARACTERISTICS & DIFFERENCES)


18.0 లక్ష్యం

18.1 కుల్తవ్యవధ్ధ - అర్థవివరణ

18.2 నిర్వచనములు

18.3 కులవ్యవస్థ ప్రధానలక్షణములు

18.4 వర్గవ్యవస్థ

18.5 సామాజికవర్గ విభాగములు

18.6 వర్గవ్యవస్థ లక్షణములు

18.7 సామోజిక వర్గ జీవీతావసరాలు

18.8 కులము వర్గమునకు మధ్యగల

18.9 సారాశము


### 18.0 లక్ష్యం

ఆధునిక సమాజాలలో సామాజిక స్తరీకరణకు ప్రాతిపదికలు కులము లేదా వర్గము. భారత సమాజమున సామాజిక స్తరీకరణ, కుల ప్రాతిపదికగా పాశ్చాత్య సమాజాలు, వర్ల ప్రాతిపదికగా స్తరీకరించవచ్చును. కావున శాశ్వతమైన గౌరవము, హెూదా, అంతస్థు -అధికారము అనే, ప్రాతిపదికపై క్రమశ్రేణి (Hierarchy) లో సమాజమును వివిధ వర్గాలుగా విభజిస్తే అది సామాజిక స్తరీకరణ. అన్ని సమాజాలలోను ప్రాతిపదికలు ఒకేవిధంగా ఉండవు. బానిసత్వము, వర్గము, కులము మొదలైనవి స్తరీకరణలో ప్రధానాంశములు. వీటన్నింటికి గల ప్రధాన కారణం సమాజములోని వివిధ. వర్గాల మధ్య ఏదో ఒక ప్రాతిపదికగా, అంతసస్థు, హెూదా, గౌరవములో గల హెచ్చు, తగ్గులు మరియు అసమానతలు. ఈ విధమైన స్తరీకరణ కొన్ని సమాజాలలో శాశ్వతంగాను మరి కొన్ని సమాజాలలో తాత్కాలికంగానూ ఉండును. ఈపాఠములో. కులము మరియు వర్గాన్ని గురించి తెలుసుకోవచ్చును.

### 18.1. కులవ్యవస్థ - అర్థవివరణ :

భారదతదేశమున కులం ఒక ప్రత్యేకమైన సామాజిక స్తరీకరణం (Social Stratification) గా కనిపించును. దీనినే కులవ్యవస్థ అందురు. ప్రపంచమున మరే ఇతర సమాజాలలో ప్రస్ఫుటంగా కనిపించని కుల వ్యవస్థ భారత సమాజమున కనిపించును. హిందూ సామాజిక వ్యవస్థ కులవ్యవస్థపై ఆధారపడినది. కులములో ఏమాత్రము సరళత లేనందువలన ఏవ్యక్తి తనకులాన్ని మార్చుకోజాలడు అందుచే కులవ్యవస్థ మన సమాజంలో ఒక ప్రత్యేక నిర్మితి కలిగి ఉన్నది. ఇట్టి స్తరీకరణ ఏ ఇతర. సమాజాలలోను లేదని చెప్పవచ్చును. అందువలన భారత దేశంలో కుల వ్యవస్థ ఒక ప్రత్యేకమైన లక్షణము. కులమును. ఆంగ్లభాషలో "కాస్ట్"

(Caste) అందురు. ఈ పదము స్పానిష్ భాషలోని "కాస్టా" (Casta) ఇనే మాట నుండి పుట్టినది "కాస్టా" అనగా జాతి, వ్యవస్థ లేక వారసత్వ లక్షణాల సముదాయమని అర్థం. పోర్చుగీసువారు భారతదేశంలో "జాతి" అని పిలువబడె తరగతులకు ఈ పదాన్ని అన్వయించారు.

## 18.2 నిర్వచనములు :

కులము అనే పదానికి అనేక నిర్వచనములు కలు. కుల వ్యవస్థను అనేక మంది సామాజిక శాస్త్రవేత్లఉ అనేక విధములు నిర్వచించిరి. క్రీపూ. 3వ శతాబ్ధంలో గ్రీకు యాత్రియికుడు మెగస్తనీసు తమ "ఇండికా" గ్రంథమున కులమును నిర్ణయించడానికి హిందూ సమాజంలో రెండు లక్షణాలను పేర్కొనెను. అవి (1) అంతర్వివాహము (సగోత్రవివాపాము) లేకపోవుట (2) వృత్తులలో మార్పులేక పోవడము ఏర్ హెర్బర్ట్ రిస్లే (Sr Herbert Risley) అభిప్రాయము ప్రకారము ఒకే పేరు గల కుటుంబాల సముదాయము కులము, ఈ కుటుంబాలన్నీ ఒక పురాణ పురుషుని లేక దేవుని తమ మూల పురుషుడని చెప్పుకుంటారు. వారసత్వంగా. సంక్రమించే వృత్తినే అనుసరిస్తారు, వీరిని సమాజం ఏక జాతిగా గుర్తించును" ఇతను కొన్నీ సమూహాలు లేదా కుటుంబాలు కలిసి ఒకే పేరుతోను, ఒక విధమైన వంశానక్రమములోనూ ఉండి వంశ పారంపర్యంగా, ఒకే విధమైన పేరుత్లో, వ్యవహరించుతూ అందరూ సాధర్మ్యంగా ఉండుటకు కులము, అని వివరించెను. స్టూర్టిండేల్ మెనా ఛెసీ కులమును, జన్మత్తో బాధ్యతలు, హక్కులు నిర్ణయించబడిన సమూహమని నిర్వచించారు. ఈ బాధ్యతలను హక్కులను మతము అంగీకరించి, సమర్థిస్తుంది. వై.బి. డామ్నే అభిప్రాయము ప్రకారము కులమనగా ఇతరులతో కలవకుండా. తమ సముదాయంలోనే సహపంక్తి భోజన, "వివాహములు జరుపుకుంటూ సాంప్రదాయ సిద్ధంగా వచ్చే పూర్వీకుల వృత్తిని "అవలంబిస్తూ, ఇతర వర్గాలతో భిన్నమైన సామాజిక-గౌరవ వృత్తులు కలిగిన బక సవర్ణ ప్రజా సముదాయము". కేట్కర్ అభిప్రాయము ప్రకారము కులము. ప్రధానంగా రెండు లక్షణాలు కలిగియుండే సమూహం. అని 1. కులములో వున్నవారి సంతానానికి ఆ కులములో సభ్యత్వం పరిమితమై. ఆ విధంగా జన్మించిన వారితో కూడి వుంటుంది. 2. కులములోని సభ్యులు కులం వెలుపలి వారిని వివాహము చేసుకోవడం' కఠినంగా నిషేదిస్తారు. హట్టన్ అభిప్రాయము, ప్రకారము ఒక వ్యక్తి ఒక కులంలో. పుట్టి తద్వారా అందులో సభ్యుడై అతడు మరణించే వరకు అందులోనే సభ్యుడుగా ఉంటాడని అందుచే సంపదగాని, పేదరికము గాని, విజయంగాని ఓటమి. గాని అతనియొక్క కులాన్ని మార్చలేవు. ట్రియన్. మదన్, డి.ఎస్ మజుందార్ అభిప్రాయం ప్రకారము "కులం ఒక, సంబంధిత సమూహము (Closed group) ఒక వర్గం ఖచ్చితంగా వారసత్వాన్ని పాటించినప్పుడు దీనిని కులమని చెప్పవచ్చును". ఈ అభిప్రాయాన్ని కూలే కూడ సమర్దించెను. మెకైవర్ మరియు పేజ్ అభిప్రాయం ప్రకారము "అంతస్తు సంపూర్ణంగా పూర్వ నిర్ధారితమై, దానిని మార్చుకోలేని, ఆశలేని విధంగా వూనవులు భూమిపై జన్మించినపుడు వర్గం అనేది కులంగా రూపొందును.

పై నిర్వచనముల ఆధారంగా కులము అనునది అనేక ప్రాతిపదికలపై వివిధ అంశాలను కలిగయుండును. అని తెలియుచున్నది. హిందూ కుల వ్యవస్థను వర్ణ వ్యవస్థ అని కూడ అనవచ్చును. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అనే నాలుగు వర్గాంలుంటాయి. దీనినే చతుర్ వర్ణ వ్యవస్థ అని పిలుస్తారు. ఆధునిక సమాజంలో హరిజనులను పంచమ వర్ణంగా దీనికి కలిపిరి. ప్రతి కులము అనేక ఉపకులాలుగా విబిజింపబడినది. దీనిని జాతి అని కూడ అందురు. ఇది అంతర్వివాహ వ్యవస్థ. అనగా ఇందులోని సభ్యులు తమ ఉపకులములోనే వివాహ సంబంధాలు కలిగియుందురు. కులాలు, కుల సిద్ధాంతాలు అన్ని రకాల మానవ సంంధాలను ఆవరించి అనేక బావ వృత్తులను (Sentiments) అభివృద్ధి చేశాయి. నేడు భారతేదశమున దాదాపు 3,000 కులములు కలవని ప్రొఫెసర్ ఘుర్యే (Ghurye) పేర్కొనెను. ప్రతి కులానికి కొన్ని పద్ధతులు కలవని, ఆ పద్ధతులు ఆ కులములోని సభ్యులు అందరూ పాటించవలెనని సూచిస్తాయి. అంతే గాక కులములో వృత్తికి, మతానికి సాంప్రదాయక జీవనానికి సంబంధించిన కొన్ని నియమాలు సదుపాయాలు కూడా ఉంటాయి. వ్యక్తి మరణించినపుడు సమాధి చేసేటప్పుడు, కర్మకాండలు నిర్వహించేటప్పుడు

ప్రతి కులము కొన్ని పద్ధతులను సూచిస్తుంది. కావున కులము హిందు సామాజిక నిర్మితిలో వ్యక్తులతో అన్ని వేళలా, అన్ని పనులలోనూ, అన్ని సంబంధాలతోనూ, ముడిపడి అల్లుకొని ఉంటుంది.

## 18.3. కుల వ్యవస్థ ప్రధాన లక్షణాలు :

ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త ఎమ్.ఎన్. శ్రీనివాస్ (M.N. Srinivas) భారత సమాజమున కుల వ్యవస్థలో ఈ క్రింది ప్రధాన లక్షణాలను పేర్కొనెను.

**18.3.1. కులం సహజమైనది :** కుల వ్యవస్థ ప్రధాన లక్షణాలలో ప్రధానమైనది సహజత్వం. అనగా కుల వ్యవస్థలో ఏ మాత్రం సరళత లేకపోవడము దాని సభ్యులకు ఇతర కులాలోనికి. మార్చే స్వేచ్ఛ లేకపోవడము. ఒక కులములో జన్మించిన వ్యక్తి మరణించేవరకు అందులోనే సభ్యుడుగా కొనసాగును. జీవితంలో అతను పొందే స్థానాన్ని కులమే నిర్ణయిస్తుంది. అందువలన కులం "వ్యక్తికి పుట్టుకతోనే ప్రాప్తిస్తుంది. ఒక కులములో పుట్టిన వ్యక్తి ఆ కులములోనే పెరిగి, పెద్దవాడై జీవనయాత్ర చేసి మరణిస్తాడు. వ్యక్తులకు సాంఘిక హెూదా గౌరవము సామాజిక అంతస్థు తాము జన్మించిన కులాన్ని బట్టి నిర్ణయించబడతాయి.

**18.3.2. కుల అంతస్థు :** భారత దేశమున దాదాపు 3000 కులాలు కలవు. ప్రతి కులానికి అది నిర్వహించే పొందే, 'ఆచరించే అనేక మత, సాంఘిక, సాంస్కృతిక పరమైన సంస్కారాలు, వృత్తులు ఆధారంగా ఒక్కొక్క కులానికి ఒక్కొక్కరకమైనే అంతస్థు ఇవ్వబడింది. కాని కొన్ని గ్రామాలలో గాని పట్టణాల్లలో గాని కొన్ని కులాలకు చెందినవారే. ఉంటారు. అయితే కులం ఒక. 'ప్రాంతోనికి మరొక ప్రాంతానికి వేరగుట చేత దేశము మొత్తం మీద అనేక కులాలు ఏర్పడిసాయి. ఒక గ్రామములోని, పట్టణంలోగాని, ఒక ప్రాంతములో గాని ఉన్న కులాలను వారి వారి, ఆంతస్థులను అనుసరించి శ్రమశ్రేణిలో (Hierarchy) పెట్టవచ్చును. కాని కుల అంతస్థులో ప్రథమ స్థానాన్ని, బ్రాహ్మణులకు, చివరి. అంతస్థును హరిజనులకు (అంటరాని వారు) ఇవ్వడం జరిగినది. కాని ఈ అంతస్తు ఒక్కొక్క ప్రాంతమున ఒక్కొక్క రకంగా ఉండును.

**18.3.3. అంతర్వివాహము :** వ్యక్తులు పుట్టుకతోనే వివిధ కులాలకు చెందియుందురు. వారు తమ కులం వారినే వివాహము చేసుకొందురు. ఇతర కులాల వారిని వివాహం చేసుకోరు, ఒక కులములో అనేక గోత్రాలు శాఖలు ఉండవచ్చును. కులాలు అంతర్వివివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అనగా ఒక శాఖలోని వారు తిరిగి అదే శాఖలోని వారిని వివాహం చేసుకోవాలి కాని సరి గోత్రాలు, బహిర్వివాహాలను చేసుకోకూడదు ప్రతి కులానికి ఇది ప్రధాన లక్షణమని వెస్టర్ మార్కు (Wester Mark) అభిప్రాయపడెను. కావున కులాంతర వివాహములు పూర్తిగా నిపేడమేగాక అవి చేసుకున్నవారు కుల బహిష్కరణకు గురౌతారు.

**18.3.4. ఆహారానికి సంబధించిన కట్టుబాట్లు :** వివిధ కులాల ప్రజలకు. వారి ఆహారపు అలవాట్లను గురించి కొన్ని నియమములుండును. ఉదా : బ్రాహ్మణులు మాంసాహారము తినరాడు. క్షత్రియులు, వైశ్యులు గొడ్డు మాంసము వంటి కొన్ని రకాల ఆహారాన్ని తినకూడదు. కాని శూద్రులలో కొన్ని వర్గాలు ఏ రకమైన ఆహారమునైనా తినే స్వేచ్ఛను కలిగి వుంటారు. అంతేగాక సహపంక్తి, భోజనము తన కులము వారితో కలసి మాత్రమే చేయాలి, వండిన ఆహార పదార్థములను తమకంటే తక్కువ కులము వారి నుండి తీసుకొనకూడదు సకాన తక్కువ కులమువార్కు తమకంటి ఎక్కువ కులాల వారినుండి వండిన ఆహార పదార్థములను తీసుకొనవచ్చును.

**18.3.5. శాశ్వతంగా నిర్ణయించిన కుల వృత్తులు :** కుల వ్యవస్థలో మరొక ప్రధాన లక్షణము కుల వృత్తులు ప్రతికులం ఏదో ఒక వృత్తిని వంశ పారంపర్యంగా తనదిగా భావించుకొని, ఇతరులు దానిని స్వీకరించకుండా అడ్డు పడుతుంది. అనగా కుల వృత్తులు జన్మత లభించినవి. ఉదా : బ్రాహ్మణులు మత విద్యా సబంధమైన బాధ్యతలను, క్షత్రియులు దేశ రక్షణను, వైశ్యులు

వర్తక వ్యాపారాన్ని, శూద్రులు ఇతర కులాలకు సేవలను అందించడాన్ని తమ వృత్తులుగా కలిగి వుంటారు. కాని కాల క్రమేణా ఈ ఏర్పాట్లలో అనేక మార్పులు, వచ్చినవి. అందుచేత కుల వ్యవస్థ వ్యక్తులకు వివిధ అంతస్తులతో పాటు మార్పులను కూడ అపాదించినది. కావున ఏ కులములో పుట్టిన వారు కుల వృత్తినే చేపట్టాలి. కాని వ్యక్తి తన అభిమతానికి అనుగుణంగా శక్తి సామర్థ్యాలను బట్టి వృత్తిని ఎన్నుకోవడానికి వీలులేదు.

**18.3.6. కుల పంచాయతీలు :** కుల వ్యవస్థలో ఒక కులానికి చెందిన సభ్యులు అందరూ విధేయత చూపే అధికార వ్యవస్థను కుల పంచాయితీ తన అధికారాన్ని వినియోగించి కులంలోని కట్టుబాట్లను, క్రమశిక్షణను కాపాడుతుంది. కావున కుల పంచాయితీ ఆ కులానికి ఒక న్యాయస్థానంగా పనిచేస్తూ కులం కట్టుబట్లను ఉల్లఘించిన వారికి శిక్షలను విధిస్తుంది. ఈ కుల పంచాయితీలు తమ కులం వారి మధ్య ఏర్పడే తగాదాలను పరిష్కరించటంలోనూ, కులాచారాలను, ధర్మాలను పాటించులోనూ, కులస్తుల అవసరాలను పరీక్షించుటలోనూ, సహకరిస్తాయి. కాని నేడు ఈ కుల పంచాయితీలు కుల సంఘాలుగా వ్యవహరిస్తున్నాయి. ఇవి విద్య, ఆర్థిక, రాజకీయ సంబంధమైన చర్యలను కూడ చేబడుతున్నాయి. కులానికి సంబంధించిన దిన, వార, పక్ష మాస పత్రికలను ముద్రించడం, సమావేశాలను జరిపి తమ కులస్తుల అవసరాలను తెలుసుకొని వాటిని కల్పించడము జరుగుతున్నది. పట్టణాలలో కుల సంఘాలు, వసతి గృహాలు కల్యాణ వేదికలను నిర్మిస్తున్నాము. ఈ కుల సంఘాలు వారి సభ్యులకు ఎక్కువ సంస్కారాలను ఆచరించి ఉన్నత కులములను చేరుటకు ప్రయత్నం చేయాలని సాంస్కృతీకరణము (Sanskritilisation) ప్రోత్సహిస్తున్నాయి.

**18.3.7.** క్రమశ్రేణి సామాజిక వ్యవస్థ : భారత- సమాజమున క్రమశ్రేణి సామాజిక వ్యవస్థ కుల వ్యవస్థపై ఆధారపడింది. కుల వ్యవస్థలో ప్రాబల్యం, విధేయత ఆధారంగా క్రమశ్రేణి సామాజిక వ్యవస్థ కనిపిస్తుంది. ఈ క్రమశ్రేణిలో అత్యున్నత స్థానంలో బ్రాహ్మణులు అందరికంటే దిగువ స్థానంలో హరిజనులు ఉంటారు. సామాజిక వ్యవస్థలో బ్రాహ్మణులు తరువాత క్షత్రియులు, వారి తరువాత వైశ్యులు ఉంటారు. దిగువ కులం వారి నుండి ఎగువ కులం వారు ఆహారాన్ని గాని, పానీయాన్ని గాని స్వీకరించరు. కొన్ని సందర్భాలలో హరిజనులు తమను ముట్టుకుంటేనే మైల పడిపోతామనే భావము అగ్రవర్ణాల వారువ్యక్తపరుస్తారు. అందుచేత హరిజనులను అంటరానివారుగా భావిస్తారు. ఈ క్రమ శ్రేణి సామాజిక వ్యవస్థ వలన బ్రాహ్మణులు, క్షత్రియులు అనేక సాంఘిక, మత, ఆర్థిక, సాంస్కృతిక పరమైన ప్రత్యేక హక్కులు పొందారు. ఈ విధంగా కుల వ్యవస్థలో ఎక్కువ, తక్కువ తేడాలు ప్రధానంగా కనిపిస్తాయి. అగ్ర కులాల వారు నిమ్న కులాల వారిపై అనేక ఆంక్షలను విధిస్తారు. ఈ విధంగా సామాజిక వ్యవస్థ అనేక ఆంక్షలతో కూడిన క్రమశ్రేణిని కుల వ్యవస్థను నిర్ణయించును.

**18.3.8. విధి నిషేధాలు :** అగ్ర వర్ణాలు తమ స్వచ్ఛతను కాపాడుకోవడానికి, కుల వ్యవస్థలో చెడు ప్రవేశించకుండా చేయడానికి వారి వారి కుల పవిత్రతను, ఆచారాన్ని, వృత్తులను కాపాడుకోవడానికి కొన్ని నిషేధాలను అమలు చేస్తాయి. ఈ నిషేధాలు ముఖ్యంగా మత, సాంఘి, సాంస్కృతిక, వృత్తి పరంగా ఉండును. ఉదా : కర్మకాండలు, ఆహారానికి, సాంఘిక పరస్పర చర్యకు సంబంధించిన నిషేధాలు మొదలైనవి. ఒక వ్యక్తి ఎటువంటి ఆహారము తినవచ్చునో, తినరాదో నిర్ణయిస్తాయి

**18.3.9. సామాజిక, మత, అవకాశాలు :** కుల వ్యవస్థలో ప్రధానంగా సామాజిక, మతపరమైన అవకాశాలు అందరికీ ఒకే విధంగా ఉండవు. అనగా అగ్రకులాల వారు ముఖ్యంగా ద్విజులు అద్యయనం చేయుటకు, యజ్ఞయాగాదులు, వ్యాపార వాణిజ్యాలు చేయుట అర్హులని, క్రింది కులాల వారు ముఖ్యంగా పంచములు (హరిజనులు) విద్యను అభ్యసించడం కాని, ఉన్నత కులాల వారి వృతుత్తలను చేపట్టడం గాని, దేవాలయాలలోనికి, దుకాణాలలోనికి ప్రవేశించడం గాని చేయకూడదు. అనగా ఇవన్నీ వారికి నిషేదింపబడినవి అర్థము.

**18.3.10 అశుభ్రత, వేష భాషలు మొదలైనవి :** కుల వ్యవస్థలో ప్రధానంగా శుభ్రత, అశుభ్రత (Purity and pollution Sacrred and Profane) ఆధారంగా చేసుకొని అనేక కులాల వారిని దూరంగా ఉంచడం జరిగినది. ఉన్నత కులాలకు చెందిన వ్యక్తి క్రింది కులాలకు (ఉదా మంగలి, చాకలి, కుమ్మరి, హరిజన, గిరిజన మొ॥వి చెందిన వారిని అంటుకొనడు. ఒక వేళ ఏ కారణము చేతనైనా అంటుకుంటే అతనిని అంటరానివానిగా పరిగణించి, కొన్ని సంస్కారాలు చేయడం ద్వారా అతనిని తిరిగి తమ కులంలోనికి తీసుకుంటారు. అనగా అతడు తన వెనుకటి స్థితిని పొందగలుగుతాడు. ఉదా : దక్షిణ భారతదేశంలో ఈ అశుభ్రతను గూర్చిన నిబంధనలు పటిష్టంగా కలవు. ఈ అశుభ్రత కొన్ని వృత్తుకలు కూడా ఉండున. మంగలి, చాకలి కులాల వారి వృత్తి పనులను హరిజనులు చేయరు. అదే విధంగా ప్రతి కులానికి ఒక ప్రత్యేక సంస్కృతి ఉండును. ఉదా : వస్త్రధారణ, ఆభరణాలను ధరించడం, భాషలను, ఆచారాలను ఆచరించడం మొదలై వివిధ కులాల మధ్య వివిధ రకాలుగా ఉండును. ఈ విషయాలను యమ్.ఎన్. శ్రీనివాస్ (M.N. Srinivas) తన గ్రంథమైన ఆధునిక భారతదేశములో సామాజిక పరివర్తన (Social Change in Modern India) లో వివరిస్తూ, ఈ విధమైన నిబంధనలు సమాజంలో అనేక సమస్యలకు దారి తీయునని వివరించెను.

**18.3.11 కుల వ్యవస్థ భారత సమాజము :** భారతదేశమున కుల వ్యవస్థ ప్రాచినమైనప్పటికి నేడు ఈ వ్యవస్థలో అనేక మార్పులు ఏర్పడెను. అధునిక భారత సమాజమున సంభవిస్తున్న పరిణామాల వలన పూర్వం కులము నిర్వహించే అనేక విధులను ఇప్పుడు వేరు వేరు సంస్థలు నిర్వహిస్తున్నాయి. ప్రధానంగా సాంఘిక సంస్కర్తలు, పాశ్చాత్య విద్యా విధానము, చట్టాలు మొదలైనవి కుల వ్యవస్థను వ్యతిరేకిస్తాయి. ఉదా : రాజారామమోహన్‌రాయ్, వీరేశలింగం పంతులు మొదలగు వారు కుల వ్యవస్థను నిరసించిరి. అంటరాని తనము నిషేదములతో పాటు, కులవ్యవస్థలో అనేక మార్పులు ఏర్పడుటకు పారిశ్రామికీకరణ, నగరీకరణ, మొదలగునవి ఎంతగానో తోడ్పడినవి. వ్యక్తులు తమ సాంప్రదాయ కుల వృత్తులను విడనాడి కర్మాగారాలలో, పరిశ్రమలలో పనిచేయుటకు గాను పట్టణాలకు వలస వెళ్ళుచున్నారు. ఈ కారణంగా అనేక కులాల వారు ఒకచోట కలసి పనిచేయడం, కలసి నివసించడం, హొటళ్ళలో భుజించడం మొదలగు చర్యల ద్వారా తమ కుల, మత విభేదాలను కొంతవరకు మరచిపోగల్గుతున్నారు. నేటి ఆధునిక సమాజంలో ఒక వ్యక్తి హోదా అంతస్థు ఆతన్ని ప్రజ్ఞను బట్టి నైపుణ్యాన్ని బట్టి నిర్ణయిస్తున్నారు. అందుచేత కుల వ్యవస్థ దెబ్బతిని దాని స్థానే తరగతి వారీ తరగతివారీ వ్యవస్థ ఏర్పడినది. కుల పంచాయితీలు తమ సభ్యులపై పట్టుని కోల్పోతున్నాయి. క్రమ శ్రేణిలో, స్తరీకరణంలో సమానాంతర స్థాయిని కలిగి వున్న కులవ్యవస్థ ఇప్పుడు సమాజంలోని విభజనలను అంతం చేస్తూ నూతస దిశలో రూపొందుతున్నది. కాని కులానికి సంబంధించిన కార్యకలపోలన్నీ అంతమైనాయని చెప్పజాలము, సామాజిక, ఆర్థిక రాజకీయ, విద్యా రంగములో ఏర్పడుచున్న వివిధ మార్పులు కుల వ్యవస్థలో కూడ మార్పు తెస్తున్నాయి. వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు ప్రభుత్వం మొదలైనవి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా వితంతువల పునర్వివాహము, అనుమతిస్తూ బాల్య వివాహాలను రద్దు చేయుచూ, పరదా పద్ధతిని తొలగిస్తూ, కులాంతర మతాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ అనేక సంస్కరణలను చట్టరీత్యా రూపొందించి తర్వార కుల వ్యవస్థను బలహీనపరచిరి.

## 18.4 వర్గ వ్యవస్థ (Class System) :

మానవ సమాజాన్ని జాగ్రత్తగా పరిశీలించిన వయస్సు, లింగబేధం, ఆస్తి, యాజమాన్యం, దాంపత్య స్థాయి, విద్య, వృత్తి స్థాయి, సహచరుల నుండి తమకు లబించే గౌరవ రాజకీయ అఇకారం వంటి విషయాలలో మానవులు ఒకరికొకరు పరస్పర భిన్నం భిన్నంగా వుండటాన్ని గమనిస్తాం. ప్రతి సమాజమున, సముదాయమున వర్గ విభేదాలుండును. సమాజము ఒక క్రమశ్రేణిలో అనేక వర్గాలుగా విభజింపబడి ఒక్కొక్క వర్గము ఒక్కక్క స్తరంగా రూపొందుతుంది. ఇట్టి పద్ధతిపై స్తరీకరణ పొందిన దానిని వర్గవ్యవస్థ

లేదా తరగతివారి వ్యవస్థ అందురు. ఇందులోని ప్రతి స్థరం భిన్నంగా ఉంటుంది అంతే గాకుండా సామాజిక వర్గ స్తరీకరణలో ఐశ్వర్యము ఒక ప్రధాన కారణముగా ఉంటుంది. వ్యక్తి యొక్క ఆస్తి అతని గౌరవాన్ని, సాంఘిక అంతస్తును. సంపాదించి పెడుతుంది. ప్రతి వ్యక్తి అంతస్థును గాని, హెూదాను గాని పెంపొందించుకోవచ్చు. వ్యక్తి యొక్క ఆస్తి అతని గౌరవాన్ని ఎక్కువగా పెంపొందిస్తుంది. ఒక వ్యక్తి తక్కువ కులములో జన్మించినప్పటికీ తన ప్రజ్ఞా పాటవాల వల్ల సమాజంలో ఉన్నత పదవిని పొందవచ్చును. పదవుల ద్వారా అతని అంతస్తు హెూదా పెరుగును. ఇటువంటి విషమ స్తరీయ గతిశీలత (Vertical Mobility) తరగతి వారి వ్యవస్థకు ఒక ప్రధానమైన లక్షణముగా పేర్కొనవచ్చును. అనగా వ్యవస్థలోని స్తరాలు ద్రవ రూపాలు ఇవి ఎట్లాకావాలంటే అల్లా మారిపోతాయి. ఈ మార్పులు ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. ప్రధానంగా పాశ్చాత్య సమాజాలలో ఈ ప్రక్రియ ఎక్కువ రేటులో ఉంటుంది.

## 18.5 సామాజిక వర్గవిభాగములు :

సామాజిక వర్గాన్ని మూడు విభాగాలుగా పేర్కొనవచ్చును. అవి : 1) ఉన్నత వర్గము (Upper Class) 2) మధ్య వర్గము (Middle Class). 3) నిమ్నవర్గము (Lower Class), కాని వార్నర్ (Warner) అనే సామాజిక శాస్త్రవేత్త వర్గ వ్యవస్థను ఆరు భాగములుగా విభజించెను. అవి 1) ఉన్నతొన్నత వర్గము (Upper Uppar. Class) 2) నిమ్న ఉన్న వర్గము (Lowaraopet Glass) 3) ఉన్నత మధ్య వర్గము (Upper-Middle Class A) 4) నిమ్న మధ్యవర్గము (Hower middle class) 5) ఉన్నత నమ్న వర్గము (Upper Lower Class) 6) నిమ్న నిమ్న వర్గము (Lower-Lower Class) కాని కారల్ మార్క్స్ (Karl Marx) సిద్ధాంతము ప్రకారం కేవలం రెండు వర్గాలు మాత్రమే కలవు, 1) ధనము కలిగిన వారంతా ఒక వర్గముగాను - పెట్టుబడి ధారీ వర్గము (Capalist Class) ధనాము లేని వారంతా ఒక వర్గము గాను (Working class) వర్గీకరించెను. మెకైవర్ అభిప్రాయం ప్రకారము సాంఘికమైన వల్ల సమాజములోని ఒక సమూహము మిగిలిన వారితో కలవక విడిగా ఉండటమే వర్గము అని నిర్వచించెను. వర్గము లేక తరగతి ఒక సమాజములో ఒక సాంఘిక అంతస్థును కలిగిన సమూహము. కావున ప్రతి వర్గములోని వారు వారి వారి వర్గాలంటే అన్ని అభిమానము కల్గి ఉంటారు. కావున మానవ సమాజమును పరిశీలించిన ఈ క్రింది అంశాలు వర్గ వ్యవస్థలో ప్రధానంగా ఉంటాయి.

**18.5.1.** సమాజమున అనేక సాంఘికవర్గాలు, ఉండి వారు తమ, తమ వర్గ తేడాలను కలిగి ఉండుటచే వారి భేదాల ప్రాతిపదిక సమాజము అనువంశిక వారసత్వ విభజన చెందును.

**18.5.2.** ధనము, సంపద, హెూదా, గౌరవము, అంతస్థు, రాజకీయాధికారాలు తారతమ్యాల పై వర్గవ్యవస్థ ముఖ్యంగా ఆధారపడి ఉండును. ఇవి అనువంశికత ద్వారా (Heriditory) గాని లేక, తమ ప్రజ్ఞాపాటవాల వల్లగాని పొందవచ్చును.

**18.5.3.** వర్గవ్యవస్థ ప్రబలియున్న సమాజాలలో సంపద, ఆదాయం మొదలైన తారతమ్యాలు విచ్చిన్న జీవన విధానాలు, వినియోగ పద్ధతులు, విద్య, వేష భాష నడవడిక, అభిరుచులు తదితర సాంస్కృతిక లక్షణాల వరంగా సువ్యక్తమౌతాయి.

**18.5.4.** సమాజమున ఉన్నత శ్రేణి పారిశ్రామికవేత్తలందరూ, ఒక సామాజిక వర్గంగా ఏర్పడాలని అభిలషిస్తే, అల్పాదాయాలవారు (శ్రామికులు) మరొక సామాజిక వర్గంగా ఏర్పడి వారికి భిన్నంగా వుండి వర్గ పోరాటానికి దారితీయవచ్చును.

**18.5.5.** వర్గ వ్యవస్థలోని ప్రజల. జీవన విధానమున అనేక వ్యత్యాసాలు కనిపిస్తాయి. ఉదా: ఉన్నతవర్గాలవారు భవంతులలో విలాస జీవితాలు అనుభవిస్తూ వారి పిల్లలను ఉన్నతస్థాయి పాఠశాలలకు పంపుతారు. విలువైన దుస్తులు ధరిస్తారు. కాని దిగువ తరగతి వారి జీవన విధానము దీనికి భిన్నంగా ఉంటుంది.

**18.5.6.** సామాజిక వర్గాల సంఖ్య నిర్దేశించబడనప్పటికి ఒక సమాజంలోవి ప్రజలు ఉన్నత తరగతి, మధ్యతరగతి, దిగువ తరగతివారుగా విభజింపబడ్డారు. ఉన్నత తరగతికి చెందినవారు వారికిగల సంపద, అందుకు తగిన సామాజిక ప్రాముఖ్యతలననుసరించి

ఒక శాశ్వత ఉన్నత తరగతి ప్రబలై ఉంటారు. మధ్యతరగతిలో సాధారణంగా మంచి కుటుంబ చరిత్ర ఆదాయమువున్న వ్యాపారం, వృత్తులకు చెందిన వారుంటారు. మధ్యతరగతిలో సాధారణంగా మంచి కుటుంబ చరిత్ర ఆదాయమువున్న వ్యాపారం, వృత్తులకు చెందిన వారుంటారు. దిగువ తరగతిలో శ్రామికులు ఉపాధిపనివాధలు, వలస వచ్చినవారు. ఉంటారు.

## 18.6 వర్గ వ్యవస్థ లక్షణాలు :

**18.6.1.** వర్గ వ్యవస్థ అనేక లక్షణాలను కలిగి ఉండును... వర్గాలను గురించిన అవగాహన కావాలంటే ఏవి వర్గాలవుతాయో గ్రహించుటకు ప్రధానంగా సామాజిక వర్గాల లక్షణాలు తోడ్పడతాయి. వ్యక్తి యొక్క అర్థికశక్తి ప్రజ్ఞ విద్య, విజ్ఞానము, నైపుణ్యము, సంస్కృతి మొదలగు అంశాలవలన అతని వర్గాన్ని నిర్ణయిస్తారు. కారల్‌మార్క్స్ అభిప్రాయం ప్రకారము "సామాజిక వర్గాలు లేని సమాజము వుండదు. కాని వివిధ సామాజిక వర్గాలమధ్య ఆస్తి యాజమాన్యం 'ప్రధాన పాత్ర వహిస్తుంది. యాజమాన్య వర్గం ఆధిపత్యం చెలాయిస్తూ. ఉన్నతవర్గంగా ఉంటుంది.'' మాక్స్ వెబర్ అభిప్రాయం ప్రకారం "ఒక వ్యక్తి ఆర్థిక స్థితి ఒక సమాజవర్గం నుండి విడిపోయేందుకు లేదా కలసి వుండేండుకు అధారభూతమవుతుంది.'' అనకాశాలు, అందరికి లేకపోవుట మొదలగు అంశాలతో కూడుకొన్న వ్యవస్థ వర్గవ్యవస్థ, కావున వర్గ వ్యవస్థలో ఈ క్రింది లక్షణాలు ప్రధానంగా ఉండుము.

**18.6.2. సామాజిక గతిశీలత ఏర్పాటు :** వర్గ వ్యవస్థ శాశ్వతమైనదికాదు. ప్రతివర్గము ప్రతివ్యక్తిని ఎప్పుడూ ఆహ్వానిస్తుంది. ఎందుచేతననగా ఇది స్వేచ్ఛాపూరితమైన వ్యవస్థ. ఇందులో ప్రతివ్యక్తి తన స్వయం కృషి ద్వారా, విద్య ద్వారాగాని, వృత్తిద్వారాగాని, ధనం ద్వారా గాని, ఆదాయం ద్వారా గాని. నిమ్న వర్గము నుండి ఉన్నత వర్గములోనికి మారిపోవచ్చును. ఆ విధంగా వ్యక్తి తన పూర్వ వర్గాన్ని వదిలి ఉన్నత వర్గంలో సభ్యుడగుట ద్వారా, అతనికి పూర్వమున్న తక్కువ అంతస్తుపోయి ఉన్నత అంతస్థు, గౌరవము, హెూదా, అధికారము సంప్రాప్తమాతాయి. వర్ణవ్యవస్థ ఉన్న సమాజాలలో వ్యక్తులు అల్పవర్గాలనుండి ఉన్నత వర్గాలలోనికి, ఉన్నత వర్గాల నుండి అల్ప వర్గాలలోనికి మారడానికి ఆకాంక్షలు, విశేష లక్షణములు కలిగి ఉండవలెను. అవి నెలకొనడానికి వ్యక్తులలో శక్తి సామర్థ్యాలు, తెలివితేటలు ప్రజ్ఞ, చదువు, అవకాశము మొదలగునవి ఉండవలెను. అవి లోపించిన వ్యక్తి ఉన్నత వర్గానికి చేరుకొనలేడు. అంతేకాక ఉన్నత వర్గాన్ని విడనాడి క్రింది-వర్గములోనికి పోవలసి వస్తుంది. ఈ విధంగా వర్గ వ్యవస్థలో సోమాజిక గతిశీలత అనే ముఖ్యమైన లక్షణంగా పేర్కొనవచ్చును.

**18.6.3. బహిర్వివాహం :** సాధారాణంగా పామాజిక వర్గంలో బహిర్వివాహము మరొక ప్రధాన లక్షణము. వర్గ వ్యవస్థలో వ్యక్తులు బహిర్వివాహాలు చేసుకోవడానికి అనుమతి లభిస్తుంది. అంతేకాక అంతర్వివాహాలు కూడా జరుగుతాయి. ఒక వర్గంలోని వ్యక్తులు అదే వర్గానికి చెందిన వారిని వివాహము చేసుకోవాడన్ని అంతర్వాహాహమని ఒక వర్గానికి చెందిన వారు ఇంకొక వర్గములో వివావాము చేసుకోవడాన్ని బహిర్వివాహమని పేర్కొనవచ్చు. వర్ణవ్యవస్థగల సమాజాలలో ఈ విధమైన రెండు రకాలైన వివాహాలు జరుగుతాయి.

**18.6.4. వర్గచైతన్యము :** ఇది వర్గ వ్యవస్థలోని అన్ని. స్తరాలకు.స్వీయ లక్షణము. ఒక స్తరంలోని వ్యక్తులతో స్వల్పమైన విభేధీకరణము. వైవిద్యము ఉన్నప్పటికి ఉమ్మడి ఆర్దిక, నైతిక, సాంస్కృతిక వైఖరులవలన ఉమ్మడి విలువలుబీ లక్ష్యాలు, తాత్విక సిద్ధాంతాలవల్ల విభేధాలు మరచి వర్గ చైతన్యాన్ని వృద్ధి చేసుకుంటారు. ప్రతి వ్యక్తి ఆ వర్గంలో విలీనమై ఆ వర్గపు మనిషిగా అందరి చేత గుర్తింపు పొందడానికి ప్రయత్నిస్తాడు. మిగిలిన వర్గాల పట్ల, వర్గప్రజల పట్ల ద్వేషభావాన్ని విరోధ భావాన్నీ, ఏహ్యాభావాన్ని. మనస్పర్థలను పెంచుకొంటూ ఉంటాడు.

**18.6.5.** ప్రమాణాలు : సమాజములోని వివిధ వర్గాలకు వివిధ హెూదాలు, అంతస్తులు యివ్వబడతాయి. కాని ఏ వర్గానికి ఎంత హెూదా, అంతస్తు యివ్వవలెనో నిర్ణయించడం వర్గ వ్యవస్థ మరొక ప్రధాన లక్షణము. ప్రధానంగా సామాజిక, ఆర్థిక ప్రమాణాలే వర్గాల అంతస్తు, హెూదాను నిర్ణయిస్తాయి. అస్తి, వృత్తి జీవన ప్రమాణాలు కలసి సామాజిక ఆర్దిక ప్రమాణాలుగా ఏర్పడి వర్గాల అంతస్తును నిర్ణయిస్తాయి. జాతి అనేది శరీర లక్షణాలను బట్టి, భాషను బట్టి, ఏర్పడుతుంది. ఉదా : అమెరికాలో నీగ్రోలు, మెక్సికన్‌లు, తెల్లవారు, ఆ. ఇండియన్లు, ఒక్కొక్క వర్గానికి చెంది ఉన్నారు. వీరిలో తెల్లవారి వర్గము ఉన్నతవర్గానికి చెంది ఉండి, మిగిలిన వర్గాలపై అధికారాన్ని చెలాయిస్తుంది. కావున వర్ల వ్యవస్థలో ప్రతి వర్గానికి కొన్ని ప్రమాణాలు ఉండును.

## 18.7. సామాజిక వర్గం - జీవితావసరాలు :

జీవితావసరములు అనగా సమాజమున విలువైన భౌతిక వస్తువులు, వస్తు నగదు రూపేణా ప్రతి ఫలాన్ని సంపాదించే అవకాశాన్ని సూచించును. వెబర్ అభిప్రాయం ప్రకారము వర్గంలో ప్రధానాంశము "ఈ జీవిత అవక్రాశాల ఆసమాన పంపిణీ". ఎందుచేతననగా సమాజంలో అందరికీ వీటిని పొందేందుకు ఒకే విధమైన అవకాశము లభించదు.

**18.7.1.** వర్గవ్యవస్థ ప్రజల జీవితావకాశాలపై పెద్దగా ప్రభావం చూపుతుందీ. ఒక వర్గంలోని సభ్యులు దాదాపు ఒకే విధమైన జీవితావకాశాలను కలిగివుంటారు. స్వేచ్ఛ, ఉన్నతప్రమాణాలు, విరామం, విలాసాలు, పలుకుబడి, ఎక్కువ జీవన ప్రమాణముబీ వినోదాలు మొదలైనవి ఇందులకు ఉదాహరణము.

**18.7.2.** సామాజిక వర్గం-జీవితావసరాలు జీవన సరళులను ప్రభావితం చేస్తాయి. జీవన సరళ్లులు అనగా విశ్రాంతి పొందడం, మనోల్లాసరీతులు, సౌందర్యాభిరుచి ఎంపిక వినోద విధానం, మతపరమైన తారతమ్యాలు, నైతిక దృక్పధం, కుటుంబ జీవన పద్దతులు, దాంపత్య సంబంధాలు, పిల్లల పెంపకము పోషణ మొదలగు అంశాలలో ఒక వర్గానికి మరొక వర్గానికి తేడాలు కన్పిస్తాయి.

**18.7.3.** సామాజిక వర్గమున గృహిణుల జీవన సరళిలో కూడ భిన్నత్వం కన్పిస్తుది. దాహరణకు దిగువ, వర్గాలకు చెందిన గృహిణులు కుటుంబ సమస్యలతో సతమతనుగుచుండగా ఎగువ వర్గాలకు చెందిన మహిళలు కాలక్షేపము కొరకు నవలలు, పత్రికలు, కుట్టుపని, అల్లికలు, రేడియో, టెలివిజన్, మొదలగు కార్యకలాపాలు కాలక్షేపంగా కలిగి ఉందురు.

**18.7.4.** సామాజిక వర్గమున వివిధ మానసిక, సంతృప్తిస్థాయిలు యుండును. అనగా కొంతమంది. మానసికంగా అనేక సమస్యలకు గురి అగుచూ అశాంతి, అలజడులకు, అసంతృప్తులకు గురి అగుచుందురు. ఇంకొక వర్గము ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయముగా అధికారమును, ప్రభావాన్ని ఇతరులపై కల్గి ఉండి నియంత్రణా వ్యక్తులుగా వ్యవహరింతురు.

## 18.8. కులమునకు, వర్గమునకు మధ్య బేధములు :'

| కులము (Caste) | వర్గము (Class) |
|---|---|
| 1) వర్గములో అంతస్తు ఆరోపించబడినది | 1) వర్గములో అంతస్తు సాధించబడినది |
| 2) వ్యక్తులు సాంప్రదాయకమైన వృత్తిని ఆవలంభిస్తారు | 2) ఇందు వృత్తిపరమైన నిర్బందము లేదు. |
| 3) కులము అనేది అంతర్వివాహాలను మాత్రమే అనుసరిస్తుంది. | 3) వర్గమున బహిర్వివాహమ్ము అంతర్వివాహములను కూడా ప్రోత్సహించబడును. |

| | |
|---|---|
| 4) మతము మీద ఆధారపడి ఆమోదాలు పొందుతుంటారు | 4) మతమునకు వర్గమునకు మధ్య సంబంధం లేదు. |
| 5) కులం ఒక సంకుచిత వ్యవస్థ గతిశీలత ఏర్పడుటకు అవకాశము లేదు | 5) వర్గ వ్యవస్థ ఒక స్వేచ్ఛా వ్యవస్థ. ఇందులో గతిశీలత ఎక్కువగా ఎప్పటికప్పుడు జరుగుతుంటుంది. |
| 6) కులములో వర్గాలు కూడా ఏర్పడతాయి (ఉపకులములు) | 6) వర్గమున కులాలు ఏర్పడవు |
| 7) కుల వ్యవస్థలో ఆహార, తదితర నిషేధాలను విధించడం జరుగుతుంది. | 7) వర్గ వ్యవస్థ ఆహార తదితర విషయాలపై నిషేధాలు ఉండవు |

## 18.9 సారాంశము :

ఆధునిక కాలమున సామాజిక వర్గీకరణ అనేక కారణాల ఫలితంగా మార్పులు చేర్పులకు గురి అగుచుననది. కుల వ్యవస్థ ఆధునీకరణ ఫలితముగా, పాశ్చాత్య విద్యా విధానము ఫలితముగా కొంత వరకు పట్టు సడలి వర్గ వ్యవస్థ మార్పు చెందినది. ఈ విధమైన మార్పు భారతీయ సమాజమున గమనించవచ్చును. కుల వ్యవస్థలో గాక వర్గ వ్యవస్థలోకూడా అనేక మార్పులు ఏర్పడుచున్నవి. కాని కులమత వర్గ విభేధాలు పూర్తిగా సమసిపోలేదని చెప్పవచ్చును.

## ప్రశ్నలు

1. కులము అనగానేమి నిర్వచించి ప్రధాన లక్షణాలను వ్రాయుము ?
2. సామాజిక స్తరీకరణలో కుల వ్యవస్థ పాత్రను వివరించుము ?
3. వర్గ వ్యవస్థ అనగానేమి వివరించి దాని ప్రధాన లక్షణాలు తెల్పుము ?
4. కులమునకు, వర్గమునకు గల బేదములను తెల్పి వర్గ వ్యవస్థలోని ప్రజల జీవన సరళులను, జీవితావసరములను వివరించుము ?
5. కులము మరియు వర్గ వ్యవస్థ యొక్క స్వభావములను వివరించుము ?
6. సామాజిక వర్గ విభాగాలను వ్రాయుము ?
7. సామాజిక వర్గ ప్రధానాంశములను వ్రాయుము ?
8. సామాజిక వర్గ - జీవితావసరాలను వ్రాయుము ?

పాఠము : 19

# సామాజిక స్తరీకరణము - స్వభావము రూపాలు, ప్రధాన లక్షణాలు

**(Social Stratification : Ita Nature - Forms and Characterstics)**

**19.0** లక్ష్యం

**19.1** స్వభావము

**19.2** సామాజిక స్తరీకరణ-వివిధరకాలైన అంతస్థులు

**19.3** పామాజిక స్తరీకరణ లక్షణాలు ం.

**19.4** సారాంశము

## 19.0 లక్ష్యం :

సమాజము విభిన్న వ్యక్తుల సమూహము. భిన్నత్వము కలిగిన వ్యక్తుల కలయిక ఫలితంగా సాంఘిక విభేధీకరణము ప్రతిసమాజమున విభేధీకరణ సర్వసాధారణము. ప్రతి సమాజమున విభేధీకరణ బరుగుతుంది. మతము, వృత్తి ఐశ్వర్యము, అస్తి, సాంస్కృతిక విభేదాలవలన సాంఘిక విభీధీకరణం జరుగుతుంది. సాంఘిక విభేధీకరణకు స్తరికరణమునకు మధ్య సంబంధము కలదు. ఒక సామాజిక వ్యవస్థలో ఉన్న వ్యక్తులకు, వర్గాలకు వివిధాలైన స్థానములుండును. ఈ స్థానాలకు అంతస్తు అనేక హెచ్చు తగ్గులు క వై జరుగునో అప్పుడు స్తరీకరణ జరుగును. స్తరీకరణ వగా విభజన. ఈ విభబన అంతస్తు అనే కొలమానముపై వ్యక్తులనుగాని, వర్గాలనుగాని సమూహాలనుగాని, పేర్కొని వారికి ప్రత్యేకమైన అంతస్థులను ఆపాదించే ప్రక్రియను స్తరీకరణమందురు. ఈ విధమైన స్తరీకరణలో ఒకవ్యక్తి లేదా వర్గం మరొక వ్యక్తి లేదా వర్గం కంటే పై అంతస్థులోనో లేదా క్రింది అంతస్థులోనో ఉంటాడు.

## 19.1 స్వభావము :

మానవసమాబము అవేకరకముల వ్యస్తులతోమో, సమూహాలతోను కూడి ఉంటుంది. వ్యక్తుల మధ్య సాంఘిక, అర్థిక, రాజకీయ, మత సాంస్కృతిక ఆంశాలరీత్యా భిన్నత్వాలు ఉంటోయి. అంతేకాకుండా అనేక సమస్తరీయ పొరలతో (Horizontal Layers) కూడి ఉంటుంది.సీ పొరలనే స్తరాలు (Strata) అని పేర్కొన్నారు. ప్రతి స్తరంలోను విభిన్న శారీరక, మానసిక సామాజిక లక్షణాలతో కూడిన వ్యక్తులుందురు. ఈ స్తరాల మధ్య ఆనేక వ్యత్యాసాలు సామాజిక విలువలలోని శ్రేణీ పరంపరల మీద ఆధారపడి ఉంటాయి. అనగ సామాజిక విలువలు, స్తరాలు ఒక క్రమశ్రేణి (Hierarchy) లో ఉంటాయి. అట్టి క్రమశ్రేణిలో అమర్చబడిన స్తరాలపై స్థాయి నుండి క్రింది స్థాయికి వస్తున్న కొద్దీ ఖ్యాతి, కీర్తి, అధికారము మున్నగునవి తగ్గుతాయి. సామాజిక విలువల ద్వారానే కాకుండా, ధవము, విద్య, శక్తి అంతస్థు హెూదా, అధికారము మొదలగు వాటివలన కూడా సమూహాలను క్రమశ్రేణిగల వర్గాలుగా విభజించపడ్డాయి. ఈ సమూహాలను, విలువలు, అంతస్థులతో గల హెచ్చు తగ్గుల బేధాల ఆధారంగా ఒక క్రమశ్రేణిలో విభజించుటను స్తరీకరణమందురు.

మాక్స్‌వెబర్ (Max Weber) అభిప్రాయము ప్రకారము సాంఘికవ్యవస్థలో మూడు రకములైన స్తరీకరణ (Stretification). ములుండును. అవి :

19.1.1 ఆర్థికస్థితిని బట్టీ స్తరీకరణ

19.1.2. అంతస్తును బట్టి స్తరీకరణ

19.1.3. శక్తి అధికారమును బట్టి ప్రరీకరణ

సమాజ శాస్త్రవేత్తలు సామాజిక స్తరీకరణను గురించి వివరించుచూ అన్ని సమాజాలలోను స్తరీకరణయుండును కాని స్తరీకరణకు కారణాలు ఒకే విధంగా ఉండవు అని అన్నారు. కాని సాధారణంగా అధికారము ఆస్తి, బలము, గోత్రం, కులము మొదలగు వాటినిబట్టి పరికరణ ఏర్పడును. ఆధునిక పారిశ్రామిక, నాగరిక సమాజాలలో స్తరీకరణ అనేక రూపాలలో ఉంటుంది. ఎందుచేతననగా ఈ తరహా సమాజాలు శ్రమ విభజన ద్వారా అనేక రకాలైన ప్రకార్యాలను నెరవేర్చే ప్రజలతో కూడుకొని ఉంటాయి. ఈ విధమైన సంక్లిష్ట సమాజాలలో ధనములోను, ఆదాయంలోను, చదువులోనూ, అనకాశములోను, అనేక రకాలైన వ్యత్యాసాలు ఉండును. అందుచేత సమాజము సంక్లిష్టమైన కొలదీ స్తరీకరణకూడ వ్యాపించును. వివిధ సాంఘిక స్థానాలకు ఎక్కువ, తక్కున అంతస్థులను ప్రతిపాదించడంతో సామాజిక స్తరీకరణ, జరుగుతుంది. అందుచే సమాజమున ఒక వ్యక్తి లేదా ఒకవర్గము మరొక వ్యక్తి లేదా వర్గము కన్నా పైస్థాయిలో ఉంటారు. అనగా సమాజములోను వివిధ వర్గాలు తమ మధ్యగల హెచ్చుతగ్గులను, అంతస్థులను గూర్చి భావించడము చేత సామాజిక స్తరీకరణ జరుగును.

సమాజములోని వ్యక్తులు శ్రమ విభజన (Division Labour), నిశిష్టీకరణ (Specialisation), ద్వారా వివిధ, సంవర్గాలుగా (Strata), సమూహాలు (Associations) గా, విడిపోవడము ద్వారా ఏర్పడిన తారతమ్యాలే (Differences) స్తరీకరణకు ప్రధాన కారణాలు: వ్యక్తులు భౌతికంగా, దైవికంగా, సాంఘికంగా, తాత్వికంగానే కాకుండా సామర్థ్యములోనూ, అభిరుచులలోనూ, తెలివితేటలలోనూ, ప్రజ్ఞాపాటవములోనూ. గుణాలలోనూ తారతమ్యాలను పొంది విభేధీకరణమును చెందుతారు. కావున అంతస్తు ఒక వ్యక్తికి సమాజంలో వుండే హెూదాని నిర్ణయిస్తుంది. ఒక వ్యక్తి, కలిగి ఉన్న హెూదాల వల్లగాని, అతనిలో, ఉన్న ప్రత్యేక లక్షణాలు వల్లగాని అతని అంతస్థు నిర్ణయమవుతుంది.

అంతస్థు ప్రధానంగా రెండు రకాలుగా ఉంటుంది..

1) ఆరోపించిన అంతస్థు 2) సాధించిన అంతస్థు.


**19.2.1. ఆరోపించిన అంతస్థు :** ఒక వ్యక్తి తన పుట్టుక నుండి సమాజంలో కలిగి ఉన్న అంతస్థు. ఆనగా అతని అంతస్థు పూర్వనిర్ధారితమైనది. ఆ వ్యక్తి జన్మించిన కుటుంబం నుండి అంతస్థును పొందుతాడు. సమాజము ఆ అంతస్థును గుర్తిస్తుంది. ఈ విధమైన అంతస్థుగల వ్యక్తి సమాజంలో తనదైన ప్రత్యేక స్థానాన్ని పొందుతాడు. అతడు తన ఆరోపించిన అంతస్థును మార్చుకోలేడు. ఉదాహరణకు భారత సమాజములోని కులవ్యవస్థలో వైశ్యుడుగా జన్మించిన వ్యక్తి బ్రాహ్మణుడు కావటం లేదా బ్రాహ్మణుడు వైశ్యుడు కావటం జరుగదు.

**19.2.2. సాధించిన అంతస్థు :** ఒకవ్యక్తి తన స్వయంకృషి, నైపుణ్యము, ప్రజ్ఞాపాటవాల ద్వారా లేక ఇతర ప్రత్యేక లక్షణాల ద్వారా, తన అంతస్థును పెంచుకోగలిగితే దానిని సాధించిన అంతస్థు అందురు. ఉదాహరణకు ఒక అంటరాని వ్యక్తి స్వయంకృషి, పట్టుదలతో ఐ.ఎ.ఎస్. పరీక్షలలో నెగ్గితే అతనితో బాటు అతని కుటుంబ అంతస్తు కూడ పెరుగుతుంది. అందుచే అతడు సమాజంలో ప్రత్యేక హెూదాను పొందుతాడు. కావున పుట్టుకతో వచ్చిన అంతస్థును ఆరోపిత, స్వయంకృషితో వచ్చిన అంతస్థును సాధించిన అంతస్థుగా పేర్కొనవచ్చును. కాని కొన్ని సమయాలలో పరిస్థితులను బట్టి కూడ అంతస్థు మారుతుంది. ఉదా : ఒక ధనవంతుని కూతురును ఒక బీద కుటుంబానికి చెందిన యువకుడు వివాహము చేసుకొన్న ఆమె తన పూర్వపు

అంతస్థునుగాని, లేక ఆ వ్యక్తి తన పూర్వపు అంతస్థుగాని కోల్పోవుదురు. అందువలన సమయ సందర్భాలను బట్టి, ప్రదేశాన్ని బట్టి, అంతస్థులు మార్చే విషయాలు, కారణాలగును. ఒక వ్యక్తి సమాజంలో కలిగి ఉన్న అంతస్థును బట్టి గౌరవం పొందుతాడు. ఈ విధమైన అంతస్థు, హెూదా, గౌరవము, పేరు. ప్రతిష్టలు సామాజిక స్తరీకరణకు ప్రాతిపదికలుగా పేర్కొనవచ్చును. కింస్లేవిని అభిప్రాయం ప్రకారము సామాజిక సమానతలు సహాయంతో సమాజాలు అతిముఖ్య స్థానాలను అత్యున్నత అర్హతలు కలిగిన వ్యక్తులే పొందేట్టు చూసుకోగలరు. అందుచేత ప్రతి సమాజం అది వంత సామాన్యమైనదైనా సంక్లిష్టమైనదైనా, వ్యక్తులను వారి ప్రతిష్టను గౌరవాన్ని బట్టి వర్గీకరించాలని పేర్కొనెను.

## 19.3 సామాజిక స్తరీకరణ లక్షణాలు :

**19.3.1.** వ్యవస్థాపితమైన నిర్మితి (Organisational Structure) స్తరీకరణ వ్యవస్థ సువిశాలమైనది. సమస్తరీయముతో కూడి అనేకపొరలుగా (Layers) ఏర్పడి సమాజములోని వ్యక్తులతోనూ, సమూహాలతోనూ ఉంటుంది.. ఈ విధముగా ఏర్పడిన అనేక వర్గాల వ్యక్తుల నిర్మితిని ఒక శంఖువుతో పోల్చి చూచిన అది అనేక వ్యత్యాసాలతో కూడిన పొరలతో (స్తరాలతో) ఉంటుంది. క్రింది నుండి పై పొరకు వెళ్ళేకొలది స్తరాలు తక్కువ వైశాల్యమును కలిగి ఉండటమే కాకుండా అందులోని వ్యక్తులు తక్కువగా ఉంటారు. ఈ విధమైన విభజన ఈ దిగువ ఇవ్వబడిన పటము విశదీకించను. ఈ విధమైన నిర్మితితో కూడిన స్తరీకరణము, దాదాపు అన్ని సమూహాలలో సమాజాలలోనూ ఏదో ఒక రూపంలో కనిపించును.





**19.3.2 విలువ నిర్మితి (Value Structure) :** సామాజిక స్తరీకరణకు చెందిన మరొక లక్షణము విలువల నిర్మితి. ఈ విధమైన స్తరీకరణలో వివిధ పొరలుగా స్తరీకరించిన ప్రతి స్తరానికి కొన్ని. సామాజిక విలువలు, మరియు ప్రమాణములుండును. వివిధ స్తరాలకు చెందిన ప్రమాణాల మధ్య వ్యత్యాసము లుండును. ప్రజలలో విలువల వ్యవస్థ ఎక్కువ తక్కువ అని రెండు వర్గాలుగా విభజింపబడును. ఈ వర్గాలు విభిన్న ఆచారలు, సాంప్రదాయాలతో కూడి సంస్థాగతమై పై స్తరాలలోన్ని వారు తమకన్న అధికులని, క్రింది స్తరోలలోనివారు అల్పులనే భావము.కలిగియుందురు. అందుచే పై స్తరాలవారు అధికులమనే భావముతో క్రింది స్తరాల వారిని అధములు లేక అల్పులుగా భావించి వారిని చిన్నచూపుతో చూస్తారు. అయితే ఒక స్తరంలో ఉన్న వారిలో దైహికంగాను, భౌతికంగానూ వ్యత్యాసాలున్నప్పటికినీ వారందరు మిగిలిన విషయాలలో సమానులుగా భావింతురు. ఈ విధంగా ఒక స్తరానికి, మరొక స్తరానికి మధ్యవ్యత్యాసం ఏర్పడుతుంది.

**19.3.3. హోదా, సదుపాయము మొగమాటాల నిర్మితి (Prestige, Privilege and Obligations Structure) :** ప్రతి సమాజమున విలువల క్రమశ్రేణి (Hierarchy) ని బట్టి హోదాలో క్రమశ్రేణి ఏర్పడును. సమాజంలో హెూదా, గౌరవము

సదుపాయాలలో విభజన ఏర్పడును. అనగా వివిధ అంతస్థులలో వున్న వారు వేరువేరు హోదాలను సదుపాయములను పొందుతారు. ఈ విధమైన హెూదా, అంతస్థు పై స్తరాలలో కలవారికి నే వారికి ఎక్కువగానూ, క్రింది స్తరాలలోని వారికి తక్కువగానూ ఉండును. హోదాలోనూ, గౌరవములోనూ భేదాలు ఉన్నందు వలన వారి విధులలోనూ హక్కులలోనూ అవకాశాలలోను వ్యత్యాసాలు ఉంటాయి.

ఈ విధమైన వ్యత్యాసాలు ఆర్థిక, సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో కూడ, రూపొందుతాయి. ఈ విధమైన ఏర్పాటును ఈ క్రింది పటము వివరించును.




**19.3.4. శక్తి అధికారము, నియంత్రణ :** (Power, Authority & Control) : సామాజిక స్తరీకరణకు మరొక ప్రధాన లక్షణము శక్తి అధికారము, నియంత్రణ. స్తరీకరణలో అనేక విలువలు, (ప్రమాణాలు ఉండును. అందువలన స్తరాలలోని వ్యక్తులు అదుపులో ఉంటారు. వీటితోబాటు శక్తి అధికారము మొదలగునవి స్తరీకరణ చెందుతాయి. వివిధ స్తరాలకు చెందిన వ్యక్తులకు, సమూహాలకు వేర్వేరు అధికారములను కేటాయించడం జరుగును. శక్తి అధికారము పై స్తరర నుండి క్రింది స్తరమునకు వస్తున్న కొలది తగ్గుతూ ఉంటాయి. అందువలన పై ప్రరంలోని వ్యక్తులు, సమూహాలు తమ్రింద ఉన్న వ్యక్తుల మీద సమూహాల మీద అధికారాన్ని చెలాయిస్తారు. దీనివలన ప్రాబల్యము (Super Ordination), విధేయత (Subordination) అనే ద్వంద్వ (ప్రక్రియలు ఏర్పడుతాయి. అధికారం ద్వారా. ఆజ్ఞలను ఇవ్వడం, తీర్పులను, నిర్ణయాలను తీసుకోవడము మొదలైనవి జరుగును. శక్తి అధికారముల వలన ఏర్పడిన ప్రాబల్యము విధేయత ద్వారానే సామాజిక వ్యవస్థలో కార్యకలాపాలను, వారి పాత్రలను క్రమ బద్ధం చేసి అదుపులోనికి తెస్తుంటాయి. కాని పై స్తరాలలో ఉన్న వ్యక్తులకు మాత్రమే మిగిలిన స్తరాలలో వ్యక్తులు అవ్యవస్థా ప్రవర్తనను అదుపులోనికి తెచ్చే అధికారాన్ని కేటాయించడం జరుగుతుంది. దీనిద్వారా స్తరాలలోని వ్యక్తులు, సమూహాలు నియంత్రణలోనికి వస్తాయి.

**19.3.5. స్తరము, ఒక ఉపసంస్కృతి, ఉపసమాజము (Stratum as Sub-culture and as sub-Society :** సామాజిక స్తరీకరణము ఒక ఉపసంస్కృతిగాను, ఒక ఉపసమూహంగాను కనబడుట ఈ విధమైన స్తరీకరణ' యొక్క మరొక లక్షణిమ. స్తరాలు ఒకదానికొకటి సంభంధము లేకుండా విడిపోవడమేగాక ఒక స్తరంలోనివ్యక్తులు ఒకే రకమైన విలువలను, ఆచార వ్యవహారములను, కట్టుబాట్లను, ప్రమాణాలను, పద్ధతులను, విధులను, అధికారాలను, అంతస్థులను కల్గి ఉంటారు. కావున ఒక్కొక్కస్తరం ఒక్కొక్క సంస్కృతిగానూ కనిపిస్తుంది.

**19.3.6. సామాజికమైవది :** స్తరీకరణ సామాజిక స్వభావముకలది. అనగా జైవికమైన అసమానత్వాలను గూర్చి చర్చించడంలేదని అర్థము. సామాజిక ఉన్నత, న్యూనత భావాలతో జైవిక లక్షణాలకు ప్రాధాన్యత ఉండదు: ఒక పరిశ్రమలో

పనిచేస్తున్న మేనేజర్ తానుపొందిన విద్య, శిక్షణ, నైపుణ్యం వ్యక్తిత్వం మొదలగువాటివల్ల ఉన్నతస్థానాన్ని పొందుతాడు. అంతే కాని ఆతని శారీర సౌష్టం, బలాలవల్లకాదు. కావున స్తరీకరణ సామాజిక దృష్టితో పరిశీలించిన ఏ సమాజములోనైనా వివిధ వ్యక్తులకు ప్రతిఫలాలు కొన్ని సాంప్రదాయబద్ధమైన నిబంధనలను బట్టి లభించును.

**19.3.7. పురాతనమైనది :** సామాజిక స్తరికరణ అన్ని సమాబాలలోను, అన్నికాలాలలోను, సర్వవ్యాపకమైన, అనాగరిక సమాదాలలోకూడ కన్పిస్తుంది. స్త్రీ పురుషులమద్య, పెద్దలు, పిన్నలు మధ్య, సామాజికంగా నిర్ణయించిన అసమానత్వాలు ఉంటాయి. ఈ అసమానత్వాలను అధికారం, అంతస్తు, గౌరవం విషయాలలో సమాజం ఏర్పరుస్తుంది.

**19.3.8. వివిధ రూపాలు కలది :** స్తరీకరణ ప్రతి సమాజములోనూ. ఏదో ఒక రూపములో ఉండును. ఈ స్తరీకరణ ఒక్కో సమాజంలో ఒక్కొక్క విధంగా ఉంటుంది. ప్రాచీన సమాజాలను ఆధునిక స ను పోలిస్తే నేటి సమాజాలలో స్తరీకరణ భిన్నంగాను, వేర్వేరు రూపాలలోను కన్పించును. తరగతి లేక వర్గము, కులం హొదా ఆధారంగా వివిధ శ్రేణులు ఏర్పాటు చేస్తారు.

**19.3.9. అనుషంఘికమైనది :** సామాజిక స్తరీకరణ అధికారం, ఆస్తి మూల్యాంకనం, మానసికతృప్తి ఆధారంగా ఏర్పడే, అసమానత్వాల వల్ల కలిగే ఫలితాలను రెండు రకాలుగా విభజించవచ్చును. అవి 1) జీవితావకాశాలు (Lifechances) 2) జీవితరీతులు (Life Styles). జీవితావకాశాలలో శిశు మరణాలు గరిష్ట జీవస్థాయి, శారీరక, మానసిక వ్యాధులు, వైవాహిక జీవితం చేరి యుండును. ఇవన్నియు స్తరీకరణ ఫలితంగా కలుగుతాయి. జీవితరీతులలో వ్యక్తులు ఎటువంటి నివాసాన్ని కల్గియున్నారు, ఇరుగు పొరుగు వారు ఎటువంటివారు, వినోదాలు, అనుభవించే సాంస్కృతిక విషయాలు మొదలయినవి చేరివుంటాయి. ఇవికోడ స్తరీకరణ వల్ల కలిగే ఫలితాలు.

## 19.4 సారాంశము :

సామాజిక స్తరీకరణలో సాంఘిక అసమానత్వాలకు ప్రధాన పాత్రకలదు. సమాజములోని వ్యక్తులు, సమూహాలు ఒకరికొకరకీ ఈ విధమైన తేడాల వలన అవకాశాలలో హక్కులలో విభేధాలు కలుగుతాయి. సంఘర్షణ సంభవించి, 'ప్రాభల్యం, విధేయతలకు దారితీస్తాయి. కావున స్తరీకరణలో పోటీ, ప్రధానపాత్ర వహిస్తాయి. పోటీ 'ప్రభావమువలన వ్యక్తులు కృషి చేసి కొన్ని ప్రముఖ స్థానాలను పొందడానికి, ఆ విధంగా తమతమ అంతస్తులను పెంచుకొనే దానికి ప్రయత్నిస్తారు. ఈ విధంగా సామాజిక స్తరీకరణ అనగా ఒకడానితో ఒకటి ప్రాబల్యం, విధేయతలకు చెందిన సంబంధాలతో ముడిపడిఉన్న శాశ్వత సమూహాలు లేక వర్గాలుగా సమాజం విభజింపబడటం అని అర్థము. ఈ విధమైన వ్యక్తులతో కూడి వివిధ సమూహాలు సమాజంలో కలిగివుండే స్థానమును నిర్ణయిస్తాయి.

## ప్రశ్నలు :

1. సామాజిక స్తరీకరణము అనగానేమి? ముఖ్య లక్షణాలను వివరించుము.
2. సామాజిక స్తరీకరణమును నిర్వచించి దాని స్వభావమును పేర్కొనుము ?
3. సామాజిక స్తరీకరణలో అంతస్థును, శ్రమ విభజనను పేర్కొనుము ?